CHECKED-1

శ్రీః

రామాయణ సారము.

...తను దమ కర్పించు ...యీ కార్యమునకు ...యని నమ్మినాఁ ...ని దృఢపు ...భక్తులు ...చిం చి

ప్రథమప్రకరణము.

ఇయ్యది

కడప మ్యునిసిపల్ హైస్కూలునందుఁ బ్రధానాంధ్రపండితుఁడగు

కావ్యస్మృతితీర్థ

జనమంచి శేషాద్రిశర్మవిరచితము.

CNo. 260
96 - CHECKED

Checked
967

The Andhra Book House
Book-Sellers, Publishers & Stationers

చెన్నపురి:

'వావిళ్ల' ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1931

స్వామ్యములు గ్రంథకర్తవి.

Printed by
RAMASWAMY SASTRULU & SONS,
at the 'VAVILLA' PRESS,
Madras—1931.

శుభోదంతము.

మహాశయులారా!

శ్రీరామావతారతత్త్వము ప్రథమప్రకరణమును దమ కర్పించు భాగ్యము నాకుం గల్గినది. కేవల మాపరాత్పరుని నమ్మియే యీకార్యమునకు నారంభించితిని. సత్కార్యమే యిదియైన నెఱవేఱుఁగాక యని నమ్మినాఁడను. శ్రీరామచంద్రప్రవర్తనమే సకలస్మృతుల కుదాహరణమని దృఢపఱచుటయే యీ నాముఖ్యోద్దేశము. కపటనాటకసూత్రధారులగు భక్తులు కొందఱు విచ్చలవిడిగాఁ దిరుగుచు శ్రీరామభక్తిని బోధించునట్లు నటించి పరమశివుని దూషించుచు ధనార్జనము చేయుచుండఁగా నయ్యది శ్రుతిస్మృతిపురాణేతిహాససమ్మతము కాదనియుం భగవంతుఁ డొక్కఁడయ్యుఁ బ్రకృతివిశిష్టుఁడై కార్యార్థ మాయాయిరూపములలోఁ బొడసూపుననియుం రూపవంతమగునది భక్తులకుఁ బూజార్థము కల్పితమేగాని వాస్తవము గాదనియుఁ దెలుపుటకే యీగ్రంథ మారంభించితినని విన్నవించువాఁడను. రామాయణమునఁగల విశేషార్థములం దెలుపుచు నందందు నాకుఁ దోఁచిన విశేషముల వ్రాయుచుందును. రామాయణమున నెన్నియో లోపములు కలవని కొందఱు పలుకుచుందురు. ఆప్రశ్నములకు నానేర్చుభంగి బదులు వ్రాయుదును.

ఈప్రకరణమున బాలకాండమునఁ గొంతభాగముమాత్రమే గలదు. రెండవప్రకరణమున మిగిలినభాగమును బూర్తినొందింతును. ఈగ్రంథమంతయుం నేడుభాగములలో నిమిడింపఁ బ్రయత్నించితిని. ముందుముందావిషయము తెలియఁగలదు. మీ రిద్దానికిఁ బోషకులుగ నుండుఁడని కాని, చందాదారులుగ నుండుఁడని కాని యింతదనుక నడుగకయే భగవంతునిపై భారమువైచి యిప్పనికిం గడంగితిని. నాప్రారంభమునకు ధైర్యముగలిగించువారెవ్వరని యడుగం బనిలేదు. సంస్కృతాంధ్రగ్రంథోద్ధారకులై దిగంతవిశ్రాంతవిఖ్యాతివెలసి నాయం దవ్యాజప్రీతిగలిగియున్న మ. రా. శ్రీ. వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారే యని యీగ్రంథమే తెలుపుచున్నది. వారికి భగవంతుఁ డాయురారోగ్యములు ప్రసాదించుఁగాక.

వైశాఖమాసమున నన్ను రావించి మిగుల గారవించి యీశ్రీరామావతారతత్త్వమునకు మిగులఁ దోడ్పడినవారు మ. రా. శ్రీ మడిపల్లి సూర్యనారాయణమూర్తిగారు. వీరార్యవైశ్యులు, విద్యావినయసంపన్నులు. మిగుల

ధర్మాత్ములు. నిరంతర మన్నదానముచేయ నొకదివ్యభవనమును గట్టించి యున్న వారు. నాల్గుజాతులకు నం దన్నదానము చేయఁబడును. రెండుదినములు నే నాహార్యమున నివసించి కన్నులార నన్నదానము చేయఁజూచితిని. వీరు కాలస్థితిని లెక్కింపక యిరువదైదురూప్యములఁ బారితోషికముగ నిచ్చిరి. శ్రీరామచంద్రార్పణమని గ్రహించితిని. కావున వీరి నుద్ధారకులపట్టికలోఁ బ్రకటించితిని.

మఱియు, శ్రీమాన్, ఏ. టి. వి. ఆర్. నరసింహాస్వామిగారు నన్ను జూడకయున్నను శ్రీకృష్ణావతారతత్త్వమునకు మిగులఁ దోడ్పడిరి. శ్రీరామావతారతత్త్వమునకుఁ దోడ్పడుదుమని వాగ్దానమొసంగిరి. ఇట్టి భక్తులను నమ్మి యీకార్యమునకు నారంభించితిని. పరాత్పరుఁడు వీరినెల్ల రక్షించుఁ గాక. మఱికొందఱు మిత్రులు ప్రథమప్రకరణము ముద్రించినపిదప రమ్మని జాబువ్రాసిరి. ఇవన్నియుం శుభమును సూచించుచున్నవి. సర్వేశ్వరానుగ్రహము, పెద్దలయాశీర్వాదముగలిగిన నీకార్యము నెఱవేఱఁగలదు.

"అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్."

అన్న భగవత్ప్రతిజ్ఞను నెఱనమ్మి యీకార్యమున కారంభించితినని విన్నవించువాఁడను. విశేషించి వ్రాయఁదగినవిషయము లిందుఁ గానరావు. ఇందుఁగల నాలోపములను దెలుపఁ బండితాఖండలులఁ బ్రార్థించువాఁడను. పక్షపాతమూని కువిమర్శములఁ గావింపవలదని విమర్శకాగ్రేసరుల వేఁడువాఁడను. పరులు పురికొలుపఁ దోఁచినట్లు విమర్శించువారలకు బహుళాభిప్రాయ ఘటించును. వారలకు నొకనమస్కార మొనరింతును. పరమేశ్వరుఁ డీకార్యమును నాచేత నెరవేర్చుఁగాతమని భక్తిమెయిఁ బ్రార్థించువాఁడను. మహోదారులు నా యీప్రయత్నమునకుఁ దోడ్పడుదురుగాక. ధనసహాయము ముఖ్యముకదా. నేనువచ్చి యడుగలేదని భావింపక యీకార్యము మీఁదిగనే భావించి తోడ్పడ మఱిమఱి ప్రార్థించుచున్నాఁడను.

ఇట్లు భక్తపాదసేవకుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ,
కడప.

శ్రీ

ఉద్ధారకులు.

౧వ॥ రా॥ శ్రీ మడిపల్లి సూర్యనారాయణమూర్తిగారు, ఆరవిల్లి, పశ్చిమ
౧వ గోదావరిమండలము.

,, అయ్యగారి బుస్సెట్టిగారు, కణేకల్లు,

పోషకులు

,, అక్కినప్రగడ లక్ష్మీనారాయణరావుగారు, బీ. ఏ., బి. ఇ., ఇంజనీయర్ గారు, గుంటూరు.

,, ఏ. టి. వి. ఆర్. నరసింహస్వామిగారు, ఆరవిల్లి

,, పైండారామకృష్ణయ్యగారు, జమీందారు, కాకినాడ

,, జంగా లక్ష్మీనరసింహశాస్త్రులుగారు, కడప

,, నిట్టూరు లక్ష్మీనారాయణరావుగారు, బీ, ఏ., వకీలు, గుత్తి

,, సిద్ధవరము వేంకటసుబ్బయ్యగారు, బీ. ఏ. ప్లీడరు, ,,

,, వి. కొప్రేశాచార్యులుగారు, బీ. ఇ. డి, ఉపాధ్యాయులు, గుత్తి

,, ఆర్కాటు వెంకోబరావుగారు, పెన్షనర్, గుత్తి

,, యన్. సుబ్బారావుగారు, బీ.ఏ, వకీలు, గుత్తి

,, కే. వేంకటరావుగారు, అనుంపల్లె

,, ఉప్పర్లపల్లె రంగాచార్యులుగారు, తెలుగుపండితులు, గుత్తి

,, వై. కొండల్ రావుగారు, ఉపాధ్యాయులు, ,,

,, విట్టా శేషప్పశ్రేష్ఠిగారు, బళ్లారి

,, రావుసాహేబు జే. పాపయ్యశ్రేష్ఠిగారు, బళ్లారి.

,, మొలకతాళ్ల చిన్నపుల్లయ్యగారు, గాండ్లపాడు

విషయసూచిక.

విషయావతరణిక.

		పుట.
అవతారములు	...	26
అవతారకారణములు	...	29
శ్రీరామావతారము	...	34
లోకస్థితి-రామకథాకల్పనము	...	37
భగవదారాధనము	...	47

బాలకాండము.

దశరథచరిత్రసారము	...	62
రామాయణరచనాకాలము	...	69
శ్రీరామచంద్రగుణసంపత్తి	...	87
విచిత్రవాదము	...	90
రామాయణమున నన్ని వేదము లిమిడియున్నవా	...	106
అయోధ్యానగరము	...	120
అయోధ్యానగరస్థితి	...	131
రాజ్యపాలనపద్ధతి	...	133
మంత్రులు	...	139
దశరథుఁడు పుత్రకామే చేయనెంచుట	...	141
ఋశ్యశృంగమహర్షి చరిత్రము.	...	148
అశ్వమేధయాగము	...	164
అన్నదానము	...	175
యజ్ఞస్వరూపము	...	180
ఋత్విగ్దక్షిణలు	...	190
దేవతలు శ్రీమహావిష్ణువును బ్రార్థించుట	...	195
పాయసప్రదానము	...	210
దేవతలు స్వాంశముల వానరప్రముఖులం బుట్టించుట	...	214

	పుట
శ్రీ రామావతారము ...	22
శ్రీ రామావతారకాలికగ్రహసంపత్తి ...	236
శ్రీ రామాదుల బాల్యము ...	242
విశ్వామిత్రాగమనము ...	246
విశ్వామిత్రుఁడు రామునిం బంపుమని యడుగుట ...	249
దశరథునివిషాదము ...	274
వసిష్ఠముని దశరథునకు హితము తెల్పుట ...	281
శ్రీ రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట ధర్మాచరణమున కరుగుట.	298
గురూపదేశము ...	04
గురులక్షణములు ...	305
నింద్యగురులక్షణములు ...	306
శిష్యలక్షణములు ...	30[illegible]
విశ్వామిత్త్రుఁ డంగదేశవృత్తాంతమును రామునకుఁ దెలుపుట ...	3[illegible]
మలదకరూశదేశవృత్తాంతము—తాటకావనగమనము ...	3[illegible]
తాటకావృత్తాంతము ...	317
తాటకావధము ...	319
విశ్వామిత్రుఁడు రామునకు దివ్యాస్త్రముల నొసంగుట ...	347
ముని రామునకు నుపసంహారమంత్రముల నుపదేశించుట ...	348
వామనమూర్తి చరిత్రము ...	355
దుష్టనిగ్రహము ...	361
కౌశికుఁడు రామలక్ష్మణులతో మిథిలకుఁబయనమగుట ...	370
కుశకుశనాభులచరిత్రము ...	379
బ్రహ్మదత్తుఁడు కుశనాభపుత్త్రికలంబెండ్లాడుట ...	381
విశ్వామిత్రకౌశికీనదుల జన్మచరిత్రము ...	394
గంగాపార్వతుల జననచరిత్రము ...	395
పార్వతీచరిత్రము ...	397
కుమారస్వామిపుట్టుక ...	399

శ్రీః.

శ్రీరామావతారతత్త్వము.

ధ్యానపద్ధతి.

ఉ. ఆదము మౌనివర హృదయైకవిహార మనున్మత్రయీ
వేదము జ్ఞానరూపము సువిస్తృతతేజము భూలోక సం
హ్లాదము దూరితాఘ మమరేష్టద మాశరరాజసంతతా
ఖేదము సరగంబునయి వెల్గెడు శ్రీపరతత్త్వ మెన్నెదన్.

చ. సమత యనంగ నెట్టి వరుసం బరికించిన లేకయుండ ను
న్నతమతమై మించి హరిధాతృహరేంద్రమునీంద్ర పూజి
తాం, ఘ్రి మలసరోజయుగ్మయయి యాశ్రితరక్షణదీక్షఁ
బూని లో, కముల నఖండతేజమునఁ గ్రాలెడు శ్రీలలి
తాంబఁ గొల్చెదన్.

ప్రకృతియుఁ బూరుషుండు నన భాసిలు శక్తియు నిర్గు
ణుండు రూ, పకలితులౌచు మన్ననుఁ బ్రస్తుతిఁ గాం
చిరి సీత రాముఁ డం, చకలుషవర్తనంబు మనుజాళికిఁ
బట్టుపడంగఁ జేయుకో, రిక మునులెల్ల వేఁడ నురరీకృత
య్యభుగోఘభిత్తులై.

చ. కలుషములెల్లఁ బాప సురకాండవిపత్తుల నట్టెమా
లమున విఱ్ఱవీఁగు సురవైరుల కావ్యబలంబు జా

స్థులతమధర్మవర్తనమె క్షోణిని నిల్పెడు నన్న మంచి యూ
హాలు సుజనాంతరంగముల నల్లనఁ దోఁప జనించి రిరు రున్.

మ. పరమేశుండు తలంపఁగాఁ బ్రకృతి యబ్బంగిన్ మహా
జాండముల్, తర నిర్మించు ననేకరూపములఁ దద్వ్యాప్తిం
బెలుంగన్ మునీ, శ్వరులే దేవతలేఁ ద్రిమూర్తు లనఁగా
భాసిల్లు బ్రహ్మాదులేఁ, బరికింపంగ సమర్థులౌదు రనఁ బాపం
బంద్రు జ్ఞానాంబుధుల్. ౫

ఉ పతియాజ్ఞం దలఁ దాల్చి యాప్రకృతి "యెబ్బంగిన్ రచిం
పంగ సం, స్తుతికర్మం బగునట్లు సర మును సంక్షోభిల్లఁగాఁ
జేయు ధీ, గతి నూహించి!" యటన్న నీతివెలయంగాఁ జేయ
భూపుత్రి యా, దితిజేశాపహృతిన్ వెతల్ గనినవ్యాప్తిం
బూనె సర్వజ్ఞతన్. ౬

చ. అనలుని వమ్రిపిండు లెటులైన స్పృశింపఁగఁ జాలనట్టు లా,
జనకసుతన్ మహాప్రకృతిఁ జాలునొకో స్పృశియింప క్షు
ద్రుఁడౌ, దనుజవిభుం డదెన్న నొకదంభముగాఁ గుజ
నాళిఁ ద్రుంచు నూ, హానుగ్రహియించి సీతయె తనంతనె
కన్పడె వానిచెంగటన్. ౭

మ. జానకి యొంటి నున్నదని జాల్మఁడు రావణుఁ డెంచి తిక్ర
ద్దానవరూపముం గనినఁ దా భయ మొందు నటన్నయూ.
హా న, మ్మానిని సత్వ భావ మణుమాత్ర మెలుంగక
ఘోరరీతిఁగాఁ, గానఁబడంగ సీత ఖలుఁ గాలునివీటికిఁ
బుచ్చు కోరికన్. ౮

మ. తనరూపంబుగనే యొసంగ నొకకాంతన్ దానె నిర్మించి

యె, వ నికే గన్పడ కాపరాత్పరుని భావం బందు నుండెఁ
మనం, బున నుప్పొంగెడుకోర్కి రావణుఁడు నాప్రాంతాం
గినిం గొంచుఁ బో, యెను లంకాపురిఁ జేరఁ ద మిది
యం చెన్నంగ వాఁ డర్హుఁడే. ౯

సీ. తా సాక్షిమాత్రుఁడై తనరు నప్పరమాత్మ
ప్రకృతివశుండయి రావణుండు
జానకినిం గొంచుఁ దా నేగె ననుభావ
మగపడునట్లుగా నభినయించి
వనములఁ గ్రుమ్మరి భాస్కరసుతునితో
మైత్రిని బాటించి మ తారి
జాలు నవా లిని సారబాణంబునఁ
ద్రుంచి పావనికి సముచితయశ

తే. మమరునట్లుగ లంకకు నంపి యతని
చి శు ఁ బరీక్షించి చెలఁగు దుష్ట
రాక్షసులఁ ద్రుంచి భక్తుల రమణఁ బ్రోచి
నట్టిరాముఁడు పరమేశుఁ డద యుండు. ౧౦

క. ర ం గా రా ం బవ
తరించె సంపూర్ణుఁ డగుచుఁ దత్ప ్రకృతి మహా
పురుషులచరితం బియ ది
తరమే యిద్దానఁ గల్గుతత్త్వం బరయన్. ౧౧

మ. కత యొక్కండె పఠించినంతఁ గలుగుఁ గలా ణముల్
దానియం, దతిగూఢంబుగ నుండు తత్త్వ మిదియ
ం చెంచియద్దాని సన్మతమత్సారిలిని సంగ్రహింపుఁడ. ౧ ...

డిట్లన్ గ్రహింపంగ న, చు తమామ ముక్తిపదంబుఁ జేకు
రెడు నోహోయంచు నెన్నన్ మునుల్. ౧౨

మ. ఇదె యిందొప్పెడు తత్త్వ మంచు నొగి నెన్నేరీతులం
జక్కఁగా, మది నూహించుతఱిం బ్రమాదమున నేమా
ర్గంబొ మర్యాద యొ, ప్పదయే దాని క్షమించి ప్రీతి
మెయి నన్ బాలింపుఁ డీజ్ఞానసం, పదఁ జెన్నారెడు ధీరు
లార! యనుచుం బ్రాంతు భక్తు న్నతిన్. ౧౩

మ. మతవిద్వేషము పూని యీసుకృతినిన్ మన్నింపకే నేఁ చ
ను, తు లేమన్నఁ గొఱంత కల్గునొకొ యంధవ్రాతమిస్సీ
యనన్, శతపత్త్రారికి నొక్కలోటు గలదే సన్మార్గసంస్థాప
కుల్, మతిభావించినఁ జాలు నీకృషి కదే మర్యాద యం
చెంచెదన్. ౧౪

ఉ. కాల మపార మం దొకటఁ గల్గరొ భక్తులు కొందఱైన నే
క్కాలమునందు లేరొకొ యఖండతరైశ రతత్త్వ మన్ సుధం
గ్రోలెడువిజ్ఞు లట్లగుటఁ గొంకొకయింతయు నొందఁ డు భ
క్తాళిని గాచు శ్రీరఘుకులాధిపు నమ్మిన లోటు గల్గునే.౧౫

కృతిసమర్పణము.

చ. వనజదళాక్షు రాఘవుని భద్రుఁడు దోఁచినయట్లు ద్రిప్పుచున్
జనకజ నాఁ బ్రసిద్ధిఁ గని సరము దానె యొనర్చుచున్ భజిం
చినసుజనాళికిం దగినసిద్ధులఁ గూర్చుచు నున్న దేవికిన్
ఘనకరుణా కృతిని గాన్క నొసంగెద విష్ణుమాయకున్.

జానకీప్రార్థనము.

మ. కలరే లోకమునందు నీమహిమముల్ కాంచంగ మేమే
సము, ర్థుల మంచున్ వచియింప శక్తిగలవారున్ బ్రహ్మ

విష్ణీశ ధా, దులనిర్మించెడుమాయ వీవెకద నిన్ దొల్దొల్త్తి
సేవించి ని, స్తుతిలమా నీచరితంబె నీకిడితి సంతోషింపు మీ
కాన్క చేన్. ౧౭

మ. పలికింపంగ సమ వీవె యగుటన్ భక్తుండనౌ నన్ను నె,
ట్టులు పల్కించితొ పల్కినాఁడ నిట నట్టుల్ దోషమో
సద్గుణం, బొ లలిం జెప్పఁగఁ జాల సుంతయిన నోయురీ
కుమారీ! తదం, ఘ్రులనే నమ్మితి నన్నుఁ బ్రోవఁదగు నీకున్
దోఁచినట్లే కృపన్. ౧౮

విషయావతరణిక.

శ్రీమంతంబై, ప్రణవస్వరూపమై, యఖండజ్యోతియై,
కేవలోపనిషద్వేద్యమై, యప్రతర్క్యమై, యనుపమానమై,
నిరంజనమై, సర్వవ్యాప్తమై వెలయు నొకతత్త్వము గలదు.
అది తీయమనియు, జననమరణశూన్యమనియు, సద్రూపమనియు,
జ్ఞానరూపమనియు, సర్వసాక్షియనియు నాపరతత్త్వమునే
చెప్పుదురు. సర్వప్రపంచకారణకారణమనియు, నది లేనిచోటు
లేదనియు, నెవ్వరే నది యిట్టిదని నిర్ణయింపఁజాలరనియుఁ
దుదకు నూహింపనుజాలరనియు మానులు నుడువుదురు.
ఆత్త్వము నిర్మలతమమఁట. ఆనందమయమఁట. నిరాకార
మఁట. దానివెలుంగు సర్వబ్రహ్మాండముల వెలుంగఁజేయునఁట.
సర్వమునకు నదియే సాక్షిమాత్రమఁట. ఔరా! ఏమి దాని
మాహాత్మ్యము? ఏమి యాతత్త్వముశక్తి? మనము సత్య
ముగా నూహింపనుగూడ శక్తులము కామనుట యతిశయోక్తి

కానేకాదు. ఉపనిషత్తులుకూడ "నిదమి"త్థమని సిద్ధాంతము చేయలేనిచో నీకఁ దత్త్వ వృత్తి యిట్టిదని మనమా నిర్ణయించువారము! దానికిఁ బుట్టుకయు విలయముకూడ లేనిచో శాశ్వతమనికదా యనవలయును. రూపవిహీనమునకు జనమరణము లెక్కడివి? అట్టిది పదార్థ మెట్లగును? పదార్థము కానిదానికిఁ బ్రకాశ మెట్లు! జ్యోతిస్స్వరూప మనునుపనిషత్తులకు జలాంజలి యీవలయునా? అను నీమొదలగు ప్రశ్నములొకదానివెంట నొకఁడుగ బయలువెడలును. వీనికిఁదగినట్లు సమాధానము తెల్పి యొప్పించుట శక్యమా? అశక్యమే యని మాత్ర మనరాదు. శక్యమే యనియు నొక్కి వక్కాణింపరాదు. ఇవిరెండును గానిదేది? అనుమాన ప్రమాణమే. కేవలానుమాన ప్రమాణమున నిట్టివారిని నమ్మింపవచ్చునా ఆగమ ప్రమాణముకూడఁ గావలెను. ఇవిరెండును జాలునా యన్న జాలవు. ప్రత్యక్ష ప్రమాణముకూడఁ గావలెను. ఈవిషయమున నయ్యది యుండునాయన్న నించుక సంశయింపవలసినదియే. నాల్గవది యుపపత్తిప్రమాణము. ఇదియే యనుమాన ప్రమాణమునకుఁ బ్రాణస్థానము. అనుమానించి యుపపత్తిచే నిర్ణయించినఁగాని మనస్సునకు నేదియు నచ్చదు. అనుమానము జనించుటకుఁ గారణమేది? ఆగమప్రమాణము. ఎట్లు? అశనిపాతము ప్రమాదమును గలిగించును. అనుశాస్త్రము వినఁబడఁగనే యిది నిశ్చయమా యను ననుమానము జనించును. అది మనస్సును గదలించుచు నుండును. ఎప్పుడో పిడుగుపడి మృతినొందినప్రాణి కనఁబడును. అప్పుడీయనుమానము మఱింత మనస్సును గలఁతనొందఁజేయును. అపుడు కారణము నిర

యించుతలంపు కలుగును. దానిచే శాస్త్రమున నించుక ప్రమాణబు కలుగును. కొంతకాల మావిషయమును దర్శించుచుండఁగాఁ బ్రత్యక్షప్రమాణ మాతర్కమునకుఁ దోడ్పడి హేతు విదిదియైయుండు ననుజ్ఞానమును గలుగఁ జేయును. ఆ తియందు నాగమప్రమాణమున విశ్వాసము మఱింత దృఢపడును. అపు డుపపత్తిని నెమకుతలంపు హెచ్చును. అద్దానఁ గ్రమముగా శాస్త్రము ప్రమాణము. శాస్త్రకర్తలతీంద్రియజ్ఞానసంపన్నులు. మన మల్పజ్ఞులము. అనుమీయూహాలు వెలసి రూఢమూలము లగును. పిదపఁ గొంత కాలము శాస్త్రమును జక్కఁగాఁ బఠించి దానియ మును బె లవలనఁ దెలిసికొని దాని ననుష్ఠానమునకుఁ దెచ్చుకొను చుండఁగాఁ బె కాలమునకు భగవ___ మహా___ ము సుంత గోచరించును. అది పదార్థముగాదని సకలపదార్థ ములు తానే యగునని, పర కారణమని, జ్యోతిస్స్వరూప మని, ప్రపంచవిలక్షణమని, అవాఙ్మానసగోచరమని, ఉపనిష దే ద మని, మఱియు నెన్నియో విధములఁ గొనియాడఁదగిన దని స్పష్టమగును. ఆస్థితియం దామానవుఁ డానందసాగర మున నోలలాడుచుండును. శాస్త్రమును దిలకించినపుడెల్ల నది భగవత్స్వరూపమే యనియు గోచరించును. దాని యంత గా ము సామాన్యులకు గోచరింపదని, అతీంద్రియజ్ఞానసం పన్నులచేఁగాని యన్యులచే నది తెలిసికొనఁబడదని తోఁచును. ఆస్థితియం దామానవోత్తముఁడు గర్వశూన్యుఁడగును. ఎల్లరు తనకంటె ను___ములని, తత్సేవచేఁ గాని తాఁ దరింపఁజాలనని యాతఁ డెఱుంగఁగల్గును. అట్టివారే పరిపక్వమనస్కులని

కానేకాదు. ఉపనిషత్తులుకూడ "నిదమిత్థ"మ్మని సిద్ధాంతము చేయలేనిచో నిఁకఁ దత్త్వ వృత్తి యిట్టిదని మనమా నిశ్చయించువారము! దానికిఁ బుట్టుకయు విలయముకూడ లేనిచో శాశ్వతమనికదా యనవలయును. రూపవిహీనమునకు జనన మరణము లెక్కడివి? అట్టిది పదార్థ మెట్లగును? పదార్థము కానిదానికిఁ బ్రకాశ మెట్లు! జ్యోతిస్స్వరూప మనునుపనిషత్తులకు జలాంజలి యీవలయునా? అను నీమొదలగు ప్రశ్నములొకదానివెంట నొకఁడుగ బయలువెడలును. వీనికిఁదగినట్లు సమాధానము తెల్పి యొప్పించుట శక్యమా? అశక్యమే యని మాత్ర మనరాదు. శక్యమే యనియు నొక్కి వక్కాణింపరాదు. ఇవి రెండును గానిదేది? అనుమాన ప్రమాణమే. కేవలానుమాన ప్రమాణమున నిట్టివారిని నమ్మింపవచ్చునా ఆగమప్రమాణముకూడఁ గావలెను. ఇవి రెండును జాలునా యన్న జాలవు. ప్రత్యక్షప్రమాణముకూడఁ గావలెను. ఈవిషయమున నయ్యది యుండునాయన్న నించుక సంశయింపవలసినదియే. నాల్గవది యుపపత్తిప్రమాణము. ఇదియే యనుమాన ప్రమాణమునకుఁ బ్రాణస్థానము. అనుమానించి యుపపత్తిచే నిర్ణయించినఁగాని మనస్సునకు నేదియు నచ్చదు. అనుమానము జనించుటకుఁ గారణమేది? ఆగమప్రమాణము. ఎట్లు? అశనిపాతము ప్రమాదమును గ ంచును. అనుశాస్త్రము కినఁబడఁగనే యిది నిశ్చయమా యను ననుమానము జనించును. అది మనస్సును గదలించుచు నుండును. ఎప్పుడో పిడుగుపడి మృతినొందినప్రాణి కనఁబడును. అపుడీయనుమానము మఱింత మనస్సును గలఁతనొందఁజేయును. అపుడు కారణము నిర

బూనియే యున్నచో దానికింగలగౌరవ మానాఁడే యూడి పోయియుండును. అరూపుఁడని, సరూపుఁడను లోనగు మాటలే జంటలు. వానిమర్యాద నివియే కాపాడెననుట యప రాధముకాదు. ఉపనిషత్తులను దూషించిన పాపము దాన రాదు. పరబ్రహ్మమునే ప్రతిపాదింపఁ గంకణముకట్టుకొన్న యుపనిషత్తులమాట యిటుండఁ గర్మపద్ధతిని బోధించువేద ములమాట యిటఁ జెప్పనేటికి? వేదములదురవస్థ యీరీతినుండ నింక స్మృతిపురాణేతిహాసముల ప్రస్తావమునకుఁ జోటెందుఁ గలదు? తెలిసియో తెలియకయో వానిని బ్రస్తావించిన నవ ని వారెవ రుందురు? వానియం దిట్టివిశేషములు గలవని చేతులు త్రిప్పినను బుద్ధిమంతులు విశ్వసింపరు. స నాదృతి పాత్రములుగాని కరచాలనములు పుంశ్చలీప్రేమవాక్కుల వంటివే యగును. ఇట్లనుటచే శ్రుతిస్మృతిపురాణేతిహాసములు నిరర్థకములని నాభావమని తలంపఁగూడదు. భగవ___ ము నేవియుఁ దెలుపఁజాలవనియు నాపరతత్త్వ మవాఙ్మానసగోచర మనియు నాభావము. ఈ ప్రమాణములవలనిలాభము లేవనఁగా సత్కర్మముల నాచరించుచుఁ దొలుతఁ దత్ఫలములను గోరు చుండి కొంతకాలమున కవి ఫలాభిసంధిరహితములుగా నాచ రింపఁబగు నసునూహ కలుగఁగా శ్రద్ధాభక్తులతో నట్లే వాని నాచరించుచు నద్దానివలన నహంకారము తొలఁగఁ బె లం గన్నఁ బూజించుచుఁ దదుక్తుల నాలకించి యందుఁగలరహస్య ముల నారి నాశ్రయించి యెఱుంగుచు వాని నోపినంతదనుక నాచరణమునకుఁ దెచ్చుకొనుచుఁ దనకంటెఁ బామరుల కవ్వా నిని బోధించుచు వారినాచరింపఁజేయుచుఁ గ్రమముగా భగవ

దనుగ్రహమునకుఁ బాత్రుఁడగుటయే యని యెఱుంగవలయును. తర్వాతఁ గలుగఁదగినజ్ఞాన ముపనిషత్తులనుండి యెఱుంగఁదగును. అవియుఁ జేయిపట్టుకొని పిలుచుకొనిపోయి యిది మోక్షస్థానమని చూపఁజాలవు. ఏల? మోక్షమునకు నొకతావు లేదు. వైకుంఠమని కొందఱు, కైలాసమని కొందఱు, సత్యలోకమని కొందఱందురే యన్న నామాటలు వంచకులవని యెఱుంగవలయు. ఒక్కలోకమున నొక్కనగరమున నొక్క సౌధమున నొక్కచోట రమ్య రత్నఖచితసింహాసనమున నా పరమేశ్వరుం డుండునే నతఁడు మనవంటివాఁడో సుంత యుత్తముఁడో లేక యుత్తమోత్తముఁడో యగునుగాని పరతత్త్వశబ్దవాచ్యుఁడు కాఁడు. ఈవిషయమునఁ బ్రమాణములఁ గొన్నింటిం బరిశీలింతము.

"అనేజదేకం మనసో జవీయో నైతద్దేవా ఆప్నువన్పూర్వమర్షత్,
తద్ధావతోఽన్యానత్యేతి తిష్ఠత్ తస్మిన్నపో మాతరిశ్వా దధాతి. ౪
తదేజతి తన్నైజతి తద్దూరే తద్వదంతికే,
తదంతరస్య సర్వస్య తదుసర్వస్యాస్య బాహ్యతః. ౫
యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవానుపశ్యతి,
సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే. ౬
యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవాభూద్విజానతః,
తత్ర కో మోహః కశ్శోక ఏకత్వమనుపశ్యతః. ౭
సపర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమస్నావిరగ్ం శుద్ధమపాపవిద్ధం,
కవిర్మనీషీ పరిభూస్స్వయంభూ ర్యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధాచ్ఛా
శ్వతీభ్యస్సమాభ్యః." ౮

ఈశావాస్యోపనిషత్తు.

(ఆత్మత__ మేకరూపముగఁ జలింపకయుండుననియు, సర్వ భూతములయందు, నేకమై యుండుననియు నాకాశమువలె సర్వవ్యాపకమనియు, నామరూపములుగల ప్రపంచమునకు వెలుపల లోపల వ్యాపించియున్నదనియు నతనికిఁ బుణ్యపాపములు లేవనియు సర్వద్రష్ట సర్వజ్ఞుఁడు ననియు సారము.)

"స యథోర్ణనాభిస్తంతు నోచ్చరేద్యథాగ్నేః క్షుద్రా విస్ఫులింగా వ్యుచ్చరన్త్యేవమేవాస్మాదాత్మనస్సర్వే ప్రాణాస్సర్వే లోకాస్సర్వే దేవాస్సర్వాణి భూతాని వ్యుచ్చరంతి తస్యోపనిషత్సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్."

(బృహదారణ్యకము ౪ అధ్యా ౧వ బ్రాహ్మణము.)

(అగ్నినుండి మిణుఁగురులు పుట్టునట్లు ఆత్మతత్త్వమునుండి యెల్ల లోకము లెల్ల దేవతలు పుట్టుదురని సారము.)

"స బ్రహ్మా సశివస్సేంద్ర స్సోఽక్షరః పరమస్స్వరాట్,
సఏవ విష్ణుస్సప్రాణ స్సకాలోఽగ్నిస్సచంద్రమాః." ౭

కైవల్యోపనిషత్తు.

(ఆపరమాత్మయే బ్రహ్మవిష్ణ్వాదులు అదికాని దేదియు లేదని సారము.)

"తదువాహోవాచ. పంచమహాభూతకారణం తటిత్కూటాభం తద్వచ్చతుఃపీఠం, తన్మధ్యేతద్వచ్చతుః పీఠమ్. తత్త్వప్రకాశోభవతి. సోఽతిగూఢః. అవ్యక్తశ్చ, తత్ జ్ఞానప్లవాధిరూఢేన జ్ఞేయం. తద్బాహ్యాభ్యంతరలక్ష్యం. తన్మధ్యే జగల్లీనం. తన్నాదబిందుకళాతీత మఖండమండలం. తత్సగుణ నిర్గుణస్వరూపం తద్వేత్తా విముక్తః.

ఈచెప్పఁబడినదే పరమాత్మస్థానము. దాని నెఱింగినవాఁడే ముక్తుఁడు. పరమాత్మస్థాన మొకచోటుగాదని దీనిసారము.)

"అణోరణీయా న్మహతో మహీయా
నాత్మాగుహాయాం నిహితోఽస్య జంతోః,
తమక్రతుం పశ్యతి వీతశోకో
ధాతుః ప్రసాదా న్మహిమాన మీశమ్."

(అణువులలో నణువు. మహత్తులలో మహత్తు. పరతత్త్వ మని సారము.)

"యస్మాత్పరం నా పర మస్తికించి ద్యస్మా న్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్,
వృక్షఇవ స్తబ్ధో దివితిష్ఠత్యే కస్తేనేదం పూర్ణం పురుషేణసర్వమ్.."

తైత్తిరీయము ౪ ప్రశ్నము.

(దేనికన్న నుత్కృష్టముగాని యితరముగాని లేదో నణువు మహత్తు లేదో యాపరంజ్యోతియే సకలమునందు నిండియున్న దని సారము.)

"ప్రశాసితారం సర్వేషా మణీయాం స మణోరపి,
రుక్మాభం స్వప్నధీగమ్యం విద్యాత్తం పురుషం పరమ్." ౧౨

మనుస్మృతి. ౧౨ అధ్యా.

"కవిం పురాణ మనుశాసితార మణోరణీయాంస మనుస్మ రేద్యః,
సర్వస్యధా తారమచింత్యరూప మాదిత్యవర్ణం తమసః పరస్తాత్." ౯

భగవద్గీత. ౮ అధ్యా.

"త్వమక్షరం పరమం వేదితవ్యం త్వమస్య విశ్వస్య పరం నిధానమ్,
త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా సనాతన స్త్వం పురుషోమతో మే." ౧౮

"కాలోఽస్మి లోకక్షయకృత్ప్ర వృద్ధో
లోకా న్సమాహర్తు మిహ ప్రవృత్తః,
ఋతేఽపి త్వా న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః." ౩౨

గీత. ౧౧ అధ్యా.

ఇట్లు ప్రమాణములను జూపఁబూనిన సకలశ్రుతిస్మృతిపురాణేతిహాసముల నొక్కచో వ్రాయవలసివచ్చును. గ్రంథ పులాకన్యాయము ననుసరించి యిటఁ గొన్నింటిం జూపితిని. వీనింబట్టి పరిశీలింపఁగా సకలమునకు హేతువు తానై తన కొక హేత్వంతరము లేకయుండునదియే పరతత్త్వమనియు, దానికంటె నల్పపదార్థముగాని యధికవస్తువుగాని లేదనియు, నది లేనితావే లేదనియు, నది కానిదేదియు లేదనియు స్పష్టమయ్యెడిని. అట్టితత్త్వమును నారాయణశబ్దముచేతఁగాని శంకరశబ్దముచేతఁగాని విధాత్రునామమునఁగాని మఱేనామమునఁగాని పిలువవచ్చును. ఎల్లచో వ్యాపించియుండు పరబ్రహ్మమున కొకలోకమే నివాసమని యదియే యుత్కృష్టలోకమని యొకనామమే యామహనీయతత్త్వమునకుఁ గలపేరులలో శ్రేష్ఠమని తక్కుంగలనామములు శ్రేష్ఠములు కావని పలుకుట వెఱ్ఱితనమునఁగాని మఱేమగును?

వైకుంఠాదిలోకము లున్నయట్లు ప్రమాణములు కలవు కదా యని యడుగవచ్చును. కలవనుట సత్యమే. కాని యవి యేల కల్పింపఁబడినవో దానికారణ మరయవలయును.

> "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా"

అన్న ప్రాచీనసూక్తియు,

> "న తే రూపం న చాకారో నాయుధాని నచాస్పదమ్,
> తథాపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే."

అన్నసూక్తియు నెల్ల రెఱింగినవియేకాని క్రొత్తవి కావు. భక్తుఁడు ధ్యానించుటకై రూపము కల్పింపఁబడినది. నివాసములోనగునవియు నట్లే. సర్వవ్యాపకునిగా ధ్యానించువా

రరుదు. తొలుదొలుత ధ్యానయోగము నభ్యసించువారు భగవంతుఁ డొకలోకమున నొకరమ్యహర్మ్యమున నొకదివ్యసింహాసనమున నున్నయట్లు కల్పించుకొనఁదగు. ఒక్కనామము నిష్ఠానుసారము కల్పించుకొనవలయు. ఆలోకమున నాయింట నాపీఠమున నానామమున నున్నవాఁడు భగవంతుఁడు కాకపోఁడు. సర్వవ్యాపకుఁడుకదా. కాని యాధ్యానమే సర్వకాలము చేయందగదు.

"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యోమాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయిపశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి సచమే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూతస్థితంయోమాం భజ త్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే." ౩౧

గీత. ౬ అధ్యా.

అను నీభగవదుక్తిప్రకారము ధ్యానముచేయ నభ్యసింపవలయును. కనఁబడినవస్తువు లెల్ల భగవన్మయములుగాఁ బరికించుటయే యాధ్యానమునకు ఫలము అట్లు సర్వవ్యాపకున కొక్కలోకమే నివాసమనియు దానిపేరే వైకుంఠమనియో కైలాసమనియో, సత్యలోకమనియో యుండుననియు, ముక్తిస్థాన మదియే యనియుఁ గల్పించుట పరిహాసాస్పదముకాక మఱియేమగును? దృశ్యమగునదియంతయు నశ్యమేగాని స్థిరమగునది కాదు. పరమాత్మేతరమంతయు నశించునదియే యని యెఱుంగవలయు. పురాణాదులయం దట్లేల సుస్థిరలోకములు కల్పింపఁబడిన వందురేని పామరులకు శ్రద్ధాభక్తులు కుదురు

టకే యని యెఱుంగనగు. అట్లు కల్పింపఁబడకయున్న భక్తి యనునదియే నశించును.

పురాణములయాశయము లతిగూఢములు. వానిని జక్కఁగా నెఱుంగుట మహాకష్టము. ఎల్లకర్మముల కందు ఫలములు గలవు. వానివానియధికారము ననుసరించి దేవతాలోకములు ధ్యానగమ్యములుగాఁ జేయఁబడినవి. అంతియగాని యొక్కనికొఱ కన్నిపురాణములును జెప్పఁబడలేదు. ప్రతిప్రాణియు వరుసగాఁ దరించుమార్గము లాపురాణములయందుఁ జేర్పఁబడియుండును. కావుననే పరస్పరవిరుద్ధములుగా నున్నయట్లు తోఁపఁజేయును. పరిశీలించిన సందేదియు విరుద్ధముగా నుండునది యుండదు. ఉపనిషత్తులయందుఁ గల రహస్యములన్నియుఁ బురాణములయం దిమిడియే యుండును. అవి విధిరూపములుగా నుండును. పురాణములు కథారూపములుగ నుండును. ఉపనిషత్తులు పరిపక్వాంతఃకరణులకే పనికి వచ్చును. పురాణములు పరిపక్వాపరిపక జీవులకెల్లఁ బనికి వచ్చును. ఎట్టికర్మముల నాచరించినవారలకైన నందుఁ దరించుమార్గము కనఁబడును. అకారణముననే యేవిషయము ననువదించుచున్న నదియే యుత్తమోత్తమమని చెప్పఁబడియుండును. ఎవారేమార్గమున భగవంతు నారాధించిన నది యుత్తమోత్తమమే యగుననువిశ్వాసము వారికిఁ గలిగించినఁగాని యశ్రద్ధాని నాచరింపరు. ఎల్లరు నొక్కమార్గమునే యవలంబించునూహ గలవార లేల కారన్న భిన్నభిన్నకర్మముల నాచరించియుండుటయే కారణము. కాఁబట్టి పురాణములన్ని కర్మ

ములకుఁ దగుమార్గములఁ దెలుపునవి యనియే దీనఁగల్గు సారము.

పరమకారుణికుఁ డగుభగవంతుఁ డెల్లరూపములఁ దాల్పఁగలవాఁడనియు, నెల్లతావుల నుండువాఁడనియు నాతనికి విరుద్ధ మగునది యేదియు లేదనియు, నొక్కతావే యాపరాత్పరునకు ముఖ్య మగుననుట మంచిదిగాదనియు, నేలోకమున నున్నయట్లామహనీయునిభావించి యారాధించిన నాలోకమునుండియే ప్రత్యక్షమై భక్తుల ననుగ్రహించుననియు, సర్వనామములు పరమేశునకుఁ జెల్లుననియు, నిశ్చలభక్తి నే నామమునఁ బిల్చినను బలుకుననియు, నొక్కనామమే యాతనికిం బ్రియమనుట పొరపాటనియు, మతధర్మములు వారివారి యధికారమునకుఁ గల్పింపఁబడి యుండుననియు, నంతియకాని యన్నింటియందు గమ్యస్థాన మొక్కవిధముగనే తెలుపఁబడి యుండుననియు, నక్కారణమున నితరమతాచారములను, మతస్థాపకులను దూషించుట నీతిబాహ్యమనియు, వారియభిప్రాయము లిట్టివని తెలిసికొనవలయుననియు, నదియే మంచి పద్ధతియనియు, నాస్థితియందున్న భక్తుఁ డితరుల దూషింపఁ దలంపఁడనియు మన మెఱుంగవలయును. ఈవిషయమును జక్కఁగా విమర్శించి తెలిసికొనువారలకు శివకేశవాది దేవతలయందు భేదబుద్ధి పొడమదనియే దీనిసారము. పొడము నందురేని యతనిబుద్ధి యీవిషయమును జక్కఁగా గ్రహింపలేదని యూహింపవచ్చును.

నటుఁ డొక్కొక్కతఱి నొక్కొక్కవేషమును ధరించును. తదుచితరీతి మెలంగును. ప్రేక్షకు లాతని దద్దా'పవం

తునిగనే భావింతురు. అతనికింగల్గు సుఖదుఃఖములయందుఁ దమరును బాల్గొందురు. అట్లే జగన్నాటకమందుఁ బరమాత్మ కార్యముల ననుసరించి తదనుగుణా ముచితరూపమున నవతరించును. పామరు లారూపమున ననుభవించుసుఖదుఃఖములను నిజముగా ననుభవించుచున్నవాఁడనియే భావింతురు. కాని నిర్లిప్తుఁడని భావింపరు. యోగు లవి కల్పితములని సంభావింతురు. పర కర్మఫలసాక్షియని తలంతురు. ఇదియే సజ్జనులకుఁ బామరులకుఁ గలభేదము. ఈభేదము ప్రాక్కాలమునుండి వచ్చుచున్న దేకాని క్రొత్తదికాదు. ఇది నశించుకాలము రాదనుట మిథ్యగాదు.

భక్తానుగ్రహార్థము భగవంతుఁ డొకరూపమునుదాల్చిన దానినే యవతార మందురు. పైలోకమునుండి దిగుటయని దానియర్థమగునని కొందఱందురు. ఆకొందఱతే పరతత్త్వమున కొక్కలోకము నివాసార్థము గలదనువారని యెఱుంగవలయును. ఆలోక మూర్ధ్వమున నున్నదని వారియూహ. ఊర్ధ్వాధోభాగములు సత్యములు కావని వారు నమ్మరు ఏలోకమున నుండువారు తమరున్నలోక మూర్ధ్వమనియు నింకొక్క లోకము తమకుఁ గ్రిందనున్నదనియు భావింతురు. ఇట్లే యన్ని లోకములనుండువారు నని తెలియనగు. విద్వాంసు లిట్టి భ్రాంతికి మనసునఁ జోటీయరు. వారలే తత్త్వవేత్తలు కాఁగలరు. ప్రాక్పశ్చిమము లెట్లు స్థిరములు కాక యాయాతావులభేదములుగఁ దోఁచుచుండునో ఊర్ధ్వాధోలోకము లట్టిభ్రాంతినిగల్గించునవియని మన మెఱుంగవలయును. సకలబ్రహ్మాండములు పరస్పరాకృష్టములై యాకాశముననే యున్నవి. అన్నియు

నిరాధారములే. పరమేశ్వరుఁడే యాధారమని కొందఱందురు. వారిమతమున నాకర్షణశక్తియే భగవంతుఁడని మనమనుకొనవచ్చును. భూగోళము నాదిశేషువు మోయుచున్నవాఁడన్నవారి మెట్టిదో పైవారి మట్టిదే యనవచ్చును. సమస్తము నశించుకాలమున మిగిలియున్నవాఁడు శేషుఁ డనఁబడును. ఈ యర్థమున వారివాదము సమంజసమే యగును. అట్టివాఁడు పరమేశ్వరుఁడే. ఆతఁ డెల్లర కాధారభూతుఁడే. కాదనువా రెవరు? ఒక్కరూపము తలపై భూమినిడుకొని మోయుచున్నదన్న నది దురాట మనవలయు. భగవదాజ్ఞచే లోకములు నిలిచియున్నవన్న నొననవలయుఁగదా. ఆయా నే తత్త్వవేత్త లాకర్షణశక్తి యందురు.

"మూర్తో ధర్తా చేద్ధరిత్ర్యాస్తతోఽన్య
స్తస్యాప్యన్యోఽస్యైవ మత్రానవస్థా,
అంత్యే కల్ప్యాచేత్స్వశక్తిః కిమాద్యే కిన్నో
భూమేస్సాష్టమూర్తేశ్చ మూర్తిః."

అని భాస్కరాచార్యులు వ్యక్తీకరించిరికదా. పరశక్తు లాపరమేశ్వరునివే యన్నచో సత్యమే యని తలయొగ్గవలయు.

మానవు లుండులోకమునకే మధ్యలోక మని పేరు. స్వర్గ పాతాళము లనునవి యూర్ధ్వాధోభాగములయం దుండుటంబట్టి యిది మధ్యమలోక మనఁబడునని కొందఱందురు. ఈ విషయమగుచర్చ కిది చోటు గాదు. శ్రుతిస్మృతిపురాణేతిహాసము లీమర్త్యలోకధర్మములనే విశేషించి తెలుపును. మానవుల నుత్తమపదము నొందఁజేయ నవి పాటుపడును. సకల కర్మముల నాచరింపఁదగులోక మిదియే. స్వర్గాదిలోకము

యందు ననుభవింపఁదగుఫలముల కీలోకమున నొనరించిన కర్మము లేకదా హేతువు లగును? ఈలోకమున ననుభవింపఁ దగుసుఖములును గొన్ని కలవు. స్వర్గాదిలోకముల ననుభవింపఁగా మిగిలినఫలముల నీలోకమున ననుభవింపవలయును. పశులాయాతావుల కరిగి యాహారమును గొని రాత్రియం దొక్కచోటఁ జేరి సుఖించుట మనము చూచుచున్నవారము. అట్లే మర్త్యలోకమున నాయాయితావుల నెన్నియో కర్మము లాచరించి తత్ఫలముల ననుభవింపఁ దగులోకమున కరిగి యందు జీవుఁ డనుభవించును. ఆలోకములకుఁ బుణ్య లోకము లనిపేరు. ఈవిషయము నీక్రింది ప్రమాణవాక్యములు దృఢపఱచుచున్నవి.

“పృథివ్యాం భారతం వర్షం కర్మభూమి రుగాహృతా,
కర్మణః ఫలభూమిశ్చ స్వర్గం చ నరకం తథా. ౨
తస్మిన్ వర్షే నరః పాపం కృత్వా పుణ్యం చ భోద్విజాః,
అవశ్యం ఫలమాప్నోతి అశుభస్య శుభస్య చ. ౩
బ్రాహ్మణాద్యాః స్వకం కర్మ కృత్వా సమ్యక్సుసంయతాః,
ప్రాప్నువంతి పరాం సిద్ధిం తస్మిన్ వర్షే న సంశయః. ౪
ధర్మం చార్థం చ కామం చ మోక్షంచ ద్విజసత్తమాః,
ప్రాప్నోతి పురుషస్సర్వం తస్మిన్ వర్షే తు సంయతః. ౫
ఇంద్రాద్యాశ్చ సురాస్సర్వే తస్మిన్ వర్షే ద్విజోత్తమాః,
కృత్వా సుశోభనం కర్మ దేవత్వం ప్రతిపేదిరే. ౬
అన్యేఽపి లేభిరే మోక్షం పురుషాస్సంయతేంద్రియాః,
తస్మిన్ వర్షే బుధాశ్శాంతా వీతరాగా విమత్సరాః. ౭
యేఽచాపి స్వర్గే తిష్ఠంతి విమానేన గతజ్వరాః,
తేఽపి కృత్వా శుభం కర్మ తస్మిన్ వర్షే దివం గతాః. ౮

నివాసం భారతే వర్ష ఆకాంక్షంతి సదా సురాః,
స్వర్గాపవర్గఫలదే తత్పశ్యామః కదా వయం. ౯

మునయః.

యదేతద్భవతా ప్రోక్తం కర్మ నాన్యత్ర పుణ్యదం,
పాపాయ వా సురశ్రేష్ఠ వర్జయిత్వా చ భారతం. ౧౦
తతస్స్వర్గశ్చ మోక్షశ్చ మధ్యమం తచ్చ గమ్యతే,
నవాన్యత్ర చ మర్త్యానాం భూమౌ కర్మ విధీయతే. ౧౧
తస్మాద్విస్తరతో బ్రహ్మన్నస్మాకం భారతం వద,
యది తే హి దయాస్మాసు యథావత్థ్సితిరేవ చ. ౧౨

బ్రహ్మా.

తదేతద్భారతం వర్షం సర్వబీజం ద్విజోత్తమాః. ౬౬
బ్రహ్మత్వమమరేశత్వం దేవత్వం మరుతాం తథా,
మృగయక్షాప్సరోయోనిం తద్వత్సర్పసరీసృపాః. ౬౭
స్థావరాణాం చ సర్వేషామితో విప్రాశ్శుభాశుభైః,
ప్రయాంతి కర్మభూర్విప్రా నాన్యా లోకేషు విద్యతే. ౬౮
దేవానామపి భో విప్రాస్సదైవైష మనోరథః,
భారతే భవమాప్స్యామో దేవత్వాత్ప్రచ్యుతాః క్షితౌ. ౬౯
మానుష్యం కురుతే యత్తు తన్న శక్యం సురాసురైః,
తత్కర్మనిరతైస్తైస్తు తత్కర్మక్షపణోన్ముఖైః. ౭౦
న భారతసమం వర్షం పృథివ్యామస్తి భో ద్విజాః,
యత్ర విప్రాదయో వర్ణాః ప్రాప్నువంత్యభివాంఛితం. ౭౧
ధన్యాస్తే భారతే వర్షే జాయంతే యే నరోత్తమాః,
ధర్మార్థకామమోక్షాణాం ప్రాప్నువంతి మహాఫలం. ౭౨

ప్రాప్యతే యత్ర తపసః ఫలం పరమదుర్లభం,
సర్వదానఫలం చైవ సర్వయజ్ఞఫలం తథా, ౭౩
తీర్థయాత్రాఫలం సమ్యగ్గురుసేవాఫలం తథా,
దేవతారాధనఫలం గార్హస్థ్యే చైవ యత్ఫలం. ౭౪
యత్ర దేవాస్సదా హృష్టా జన్మ వాంఛంతి శోభనం,
నానావ్రతఫలం చైవ నానాశాస్త్రఫలం తథా. ౭౫
అహింసాదిఫలం సమ్యక్ఫలం సర్వాభివాంఛితం,
బ్రహ్మచర్యఫలం చైవ స్వాధ్యాయేన చ యత్ఫలం. ౭౬
యత్ఫలం వనవాసేన సన్న్యాసేన చ యత్ఫలం,
ఇష్టాపూర్తఫలం చైవ తథాన్యచ్ఛుభకర్మణాం. ౭౭
ప్రాప్యతే భారతే వ న చాన్యత్ర ద్విజోత్తమాః,
కశ్శక్నోతి గుణాన్వక్తుం భారతస్యాఖిలాన్ ద్విజాః." ౭౮

బ్రహ్మపురాణము. ౨౭ అధ్యాయము.

మన లోకమున భారతవర్ష ముత్తమోత్తమమని యీపై నుదహరించిన ప్రమాణము తెలుపుచున్నదికదా. ఇతరపురాణములయందుఁగూడ దీనికి వివ. ములగు ప్రమాణములు కానరావు. ఈవిషయమునే భగవంతుఁడు శ్రీకృష్ణమూర్తియు గీతాశాస్త్రమునందు మూఁడవయధ్యాయమునందు

"సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,
అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్టకామధుక్. ౧౦
దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతశ్శ్రేయః పరమవాప్స్యథ. ౧౧
ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨

యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
తే త్వఘం భుంజతే పాపాః యే పచంత్యాత్మకారణాత్." ౧౩

అని యర్జునున కుపదేశించెను. యజ్ఞరూపకర్మముల నొనరించి మానవులు దేవతలను దృప్తులగునట్లు చేయవలయుననియు, దానికిం గృతజ్ఞులై దేవతలు మానవుల కష్టభోగములను సమకూర్పవలయుననియు, నాసుఖములనుమాత్ర మనుభవిం చుచు వారికిఁ దృప్తిచేయ నెంచకయున్నచో మానవులు కృతఘ్నులగుట దొంగలనఁబడుదురనియు, దేవతలకు యజ్ఞము లచేఁ దృప్తిని గల్పించి యవలఁ దచ్ఛేషమును భుజించిన సర పాపములు తొలంగుననియు, నట్లుచేయక తామే భుజించినఁ బాపములనే యనుభవింతురనియుఁ దాత్పర్యము. దీనిచేతం గూడఁ గర్మభూమి మర్త్యలోకమే యనియు నందు భారత వర్షమేయనియు సారము. కర్షకుఁడు పొలము చక్కఁగా దున్ని పండించి యతిథులఁబోషించునట్లు మర్త్యలోకవాసులు సత్క ర్మముల నాచరించి యితరలోకవాసుల సంతృప్తులనుగా నొన రింతురు. పొలము పండకయున్న నెల్లరు నన్నాతురులై క పడునట్లు మర్త్యులు కర్మముల నాచరింపకయున్న స్వర్గలోక వాసులకుఁ దేజఃపుష్టు లుండవు. వీరివలన నట్టిమహోపకారము నొందినదేవత లాయుపకారమునకుఁ బ్రతుపకారము చేయు చుందురు అనుటచే భారతవర్షము కర్మభూమియగుట నిందు జన్మించినఁగాని తరణోపాయసాధనము లగుసత్కర్మముల నాచ రింప వలనుపడదు. భారతవర్షముగాక తక్కుంగలభూగోళ భాగములయందు నట్టికర్మముల నాచరింపఁగూడదా యన్న నొ ననవలయును. ద్వీపాంతరములయందుఁ గర్మముల కవకాశము

లేదు. ఇట్లు చెప్పుట పక్షపాతముకాదా యన్నఁ గాదనవల యును. పరమకారుణికు లగుమహర్షులు పక్షపాతముగలవా రన్నఁ బాప మొనఁగూడును. భారతవర్షవాసులే భగవత్కరుణకుఁ బాత్రులా, తక్కినవారు కారా యని యడుగుదురేని మహామునులభావము మీకుఁ దెలియదనియే వారలకు బదులీవలయును.

యజ్ఞాదికర్మముల నాచరింప భారతవర్షమే తగినది. తక్కినభూభాగములు కావు. ఇందే వేదములకు స్మృతులకుఁ బురాణములకు మఱియుఁగల గ్రంథరాజములకుఁ బ్రవృత్తి గలదు. తక్కినతావుల నట్లు లేదు. ఇకారణమున నందఱి కంటె వీ రుత్కృష్టు లనరాదు. వేదాదులకుఁ బ్రవృత్తిలేని తావుల నుండువారు భగవదనుగ్రహమునకుఁ బాత్రులుకారని యే పురాణములును దెలుపలేదు. భగవంతు నారాధించు మార్గములు వేలువేలుప తుల నుండును. అం దీమార్గ మీ వర్షమున కనుకూలముగా నుండును. దీ పాంతరముల వేఱు మార్గము లుండును. ఏమార్గముల ననుసరించినను భగవంతుని కృపకుఁ బాత్రులు కావచ్చును. జ్ఞానమున కెల్లరు పాత్రులే యగుదురు.

"శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప,
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే." 33

అన్నభగవదుక్తియే పైవాక్యమునకుఁ బ్రమాణ మగును. యజ్ఞముకూడఁ ద్రివర్ణములకేకాని శూద్రవర్ణమునకుఁ జెప్పఁబడలేదు. అంతమాత్రమున వారికి లోపము కలదా. వేదోక్త యజ్ఞము శూద్రులకు విధింపఁబడినది.

"వృక్షాన్ ఛిత్వా మహీం భిత్వా హత్వాశు క్రిమికీటకాన్,
కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైః ప్రముచ్యతే. ౯
యో న దద్యాద్ద్విజాతిభ్యో రాశిమూలముపాగతః,
స చోరస్స చ పాపిష్ఠో బ్రహ్మఘ్నం తం వినిర్దిశేత్. ౧౦

పరాశరస్మృతి. ఆచారకాండము.

దేవతలను యజ్ఞములచే నారాధింపవలయును. లేకున్నఁ బాపముగలుగునని బ్రాహ్మణాదులకు విధించినట్లే శూద్రులకుఁ దమ్మాశ్రయించినవారికి రాశినుండి ధాన్యదానముచేయుటయే యొకయజ్ఞ మనఁబడుననియు దాన సకలపాపములు నశించుననియుఁ గృషికర్మమున ననేకపాపములు గలుగుననియు నీఖలయజ్ఞము నవాని నడంచుననియుఁ దమ్మాశ్రయించినవారికి ధాన దానమున సంతృప్తిగలిగింపకయున్నను బాప మొదవుననియుఁ బైవిధి శాసించుచున్నది. బ్రాహ్మణక్షత్రియవైశులకుఁ జెప్పఁబడినయజ్ఞము శూద్రుల కేల విధింపఁబడలేదని ప్రశ్నించుట యంతమంచిదిగాదు వారివారికిఁ దగినయట్లు కర్మములు శాసింపఁబడినవి. కాని ఫలము సమానము. బ్రాహ్మణుఁడు యజ్ఞముచేసి పాపనిర్ముక్తుఁ డగునట్లు ఖలయజ్ఞమున శూద్రుఁడు సకలపాపనిర్ముక్తుఁడగునని మహర్షులు విధించిరికదా. దీనఁ బక్షపాతముకలదా? ఉండిన నది శూద్రజాతియందే యనవలయు. యజ్ఞప్రవృత్తికి ఫలమేమనఁగా ద్రవ్యత్యాగమే. బహువిధశ్రమముల కోర్చి సంపాదించినధనమును సత్కార్యమునందు వ్యయించుట యనఁగాఁ దాత్పర్య మేమి? ధనమును దాఁచిపెట్ట వలయుననుకోరిక లేకుండఁజేయుటయు దానఁ బరుల కుపకారము గలుగునట్లు చేయుటయు ననునివిగాక

మఱేమి? ద్రవ్యాశ వదలినఁగాని భగవదనుగ్రహపాత్రుఁడు కాఁజాలఁ డనుటయే దీనినుండి నేర్చుకొనఁదగినవిషయము.

భారతవర్షవాసులకుఁ జెప్పఁబడినకర్మము లితరభూభాగ వాసులకుఁ జెప్పఁబడకపోయినంతమాత్రమున 'వారెల్లఁ బాపాత్ములు కారు. మఱికొన్నిమార్గములు వారికిం గలవు. వానిని దప్పక యనుష్ఠించినయెడల వారును భగవంతునిప్రేమమున కర్హులే యగుదురు. సదాచారములు కర్మములు దేశకాలాదుల ననుసరించి యేర్పఱుపఁబడినవి

"యే తత్ర బ్రాహ్మణాస్సమ్మర్శినః, యుక్తా ఆయుక్తాః, అలూక్షా ధర్మకామాస్స్యుః, యథా తే తత్ర వర్తేరన్, తథా తత్ర వర్తేథాః, అథాభ్యాఖ్యాతేషు, యే తత్ర బ్రాహ్మణాస్సమ్మర్శినః, యుక్తా ఆయుక్తాః అలూక్షా ధర్మకామాస్స్యుః, యథా తే తేషు వర్తేరన్, తథా తేషు వర్తేథాః. ఏష ఆదేశః ఏష ఉపదేశః ఏషా వేదోపనిషత్ ఏతదనుశాసనం ఏవముపాసితవ్యమ్." శిక్షావల్లి.

ఒక్కధర్మమే దేశభేదములనుబట్టి మాఱుననియు నందుఁగల యార్యు లెట్టు లద్దాని ననుసరింతురో యట్లే యొనరింపవలయు ననియు నుపనిషత్తు బోధించుచున్నది. ఆర్యులనఁగా నా దేశమున సదాచారనిరతులని యు ము. శ్రౌతకర్మముతప్పఁ దక్కుంగలకర్మము లోకరీతిగా నుండక మార్పునొందియుండును. కాని శ్ర గా నాచరించిన ఫలము సమానమే యని యెఱుంగవలయును కావున మహర్షులతీంద్రియజ్ఞానముగలవారు కావున నాయా దేశములకుఁ దగినట్లులు ధర్మప్రవృత్తి నెఱింగించిరనియుఁ బక్షపాతముగలవారు కారనియు వారు చెప్పిన

చొప్పునఁ బ్రవర్తించుటయే యుత్తమమార్గమనియు, వారి నిందించుట సర్వక్షేమనాశనహేతువనియు నెఱుంగందగును.

అవతారములు.

భగవంతునియవతారము భక్తానుగ్రహార్థమే యనుట స్పష్టము. ఆరూపమే యాభగవంతుని దనరాదు. ఆ రూపమప్పటి కార్యమునకుఁ దగినది. కాని యది శాశ్వతముగా నుండునది కాదు. వరాహరూపము భగవంతుఁ డొకకార్యమునకై యంగీకరించి యప్పని కాఁగా దానిని వదలినను భక్తుఁ డారూపమున ధ్యానించినచో నాతనిధ్యానము శ్రద్ధాయుక్తమగునేని యాసర్వేశ్వరుఁ డాతనికి నిష్టమగు నావరాహరూపముననే దర్శనమొసంగి రక్షించును. అంతియగాని వైకుంఠమున నొక్కసౌధమున వరాహరూపమున మహావిష్ణు వుండు ననరాదు. ఈవిషయ మెల్లరకుఁ దెలిసినదియే. దీనిం బట్టియే భగవంతుఁ డెల్లరూపములుగలవాఁడనియు, నేభక్తుఁ డేరూపమున ధ్యానించిన నారూపముననే దర్శనమిచ్చు ననియు నిశ్చయింపవచ్చును. ఈసిద్ధాంతము చలించునది కాదు. ఇట్టులుండ శివకేశవులు వేఱనుట యెట్లో తెలియఁజాలకున్నాఁడను. శివరూపము సర్వేశ్వరునకు విశేషప్రీతిప్రదము కాదేని యతఁడు సర్వేశ్వరుఁ డెట్లగును. వైకుంఠము కాక తక్కిన లోకము లామహాత్మునకుఁ బ్రియములు కావేని సర్వసముఁ డెట్లగును? పుణ్యపాపములఫలముల ననుభవించువారి నిష్పక్షపాతదృష్టిం జూడఁడేని సర్వసాక్షి యెట్లగును? ఇట్టివాదములు చేయుచో నాపరమపురుషుని యచింత్యగుణముల క్షీణింపఁ

జేయఁబూని పాపము సంపాదించుకొనుట కాక వేఱొకమంచి ఫలము సంపాదింప నవకాశము లేదనియే యిందలిసారము.

చతుర్భుజములుగలిగి శంఖచక్రగదాపద్మములు దాల్చి పీతాంబరధారియై భగవంతుఁడు వైకుంఠమున నుండునన్న శిరసావహింపవలసినదే. కాని యాచిహ్నములుగలిగి యాలోకమున నున్నవాఁడే భగవంతుఁడన్న నంగీకరింపరాదు. ఆవాదము నిస్సారమైన దనవలయు. అట్లు బోధించువారలకు భగవంతుఁడు సర్వేశ్వరుఁ డనుదృఢజ్ఞానము లేదనియే తోఁచెడును. వైకుంఠమున నంతప్రీతియుఁ గైలాసమునఁ నప్రీతియు నాపరమేశ్వరునకు నుండు నేని యతఁడు వైకుంఠమునకు మాత్రమే యధిపతి యనఁబడు భగవత్కళాలేశసంభూతుఁడగును. అంతియకాని సర్వలోకేశ్వరుఁడు కాఁడు ఇంతమాత్రమామహాత్ముని ప్రభావము నోరఁజాలమేని తత్కృపకుఁ బాత్రులమేలాగుగా నగుదుమో యూహింపఁదరము కాదు. ఇట్టివాదములు చేయఁబూనుట భగవద్భక్తి సంపూర్ణముగఁ గుదురక యజ్ఞానము సుంతయుండిన స్థితియాటచేతనే యని కొందఱు పెద్దలు పలుకుదురు. సావధానముగా నాలోచించిన నావాక్కు సరియే యని తోఁచును. భగవంతునకుఁ బక్షపాతము దేనియందు లేదేని యొక్కరి నెక్కుడుగఁ బ్రేమించుటయు వేఱొక్కని ప్రేమింపకయుండుటయు నేల యని యడుగవచ్చును. శ్రీభాగవతమునందు

"స బ్రహ్మణస్స్వపరభేదమతిస్తవ స్యా
త్సర్వాత్మనస్సమదృశస్స్వసుఖానుభూతేః,

సంసేవతాం సురతరోరివ తే ప్రసాద
స్సేవానురూపముదయో న విపర్యయోఽత్ర." ౬

౧౦ స్కం.

అనువాక్యము కలదు. పరాత్మభూతుఁడు సమదర్శనుఁడు నిరతిశయాత్మసుఖానుభూతియు నగుపరమేశ్వరునకుఁ దనవాఁడని, పరుఁడను భేదభావము లేదు. కాని యెవా రాపరమాత్మను సత్కర్మములకు ఫలముగా సేవింతురో వారలకు నీయనుగ్రహము కల్పవృక్షముభంగి ఫలమునిచ్చును. సేవింపనివారల కది లేదు. ఇంతమాత్రమున భగవంతునకు భేదభావము కలదనరాదు. కల్పతరువు సమీపమునకుఁ బోవనివారలకు దానివలనఁ గలుగుఫలాదిలాభము లెట్లు గలుగును! చెంతకుఁ రాని పై దానికి గోపము కలదనవచ్చునా?

ఈ ప్రమాణమునుబట్టి యించుక యోజించిన భగవంతునకు నిది నాదనునదియే లేదనియు నితరమని చెప్పఁదగినదియే యుండ నవకాశము లేదనియుఁ బోడకట్టును. వైకుంఠముపయి నభిమానము హెచ్చుసుమాట యేటఁగలిసెఁగదా. శ్వేతదీపనాథునిగాఁగాని, వైకుంఠనాయకునిగఁగాని, కైలాసపతినిగాఁగాని మఱి యే బ్రహ్మాండప్రభునిగఁగాని భావించి సేవించినఁ జాలును. ఆపరమకారుణికుఁడు వాంఛల నొసఁగుకరుణను వారిపైఁ బొలయించును ఆయారాధనము చేయునట్లు చేసిన దేది? వారిసత్కర్మమే. అది యాచరింపకుండఁ జేయున దేది? దుష్కర్మమే. వారినెల్ల సర సాక్షి గావునఁ జూచుచునే యుండును. భాగవతము ప్రమాణ మనువారలు దీనిం గాంచియైన దుర్వాదముల మానుదురుగాక.

అవతారకారణములు.

పరసాక్షి యగుపరమేశ్వరుఁడు భక్తానుగ్రహము లోకమున నవతరించును. ఎట్టితరుణమునందు? మర్త్యలోకవాసులశక్తులు. వారలకుఁ గీడుసేయఁదలఁచురాక్షసులు చెలరేఁగుచున్నపుడును, ధర్మము నశించునపుడు, దానిమూలమున నధర్మము తలయెత్తునపుడు తనమాయ నంగీకరించును. ఆప్రకృతి యొకరూపమును గల్పించును. అది యప్పటికార్యనిరవహణము నందు సమర్థమై యుండును. ఈవిషయమును

"అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్,
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా. ౬
యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత,
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం. ౭
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే." ౮

గీత. ౪ అధ్యా.

అను నీ శ్రీకృష్ణవాక్యములు స్థిరపఱచుచున్నవి.

"మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే. ౧౦
అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితం,
పరం భావమజానంతో మమ భూతమహేశ్వరం." ౧౧

౯ అధ్యా.

అను నీహరివాక్యములును సాయపడుచున్నవి.

"ఏకో దేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా,
కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ."

అని శ్రుతియుఁ బైనుదాహరించిన యభిప్రాయమునకుఁ దోడ్పడుచున్నది.

కొందఱు ప్రకృతియన్న నదరిపడుదురు. ప్రకృతి నవలంబింపకయున్నచో భగవంతుఁడు కదలఁజాలఁడని వారెఱుంగరు.

"ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః,
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్."

౯ అధ్యా.

అను నీ గీతావాక్యము వారికి బోధింపఁగలదు. ప్రకృతింగూడకయున్నచో దేహధారియే పరమేశ్వరుఁడు కాఁజాలఁ డన్న విషయము వారికిఁ దోఁపదోకో! వారివిషయ మట్లుండుగాక. ధర్మహాని కోరకు నిర్గుణుండయ్యు సగుణుండై రూపమును దాల్చి తనమహత్త్వమును లోకులకుఁ దెలిపి యధర్మము నడంచి యారూపమును వదలును. అది కొందఱ కర్చారూపముగా నుండును. భక్తాంతరంగములయం దారూపము సర్వదా యుండునదియే. ఆరూపములనే యవతారము లందుము.

సర్వసాక్షియైనచో దుర్జనుల వధింపనేల? అది పక్షపాతముకాదా యనవచ్చును. భగవంతున కెల్లరయం దొక్క విధమగు పక్షపాతమే (దయయే) కలదు. కాని యొక్కొక్కరి యం దది వేఱువిధముగా నున్నయట్లు తోఁచును. కరుణానీరధి యగుపరమాత్మ యెల్లరకు నుపకారమే చేయును. అది యొకానొకరియందు నపకారముగా నగునట్లు తోఁపఁజేయును. వైద్యుఁ డెల్లరోగుల కుపకారమునే చేయఁ బ్రయత్నించును.

కాని యతఁ డిచ్చునౌషధము రోగము ననుసరించి మాఱుచుండును. ఫల మెల్లర కారోగ్యము కల్గుటయేకదా. అట్లే కర్మానుసారముగా నాపరమేశ్వరుఁడు కొందఱపై నాగ్రహమును గనఁబఱచును. బాహ్యదృష్టికే యది యట్లగపడును. పరమా దృష్టి కది కరుణగనే తోఁచును. హిరణ్యకశిపునందును బ్రహ్లాదునందును భగవంతునిదృష్టి సమమే. దానివలనిఫలము సమానమే. దానిని గనఁబఱచుపద్ధతిమాత్రము వేఱు. వధరూపమున హిరణ్యకశిపుని, వరప్రదానరూపమునఁ బ్రహ్లాదుని ననుగ్రహించెను. వీరిరువురు పొందుస్థాన మొక్కటియే. కావున భగవంతునకుఁ బక్షపాతము కల దనరాదు. జనకుఁడు తనయుల నందఱ నొక్కగతిఁ గాపాడును. కొందఱ దండించును. కొందఱ నూఱడించును. కొందఱ భయపెట్టును. ఏమైన నొసఁగి కొందఱ ననునయించును. రీతిభేదము లేకాని ఫలభేదము లేదు. వారివారి ప్రకృతుల ననుసరించి రీతిభేదము లవశ్యము లయ్యెను. ఒక్కపద్ధతియే యెల్లరకుఁ బనికిరాదు వారివారికర్మములు భేదములుగానఁ దదనురూపమగుమార్గమున వారికి నుపకారముచేయఁదగు. ఆమార్గము నెఱుంగునుగాన జనకుఁడు పుత్త్రుల నందఱ నొక్కరీతిఁగాక భిన్నరీతుల బాగుచేయును. అట్లే పరమేశ్వరుఁడు పరమకారుణికుఁడయ్యు సర్వజ్ఞుఁడౌట నాయాప్రాణులకుఁ గర్మానుసారముగా నొకమార్గమును నెమకి దాన వారి ననుగ్రహించును. మార్గభేదమును గనుగొని పామరులు తన్మూలము నెఱుంగఁజాలక భగవంతుఁడు పక్షపాతి యందురు. అది మిగులఁ బొరపాటు. ఏయేమార్గముల నెవ్వరి నెప్పుడు చక్కపెట్టవలయునో పరమాత్మ యెఱుం

గునుగాని మనబోంట్లు కది తెలియఁదరమా. మన మే మార్గముల దూషించినను లెక్కగొనక యా దేవాదిదేవుఁడు సమయమువచ్చినపుడు దూషకులనుగూడ ను రించును. తొలుతఁ దన్ను దూషించెనని మది నెంచఁడు. తత్కర్మగతి నెఱుంగునుగాన నది యతని కర్మమే యని తలంచును. వానిని దగినమార్గమునఁ గడతేర్చును. కావున సమదర్శనుఁడు కాఁడనుట మనపాపముననే యని యొప్పుకొనక తప్పదు.

అవతారకారణములలో ధర్మసంస్థాపనము ప్రధానము. రెండవది దుష్టనిగ్రహపూర్వకశిష్టపరిపాలనము. శిష్టు లనఁగా

"న పాణిపాదచపలో న నేత్రచపలో మునిః,
న చ వాగంగచపల ఇతి శిష్టస్య లక్షణమ్."

మహాభారతము అశ్వమేధపర్వము

"ధర్మో నాభిగతో యైస్తు వేదస్సపరిబృంహణః,
తే శిష్టా బ్రాహ్మణాః ప్రోక్తా నిత్యమాత్మగుణాన్వితాః."

కూర్మపురాణము.

"విశేషశబ్దనిర్వృత్తు శేషశ్శిష్టః ప్రచక్షతే,
మన్వంతరేషు యే శిష్టా ఇహ తిష్ఠంతి ధార్మికాః.
మనుస్సప్తర్షయశ్చైవ లోకసన్తానకారణాత్,
తిష్ఠం హ చ ధర్మార్థం తాన్ శిష్టాన్ పరిచక్షతే.
తైశ్శిష్టైః పాలితో ధర్మః స్థాప్యతే వై యుగే యుగే."

మాత్స్యపురాణము. ౧౨౦ అధ్యాయము

"ధర్మేణాధిగతో యైస్తు వేదస్సపరిబృంహణః,
తే శిష్టా బ్రాహ్మణా జ్ఞేయాశ్శ్రుతిప్రత్యక్షహేతవః." ౧౦౯

మనుస్మృతి. ౧౨ అధ్యా

శ్రుతేః ప్రత్యక్షీకరణే హేతవః యే శ్రుతిం పఠిత్వా తదర్థముప దిశంతి తే శిష్టా విజ్ఞేయాః. అని కుల్లూకభట్టు

అను ప్రమాణముల ననుసరించి శిష్టు లనఁగా వేదా ము నెఱింగి జితేంద్రియులగుచు జ్ఞానప్రధానకర్మముల నాచరించుచు నితరులకు వేదా మిట్టిదని బోధించుచు నుండువారని సారము. అట్టిశిష్టులనే భగవంతుఁడు కాపాడఁ బ్రయత్నించును. అంతియ కాని

"సావిత్ర్యాశ్చాపి గాయత్ర్యాస్సంధ్యోపాస్త్యగ్నికార్యయోః,
అజ్ఞానాత్కృషికర్తారో బ్రాహ్మణా నామధారకాః." 3

పరాశరస్మృతి. ౧ అధ్యా.

అనెడిలక్షణములు గలవారు కారు. ధర్మసంస్థాపనము దుష్టుల నిగ్రహించి శిష్టులఁ బరిపాలించినఁగాని కానేరదు. కావునఁ దొలుదొలుత దుష్టుల నిగ్రహింపఁబూనును. దుష్టులకుఁ బరాపకారముచేయుట స్వభావకర్మము. శిష్టులకుఁ బరోపకారము చేయుట స్వభావకర్మము. ఈస్వభావములు రెండును ప్రాక్తన దుష్కృతసుకృతఫలములు.

ధర్మమును రక్షింప నిర్లిప్తుఁడయ్యు నాపరాత్పరుఁడు సాకారుఁడగునన నిఁక నాధర్మమహ ్త్వ మిట్టిదని పొగడ నెవ రి తరము? అది నశింప సర ము నశించుననుట కింకేయుదాహరణము కావలయు? అట్టియవతారము లనేకములు. అందు నిరువదొకండు ప్రధానములని, అందును బది ముఖ్యతమములని పె లందురు. ముఖ్యాముఖ్య ము లనుమాటల క ము లోక మునకుఁ గల్గినయుపకారా నముగ నుండును. అంతియకాని యొక్కయవతారమునకంటె వేఱొక్కయవతారము శ్రేష్ఠమని కాదు. కార ము ననుసరించి కొన్నియవతారములు చిరకాలము లోకమున నుండును. కొన్ని యచిరకాలముననే విర

మించును. ఆయవతారములు మత్స్య, కూర్మ, వరాహ, నార
సింహ, వామన, పరశురామ, శ్రీరామ, బలరామ, బుద్ధ, కల్కి
నామములఁ బ్రఖ్యాతిఁగాంచినవి. బలరామస్థానమున శ్రీ
కృష్ణునిం జేర్చి కొందఱు దశావతారము లివి యందురు.
కొందఱు శ్రీకృష్ణావతార మీదశకమునఁ జేర్పఁదగదందురు.
శ్రీకృష్ణచరిత్రము నంతయుఁ బఠించిన నది దశావతారపరిగణన
మునఁ జేరవనియే తోఁచును. ఇందుఁ జేరినను జేరకున్నను
భగవదవతారములే కాన భేదమేమియు లేదు.

శ్రీరామావతారము.

పరశురామావతారమున కంశావతార మనుప్రసి
కలదు. అది యుక్తముకాదని కొందఱందురు. కాని యుక్త
మనియే నాభావము. అంశావతార మనఁగాఁ గారాణము
యోగ మగుతనువున భగవంతునికళ ప్రవేశించి యాకార్యము
తీర్చును. పిదప నాకళ స్థానమును జేరును. ఒక్కయవ
తారము వేఱొకయవతారముచేఁ బరాభవమునొందుట సంగ
తము గాదు. శ్రీరామునిచేఁ బరశురాముఁడు పరాభవింపఁబడె
నని రామాయణమహాకావ్యమునఁ గలదు కావునఁ బరశు
రామావతార మంశావతార మనఁబడునన్న పలుకు సమంచి
తముగనే యున్నది. పరశురామునియందు భగవత్కళ యుండఁ
గనే శ్రీరాముఁ డెట్లు పరాభవించెనని యడిగినయెడల నది పరా
భవముకాదనియు నాకళ రాముని జేరుటకు సాధనమనియు
సమాధానము. ధనుస్సంగ్రహణరూపమగు మిషచే నా తేజస్సు
శ్రీరామమూర్తియందుఁ జేరెనని యెఱుంగవలయును. దుర్వా
రక్షత్రియతేజస్సును హరించుకార్యమునకే యామునియం

దవి ప్రవేశించెను. ఆకార్యము నెఱవేఱెను. కారాంతరము దాన సాధింపఁదగినది లేకుండెను. సమయమునకై యది వేచి యుండెను. మహత్తరదానవుల నడంపఁదగుకార్యమాసన్న మగుడు నదియేదో యొకవ్యాజమున స్థానమును గలిసెను. ఈయవతారమునఁదప్ప నిట్టికార్యము వేఱొక్కచో సాగలేదు కదా. ఇట్లన్నివిధముల నాలోచించినను బరశురామావతార మంశావతారమనియే తోఁచును. ఈవిషయమును జర్చింపఁ గూడ నిది సమయముకాదు.

వైకుంఠమును విడనాడి శ్రీమహావిష్ణువు భూలోకమున రామరూపమున నవతరించెనని కొందఱందురు. ఇట్లుచెప్పిన భగవంతుని మహత్త్వమునకు లోపముగలుగునని వారూహించినవారు కారని తోఁచెడు. శ్రీరామావతారము భూలోకమునసుండునంతదనుక వైకుంఠవాసునిగా మహర్షులుధ్యానింప ఫలము కలుగదా? ఆలోకమున సేవకులుతప్ప భగవత్సాన్నిధ్యము శూన్యముగ నున్నదియా అని యడుగువారలకు బదులేమి? దీనిసత్య మిది యని యూహింపవచ్చును. భగవంతుఁ డవతరింపఁగనే వైకుంఠమున నుద్యోగముకలవారుతప్ప నెవ రుండరను పామరుల యాశయము పొరపాటు. సర్వవ్యాపియగు భగవంతుఁ డొక్కచో నుండువాఁడు కాఁడు. కావుననే భక్తానుగ్రహార్థ మొకరూపమున నవతరించును. సర్వలోకములలో నుండును. ఎవరేలోకమున నుండువానిగా భావింతురో లేక యేపర్వతభాగముననో యేవృక్షరూపముగ నున్నయట్లో ధ్యానింతురో వారల కారూపముననే తోఁచును. ద్వారకాపురవాసునిగా నొక్కఁడును, గోవర్ధనోద్ధరణము చేయుచున్న

వానిగా నింకొక్కఁడు నేకకాలమున ధ్యానించినయెడల వార
లిరువురకు నట్లే తోఁచి వారిని శ్రీకృష్ణుఁ డనుగ్రహించును.
అంతియకాని యొక్కొక్కలోకము నొక్కొక్కకాలమునఁ
బాడుపెట్టి వేఱొక్కతావున నుండఁడు. కావున శ్రీరామావ
తారమున వైకుంఠము పాడుపడియుండదు. వైకుంఠ మెందుఁ
దన్న నెందున్నయట్లు భావింతురో యందే యది యుండును.
లేదన్న నెందును లేదు. పురాణములయందు దాని కొక్క
చోటును స్థిరపఱచుట పామరులు సర్వవ్యాపకునిగా ధ్యానిం
పఁజాలరనియేకాని వేఱొక్కఁడుకాదు. కనఁబడునదియంతయు
నశించునదియేకాని స్థిరముగా నుండునది యొక్కటియు లేదు.
పర్వతములు స్థిరములుగావాయన్న మానవులదృష్టింబట్టిచూడ
స్థిరము లేకాని యవి భగవంతునివలె స్థిరముగా నుండునవి
కావు. మానవులను గీటకములు చిరకాలజీవులనుగా భావిం
చును. ఏల? వానిదృష్టిచే మానవులు గొప్పవారుగాఁ గానఁ
బడుటయే యందులకుఁ గారణము. త్రిమూర్తులును శాశ్వ
తులుకారు. మహాప్రళయమువఱక నుండువారు. ఆవల నా
మూర్తిత్రయ మొక్కతేజస్సుననే చేరును. పాదరసము లేశ
ములుగానుండి యొక్కటిగా మాఱునుగదా. జలబిందువులు
వేలువేలుగానుండి మరల నొక్కటిగాఁ జేరుట కనఁబడును
గాదే. అట్లే పరరూపము లొక్కరూపముననే యంతర్భూ
తము లగును. ఈనియమము భంగము నొందునది కాదు
కావున రామావతారమున వైకుంఠమున భగవంతుఁ డుండఁ
డన్నవాదము సరియైనదికాదు. పామరుల కట్లు కల్పింపఁబడక
పోయిన శ్రీరామునియందు నెల్లవారలకు భక్తి కుదురదు

అది కుదురవలయుననియే యట్లు కల్పింపఁబడినదని యెఱుంగ
వలయును.

లోకస్థితి - రామకథాకల్పనము.

శ్రీరామావతారమునకు ముందు లోకమున జనులస్థితి యెట్లున్నదని యించుక చర్చించుట యప్రస్తుతప్రశంస కాదు. అంతియగాక ముఖ్యముకూడ నగును. ఈచర్చకు నాధారములు పురాణములు, శ్రీమద్రామాయణము లోనగునవియే. ఆకాశరామన్నపంచాంగ మన్నట్టు ఊహాలపై నూహాలు పారలి పారలి రాఁగా వాని నమ్మి సర్వజ్ఞులనలెఁ బ్రసంగించి యదేదో గొప్పపాండిత్య మనుకొని యు త బ్బి లగు మహాత్ముల ప్రణాళిక ననుసరింపను. ప్రాచీనుల గ్రంథములనే యాధారములుగా గ్రహించి వ్రాయుదును. కేవల మూహాలు సత్యేతరములే తఱచుగా నగును. ఒకానొకప్పు డందుఁ గొన్ని సత్యములు కావచ్చునుగాని వానినే నమ్మి వ్రాయరాదు. మనస్సునఁగలపట్టుదల సత్యమార్గమును గప్పిపుచ్చి తాఁజెప్పఁ దలంచుకొన్నమతమున కనుకూలముగా నొకయూహాను బోడమునట్లుచేయును. సత్యమార్గమునే నెమకఁ బ్రయత్నించువా రరుదుగ నుందురు. అట్టివారియూహాలుకూడ నన్నియు సరియైనవి కావనవచ్చును. ఇఁక మొండిపట్టుదలగలవారియూహాలకు సత్యమునకు నెంతదూరముండునో వేఱుగఁ జెప్పవలయునా?

కొందఱు రామాయణము కేవల కల్పితకథ యందురు. రామచంద్రుఁడే యవతరింపలేఁ డందురు. ఏదో యొకదేశమున నొక్కమహాత్మునిధర్మపత్నిని నాగరకతగల వేఱొకఁ;

డపహరించికొని పోఁగా నతఁడు మరల సాధించికొని తెచ్చు
కొనెనఁట. ఆపడంతిమిన్నం గూడి సంసారయాత్ర గడపెనఁట.
ఆమహాకథ లోకప్రసిద్ధిని గాంచఁగా దానఁగలసారస్యము
నెఱింగి యెవరో యింతటిపుణ్యకథ లేకున్న లోకమునకే హాని
కల్గుననియు, మోక్ష మెల్లరకుఁ జేకూరుమార్గమే నశించు
ననియుఁ దలపోసి తరపడి రామాయణమును సంస్కృత
భాషను వ్రాసిరనియు, దీనిం బఠింప మహాఫల మబ్బుననుట
దబ్బఱయనియుఁ గొందఱు మేధాశక్తిసంపన్నులు చరిత్ర
మును దెలుపు గ్రంథములఁ బఠించి పఠించి యప్పాండిత్యబల
మున నిట్లు పలుకుదురు. వారిపలుకులు వ్రాఁతలు వేదతుల్యము
లనియు యుక్తాయుక్తములనియు నమ్మువారు కొందఱు పురాణ
ముల నితిహాసములను రామాయణమహాకావ్యమును బరిశీలింప
కయే యివన్నియుఁ దప్పులందురు. మఱికొందఱు మహనీయు
లేవో నాలుగుశ్లోకములం బఠించి తిరస్కృతవా సమహర్షులై
పురాణాదులు పరస్పరవిరుద్ధములనియు, నీకారణముననే యెం
దఱో తోఁచినట్లు వ్రాసిరని తేలుచున్నవనియుఁ బలుకుదురు.
ఇంకను గొందఱు పురాణాదులలోఁ బెక్కుభాగములను వేలు
వేలుకాలములయందుఁ గొందఱు తోఁచినట్లు తమయాశయ
ముల కనుకూలముగాఁ జేర్చిరందురు. అది నిజమే యని
కొందఱు మహర్షితులు లు చప్పటులఁగొట్టుచు నుపన సించుచు
వేదికపై నృత్యముఁజేయుచుండఁ బ్రేక్షకు లానందసాగరమున
నోలలాడుచు శిరఃకంపముఁ దమయాశయముల వెలిఁబుచ్చు
చుందురు. మఱియుఁ గలుగు కొంద ఱీమహారహస్యవిషయ
ముల నెల్లరకు బోధించుచుఁ బూర్వుల నిందించుచు సంతసించు

చుందురు. వీరెల్లరకు నిదియే పరమపురుషా మని తోఁచి యుండుననుట నిస్సంశయము. వీరలకు సమాధానము చెప్పఁ బూనుట వృథాకాలక్షేపమే కాక నిష్ఫలముకూడ నగును. ఎన్నివిధముల బోధించినను గామిలారోగపీడితులకెల్లవస్తువులు పచ్చగాఁ గనఁబడినట్లు నిస్సారములుగాఁ దోఁచునేకాని యం దిసుమంతయు సత్యముకలదని తోఁపదు. కావున నట్టివారికిం దెలిపి యద్దానఁ గలుగఁగలమహాకీర్తి నార్జింపఁ బూనక పామరులకుఁ దెల్పినఁ గొంతఫలము కలుగును. దానఁ బామరులు భగవంతు నారాధింపఁజాలుదురు. పై వారు గ్రహింపఁ గాని భగవంతుని సేవింపఁగాని పనికిరారు. వారట్లు భగవత్కథల దూషించుచు నానందింపనిండు. దానఁ బురాణములు లోనగువానికిఁ గొఱంత యావంతయు లేదు. వారికిఁ బ్రమాణములగు చరిత్రగ్రంథములుకూడఁ బరస్పరవిరుద్ధములుగనే యుండును. ఒక్కరు వ్రాసినట్లు వేఱొక్క రావిషయమును వ్రాయరు. కాని యాతప్పులను వారాక్షేపింపరు. ఇంతవనుక మన దేశచరిత్రము నొక్కరీతిగా వ్రాసినవారు కనఁబడరు. ఐనను వారినిగాని త ంథములనుగాని దూఱువారు కానరారు. ఇట్టివారే పురాణముల నాక్షేపించువారు. కావున వారిప్రశ్నములను లెక్కచేయక మనము భగవత్కథలఁ జదువుకొని యానందించు టుత్తమము. క్రమముగా వారుకూడ నీకథలఁ బఠికించి విశ్వాసవంతులై కృతార్థులగుదురుగాక!

శ్రీరామాయణము కల్పితమే యనువాద మాస్తికుల మనస్సులను జలింపఁజేయఁజాలదు. సూర్యునిపై నుమిసినట్లు తద్భాషణములు కొంతకాలమునకు వారిమనస్సులనే బాధింపఁ

గలవు. భగవంతుఁడే లేఁడనియు, నుండినచో నిపుడు వచ్చి మాటలాడవలయుననియు బల్లలు గ్రుద్ది యార్భటించినకొందఱు మఱికొంతకాలముననే సరేశ్వరుఁడు కలఁడనియు, మహర్షులున్నవారనియు, వారితో మాటలాడితిమనియు, వారు తమ తపస్సులనెల్ల లోకక్షేమమునకై ధారవోయుచున్నవారనియు, నింక నెన్నియోవిధములఁ బలుకుచుండఁ దలలూచుచుండ లేదా. వారిపల్కుల నెందఱో యాదరించుచుండుటలేదా. వారు చెప్పెడియుక్తులను శిరసావహించి నమ్ముచుండుటలేదా. భగవద్భక్తులామాటలకుఁగాని యీమాటలకుఁగాని చలించుటయేలేదు. దేవుని దూషించునపుడు వారిదుష్కర్మమునకు వగచిరి. భూషించునపుడు సత్కర్మము చేయుచున్నవారని యానందించిరి ఇన్నిమార్పులుగలవారు వారేకాని భక్తులు గారు కదా. కావున శ్రీరామచంద్రునవతారము కల్పితమను వారిదుర్వాదమునకు భయంపడనక్కఱలేదు. భగవంతుఁడు ధ్యానగమ్యుఁడు కావున రామరూపమున నవతరింపకున్న నవతరించినట్లు సంభావించి యారూపమును మదినిల్పినచో దాన మేలుగలుగునేకాని హాని యేనాఁటికిఁ గలుగదు. కాఁబట్టి మనము దురాగ్రహమని దూషింపఁబనిలేదు. దానిజోలికింబోకుంటయే మంచిది. ఐనఁ గొందఱు కిది నిజమేమో యని తోఁచును. వారు నాస్తికులు గారు. పరమాస్తికులు గారు. సంశయములు తీర్చినవారు పరమాస్తికులే యగుదురు. కాఁబట్టి యావిషయమును వదవవలసివచ్చెను. సమాధానముకూడ నాయాయితావుల వ్రాయుదును మఱికొందఱు భారతమునకు ముందే రామాయణము జరిగినదనుట సత్యముకాదందురు.

కొన్ని కారణములఁబట్టి భారతమే ముందు సాగినదందురు. ఆయాక్షేపములకుంగూడ వేఱొకభాగమున సమాధానము వ్రాయుదును. ఏలయనఁగా నీసంపుటమంతయు నీచర్చలతో నిండిన శ్రీరామచరిత్రము వినుకుతూహలమున నుండుభక్తులకు నిస్పృహకల్గించినవాఁడ నగుదును. కాఁబట్టి ప్రకృతవిషయమునకే కడంగుదును.

భగవంతుఁ డవతరింపఁ దగినన్ని కారణము లుండవలయును. లోకమునఁ ద్రేతాయుగాంతమున నట్టికారణము లేవి యుండెనో మన మెఱుంగవలయుఁగదా. ప్రధానముగా శ్రీరామాయణము పురాణాదులఁబట్టి మనము పరికింతము.

"చతుష్పాత్సకలో ధర్మస్సత్యం చైవ కృతే యుగే,
నాధర్మేణాగమః కశ్చిన్మనుష్యాన్ ప్రతి వర్తతే. ౮౧
ఇతరేష్వాగమాద్ధర్మః పాదశస్త్వవరోపితః,
చౌరికానృతమాయాభిర్ధర్మశ్చాపైతి పాదశః. ౮౨
అరోగాస్సర్వసిద్ధార్థాశ్చతుర్వర్షశతాయుషః,
కృతే త్రేతాదిషు హ్యేషామాయుర్హ్రసతి పాదశః. ౮౩
వేదోక్తమాయుర్మర్త్యానామాశిషశ్చైవ కర్మణామ్,
ఫలంత్యనుయుగం లోకే ప్రభావాశ్చ శరీరిణామ్. ౮౪
అన్యే కృతయుగే ధర్మాస్త్రేతాయాం ద్వాపరేఽపరే
అన్యే కలియుగే నృణాం యుగహ్రాసానురూపతః. ౮౫
తపః పరం కృతయుగే త్రేతాయాం జ్ఞానముచ్యతే,
ద్వాపరే యజ్ఞమేవాహుర్దానమేకం కలౌ యుగే." ౮౬

మనుస్మృతి. ౧ అధ్యా.

(కృతయుగమున శాస్త్రము నతిక్రమించి యేమియొనరించిన

నొకలాభము మానవులకుఁ గలుగదు. కాన నందు నాల్గుపాదములు గలదిగా నుండును. త్రేతాయుగాదులయందు నధర్మమున ధనవిద్యాదులించుక లభించుకారణమున ధర్మము వరుసగా నొక్కొక్కపాదమువంతు క్షీణించును. తొలియుగమున మర్త్యుల కాయుస్సు నాలుగువందల సంవత్సరములు. త్రేతాయుగాదుల నొక్కొక్కభాగము తగ్గుచుండును. కృతయుగమునఁ గలధర్మములు త్రేతాయుగమున నన్నియు నుండవు. మాఱుచుండును. కృతమునఁ దపస్సే యుత్కృష్టధర్మము. త్రేతాయుగమున నాత్మజ్ఞానము. ద్వాపరమున యజ్ఞము, కలియుగమున దానము ననునివి ముఖ్యధర్మములు.)

"అన్యే కృతయుగే ధర్మాస్త్రేతాయాం ద్వాపరే యుగే,
అన్యే కలియుగే నౄణాం యుగరూపానుసారతః. ౨౨
తపః పరం కృతయుగే త్రేతాయాం జ్ఞానముచ్యతే,
ద్వాపరే యజ్ఞమిత్యాహుర్దానమేవ కలౌ యుగే." ౨౩

పరాశరస్మృతి. ౧ అధ్యా.

"తపో ధర్మః కృతయుగే జ్ఞానం త్రేతాయుగే స్మృతం,
ద్వాపరే చాధ్వరః ప్రోక్తస్తిష్యే దానం దయా దమః."

బృహస్పతిస్మృతి.

ఈస్మృతులంబట్టి చక్కఁగాఁ బరీక్షించిన యుగములమార్పువలన మానవులకృత్యము లెట్లు మార్పునొందునో తెలియఁగలవు. త్రేతాయుగమున నాత్మజ్ఞానము సంపాదించుటయే ప్రధానధర్మానుష్ఠానమని తెలిసికొంటిమి. ఇతరయుగములధర్మములు చేయరాదని భావముకాదు. ప్రధానధర్మమీయుగమున నిదియని సారము. త్రేతాయుగమున నాత్మజ్ఞానము.

సంపాదించుకొన మానవులు ప్రయత్నింప వలసియుండును. ఆత్మజ్ఞానము సామాన్యముగా లభించునదియా? కాదు. బహుకాలభగవద్ధ్యానసాధ్యము.

త్రేతాయుగమునందుఁ గొంతకాలము జరగఁగా నానా భాగములయందు ధర్మధ్వంసకులగు రక్కసులు బయలువెడలిరి. మానవుల భక్షింపసాగిరి. నగరములు గ్రామములు పల్లియలు నిరంతరరాక్షసబాధాధిక్యమున కోరఁజాలనివయ్యెను. మునులు కాననముల నివసించి ఫలమూలాదుల భక్షించుచు నిరంతరనియమమునఁ దపస్సొనరించువారలయ్యు వారిబాధల కోరఁజాలక

"యస్మాదేషాం సురేంద్రాణాం మాత్రాభిర్నిర్మితో నృపః,
తస్మాదభిభవత్యేష సర్వభూతాని తేజసా. ౫
బాలోఽపి నావమంతవ్యో మనుష్య ఇతి భూమిపః,
మహతీ దేవతా హ్యేషా నరరూపేణ తిష్ఠతి. ౮
స రాజా పురుషో దండస్స నేతా శాసితా చ సః,
చతుర్ణామాశ్రమాణాం చ ధర్మస్య ప్రతిభూః స్మృతః." ౧౭
మనుస్మృతి. ౭ అధ్యా.

అనుస్మృతిప్రకారము ధర్మరక్షకులగు రాజుల నాశ్రయించిరి. వారు తెగించియు ముచేసి వారిచే నిహతులైరి. ఇట్లు మహత్తర ప్రజాపీడ భూతలమునఁ గలిగెను. ధర్మము నాచరింపఁబూనిన రక్షోబాధ కలుగుచుండెను. పతివ్రతలకష్టములు వచింప నలవిగాకయుండెను. శిశువులు కంటఁబడినంతనే రాక్షసులు కొనిపోయి భక్షించుచుండిరి. వారిపాటుచూచుచుఁ దల్లిదండ్రులు రోదనముతప్ప పితృలోక కార్యము చేయఁజాలకయుండిరి.

మహారణ్యములయం దేమూలలయందో దాఁగియుండవలసిన యవ మునులకుఁ గల్గెను. అరణ్యభాగములు విశేషభూభాగము నావరించి దుస్తరములుగా నుండెను. త్రోవలయందు వేచియుండి రాక్షసులు మానవులం గొనిపోయి భక్షించుచుండిరి. స్త్రీల నెత్తుకొనిపోవుచుండిరి. పూరుషులు భార్యలు మొత్తుకొనుచుఁ బోవుచుండఁ జూచుచు నేమియుఁ జేయఁజాలక పరితపించుచుండిరి. వారిదుఃఖముల నాలకించి ప్రతిక్రియఁజేయఁ జింతించువారుగాని లేకయుండిరి అందందు నగరములలోఁ గొందఱు రాజులు సమర్థులున్నను వారు తమ దేశమును గాపాడుకొనుటయందే నిరంతరము కాలము గడుపఁదగువారలైరి.

యజ్ఞములు చేయఁబూనినచో దుష్టులగు రాక్షసులు రక్తమాంసములఁ గురియించి వానిఁ జెఱచుచుండిరి. తపశ్శక్తిసంపన్నులగువారిం జంప నోడియు వారికృత్యములను బాధ చేయుచుండిరి. అఱచేతులఁ బ్రాణములుంచుకొని మునులు తత్పుత్రులు తత్సుతులు దిన మొకయేడుగాఁ గాలముపుచ్చుచుండిరి దానవాంగనలు స్వేచ్ఛగాఁ దిరుగుచుఁ ద్రోవలఁ గాచియుండి రాకపోకలు చేయువారలఁ బట్టుకొని తినుచుండిరి. సుందరాకారులఁ జూచినంతన వారిం గామించుచుండిరి. వారి దయకుఁ బాత్రులుకాని పూరుషులు దండింపఁబడుచుండిరి. కొందఱు హింసింపఁబడుచుండిరి. కొందఱు రక్కసులు వికృతవేషముల జంతువుల హింసించుటయే ప్రధానకృత్యముగాఁ జేయుచుండిరి. కాననములెల్ల మానవాగమ్యములుగ నుండెను. పరోపకారము చేయఁగలవార లుండినను రాక్షసనాయకులయా

గ్రహమునకుఁ బాత్రులు కాఁజాలకయుండిరి. ఒక్కొక్క రాక్షసుఁ డొక్కొక్క భూభాగమును గైవసముచేసికొని స్వేచ్ఛగా నేలుచుండెను. వలసినతఱి వనితలం గొనిపోవుచుండుట వారికి స్వభావమైయుండెను.

ఇన్నికడగండ్లుకలిగినను మహర్షులు గహనములయందాశ్రమములఁ దపోబలమునఁ గాపాడుకొనుచు సత్రయాగములను జేయుచు శిష్యుల విజ్ఞానవంతులనుగా నొనరించుచునే యుండిరి. అనసూయ లోపాముద్ర మొదలగుసాధ్వీమణులు పతిసేవాపరాయణతమునఁ దమ్ము రాక్షసులు కన్నెత్తియైనఁ జూడఁజాలక తిల్లుచుండఁగా నుండకపోలేదు. ఎందో తప్ప సాధారణముగా నాలోచించినఁ బురంధ్రీలలామలకు నిరంతర రాక్షసబాధలు గలుగుచునే యుండెను.

ఇట్టి మహాన పరంపరలు భూలోకమునఁ గలుగుచుండ దేవతలు వారియధిపతియగునింద్రుఁడు వారినడంపఁజాలక యజ్ఞాదిసత్కర్మములు సాగమిబలహీనులై యేకార్యము చేయఁజాలక పరితపించుచు సర్వేశ్వరుని బ్రార్థించుచుండిరి. తమ్ము రాక్షసులు బాధింపకయుండఁ గాపాడుకొనఁజాలనివారిక మానవుల కెట్లు సాయపడఁగలరు? ఏదినము రాక్షసవీరులువచ్చి తమపురములను ముట్టడింతురో యని జాగరూకులై యుండిరే కాని బొమ్ములపైఁ జేతులువైచుకొని హాయిగా నిద్రపోయిన వారు కారనుట సత్యము. ఇఁక నట్టి యశక్తులు మానవులకుఁ దోడ్పడి రక్కసుల నుక్కడంచుట యెక్కడ? స్వర్గమున దేవతలు భూలోకమున మానవులు రేయింబవళ్లు రక్షఃపతులను దత్సేనలను భగవంతుఁ డెపుడవతరించి వధించి మమ్ముం గాపా

డునా యని వేచియుండిరి. భగవంతుఁడు వారిదీనాలాపముల నాలకించుచునే యుండెను. కాని కాలమునకు వేచి యుండెను.

సర్వేశ్వరుఁడుకూడఁ గాలము నిరీక్షింపవలయునా యన్న ప్రశ్నము కొందఱుచేయుదురు వారికిఁ గాలము వేఱు భగవంతుఁడు వేఱు అనుభావము గలిగియుండవచ్చును. భగవంతుఁడు తా నాజ్ఞాపించినమార్గముల నుల్లంఘింపఁడు. భగవదాజ్ఞ లనఁగా శాస్త్రములే. ప్రాణులు తమరుచేసికొన్న కర్మముల ఫలముల ననుభవించుచుందురు. ఆయనుభవమే కాలము. అది ముగియునంతదనుక నెవరు నేమియుఁ జేయఁజాలరు. "కర్తు మకర్తు మన్యథా కర్తుం సమర్థః పరమేశ్వరః" అన్నసూక్తి ప్రసిద్ధమే. సర్వేశ్వరుఁడు పూనుకొనిన దేనినైన మార్పఁ గలఁడు. కాని సత్యరూపుఁడగు భగవంతుఁడు స్వోక్తులకు విరుద్ధముగాఁ గార్యముఁ జేయఁబూనఁడు.

"యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః,
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్. ౨౩
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి." ౨౪

గీత. ౧౬ అధ్యా.

అనునవియే భగవదుక్తిరూపమగుశాస్త్రము. ఒకవిధమగుకర్మ మొనరింప నొకఫలము గలుగునని శాస్త్రము విధించును. ఆరీతిఁ బ్రవర్తించినవాఁ డాఫలము ననుభవింపకపోవఁడు. అట్లు వాఁడనుభవించుచుండ వానివలన నితరులకుఁ గష్టములుకలిగి నను భగవంతుఁడు తత్ఫలానుభవకాలమును గుఱుచ సేయఁడు

ఎవరివలననో కష్టము లనుభవింపఁదగుకర్మము నా ప్రజలు చేసియుందురు. కావున నీయిరువురను సాక్షిమాత్రుఁడై చూచు చుండును. పరిపక్వ కాలము రాఁగాఁ గర్మఫలానుభవము వారికిఁ గలుగఁజేయ దదనురూపమగు రూపమును ధరించును. కావునఁ గాలమును బ్రతీక్షించుట భగవంతునకు న్యాయ్యమే కాని యితరము కాదు.

"న హి కారణం వినా కార్యస్యోత్పత్తిః" (కారణము లేక కార్యము కలుగదు) అన్న న్యాయము ననుసరించి భగవదవతారమునకుఁ దగినన్ని కారణము లుండవలయును. మానవుల కష్టములు దేవతలయభ్యర్థనము ధర్మమునకు విచ్యుతి యను నివి హేతువులు. పరమేశ్వరుఁ డవతరించుటకుఁ దగినయదృష్టము చేసికొన్న కుటుంబము కావలయును. కరుణాశరధిని గుమారునిగాఁ గాంచఁగల్గుట మహాభాగ్యము కాదా. దానిని మించఁదగుభాగ్య ముండునా. అనేకజన్మకృతసుకృత పరిణతి కదా యాభాగ్యము. అట్టి భాగ్యముకలకుటుంబముకూడ వేచి యుండెను. తాను వైకుంఠమునుండి బయలువెడలఁ దగు ముహూర్తమొక్కఁడుమాత్రమే సిద్ధము కావలసి యుండెను. దానికై పరమాత్మ కాచుకొనియుండెను.

భగవదారాధనము.

ఇన్నియు సిద్ధమై యుండెను. ఇన్నింటికి సరియగు కారణము వేఱొండు కలదు. అదియే భగవదారాధనము. మానవలోకమున భగవంతు నేయేచిహ్నములుగలవానిగా భక్తులారాధింపఁదలఁతురో దాని కనుగుణమగు రూపమును బరమాత్మ గ్రహించును. అంతియకాని యారూపమే యామహా

నీయమూర్తికి సమ్మతము. వేఱొకఁడు కాదనరాదు. ఏలయనఁగా నతఁ డరూపుఁడు. కారణము సరూపుఁడగును. సరూపుఁడే ప్రకృతివిశిష్టుఁ డనఁబడును. సగుణబ్రహ్మమనియు నాతనిం బిలుతురు. త్రిగుణవిశిష్టయే ప్రకృతి. ఆసగుణబ్రహ్మము నెల్ల రారాధింతురు. ఈయారాధన మనేకభేదములుగలది. అందు ధ్యానరూపమగునర్చనము ప్రధానము దానిఁ దెలుపుమార్గ మునకే సమయాచారమని పేరు. షట్చక్రములయందే సాభీష్ట దేవతారూపమును నిలిపి ధ్యానింపుటయని దానిసారము. ఆధ్యానమున కిట్టిరూపమే యుండవలయు ననునియమము లేదు. భక్తుఁడుమనస్సంకల్పానుసారము రూపముకల్పించుకొనందగు. పర రూపములుగలవాఁడాభగవంతుఁడేకదా. తేజోరూపునిగాఁ గాని శంఖచక్రాద్యాయుధవిశిష్టకరచతుష్టయవిరాజితునిగాఁ గాని,కపాలాదిచిహ్నముల ధరించినశంకరునిగాఁగాని, లేకసింహా సనస్థయగు పరమేశ్వరీరూపమునఁగాని,మఱియుఁదనకిచ్చవచ్చిన యితరచిహ్నములుగలరూపునిగాఁగాని ధ్యానింపవచ్చును. ఆ యర్చనమునకు వస్తువు లక్కఱలేదు. పరిశుద్ధ నిశ్చలమనస్సు మాత్రమే కావలయు. అదియున్న నితరవస్తువు లక్కఱలేదు. అదిలేకున్న నెన్నిపరికరము లున్నను ఫలము లేదు. పామరులకుఁ దృప్తినిగలుగఁజేయుటకె పెవస్తువులు చెప్పఁబడియెను. పరమపావ నములగుపుష్పాదులం బూజించి పూజించి యామూర్తిని మదిని నిల్పి నభ్యాసముచేసికొని పిదప బాహ్యపూజ మానవలయును తొలుతనే బాహ్యపూజ మానరాదు. మానసికపూజ యెల్ల రకు శక్యముగాదు. బాహ్యపూజానిరతిగలిగి భగవత్కృపకు బాత్రుఁ డెవ్వఁడగునో యాతఁడే మానసికారాధనమున కర్హు

డగును. అట్టివాఁడే భగవత్కరుణకుఁ బాత్రుఁడయె నని మన మూహింపవచ్చును. కొందఱు బాహ్య పూజయే వల దందురు. వారలసులని చెప్పఁదగుదురు బాహ్య పూజయనఁగా విగ్రహారాధనమని యర్థము. ఆవిగ్రహము రత్నసువర్ణరజతతామ్రాది నిర్మితము కావచ్చును. అందుత్తమోత్తమములు గలవనుట పామరుల లోభగుణమును బరిశీలించుటకే యని యెఱుంగ వలయును. అనఁగా ధనవంతుఁడు లోభియై మృత్పాషాణాది కృతవిగ్రహమును బూజింపరాదు. దరిద్రుఁడేయైన వానినే పూజింపవచ్చును. ధనవంతుఁడు రత్ననిర్మితప్రతిమను భక్తిచేఁ బూజించిన నే ఫలముకలుగునో దరిద్రుఁడు మృత్తికచే నిర్మించిన ప్రతిమను భక్తిగలిగి పూజించిన నాఫలము గలుగును. దీనఁ దేలెడి సారమేమి? ప్రతిమ ధ్యానమునకే యని భక్తిప్రధానమనియేకదా. ఎవాని మనస్సే యాకృతిం గోరునో యాయాకృతిని బూజింపవచ్చును. శక్తిరూపునిగాఁ బూజించినను ఫలముగలుగునా యని కొందఱు ప్రశ్నింతురు వారికి శక్తి యన్న సాధనము గలుగునుగాఁబోలు. ఒక్కరూప మాపరమాత్మకుఁ గలదని వేఱొక్కరూపము లేదనిచెప్పుట సమంజసము కాదని ముందే వ్రాసితిని. మరల వ్రాయుట స్పష్టముగా నెల్లరకుఁ దెలియుకొఱకే యని భావింపందగు ఉపనిషద్వాక్యములఁ దిలకింపుఁడు.

"అశబ్దమస్పర్శమరూపమవ్యయం
తథారసం నిత్యమగంధవచ్చ యత్,
అనాద్యనంతం మహతః పరం ధ్రువం
నిచాయ్య తం మృత్యుముఖాత్ప్ర ముచ్యతే. 3 వ వల్లి.
అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో

రూపం రూపం ప్రతిరూపో బభూవ,
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా
రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ. ౯
వాయుర్యథైకో భువనం ప్రవిష్టో
రూపం రూపం ప్రతిరూపో బభూవ,
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా
రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ. ౧౦
సూర్యో యథా సర్వలోకస్య చక్షు
ర్న లిప్యతే చాక్షుషైర్బాహ్యదోషైః,
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా
న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః. ౧౧
ఏకో వశీ సర్వభూతాంతరాత్మా
ఏకం బీజం బహుధా యః కరోతి,
తమాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా
స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్. ౧౨
నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా
మేకో బహూనాం యో విదధాతి కామాన్,
తమాత్మస్థం యేనుపశ్యంతి ధీరాస్తేషాం
శాంతిశ్శాశ్వతీ నేతరేషాం." ౧౩

కఠోపనిషత్తు. ౫ వల్లీ.

బహిశ్చ=స్వేనావికృత స్వరూపేణా కాశవత్. అని శంకరభాష్యము. దీనిసార మేమనఁగా నొక్కరూపమే పెక్కురూపములుగా నగునని వాస్తవమున రూపమే లేదని యెవ రీవిషయము నెఱుంగుదురో సర్వాంతరాత్మనుగా నాపరమాత్మను గాంతురో వారే ధను లని.)

"ఇదంవై తన్మధు దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ తదేతదృషిః పశ్యన్నవోచత్ రూపగ్ంరూపం ప్రతిరూపో బభూవ తదస్య రూపం ప్రతిచక్షణాయ"............... ౧౯

బృహదారణ్యకోపనిషత్తు. ౪ అధ్యా.

"సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖం,
సర్వతశ్శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి. ౧౩
సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితం,
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ. ౧౪
బహిరంతశ్చ భూతానామచరం చరమేవ చ,
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్." ౧౫

గీతాశాస్త్రము. ౧౩ అధ్యా.

ఇట్లనేక ప్రమాణములు గలవు. వీనిసార మొక్కవిధముగనే యున్నది. గ్రంథవిస్తరభీతి నింకను వ్రాయక వదలెదను. ఇంకం బ్రకృతి పురుషునివదలి యుండునదికాదనుటకు నొకటిరెండు ప్రమాణములు చూపెదను.

"సంయుక్తమేతత్ క్షరమక్షరం చ
వ్యక్తావ్యక్తం భరతే విశ్వమీశః,
అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్
జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః." ౮

శ్వేతాశ్వతరోపనిషత్తు. ౧౦ అధ్యా.

"మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం
అస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్." ౧౦

శ్వేతాశ్వ. ౪ అధ్యా.

"మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహం,

సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత. ౩
గీత. ౧౪ అధ్యా.

"మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే." ౧౦
గీత. ౯ అధ్యా.

"తదేతదక్షరం బ్రహ్మ సప్రాణస్తదువాఙ్మనః,
తదేతత్సత్యం తదమృతం తద్వేద్ధవ్యం సోమ్యవిద్ధి. ౨
యస్మిన్ ద్యౌః పృథివీ చాంతరిక్షమోతం మనస్సహ ప్రాణైశ్చ సర్వైః." ౫
ద్వితీయముండకోపనిషత్తు. ౨ ఖండము.

"మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ,
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ." ౭
గీత. ౭ అధ్యా.

"మూలప్రకృతిరేవైషా సదా పురుషసంగతా,
బ్రహ్మాండం దర్శయత్యేషా కృత్వా వై పరమాత్మనే. ౫౯
ద్రష్టాసౌ దృశ్యమఖిలం బ్రహ్మాండం దేవతాస్సురా,
తస్యైషా కారణం సర్వా మాయా సర్వేశ్వరీ శివా. ౬౦
క్వాహం వా క్వ సురాస్సర్వే రమాద్యాస్సురయోషితః,
లక్షాంశేన తులామస్యా న భవామః కథంచన." ౬౧
దేవీభాగ. ౩ స్కం. ౩ అధ్యా.

విగ్రహార్చన మల్పఫలమే యనుట కుదాహరణములఁ గొన్నింటిని జూపెద.

"యద్వాచా నభ్యుదితం యేన వాగభ్యుద్యతే,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. ౪
యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతం,
తదేవ బ్రహ్మ త్వం వి నేదం యదిదముపాసతే. ౫

యచ్చక్షుషా పశ్యతి యేన చక్షూంషి పశ్యతి,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. ౬
యచ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్రమిదం శ్రుతం,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. ౭
యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే.'' ౮

కేనోపనిషత్తు. ౧ ఖండము.

నారాయణవిరచిత కేనోపనిషద్దీపికలో

ఈశ్వరేణ వసిష్ఠంప్రతి.

''శృణు బ్రహ్మవిదాంశ్రేష్ఠ దేవార్చనముత్తమమ్,
న దేవః పుండరీకాక్షో న చ దేవస్త్రిలోచనః.
న దేవో దేవరూపో హి న దేవశ్చిత్తరూపకః,
అకృత్రిమమనాద్యంతం దేవనం దేవ ఉచ్యతే.
ఆకారాదిపరిచ్ఛిన్నే మితే వస్తుని తత్కుతః,
అకృత్రిమమనాద్యం తం దేవనం చిచ్ఛివం విదుః.
అజ్ఞాతశివతత్త్వానామాకారాద్యర్చనం కృతం,
యోజనాధ్వన్యశక్తస్య క్రోశాధ్వా పరికల్ప్యతే.''

ఇత్యాది.

''పాషాణలోకమణిమృణ్మయవిగ్రహేషు
పూజా పునర్జననభోగకరీ ముముక్షోః,
తస్మాద్యతిస్స్వహృదయార్చనమేవ కుర్యా
ద్బాహ్యార్చనం పరిహరేదపునర్భవాయ.''

మైత్రేయోపనిషత్తు. ౨ అధ్యా

ఇట్లనేకప్రమాణములను జూపవచ్చును. వీనింబట్టి పరికింపఁగాఁ బ్రకృతిపురుషులకుఁ జంద్రచంద్రికలకువలె సూర్యాతపములకు

వలె నభేదమనియు, భగవంతుని విగ్రహరూపమునఁ బూజిం
చుట యల్పఫలము నిచ్చునదియే యనియు సర్వవ్యాపకునిగా
ధ్యానించుటయే యుత్తమఫలదమనియు నది శక్యముగాని
పామరులకే బాహ్యార్చనము చెప్పఁబడియెననియు మన మెఱుంగ
వలయును.

ప్రకృతిసహాయములేక పురుషుఁ డేకార్యము చేయఁ
జాలఁడు. పురుషోత్తముని సాన్నిధ్యములేక ప్రకృతి కార్య
మును దేని నొనరింపఁజాలదు. పరమాత్మ సంకల్పించును. ప్రకృతి
బ్రహ్మాండముల నిర్మించును. త్రిమూర్తు లనఁబడు బ్రహ్మవిష్ణు
మహేశ్వరులు ప్రకృతికల్పితులు.

“కరాంగుళినఖోత్పన్ననారాయణదశాకృతిః”

అన్న ప్రమాణము న్యాయమునే తెలుపుచున్నది. భగవత్సా
న్నిధ్య బలమున నామూలప్రకృతి యనేకబ్రహ్మాండకోటుల క్షణ
కాలమునఁ గల్పించునన నిఁక నీమూర్తులను గల్పించుట
యొకయచ్చెరువా, ‘శ్రీరామో లలితాంబికా’ యన్న సూత్రము
సత్యమే యనవలయును. ఏలయనఁగా రూపవంతమంతయుఁ
బ్రకృతిమయమే. కాని తద్భిన్నమేదియుఁ గానరాదు. ప్రకృ
త్యతీతుఁ డొక్కపరంజ్యోతియే. త్రిమూర్తు లొక్కొక్కబ్ర
హ్మాండమునకు వేలువేలుగనుందురు. ఇంద్రాదులు నట్లే. ప్రకృతి
పురుషులనఁబడు మహామాయాపరమేశ్వరులు సకలబ్రహ్మాండ
ములకు నిరువురే. దీనింబట్టియే వారిమహత్త్వ మెఱుంగ
వచ్చును. ఇట్లెన్నివిధముల నాలోచించినను బ్రకృత్యతీతుఁ
డొక్కపరమాత్మ తప్పఁ దక్కంగలవారెల్లఁ దద్వశగతులే
యని తేలెడిని. కావున లలితాంబయే రాముఁడనుపేర లోక

సంరక్షణా మవతరించెననువాదము యుక్తయుక్తమే. మహా క్రూరరాక్షసులనెల్ల బ్రహ్మవిష్ణుశంకరులు గెలువలేక పాఱి పోవఁగా మహాకాళి యనుపేర జగదంబ యవతరించి యడంప లేదా. రావణాదిరాక్షసు లారాక్షసులలో నేపాటి?

వైకుంఠమునుండి శ్రీమహావిష్ణు వవతరించెనని యనేక గ్రంథములు నుడువుచున్నవికదా యందురేని వైకుంఠవా సియుఁ బ్రకృతివిశిష్టుఁడేకాన నావాద మీవాదము నడంపఁ జాలదు. మఱియు విష్ణుభక్తులు రాముఁడు విష్ణువని భావించి పూజించిన నేఫలముగలుగునో శక్తిభక్తులు రాముఁడు శక్త్యవ తారమేయని భావించి యారాధించిన నాఫలమే కలుగును. ఎల్లరూపములుగలవాఁ డొక్కఁడే యగుట నన్నిగ్రంథములు సత్యమునే తెలుపుచున్నవని మనము గ్రహింపవలయు. ఒక్క పురాణము ప్రమాణము వేఱొక్కఁడప్రమాణమని వాదించుట నిస్సారవాదము. అన్నియునొక్కపరబ్రహ్మమహిమమునే మార్గ భేదములచేఁ దెలుపుచున్నవని గ్రహించువారల కేగ్రంథము కూడఁ బ్రమాణముకాదని తోఁపదు. అన్నియు సత్యములే యని తోఁచును. దుర్మతాభిమానమను గ్రుడ్డితనముగలవార లకే సకలకష్టములు కలుగును. వారింగూర్చి సాధుమతు లను తాపము నొందవలసియే యుండు. విగ్రహారాధన మల్పఫలము నిచ్చునదియనుట నిరి వాదాంశము. అంతరారాధన మనఁగా మానసికపూజ యుత్తమఫలదము. ఐనను బామరులకు మాన సికపూజ చేయుశక్తి కలుగవలయునని పెద్ద లెఱింగి విగ్రహా ర్చనమును గల్పించిరి. ఆపద్ధతిని బూజించి దానికి ఫలముగా

సర్వవ్యాపకునిగా భగవంతు నెఱుంగవలయుననియే పూర్వుల భావము.

ఇఁకఁ బ్రకృతము ననుసరింతును. త్రేతాయుగాంతమున మానవులచిత్తములు భయాక్రాంతములై యుండెను. ఆముష్మిక విషయమును విచారించు నవకాశమే వారికిఁ గలుగక యుండెను. ఐహికసుఖముకూడ వారికిఁ గలుగక ప్రాణరక్షణమే ప్రధానకార్యముగా నుండెను. కావున సాధారణముగా జనులెల్ల భగవదారాధనమును మానిరనవలయును. వారిమనస్సులయందు భక్తిని గుదుర్పఁజాలినమార్గము భగవంతుఁ డవతరించి వారికి దర్శన మొసంగుటయే యనవలయును. వేఱొక మార్గ మాకార్యమునకుఁ జాలినది లేకుండెను. భయము తొలఁగినఁగాని శాంతి మది నెలకొనదు. అది పదిలముగా నుండినఁగాని పారమార్థికచింత కవకాశము దొరకదు. అది దొరకినఁగాని భక్తి కలుగ నవకాశ మేర్పడదు. అది యేర్పడినఁగాని భగవంతునియం దాదరముగలుగదు. అది కలిగినఁగాని నైహిక సుఖములు తుచ్ఛములనుభావము పొడసూపదు. అదిపొడసూపినఁగాని శ్రద్ధ వెలయదు అదివెలసినఁగాని యుత్తమమార్గము కనఁబడదు. అదియే భగవంతునికడకుఁ గొనిపోవునది. ఆమార్గము కనఁబడునట్లుచేయుటకే పరమాత్మ ప్రయత్నించెను. ఆప్రయత్నమే రామావతారమని యెఱుంగవలయును.

ఇది విషయావతరణిక.

S. S. Murthy 19.1.1959

బాలకాండము.

భగవంతుఁ డవతరింపఁబూనియుండెను. దేవతలు మునులు సమయమునకై ప్రతీక్షించుచుండిరి మానవు లెప్పుడెప్పు డీ కష్టములు గట్టెక్కునా యని పరితపించుచుండిరి. ఇఁక భగవంతుఁ డవతరించుకుటుంబ మేది యని విచారింపవలయును. భూలోకమున నెన్నియో రాజకుటుంబములు గలవు. అవన్నియు సదాచారసంపన్నములే. కాని జగన్నాథుఁడు కొడుకుగాఁ బుట్టెఁదగిన యదృష్టము చేసికొన్న మహాపతివ్రత యెవతయో. పవిత్రచిత్తుఁ డెవ్వఁడో యెవ్వ రెఱుంగుదురు? ఆతల్లిదండ్రులం బోలువా రెవ రుందురు? అదృష్ట మనఁగా నట్టిది కాక మఱెట్టి దగును? ఆవంశచరిత్ర మేమన ంతరమునందును నశించునది కాదు. ఎవ రిచేతను దూషింపఁబడునది కాదు వేదమువలె స్మరించువారిని బావనచిత్తులనుగా నొనరించును. ఆచరిత్రమునే యాపత్కాలములఁ బఠింతురు. ఆపదలు తొలఁగునన్న విశ్వాసము వారికిం గలిగియుండదు. ఎన్ని తపస్సులు, ఎన్ని దానములు, ఎన్ని వ్రతములు, ఎన్ని యాత్రలు, ఎన్ని యజ్ఞములు ఇంకనుగల మహాకార్యము లెన్ని చేసినను దద్వంశచరిత్రమునకు సాటియగునే. దానింబోలుభాగ్యము గలదనవచ్చునే. అట్లనుట మహాపాపమన్నఁ గాదనువా రుందురే. అది నిరుపమానయశఃకీర్తి. మహాభాగ్యవంతము. పరమపావనము. అది గలవారు ముక్తింగోరరు. అవ్యయానందము దానఁ గలుగునన్న నమ్మకము వారికిం గలదు. ఆభాగ్యము కలుగవలయునన్న నేక జన్మములనుండి వరుసగా మహాపుణ్యముల నాచరించియుండ

వలయును. భగవంతుని సేవించియుండవలయును. తత్కారుణ్యము యపారముగా వారిపైఁ బ్రవహించుచుండవలయును. లేకున్న నట్టిమహాభాగ్యము కలుగదనుట నిస్సంశయము. అట్టికుటుంబము రాజవంశమున సిద్ధముగా నుండెను.

బ్రాహ్మణవంశమున నేల పుట్టరాదు? అనుప్రశ్నము వచ్చును. విప్రవంశమునఁ బుట్టి పరశురాముఁడనఁ బ్రసిద్ధిఁ గాంచి దురాగరగర మున విఱ్ఱవీఁగు రాజులఁ బెక్కండ్ర నుక్కడంపలేదా. అట్లే యిప్పు డేలచేయరా దనరాదు? అని ప్రశ్నింపరాదు. పరశురామావతారచరిత్రమును బరికించిన నారహస్యము బయల్పడును. లోకరక్షణకుఁ మము సుక్షత్రియవంశమే యనవలయు. వామనావతారమునఁ జేయఁదగు కార్యము యాచన. కావుననే కశ్యపమునివంశమున నవతరించెను. వంశాచారము ననుసరించి యాచించెను. భగవంతుఁ డేవంశమునఁ బుట్టిన నేమి? మహాకార్యమును దేనినైనఁ జేయఁజాలఁడా యనరాదు. భగవంతుని ప్రవృత్తి లోకమున కుదాహరణము కావలయుఁగదా. కులవృత్తులు భగవదంగీకృతములే యని యీావర్తనము తెలుపుచున్నది

"చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః."

అన్న భగవద్గీతోక్తియే పైవిషయమును దృఢపఱచుచున్నది. జాతిధర్మములు సంకీర్ణములు కారాదు. ఐనచో దాన మేలు రాదు. జాతికిందగు గుణము లుండవలసినవియే. సంకీర్ణగుణములు లోకోపకారము చేయఁజాలవు.

ఏవంశమున భగవంతుఁ డవతరింప నూహించునో యావంశమునసచ్చరితులే ముందుగజన్మింతురు. వారియశస్సు ప్రపం

చమున విశేషము వ్యాపించియుండును. దానిం గాంచి యెల్ల రట్టియశస్సు నార్జింపఁగోరుదురు. అపకీర్తి లేశముకూడ నందు వ్యాపించియుండదు. లోకరక్షణక్షమముగా నావంశముండును. సకలసాధులక్షణములం దిమిడియుండును. మహర్షు లావంశము నాశ్రయించియుందురు. ఆకుటుంబముచేఁ బరిపాలింపఁబడు రాజ్యమునఁ బరిశుద్ధ మనస్కులే పెక్కండ్రుందురు. ఈతిబాధలు లేక యాదేశముండును. సకలదేవత లాకుటుంబము నభివృద్ధి చేయఁ బూనియుందురు. పరవిధములఁ బరిశుద్ధముగ నుండఁగాని పవిత్రశబ్దవాచ్యము కాదు. బాహ్యశుద్ధి యుండినట్లే యంతశ్శుద్ధియు నుండవలయును. బాహ్యశుద్ధి కొఱఁతపడిన నంతశ్శుద్ధి చక్కఁగాఁ గుదిరినఁ జాలును. అంతశ్శుద్ధి లేక బాహ్యశుద్ధి యెంతయుండినను బరమార్థమునకు లాభము లేదు. ఆరోగ్యమున కుపకరించునేమో.

ఇట్లు సకలవిధసౌభాగ్యములు గలవంశము సూర్యవంశమైయుండెను. ఆవంశమున మనువు, ఇక్ష్వాకువు, మాంధాతృప్రముఖులును, దిలీపభగీరథరఘుప్రభృతులు మహావిఖ్యాతిమించువారు పెక్కండ్రు జనించిరి. ఒక్కొక్కరు బ్రహ్మాండము నేలఁగలవారే కాని సామాన్యులుగారు. అనేకయజ్ఞముల నాచరించి చాంద్రాయణాదివ్రతముల నొనరించి సకలపుణ్యనదులం గ్రుంకులిడి ధర్మమును జక్కఁగా రక్షించి దురాత్ముల శిక్షించి పక్షపాతశూన్యులై శమదమాది సుగుణభూషితులై మహోదాత్తులై సదాచారములఁ దప్పకయుండ రక్షించుచుఁ దనయులయందు రాజ్యభార మునిచి మునివృత్తి గాలముం ద్రోయుచు యోగము నభ్యసించి ప్రాణములవదలి స్వర్గాది

మహాపుణ్య లోకములఁ జూఱఁగొనినవారే. అం దొక్కఁడైన స్వేచ్ఛాప్రవర్తకుఁడు కానరాఁడు. ఎల్లరు శాస్త్రములకు లోఁబడి ప్రవర్తించువారలే. యాచకులకుఁ గల్పభూజముల వంటివారలే. మహర్షులకు సదాచారముల నేర్పఁగలవార లనఁ దగినవారలే. పరోపకారార్థము దేహముల నర్పించువారలే. ఇన్ని రీతుల సుప్రసిద్ధి గలవారలు పుట్టుటంబట్టియే యావంశము త్రిలోకవిఖ్యాతిం గాంచఁజాలెను.

ఈవిషయమునుండి మనము నేర్చుకొనఁదగినవ తు లేవనఁగా సదాచార మనునవి బాహ్యాంతరములయందు సమానముగానుండవలయుననియు నోపినంతదనుకఁ బరోపకారపరాయణులము గావలయుననియు జాతియే ప్రధానమని గరి ంపక సుగుణములే ప్రధానములని భావింపవలయుననియు నాయాయి కాలములయందుఁ దాఁజేయఁదగుసత్కార్యములు సోమరితనమూని వదలరాదనియు నైహికమునకంటె నాముష్మికము ప్రధానమని తలంపవలయుననియు నేక్షణమున సంసారభారము వహింపఁగలవారు దొరకిన నట్టిపుత్త్రులపై దానిం బెట్టి తొలఁగి నిశ్చింతముగా నుండవలయుననియుఁ బె లతోఁ జెలిమిగలిగి యుండఁదగుననియు దుష్టులతోడి చెలిమి హానికరమగుట దాని మానియుండవలయుననియు గర ములేకయుండినఁగాని ప్రసి రాదనియుఁ దమమనస్సునఁ జక్క నాలోచించి శాస్త్రమును బరికించి వృద్ధులు పూజ్యులు నగువారి నడిగి యేవిషయముగాని తెలిసికొని యారీతిఁ బ్రవర్తిల్లవలయుననియుఁ బరబుద్ధి నమ్మి ప్రవర్తింపరాదనియుఁ గ్రూరదండనము చేయఁ దలంపరాదనియు

మనస్సున వైరాగ్య సంపద గలిగియుండవలయుననియు ముఖ్యములగు సత్ప తులు. ఇఁకఁ గథను బరిశీలింతము.

ఈవంశము కాకు స్థమనఁ బరఁగుచుండెను. రఘుమహారాజు కాలమునుండి రఘువంశమని పిలువఁబడుచుండెను. రఘుమహారాజు విశ జిదా గ మొనరించి సర స ము ఋత్విక్కుల కొసఁగి మృత్పాత్రములఁ గాలము గడపుచుండెను. సింహాసనచ్ఛత్రచామరాదుల నెవరికి నీఁగూడదుగాన నవిమాత్రము మిగిలియుండెను. అనఁగాఁ బ్రజలకు రాజు ప్రతినిధియనియు రాజ్యపాలనోచితములగు వస్తువులపై రాజున కధికారము లేదని యెఱుంగందగు. రాజు భోగపరుఁడై సే చ్ఛాప్రవర్తకుఁడై ధనము వ్యయింపరాదనియుఁ దెలియందగువిషయము. రాజునకుంగలయధికారము ప్రజలకుఁ బ్రతినిధియై న్యాయముతప్పక వారిఁ బాలింపవలయును. సర సుఖములు తా ననుభవించుచు ధర్మమునకు హానికాకయుండఁ గాపాడవలయును. పక్షపాతరహితుఁడై దుష్టులశిక్షింపవలయును. ఈనియమముల నేదానిని దాఁటినను నరకములపాలగుటయే గాక యీలోకమున దుర శముపాలగును ఈనియమములఁ బాటించురాజు లోకమాన్యుఁడగుటకు శంకయుండునే.

"దండోహి సుమహాత్తేజో దుర్ధరశ్చాకృతాత్మభిః,
ధర్మాద్విచలితం హంతి నృపమేవ సబాంధవమ్. ౨౮
తతో దుర్గంచ రాష్ట్రం చ లోకం చ సచరాచరం,
అంతరిక్షగతాంశ్చైవ మునీన్ దేవాంశ్చ పీడయేత్. ౨౯
సో ఽసహాయేన మూఢేన లుబ్ధేనాకృతబుద్ధినా,
నశక్యో న్యాయతో నేతుం సక్తేన విషయేషు చ. ౩౦

శుచినా సత్యసంధేన యథాశాస్త్రానుసారిణా,
ప్రణేతుం శక్యతే దండ స్సుసహాయేన ధీమతా. 3
ఏవం వృత్తస్య నృపతేశ్శిలోంఛేనాపి జీవతః,
విస్తీర్యతే యశో లోకే తైలబిందురివాంభసి. 3
అతస్తు విపరీతస్య నృపతే రజితాత్మనః,
సంక్షిప్యతే యశో లోకే ఘృతబిందురివాంభసి. 3
స్వే స్వే ధర్మే నివిష్టానాం సర్వేషామనుపూర్వశః,
వర్ణానామాశ్రమాణాం చ రాజా సృష్టోభిరక్షితా." :

మనుస్మృతి. 2 అధ

ఈస్మృతివాక్యములు పై వ్రాసినయభిప్రాయమును దృఢపఱ
చున్నవి కదా. ఈవిషయము ముందుముందు రామాయణ
నుండి తేటపడఁగలదు.

ఆరఘువంశమునందు దశరథుఁడు జన్మించి రాజ్య
మూనెను. ఈతనితండ్రి అజమహారాజు. అజునికీర్తి లోకవ
వాపింపకపోలేదు. దశరథునిచరిత్రముతోడనే రామచం
చరిత్రమునకు సంబంధముకలదు. కాన నజునిచరిత్రము రా
యణమున విశేషించి చెప్పఁబడలేదు. దశరథునిచరిత్రము
త్రము. దాని నించుకయైన వ్రాసినఁగాని రామచంద్రచరిత్ర
వ్రాయ నవకాశములేదు. కావునఁ గొంతమాత్రము
దను. అదియు రామునికథకు సంబంధించినంతయే యిటఁ
బడును.

దశరథచరిత్రసారము.

లోకమునం దించుకయైన యపరాధము చేయ
డుండఁడు. ఉండిన నతఁడు భగవంతుఁడే యగును. భగవ

యందును లోకదృష్టిc బరికింపc గొన్ని లోపము లున్నయట్లు కనుపట్టును. కాని జ్ఞానదృష్టిం బరీక్షింప నవి మంచివియే యగును. అలౌకికదృష్టి యందఱకు నుండదు. కావున మానవ సామాన్య దృష్టి నవలంబించి యెవాని చరిత్రమునందును దోషము లున్నవని నిర్ణయింపరాదు. కొన్ని సుగుణములుకూడ సమయముననుసరించియుc గష్టానుభవమునుబట్టియు దుర్గుణములుగాc గొందఱకుc దోcచును. వారు నిందింతురు. కాని నిందింపరాదని మన మనరాదు. ఏలన నాకష్టానుభవము మనకు లేదు. కాcబట్టి మనదృష్టికి వారిదృష్టికిc జాలభేదము గలదు. అనుకూలసమయము దొరకునేని హితమాలకించుసభావము వారికిc గలదేని వారలకు మెల్లగాc దెలుపవచ్చును. వారి కాకల్మషము తీఱియున్న వారు నంగీకరింతురు. లేదేని దిరస్కరించి తమమతమును సిద్ధాంతముచేసికొన వాదింతురు. ఆసమయమున వాదము పెంచక మన మూరకయుండవలయు. అదియే బుద్ధిమంతులలక్షణము. కావున నించుక యే లోపము లేనివారు సామాన్య దృష్టి నాలోకించిన లేరనవచ్చును.

దశరథునియందుండు సద్గుణములలో నతనియందుcగల లోపములు లెక్కపెట్టcదగినవికావు. మేరుపర్వతముకడc బరమాణువునకుc బరిగణనము లేనట్లే సకలసద్గుణములుగలిగి రాజచంద్రుcడై యుండెను. చిరకాలము రాజ్యపాలనము చేసెను. పెక్కువేలయేండ్లు రాజ్యము పూజ్యభంగిc బాలించెను. మానవజీవితమున నింతకాలము భూమిపై నుండcదరమా యను ప్రశ్నము కలదు. ఆప్రశ్నముచేయువారికి నచ్చcజెప్పు టనవసరమని వదలరాదు. ఓపినంతవట్టు సమాధానము చెప్పవలయు

యుండును. దానికే ప్రయత్నింతును. సాధారణముగా మను
షా యుస్సు నూటయిరువదేండులు. పంచదినములని జ్యోతి
శ్శాస్త్రము తెలుపుచున్నది.

"సమాష్టష్టి ర్వ్యిఘ్నా మనుజకరిణాం పంచచ నిశాః."

అని బృహజ్జాతకము. "శతమానం భవతి" అను శ్రుతిగతి
యేమి యనరాదు. శతశబ్దము విశేషవర్షపరముగాని నూఱని
కాదు. ఈయాయుర్నిర్ణయము సాధారణవిషయము. బృహ
జ్జాతకమునందే.

"గురుశశిసహితే కుళీరలగ్నే శశితనయే భృగుజే చ కేంద్రయాతే,
భవరిపుసహజోపగైశ్చ శేషైరమితమిహాయురనుక్రమాద్వినాస్యాత్."
౭ అధ్యా. ౧౪ శ్లో.

అని యున్నది. అమితాయుర్దాయయోగ మీయది. ఇది సర్వ
సాధారణముకాదు. త్రేతాయుగమున మూడువందలయేండ్లు
మానవుల కాయుస్సని నిర్ణయింపఁబడినది. ద్వాపరమున రెండు
వందలవత్సరములు. కలియుగమున నూఱు ఇది సాధారణ
నియమము. ఒకవిధమగు గ్రహసంపదయుండఁగా జన్మించినవారు
చిరకాలము జీవింతురు; అమితాయుర్దాయ మనఁగాఁ బరిమితి
యింత యని నిర్ణయింపరాదని యర్థము. అది గ్రహసన్నివేశ
మూలమునఁ గలుగునని యెఱుంగవలయు.

యోగశాస్త్రము ననుసరించి యాయుర్దాయ మెన్నియో
కల్పములదనుకఁ బెరుగఁగలదని తెలియవలయును. అతీతానా
గతజ్ఞానముకూడఁగలుగును. పాషాణములవలె నశ్లేషభగవజ్జ్యో
తిస్స్వరూపమును జూచుచు యోగు లెంతోకాల ముందురు.
అంతదనుక నీదేహమున కించుకంతయు బాధకలుగదు

యోగాభ్యాసమునఁ గలుగువిశేషములఁ గొన్నింటిం జూపెదను పాతంజలయోగసూత్రములయం దిట్లున్నది

సూ. "పరిణామత్రయసంయమాదతీతానాగతజ్ఞానమ్." ౧౬

విభూతిపాదము 3.

ధారణధ్యానసమాధిత్రయమేకస్థలమున సంయమనము చేయుట దీనిచేఁ జెప్పఁబడినది. ధర్మలక్షణావస్థాపరిణామములయందు సంయమమువలన యోగులకు నతీతానాగతజ్ఞానము కలుగును.

"కాయరూపసంయమాత్తద్గ్రాహ్యశక్తిస్తంభేచక్షు

ష్ప్రకాశాసంప్రయోగేఽన్తర్ధానమ్. ౨౧

మైత్ర్యాదిషు బలాని. ౨౩

బలేషు హస్తిబలాదీని. ౨౪

ప్రవృత్త్యాలోకన్యాసాత్సూక్ష్మవ్యవహితవిప్రకృష్టజ్ఞానమ్. ౨౫

భువనజ్ఞానం సూర్యసంయమాత్. ౨౬

చంద్రే తారావ్యూహజ్ఞానమ్. ౨౭

నాభిచక్రే కాయవ్యూహజ్ఞానమ్. ౨౯

కంఠకూపే క్షుత్పిపాసానివృత్తిః. ౩౦

కూర్మనాడ్యాం స్థైర్యమ్. ౩౧

మూర్ధజ్యోతిషి సిద్ధదర్శనమ్." ౩౨

ఈమొదలగుసూత్రములకు వ్యాఖ్య వ్రాయ నిది సమయము కాదు. మనస్సు నొక్కొక్కనాడియందు నొక్కొక్కచక్రమునందు నిలిపిన నెన్నియో యద్భుతశక్తులు కలుగుననియే వీనిసారము. లంబికాదియోగముల నభ్యసించువారు జలములయం దున్నను దేహమున కించుకయు బాధలేకయుందురు. ఎంత కాలమైన నట్లే యుందురు.

"ధన్యానాం గిరికందరే నివసతాం జ్యోతిః పరం ధ్యాయతా,
మానందాశ్రుకణాన్ పిబంతి శకునా నిశ్శంకమంకేశయాః."

భర్తృహరి, వైరాగ్యశతకము.

పర్వతగుహాలయందుఁగూరుచుండి పరమాత్మను జ్యోతిస్స్వరూపునిగా ధ్యానించుచుఁ దద్గతచిత్తులై యుండఁగా వారు పాషాణములనుకొని పక్షులు నివసించి యానందాతిరేకమున వారికన్నులనుండి బాష్పకణములుపడుచుండ నేసందియములు లేక పక్షులు వానిని వర్షబిందువులని భావించి త్రాగుచుండునని భావము. అనఁగా వారట్లే కదలక యెంతయో కాల ముండఁగాఁ బక్షులు వారిని శిల లనుకొనును. పిదప గూండ్లుకట్టుకొనును. కొన్ని పాషాణసంఘులయందే నివసించును. వీరు మానవులు కాదనుజ్ఞాన మెంతకాలమునకు వానికిం గలుగునో మన మూహింపవలయును. అట్టివారికిఁ ద్రికాలసంధ్యావందనాదు లెట్లని ప్రశ్నింపరాదు. ఆయవస్థయందుండువారి కిట్టిసామాన్య నియమములు లేవు. కర్మములకు ఫలమాయవస్థ సిద్ధించుటయే కావున వారు సదా పరమాత్మనే చూచుచుండ ననేకయుగములు గడచునని యెఱుంగవలయును. మనుష్యాయుర్దాయము యోగులకుఁ గాదు. సామాన్య మానవులకని యెఱుంగువారల కీశంకలు కలుగవు యోగశాస్త్రమును మేము నమ్మమనువారికి సమాధానము చెప్పఁబూనుటకుఁ దగినంతయవివేకము నాకు లేదు. వారిని నమ్మింపఁ బ్రయత్నించుట వృథాకాలక్షేపము.

కొందఱు చిరకాలము జీవించుటయు మఱికొందఱు స్వల్పకాలముననే మృతినొందుటయు నెల్లరకుఁ గనఁబడుచున్న విషయముకదా. అట్లేల కావలయును? అనఁగా సమా

థానము. వారిప్రాప్తనకర్మమే యనవలయును. వేటొకసమా థానముకాని యుక్తిగాని యందుఁ బనికిరాదు. కర్మము నంగీ కరింపనివారు మూఢులు. వారి కిది సమాధానము కాదు. ఏదియు సమాధానము కాదు. సత్కర్మములకనేకములకు ఫలమే యోగాభిరతి. అది కల్గినఁగాని చిత్తశు. కలుగదు. చిత్తశు కల్గినఁగాని భగవత్సాక్షాత్కారము కాదు. కావున నన్నింటికిఁ గర్మములు ప్రధానములు కర్మము పరమాత్మస రూపము. కర్మా చరణము నాఁబరమాత్మ నారాధించుటయే యని మన మెఱుం గందగు. మన మాచరించు సకలకర్మములందును గర్మస రూ పుఁడు సరేశ రుఁ డని తలంపవలయును. ఆభావనకలిగినవారికే కర్మములు ఫలమునిచ్చును. లేకున్న నత ల్పఫలముతో నవి విరమించును.

“కర్మణస్సుకృతస్యాహుస్సాత్త్వికం నిర్మలంఫలం,
రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసఃఫలమ్.” ౧౬

గీత ౧౪ అధ్యా.

అను నీభగవ తోక్తి పైనవ్రాసినభావమును దృఢపఱచు చున్నది. సకలసత్కర్మఫలమే యోగాభ్యాసనిరతియని యిందుఁ గలసారము.

యోగాభ్యాసకుఁడు కుండలినీరూపపరదేవతాచరణ సరసిజనిర్ణేజన జలములు సుధామయములై దేహమును దడుప హాయిగా నుండును. ఏతాపము లాతనికి నంటవు.

“భుజంగాకారరూపేణ మూలాధారసమాశ్రితా,
శక్తిః కుండలినీనామ్నా బిసతంతునిభా శుభా.
మూలకందం ఫణాగ్రేణ దష్ట్వా కమలకందవత్,

ముఖేన పుచ్ఛం సంగృహ్య బ్రహ్మరంధ్రం సమన్వితా.
పద్మాసనగతస్స్వస్థో గుదమాకుంచ్య సాధకః,
వాయుమూర్ధ్వగతం కుర్వన్ కుంభకావిష్టమానసః.
వాయ్వాఘాతవశాదగ్నిస్స్వాధిష్ఠానగతో జ్వలన్,
జ్వలనాఘాతపవనాఘాతైరున్నిద్రితోఽహిరాట్.
రుద్రగ్రంథిం తతో భిత్వా విష్ణుగ్రంథిం భినత్త్యథ,
బ్రహ్మగ్రంథిం చ భిత్త్వైవ కమలాని భినత్తి షట్.
సహస్రకమలే శక్తిశ్శివేన సహ మోదతే,
సా చావస్థా పరాజ్ఞేయా సైవ నిర్వృతికారణమ్."

వామకేశ్వరతంత్రము.

ఈరీతి యోగులు సుధారసపరితృప్తులై యెంతకాలమైన నుందు రనుట కే సందేహములు లేవు. నిరాహారులై పాషాణములవలె నుందురా యన్న శంక యీకాలమునఁ బెక్కండ్రకుఁ గలుగ వచ్చును. ఈకాలమున యోగులు కనఁబడకయున్నందున నిట్టి శంకలు గలుగ నవకాశము గలిగినది. కొందఱు యోగులు ముక్కు రంధ్రములు మూసి చెవుల నరికట్టి యాఁకిటియందు ఛాయాపటములు తీయించుకొని యోగులవలె విఱ్ఱవీఁగువా రున్నారు. అట్టి కపటయోగులమూలమున నేలాభముకలుగక విశేషించి ద్రవ్యనష్టముకూడఁ గలుగుచుండుటంబట్టి యిట్టిశం కల కవకాశ మేర్పడినది. అట్టివారిని ద్రోసిపుచ్చవలెను. ఇప్ప టికి నెందఱో మహానుభావులు యోగులు గలరు. విజితేంద్రి యులు గలరు. పర దర్శనులు కలరు. అట్టివా రుపన్యాసవేదికల పైకి రారు. కరచాలనములమూలమున లోకుల మోసపుచ్చరు. ద్రవ్యమును సంపాదింపఁగోరరు. కావున వారు యోగులవలెఁ

గనఁబడరు. వంచకులు కనఁబడినను వారియందు జనులకు విశ్వాసము చాలకాల ముండదు. ఇట్టు లగుటంబట్టి యోగశాస్త్రముకానితదభ్యాసకులుగాని లేరన్నయూహాగలుగుటయచ్చెరువు పుట్టింపదు. ఇఁకఁ బ్రస్తుతవిషయమును బరిశీలింతము.

దశరథమహారాజు రాజ్యమును బూజ భంగిఁ బరిపాలించుచుండెను. చిరకాలము వయస్సు నిలిచియుండుటంబట్టి రాజ్యభోగములనెల్ల ననుభవించెను తనసుఖములకంటెఁ దన ప్రజలసుఖములే ప్రధానములుగా భావించువాఁడు. కావుననే రాజశబ్దమానరపతియందు సార్థకమయ్యెను. రాజనంతమను పేరావిషయమునకుఁ గల్గెను. ప్రాయికముగా నెల్లదేశముల కాసేర రాదు. రాజువలనఁ బ్రజల కేలాటిబాధ లెప్పుడును గల్గకయుండినఁగాని రాజనంత మనునాఖ్య రాదు. ప్రజల యందుఁ బ్రభువునకును బ్రభువునందుఁ బ్రజలకును బ్రీతివిశ్వాసములు దృఢమూలములై యుండవలయును. అవి రెండును బరస్పరము స్థిరముగా నెలకొనినఁగాని సుఖములేదు. పితృతుల్యుఁడు రాజని ప్రజలు నమ్ముదురు. సుతతుల్యులని రాజు ప్రజలఁ దలంచును. అత్తఱి నారాజ్యమే భూతలస్వర్గమగును. ఏకొఱంతలు గలుగవు. దశరథమహారాజు రాజ్యమును బాలించుతఱి నారాజ్యము రాజనంతమే యయ్యెను.

రామాయణరచనాకాలము.

ప్రధానముగా శ్రీరామచంద్రునిచరిత్రము రామాయణమహాకావ్యమునుండియే గ్రహింపఁదగినది. పురాణములయందీచరిత్ర మున్నను బ్రధానము వాల్మీకికృత కావ్యరత్నమే; కావున దానినిర్మాణ మెప్పు డనువిషయము నించుక విమర్శింప

వలయును. గ్రంథాంతరముల ననుసరించి దీనిని జర్చించుటకంటె నమ్మహాకావ్యమునుండియే ప్రమాణములం గైకొని యించుక విమర్శించు టుచితమని నాతలంపు. కొందఱు రామావతారమునకన్న మున్నే వాల్మీకి కావ్యమును రచించె నందురు మఱి కొందఱు రామాయణము శ్రీరామునికాలముననే రచించె నందురు. ఇంకను గొందఱు రామాయణములు పెక్కులు గలవనియు, నొక్కొక్కటి యొక్కొక్కవిధముగా నున్నవనియు, నొక్కదానియందు రామునకు బహుభార్యలు గలరని యున్నదనియుఁ గావున నివన్నియు నెవరికిఁ దోఁచినట్లు వారు కల్పించి యుందురనియుఁ బలుకుదురు. మఱియును గొందఱు వాల్మీకిప్రోక్త రామాయణముకూడఁ బెక్కండ్రచే రచింపఁబడినభాగము లందందుఁగలదై యున్నదందురు. వేఱొక కొందఱు కథయందుఁ బూర్వాపరవైషమ్యములు గలవనియు నడుమనడుమ నెవరిఁదోఁచినట్లు వారు కల్పించి కథాసందర్భమున వానిం జొప్పించి రనియుఁ గాన నొక్కరిచే రచింపఁబడినది కాదనియు నందురు. ఇట్లే యనేకవిషయములను జర్చించి యేవో దోషముల నారోపింతురు. వీనికన్నింటికి సమాధానములు వ్రాయుట పనిలేనిమంగలి పిల్లితలగొఱిగినట్టిదే యగును. ఊరక వదలిన నీసంశయములు తీర్పఁజాలనన్న యపకీర్తి గల్గును. ఈ రెండింటిలో రెండవదే భూషణమని నేనూహించువాఁడను. నిర్మలమగు శ్రీరామచంద్రుచరిత్రమునందు దోషముల నారోపించి వానిని జర్చించి యాకాలమును వ్యర్థముచేసి లేనిశంకలు గలిగించుకొను టుచితమా యనియు నాలోచించువాఁడను. కాని

యున్నికార్యములు నించుకించుకగాఁ జేయ దృఢనిశ్చయుఁడ నైతిని. వీనినన్నింటిని మించిన యాక్షేపమొక్కఁడు కలదు.

శ్రీరామునిచరిత్రము పరమపవిత్రమనుట కేవల మనుచితమనియు సామాన్యమానవులలో నుత్తముఁడు రాముఁడనుటకంటె విశేషించి పొగడఁదగినగుణవిశేషము లాయనకడ లేవనియు నొకప్పుడు శ్రీకృష్ణమూర్తిని భగవంతుఁడన్న నన వచ్చునుగాని రాముని భగవంతుఁ డన నవకాశమే లేదనియు వారియాక్షేపము. మఱియు నేకపత్నీవ్రతుఁ డని పొగడుదురే నట్టివా రిక్కాలమున నెందఱో కలరు. పితృవాక్యపరిపాలకుఁడు గాన స్తుతిపాత్రుఁ డందురే నట్టివారు నిక్కాలమునను గలరు. సత్యవాక్య నిరతుఁ డన్న నట్టివారు నుండరనఁదగునా. సుహృద్రక్షణతత్పరుఁడన్న నట్టివారుండకపోరు. ఇట్టిగుణములు సామాన్యులయందును గొన్నికలవు. కావున భగవంతుఁ డన నవకాశమే లేదని వారి వాదసార మయియున్నది. వారి యాశయములన్నియుఁ జర్చింప నిట నాకు నవకాశము లేదు. దాన నించుకయుఁ బురుషార్థము లేదు. అంతియకాక కాలము దుర్వ్యయ మొనర్చినట్లుకూడ నగును. కొంద ఱిట్టివాదముల నాలకించి సమాధానము లేదని భావింతురు. దాన వారికిఁ గల భగవద్భక్తి తగ్గును. కావున నీచోట నించుక దానిని జర్చింప వలసి వచ్చెను. వారు ప్రధానముగా నొక్కిచెప్పువిషయమును వ్రాసి సమాధానమును వ్రాసెదను.

"తొలుత నీభూభాగమున శైవము ప్రధానమతము. శైవులే యెల్లతావుల నుండిరి. శక్తిసంపన్నులుకూడ నైరి. అందు రాక్షసు లగ్రస్థానము నాక్రమించిరి. వారు దక్షిణ

భాగమునెల్ల నావరించియుండిరి. వారి నోడింప దేవతలకు వలనుపడ దయ్యెను. దేవత లుత్తరభాగమునను విశేషించి హిమాలయమున నుండిరి. రాక్షసుల దాడి కోరఁజాలక పోయిరి. క్రమక్రమముగాఁ బరతముల నాశ్రయింప వలసినవారైరి. ముఖ్యముగా హిమాలయమున వారుండ వలసివచ్చెను. అందుఁగూడ రాక్షసుల కవకాశ మేర్పడునా యని సంశయించుచుండిరి. ఆకాలమున మతాభిమానము హెచ్చుగా నుండెను. దానిబలమున నెల్ల రొక్కటిగా నుండ నవకాశముగలిగెను. దాని నెట్లో మాయించి మతభ్రష్టులనుగా నొనరించినఁగాని జయింప వలనుగాదు. అని దేవత లూహించిరి వేషాంతరముల దక్షిణభాగమునకు వచ్చిరి. యజ్ఞములు చేయసాగిరి. యజ్ఞములమూలమున సకలపురుషార్థములు కలుగునని బోధింపసాగిరి. స్త్రీలు జంతువులఁ జంపి వానిరక్తమున భ్రూమధ్యమునఁ దిలకముపెట్టిన మేలని వీరి బోధనమువలన నెఱింగిరి. ప్రతిదినము వారట్లు చేయసాగిరి. భర్తలు వారి మరల్పఁజాలకపోయిరి. క్రమక్రమముగా యజ్ఞములు వృద్ధియయ్యెను. శైవమునకన్న వైష్ణవము హెచ్చని బోధింపసాగిరి. మత నియమములు కష్టముగలిగింపనట్లు నిర్ణయించిరి. అత్తరుణమున నీరామాయణాదిగ్రంథములు వ్రాయఁబడినవి. వీనిని బారాయణము చేసికొనుచు వైష్ణవధర్మముల నాశ్రయించిరి. దాన బలహీనులైరి. అపుడు రాక్షసుల నవలీల నోడించిరి."

అని పలుకుచు నీవాద మనేకచరిత్రముల నాధారము కలవనియు వారు పలుకుదురు.

దీనింబట్టి యూహింపఁగా నీరామాయణాది సద్గ్రంథము లన్నియుఁ గల్పితములనియు నిట్టికథలు సాగియుండలేదనియు రామాదులు భగవంతులనుట రాక్షసులను వంచించుటకే యనియు వైష్ణవము ప్రాక్కాలమున లేదనియు రాముని యందు భగవంతుఁడని చెప్పఁదగిన గుణములుగాని యమాను షచర లుగాని లేవనియు వారి యభిప్రాయమని తేలెడిని. ఓపినంతవట్టు సమాధానము వ్రాసెదను.

యజ్ఞములు కల్పితములనుట సాహసము. వేదము యజ్ఞప్రవృత్తినే తెల్పును. వేదములు ప్రమాణములు కావను వారలకు నేదియు రుచింపదు. శైవముకూడ వారికి రుచింప కుండవలయును. శైవ మవైదికమను వాదము తుచ్ఛవాదము. వేదమున మూడుభాగములు శివమహిమమునే బోధించును. శ్రౌతము చిరకాలమునుండి వచ్చుచున్నది. స్మార్తకర్మముల యందు దేశభేదమున రీతిభేదము కలదుగాని శ్రౌతమున నాసేతుశీతాచల మొక్కరీతిగానే యున్నది. ప్రాచీనకాలమున యజ్ఞప్రవృత్తి సర్వత్ర సాగుచుండెను. కాలానుసారము జంతు హననము మార్పునొందునట్లు మహర్షులు చేసిరి. అది యాహార నియమము ననుసరించి చేయఁబడినది అంతియకాని దేవతలు రాక్షసులను స[illegible] హీనులనుగాఁజేసి యడంపవలయునని పన్నిన పన్నుగడగాదు. యజ్ఞము లిటీవలఁ గల్పింపఁబడినవను.టత్యంత సాహసము.

"ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨
యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,

తేత్వఘం భుంజతే పాపా యే పచంత్యాత్మకారణాత్. ౧౩
అన్నాద్భవంతి భూతాని పర్జన్యా దన్నసంభవః,
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః. ౧౪
కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవం,
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితం." ౧౫

గీత 3 అధ్యా.

అను శ్రీకృష్ణపరమాత్మోక్తి యజ్ఞమహిమమును బోధించుచున్నది.

"మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః."

అని మనుస్మృతి తెలుపుచున్నది. మహాయజ్ఞములు బ్రహ్మాయజ్ఞము లోనగునవి. అగ్నిష్టోమాదులు యజ్ఞము లనంబడును. యజ్ఞములే యిటీవలఁగల్పింపఁబడినవనుచో శ్రుతిస్మృతి పురాణేతిహాసములకుఁ దర్పణాంజలు లర్పింపవలయును. ఇన్నియుఁ బ్రమాణములు కానియపు డీచరిత్రగ్రంథములుమాత్రము ప్రమాణములని యేల యంగీకరింపవలయునో తెలియఁజాలకున్నాఁడను. శాసనములమూలమున వేదములకుఁ బ్రామాణ్యాప్రమాణ్యములు నిర్ధారణము చేయఁబూను టాకాశమును జుట్టి కట్టి యంతరాళమున దాఁచిపెట్టుకొనఁ బ్రయత్నించినట్లే. ఈ వాదము లసులు చేయునది. వారలు శ్రమించి యేకార్యము చేయఁజాలరు. కానఁ గూరుచుండి యిట్టి యాకాశరామన్న పంచాంగమును బాడుచు నానందించుచుందురు.

శ్రీరామచరిత్రము సర్వోత్కృష్టమనుటకు వాల్మీకి రచించిన కావ్యమే కాక యెన్నియో పురాణములు తెలుపుచున్నవి. కావున శ్రీరామచరిత్రము సకలపురాణేతిహాస సమ్మతమగున

మేకాని కల్పిత మనరాదు. వాల్మీకిరామాయణమున ననేక భాగము లవాంతరకల్పితము లనుటకు వారు చూపఁగలకారణము లేవియుఁ గానరావు. ఏభాగము కల్పితమో యుక్తియుక్తముగ వారును జూపఁజాలరు ఈభాగ మీకాలమున వీరిచేఁ గల్పించి యిందుఁ జేర్పఁబడినదని సహేతుకముగా వారు నిర్ణయించినది లేదు. ఏవో కొన్ని కారణముల నసంగత యుక్తుల మూలమునఁ జెల్పి యిది యొకరిచేఁ జేయఁబడలేదనుట వారి యసమ తనే బోధించెడు పూరా పరవైషము లున్నవన్న వానిని సమ ింపఁజాలనిచో నాక్షేపింపవలయును. వా ఖ్యా తలు సయుక్తికముగా వాని స్థిరపఱచిరి. వానిఁ దెలిసికొనక తాఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్లనునట్లు మొండిపట్టుదలం బూని వాదించు టుత్తమమార్గము కాదు.

రామాయణము లనేకములుగల వనువాదమును విమర్శించెదను. భాగవతాది పురాణములయందును భారతాదీతిహాసములయందును శ్రీరామచరిత్రము కలదు. ఆపై నానందరామాయణ మొకఁడు కనంబడియెడు. అధ్యాత్మరామాయణ మొకటి. బ్రహ్మాండపురాణాంతర్గతముగాఁ గనఁబడుచున్నది. వాల్మీకిమహాముని విరచిత మహాకావ మొకఁడు కనంబడుచున్నది. వీనికిం బరస్పరవైషమ్యము కలదనుట నిశ్చయము. దీనికిం గారణమేమని పరికించుట సుంత ముఖ మే యనవచ్చును. ఇట్లుండఁ గారణమేమి? అన్నప్రశ్నమునకు బదులు చెప్పవలసినదే. నావ్రాసినసమాధానము చాలియుండకపోవచ్చును. అంతమాత్రమున సమాధానమే లేదని యాక్షేపకులు పరిహాసింపరాదు. మఱొకరు సమాధాన మిత్తురు.

కాల మఖండము. సృష్టియు ననాదియే యనఁదగు. ప్రళయము లనేకములు. కర్మము లనాదితం గాంచునవియే. ఈచర్చకుందిగిన వెట్టియొత్తక మానదు. కాల మిపు డారంభించెనని యింతదనుక నుండునని యెవరును జెప్పఁజాలరు. చెప్పఁబూనినవా రున్మత్తులే యనఁదగుదురు. అట్లే సృష్ట్యాదులు ననవలయు. కర్మములు నట్టివియే. ఒక్కొక్క ప్రళయమున నొక్కొక్కమార్పు పొడకట్టును. సృష్టియు నట్టిదే. కాని ప్రధానవిషయమున మార్పుండదు. "ధాతా యథా పూర్వమసృజత్" అని వేదము బోధించుచున్నదికదా. ఒక్కొక్క సృష్టియం దనేకావతారముల భగవంతుఁ డెత్తును. అందు రామావతారములఁ బెక్కుసారులు భగవంతుఁ డెత్తెను. ఒక్కతడవ నంగీకరించిన రామావతారమునకు వేఱొకసారి యెత్తిన రామావతారమున కీషత్తుగ భేదము గలుగక మానదు. ఆభేదములు పలువిధములుగ రామాయణము లున్నట్లు తోఁపింపఁజేయును. ప్రతిత్రేతాయుగమునందును రామావతారము కలదా యని కొందఱడుగుదురు. త్రేతాయుగమున రామావతార ముండును. కాని ప్రతిత్రేతాయుగమునను గలుగదు. యుగధర్మములను ముఖ్యముగాఁ గాపాడుకొఱకే యవతారములు వాని ననుసరించియుండును. ఈవిషయము వ్యాసోక్తి నుండియే మన మెఱుంగ వచ్చును.

లోకమున కుపకారము చేయుటకే రావణాదిరాక్షసులు పుట్టుదురు. భూభారము హరింపవలయునన్న నొకసంగరము కావలయును. ఇరుపక్షములవారు కలిసి పోరాడుదురు. వారి వారిపక్షముల నెందఱో చేరుదురు. ఆరణమున మరణము

గాంచఁదగువారు తత్తత్పక్షముల నభిమానముంజూపుదురు. దురాత్మకులు లేకయున్న సంగరము పొసఁగదు. పెక్కురు నశింప నవకాశ మది లేకయున్నఁ గలుగదు. భగవంతుని కార్యము నిరుదెఱఁగులవారు సాగింతురు. ఆపరమేశ్వరుని దృష్టి యాయిరువురయందు సమముగా వ్యాపించును. అం దొకరిపై నాగ్రహము చూపినట్లు వేఱొకరిపై ననుగ్రహము పాలయించినట్లు నటించును. ఈయిరువురఁ బుట్టునట్లు చేసిన దాపరాత్పరుఁడే. ఇట్లుగాక యున్న దురాత్ములఁ దానేల వధింప వలయును? తనచేఁ జంపఁబడినవారు పుణ్యగతికిఁ బోవుదురని తా నెఱుంగఁడా. పాపాత్ములు నరకదుఃఖముల నేల యనుభ వించునట్లు చేయక తాను వధింపవలయు? దురాత్ములప్రక్క దురాత్ములును, సన్మార్గులవంక సనులును జేరి పోరుదురు. ఈ యిరువురు లోకోపకారమునకుఁ గారణభూతులే. ఈ రెండుపక్ష ములు లోకులకుదాహరణము లగును. సన్మార్గపక్షము విజయము గాంచును. దుర్మార్గపక్షము నశించును. లోకు లాజయాపజయ ములంగాంచి ధర్మపక్షము శుభకరమనియు నధర్మపక్షము హాని కరమనియు గ్రహించి ధర్మతత్పరు లగుదురుగాక యని భగవం తుని యభిప్రాయము. ఇట్టి యుదాహరణములఁ జూపినఁగాని సామాన్యులు బాగుపడ నవకాశము లేదు. కేవల తచ్చరిత్ర ములఁ దెలుపుగ్రంథములఁ బఠించుటచే నంత మేలు కలుగదు. గ్రంథపఠనము తద్దర్శనము రెండుఁ గుదిరినచో మఱింత దృఢముగా జ్ఞానముగలుగును. కావుననే మనము రావణాదుల దూషింపరాదు. వారు పుట్టకయున్న నిట్టిచరిత్రము మనకు

దొరకదు. ఈ రెండుకారణములు భగవంతునాశయానుసారమే సాగినవని మనము గ్రహింపవలయును

రామాయణము లనేకము లున్నవనుట యసంగత మనక దీర్ఘముగా నాలోచించిన వానియందుఁ గల భేదము లకుఁ గారణము తేటపడును. అనేకపర్యాయములు శ్రీమహా విష్ణువు భూలోకమున నవతరించినట్లు పెక్కుపురాణముల యందుఁ గలదు. వైవస్వత మన్వంతరమున నిరువదెనిమిదవ మహాయుగమున ద్రోణాచార్య సుతుం డగునశ్వత్థామ వ్యా సుఁ డగునని పురాణములు తెలుపుచున్నవి. ఒక్కొక్కమహా యుగమున వేదవిభాగము చేసినవారికి వ్యాసనామము కల్గును. వారెల్లప్పు నొకరీతిగా వేదములు విభజింతురన్న వాద మసంగ తము. ఆకాలమున కనురూపముగా మార్పు నొందింతురు. ఈభేదమును బాటించి యివియన్నియుఁ గల్పితములనుట సాహసముకాదా. భగవదవతారతత్త్వములను గ్రహింపఁ దద్భక్తులు కానివారికిఁ దరమా. అట్టిపామరు లాక్షేపించిన భక్తు లేల సంశయము నొందవలయునో తోఁపకున్నది.

"హైతుకాన్ బకవృత్తీంశ్చ వాఙ్మాత్రేణాపి నార్చయేత్."

అని స్మృతి ఘోషించెడిని. హేతువాదులు భక్తిదూరులు. కపటవృత్తు లట్టివారే. వారిని స్మరింపరాదని భావము.

మఱియుఁ బ్రతిత్రేతాయుగమునం దుండుమానవులు సమానకర్మముల నొనరించినవారు కారు. ఆకాలమున నే కర్మముల నాచరించినవా రుందురో వారికిఁ దెలుపుటకుగాఁ గొన్ని విచిత్రకార్యములఁ బరమాత్మ చేయును. కావున నన్ని రామావతార చరిత్రములలో నించుకంతయు భేదము లేకుండ

వలయునన్న నియమము లేదు. ఈవిషయమును మనస్సున నుంచుకొనిన నీయాక్షేపములు చేయు నవకాశమే దొరకదు. పెక్కుసారులు రామావతారముల శ్రీమన్నారాయణమూర్తి యంగీకరించెనని యధ్యాత్మరామాయణమునఁ గల యీ భాగము తెలుపుచున్నది.

"అన్యచ్ఛ్రోతి కించిత్ప వక్ష్యామి శ్రుత్వా మాం నయ కాననం,
రామాయణాని బహుశశ్శ్రుతాని బహుభిర్ద్విజైః.
సీతాం వినా వనం రామో గతః కిం కుత్రచిద్వద,
అత స్త్వయా గమిష్యామి సర్వథా త్వత్సహాయినీ."

ఆయోధ్యాకాండము ४ సర్గము

ఎన్నియో మన ంతరములు గడచెను. ఇట్టియవతారము లెన్నియో గడచెను. ఇంక నెన్నియో రానున్నవి. ఒక్కరీతిగా నన్నియు నుండవు ఇంచుక భేదముగలుగుట మహాపరాధ మన రాదు. పరస్త్రీవాంఛ కుటుంబహాని నాపాదించును. సోదర ద్రవ్యాపహరణము వినాశకరము. అను మొదలగునీతు లేకాల మున లోకులకుఁ దెలుపవలసియుండునో యాకాలమున రావణాసురుఁ డుదయించును. పితృవాక్యపరిపాలనము యశోవృద్ధుల నాపాదించును. ఆశ్రితరక్షణ మనంత పుణ్యఫలప్రదము అను నీమొదలగునీతులఁ దెలుపుటకే శ్రీరామావతారమని మన మూహింపవలయును. ఈనీతు లే యేమన ంతరమహాయుగములఁ గొఱవడునో అపుడే శ్రీరామావతారసమయ మనుట మన మెఱుంగఁదగు. అట్టితరుణములయం దా ప్రజాసముదాయము ననుసరించి శ్రీరామచరిత్రమున నించుకమార్పు లుండును. వానింబట్టి రామావతారమే యబద్ధమనికాని, యనేకులు

రామాయణములు వ్రాసి యందందుఁ జేర్చిరనికాని నిరసనము చేయుట కేవల సాహసము. ఇట్టి నిరసనములవలన శ్రీరామ చరిత్రమునకు లోపము సుంతయు రాకుండుటయే మఱింత శ్రీరామభక్తి లోకులకు దృఢపడును. కావున భగవద్భక్తి గలవారిట్టి యల్పవిషయములయందు మనస్సు చొప్పింపక శ్రీరామచంద్రమూర్తి నాదిదైవముగా నారాధింపవలయును. ఇంక నీవిషయమును గూర్చి వ్రాయక విషయాంతరమును విమర్శింతును. రామాయణతత్త్వమునఁ బెక్కుతావుల నీవిషయము విమర్శింపఁబడియుండును. కావున నిట మానుదును.

శ్రీరామజననమునకు మున్నే వాల్మీకి రామాయణ కావ్యము రచించెనని కొందఱందురని వ్రాసితినిగదా. దాని నించుక విమర్శింపఁ దలంచితిని. ఇందే పెంచి వ్రాయను

"నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్,
కోన్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్."

బా. ౧ సర్గము.

అని రామాయణమునఁ గలదు. అస్మిన్ = భూలోకము నందు, సాంప్రతమ్=ఈకాలమునందు అని యర్థము. వాల్మీకి ముని త్రికాలజ్ఞుఁడగు నారదమునిం గాంచి భూలోకమున నిక్కాలమున సకలసద్గుణవంతుం డెవ్వఁడని ప్రశ్నించెను. నారదముని శ్రీరామచంద్రుని చరిత్రమును సంగ్రహించి తెలి పెను. అందు

"రామస్సీతామనుప్రాప్య రాజ్యం పునరవాప్తవాన్."

అనునంతదనుక నిట్లు బోధించి

"అశ్వమేధశతైరిష్ట్వా తథా బహుసువర్ణకైః,
గవాం కోట్యయుతం దత్వా బ్రహ్మలోకం ప్రయాస్యతి.
రాజవంశాన్ శతగుణాన్ స్థాపయిష్యతి రాఘవః,
చాతుర్వర్ణ్యం చ లోకేఽస్మిన్ స్వే స్వే ధర్మే నియోక్ష్యతి.
దశ వర్షసహస్రాణి దశ వర్షశతాని చ,
రామో రాజ్యముపాసిత్వా బ్రహ్మలోకం గమిష్యతి."

ఈభాగము నిట్లు తెలిపెను.

రామచంద్రుఁ డగ్నిపరిశుద్ధయగు సీతను మరలఁ బరిగ్రహించి రాజ్యము నొందెను. అశ్వమేధము లనేకము లొనరించి బ్రహ్మలోకమునకుఁ బోవఁగలఁడు. రాజవంశములఁ బెక్కింటిని స్థాపింపఁగలఁడు. నాల్గుజాతులవారిని స్వస్వ ధర్మములయందు నిలుపఁగలఁడు. పెక్కేండ్లు రాజ్యమును బాలించి బ్రహ్మలోకము నొందఁగలఁడు అని; ఈభాగమునుబట్టి యాలోచింపఁగా రావణవధానంతరము శ్రీరామమూర్తి యయోధ్యకు వేంచేసి పట్టాభిషిక్తుఁడై రాజ్యమును బరిపాలించుచుండు తఱి వాల్మీకి ప్రశ్నించినట్లు నారదుఁడు కథనంతయును దెలిపి ముం దిట్లు చేయఁగలఁడనియు బోధించెనని తేలెడిని.

ఇంత విచిత్రచరిత్రము సాగుచుండ వాల్మీకి కేల తెలియ లేదని కాని నారదు నేల యడిగెనని కాని ప్రశ్నింపరాదు. మహోత్తర తపోనిష్ఠనున్న వాల్మీకి మునివరునకు లోకవృత్తాంతము తెలిసియుండదన్న నందు విచిత్ర మేమియు లేదు. ప్రపంచ వార్తలకు మహర్షులకుం గడువవు. సర కాలసరా వ లయందు భగవద్ధ్యానపరాయణతము వహించినవారికిఁ బ్రపంచముతోటి పనియే లేదు. తపశ్చర్య పూర్తి కాఁగా లోకోపకారము చేయఁ

బూనియే త్రిలోకములయందుఁ గ్రుమ్మరుచుండు నారదముని వాల్మీకికడకుఁ బోయెను. "నానృషిః కురుతే కావ్య"మ్మనున్యాయము ననుసరించి నిరుపమానపరమపావనశ్రీరామచరిత్రము లోకమునఁ గావ్యరూపమున వెలయఁగలభాగ్యము సమీపించెను. కావుననే యామహాభాగ్యమే వాల్మీకిం బురికొలుపఁగా నమ్ముని నారదమహర్షిం గాంచి పూజించి పైవిధముగాఁ బ్రశ్నించెను. ఈవిషయమును దివ్యజ్ఞానమున మున్నే యెఱింగిన నారదముని కరము హర్షించి శ్రీరామావతారమును దెలుపుచుఁ దచ్చరిత్రమును దత్కాలమున జరగుచున్నదనుకఁ దెల్పెను. అంతియకాక యిఁక ముందేమి భగవంతుఁడు చేయఁ బూనెనో దానింగూడ సంగ్రహించి తెలిపెను. వాల్మీకి తదుపదేశమునఁ బ్రోత్సాహితుఁడై భగవచ్చరిత్రమును రచింపఁబూనెను. ఆయూహ కలుగ నారదముని వాల్మీకిముని చేఁ బూజించి తావచ్చినపని ఫలించెనన్న యానందమున నతని వీడ్కొని తన దారింబోయెను. పిదప వాల్మీకి గంగానదికిఁ జెంతనున్న తమసానదీతీరమునకుఁ బోయెను.

భరద్వాజుఁడనుశిష్యుఁడు కూడరాఁగా నానదీతీరమును జేరి నిర్మలములగు తత్సలిలములఁ గాంచి వత్సా! ఈతీర్థమును గంటివా *సజ్జనుని మనస్సువలెఁ బంక (పాప) రహితమై ప్రసన్నమై రమణీయముగా నున్నది. (ఈతీర్థ మనఁగా నదిలోనికిందిగుటకుగా నేర్పఱచినచోటు. ఘట్టమనియు ననవచ్చును.)

---

*రమణీయం ప్రసన్నాంబు సన్మనుష్యమనో యథా=అని మూలము. సన్మనుష్యచిత్తస్య కామాదిదోషరాహిత్యేన నిత్యం ప్రసన్నత్వాత్సాదృశ్యమ్. అని మహేశ్వరతీర్థులు.

వత్సా! కలశము నిచ్చుటనునిచి వల్కలము నిమ్ము. గంగ చెంతనే యున్నది. కాల మతిక్రమింపయుండ నీయుత్తమతమసానదీ తీ మునసే స్నానముచేసెదను. నీవు నిందేస్నానముచేయు మని యెను. అంత శిష్యుఁడు వల్కలముల నొసంగెడు వాని నందు కొని తాను జితేంద్రియుం డయ్యుననుష్ఠానమునకు నర్హ్యమగు ల మెందుఁగలదని యవ నమున నించుక తిరిగెను. వాల్మీకి తపశ్శక్తిచే శాపం బొసంగను మరలింపను గూడ సమర్థుఁడు. అట్టి మునివరుఁడు తిరుగునపుడు తత్తీ మునకుఁ జెంతనే రెండు పిట్టలు ప్రేమాతిరేకమునఁ గవఁగూడి మధురనినదములు చేయుచుఁ దిరుగుచుండెను. వాని విహారణము మనోహరముగ నుండెను. అంతలో నొకబోయవాఁడు వచ్చెను. వైరనిల యుఁడు నాతఁడు వాల్మీకి చూచుచుండఁగనే పాపనిశ్చయుఁడు గాన ముని చూచిన నేమనునో యనిరైనఁ జంకక పోతుపిట్టను దెగనేసెను అదియు నేలంగూలి విలవిలఁ దన్నుకొనుచు దేహమెల్ల ర_సిక్తముకాఁగా మహాపదం బొందుచుండెను. దానిపాటు గని యాఁడుఁబులుగు తనవాంఛ నశించుటకుఁ బరితపించుచుఁ బెనిమిటిపాటుం గాంచి దీనముగాఁ గూయ సాగెను.

పరమధార్మికుఁ డగుముని నిషాదుఁ డొనరించిన యకార్య మునకుఁ జాలినొందెను. ఆపక్షిని గాంచి దురంత వ్యథాకులమానసుండయ్యెను. కరుణ యామునిని బురికొల్పెను. కావున నాకిరాతునిం గాంచి

"మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీస్సమాః,
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్."

ఓయీ కిరాతుఁడా! క్రీడించుచున్న యీపులుఁగుజతలో నొకదానిం బొలియనేసితివే. నీ వీపాపమునఁ జాలకాలము స్థితి నొందకుందువుగాక అని పలికెను. ఆపలుకు శ్లో[illegible]ప తిగా నుండెను. ఇదియేమని యమ్మునియే దానిం దలంపసాగెను. శిష్యునిం గని పులుఁగు మృతింగని శోకించుచున్న నా వలనఁ బొడమిన యీవాక్యము నాలుగుపాదములు గలదిగ నున్నది. సమాక్షరములు గలవిగా నాపాదము లున్నవి. వీణె యందుఁ బాడఁదగినట్లున్నది. లయతోఁగూడినది. కావున నిది శ్లోకముగాక మఱొకఁడు కాదనియెను. శిష్యుఁ డాశ్లోకమును గ్రహించెను. ఆవిధ మెఱిఁగి ముని సంతుష్టుండయ్యెను.

తరువాత నాతీమున స్నానముచేసి మాధ్యాహ్నిక విధుల నాచరించి యాశ్లోక ముద్దవిల్లుట కెంతయు నచ్చెరు వందుచు దానినే తలంచుచు నాశ్రమమునకు వచ్చెను. భరద్వాజుఁడు బుద్ధిమంతులలో మేటి. కాన నాశ్లోకమును జక్కఁగా మననముచేసి మనస్సున నిలుపుకొనియెను. ఇరువురు నాశ్రమమును జేరిరి. దేవపూజాదికార్యము లొనరించి కూరుచుండి యప్రయత్నముగా బయలువెడలిన యాశ్లోకమునుగూర్చియే చింతించుచు *నితరపురాణములఁ బఠించుచుండెను.

అంతలో బ్రహ్మ యరుదెంచెను. ఆముని మనశ్చింతనంతరింపఁజేయఁ దలంచియే విరించి యట కేతెంచెను. మునియు సపర్యా విశేషములఁబరమేష్ఠిని బహూకరించెను.నిలువంబడియంజలి బంధించి వినుతించెను. ఉచితాసనంబునఁ గూరుచుండ బ్రాం

* ఉపవిష్టః కథాశ్చాన్యాశ్చకార ధ్యానమాస్థితః॥ అని మూలము.

చెను. విధియు మునిని గూరుచుండ నియోగించెను. కూరుచుండి యాంనిషాదుని దుర ర్తనము పిట్టలకష్టమును దలంచుచు నాశ్లోక మును మనస్సునం బఠించెను. ఆవిధమెఱింగి బ్రహ్మ! యోహూ! నాయనుమతిచే సరస తి యితనినాలుకనుండి శ్లోకరూపంబున నావిర్భవించు టెఱుంగఁడు. కాననే యిట్లు దానినే చింతించు చున్నవాఁడు. దీనిస రూపంబెఱింగించెద. అని నవ్వు చు నతని కిట్లులనియెను. మునివర్యా! శ్లోకమే నీవు రచించితివి విచారింప వలదు నీచేతఁ బ్రబంధరూపముగా శ్రీరామచరితమును లోకమున వ్యాపింపఁజేయవలయునని నేను సంకల్పించుటచేతనే "మానిషాద" యనునీశ్లోకరూపమున సరస తి ప్రవర్తించినది. ఇట్టి శ్లోకములచేతనేరామచంద్రచరిత్రమును నీవే రచింపుము. ఇకార్యమునకు నీవే తగిన వాఁడవు. రామచంద్రుఁడు మహా త్ముఁడుగానఁ దద్వృత్తమును నారదుఁ డెట్లు తెలిపెనో యట్లే రచింపుము. శ్రీరామలక్ష్మణులయొక్కయు రాక్షసులయొక్క యు సీతాదేవియొక్కయుఁ బ్రకాశములు రహస్యములునగు వివిధవిధచరితములు నీకుఁ దెలియఁగలవు. నారదుఁ డెఱింగిం పనివిషయములును నీకుఁ దేటపడును ఈకావ్యనిర్మాణమున నీవా క్కొక్కచోటనైనను దుష్టముగాని యనృతముకాని కాదు. పరమపావనచరిత్రము కానదానిని శ్లోకరూపమున నియ మింపుము. శాశ తముగా నది యుండఁగలదు. ఈమహాకావ్య మెంతకాలముండునో యంతదనుక నాచే నిర్మింపబడిన యూర్ధ్వాధోలోకములయం దప్రతిహతగతిచే నీవు సంచరిం చుచుంబిదప సత్యలోకమునకు రాఁగలవు. నన్నుంగూడి ముక్తి నొందుదువు. అని పలికి బ్రహ్మ యంతర్హితుం డయెను.

పిదప వాల్మీకిశిష్యులెల్ల రాశ్లోకమును బలుసారులు పాడుచు నచ్చెరువందుచుండిరి. మనగురువు క్రౌంచవిషయక శోకమున దీనిని నాలుగుపాదములతోఁ బాడుటంజేసి యాశ్లోకమే శ్లోకముగ నయ్యెనేమో యని యొండొరులతోఁ జెప్పుకొనసాగిరి. మునియు భగవంతుఁడగు రాముని దలంచుచు రామాయణం బనుకావ్యమంతయు రచింతునని నిశ్చయించుకొనెను. రససాంద్రముగా వృత్తబద్ధముగా ద్రాక్షాదిపాకయుతముగా నర్థవిశేషోపబృంహితముగా సులలితపదమిళితంబుగా ననేకశ్లోకములచే రామునిమహితచరితమును వర్ణించుచు నాకావ్యమును రచించెను. తారచించిన యాయుత్తమకావ్యమును శిష్యులకుఁ దెలిపెను. ఈకావ్యమును జక్కఁగా విని గ్రహింపుఁడని వారలకు బోధించెను.

ఆవాల్మీకి రామాయణము రచించుతఱి నారదునివలన నెంత వినియుండెనో యంతకంటె నెక్కువగ రచింపఁ దలంపుగొనియెను. కావున నియతుఁడై తన కాచరితమెల్లఁ దెలియఁదగుపతి నాలోచించుచు విధివిహితముగా నాచమించి ప్రాఙ్ముఖములుగా మొనలుండ దర్భల నెలకొలిపి గురుధ్యానము చేసి బ్రహ్మప్రసాదంబుఁబడయఁగోరి రామవృత్తమును మది వెదకెను. పరమేష్ఠియనుగ్రహమున రామలక్ష్మణజానకీదశరథాదులకుఁ గలిగినవృత్తాంతమంతయు వారు వేడుకకై మాటలాడిన జాడలు మఱియుం దక్కినచేష్టితములు వాల్మీకికిఁ దెల్లముగాఁ గనఁబడెను. పురవరమున రాముఁడు జానకీసహితుఁడై యున్న యప్పటిచరితముకాక సీతాసహితుఁడై లక్ష్మణునింగూడి యడవిలోఁ దిరుగుకాలమున సాగినదంతయుఁ దెలియవచ్చెను. తెలి

సినదంతయుఁ గన్నులయెదుట నిలిచినట్లే యుండెను. కావున మహానందమున నామునిసంక్రందనుండు కావ్యమును రచింపఁ బూనెను. అందు కామముల నప్రధానములుగను, ధర్మ, మోక్షముల మిగుల విస్తరిల్లునట్లు కామంబు నాపాదించుగుణం బులఁ బ్రతిపాదించుచు సరసశ్రుతిమనోహరముగా నామూలాగ్రము రచించెను. రామచంద్రునిపట్టాభిషేకముదనుక సాగిన కథను రచించి *పిదప రామమూర్తి చేయఁబూనినకార్యము లన్నియు నుత్తరకాండమున నిబంధించెను. [1] ఇట్లు శ్రీరామ చంద్రుఁడు రాజ్యమును బరిపాలించుచుండఁగా వాల్మీకిముని రామాయణమును రచించెను.

మహనీయులారా! ఈచరిత్రమును దిలకించినచో రామాయణమును వాల్మీకిముని యెప్పుడు రచించెనో తేటపడఁగలదు. రావణవధానంతరము పట్టాభిషిక్తుఁడై రాజ్యమును రామచంద్రమూర్తి పాలించుచుండఁగా నీకావ్యమును రచించె ననియు, బ్రహ్మావరప్రభావమున నిఁకముందు రాముఁడు చేయఁ గలకార్యములఁ దెలిసికొని వాని నుత్తరకాండమున రచించె ననియు స్పష్టమగును. రామావతారమునకుఁ బూర్వమే ముని కావ్యమును రచించెనను వాదము నిస్సారము. ఈచరిత్రమును వ్రాయుట యీవాదమునఁగలసత్యము తేటపడంగల దనుటకే యని యూహింపుఁడు.

శ్రీరామచంద్రగుణసంపత్తి.

ఏకపత్నీవ్రతాదిగుణములు సాధారణముగా నాలోచిం

---

* అనాగతం చ యత్కించిద్రామస్య వసుధాతలే = అని మూలము.

1 ప్రాప్తరాజ్యస్య రామస్య చకార చరితం మునిః=అని మూలము.

చిన లోకమునం గొందఱు కుందురుగాన రామమూర్తి భగవంతుఁ డనరాదన్న వారివాదమునకు సమాధానము వ్రాయ వలసియున్నది. దీనింగూర్చి వ్రాయునపు డెన్నిపురాణముల నుండియో శ్లోకము లుదాహరింపవచ్చును. కాని యది పాఠకులకు శ్రమమును గల్గించును. భక్తిహీనుల కవి పనికిరావు. భక్తికలవారల కవి యక్కఱలేదు. ఐన వానిం దడవక సమాధానము వ్రాసెదను. రామావతారమునకుఁ గారణము లోకమున నంతరించునట్లున్న సుగుణముల వృ చేయుటయే యని యూహింపవలయును సత్యవాక్యపరిపాలనము, పితృవాక్పాలనము, సోదరప్రీతి, ప్రజాక్షేమపరీక్షణము లోనగుసద్గుణములు గలిగి శ్రీరామమూర్తి లోకుల కుదాహరణభూతుఁడై యుండువాఁడు. లోకము శ్రీరామునిప్రవృత్తినిబట్టి తమప్రవర్తనమును జక్కఁబఱచుకొనుచుండిరి. ధర్మరక్షణముకొఱకుఁ బాటుపడుటయే రాజలక్షణమని శ్రీరాముఁడు తనప్రవృత్తి చేఁ దెలియఁజేసెను. "లోకాపవాదాద్భయ" మ్మనునీతిని లోకులకు స్పష్టపఱచుటకే నిందుచూలాలిని బరమసాధ్వి నగ్నిపరిశుద్ధ భూతనయను వదలివేసెను. ధర్మసంస్థాపనమున కవతరించె ననుట కింక నేమియుదాహరణములు కావలయునో తోఁపకయున్నది. "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే." అన్న భగవత్ప్రతిజ్ఞను రామావతారము సార్థకముచేయలేదా. తపశ్చరణమున బద్ధాదరు లగుమునులను బాధించుదుష్టమతుల సంహరించుట భగవల్లక్షణముకాదా. యజ్ఞధ్వంస మొనరించు వారిని గూల్చుట పరమేశ్వరప్రవృత్తికాదా. శరణుచొచ్చిన వాని శత్రుసోదరుని గాపాడవలదని యొందఱు తెలిపిన నాల

కింపక యాదరించి యభయదానముచేయుట యీశ్వరప్రవర్తనముకాదా. దు ులు నన్యాయపథమున వెడల నడచి తద్బాధ్యం గొని యొడ లెఱుంగక యెదురులేక మలయుచున్నవాని దండించుట విష్ణుకృత్యముకాదా. స్వర్గాదిలోకముల మాని తనను దర్శించి ప్రాణములు వదలఁబూనియున్న స్త్రీపురుషుల మునివృత్తి నున్నవారికి ముక్తి నొసంగుట పరబ్రహ్మనియమము కాదా. అతినింద్యమగు పౌరోహిత్యముంగొని తన్నుఁ గాంచ సూర్యవంశము నాశ్రయించియున్న బ్రహ్మజ్ఞానసంపన్నుల నాదరించుట పరమాత్మతత్త్వ చిహ్నముకాదా. తన్నే నమ్మియున్న నెల్లజంతువులఁ దనతోడఁ బిలుచుకొని పరమపదము నకుంబోవుట కరుణామయుండగు భగవంతు నాశయముకాదా. ఇట్టి వెన్నియో శ్రీరామచరిత్రమునుండి కనఁదగియుండఁగా శ్రీరామచంద్రుఁడు మానవశ్రేష్ఠుఁ డనఁదగుఁగాని పరమాత్మ యనఁదగఁడనుట సాహసవాద మేగా నగునో యించుకంతయుఁ దోఁపకయున్నది అట్టి పట్టుదలగలసోదరుల నెట్లు రామభక్తులనుగాఁ జేయుటో తెలియరాకున్నది.

సకలసద్గుణములు శ్రీరామమూర్తియందు వెలసియున్నవని శ్రీరామాయణము తెలుపుచున్నది. శాస్త్రవిరహితమగు మార్గము నెద్దాని నామహనీయమూర్తి యవలంబింపలేదని స్పష్టపఱచుచున్నది. కృపానీరధి దాశరథియని తేటపఱచుచున్నది మహర్షిసంస్తూయమానచరిత్రుఁడని బోధించుచున్నది అఖండతేజోవిరాజితుఁడని వెల్లడించుచున్నది. రామాయణము పురాణములు లోనగునవన్నియు నసత్యములన్నచో వారివాదమే తుద మనవచ్చును. రామావతారమే లేదన్నచో

మీకు జ్ఞానమే శూన్య మనవచ్చును. కావున వృథావాదురా ద ములకుఁ బూనక శ్రీరామచంద్రపాదారవిందముల భజించి కృతార్థుల రగుఁడని వారిని మఱియొకసారి వేఁడుకొనియెదను. భగవంతు నాశ్రయింపఁ బూనకుండఁజేయ నెన్నియో యంత రాయములు గలుగుఁగాన వానికి లోఁబడక యుండుఁడని వారి నింకొక్కసారి ప్రా ంచుచున్నాఁడను.

విచిత్రవాదము.

మహనీయులు కొందఱు శ్రీరామమూర్తి కొక్క భూతనయయే భార్యకాదనియు, బహుభార్యలు కలరనియు నీవిషయము వాల్మీకిరామాయణముననే కలదనియు నది ప్రమాణముగా నంగీకరించువారిద్దాని నంగీకరింపకుండ నవ కాశము కలదా యనియుఁ బ్రశ్నింతురు.

"పితుర్నిదేశం నియమేన కృత్వా వనాన్నివృత్తశ్చరితవ్రతశ్చ,
స్త్రీభిస్తు మన్యే విపులేక్షణాభిస్త్వం రంస్యసే వీతభయః కృతార్థః." ౧౪
సుందరకాం. ౨౮ సర్గము.

సీతాదేవి రాక్షసాంగనలు రావణుని యనుమతింగొని తన్నుఁ బెక్కుభంగుల రావణు నంగీకరింపుమని నయభయంబులఁ బ్రోత్సహింపఁగా వగచి వగచి తల్లడిల్లుచుండెను. శ్రీరామ గుణగణముల లెక్కించుచుఁ దనదుస్థితిం దలంచుకొనుచు దుఃఖసాగరమున మునుంగుచుండెను. త్రిజట యనురాక్ష సాంగన యత్తఱి నిదురించుచు నొకస్వప్నముం గాంచి లేచి సీతను భయపెట్టుచు రాక్షసేశునకు లోఁబడి వర్తింపుమని హెచ్చరించు రక్కసులం బిల్చి తనస్వప్నమును వినిపించెన

వారందులకు తినొంది సీతయే తమ్ము రక్షింపఁగలదని నమ్మి తమ ప్రయత్నమును మానిరి.

సీత యావిధ మెఱుంగదు. దుఃఖములో మునుంగుచు శ్రీరాముం దలంచి నే నిందు రాక్షసులచే వధింపఁబడనుండఁగా నెఱుంగవుకదా. జీవలోకమునకు హితుఁడవు. ప్రియుఁడవు. అట్లయు నిట్టి దుఃస్థితియందున్న నెఱుంగజాలక యున్నావే యని పరిదేవనముచేసెను. ఆస్థితియందున్న సీతాదేవికి బ్రదుకునం దాశ వదలెను. రాముని రాక మిథ్య యనియే తోఁచెను. రెండునెలలు తనయాయుశ్శేష మనుతలంపు గల్గెను. ఆవెంటనే తనను విశసించి వారు భక్షింతురనియే స్ఫురించెను. తాఁబూనిన వ్రతము నిష్ఫలమయ్యె ననునూహ కలిగెను. అత్తఱి నీమాట చెప్పెను. దీనియ మిది. "రామచంద్రా! తండ్రియానతినియమమున నిరహించి (కొఱంతలేకయుండ నిరహించి) ఆచరింపఁబడిన వన్య వృత్తికలవాఁడవై యడవినుండి మరలి (పురికిం జని యని భావము) వనవాస భయము లేనివాఁడవై నిష్పన్నసర పురుషార్థుఁడవై విశాల నయనములుగల స్త్రీలం బెండ్లియాడి విహరింపఁగలవు." "మది నాశేన పునర్బహీ రూఢా రంస స ఇతి భానః" అని వ్యాఖ్య. నేనిందు నశింపఁగా మరలఁ బెక్కండ్రవనితామణులం బెండ్లియాడఁగలవని భావము.

తనకు మరణము సమాసన్నమని యెఱింగి తద వ్యథ చేతను శ్రీరామునందుఁ గలప్రీతిచేతను మనస్సు కలఁత నొందఁగా నిట్లనెను. సామాన్యముగా ప్రలచిత్తము తా మృతి నొందినపిదప నెందఱో భార్యలు కాఁగలరు. వారదృష్టముగల

వారు. నే నదృష్టహీనురాలను. అనసూయా కలదిగ నుండును. మరణావసానాయమున నున్న సీతచిత్తము సుస్థిరముగా నుండు నని మన మూహింపరాదు. తనభర్త తనతోడ మృతినొందు ననికాని బ్రదికినను పెండ్లియాడఁడనికాని యేర్పడదు. రామా! నీవు రాజాధిరాజవు. నిన్నెంతఱో వలఁతురు. వారు భాగ్యముగలవారు. నేనే నిర్భాగ్యురాల నన్న యూహయే జానకి కత్తరుణమునఁ గలిగియుండును. దీనిచే రాముఁడు బహుభార్యలు గలవాఁడని యెట్లు తేలునో యెఱుంగఁజాల కున్నాను. రామచంద్రుఁడు పెండ్లియాడునో మానునో సీత కెట్లు తెలియును. ఒక్కతెనే పెండ్లియాడునో పెక్కండ్రనో యామె యెట్లు చెప్పఁగలదు? దానింబట్టి రాముని కయోధ్యలోఁ బెక్కండ్రు భార్యలున్నవారని సిద్ధాంతముచేయ నెట్లు వలనుపడును? వారు రామాయణము ననుసరించి రాముని బహుభార్యలుగలరని సాధించునెడల ముందుగాని వెనుకఁగాని వారిప్రస్తావము కనఁబడవలదా. రామాయణమున నట్టివార్తకవకాశముగలదా. ఈయాకాశరామన్నపంచాంగము నిష్ఫలమైనది. ఇట్టి వట్టిమాటలచే రామునకుఁ బెక్కండ్రు సతులు గలరని సాధింప నెవారికి శక్యమే కాదు. వివాహవార్తకాని సీతను వనములకుఁ బంపినతరాత వారుండినట్లు కాని రామాయణమునఁ గానరాదు. "వీతభయః" అన్న పదమునుబట్టి సీతయుండఁగా నామెకు భయంపడుచుండెననియుఁ దనకు మృతిగలుగఁగా నిఁక నాభయము లేదుగాని విచ్చలవిడిఁ దిరుగుమా యని సీత చెప్పెననియు నొకయ ముక్క గల్పించి సీతచే దెబ్బలు తినుచు రాముఁ డుండెనని సిద్ధాఁ

త్రము చేయఁబూనుదురు కాఁబోలును! సెబా సనవచ్చు. ఇట్టి పాండిత్యము సంపాదించుట కెంతో ప్రయాసపడ నక్కఱ లేదు. రామాయణమునుండి యిట్టియ మును గ్రహించుట మక్కాఁ బోయి యొకసాహెబు కుక్కమలము ప్రసాదమని తెచ్చినట్టిదే యగును. ఇది యిహపరబాధకము.

మహాశయులారా! ఇంక నిట్టి వెన్నియో యాక్షేపములు గలవు. వాని నిందే చర్చింపఁబూనిన నీసంపుటమంతయు నిండిపోవును. శ్రీరామచంద్రుచరిత్రముఁ జదువ నుంకించు భక్తులకు వెగటుగల్గించును. అది నా యీప్రయత్నమునకు బాధకము. కాన మానితిని. ఆ యాయితావులఁ జర్చించి వ్రాయుదును. ఇచ్చోటమాత్రము వ్రాయక విరమించితిని. రామాయణమునకంటె భారతచరిత్రమే ముందనువాద మొకండు కలదు. అదియుఁ జర్చింపఁదగినవిషయమే. దానిచర్చయుఁ గొన్నిపుటలు నింపినఁగాని పూర్తినొందదు. కావున దాని నిట మాని వేఱొకసంపుటమునఁ జర్చించి సమాధానము వ్రాయుదును. ఈచర్చకుఁ బూనినపు డేయేశంకలఁ దెలిపితినో వానికిఁ దగుసమాధానములుకూడ నాయాయి స్థలముల వ్రాయుదును. ఇఁక దశరథునిచరిత్రమును వ్రాయుదును. దశరథుఁడు పెక్కువేలయేండ్లు రాజ్యమును భాలించె నని వ్రాయుచు నారంభించినచర్చ యనేకావాంతరవిషయములతో నింతదనుక వచ్చెను. మరల నామహారాజుచరిత్రమును వ్రాసెదను. దానికిఁ బూర్వరంగముగా వాల్మీకిరామాయణమును శోధించినపద్ధతింగల శిష్టభాగమును వ్రాసెదను.

శ్రీరాముఁడు రాజ్యమును బాలించుచుండఁగా నామహనీయమూర్తిచరిత్రమును శబ్దార్థాలంకారములతో మనోహరమగునట్లు బ్రహ్మయిచ్చినవరమునఁ గలిగినదివ్యజ్ఞానమునఁ గావ్యనిర్మాణశక్తి యలవడఁగా నావాల్మీకి పరమభక్తిపరిపూర్ణహృదయుఁడై యించుకేని వదలక రచించెను. ఆమహాకావ్య *మిరువదినాలుగువేలశ్లోకములు గలది. అయిదువందలసర్గములుగలది. ఆఱుకాండములుగ విభక్తమైనది. ఉత్తరకాండమని మఱియొకభాగము గలదు. పట్టాభిషేకపర్యంత మాఱుకాండములుగను, బిదప జరగినవృత్తాంతములంగూర్చి యుత్తరకాండముగను రచించెను. ఆయుత్తరకాండము రెండుగ విభక్తమగు. అశ్వమేధముచేసినదనుక నొకభాగము, ఆపిదప భూజాత భూప్రవేశము చేసినంతదనుకఁ గలకథను, ఆమీఁద సాగిన కథను గలిపి యొకభాగము. ఈవిభాగము కొందఱుమతము. ఉత్తరకాండ మనునదియే వాల్మీకిమతము.

"తథా సర్గశతాన్ పంచషట్కాండాని తథోత్తరం,
కృత్వాపి తన్మహాప్రాజ్ఞస్సభవిష్యం సహోత్తరమ్.

అనునదియే రామాయణమునఁ గనఁబడు. ఇట్టి మహాకావ్యమును రచించి యిఁక దీనిఁ బఠింపఁజాలువాఁ డెవఁడో యని యాలోచింపసాగెను. తగినశిష్యుఁడు దొరకినఁగాని వీనిని వ్యాపింపఁజేయ నవకాశము లేదనియు విచారించుచుండెను. పరిశుద్ధాంతఃకరణమున నమ్ముని యాలోచింపఁదొడఁగెను.

* శ్లోకమనఁగా ముప్పదిరెండక్షరములు గలదియని యర్థము. గ్రంథసంఖ్య యీనియమము ననుసరించి యిరువదినాలుగువేల శ్లోకపరిమితమై యుండఁగవలయు. ఇది ప్రాచీనుల యాశయము.

ఆతరుణమున నాయాశ్రమమునఁ గుశలవు లనువా
రి యుండిరి. వారు లేఁతప్రాయముగలవారలయు, మునా
శ్రమస్థితినిబట్టి మునివేషంబులనే యుండిరి. కావున వారు
భగవవిచ్ఛ తమ్ముం బురికొల్పఁగా మునీంద్రుం గాంచి మహాత్మా!
మే మాకావ్య మును బఠింతుము. నేర్పుఁడని రామాయణము
న్నిమ్మని మునియడుగులఁ గొల్చుచుండిరి. వారి ఉు గురుసేవ
చేయుపద్ధతిఁ జక్కఁగా నెఱింగినవారు, విద్యా పాటవము గల
వారనుప్రసి నొందినవారు. సోదరులు. కావున వారికంఠ
స రము లోకక్కఁ తెఱంగుగానుండి మిగుల మనోహరమై యుం
డెను. అందే వారుండుటం జేసి యమ్మునిప్రీతికిఁ బాత్రులైరి.
కావుననే యాంబాలకుల నుపదేశార్హులనుగా భావించెను.

కుశలవులకు ధారణాశక్తి మిక్కిలి యుండెను. వేద
వేదాంగములయందు మంచిపాండిత్య ముండెను. కావునవారిం
గాంచి నేర్పఱియగు నమ్ముని *వేదాంబును స్పష్టముగా నెఱిఁ
గింపఁగోరి శిష్యులనుగా గ్రహించెను. తొలుత నమ్ముని వారిరు
వురకు శ్రీరామునిచరితమును దెలుపునదియు, [1] విశేషించి
పరమపావనమగు సీతాదేవిచరిత్రమును వ్యకరించునదియు
రావణవధము గలదియునయి తా రచియించియున్న రామా
యణమును బోధించెను. వారును జక్కఁగా గ్రహించిరి.
అంతియకాక చదువుటకుఁ బాడుటకు మధురమై త్రశ్ర
మని, చతురశ్రమని, మిశ్రమని తెలుపంబడిన ప్రమాణములు

---

* వేదోపబృంహణార్థాయ = అని మూలము. 1 కావ్యం రామా
యణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్ = 2. బా. ౪ సర్గము.

మూఁడింటితోఁగూడి సొంపుగనుండుచు షడ్జాదులగు నేడు స్వరజాతులు గలదగుచుఁ దంత్రీలయములఁగూడినదై శృంగార కారుణ్య హాస్య వీరభయానకరసములను వెదఁజల్లుచు రౌద్రాది రసభరితమైయున్న యాయుత్తమకావ్యమును వారు పాడిరి. ఆయన్నదమ్ములు గానశాస్త్రవిశారదులు. షడ్జప్రముఖస్వరములు పూర్ణముగాఁ దెలియునట్లు విపంచినివాయింపను మంద్రాదులగు స్వరస్థానత్రితయమునందుఁ బ్రవీణులు. వారికంఠనాదము లొక్కరీతిగా నుండును. గంధర్వులు మానవరూపమును ధరించిన ట్లుండువారు. నాటకలక్షణల నెఱింగినవారు. బింబప్రతిబింబన్యాయము ననుసరించి రాముని దేహమునుండి గలిగిన వారుగాన రాము నాకారవిశేషచిహ్నములుగలవారు. కావున నామహాకావ్యమును శాస్త్రప్రకారము గానముచేసిరి. వారి వర్తనము లనిందితములు. కావుననే వారమ్మహాకావ్యమును సరసముగా వాచోవిధేయముగా నొనరించిరి * ఉత్తమము ధర్మయుక్తము పూర్వ వృత్తాంతకథనరూపము నగునాకావ్యమును ఋషులును బ్రాహ్మణులును నదితరసాధువులను గూడియుండు సభలయందుఁ జక్కఁగాఁ గానముచేసిరి. అందొక్కభాగమైన విడువఁబడక యుండెను. ఉపదేశమును సుంతయు వ్యర్థము చేయలేదు.

శ్రీరామమూర్తి యశ్వమేధముచేయుచుండఁగా వచ్చి మహామును లాయజ్ఞక్రియలు విధిమంతములుగా నెఱవేర్చి సుఖాసీనులై యుండఁగా నాకుశలవులువచ్చి యాసభలో నిక్కావ్యమును బాడిరి. దాని నాలకించి వారెల్ల సాధుసాధు

* ధర్మ్యమాఖ్యానముత్తమమ్=అని మూలము.

వనుభాషణముల దమయానందమును దెలిపి మెచ్చుకొనిరి. తన్మయులై వారు గానముచేయుచుండఁగా నది మానుల హృదయముల నానందసాగరమున నోలలాడించెను. వారు మెచ్చుకొనుకొలందిని బాలురకు నుత్సాహము హెచ్చెను. ఆసభనుండి యొక్కముని లేచి యొకకలశమును బారితోషిక ముగా నిచ్చెను. గానశాస్త్రవిశారదుఁ డనుయశము గాంచిన మరియొకముని ప్రసన్నుఁడై యొకవల్కలము నిచ్చెను. కృష్ణా జినము లోనగువానిని గొందఱు కానుకఁగా నిచ్చిరి. మహ ర్షులు మీరు "దీర్ఘాయుష్మంతులరు గండు" అని యాశీర్వ దించిరి. ఇది కావ్యలక్షణాదులం దెలియఁగోరుకవులకు నాధారము. వాల్మీకిముని విరచితము. ఇట్టి మహాకావ్యమును సమగ్రముగా వీరు గానముచేసిరి. ఇది మిక్కిలి యాశ్చర్యకరము. ఓబాలకు లారా! సకలగీతవిశారదులరు. ఆయుర్వృద్ధి నొసంగుచు నభ్యు దయకారణంబగుచు నొప్పు నీపవిత్రకావ్యమును జక్కఁగాఁ బాడితిరని జనులెల్లఁ బొగడిరి. ఆయాయితావుల నీవార్తనే చెప్పుకొనసాగిరి.

ఒకానొకదినమున భరతునిమూలమున గాయకులగు నాకుశలవులను శ్రీరామచంద్రుఁడు కనుంగొనెను. తనగృహ మునకు వారలం బిలువంబంచి కొనియాడెను. మఱియుఁ దాను సింహాసనాసీనుఁడై సోదరులు మంత్రులు చుట్టును గూరుచుండి యుండి వారిం బిలిపించి దేవతలరీతి నత్యద్భుత తేజమునఁ బ్రకా శించు నీయిరువురు విచిత్రపదార్థవిస్తృతం బగునాఖ్యానమును గానముచేయుదురు. మీరు వినుండని యాకుమారులం బ్రోత్సహించెను. ఇంచుకయేని లక్షణమును వీటిఁబుచ్చక వారు

గానముచేసిరి అట్టి నాసభ్యు లెల్ల నిర్వ కానందమునఁ బర వశులైరి. రామచంద్రుఁడు దాని వినఁ గుతూహలచిత్తుం డయ్యెను.

మహాశయులారా! శ్రీమద్రామాయణమున నాలుగు సర్గములు సంపూర్ణములయ్యెను. ఇఁకఁ గథారంభము చేయఁ బడును. అందును కుశలవులు రామాయణకావ్యమును నేర్చు కొని దానిని సభలయందు గానముచేసి రనువిషయమునుండి కొన్ని విశేషములు తేలెడిని. వానిం దెలిపెదను. ఈకథనుబట్టి మన మాలోచించిన నంతకుఁబూర్వము శ్లోకరూపమగు శారద భూలోకమున లేదని తేలెడిని. వాల్మీకి హఠాత్తుగాఁ దనముఖ మునుండి "మా నిషాద ప్రతిష్ఠాం త" మ్మనుశ్లోకము పరమేష్ఠి ప్రోత్సాహమున వెలువడఁగా నచ్చెరువందెను. స్నానముచేసి యాశ్రమమునకు వచ్చెను. "ఉపవిష్టః కథాశ్చాన్యాశ్చకార ధ్యానమాస్థితః."స్థానమున కరుదెంచి పురాణపారాయణము చేసి ధ్యానమగ్నుఁడయ్యెను. అన్నదానింబట్టి పురాణకథ లంతకు ముందే రచింపఁబడియుండెఁగదా యన్నశంక పొడమెడిని. పురాణకథలు స్మరించెననియే యర్థము చెప్పవలయును. వాల్మీకి మూలమునఁ గవిత మారంభమయ్యెనని యూహింపవలయును. కావుననే యాదికావ్యమనుపేరు దీనికి వచ్చెను. ఇంతకుముం దనేకరామాయణము లున్నవని యింతకుముందే చెప్పఁబడియెఁ గదా. దానింబట్టి యిది యాదికావ్యమని యెట్లు నిర్ణయింప వచ్చును? అన్నచో నవాంతరప్రళయములు గలవనియు వాని మూలమున సామాన్యసృష్టి నశించుననియు నద్దాని వెనుకనగు

సృష్టియం దీవాల్మీకిముఖమునుండి కవిత ము ప్రారంభమయె
ననియు సమాధానముగ గ్రహింపవచ్చును.

"కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్."

అని బాలకాండము నాల్గవసర్గమున సప్తమశ్లోకపూర్వ భాగ
ముగాఁ గనఁబడు చున్నది. ఇందొకవిశేష మున్నది. పరికింతము.

"ఇదం రామచరిత్ర ప్రతిపాదనప్రాధాన్యేన ప్రాధా
న్యేన తు సీతాచరితమేవ ప్రతిపాద్యత ఇత్యాహ కృత్స్నం
సీతాయాశ్చరితమితి. కృత్స్నం రామాయణం సీతాచరిత
పరమ్" అని గోవిందరాజవ్యాఖ్య. వీరు 'కృత్స్నమ్'=అనుపద
మును సీతాచరితపదముతో నన్వయించి 'మహత్' అనుపదమును
కావ్యముతో నన్వయించిరి. ఆయన్వయము సమంజసమా యని
యూహించెదను. సమంజసము కాదన వలనుపడదు. కానిద్రావిడ
ప్రాణాయాను మన్నట్లున్నది. కృత్స్నం రామాయణం కావ్యమ్,
సీతాయామహచ్చరితమ్. అనునది సమన్వయముగ నుండును.
ఏదియెట్లున్నను సీతాచరితము ప్రధానమని తేలకమానదు.
ఏల? రామావతారమువలన లోకమునకుఁ గలుగఁదగుఫల
మునకు మూలాధారము సీతయే యనక తప్పునా. కావుననే
"శ్రీరామో లలితాంబికా" అన్నప్రాక్తనసూక్తి విస్తరిల్లెను.
భగవంతునియానతిం గైకొని సకలధర్మములను భూమిని
స్థాపింప నెంచి మూలప్రకృతి ముందే భూలోకమున నవతరిం
చెను. సీత యనం బరఁగెను. భూతనయ యనఁగా భూమిగన్న
కూఁతురని యర్థముకాదు. అయోనిజ యనికదా ప్రసిద్ధి.
భూలోకమున నవతరించెనని భావము. పరదేశ రుఁడన్నట్లు
యజ్ఞార్థము హాలముఖమున భూశుద్ధిచేయుచున్నతఱిఁ గనఁ

బడియెనఁట. అనఁగా నదేమి? జనకమహారాజుమూలమునఁ దనవిఖ్యాతకారణమును వెల్లడిచేయఁదలంచి యచ్చోనగపడె నని భావము. అప్పటికిముందే పుట్టియుండవలయుఁగదా. జనకునకచ్చెరువుపుట్టునట్లుగాఁ గన్యారూపమునఁ గనఁబడియెను. కొందఱు భర్తకన్న భార్య పెద్దికాదా యని ప్రశ్నింతురు. ఆప్రశ్నము జ్ఞానమును సూచింపదు. ప్రకృతిపురుషుల కనాదిత్వము సిద్ధముగనుండఁగా సీత రామునకన్నఁ బెద్దనుట యసంగతముగాక మఱేమగును? అందెవరు పెద్ద యని నిర్ణయింప బ్రహ్మాకే శక్యమా?

"మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం,
అస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్."

శ్వేతాశ్వతరోపనిషత్తు. ౪. ౧౦ మంత్రము.

"మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహం,
సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత." ౩

గీతా. ౧౪ అధ్యా.

"సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్,
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్. ౭
ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః,
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్. ౮
మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే." ౧౦

గీత. ౯ అధ్యా.

అను నీయుపనిషత్తులు ప్రకృతిసహాయమే పురుషునకుఁ గార్యసాధనమునకు ముఖ్యమని తెల్పుచున్నవి. ప్రళయకాలమున

భూతములెల్లఁ బ్రకృతియందు విలీనములగుననియుఁ దెలిపెను. దీనిభావమేమి? సృష్టిస్థితిలయములు ప్రకృత్యధీనములే యనియుఁ, ద్రిమూర్తులు ప్రకృతిచే సృజింపఁబడినవారలనియుఁ గదా. భగవంతుఁడు సాక్షిమాత్రుఁడే యని స్పష్టమే యగును.

"న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే." ౧౪

గీత ౪ అధ్యా.

అను నీగీతావాక్యము నిర్లిప్తుఁడు భగవంతుఁడని బోధించెడిని.

రామచంద్రుఁడు సాక్షిమాత్రుఁడుగ నుండఁగా సీతా నామమున నిలవెలసిన యామహాప్రకృతి రావణాదుల వధింపఁ జేసి ధర్మమును వృద్ధినొందించెను. మహావిష్ణువు త్రిమూర్తులలో నొకఁడు. మహాలక్ష్మి యనుపేర నతనికాధారమై ప్రకృతియుండును. ప్రకృతినిర్మితులే త్రిమూర్తులు. ప్రకృతి యనఁగా భగవదిచ్ఛ అని మనము గ్రహించుచోఁ ద[illegible] ము తేటపడును. కావుననే "కృత్స్నం సీతాయాశ్చరితం మహత్". అని వాల్మీకి యొక్కాణించెను. దీనిచేతనే సీతను రావణుఁడు దొంగిలింపఁజాలఁడనియు, నింద్రజాలము నొకదానిం గల్పించి యాక్రూరదానవుఁ డపహరించినట్లు భ్రాంతిపడ లోకుల నొనరించి తన్మూలమున నధికబలశాలియయ్యు నతఁడు పాలిసెనన్న నీతిని లోకులకుం దెల్పి యెంతటివాఁడైన నిట్టి యకార్యము చేసినఁ జావు తప్పదని నేర్పి తన యవతారమును సార్థకము చేసెనని యెఱుంగవలయును. ఈనీతి నెఱుంగవలయుననియే "సీతాయాశ్చరితం మహత్" అని వాల్మీకి బోధించెను. ఇట్టి

రహస్యము లిందందందుఁ బొడసూపును. వాని నాయాస్థలముల వివరింతును.

“ధర్మమాఖ్యానముత్తమమ్.” ధర్మ్యమ్మనఁగా ధర్మము నుండి విడిపోవనిది. ధర్మసమ్మతమని తాత్పర్యము. కావుననే యుత్తమము. ఏది ధర్మసమ్మతమో, ఏవిషయమునను విరుద్ధము కాదో యదియే యుత్తమమని సారము. ధర్మబోధకమనక ధర్మసమ్మతమ్మనుటచే శ్రీరామమూర్తి ధర్మ్య మిది యని తన ప్రవృత్తిచే నెఱింగించెను. ధర్మమును బోధింపలేదు. ఆపద యాపత్కాలమున నక్కఱలేదు. తాను ధర్మసమ్మతముగాఁ బ్రవర్తించి యెట్టి కష్టకాలమునఁగాని ధర్మమార్గమును విడువరాదని యెల్లరకుఁ దనప్రవర్తనమూలమున వెల్లడించెనని యెఱుంగుట శ్రేయంబు.

“రామం విద్ధి పరం బ్రహ్మ సచ్చిదానందమద్వయం,
సర్వోపాధివినిర్ముక్తం సత్తామాత్రమగోచరమ్.
ఆనందం నిర్మలం శాంతం నిర్వికారం నిరంజనమ్,
సర్వవ్యాపినమాత్మానం స్వప్రకాశమకల్మషం.
మాం విద్ధి మూలప్రకృతిం సర్గస్థిత్యంతకారిణీం,
తస్య సన్నిధిమాత్రేణ సృజామీదమతంద్రితా,
తత్సాన్నిధ్యాన్మయా సృష్టం తస్మిన్నారోప్యతేఽబుధైః.
... ...

ఏవమాదీని కర్మాణి మయైవాచరితాన్యపి,
ఆరోపయంతి రామేఽస్మిన్నిర్వికారేఽఖిలాత్మని.
రామో న గచ్ఛతి న తిష్ఠతి నానుశోచ
త్యాకాంక్షతే త్యజతి నో న కరోతి కించిత్,

ఆనందమూర్తిరచలః పరిణామహీనో
మాయాగుణానసుగతోఽపి తథా విభాతి."

అధ్యాత్మరామాయణము ౧ సర్గము.

అను నీవాక్యములు పైవ్రాసిన నాయాశయమును దృఢపఱచు చున్నవి.

కొంద ఱీయధ్యాత్మరామాయణము బ్రహ్మాండపురాణమున నున్నదనియు విశ్వామిత్రప్రోక్తమనియుఁ జెప్పుటంజేసి ప్రమాణము కాదందురు. బ్రహ్మాండపురాణమున నిది లేదని నేను నంగీకరించువారిలో నొకఁడను. దాన నిది కల్పితమందురుగాక. ఏమన్న నుపనిషదములనే యీరామాయణము వెల్లడించుచున్నది. కథ నిమిత్తమాత్రము గ్రహించి భగవత్తత్వము నీయది బోధించెడిని. ఇంతకుముందే నేఁజూపిన యుపనిషద్వాక్యములఁ గలయమే యీశ్లోకములయందుఁ గలదు. "బాలాదపి సుభాషిత" మ్మని మనుస్మృతి బోధించెడిని. ఉపనిషత్తులయము నెవరుచెప్పిన నేమి? గ్రాహ్యము మేలకాదు? ప్రకృతినిబద్ధమీలోకము. సగుణబ్రహ్మము ప్రకృతి వశుఁడు కాఁడా. రూపవంతమంతయుఁ బ్రకృతిమయమే.

"యచ్చ కించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపివా,
అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థ్సితః."

అన్న శ్రుతి భగవంతుఁడు లోపల వెలుపల నున్నవాఁడని తెలుపును. అరూపుఁడనికదా దానియము. "సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్" అన్నగీతో—. రూపముగలదంతయుఁ బ్రకృతిమయమే అని బోధించును గదా. ఈయమే యధ్యాత్మరామాయణమునఁ గలదు. గతా

దులు ప్రమాణములగునపుడు తదమునే తెలుపునవెల్ల నేల ప్రమాణములు కావో తెలియఁజాలకయున్నాను.

ఈగ్రంథము ప్రమాణమని ఆపురాణము ప్రమాణము కాదని చేయువాదము నిస్సారము. అల్పబుద్ధులే యట్లందురు. ఈర్ష్యాళువు లగువారికల్పనలే యవి. ఏగ్రంథమైనను భగవత్తత్త్వము తెల్పుటయందు ఏకకంకణమే కాని మార్గము భేదము. శ్రోతలయధికారము ననుసరించి యాభేదము కనఁబడును. కథాభేదమునుబట్టి భగవంతునకు శక్తిలోపము కలదనవచ్చునా. అన్నింటిని సమన్వయము చేయునంతయోపిక లేక యాపురాణములు ప్రమాణములు కావందురు. అది యేనాఁటికి సభలో నిలువదు. ఏమతగ్రంథముకాని యొక్కతత్త్వమునే బోధించును. రీతిభేదము. అన్నింటిని సమముగా నన్వయించవచ్చును. కాని దానికిఁ బరమతసహిష్ణుత యుండవలయు. అది లేకున్న నన్నియు విషములుగాఁ దోఁచును. కావున బుద్ధిమంతు లాతురపడక తత్త్వమెద్దియని యూహింపవలయును. శక్తియన్న నదరిపడి తబ్బిబ్బులుగా మాటలాడువారు తత్త్వమును గ్రహింప సమర్థులు కారు. కరచరణాద్యవయవవిశిష్టునిగా భగవంతుని ధ్యానింతురు కాని వారే యాతని ప్రకృతిసహితునిదియా కాదా యని యాలోచింపరు. మొండిపట్టుదలయే వారిని బలుబాములం బెట్టి మోహాంధువునఁ బడఁద్రోసినది. పాపము! వెలువడనేరక యందే తిరుగుచుఁ దత్త్వవేత్తల మనుకొనుచు నానందించుచున్నారు. సంతోషింపనిండు. "తుష్యతు దుర్జనః" అన్నన్యాయ మీనాఁటిది కాదు కదా. వారట్లు మతముల నెన్నియోభంగులఁ దిట్టుచు నుండ

నిండు. ఈగ్రంథమంతయు సీతయే పరాశక్తి, శ్రీరాముఁడే పరమాత్మ. అనుసూత్రముమీఁద నాధారపడియుండునని నమ్మవలయును. ఈసూత్రము నించుకంతయు నెచ్చోటనైన నతిక్రమింపదు. అట్టి ప్రకృతిపురుషులగు సీతారాములదివ్య చరిత్రము ధర్మ్యము నుత్తమముగాక మఱేమగును? ఏది ధర్మ్యమో యది యుత్తమము కాకపోవు టెట్లు? అట్లులగుటంబట్టి యిమ్మహాకావ్యము ధర్మైకనిబంధము, నుత్తమమునగు. కావున దీనిం బఠించినఁ జతురిర్ధపురుషార్థములు కలుగునన్న ఫలస్తుతి సమంజసమే యనఁదగు భక్తిగలిగి శ్రీసీతారాములు ప్రకృతిపూరుషులే యని తలంచుచు, లోకరక్షణము ధర్మసంస్థాపనము దుర్జనశిక్షయు నధర్మమూలచ్ఛేదము నను మహాకార్యములే వారి యవతారములకు ఫలంబులని నిశ్చయించుచు, వారిపాదారవిందముల నారాధింపవలయును. అది యొక్కటియే యీకలికాలమున ముఖ్యముగాఁ దరణోపాయము. మఱికొన్ని మార్గము లుండవచ్చును. శ్రమవిహీనమగుమార్గ మిదియే. ద్రవ్యార్జనము చేయఁ బాటుపడ నక్కఱలేదు. పరులసాయమక్కఱలేదు. ఎందుఁగూరుచుండిన నేతత్కృత్యమునకు బాధ లేదు. మనస్సు నిర్మలముగా నుండుట, భక్తి యొక్కఁడు పాదుకొనుట యను నీరెండును గుదిరినఁ జాలును. ఇంతకన్న సులభమార్గము లేదన్నను సాహసముకాదు. ఇట్టి మహాఫలము లిందుఁ గ నకారణముననే యీరామాయణముకావ్య శీతభానుఁడు సాధుజనుల కాహ్లాదమును గల్గించుచు నిర్మలప్రకాశరూప సత్ఫలముల వెదఁజల్లుచు నక్షీణప్రభావమున నిరంతరము వెలుఁగొందఁజాలెను.

S. Murthy 1959

రామాయణమున నన్ని వేదము లిమిడియున్నవా?

ఇంక నీరామాయణమునం గలమహత్త్వము లివి యని తెల్పుచుం గొందఱు పల్కుమాటలకు సమాధానము వ్రాసెదను. అవి ప్రకృతోపయోగమా యన్న నౌ నన వలయును. అప్రకృతవిషయము నిందుం జూడ శక మేకాదు.

"వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః." ౬.

బా. ౪ స.

ఆమునిచంద్రుఁడు వేదోపబృంహణముకొఱకు వారిని శిష్యులనుగా గ్రహించెను. అనియుండుటంబట్టి యీప్రస్తావమున కిట నవకాశముకలదని యెఱుంగవలయును. ఈచర్చవలన రామాయణమున నాకు భక్తిలేదని కొందఱు దేవానాం ప్రియులు కల్పించినను సాధుమతులు గ్రహింపఁజాలకపోరు. భక్తి లేనిచో నాగ్రంథమును వ్రాయఁబూను టెట్లు? వేషప్రధానులపోకడలు లోకమును వంచింపంగలవు. కాని కొంతకాలమున కవా రివేషాభినయములు ద్రవ్యార్జనమునకనియే తెల్లమగును. మోసపోవువారు పామరులు. రులు మోసపోవరు. ఇంకం బ్రకృతమునకు వత్తును.

లోకమునం బొగడ్తకు నొకహ ద్దున్నది. మేరమీఱినచో నది తుదకు దానికున్న తొలిమర్యాద నడంచును. కావుననే మేరమీఱిన స్తుతిని ముఖస్తుతి యని స్తుతినింద యని యెన్నియో పేరులం బె లు పిలుతురు. రామాయణ ముత్తమోత్తమగ్రంథమనుట నిర్వివాదాంశము పెక్కండ్రు దాని నాపన్నివృత్తికొఱకుం బారాయణముచేయుదురు. ధర్మార్థ కామ మోక్షములు లభింప నెందఱో పఠింతురు. ముఖ్యముగా

సుందరకాండమును బఠింతురు. సమగ్రముగాఁ బారాయణము. చేయువారును గలరు. దాన వారి కా వాంఛలు ఫలించు టయుఁ గలదు. ఫలింపకుండుటయుఁ గలదు. ఏలయందురేమో ఆఫలములను బొందఁదగుసుకృతము నాతఁడు చేసియుండఁడు. దాన నీపారాయణము నిష్ఫలముకాలేదా యనరాదు. పైజన్మమున కిది యుపకరించును.

"ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశు కిల్బిషః,
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్." ౪౫ శ్లో. ౬ అధ్యా.

అన్నగీతాశాస్త్రము పైభావమును స్పష్టపఱచుచున్నది. ఒక్క జన్మముననే వాంఛలు ఫలింపవు. సల్పవాంఛలు ఫలించును. మోక్షమును గోరి పారాయణముచేసినచో నాజన్మముననే ముక్తి లభించునా. లభింపదని నీ వెట్లందువు! అనవచ్చును. ఒక్కయుదాహరణమువినుఁడు. చక్రవర్తిత మునుగోరి పారాయణము చేయవచ్చును. వాఁడు చక్రవర్తియగునా? కాఁడు. ఏల? అట్టి మహాఫలము నొందఁదగుసుకృతము నాతఁడు చేయ లేదు. ఐతే యీపారాయణఫల మేమగును? పైజన్మమున నట్టి ఫలము నొందఁదగుపుణ్యముచేయఁ బురికొల్పును. అంతియ కాని వ మెప్పటికిని గాదు. కృషిచేయువాఁడు పైరుపెట్టఁ దగనికాలమున దున్ని భూమిని సారవంతముగాఁజేయ నాసార ము పైసంవత్సరమునకు నుపకరించునుగదా. అట్లే యీపారా యణమున భగవంతుఁడు శ్రీరామమూర్తి సంప్రీతుఁడై యాతనిమనస్సు పరిపక్వమై పాపకార్య దూరమై పుణ్యకార్య ముల నొనరించునట్టి దగుఁగాక యని యాశీర్వదించును. అంతియకాని తాను బుణ్యముల నొనరించి యితరులకు దార

వారు యందురు. అట్టివారికి ముక్తి లభింపదు. ముక్తి కోరందగినది కాదు. ఫలాభిసంధిరహితముగా భగవంతు నారాధించిన నదియే ముక్తినిగ ంచును. మంచికృషి యపుడు ఫలము నీయకున్నను సత్కృతుల నొనరించునట్లు చేయును. కావున రామాయణ పారాయణము మహోపకార మొనరించును. పరిపకా ంతఃకర ణుండై శ్రీరాము నుపాసించి తచ్చరిత్రమును గీర్తింపవల యును. ఇది సత్సాంప్రదాయకము. అనఁగా శ్రీరామమం త్రము నుపాసించి దాని యధిష్ఠానదైవమగు భగవంతునిచరి త్రమును దెలుపు రామాయణమును పారాయణము చేయ వలయును. అట్లుచేయనిచో సంపూర్ణ ఫలము లభింపదు. భక్తి కల్గినఁ జాలదా మంత్ర మేల యందురు. భక్తియున్నచోఁ బారాయణముమాత్ర మెందులకని మరల సొకరు ప్రశ్నించిన వారేమియు బదులుచెప్పఁజాలరు. భక్తిని దృఢముగా నెల కొల్పుటకే యీమంత్రములు నీపారాయణములు నని యెఱిం గిన మేలు దురా వముల కవకాశము దానఁ గలుగదు. శాస్త్రమే యిన్నిమార్గముల నుపదేశించెను. ఈమార్గములలో నొకొ్కక్కరి కొకొ్కక్కమార్గము రుచించును. దానిని బ్రధానముగా వారు భావింతురు. మంత్రము నుపాసింపక పారాయణముచేయువారిని మన మాక్షేపింపరాదు.

"న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసంగినాం,
జోషయేత్సర్వకర్మాణి విద్వాన్ యుక్తస్సమాచరన్." 3 అ. 26 శ్లో.

అను గీతాశాస్త్రమే మీఁదిభావమును స్పష్టీకరించెడిని. భక్తి యనునది యమూల్య పదార్థము. అది పూర్వపుణ్యాతిరేకమున లభించునేని యెన్నిలోపము లున్నను పామరులు భగవం నా రాధింపవచ్చును. పండితు లట్టు లారాధింపరాదు.

"యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః,
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాంగతిం. ౨౩
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ.
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి." ౨౪

౧౬ అధ్యా-

అను నీ గీతావాక్యము శాస్త్ర మెఱింగినవారు దాని నుల్లంఘింపరాదనియు నట్లు లొనర్చిన ఫలము లభింపదనియు స్పష్టపఱచుచున్నది. కావునఁ బండితులకుఁ బామరులకు భగవదారాధనపద్ధతి యొక్కటివిధము కాదని స్పష్టము. విచారింపఁగా శాస్త్రవిహీనపద్ధతిని దైవము నారాధించిన ఫలసిద్ధి పూర్ణముగా లేకున్నను బరజన్మమున కా యారాధనము శాస్త్రసిద్ధ మార్గమును జూపించును. దానఁ జక్కని జ్ఞానము లభించును. దానిచే ముక్తుఁ డగునని సూచనము.

ఈరీతిగా నీ రామాయణము పారాయణమునకు నుత్తమగ్రంథమైనది. ధర్మార్థకామమోక్షసాధనమైనది. సకలవిపన్నాశనక్షమమైనది. ఈవిషయమున మతభేదములు లేవు. శ్రీరామచంద్రుని దూషించువా రెవరు లేరని నాయాశయము. ఏలన సప్రవర్తనము ధర్మమున కనురూపముగా నుండున ట్లొనరించి తన్మూలమున వచ్చు నుపద్రవములు సైచియున్నఁ దుదకు నుత్తమయశంబు లభించు నన్నన్యాయమును బ్రకటించిన శ్రీరామచంద్రునందు దోష మూనువాఁ డెవఁ డుండును? వ్రేలు మడిచి యాదోష మీసమయమున శ్రీరామమూర్తి యొనరించెనని చెప్పఁదగిన దేదియేఁ గలదా? వెదకినను లేదు. సత్యము నే పల్కుచు స్మితపూర్వముగ మాటలాడుచు నెల్లరయందు

సమపక్షపాతముగలిగి మహాద్రోహ మొనరించిన శత్రువుచేతఁ జిక్కినపుడుకూడ నిస్సహాయుఁడని కరుణించి వదలిపెట్టునంత దయాగుణముకలిగి యలరారు శ్రీరామమూర్తి నారాధింపనిచో జన్మమేల? అట్టిపరమపూరుషునిచరిత్రము నిరుపమానము. పరమపావనము నగుట యాశ్చర్యమా! ఎన్నటికినిగాదు. ఆ రామాయణము సకలమతసమ్మత మగుటయు న్యాయమే.

"గాథా అప్యత్ర గాయంతి యే పురాణవిదో జనాః,
రామే నిబద్ధతత్త్వార్థా మాహాత్మ్యం తస్య ధీమతః."

అను హరివంశవాక్యమే రామచరిత్రమునఁ గలమహిమమును దెలుపుచున్నది. కాఁబట్టి యిట్టి లోకోత్తరచరిత్రము లోకులకుఁ గాన్కగా నీయఁదలంచి నారదముని వాల్మీకికిఁ దెలిపెను. దానినే ధ్యానించుచుండఁగా బ్రహ్మయు నరుదెంచి యేల సంశయింతువు. నాతలంపువలననే యీశ్లోకము నీవదనము నుండి నిర్గమించినది. ఈశారదను వ్యాపింపఁజేయు మార్గము రామచరిత్రమే. అని యెఱింగి శ్రీరామచరిత్రము నాయనుగ్రహమున నీయెదుటజరిగినట్లు తెలియఁగలదని వర మొసంగి పోయెను. ఈ రెండువిషయములు లోకమునకు శ్రీరామచరిత్ర మత్యంతోపకారకమని వెల్లడించుచున్నవి.

కొందఱు నూత్నవైష్ణవు లీరామాయణమున నాల్గు వేదము లిమిడియున్నవని యుపన్యసింతురు. అది సత్యమా? ఇంచుక పరిశీలింతము. ఇమిడియున్నవన్న బాధయేమని కొందఱు ప్రశ్నింతురు కాఁబోలు. బాధలేదుకాని యెవరే నేలాగున నిమిడియున్నవో యు రింపుఁడని ప్రశ్నించిన నపు డూరక యుండవలసివచ్చును. ఇది దబ్బఱయని వా రూహింతురు.

వారికి ముందున్న భక్తియు నశించును. మతాంతరు లాక్షే పింతురు. ఇట్టి యసత్యములు పలుకుచున్న వా రందురు. కావున నీవిషయము పరికింప నవసరము క నది.

"ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వేదైశ్చ సమ్మితం,
యః పఠేద్రామచరితం సర్వపాపైః ప్రముచ్యతే. ౯౮
ఏతదాఖ్యానమాయుష్యం పఠన్ రామాయణం నరః,
సపుత్త్రపౌత్రస్సగణః ప్రేత్య స్వర్గే మహీయతే." ౯౯

బాలకాం. ౧ సర్గము.

"పూయతేఽనేనేతి పవిత్రం పరిశుద్ధిసాధనమిత్యర్థః. న కేవలంపరిశుద్ధ్యాపాదకం కిం తు పాపఘ్నం. పుణ్యం. పుణ్యం లాంగలజీవనమితివత్పుణ్యసాధనం. అనేన ప్రాయశ్చిత్తవ్యావృత్తిరుక్తా. త పాపమేవ నివర్తయతి. ఉక్తార్థత్రయే హేతుమాహ వేదైశ్చ సమ్మితమితి. సర్వవేదసదృశమిత్యర్థః. ఇదం రామచరితం సంక్షేపరూపం యః పఠేత్. వేదవత్ నియమం ప్రతిదినం పఠేత్, సర్వపాపైః పూర్వోత్తరాఘైః ప్రముచ్యతే." అని గోవిందరాజవ్యాఖ్య.

విశిష్టార్థై తవా ఖ్య యగుదీనిం బఠింపుఁడు. పండితో _ ములగు వీరిభావముం బరికింపుఁడు. సర వేదములతో సమానమని భావము. కావున నియమముగా వేదముపఠించినట్లు పారాయణముచేసిన సర పాపములు తొలంగునని దీని సారము. ఇది నారదముని వాల్మీకిముని కుపదేశించిన సంక్షేప రామాయణపారాయణఫలమని యెఱుంగవలయు.

"ఇదం పవిత్రం అంతఃకరణశోధకం పుణ్యం పుణ్యసాధనం వేదైశ్చసమ్మితం తుల్యం సర్వవేదా ప్రతిపాదకత్వాత్తుల్యత్వమ్." అని మహేశ్వరతీర్థులు.
"వేదైస్సమ్మితం సకలవేదార్థరహస్యప్రతిపాదకత్వాద్వేతతుల్యమ్." అని తిలకవ్యాఖ్య.

సకలవేదార్థప్రతిపాదకమనఁగా భావమేమి? అన్ని వేదముల యందుఁగల యర్థమంతయు నిందుఁ గలదనియా? కాదు. వేదములన్నియుఁ దెలిపిన సారతరమగు నర్థమేదిగలదో అట్టిధర్మమును దెలుపునది యని యర్థము. అంతియకాని వేఱుగాదు. ఈవ్యాఖ్యాతలయభిప్రాయము ననుసరించి వేదములు లిందు దిమిడింపఁ బడినవనియు, లాగినఁ బైకివచ్చుననియుఁ గాదు.

"వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః." ౬

బాల ౪ సర్గము.

"వేదోపబృంహణరూపప్రయోజనాయ వేదోపబృంహణరూపస్వగ్రంథపఠనాయేత్యర్థః. ఉపబృంహణం నామ నానాశాఖానుసారేణ నిర్ణీతవేదార్థప్రతిపాదకో గ్రంథః." అని గోవిందరాజులు. "వేదోపబృంహణార్థాయ వేదార్థవ్యక్తీకరణాయ." అని మహేశ్వరతీర్థులు. "వేదోపబృంహణం వేదస్య తత్తదర్థే తాత్పర్యగ్రాహణం తద్రూపాయార్థాయ ప్రయోజనాయ. అనేన శ్రుతితాత్పర్యవిషయీభూతార్థప్రతిపాదకతయా ప్రామాణ్యమస్యోపాదేయత్వం సూచితమ్" అని తిలకవ్యాఖ్య."

సకలశాఖల ననుసరించి నిర్ణయింపఁబడినవేదార్థమును బ్రతిపాదించునది యని సారము. ధర్మము వేదనిర్ణీతము. సత్యవాక్యనిరతి లోనగునవియు వేదము నిర్ణయించినవియే. కావున ధర్మసత్యప్రముఖముల నీమహాకావ్యము బోధించును. కావున వేదార్థోపబృంహణమనుప్రయోజనముగలది యీరామాయణమని నిర్భావము. ఈభాగమునుబట్టికూడ నిందు వేదములన్నియు నిమిడియున్నవని తేలదు.

"వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసాదాసీ త్సాక్షాద్రామాయణాత్మనా."

అనుప్రమాణము నుదాహరించి వేదమే రామాయణ మందురు. వేదమే రామాయణరూపమున వాల్మీకిముఖమునుండి వెలువడినదనఁగా నేవేదమని ప్రశ్నమువచ్చును. "ఏకో వేదశ్చతుర్ధా సా." అను పురాణవాక్యము ననుసరించి వేదచతుష్టయమని సమాధానము రావచ్చును. ఎట్లో దయయుంచి తెలుపుఁడను ప్రశ్నము వచ్చును. అప్పు డాకాశమువంకఁ జూచి తలపంకించి నిట్టూర్పునిగుడించి యేమో పలుక నూహించి యీసర్గమున నీశ్లోకమునందు నిన్నవయక్షరము. "అ" అనునది. ఆసర్గమున నీపదమున నిన్నవది "గ్ని" అనునది. మరల నీకాండమునువదలి యాకాండమున నీసర్గమున నీశ్లోకమున నిన్నవది "మీ" అనునది. ఇట్లే యింకొక్కచోట "ళే" కలదు. కలిసిన "అగ్నిమీళే" అనుఋగ్వేదమంత్రము. ఇట్లే త్రిష్టుప్త్రిష్టుప్ యందందు వెదకిన నన్నివేదములు తేలును. అని సమాధానము చెప్పుదురు. మహానుభావా! ఇట్లే లెక్కించిన వేదములేకాదు స్మృతులు, పురాణములు, నితిహాసములు మఱియు వ్యాకరణాదిశాస్త్రములు మొదలగునవన్నియు నీ రామాయణమునుండి తేలెడిని. రామాయణమున నొక్కబాలకాండమునుండియే చూపవచ్చునుగదా. రామాయణము మాట యేటికి? పెద్ద బాలశిక్ష యనుపుస్తకము కలదు. అది యత్యుత్తమగ్రంథము. దానినుండియు వేదాదివిద్యల నుద్ధరింపవచ్చునే. ఇంతశ్రమ మేల? అని మరల నొకప్రశ్నము రావచ్చును. సమాధానము నీ విందులకు యోగ్యుఁడవుకావు. గురువుమాటకు బదులుచెప్పరాదు. మా పెద్దలెల్ల నిట్లుపదేశించిరి. కావున మా కిందు నమ్మకము గలదు. నీవు నిట్లే నమ్ము

మనువుచెప్పు వేఱొక్కసమాధానము రాఁజాలదు. ఇంతకంటె నసమంజసముగుపల్కు వేఱొక్కటి యుండునా? ఇట్టిమాటల వలన లాభము కలదా?

పాఠకమహాశయులారా! చక్కఁగా వినుఁడు. రామాయణ ముత్తమోత్తమకావ్యము, సకలపాపహరము, సకలసంపత్కరము, సకలాపన్నాశనక్షమము నగును. కాని దానియందు వేదము లిమిడియున్నవనుట యతిశయోక్తికాని వేఱుగాదు. ఈవిషయమునుగుఱించి కొన్ని ప్రమాణములు చూపెదను. శ్రద్ధగాఁ జిత్తగింపుఁడు.

"ఇయం తు సంహితా బ్రాహ్మీ చతుర్వేదైశ్చ సమ్మితా." ౨౪

కూర్మపురాణము ౧ అధ్యా.

"అంగైర్షడ్భిస్సమాకీర్ణ మంగైర్వేదమివాపరమ్,
పురాణం వైష్ణవం చక్రే యస్తం వందే పరాశరమ్."

విష్ణుపురాణము ౧ అధ్యా.

"తత్ర భాగవతం పుణ్యం పంచమం వేదసమ్మితమ్,
కథితం యత్త్వయా పూర్వం సర్వలక్షణసంయుతమ్."

దేవీభాగవతము. ౧ అ.

"ఇదం భాగవతం నామ పురాణం బ్రహ్మసమ్మితమ్,
ఉత్తమశ్లోకచరితం చకార భగవానృషిః." ४०

శ్రీభాగవతము 3 అధ్యా.

"బ్రహ్మసమ్మితం సర్వవేదతుల్యమ్" అని వ్యాఖ్య.

"పురాణం లోకతత్త్వార్థమఖిలం వేదసమ్మితమ్,
ప్రశశంస స భగవాన్ వసిష్ఠాయ ప్రజాపతిః. ౮

తత్త్వజ్ఞానామృతం పుణ్యం వసిష్ఠో భగవానృషిః,
పౌత్రమధ్యాపయామాస శక్తేఃపుత్త్రం పరాశరం. ౯
పరాశరశ్చ భగవాన్ జాతూకర్ణ్యమృషిం పురా,
తమధ్యాపితవాన్ దివ్యం పురాణం వేదసమ్మితమ్. ౧౦
విఖ్యాపనార్థం లోకేషు బహ్వర్థం శ్రుతిసమ్మతమ్” ౧౨

బ్రహ్మాండపురాణము ౧ అధ్యా

“పురాణం నారదోపాఖ్యమేతద్వేదార్థసమ్మితమ్,
సర్వపాపప్రశమనం దుష్టగ్రహనివారణమ్.” ౧౬

బృహన్నారదపురాణము ౧ అధ్యా.

“సారభూతం పురాణేషు కేవలం వేదసమ్మితం,
వివృతం బ్రహ్మకార్త్స్న్యం చ కృష్ణేన యత్ర శౌనక.” ౫౦

బ్రహ్మవైవర్తము ౧ అధ్యా.

ఇట్లే మఱికొన్ని పురాణములనుండి ప్రమాణములను జూపవచ్చును. గ్రంథవిస్తర భీతిని మానితిని. ప్రతిపురాణమునుండి వేదముల ననుకరింపవచ్చునా. ఆపక్షమున వేదము లంతసులభములా? వేదసమ్మితమ్మనఁగా వేదతుల్యమనియే యర్థముగాని వేదయుక్తమని యర్థము చెప్పవచ్చునా. ఈవాక్యములు ప్రమాణములు కావనవచ్చునా? ఈవాక్యమే రామాయణమునందును గలదు. ఇందేయర్థము గ్రహింపవచ్చునో రామాయణమునందాయర్థమే గ్రహింపవలయుఁగాని యసంగతముగా వేదములింకిమిడియున్నవనుట యపహాస్యభాజనము కాకపోవునా. అన్నిపురాణములను ద్రోసివేయుదము. శ్రీవైష్ణవులకుఁ బ్రాణతుల్య మగు శ్రీభాగవతమునందు “బ్రహ్మసమ్మిత”మ్మని యున్నదిగదా. భాగవతమునుండియు నాల్గువేదములను ద్రాడుగట్టి లాగవచ్చునా. అందు నిమిడియుండును. నే నప్పుడు రామాయణమునఁ

గలవిశేషమేమి?-ఈవాక్యముగలపురాణముల నన్నింటినుండియు వేదము లుద్ధరిల్లునెడల వానిఁ బఠించినఁ జాలునే. వేదపాఠమేల? వృథాయాసమనవలయుఁగదా. కావున రామాయణమున సకలవేదము లిమిడియున్నవనుమాట మధ్వవైష్ణవజల్పితము. నియమబద్ధముగా వేదముల నాలిగింటిని వారు రామాయణమునుండి యేకాండమునుండిగాని యారంభించి ఋగ్యజుస్సామాథర్వములను రింతురేని, అవి నియమము ననఁగా గణనమున నొక్కవిధమగుసంఖ్యను మించకయుండునేని శిరసావహింపవచ్చును. ఆకాలము వచ్చునంతదనుక మన మీవాదమసంగతముగా భావింతము. ఒక్కయక్షరమునకు వేదమునందున్నదానికిఁ బ్రతిగా రామాయణమున నీయక్షరము గ్రహింపవలయునన్నచో నది దురాపమే యగును. అప్పుడు పైబాలశిక్షనుండి యన్నివేదములను రింపవచ్చునన్నవాదము నంగీకరింపవలసినదే. కొందఱు

"వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా"

అన్నవాక్యమునుండి రామాయణమున వేదము లిమిడియున్నవని యంగీకరించిన నేమి నష్టమని యడుగవచ్చును. నష్టమేమియు లేదు. భక్తియంకురించి విస్తృతిం గాంచఁ దగుస్థితి నున్నవార లిద్దానిం బరికించి యందవిలేకుండునేని రామభక్తిని విడనాడుదురు. అంతకంటెఁ గష్ట మాస్తికుల కేమికావలయును? వేదముల పారాయణముచేసిన నేఫలముగలుగునో భక్తిచే రామాయణమును బారాయణముచేసిన నాఫలము గలుగునన్న శిరసావహింపవలయును. కాని యప్పుడును వేదపారాయణము చేయఁజాలనివారలకును, వేదము రానివారలకు వేదము

చదువరానివారలకు నీరామాయణపారాయణము వేదపారాయణఫలము నిచ్చు ననవలయును. ది జేతరులకు వేదము పఠింప నర్హముకాదని రామాయణమునందే కలదు. ఇది వర్ణచతుష్టయవిశిష్టులకుఁ బారాయణార్హము.

"పఠన్ ద్విజో వాగృషభత్వమీయాత్
స్యాత్ క్షత్రియో భూమిపతిత్వమీయాత్,
వణిగ్జనః పణ్యఫలత్వమీయా
జ్జనశ్చ శూద్రోఽపి మహత్త్వమీయాత్." ౧౦౦. ౧ సర్గము.

"నైవాస్తి దోషో మమ నూనమత్ర
వధ్యాహమస్యాప్రియదర్శనస్య
భావం న చాస్యాహమనుప్రదాతు
మలం ద్విజో మంత్రమివాద్విజాయ." ౫. సుందర ౩౦ సర్గము.

రామాయణము ది జేతరులకుఁ బఠనార్హము కాదని కొందఱి మతము. గాయత్రమంత్రసంపుటితమగుటయే యందులకుఁ గారణమని వారివాదము.

"వేదాంతగో బ్రాహ్మణస్స్యాత్ క్షత్రియో విజయీ భవేత్,
వైశ్యో ధనసమృద్ధః స్యాచ్ఛూద్రస్సుఖమవాప్నుయాత్."

అని విష్ణుసహస్రనామాధ్యాయమున ఫలస్తుతియందుఁ గనఁబడియెడిని. పఠన్ అనఁగా శృణ్వన్ అనియ మనియుఁ జెప్పుదురు. "శృణ్వన్ రామాయణం భక్త్యా." అన్నవాకమే దానికాధారము. ఏది యెట్లున్నను పైఁ జెప్పఁబడినరీతిని వేదములందిమిడియుండ లేదనుట స్పష్టము. పెద్దలెల్ల నిట్లే పలుకుటకు హేతువేమనఁగా శ్రీమద్రామాయణమునందు వారికింగల తిశయమే యని మన మూహింపవలయును. ఈరామా

యణమే సర వేదములని భావించి పారాయణము భక్తి తిరేక్ర మున నొనరించినఁ బరమపూరుషుని యనుగ్రహమున వారు కృతార్థులగుదురనుటకు సంశయము లుండవు.

"భావ్యయం త్వస్య యత్తాం యాతో భావో హి భవకారణమ్." ౪౯
శ్రీ భాగవతము ౧౦స్కం. ఉత్తరభాగము. ౭౪ అధ్యా.

అనునీవాక్యమే ప్రమాణము.

"భావనామాత్ర సంతుష్టహృదయః । పరమేశ్వరః."

అనుప్రాచీనోక్తియుఁ బైయాశయమునకుఁ జేయూఁత యొసం గును. కాని విమర్శింపఁబూనినపుడు వారివాదము నిలువఁజాల దని యిపుడూహింతము.

"రామాయణకథ వేదమందున్నదా?

విమర్శకాగ్రేసరులు కొందఱు రామకథ వేదములయం దున్న దందురు. దానిచే మనవంటివారికి మఱింత హెచ్చుగా రామచంద్రునియందు భక్తి కుదురును. మహత్తరలాభమే యది యగును. అందులకు సందియమే లేదు.

"భద్రో భద్రయా సచమాన ఆగాత్స్వసారం జారో అభ్యేతి పశ్చాత్, సుప్రకేతైర్ద్యుభిరగ్నిర్వితిష్ఠన్ రుశద్భిర్వర్ణైరభిరామమస్థాత్."

ఋగ్వేదనిరుక్తము.

ఇట్టివి మఱికొన్ని శ్రుతుల నుదాహరించి పైయంశము స్థిరపఱతురు. మహనీయమూర్తియగు శ్రీరామచంద్రునిపరమపవిత్ర చరిత్రమును వేదములు వినుతించుట యొకగొప్పగాదు. వేద ములు వినుతింపఁజాలవనుటయే యుక్తము. భగవత్తత్త్వము

వేదములచేతను దుర్జ్ఞేయమనుట నిరి వాదాంశము. అట్టిరామమూర్తికథను వేదములయందును గలదు. కాన కల్పితము కాదనువాదము నిరుపమానము. అట్టిమహనీయులు వందు లు. పరమభాగవతోత్తములు. ఈవాదమునం దొక్కలోపము కల దని నాయల్పబు కిం దోఁచెడిని దాఁచిపెట్టక వెలిపుత్తును.

వేదము లపౌరుషేయములనికదా ఆస్తికులవిశ్వాసము. అవి సనాతనములై యపౌరుషేయములై వెలయునపు డందుఁ ద్రేతాయుగాంతమునసాగిన శ్రీరామచరిత్ర మేలాగునఁ జేరె ననుప్రశ్నము వచ్చును. గతాగతవిషయములను శ్రుతు లుప దేశించును. కాన నర్థవాదములగుభాగములు కొన్ని కలవన వలయును. పెద్దలు దీని నంగీకరింతురు. వేదము లికాారణ మునఁ బౌరుషేయము లనఁగూడదా యని యాక్షేపించువా రుందురు. వారికి సమాధానము చెప్పుట యెట్లని నాసంశయము. నాయాశయ మెంతనీరసమైనను వ్రాసెదను. పండితులు నాపైన గినియరాదు.

రామకృష్ణాదిశబ్దములు భగవంతునకుఁ గలవు. దశరథు నకుఁ గొడుకై యవతరించినతరా త రామనామము, దేవకీ దేవికిఁ గొడుకుగ నవతరించినపిదపఁ గృష్ణశబ్దము భగవంతు నకు రాలేదనియు నిట్టినామములు భగవంతునకుఁ గలవనియు నానామమే దాశరథికిఁ బెట్టఁబడియెననియు మనమూహింప వలయు. సవ శబ్దవాచ్యుఁడు కదా భగవంతుఁడు. వేదముల యందుఁ గలరామశబ్దము భద్రాదిశబ్దములు పరమపూరుషునకుఁ దత్పత్నికిఁ జెందునవియనియు వారిచరిత్రము నవి సంక్షేప రూపముగాఁ దెలిపెననియు నిందువలన రామాయణము

బాత్రుఁడయెను. ఎవాని జన్మము కష్టమూలమో యతఁడు లోకోపకారపరాయణుఁడగును. ఎవని పేరు శాశ్వతముగా లోకమున నిలుచునో యతనిజన్మము ధన్యమని పెద్దలమతము. లోకమునకు మహోపకారము సముద్రముమూలమున నొనరించెను. దుర్జనుల నెందఱినో విదేశములకుఁ బాఱఁదోలెను. మతధ్వంసకులగువారు తనదేశమున లేక యుండఁజేసెను. కావున నట్టిసగరునిపేరు తొలుతఁ జేర్కొనఁబడియెనని యూహింపవలయును. ఈతనిచరిత్రము ముందు రాఁగలదు. ఎవ్వాని పేరు పరమపావనముగ లోకమున వెలయునో అట్టివారు సూర్యవంశమున విశేషించి జన్మించిరి. కావున నట్టివంశమున రామునిజననము గల్గెను. నిర్మలతమవంశమునఁగాని భగవంతుఁడు జన్మింపఁడు. దీనిచేత రామజననమునకంటె ముందే మహోత్తమపూరుషులు జన్మించిరి. లోకోపకారపరాయణత మేసవంశజులకు లక్షణమని దీనినుండి మనము గ్రహింపవలయును ఈకావ్యము ధర్మార్థకామములనొసంగునది. అనఁగా నిహలోకఫలములనుగూడ నొసంగునది. ఇవి యథానుకూలముగాఁ గోరఁదగినవి. ముక్తిమాట యిట లేదనరాదు. భగవత్కథ మోక్షమునిచ్చునది యగుట సుప్రసిద్ధము. ధర్మార్థకామములు గోరిననే యొసంగుననియు మోక్షమును భక్తుఁడు కోరకయున్న భగవంతుఁడు తానే యొసంగుననియు దీనిభావము. ఈమూఁడును త్రివర్గములనంబడును. వలయునేని భక్తుఁడు కోరవచ్చును. లేకున్న నూరకయుండవచ్చును. వాంఛలు వదలినఁగాని ముక్తి చేకూరదనుట సిద్ధాంతము.

సరయూనదీతటములఁ గోసలదేశము గలదు. అందుఁ గలజనులు సంతుష్టులు. ధనధాన్య సంపన్నులుగ నుందురు. ఆ గోసలదేశ మతివిశాలము. నది కిరువైపులవ్యాపించుటంజేసి గోసలములను ప్రసిద్ధి దీనికిం గల్గెను. ఆదేశమున నయోధ్య యను పురము గలదు. లోకములయందు దానిప్రఖ్యాతి వ్యాపించెను. ఏలయనఁగా మనుజులఁ బాలించుచున్నమను వద్దానిం గట్టింపవలయునని తానె సంకల్పించి నిర్మించెను. మహాపురమనియు నది చెప్పందగినది. పండ్రెండామడలంత యాయతము గలది. మూఁడుయోజనములు దానివిస్తీర్ణము (వెడలుపు). మహాపథములు చక్కఁగాఁ దీర్చినట్లుండును. మఱియు నందలిరాజమార్గ మొక్కఁడు పెదియు ముచ్చటగాఁ దీర్చినట్లుండునదియు నైయుండును. అందుఁ బూవులు చల్లఁబడుచుండును. నీరు చల్లుచుందురు. ఆనగరమున కెంతో సొంపు నామార్గమే కూర్చుచుండును. అట్టినగరమును దశరథుఁ డను రాజలలాముఁడు పరిపాలించెను. ఆతని పాలనమున నా పె రాష్ట్రము ధర్మమున వర్ధిల్లెను. దేవేంద్రుఁడు స్వర్గమున వల్లునట్టు లాదశరథుఁ డానగరమున వెలసెను ఆనగరమున నంగడు లాకదానినారయుచు నింకొకటి యుండక యెడ గలిగియుండును. శిల్పిజనులు పెక్కండ్రుందుందురు. రాజులను స్తుతించువందిజనులు, నిద్రనుండి మేలుకొలుపు మాగధులు నెందఱో యందుఁ గలరు. ధనధాన్య రాసు లందు రక్షింపఁబడు చుండును. శత్రువులు చొరవలనుపడకయుండఁ బ్రాకారములు నాయుధములు గలవు. వనితలకు నభినయము నేర్పునట్టువులగుం పందుఁగలదు. ఉద్యానములు, మామిడితోఁటలు, విశేషించి

యందుఁ గలవు. ఆజానేయములు భద్రజాతిగలయేనుఁగులు రథములు వీరభటులతండము లందుఁ గానఁబడును. కప్పములు సమర్పింపనరుదెంచు సామంతరాజులు, బేరమునకై వచ్చిన నానాదేశవాసులగు వర్తకులు సందులేక యుందురు మణిమయగృహములు, క్రీడాపర్వతములు నందుండి యమరావతీ నగరమును స్మరింపఁజేయుచుండును. సుందరాకారముగల నారీమణు లందుందురు. సులలితవాద్యధ్వనులు సందులేక వినఁబడుచుండును. విద్వాంసులు మహావీరులు పెక్కుం డ్రందుఁ గనఁబడుదురు. ఆహితాగ్నులు సుగుణమణిగణాలంకృతులు వేదవేదాంగవేత్తలు సత్పరాయణులు కేవలఋషులు మునికల్పులు నగుబ్రాహ్మణు లందు నివసింతురు: అట్టియయోధ్యాపురము భూకాంతామణి యలికమునకుఁ దిలకమువలె లలివెలయుచుండెను.

ఇందలి విశేషములఁ దడవుదము. "మనునా మానవేంద్రేణ యా పురీ నిర్మితా స యమ్" అని మూలమునఁ గన్పట్టును. ధర్మాధికారి మనువనంబడును. అట్టిమనువు మనస్సునఁ సంకల్పించియే యయోధ్యానగరమును నిర్మించెను. అనఁగా భావమేమి? భగవంతుఁ డవతరింపఁగలఁడు. అందులకు యోగ్యముగాఁ బురియుండవలయుఁ గదా. అప్రధృష్యమహిమాంచితుఁడు కదా భగవంతుఁడు. అట్టిపరమపూరుషుఁ డుండఁదగినట్లుండవలయును. పరులచే నాక్రమింపఁబడఁగూడదు. అందు ధర్మమునకు బాధకమగున దేదియు నుండరాదు. అధర్మము నిలువ నీడయు నుండఁగూడదు. ఎల్లరు సంతోషమును గాంచఁదగుననుకూలము లుండవలయును. వర్ణధర్మము లాశ్రమధర్మ

ములు సుంతయుఁ గొఅంత గాంచరాదు. సత ము తపస్సు లోనగునవి యుల్లసిల్లుచు నుండవలయును. ఇట్లు లుండినఁ గాని దానింగాంచి లోకులు మంచిప్రవర్తనము నేర్చుకొనఁ జాలరు. సత్త్వ గుణప్రధానులు గానివారు భగవంతు నారాధింప నర్హులుకారు. కావుననే యందుఁ గలబ్రాహ్మణులు ఋషికల్పులని వాల్మీకి యెఱింగించెను. ఇతరులను బాధింపక దుష్టమృగములనే బాధించు శూరులు కలరనుట ముఖ్యముగా నెఱుంగఁదగినది.

"సూతమాగధసంబాధామ్"అనువాక ముచేత నేజాతికేదివృత్తియో యద్దాని నింకొక్కరు చేయరాదనియుఁ దెలియవచ్చెడిని. అట్లుండినఁగాని నిశ్చింతముగా మానవులు జీవింపఁ జాలరు. పండితుఁడు వ్యాపారము చేయుటయు వర్తకుఁడు పురోహితుం డగుటయుఁ బోసఁగెనేని యావిచిత్రవృత్తి యెట్లుండునో యని వచింపవలయునా? ఎంతదనుక వృత్తి జాతినిబద్ధముగ నుండునో యంతదనుక సుఖజీవనము సాగుచుండ జనులు హాయిగా నుందురు.

"ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన,
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ."

అని గీతలయందుఁ బోడకట్టెడు. ఇది యర్జునుని వాక్యము గదా యందు రేని

"బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప,
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః." ४१ १८ అధ్యా.

అని శ్రీహరి ప్రారంభించి నాలుగుజాతులకుఁ దగినధర్మముల బోధించి

"స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు. ౪౫
యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతం,
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః. ౪౬
శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వభావనియతం కర్మ కుర్వన్ నాప్నోతి కిల్బిషం. ౪౭
సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః." ౪౮

అనునంతవఱకు సా భిప్రాయమును వెల్లడించెను. భగవదభిప్రాయము ప్రతిక్షణము మార్పునొందదు. ఈభావ మెఱింగియే మనువు నగరమును నిర్మించెను. కావున జాతిధర్మములకు బాధ లేకుండునట్లు నగరమును నిర్మించెనని యెఱుంగవలయును. శివ హర్మ్యము దాని ప్రక్కన జంతుహింసకొఱకున్న గృహము దానియంతికమున మాంసమమ్మునంగడియు, నద్దానిచెంత సుప వారముల నమ్ముగేహము నిట్టులుండిన నెంతబాగుండునో యూహింపవచ్చును.

నగరనిర్మాణమునఁ బూర మునకు నిప్పటికిఁగల భేద మేమి? మనువు నిర్మించెననఁగా నెల్లరకు నిండ్లు కట్టుకొన సెల విచ్చెనని యర్థము కాదు. ఎవ రెవ రు కాఁపురముచేయ నను వగునో యారీతి ముందే గృహములు కట్టించి తగినవారిఁ బిలిపించి యిచ్చుటయే పూర్వపుటాచారము. ఈభావము లంకాపురనిర్మాణమున స్పష్టముగాఁ జెప్పఁబడినది. నరపతి ప్రజా ప్రతినిధి యనఁగా న మిదియే. రాజ్యలాభము సామాన్యము కాదు. ఎల్లరకుఁ దనతనువు నర్పింపవలసి యుండును. ప్రాణములను దారవోసి వారలఁ గాపాడవలసి యుండును. కావునఁ

బూరమున రాజులు నగరములను ముందే నిర్మించి యందుం డఁదగినవారలం బ్రార్థించి పిలిపించి గృహముల నొసంగుచుండిరి. కావుననే యే శ్రమములు లేక వారు హాయిగా నుండి రాజాజ్ఞను భగవదాజ్ఞగా భావించుచుండిరి. "నావిష్ణుః పృథివీపతిః" అన్నమాట యాకాలమున ననుష్ఠానమున నుండెను. కావుననే

"మహతీ దేవతా హ్యేషా నరరూపేణ తిష్ఠతి."

యని మనుస్మృతి బోధించుచున్నది. ఎంతకాల మట్టిపూరాచారములు సాగుచుండెనో యంతదనుకఁ బైయభిప్రాయము రాజునందుఁ బ్రజల కుండెను "యథా రాజా తథా ప్రజాః" అన్నమాట ప్రసిద్ధమే కదా ప్రజానురాగమును గాన్కగాఁ గొన్న రాజు సకలధర్మములఁ బాలించుననుట యొకయబ్బురము కాదు.

కులభేదములు మంచివిగావనియు దానిచే నైకమత్యము చెడుననియుఁ గొందఱందురు. సర మానవసోదరత్వము చెడుటకుఁ గులభేదములే కారణమని వారియభిప్రాయము. కాని వారినిగుఱించి మనము దుఃఖింపవలసిన దేమనఁగా లోకజ్ఞానము వారికిఁ దక్కువయనియే. చక్కనిలోకానుభవము వారి కుండిన వారిట్లూహింపరు. కులభేదములమాట యటుండనిండు. ఒక్కతల్లి కడుపునఁ బుట్టినసోదరులకు నేవిషయముననేఁ గలహములు గలుగుట మనము చూచుచున్నారము. ఇట్టులుండ హేతువేమని ప్రశ్నింపుఁడు. ఏకోదరులే యైనను భిన్నభిన్నరూపములగు కర్మముల నాచరించిరి. కావున నేకమతులు కారు. అదియే విభేదకారణము. ఏకోదరులగతి యిట్టులుండ భిన్నదేశములయందుఁ బుట్టినవారికి భేదములు కలుగకయుండ నీయుప

నా సములు చేయఁగలవా? జాతి భేదమును గలిగింపదనుట సత్యము. విశేషించి యూహించినచో జాతి భేదమును దొలఁగించును. దూరదేశమునఁ బరస్పరదర్శనము లభించుచో నొక్క జాతివారమని యొకయభిమానము పొడసూపును. కావున జాతి రవంతయైనను భేదభావమును బోఁగొట్టుననియే నమ్మవలయును. మహాసంగ్రామములు కలుగుటకు జాతిద్వేషము కారణమా? ధనము కారణమా ? బుద్ధిమంతులు చక్కఁగా నాలోచించినఁ దేటపడును. ప్రపంచమంతయు నైకమత్యము గలదిగా నొనరింప శక్యము కాదని యెఱింగియే యథోచితముగనైన నది చేకూరునని జాతి భగవంతునిచేఁ గల్పింపఁబడినదని యెఱుంగ వలయు.

"చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః"

అన్న భగవదుక్తి యీవిషయమునే దృఢపఱచుచున్నది. ఇట్టి యనేక కారణములంబట్టి జాతిభేదము లుపకారము నొనరించు నవియే యని మనమూహింపవలయును. ఎందఱు తలక్రిందులైనను నవి మార్పునొందవు. పేరులు మాఱినను వానివృత్తులు మాఱవనుట సిద్ధాంతము.

ఈవిషయమును జక్క నెఱింగియే మనపూర్వులు నగరముల నిర్మించిరి. గోవుల వధించువారును వానినారాధించువారును నొక్కవీధి నున్నచో గోవధమును జూచిన వానినారాధించువారల కెట్టి యైకమత్యము వారియందుండునో మనమూహింపవచ్చును. ఇంతమాత్రము పరిగ్రహింపక యందఱొకజాతిగా నున్న లోకము బాగుపడుననువారికి నించుకయు లోకానుభవము లేదనుట సత్యమునకు దూరము కాదుకదా.

సర మానవసోదరత ముపన్యాసవేదికలపై నటించుచుండును. అంతియకాని యనుష్ఠానమున విరు మగును. అది యేనాఁటికి ననుకూలింపనిమార్గము. అట్లే యెల్లరు నంగీకరించుచో ననాగరకత యంతకంటెఁ గలదేశము వేఱొకఁ డుండదు.

అట్టి యసంగతాచారములు కలుగక యుండ నయోధ్యా పురము నిర్మింపఁబడినది. దాని భావిదశ నెఱింగియే మనువాసరయూతీరమున నానగరమును నిర్మించెను. మార్గములు విశాలములుగ నుండుట యెంత శ్రేయస్కరమో వారికింగల యు విశేష మెంత శ్లాఘ్య మో వచింపఁదరమా. "వధూనాటక సంఘైశ్చ సంయుక్తాం సర తః పురీమ్" అనువాక మునఁ గల యుదారభావము పరికింపఁదగినది. కన్యకలకు నాటనేరుపువారు పెక్కుండ్రు కలరని దానిభావము. స్త్రీవిద్య మున్నెంతబాగుగ నుండెనో మనమూహింపవచ్చును. చదువురానివారికి నభినయనము నేర్ప శక్యము కాదుకదా. నాట్యము నభ్యసించుట ధనార్జనము కొఱకుఁగాదనియు భర్తల మనస్సంతోషనిమగ్నులనుగా నొనరింపననియు నెఱుంగందగు. వీణాదివాద్యములు నాట్యము చిత్రలేఖనము పూర మున్నగునవి ముఖ్య కళలు. చూచినంతనే ఫలకమునఁ జిత్రింపఁగలనేర్పు వారికిఁ గల్గియుండెను.

"ఆలోకే తే నిపతతి పురా సా బలివ్యాకులా వా
మత్సాదృశ్యం విరహతనువా భావగమ్యం లిఖంతీ,
పృచ్ఛంతీవా మధురవచనాం శారికాం పంజరస్థాం
కచ్చిద్భర్తుస్స్మరసి రసికే త్వం హి తస్య ప్రియేతి. ౨౮
ఉత్సంగే వా మలినవసనే సౌమ్య నిక్షిప్య వీణాం

మద్గోత్రాంకం విరచితపదం గేయముద్గాతుకామా,
తంత్రీమార్ద్రాం నయనసలిలైస్సారయిత్వా కథంచి
ద్భూయోభూయస్స్వయమపి కృతాం మూర్ఛనాం విస్మరంతీ." ౨౫
మేఘసందేశము ౨ సర్గము.

పై శ్లోకములంబట్టి చూడఁగా మనోగోచరమగుదానింగూడఁ జిత్రఫలకమున లిఖించుట పూర్వమున నెల్లరకుఁ గాంతామణుల కలవాటుపడినదే యని తెలియనగు.

నగరమున సంగీతశాలలు అభినయశాలలు ప్రజలను సంతోషింపఁజేయు నుద్దేశముననే యేర్పఱుపఁబడును. సంగీతాదులు మనశ్చింత నడంచునవియని వేఱుగఁజెప్పనక్కఱయే లేదు. అట్టివిద్యలు కళలుగూడ నిక్కాలమున నామమాత్రములుగ నున్నవనుట నిశ్చయము.

"ముక్తపుష్పావకీర్ణేన జలసిక్తేన నిత్యశః"

అనువాక్యమునఁ గలభావముం గాంచినఁ బూర్వకాలమునఁ గల సదాచారము లెట్టివో తెలియంగలవు. పురమార్గముల యందు విడిపూవులు చల్లుటయు వర్షకాలము మీఱినతటి నీరు చల్లుటయు ననునివి పూర్వపుటాచారములు. ఆనగరమున నెట్టియారోగ్యము వెలసియుండునో జను లెంత సంతోషము గలవారో తెలియందగును. "సువిభక్తాంతరాపణామ్" అన్న వాక్యమును జూడుఁడు. ఒకయంగడికివేఱొకయంగడికి నడుమ స్థలముండును. దాన నెంతటి యనుకూలములు గలవో చెప్ప వలయునా? ఇట్టివిశేషము లాపురమున నెన్నియో గలవు. ఇవి న్నియు మనపూర్వుల సదుద్దేశములఁ దెలుపును. కొందఱివి వర్ణనము లందురు. లోకమున లేనియాచారముల నున్నట్లు

వ్రాయఁగలవారు బ్రహ్మలే యగుదురు. లేనిపదాములకుఁ బేరులు పెట్టువారు త్రికాలజ్ఞులే యగుదురు. ఏనిఘంటువు నందును లేనివస్తువులకు నామకరణముచేసినట్లు వ్రాయఁబడ లేదు. అట్టివారున్న వారు మహర్షులే యని నమస్కరింప వచ్చును. ఈవిషయమునుబట్టి యూహించిన నగరాదినిర్మాణము నందును, నారోగ్యరక్షణమునందుఁ బ్రజానుకూలకారములయందు విద్యాదులయందు నెంతశ్రద్ధగలవారుగ నుండిరో తెలిసికొనవచ్చును. అప్పటిమంచిమార్గము లన్నియుఁ దాఱుమాఱుగ నిపుడున్నవి. అట్టులుండియు నిప్పటివారిలోఁ గొందఱు పూరుల నాక్షేపించుచుందురు. ఇప్పటినాగరికత యనుకొనఁబడునది యప్పటి నాగరకతతోఁ బోల్పనుగూడఁ దగదని మనమెఱుంగుటయే యుత్తమము. ఇంకఁ దరాతి కథను బఠింతము.

అయోధ్యానగరస్థితి.

* ఆ యయోధ్యానగరమును దశరథుఁడు పాలించుచుండెను. వేదములనేర్చి వానియములను జక్కఁగా నెఱింగినవాఁడు ప్రజలనెల్ల సంతృప్తులనుగాఁ జేసి లోఁబఱచుకొను వాఁడు. దీర్ఘాలోచనముకలవాఁడు. పౌరులకుం గాక జానపదులకుంగూడఁ బ్రియుఁడుగ నుండు. పూర్వరాజులలో నతిరథుఁడనుపేరు తానే పొందెను. అనేకయాగములుచేసి జితేంద్రియుఁడై ధర్మకార్యముల నాసక్తిచే నొనరించుచు మహర్షులతో సమానుఁడై రాజర్షియే యీతఁడను విఖ్యాతిని ముల్లోకములంగాంచి బలశాలియై శత్రుసముదయము నోడించి

*బాలకాండము నాఱవసర్గము మొదలుకొని యిది వ్రాయఁబడును.

పెక్కండ్రు మిత్రులు తన్నుఁ బ్రేమింపఁగా నలరారువాఁడు. ఇట్టి వెన్నియో సద్గుణము లాతనికిం గలవు. సత్య ప్రియుఁడై యానగరమును బాలించుచుండెను. ధర్మపాలకుఁ డగునారాజు చక్కఁగాఁ బాలింప నాపురము భూలోకస్వర్గ మనందగియుండెను. ఆకారణమున నందుండు ప్రజలు నిత్య సంతుష్టు లనుపేరు గాంచిరి. కావుననే ధర్మనిరతులై యుండిరి అక్కారణమున శాస్త్రముల వినఁ గుతూహలము కలిగి లోభగుణము వెదకినను లేక సత్య మును బాలించుచుఁ బరధనములను గోరక మంచి వర్తనము కలిగియుండిరి.

ఆపురమున దివి టీవేసి వెదకిన నల్పధనవంతుఁడు కాని వాంఛలు నెఱవేఱమిఁ గృశించువాఁడుగాని గోవులు ఘోటకములు ధనధాన్యములు లేనివాఁడు కాని కామాతురుఁడుగాని యొరులను బీడించువాఁడుగాని కానరాఁడు. ఎల్లరు సదాచార సంపన్నులు. మహర్షులంబోలి విమలాంతరంగులు. అంతియగాక కుండలములు ముకుటము పూలహారములు ధరింపనివా రందుఁ గానరారు. అల్పభోగముకలవాఁడు, అభ్యంగస్నానమున శుద్ధమగు నంగము లేనివాఁడు, చందన మలందనివాఁడు, కస్తూరి కుంకుమము లోనగుపరిమళద్రవ్య ములచర్చలు లేనివాఁడును లేఁడు. అన్నముదొరకక చిక్కుపడువాఁడు, నన్నదానము చేయనివాఁడు, నంతఃకరణము జయింపనివాఁడు నప్పురిఁ గాన రాఁడు. నిరంతరాగ్ని పూజకులు, యజ్ఞము చేయువారు, విద్యాధికులు నందుఁ గనఁబడుచుందురు. చోరులు వర్ణసంకరకారకులు కానరారు.

అందలివిప్రులు విధ్యుక్తకర్మముల నాచరించువారు, జితేంద్రియులు, శిష్యులకు నకృత్రిమప్రీతిని విద్యాదానము చేయువారు, జపనిరతులు, ప్రతిగ్రహమున నిష్టములేనివారు. ఎల్లెలయందు నివసించువారలయందుఁగూడఁ బరీక్షించిన నాస్తికుఁడు, అసత్యవాది, బహుశ్రుతుఁడు కానివాఁడు, నసూయగలవాఁడు, పురుషార్థముల నాలుగింటిని సాధింపఁజాలనివాఁడు, అపండితుఁడు కానరారు. నాలుగువర్ణములవారును దేవతాతిథులఁ బూజించుచుఁ గృతజ్ఞులయి యుందురు. స్వజాతిధర్మంబులఁ దప్పక యాచరింతురు.

ఇట్టియీకోసలరాజ్యము నయోధ్యాపురము రాజధానిగా మున్ను మనువు పాలించినట్లు దశరథుఁడు పాలించుచున్నందున నారాజ్యము సకలభాగ్యములతోఁ దులదూఁగుచుండెను. ఉత్తమజాతియందు జన్మించిన గజాశ్వములాపురమునఁ గనఁబడుచుండు. స్యందనములు పదాతులు నిండియుండ నాపురము శత్రుదుర్గరంబై యొప్పు. విచిత్రగృహములందుఁ జూచువారికి సంతోషము నిచ్చుచుండును.

రాజ్యపాలనపద్ధతి.

దశరథునకు నెనమండ్రు మంత్రులు గలరు. వారెల్లఁ గార్యనిర్ణయమునఁ బండితులు. మంత్రమున నేర్పరులు. ఎదిరిమనమునఁ గలయభిప్రాయములను జెప్పకయున్నం జూచినంతన యెఱుంగఁగలవారు. రాజునందుఁ బ్రీతిగలిగి యుపకారము నే చేయుచు సకలగుణములఁ గొఱంత లేక యుండిరి. దృష్టి, జయంతుఁడు, జయుఁడు, సిద్ధార్థుఁడు, అర్థసాధకుఁడు, అశోకుఁడు, మంత్రపాలుఁడు,అను పేరులుగలవారు. ఎనిమిదవమంత్రి

సుమంత్రుఁడు. వసిష్ఠవామదేవు లనుమును లిరువురు పురోహితులుగా నుండిరి. వీరు కాక సుయజ్ఞుఁడు, జాబాలి, కాశ్యపుఁడు, గౌతముఁడు, మార్కండేయుఁడు, దీర్ఘాయువు, కాత్యాయనుఁడు ననుమహానులు మంత్రులుగను బురోహితులుగ నుండిరి. వీరెల్ల సదాసంతుష్టమానసులై కార సాధనమున కనియు నన్నృతము లాడకయుండురు. వారు లోకవృత్తముల నెల్లను గూఢచారులమూలమునఁ దెలిసికొనుచుందురు. పుత్త్రుఁడని యపరాధము చేసినపుడు దండింపక విడువకుందురు. వ ముగ నెవ రిని దండింపరు. కోశాగారమును రక్షించుచుఁ జతురంగబలంబులం గూర్చుచుఁ బగవాఁడైన ననపరాధియగు వాని బాధింపక రాజ్యపాలనమునఁ గడుంగడు నేర్పుగలిగియుండిరి. * దేశకాలములను వయస్సును శక్తిని గుఱుతించి యపరాధమునకుఁ దగినట్లు మిగులఁ దీక్ష్ణముగాఁ గాని మృదువుగాఁగాని దండింతురు. ఇంద ఱిన్నివిధముల ధర్మమును గాపాడుచున్నందున నారాష్ట్రమున దుర్జనులకు నిలువఁ జోటు దొరకదయె. మోమోటమి లేక న్యాయమునే మంత్రులు రాజునకుం దెల్పుచుండిరి.

అట్టిమంత్రులం గూడి రాజు న్యాయమార్గమును గైకొని చారచక్షుస్స్ఫురణంబున మానవుల కష్టములఁ దొలఁగించి వారలకు క్షేమమును గూర్చుచు దాతయై సత్యసంధుఁడై పగవారు లేమిం జేసి నెమ్మదితో రాజ్య మేలుచుండెను. విశేషించి బుద్ధిమంతులు మిత్త్రులుగా నుండుటంబట్టియు మంత్రులు సర్వ

* సుతీక్ష్ణదండాస్సం ప్రేక్ష్య పురుషస్య బలాబలం = ౧౧. అని మూలము.

కార్యకుశలు లగుటంబట్టియు నాతఁడొక్కకొఱంతయు లేక యుండఁ బూజ మగుమార్గమున రాజ్యమును బాలించెను. దానిచే ముల్లోకములందు నాదశరథభూజానికీర్తియు యశస్సును వ్యాపించెను.

మహాశయులారా! యిందుఁ గొన్నివిశేషములు గలవు-వానిని బరీక్షింతము. "యోఽవిత్సకలం భద్రమశ్నుతే" అన్నశ్రుతివాక్యము ననుసరించి రాజు వేదములను దదర్థముల నెఱుంగవలయును. ప్రజాసంతుష్టి తనదిగా భావింపవలయును. సర్వజనప్రియుఁడుగ నుండవలయును. ఇన్ని కలిగినను యుద్ధశూరుఁడు కానిచో నతఁడు రాజ్యము బాలింపఁ బనికాఁడు. దేవతల నతిథుల దీనాంధబధిరకుబ్జులను సంతోషింపఁ జేయవలయును. ఇన్నివిషయములయందు సమర్థుఁడైనఁగాని యాతనివిఖ్యాతి మూఁడులోకములయందు వ్యాపింపదు. "యథా రాజా తథా ప్రజాః" అన్నట్లు రాజునుబట్టి ప్రజలు వర్తింతురు. కావుననే రాజకుటుంబ మెల్లరకు నుదాహరణముగా నుండవలయును. తనలోపము లెట్టివని తెలిసికొనుటకే రాజు గూఢచారుల నియమించును. వేషాంతరములూని వారు పోయి యందందుఁ దిరిగి తిరిగి యితరులు గూఢచారులు వీరని యెఱుంగనట్లు కారాంతరములఁ బ్రవర్తించుచు వార్తల నెఱిఁగి రాజునకుఁ జెప్పుచుండవలయును. ఆవార్తల నాలకించి తాను రాజ్యమున నెట్టి నియమముల నొనరించిన మేలో యూహించి యారీతిగా నొనరించుచుఁ దన్నెవరైన దూషించిన నందుల కేమి కారణమని యూహించి యతఁడు దూషింపక తన్ను భూషించునట్లు చేయవలయును. అంతియకాని తన్ను

దూషించెనన్న కారణమున నాతని శిక్షింపరాదు. దుష్టుఁడై దూషించినయెడల శిక్షింపవలయును. అట్టులొనరించువాఁడే రాజ మును బాలింపనర్హుఁడు. పుణ్యాత్ముఁ డాతఁడే యగును.

"రాజా గురుర్యమశ్చైవ శాసక ధర్మేషు యుజ్యతే,
కర్తా చ ముచ్యతే పాపాన్న స పాపేన లిప్యతే." వివాదరత్నాకరము.
"యో దండ్యాన్ దండయేద్రాజా సమ్యగ్వధ్యాంశ్చ ఘాతయేత్,
ఇష్టం స్యాత్క్రతుభిస్తేన సమాప్తవరదక్షిణైః." ౩౫౯
యాజ్ఞవల్క్యస్మృతి.

రాజు జాతిధర్మములను జాగరూకుఁడై కాపాడవలయును. లేనిచో నపయశ మొందును.

"కులాని జాతీః శ్రేణీశ్చ గణాన్ జానపదానపి,
స్వధర్మాచ్చలితాన్ రాజా వినీయ స్థాపయేత్పథి." ౩౬౧ యాజ్ఞ. స్మృతి.
"రాజాత్వవహితస్సర్వానాశ్రమాన్ పరిపాలయేత్,
ఉపాయైశ్శాస్త్రవిహితైశ్చతుర్భిః ప్రకృతీస్తథా.
యోయో వర్ణోఽవహీయేత యశ్చోద్రేకమనువ్రజేత్,
తం తం దృష్ట్వా స్వతో మార్గాత్ప్రచ్యుతం స్థాపయేత్పథి."
నారదస్మృతి.
"యత్కించిత్కురుతే రాజా శుభం వా యది వాశుభమ్,
భృత్యాస్తదనుకుర్వంతి నర్తక్యో నర్తనం యథా." యమస్మృతి.
"జ్ఞాత్వాపరాధం దేశం చ కాలం బలమథాపి వా,
వయః కర్మ చ విత్తం చ దండ్యం దండ్యేషు కల్పయేత్." ౩౬౮
యాజ్ఞ. స్మృతి.
అనుబంధం పరిజ్ఞాయ దేశకాలౌ చ తత్త్వతః,
సారాపరాధౌ చాలోక్య దండం దండ్యేషు పాతయేత్." ౧౨౬
మను. ౮ అధ్యా.

(అనుబంధమనఁగా నంతకుముం దెన్నిసారులపరాధములొనరించెనో ఆసంబంధమని యర్థము. సారమనఁగా నపరాధియొక్క ధనాదిశక్తియనియు నర్థము.)

"పితాచార్యస్సుహృన్మాతా భార్యాపుత్త్రః పురోహితః,
నాదండ్యోనామ రాజ్ఞోఽస్తి యస్స్వధర్మేన తిష్ఠతి." 335
మను ౮ అధ్యా

పక్షపాతము లేక దండింపవలయునని దీనినుండి కనుఁగొనవచ్చును. కాని

"అదండ్యా మాతాపితరౌ స్నాతకపురోహితౌ పరివ్రాజకవానప్రస్థౌ జన్మకర్మశ్రుతశౌచాచారవంతశ్చ ఏతే హి ధర్మప్రతికరారాజ్ఞః ప్రబాలవృద్ధాస్తపస్వినర్ఖ్యః క్రోధం నియచ్ఛేత్"

(అని శంఖలిఖితవాక్యముగా వివాదరత్నాకరమునఁ బ్రకీర్ణకతరంగమున నున్నది. (దీనింబట్టి చూడఁగా మనుస్మృతినాఁటి ధర్మములమార్పు తేటపడును.) దీని కుపబలముగా

"ఆచార్యస్య పితుర్మాతుర్బాంధవానాం తథైవ చ,
ఏతేషామపరాధే తు దండో నైవ విధీయతే."

అనుకాత్యాయనస్మృతివచనము కనఁబడియెడు. మఱియు నీస్మృతియందే

"మిత్రాదిషు ప్రయుంజీత వాగ్దండం ధిక్తపస్విని,
యథోక్తం తస్య తత్కుర్యాదనుక్తం సాధుకల్పితమ్."

అని దండభేదము చెప్పఁబడినది. బృహస్పతి యింతకంటె విశేషములు కొన్ని తెల్పెను.

"స్వల్పేపరాధే వాగ్దండం దిగ్దండం పూర్వసాహసే,
మధ్యేతు రోధనం దండం రాజద్రోహే చ బంధనమ్."

అని దండభేదములు నిరూపించి చెప్పెను. ఇట్టిపద్ధతుల నెఱింగినఁ గాని రాజునాఁబడఁడు. వేదవేదాంగముల నెఱుంగనివాఁ డిట్టిరహస్యముల నెఱుంగఁజాలఁడు. దశరథుఁడు శ్రుతిస్మృతుల నెఱింగినవాఁడు కనుకనే ప్రజాపాలనమున నించుకంతయు లోపము కలుగకయుండఁ బ్రవర్తించెను. పైనుదాహరించిన స్మృతుల ననుసరించియే ప్రవర్తించెనని రామాయణమునుండి యెఱుంగవలయును.

"న నాస్తికో నానృతకో న కశ్చిదబహుశ్రుతః"

అను మొదలగు శ్లోకములు ప్రజలవిషయమున రామాయణమునఁ గలవు. నగరమునందున్నవారేగాక జనపదములయందున్నవారుకూడ విద్యావంతులనియు నందొక్కఁడైన నాస్తికుఁడుకాని (దేవుఁడు లేఁడనువాఁడుకాని), అనృతవాదిగాని, అనేకవిషయములు పెద్దలవలన విననివాఁడుగాని లేఁడు. ఇట్టివి మఱికొన్ని దోషములు కలవు. వాని నాచరించువారు లేరు. ఈవిషయమునఁ గొన్నిమాటలు చెప్పఁదగియున్నది. ఏదేశమున నాస్తికు లుందురో వారివలన విశేషించి చెడుగులు గలుగును. నాస్తికాదులేదేశమున నుందురో ఆదేశమున స్వేచ్ఛాచారము మెండగును. అది పెంపొందకయుండఁజేయుట రాజునకుఁ బ్రధానము.

"వేశ్యాదిభవనే యస్య రాష్ట్రే భుంజీత సంయమీ,
బ్రహ్మచారీ వ్రతీ యత్ర వేశ్యాదివశీకృతం,
అన్నం భుంక్తే వై తత్ర జాయ లోకసంక్షయః.
మద్యాద్వైర్గరిభిర్యత్ర సంకరశ్చైవ యోగినాం,
నృపరాష్ట్రభయం తత్ర కారణస్యాన్యథాగమః.
కాషాయవస్త్రభూయిష్ఠో యతివేషో యతివ్రతం,

సంగం వేశ్యాదిభిః కుర్యాత్తదా లోకభయం భవేత్.
తస్మాద్రాజా సమాచారం ధర్మాధర్మే వ్యవస్థితః,
సిద్ధాంతవేదశాస్త్రాణాం పాలనాయ నియోజయేత్."

వివాదరత్నాకరము. ప్రకీర్ణతరంగము.

సన్యాసులులోనగువారు దుష్టాన్నము భుజించినవారే భ్రష్టులగుదురని రాజు ఱారకుండరాదనియు, నట్లుండిన నాపాపము లోకనాశనహేతువగుననియుఁ గావున రాజు ఇట్టిదురిషయములు సాగకయుండ నడంపవలయుననియుఁ బైధర్మశాస్త్రము తెల్పుచున్నది. ఇక్కారణముననే జాతిధర్మముల రక్షింపవలయునని స్మృతులు ఘోషించుచున్నవి.

"శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనం,
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్." ౪౩

ఈశ్వరభావమనఁగాఁ బ్రభుశక్తిని స్పష్టముగాఁ గనఁబఱచుట-

"స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు." ౪౫ గీత. ౧౮ అధ్యా.

అని శ్రీకృష్ణపరమాత్మయు నర్జునున కుపదేశించెను. ప్రభువగుట సకలవిషయములందును గనఁబఱుపవలయునని కదా సారము. క్షత్రియుఁడు జాతిధర్మములు నాక్రేల యన్న నశింపవా. కావుననే దశరథుఁడు రాజ్యమేలుకాలమున నాస్తికులను మఱియు వర్ణసంకరకారులు లోనగువారి నడంచెనని దీనివలన మన మెఱుంగవచ్చును.

మంత్రులు.

సుమంత్రాదిమంత్రులును రాజధర్మముల నెఱింగిన ప్రోడలు. వసిష్ఠుఁడు పురోహితుండయ్యు మంత్రులలోఁ బరి

గణింపఁబడువాఁడు. ధర్మసందేహములయందు దాముని యనుమతి నొందియే దశరథుఁడు ధర్మమును రక్షించువాఁడు. త్రికాల వేత్తయగుమహర్షులు మంత్రులై రాజునకు సాయపడునకా లమున ధర్మమునకు సదాచారమునకుఁ గొఱంతయుండునే. ఔరా! ఆకాలమున ధర్మమునకు వృద్ధిలక్షణము లెన్నియుండి నవి. కావుననే కాఁబోలు నరోగులు దృఢకాయులుగ నా కాలపుమానవు లుండిరి. స్త్రీలయందు సౌందర్యము లోపింప దని రామాయణమునఁ గలదు.

"కశ్చిన్నరో వా నారీ వా నాశ్రీమాన్నాప్యరూపవాన్,
ద్రష్టుం శక్యమయోధ్యాయాం నాపి రాజన్యభక్తిమాన్." ౧౬

రాజునందు భక్తిలేనివాఁ డొక్కఁడైన లేఁడని యిందుఁ జెప్పఁబడెను. "నావిష్ణుః పృథివీపతిః" రాజు శ్రీమహావిష్ణువే యని యర్థము. ప్రజలు రాజును భగవంతునిగా భావించు వారన్న విషయము భరతఖండవాసులు మఱువరాదు.

"దుష్టస్య దండస్సుజనస్య పూజా న్యాయేన కోశస్య చ సంప్రవృద్ధిః,
అపక్షపాతోఽర్థిషు రాష్ట్రరక్షా పంచైవ యజ్ఞాః కథితా నృపాణాం. ౧౭
యత్ప్రజాపాలనే పుణ్యం ప్రాప్నువంతీహ పార్థివాః,
న తు క్రతుసహస్రేణ ప్రాప్నువంతి ద్విజోత్తమాః." ౧౮ అత్రిస్మృతి.

బ్రాహ్మణులు వేయిక్రతువులు చేసియు సత్పరిపాలకుఁ డగు రాజునకుఁ గలుగునట్టి పుణ్యమును బొందలేరని సారము. అనఁగాఁ బరార్థమై స్వార్థము త్యజించుటయే యత్యుత్తమ మని దీనినుండి గ్రహింపఁదగు. ఈరీతిగా దశరథుఁడు రాజ మును సన్మంత్రిమునులసహాయమున నిష్పక్షపాతమతిం బాలిం చెనని మన మెఱింగి యట్లే స్వధర్మమును వదలక యొనరింప

వలయునని యీకథాభాగమునుండి గ్రహింపవలయును. ఇఁకఁ దరువాతికథ నాలకింపుఁడు.

దశరథుఁడు పుత్త్రకామేష్టి చేయనెంచుట.

* ఈరీతిగా ధర్మవేత్త యగుదశరథుఁడు మహాప్రభావసంపన్నుఁడై పుడమి నేలుచుఁ బుత్త్రునికొఱకు ననేకవిధములగు తపస్సులు చేయుచుండినను వంశోద్ధారకుఁ డగుకొడుకు కలుగఁడయ్యెను ఆవిషయమును గూర్చి యాలోచించుచుండఁగా నొకనాఁడు పుత్త్రా మశ మేధము నే నేల చేయక పోయితినన్నబు తోఁచెను. అంతట బు సంపదగల యారాజు బు మంతులలో మేలిబంతులనందగు మంత్త్రులంగూడి యాలోచించి తప్పక యీక్రతురాజము నొనరింపవలయునని నిశ్చయించి సుమంత్త్రుని గాంచి యారా! నీవేగి గురువులను బురోహితులను బిలుచుకొని యిప్పుడే రమ్మని యాజ్ఞ చేసెను. ఆతఁ డప్పుడే పోయి వేదములయం దాఱితేఱిన సుయజ్ఞుఁడు లోనగువారిని, బురోహితుఁడగు వసిష్ఠుని మఱియుంగల విప్రప్రవరులను బిలుచుకొనివచ్చెను. రాజు వారినెల్ల నారాధించి కూరుచుండఁ జేసి ధర్మా యుక్తము మనోహరము నగు వాక్కుతో మానివరేణ్యులారా! పుత్త్రులకొఱకు మిగుల వంత నొందుచున్న నాకు వారింగాంచి సుఖపడుమేలు కలుగలేదు. కావునఁ బుత్త్రా మశ మేధము చేయవలయుననునూహ కలిగినది. శాస్త్రవిధానమున దానిం జేయఁగోరెదను. ఇది నాకు

---

* ఈభాగము బాలకాండమున నెనిమిదవ సర్గమునుండి గ్రహింపఁబడినది.

సించునట్లు మీరు చేయవలయును. చక్కఁగా నాలోచించి వచింపుఁడని వేఁడుకొనియెను.

ఆరాజువాంఛితమును విని తానే యిట్లు పలికెఁగదా యని మేలుమేలని యావిప్రర్షులు పొగడిరి. ప్రమోదమున నోలలాడుచు మహీపాలకా! జన్నమునకుఁదగిన సంభారముల నన్నింటిని సేకరింప నాజ్ఞయిమ్ము యజ్ఞాశ్వమును వదలుము. నీవాంఛితమిది ధర్మహితమౌటఁ దప్పక ఫలించును. సత్పుత్త్రులం గాంతువు. అని వారు పలుకఁగా సంతోషమున విరిసిన తామరలంబోలి నేత్రములు వల్లఁగా మంత్రులం జూచి నాగురువుల యాజ్ఞరీతి సర క్రతుసంభారములఁ గూర్పుఁడు. రక్షకుల నియమించి యజ్ఞాశ్వము నధర్వ్యుఁడులోనగు ఋత్విగ్వరులతోఁగూడ విడువుఁడు. సరయూనదికి నుత్తర భాగమున యజ్ఞవాటిక నేర్పఱుపుఁడు. విధిననుసరించి విశేషించి శాంతికర్మములను జేయింపుఁడు. ఈ యజ్ఞము సర్వోత్తమము. కావున నపచారంబేదియుఁ గలుగకయుండవలయును. సులభసాధ్యంబే నెల్లవారు నొనరింతురు. ఈక్రతుస రూపము నెఱుంగు బ్రహ్మారాక్షసులు దీనియందే దేనంతరము దొరకునా యని వెదకుచుందురు. ఏమాత్రము రంధ్రము కనఁబడిన యమును బాడొనరింతురేని కర్త దాన నశించును. కావునఁ గార దక్షులరగు మీ రిద్దాని జక్కఁగా నెఱవేఱునట్టిప్రయత్నము నొనరింపుఁడు. అని రాజాజ్ఞాపింప నామాటలు విని దేవరయాజ్ఞానుసారమే యొనరింతుము. అనిపలికి తదాజ్ఞకుఁ బరమానందభరితులైరి. విప్రప్రవరులు మేము నవహితులమై యట్లే యొనరింతుమని పలికి పనివినిరి. రాజు నంతఃపురమునకుఁ

చోయి సాధీ మణులం గాంచి పుత్రులం బడయంగోరి యజ్ఞ మొనరింతును. కావున మీరెల్ల దీక్షఁబూనుఁడని వినిపించెను. అమృతప్రసోనలవలె నప్పలుకులు చెవులఁబడఁగనే మోముఁ దమ్ములు మంచువదలఁగాఁ బ్రకాశించినట్లు వెలింగెను.

మతిమంతులారా! ఇద్దానినుండి యెఱుంగఁదగువిష యము లొకటి రెండు గలవు. అవి విమర్శింపక వదలఁదగినవి కావు. "గహనా కర్మణో గతిః" అన్నవాక ము భగవత్ప తి పాదితము. దాని గాదన నెవరికిని దరము కాదు. దశరథున కంతకుముం దేల పుత్రకామేష్టి చేయుఁబు పుట్టలేదు? ఇంచుక యోజింపుఁడు. ఎన్నియో క్రతువు లంతకుముందే యొనరిం చెను. ముదుసలియై దేహము కంపమొందు నవసరమున నీ యూహ యేల కలిగెనో యని యెంతయోజించినను దగినయు క్తేదొక్కటి తోఁపదు. భగవంతుఁడు భూమి నవతరించుసమ యము రావలయును. రావణునివలనిబాధలు భరింపరానివి కావలయును. పతివ్రతలదుఃఖము మితిమీఱవలయును. వారి మొఱలు మూఁడులోకములఁ జీకాకుపఱుపవలయును. అప్పుడు కాని బ్రహ్మాదులు తన్నివారణోపాయ మాలోచింపరు. ఎవ రెవరు రావణాసురునివలన నెట్టిబాధలు పొందవలయునో అవ న్నియుఁ గావలయును. అప్పుడుగాని భగవంతుఁ డవతరింపఁడు ఆసమయమునఁగాని దశరథున కాబు పుట్టదు. కర్మ మాసమ యమున నాతని కీబు కలుగఁజేసినది. దీనింబట్టి యాలోచిం పఁగా మానవుఁడు మిగుల నస తంత్రుఁడనియుఁ గర్మ మదృశ్య రూపపాశములం దగిలించి ప్రాణుల నీడ్చుచుండుననియుఁ దేలెడిని. ఈడ్వఁబడుచుండియు మానవుఁడు తానేదో ప్రయ

త్నించినట్లు తలంచుచుండును. దీనికే యజ్ఞానమని పేరు. ఎంత కాలమున కాయజ్ఞానము తొలఁగునో యంతదనుక నీకర్మ సిద్ధాంతము పొడకట్టదు.

"యద్యహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. ౫౯
స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్." ౬౦ గీత. ౧౮ అధ్యా

కర్మమునకు స్వాతంత్ర్యము నీగీతావాక్యములు ప్రతిపాదించుచున్నవి. ఎవరుగాని కర్మపాశములకు బద్ధులు కాకతప్పదు. అందు జ్ఞానవంతులు

"చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః,
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ." ౫౭ గీత ౧౮ అధ్యా.

అన్న శ్రీకృష్ణవాక్యము నాశ్రయించి కర్మము బలవత్తరమని యెఱింగి దాని నాశ్రయించుచుఁ దత్ఫలములను భగవంతుని యం దర్పింతురు. అపుడు వారి కహంకార ముండదు. అదియే కర్మమునకు ఫలము. ఎప్పు డాఫలముకలిగినదో భగవంతుఁ డపుడు ప్రసన్నుఁడగును. కావున మాకుఁ గర్మములతోఁ బని లేదన్నవా రెట్టివారో గీతావాక్యమే తెలుపుచున్నది. బ్రహ్మాదులుగూడఁ గర్మబద్ధులగుదురు. అనఁగాఁ దదితరులమాటఁ జెప్ప నేటికి? బుద్ధిమంతుఁడగువాఁడు కర్మమునకు లోఁబడి కర్మసిద్ధాంతముల నౌదలం దాల్చి కర్మము భగవత్స్వరూపమని నమ్మి దాని నాశ్రయింపఁదగు లేనియెడల

"అథచేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి." ౫౮ గీత ౧౮ అధ్యా

అన్న శ్రీహరివాక్యము ప్రకారము నశించును.

దశరథమహారాజుకూడ నట్టికర్మము సకాలమునఁ దనుఁ బురికొలుప నవశుఁడై పుత్త్రకామేష్టి చేయఁబూనెనని మన మెఱుంగందగు. ఈకర్మము రాజస మనంబడును.

"యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున,
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిస్సా పార్థ రాజసీ." ౩౪ గీత ౧౮అధ్యా.

అను గీతావచనము పైదానిని దృఢపఱచుచున్నది. ముక్తిం గోరినవాఁ డొనరింపఁదగు కర్మమార్గము వేఱు. దశరథుఁ డాస్థితియందున్నవాఁడు కాఁడు. కావునఁ బుత్త్రకామేష్టి చేయఁ బూనెను.

"నాపరాధో భవేత్కష్టో యద్యస్మిన్ క్రతుసత్తమే. ౧౮
ఛిద్రంహి మృగయంతేఽత్ర విద్వాంసో బ్రహ్మరాక్షసాః,
నిహతస్య చ యజ్ఞస్య సద్యః కర్తా వినశ్యతి.." ౧౯

అను రామాయణవాక్యమున నొకగూఢార్థము కలదు. సత్కర్మముల నాచరించునపుడు కడుజాగరూకత గలిగియుండవలయు. ఏమిలోపము కలిగినను మహాకష్టములు కలుగును. "శ్రేయాంసిబహువిఘ్నాని" అన్నసూక్తి యేనాఁటికిని వ్యర్థము కాదు. మహాఫలములఁ గోరి యేకార్యము లెవ రాచరింపఁ బూనిన నాఫల మాతనికిం జెందకయుండ విఘ్నములు చేయువారు బ్రహ్మరాక్షసులు కలరు. వారెప్పుడునులోపముల నేవెదకుచుందురు. వారివలనిబాధ లంటకయుండ నుండవలయునని రామాయణము తెల్పుచున్నది. అనఁగా శ్రద్ధావంతుఁడై కర్మముల నాచరింపవలయుననియే దీనఁగలసారము. శ్రద్ధావిహీనుఁడై యేకర్మము నాచరింపరాదని మనము గ్రహింపవలయును.

"శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః,
అఫలాకాంక్షిభిర్యుక్తైస్సాత్త్వికం పరిచక్షతే. ౧౭. గీత ౧౭ అధ్యా.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరస్సంయతేంద్రియః,
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి." 39. గీత 4 అధ్యా.

శ్రద్ధ యనఁగా ఆస్తిక్యబుద్ధి యనియ ము. అనఁగా భగవంతుఁ డున్నవాఁడన్న భావము దానిచే నహంకారము నశించును. అది లేకున్నఁ బనయందే కర్తృత్వాభిమాన మారోపించుకొనును. అది యేనాఁటికిని బనికిరాదు. కావున శ్ర కలిగి కర్మముల నాచరింపవలయుననియు నది లేకున్న నవి నిష్ఫలములు మాత్రమే కాక దుష్ఫలముల నొసంగుననియుఁ దెలియవలయును. బ్రహ్మరాక్షసుల కేమి మనయందాగ్రహ మనరాదు.

"అస్మిన్ మహత్యర్ణ వేంతరిక్షే భవా అధి
నీలగ్రీవాశ్శితికంఠాశ్శర్వా అధఃక్షమాచరాః
నీలగ్రీవాశ్శితికంఠాదివగ్ రుద్రా ఉపశ్రితాః
యే వృక్షేషు సస్పింజరా నీలగ్రీవా విలోహితాః
యే భూతానామధిపతయో విశిఖాసః కపర్దినః
యే అన్నేషు వివిధ్యంతి పాత్రేషు పిబతో జనాన్
యే పథాం పథిరక్షయ ఐలభృదాయ వ్యుధః."

అని శ్రుతి బోధించుచున్నది. అట్టిభూతములు శ్ర గలవానిచెంతకు రాఁజాలవు. ఏకర్మ మాచరించుచున్నను దానియందే మనస్సు నిలిపి చేయవలయునని దీనినుండి మనము గ్రహింపవలయును.

వసిష్ఠాదిమహర్షులతీంద్రియజ్ఞులయు నేల యాతనికీయజ్ఞముచేయఁ బ్రోత్సహింపరాదు? అన్నప్రశ్నము కలదు. ఐహికఫలముల నొసంగుకర్మములను మహర్షులు బోధింపరు బోధించినయెడలఁ గర్తకు శ్రద్ధ తగ్గును. తానుగాఁ గోరి

యొడల శ్ర యధికమగును. అదియేకదా పరమఫలము నొసంగును. పరిశుద్ధాంతఃకరణులగు పురోహితులను సంపాదించుకొనియే సత్కర్మముల నాచరింపవలయును. లేనిచో ధనవ్యయమే ఫలముగాని వేఱుఫలము కలుగదు.

"పురోహితం ప్రకుర్వీత దైవజ్ఞముదితోదితం,
దండనీత్యాం చ కుశలమథర్వాంగిరసే తథా. 303
శ్రౌతస్మార్తక్రియాహేతోర్వృణుయాదేవ చర్త్విజః,
యజ్ఞాంశ్చైవ ప్రకుర్వీత విధివద్భూరిదక్షిణాన్." 304

యాజ్ఞవల్క్యస్మృతి. ఆచారకాండము.

పురోహితుఁ డనఁగా దృష్టాదృష్టకర్మములయందు ముందు హితము తెలుపువాఁడు. దానమానసత్కారములచేఁ దనకు సంబంధించియే యుండువాఁడని య ము.

విధినిషేధముల నెఱింగినపురోహితుఁడు లేకుండిన సత్కార్యములు చెడునని స్మృతులు ఘోషించుచున్నవి. పరమపవిత్రాంతఃకరణులు కావలయునని స్మృతితాత్పర్యము. అట్టివారు దొరకకయున్నచో సత్కర్మముల నాచరింపరాదు. దాన ఫలముకూడఁ గలుగదు. అంతియగాదు దుష్ఫల మొసఁగూడును. అక్షరాస్యుఁడు కానివాఁడుకూడఁ బురోహితుఁడైన నాగృహస్థుపుణ్యము వర్ణింపఁదరమా. తోలుదొలుతఁ బురోహితుని బరీక్షించి గ్రహింపవలయుంగాని దొరకినవానినెల్ల నంగీకరింపరాదు. దాన మేలు చేకూరదు. వసిష్ఠాదులు మహర్షులు కావున నారాజు మనోరథము నెఱవేర్పఁబూనిరి. ఈసర్గమునఁ గల విషయములు వేదానుసారములుగా నున్నవి. ఈధర్మములు

"వేదోపబృంహణార్థాయ" అన్న రామాయణవాక్యమును సార్థకము చేయుచున్నవి. కావుననే.

"వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా."

అన్నసూక్తి యలరారెడిని. దీనింగాంచి భ్రమించి కొంతమంది వైష్ణవులు రామాయణమున నన్నివేదము లున్నవందురు. వేదవిరుద్ధములుగాని ధర్మముల నన్నింటిని రామాయణకావ్యము తెలుపుననియే వారు గ్రహింతురుగాక. ఇంకం దరువాతికథను వ్రాయుదును.

ఋశ్యశృంగమహర్షిచరిత్రము.

* పుత్రులంగోరి రాజు హయమేధము చేయంబూను టెఱింగి సుమంత్రుండు మంత్రియు సారథియు నగుటంజేసి విశేషించి చనవుకలవాండగుటంజేసి యొంటరిపాటున దశరథునితో నిట్లు పలికెను. రాజచంద్రా! అశ్వమేధము చేయందగుననిమహర్షులు వసిష్ఠాదులు నీకు హితమును దెలిపిరికదా. ఈవిషయమును మున్నే వినియున్నాండను. సర్వజ్ఞుండగు సనత్కుమారుండు నీకు సంతానముగలుగు ననువిషయమును మున్ను మునులసన్నిధి నిట్లు తెలిపెను.

కాశ్యపునికుమారుండగు విభండకునకు ఋశ్యశృంగుండనుకుమారుండు కలుగు. ఆకొడుకు నిరంతర మడవియందే పెరిగి తండ్రిని వదలకయుండును. వనముతప్ప వేఱొక్కదాని నతండెఱుంగంజాలండు. అతండు బ్రహ్మచర్యముభంగముకాంగా గృహస్థుండగును. ఆతని బ్రహ్మచర్యము రెండువిధములుగ

* ఈయది బాలకాండము తొమ్మిదవసర్గము మొదలుకొని పదునొకండవసర్గముదనుకం గలభాగమునుండి వ్రాయంబడును.

నుండును. కృష్ణాజినాదులను ధరించియుండునది యొకఁడు. వివాహానంతరము శాస్త్రవిహిత కాలములయందు మాత్రమే భార్యంగూడియుండునది యొకఁడు. ఈరెండింటికిని బ్రహ్మచర్య మనియే పేరు. ఆమునిబాలకుఁ డగ్నిహోత్రునకుఁ దండ్రికిని సేవచేయుచుఁ దొలిదగు బ్రహ్మచర్యవ్రతము నవలంబించి యుండునపుడు రోమపాదుఁ డను రా జంగదేశమును బాలించు చుండును. ఆతఁడు ధర్మమునుమీఱి ప్రవర్తించినందున ననావృష్టిదోషము కలుగు. చాలకాల మది బాధించును. దానికిం జింతించి రాజు వేదవేదాంగపారంగతులగు బ్రాహ్మణులను బిలువంబంచి మీరు సర్వజ్ఞులరు. ఈయనావృష్టిదోష మెట్లు తొలఁగును? చేయందగు ప్రాయశ్చిత్త మెట్టిది? సెలవిండు. అని ప్రార్థింపఁగా వారు రాజా! విభండకమునితనయుఁ డగుఋశ్యశృంగు నేయుపాయముననైన నిచటికిఁ బిలువనంపుము. సత్కరించి నీతనయ నొసంగుము. దాన నీదేశదారిద్ర్యము తొలఁగు ననిరి. రాజు నియతబ్రహ్మచారియగు నాతని నెట్లు పిలిపింపఁ దగునా యని యూహించి మతిమంతుఁడగు మంత్రితో నాలోచించి బ్రాహ్మణులే యికార్యమున సమర్థులని వారిం బంపఁ జూచును. వా రాతనిమహత్త్వ మెఱింగినవారు కావునఁ దమ కకార్యమును నిర్వహింపలేమని యెఱింగించి రావించునుపాయము దెల్పఁబూని యొక్కయుపాయము గలదు. దానిం బ్రయోగించిన నాతఁడు వచ్చును. ఆతనివ్రతమునకు హాని కలుగదు. విభండకునివలనను భయము గలుగదు. ఈయనావృష్టియుఁ దొలంగునని సనత్కుమారుఁడు తెలిపెను. రాజు వారు చెప్పినట్లే రూపవతులగు వేశ్యలం బంపించి యాతని

రావింప వర్షము కురిసెను. శాంతాదేవి నాతనికిచ్చి పెండ్లి చేసెను. ఆతఁడు నీయల్లుఁడుకదా. ఆతనియనుగ్రహమున నీకు సంతానలాభము కలుగును. ఈవిషయ మాసనత్కుమారుఁడు తెలుప విన్నవాఁడనుగాన నీకుం దెలిపితిననఁగా దశరథుఁడు మంత్రిసత్తమా! ఎట్లమ్ముని నడవినుండి తోడితెచ్చిరో యెఱిం గింపుము. వినఁ గుతూహలమయ్యెడిని. అనఁగా నతఁ డిట్లు తెలిపెను.

రాజేంద్రా! ఆవిషయమతివిచిత్రము. వినుము. రోమపా దునితో మంత్రులు పురోహితులు మఱియు నిట్లుపలికిరి ఆముని యడవియందే తిరుగుచుండును. తపము వేదాధ్యయనము కృత ములుగా భావించువాఁడు. కావునఁ బురాణేతిహాస ములంగూడ నెఱుంగఁడు. అట్టులగుట ్రలనఁగా నెవరో యేమూలమునకైన నెఱుంగఁడు. విషయసుఖమనఁగా నెట్టిదో తెలిసినవాఁడు కాఁడు. రూపరసాదులు పురుషుల నాకర్షింపఁ గలవు. తన్మూలమున నాతని నాకర్షించి తెప్పింతము. రూపగర్వ ముగల వేశ్యలం బంపినవారు పలువిధములగు నుపాయములచే నామునిని దేఁగలరు. వారల నమ్ముని సత్కరించును. అనఁగా నమ్మునికొఱకై రాజు మంత్రుల కాజ్ఞాపింప వారట్లే వెల యాండ్రం బంపిరి.

వేశ్యలావనముంజేరి యతనిదర్శింపఁ బ్రయత్నించు చుండిరి. ఋషికుమారుఁడు వనములయందే తిరుగువాఁడు. నాగరుల చందమెట్టిదో యెఱుంగఁడు. వశీకృతేంద్రియుఁడు గాన నంతసులభముగా లోఁబడఁడు. సదా ఆశ్రమముననే యుండువాఁడగుట దర్శింప వారికి వలనుపడదు. విశేషించి

పితృశుశ్రూషాపరాయణత మున నుండును. క్రొత్తపురుషులను జూచి యెఱుంగఁడు. స్త్రీలమాట యిఁకఁ జెప్పనేల? పురగ్రామములయందుఁ గలపదార్థముల నెఱుంగఁడు. కావున వారు శ్రమంపడి దర్శింపఁ జూచుచుండిరి.

దైవవశమున నొక్కనాఁడు ఋశ్యశృంగుఁడా వార కాంత లున్నతావున కరుదెంచెను. వానింగాంచి శృంగార వతులు గాన నాడుచుఁ బాడుచు నాతని గదియంజని విప్రప్రవరా! నీవెవఁడవు? భయంకరారణ్యమున నివసించెదవేల? ఒంటరిగాఁ దిరుగుచున్నాఁడవే. ఏటికి? తెలుపుమని యడిగిరి. మునికుమారుఁ డంతకుముం దెఱుంగని విధముగా నున్న వారిని గాంచి స్నేహముగలిగి నాతండ్రి విభండకుఁడు. నాపేరు ఋశ్యశృంగుఁడు. తపోనిష్ఠ నుండుదు. శుభదర్శనులారా! ఇక్కడికి చెంతనే నాయాశ్రమ మున్నది. మీకెల్ల సత్కార మొనరింతు అంగీకరింపుఁడు. అన వా రాతనిం గూడిపోయిరి. ముని సకలోపచారముల వారి నర్చించెను. వారవి యంగీకరించి విభండకమునివలని భయమున నందుండనోడి మహాత్మా మే మొసంగు నీపండ్లు మిగుల సారవంతములు. కైకొనుము. నీకు శుభంబగు. ఆలసింపక వీని భక్షింపుమని పలికి బిగియారఁ గౌఁగిటంజేర్చి పలువిధములగు పిండివంటల నిచ్చిన నాసాదించి యెంతబాగున్నవి? ఇవి క్రొత్తఫలములు. మాయాశ్రమమున నివిలేవు. రుచ్యములుగ నున్నవి. అని పలికి వాని నారగించెను.

అంత నావారకాంత లామునిసుతంసుం గాంచి మే మొకవ్రత మాచరింపఁ దలంచితిమి. కాన సెలవిండు. అని భయమునఁ బోయిరి. వారు కనఁబడకపోవఁగా నాతనిమనస్సు

కలంతనొందెను. ఒక్కచోట నుండఁజాలకపోయెను. కావున మున్ను తా నెందు వారిం జూచెనో ఆతావునకుం బోయెను. ఆమునిరాకం గాంచి సంతోష ముప్పొంగఁగా నెదురుగాఁ బోయి వారకాంతలు నెయ్య ముప్పొంగ నోసాధూ! మా యాశ్రమపదము లతిరమ్యములు. రమ్ము. చూడ బాగుండును. మాస దేశ మదియే. అందలి ఫలమూలాదు లతిరుచ్యములు. చక్కఁగా సత్కరింతుము అనఁగా నమ్ముని యంగీకరించెను. మహాసంతోషమున వా రాతని గంగానదిలో సి ముగానున్న నౌక నెక్కించి ప్రవాహామూలముననే యంగదేశమునకుం గొనిపోయిరి. మహాత్ముఁడగు నాముని వచ్చుచుండఁగాఁ బర్జన్యుఁడు జగములకు నుల్లాస ముప్పతిల్లునట్లు వర్షము కురియించెను.

రోమపాదుఁడు వర్షముతోడ దయచేయు నామునిం గాంచి యెదుర్కొని నమస్కరించి సకలవిధపూజలం దన్వి వేశ్యలు తోడితెచ్చినందులకు విభండకముని కోపగింపకయుండునట్లు చేయ ఋశ్యశృంగునిం బ్రా ంచి యనుగ్రహమునొందెను. పిదప నంతఃపురమునకుం గొనిపోయి దుహితయగు శాంత నొసంగి దేశవిప్లవముతొలంగ సంతుష్టాంతరంగుఁడై యుండెను. ఆపురమున నాముని శాంతాసహితుఁడై యుండెను. అని తెలిపి సుమంత్రుఁడు మరల నిట్లు పలికెను.

దశరథరాజచంద్రా! సనత్కుమారునివచనము లింకనుం గలవు. ఆలకింపుము. ఇక్ష్వాకుకులంబున శ్రీమంతుఁడగు దశరథ మహారాజుదయించును. ఆతనికి నంగదేశపతితో మైత్రి కుదురును. ఆరాజునకు రోమపాదుఁ డనుకొడుకు పుట్టును. ఆతనికి

శాంత యనుకొమరిత కల్గును. దశరథుఁ డతనికడ కరిగి నేను సంతానహీనుఁడను. కాన సంతానము కలుగునట్లు శాంతా సంయుతుని ఋశ్యశృంగునిం బంపిన నమ్ముని నాయజ్ఞమును నెఱవేర్చును. కావున నాతనిం బంపుమని ప్రార్థించును. ఆరాజు నందుల కంగీకరించి మునిం బంపఁగలఁడు. పిదప దశరథుండు సంతోషమున యజ్ఞము చేయఁగలఁడు. పుత్రకామేష్టి నిర్విఘ్నముగా సాగును. పిదప వంశోద్ధారకులు మహాపరాక్రమసంపన్నులు నగుకొడుకులు నలువురు గలుగుదురు. ఈకథను పూర్వము కృతయుగమున సనత్కుమారుఁడు తెల్పెను. రాజా! పుత్రార్థివి కాన సబలవాహనుఁడవై నీవే పోయి యమ్మునిం బిలుచుకొనిరమ్మని సుమంత్రుఁడు తెలిపెను.

దశరథుఁ డామాటల నాలకించి యందులకు సమ్మతించియుఁ గులగురువగు వసిష్ఠమహామునిని వదలి వేఱొక్కని వరించుట పాడిగాదని, యాసనత్కుమారునివాక్యము వసిష్ఠునకే యెఱిఁగించి యమ్మహాత్ము ననుమతినొంది యుచితమగురీతిఁ జేయవలయునని తలంచి వినయమున నావార్తను గులగురువునకుం దెలిపెను. ఆమహర్షియుఁ దందుల కెంతయు సంతసించి యనుమతినొసంగ నంతఃపురకాంతామణులం దోకొని మంత్రులుం గూడరాఁగా రోమపాదుని గాన నేగెను. వననదీనదములం గాంచుచుం బోయిపోయి యంగరాజ ముఁ జొచ్చి యందు రాజధానియందు నగ్నిహోత్రసంకాశుఁడై బ్రహ్మతేజంబున వెలుంగుచున్న నాఋశ్యశృంగుని దర్శించెను. రోమపాదుఁ డాతనిరాక కానందించి విశేషవిధులం బూజించెను. ఆతని నామునికిం జూపి యీతఁడు నాప్రియమిత్రుఁడు.

ఈశాంతకుం దండ్రి. యని పలుకఁగా నమ్ముని మామను సత్కరించెను. అందు నేడెనిమిదిదినములుండి తనయిష్టముం దెలుప రోమపాదుం డావార్త యల్లునకుం దెలిపి తదనుమతింబొంది ప్రయాణము సాగించెను. శాంతాయుతుండయి మునియు మామంగూడి పోయెను శుభశకునములు గనఁబడియెను. అయోధ్యానగరమంతయు నామునిరాక నెఱింగిన మంత్రులచే నలంకరింపంబడియె. పౌరు లెదుర్కొన నెల్లరు నగరముం బ్రవేశించిరి. శాంతను ముని నంతఃపురమున నునిచి పూజించెను. ఆమహామునిరాకచే నెన్నియో శుభములుగలుగు నని యెల్లరు నమ్మిరి. కొంతకాల మాముని యందే సుఖముండెను.

మహాశయులారా! ఋశ్యశృంగచరిత్ర మతివిచిత్రము. దీనినిజవివినంతన యనేకసంశయములు పొడచూపును ఇంచుక సద్బుద్ధి నుపయోగించిన నవి తొలంగుటయేగాక మహానందముప్పతిల్లును. మునులచరిత్రము లిట్టివికదా యనియుఁ దెలియును. పాపము! ఆమునికుమారుఁడు తండ్రినే సేవించుచు నాయడవియందే నివసించుచు లోకవృత్తాంత మేదో యెఱుంగక యుండెనఁట. ఈవిషయము వినఁగనే కూప కూర్మన్యాయము తప్పక మదికిఁ దోఁచును. కాని యది పొరపాటని విమర్శించినతరాతఁ దెలియనగును. ఇంచుక విమర్శింతము. పురాణాదులం జదువక కేవల తపశ్చర్యయుఁ బితృసేవయు నను వానిమూలమునఁ గాలముం ద్రోయుచుండెను.

“న తేన జన్మప్రభృతి దృష్టే పూర్వం తపస్వినా,
స్త్రీ వా పుమాన్వా యచ్చాన్యత్సర్వం నగరరాష్ట్రజమ్.” ౯

అను రామాయణవాక్యములం బఠించినఁ బై విషయమే స్పష్టమే యని తోఁచును. మఱియు నితరపూరుషులంగాని స్త్రీవార్తనుగాని, జనపదనగరవృత్తాంతముగాని యాతఁ డెఱుంగఁడఁట.

"అనభిజ్ఞశ్చ నారీణాం విషయాణాం సుఖస్య చ,
ఇంద్రియార్థైరభిమతైర్నరచిత్తప్రమాథిభిః,
పురమానాయయిష్యామః క్షిప్రం చాధ్యవసీయతాం." ౪

అను మూలమును బరికింపుఁడు. స్త్రీవిషయముల నెఱుంగఁడు. అనఁగా స్త్రీలవార్తయే యెఱుంగఁడా. చదువు కొనినవాఁడు కాఁడా యను ప్రశ్నము రావచ్చును. "తేన పురాణేతిహాసాదిముఖేనాపి న స్త్రీస్వరూపం జానాతీతి భావః" అని వ్యాఖ్యానమున నున్నది. భగవద్విషయమును మాత్రమే తెలుపు వేదభాగములను దప్ప నితరవిషయముల నాతఁ డెఱుంగఁడని భావము. పై వ్యాఖ్యానభావము చేర్పకయున్న రామాయణము నీరసముగాఁ గనఁబడును. అనేకసంశయముల కాస్పదమిచ్చును. తెనిఁగించువారు దానిం జేర్పకయున్న లాభము లేదు.

క. "నిరపాయ మగునుపాయము, నరసితి మాఋశ్యశృంగుఁ డటవీస్థలిలోఁ
దిరుగుఁ దపస్స్వాధ్యాయన, నిరతుండగుఁజూ పురాణనికరములైనన్.
క. ఇతిహాసంబులనైనన్, మఱి నెఱుఁగఁడు గాన స్త్రీల మాటయెఱుఁగఁడా
గతిశబ్దాదివిషయసం, తతిసౌఖ్యము నెఱుఁగఁడతఁడు తథ్యముసుమ్మీ."

ఆంధ్ర శ్రీమద్రామాయణము.

తర. "జననమందిన దాదిగా నొకసారియేని పురంబులన్
జనపదంబులనైనఁ జూచిన జాడలేదు నెలంతలన్

వినియంనేని నెఱుంగఁడు గ్రసునిష్ఠుఁడొంటఁ దపంబునన్
దనదునాశ్రమభూమి వీడఁడు తండ్రిఁదన్నుపసర్యలన్."

ఆంధ్రవాల్మీకిరామాయణము.

బు మంతు లీ పద్యములం బరికింతురుగాక. మూలరహస్యాములన్నియు నాంధ్రవాల్మీకిరామాయణమునఁ గలవని, పక్షపాతమునఁ బల్కువారి స్తుతుల నవలికిం ద్రోసివైచిన నీలమున నాంధ్రవాల్మీకిరామాయణము మూలా మును బోధింపఁ జాలదనుట స్పష్టము. పురాణేతిహాసములఁ బఠింప లేదని తెనిఁగించిన నుపనిషత్తులందప్ప నన్యగ్రంథముల నవలోకించినవాఁడు కాఁడనియు దానిచే లోకజ్ఞానశూన్యుఁ డనియు స్పష్టమగును. విమర్శకులు రసజ్ఞులు కావలయును గాని స్తుతిపాఠకులు కారాదు. కోవిదులు పరికించి సంతసించినఁ జాలును. ఏకాలముననైన సంతసించినఁ జాలును.

ఋశ్యశృంగముని పుట్టువుందొట్టి పితృసేవచేయుచు వేదాంతములం బఠించి భగవదారాధనముననే నిరతుఁడై యుండెననిసారము. పురాణేతిహాసములం బఠింపనికారణమున లోకమున స్త్రీలసౌందర్య మిట్టిదని వారిచర లిట్టివని యెఱుఁగఁడు. నగరములఁ జనపదములం జూచినవాఁడు కాఁడు. ఐహికజ్ఞానశూన్యుఁ డనియే యిటఁ గలసారము.

"యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే,
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే.
జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః,
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః.
యోగీ యుంజీత సతతమాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః. ౧

ప్రశాంతాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః,
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః." ౧౪. గీత౬అధ్యా.

అను శ్రీకృష్ణవాక్యముల ననుసరించి తండ్రిచే శిక్షితుఁడై యామునికుమారుఁడు ప్రపంచజ్ఞానశూన్యుఁడై పరమేశ్వర విషయకజ్ఞాననిష్ఠుఁడై యున్నవాఁడని మన మెఱుంగవలయును. అట్టివానిని వారకాంత లెట్లుమోసపుచ్చి తెచ్చిరి?అను ప్రశ్నము రావచ్చును. సమాధానము వినుఁడు. దీనిచేతనే కర్మసిద్ధాంతము బలవత్తమ మనియు నెఱుంగఁ దగియుండును.

స్త్రీరూప మతివిచిత్రము. దానిం గాంచి మోసపోవనివా రరుదు. "బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి" అన్న సూక్తి యేనాటికిని వమ్ముకాదు.

"స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్." ౬౦. ౧౮ అధ్యా

అన్న గీతోక్తియు సత్యము కాకపోదు. ఎట్టి జ్ఞానినైనను గర్మము వంచించును. సంసారప్రవృత్తునిగాఁ జేయనెంచిన నాకర్మము స్త్రీరూపమును గనఁబఱచి యాతనిబు నియతిని మార్పునొందించును. ఆకర్మ మేదోకాదు. ప్రాగ్జన్మమునఁ దాఁ జేసికొనినదియే.

"అవశ్యమనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్."

అనుప్రాజ్ఞోక్తియుఁ గలదు కదా?

ఆమునికుమారుఁడు బ్రహ్మచర వ్రతమున నెంతకాలము గడుపఁదగునో యంతకాలము గడచెను. లోకమునఁ దన్మూలమున నెవ రెవరి కుపకారములు కావలయునో యవ్వానిని యాతనిచే నొడఁగూర్పఁ గర్మము సంకల్పించెను. ఆసమయముననే

అంగదేశమున ననావృష్టిబాధయు దుస్సహమయ్యెను. పురోహితుల కీమునియే స్మృతిగోచరుఁ డయ్యెను. ఇంతటి నొక్కపరా యమూకర్మము ప్రోత్సహించెనని మన మెఱుంగవలయును. కావుననే భగవంతుఁడు "గహనా కర్మణో గతిః" అని వక్కాణించెను. కర్మము వదలితిమని ప్రకృతియేమియుఁ జేయఁజాలదనియు వాదించువా రిట్టితావుల మౌన మూనవలసియుండును. నోరెత్తి వీలుండదు "కరిష్యస్యవశోఽపి తత్" అన్న శ్రీకృష్ణునివాక్కు నాక్షేపించువా రుందురా? మూర్ఖ లాక్షేపించినను వారికర్మమే యట్టి యజ్ఞానమున ముంచెనని మనము సంతసింపవలయును.

వారకాంత లంత నవ్వనికిఁబూనిరి. అడవుల కరిగిరి. గంగానదీప్రాంతమున నాముని యుండునడవి యున్నది. రూపయౌవనసంపద్గరిమలగు నాకాంతలందుఁ జేరి విభండకముని శపించుచున్న భయమున సమయమునకు వేచియుండిరి. ఇంతలోఁ గర్మమే వారిని దోడితెచ్చినట్లే మునికుమారునిం బురికొలిపి వారిచెంతకుఁ బోవునట్లు లోనర్చెను. వారలాతనిగాంచి యెవ్వండవని, భయంకరాటవిలో నేలయున్నవాఁడవని ప్రశ్నింపఁ దనవిషయముం దెల్పి వారిం బ్రార్థించి పిలుచుకొనిపోయి యర్చించి కందమూలాదుల నొసంగెను. వారలందుఁ జాలనే పుండనోడి తమకు తీసికొనిపోయిన ఫలముల నొసంగిరి.

"అస్మాకమపి ముఖ్యాని ఫలానీమాని వై ద్విజ,
గృహాణ ప్రతిభద్రం తే భక్షయస్వ చ మా చిరం. ౧౯
తతస్తాస్తం సమాలింగ్య సర్వా హర్షసమన్వితాః,
మోదకాన్ ప్రదదుస్తస్మై భక్ష్యాంశ్చ వివిధాన్ బహూన్." ౨౦

అని మూలము. వేశ్యలిచ్చినఫలములను భక్షించి వారిచ్చిన మోదకములు లోనగుపిండివంటల నాముని భక్షించెను. ఇది పూరా చారసమ్మతమాయని కొందఱు ప్రశ్నింతురు.

"శూద్రవత్స్వచ్ఛ గోపాన్నం వినా గవ్యచతుష్టయం,
తైలాజ్యగుడసంయుక్తం పక్వం వైశ్యాన్న దూష్యతి. ౮౨

లలితోపాఖ్యానము.

ఘృతం క్షీరం తథా తైలం భక్ష్యం స్నేహేన పాచితం,
గత్వా నదీతటే విప్రో భుంజీ యాచ్ఛూద్రభోజనమ్." ౧౩

పరాశరస్మృతి. ౧౧ అధ్యా.

నేయి, పాలు, తైలము, తైలపక ములగు పిండివంటలు శూద్రగృహమునుండి తీసికొనిపోయి నదీతీరమునఁ గూరుచుండి యాపత్సమయమున బ్రహ్మక్షత్రియవైశ్యుల యిండ్లకడ నవి దొరకని యప్పుడు భుజింపవచ్చును. పైశ్లోకమున నింత య ముకలదా యందు లేని.

శ్రుతి. నహాంతానుపానమిత్యుచ్ఛిష్టం వై మే పీతం స్యాదితి హోవా రజస్వే దే తేప్యుచ్ఛిష్టాఇతి, నవా అహాం జీవిష్యామి మానఖాదన్నితిహో వాచ కామోమఉదకపానమితి.

ఏతచ్చ సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనాదిత్యస్మిన్నేవ యాసికసూత్రే సమ్యఙ్మీమాంసితం.

"జీవితాత్యయమాపన్నో యోఽన్నమత్తి యతస్తతః,
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసి. స్మృతి
ఆపద్గతస్సంప్రగృహ్ణాన్ భుంజానో వా యతస్తతః,
న లిప్యేతైనసా విప్రో జ్వలనార్కసమో హి సః." ౮౧

యాజ్ఞవల్క్యస్మృతి. ప్రాయశ్చిత్తకాండము.

యస్త్వధనోఽవసన్నకుటుంబతయా ఆపద్గతోఽపి క్షత్రవృత్తిం వైశ్య వృత్తిం వా ప్రవివిక్షతి సయత స్తతో హీనహీనతరహీనతమేభ్యః ప్రతిగృహ్ణాక్ తదన్నం భుంజానోఽపి వా ఏనసా పాపేన న లిప్యతే. అని విజ్ఞానేశ్వర భట్టారకకృతమితాక్షరావ్యాఖ్య.

అను నీశ్రుతిస్మృతులననుసరించి శ్రీమాధవాచార్యులు పై యర్థమును వ్రాసిరని యెఱుంగవలయు. ఈయర్థము చెప్పనిచో,

"వరం స్వధర్మో విగుణో న పారక్యస్స్వనుష్ఠితః,
పరధర్మేణ జీవన్ హి సద్యః పతతి జాతితః." ౯౭ ౧౦ అధ్యా.

అన్న మనుస్మృతి యసంగతమగును. మఱియు

"సర్వతః ప్రతిగృహ్ణీయాద్బ్రాహ్మణస్త్వనయం గతః,
పవిత్రం దుష్యతీత్యేతద్ధర్మతో నోపపద్యతే. ౧౦౨
జీవితాత్యయమాపన్నో యోఽన్నమత్తి యతస్తతః,
ఆకాశమివ పంకేన న స పాపేన లిప్యతే. ౧౦౪ మను ౧౦ అధ్యా.
ఆరనాళం తథా క్షీరం కాందకం దధిసక్తవః,
స్నేహపక్వం చ తక్రం చ శూద్రస్యాపి న దుష్యతి. చతుర్వింశతిమతము.
మాంసం దధిఘృతం ధాన్యం క్షీరమాజ్యమథౌషధం,
గుడోరసస్తథోదశ్విద్భోజ్యాన్యేతాని నిత్యశః.
అశృతం చారనాళం చ కాందకాస్సక్తవస్తిలాః,
ఫలాని పిణ్యాకమథో గ్రాహ్యామౌషధమేవ చ." ఆంగిరసుఁడు.

ఈస్మృతులంబట్టి పరిశీలింపఁగా నాపత్కాలమునందుఁ దైలక ము శూద్రగృహమునుండి పరిగ్రహించి పోయి నదీతీరమునఁ భుజింపవచ్చునని తేలెడిని. ప్రపంచజ్ఞానశూన్యుఁడగుట నమ్మఁ

వారిని సద తులనుగా భావించెననియు నెఱుంగందగు. ఈయ మును,

"తాని చాస్వాద్య తేజస్వీ ఫలానీతిస్మ మన్యతే,
అనాస్వాదితపూర్వాణి వనే నిత్యనివాసినాః." ౨౧

అను నీమూలము సా కము చేయుచున్నది. వారిచ్చిన భక్ష్యములు ఫలములుగానే భావించెను వనముననే జన్మముండొట్టియుండినవాఁడగుట నట్లుభావించుట సహజమే కదా. నగరవాసులకంటె జానపదులు వివేకమునఁ గొంత గాంచువారనుట సుప్రసిద్ధముగనుండఁగా వనవాసముననే కాలముంగడపు నామునిమాట వేఱుగాఁ జెప్పనేల? పూర యుగములయందుఁ గొంతదనుక మాంసభక్షణము కలదు. రాజగృహములయందు బ్రాహ్మణులు భుజించునాచారము కలదు. ఈముని విషయముననే యింత చర్చింపవలసివచ్చినది. దీనిచే నాఋశ్యశృంగునకు లౌకిక జ్ఞానము శూన్యమేయనియు నాముష్మికజ్ఞానమే కలదనియు రూఢము. దీనిచే నామునికి ఖ్యాతియే కాని దూషణము కానేరదు. అట్టిమహనీయుఁడు కాఁబట్టియే తదాగమనమున ననావృష్టి దోషము తొలంగెను. ఇతరమహర్షుల కట్టిశక్తి కలదా. ఉన్నదే వారినేల పిలువఁబంపలేదు. జితేంద్రియుఁడై స్త్రీవార్త నెఱుంగక యుండుటంబట్టియే యాఋశ్యశృంగుని యాగమనముననే పర్జన్యుఁడు వృష్టిని బ్రసాదించెనని మన మూహింపవలయును.

ఈచరిత్రమునుండి బ్రహ్మచర్యవ్రతనిష్ఠ యతుత్తమమనియు, లోకవార్తావిముఖత ముముక్తికి సహాయమనియు, మనుజసంగతి ఆముష్మికమునకు దూరమనియుఁ దపస్సత్య

దయాశౌచములు ప్రధానములుగాఁ గలవారి మనస్సంకల్పములు ఫలింపకపోవనియు నట్టిమహత్త్వము కోరఁదగినదనియు మనము గ్రహింపందగు. ఇందేదియే నభ్యాసమునయున్న భగవదనుగ్రహము నొందఁజాలుదుమనియే యటఁగలసారము. పూర్వయుగములందు బ్రాహ్మణులకు క్షత్రియ వైశ్య కన్యల వివాహమాడు నాచారము స్మృతిసమ్మతముగఁ గలదని యెఱుంగఁదగు విషయము. మనుస్మృతికాలమునాఁటికి శూద్రకన్యా వివాహము కూడ ద్విజులకుఁ గలదు. కాని

"యదుచ్యతే ద్విజాదీనాం శూద్రాద్దారోపసంగ్రహః,
నైతన్మమ మతం యస్మాత్తత్రాయం జాయతే స్వయమ్." ౫౬

అని యాజ్ఞవల్క్యస్మృతి నిషేధించెను. తదాదిగా నాయాచారము తొలఁగెను. పూర్వకాలము వేశ్యలు నియతవ్రతలై యుండినందుననే దేవాలయములయందు వారికిఁ బ్రవేశము కల్పింపఁబడె ననువిషయము మన మెఱుంగవలయును. వ్యభిచారవృత్తియే ప్రధానమైయున్నఁ బూరు లట్టిసదృవారి కనుగ్రహింతురా? ఈవిషయమునఁ జర్చింపఁదగువిషయము కలదు. కాని గ్రంథవిస్తృతి తి మానితిని

"గమనాయ మతిం చక్రే తంచ నిన్యుస్తదా స్త్రియః." ౭౨

అని మూలము. వారిదేశమునకు రా సమ్మతింపఁగా వా రాతనిం దోడ్కొనిపోయిరని మూలమునఁ గలదు. నౌక నెక్కించి తోడుకొనిపోయిరని వ్రాయుట సమంజసము. లేక యున్న నసంగతమగును.

"గంగాయాం పూర్వస్థాపితాం నావమారోప్య ప్రవాహేణై అంగదేశం నిన్యురితి భారతే."

అని వా ఖ ఈభావమును దెల్పకయున్న నడవులనుండి నడిపిం చుకొనిపోయిరా అను ప్రశ్నమువచ్చు.

"నావపై నెక్కించి పావనగంగను దాటించి చేర్చిరి తమజనపదమునకు"

అను నాంధ్రశ్రీమద్రామాయణము సుసంగతమే యని విమర్శకు లెఱుంగందగు. కువిమర్శకు లాక్షేపించినను గౌరవమే యని సంతసింపందగు.

ముని రాఁగా రోమపాదుఁ డంతఃపురమునకుం దోడుకొనిపోయి పూజించి యథావిధిగా శాంత యనుకొమరితనొసంగి వివాహముచేసెను. విధివిహితమే యగుట నమ్మునియు నంగీకరించెను. గృహస్థులైనగాని యమ్మునివలనఁ గాఁదగు కార్యములు సాగవని యెఱింగినకర్త మాతని నందుల కంగీకరింపఁజేసెను. ప్రకృతింగూడినంగాని భగవంతుఁడు జగన్నిర్మాణాదికార్యముల సాగింపఁజాలనట్లు పత్నీయుక్తుండైనఁగాని మానవుఁడు పరులకు విశేషించి యుపయోగింపఁ డన్న నా యము మన మెఱుంగందగును.

దశరథుఁడు రోమపాదునికడకు రాఁగా నారాజానందించి యతనిందోడ్కొనిపోయి ఋశ్యశృంగున కతనికినతనికిం గలసంబంధమును దెల్పెను. మునియు నాతనిం బూజించెను.

"సఖ్యం సంబంధకం చైవ తదా తం ప్రత్యపూజయత్." ౧౭

కనా పితయుఁ బితృతులుఁడు గావున నాతని గారవించెనని మన మెఱుంగవలయు. ఇట్టు లీచరిత్రము మనకు బ్రహ్మచర్యనియమము మహోపకారకమని, వనవాసము నిర్మలజ్ఞానసాధకమని, జితేంద్రియత ముత్తమోత్తమమని లౌకికజ్ఞానము ప్రధానముకాదనియు దాన నాముష్మికజ్ఞానము లభింపదనియు నిష్క

ల్మషస్వాంతుల కసాధ్యములగు కార్యములు లేవనియు, నట్టివారిం గనినంత దేవతలు భయంపడుదురనియు మన మెఱింగి కృతకృత్యులము కావలయును. ఇఁకఁ దరువాతికథ నాలకింపుఁడు.

అశ్వమేధయాగము.

* ఋశ్యశృంగమహాముని యయోధ్యఁ జేరినతరువాత గొన్నిదినము లూరకే గడచెను. వసంతకాలము ముచ్చటగా వచ్చెను. దేవతాతేజమున విలసిల్లు నామునీంద్రునకు రాజు నమస్కరించి వంశాభివృద్ధికొఱకు సంతానముం బడయుటకై యజ్ఞముచేయ నాతని వరించెను. అమ్ముని యంగీకరించి రాజా! యాగార్హవస్తువుల సమకట్టింపుము. అశ్వమును విధిమంతముగా వదలుము. అనఁగా రాజు సుమంత్రా! విప్రోత్తములను బురోహితుఁడగు వసిష్ఠుని దరగాఁ బిలుచుకొనిరమ్మనఁగా నతఁడట్లే చేసెను. వారిని సత్కరించి మహానుభావులారా! సంతానములేని దుఃఖములఁ గుందు నాకు నశ్వమేధ మొనరించు బుద్ధి పుట్టెను. విధివిహితముగా దాని నొనరింపఁగోరెదెను. ఈ మునిని వరించి నాయభీష్టముం బడయ నెంతును. అనఁగా వసిష్ఠుఁడు లోనగువారు బాగుబాగనిరి సమ్మతిం దెలిపిరి.

అంత ఋశ్యశృంగాదు లారాజుం గాంచి యజ్ఞసంభారములం గూర్చి గుఱ్ఱమును విడువుము. సంతానార్థము హయమేధముచేయ బుద్ధి పుట్టుట న్యాయమే కావున సర్వగుణసంపన్నులగు నలువురుకొడుకులు పుట్టుదురని పలికిరి. రాజు మంత్రుల కావిధముం దెల్పి సరయువునుత్తరతీరమున య

* ఈభాగము బాలకాండమునఁ బండ్రెండవసర్గము మొదలు పదునాల్గవసర్గముదనుకఁ గలభాగమునుండి వ్రాయఁబడునని యెఱుంగవలయు.

శాల నిర్మింపుఁడు. ఈయజ్ఞము విధితప్పక సాగవలయు. దీని యం దేమేని ఛిద్రములు దొరకిన బ్రహ్మరక్షస్సులు యజ్ఞ ధ్వంస మొనరింప వేచియుందురు. కావునఁ గడుజాగరూకతతో మెలంగందగు. ఏమి యపరాధముకలిగినను గర్త నశించును జుఁడీ యని హెచ్చరింప మంత్రులెల్లే యొనరింతుమనిరి. విప్రప్రవరులు ననుమతులై వెడలిరి.

దశరథునాజ్ఞమెయి సంభారములు సమకట్టిరి. మును లెల్ల రాజు నాశయము సమంచితమని కొనియాడుచుఁ దమ తమ కార్యములయం దప్రమత్తులై యుండిరి. యజ్ఞదర్శనము నకై వచ్చినవారలకెల్ల నివసింపఁదగు నిండ్లు కట్టింపుఁడు. ఏ విషయమునను గొఱంతలేక యుండఁ బ్రయత్నము సాగింపుఁడు. వీరు నాగరులని వీరు జానపదులని భేద మూనక యాదరమున నెల్లవారల నుచితరీతిని సత్కరింపందగు. ఏ విధమునఁ గాని యొవ రి నవమానింపరాదు. శిల్పులు లోనగువారిని దగినట్లు గారవింపవలయు. అని యాజ్ఞాపింప మంత్రులెల్లే యొనరింతు మనిరి.

యజ్ఞవిధులఁ జక్క నిరహించు నధికారము వసిష్ఠముని కీఁబడియెను. మునియు సుమంత్రుని రావించి మంత్రివరా! ధర్మమతులగు రాజులనెల్లఁ బిలువఁబంపుము. మన దేశములంగల యన్నిజాతులవారిని బిలువంబంపుము. విశేషించి విద ద రిష్ఠుఁడగు మిథిలానాథుని జనకభూపాలుని నీవే పోయి పిలుచుకొనిరమ్ము. మనరాజునకు మిగుల నతఁడు సంబంధి యని యెఱుంగుము. తొలుదొలుత నా రాజచంద్రునిం బిలుచుకొనిరమ్ము. కాశీరాజుకూడ దశరథునకు మిత్రుఁడు.

కాన నీవే పోయి పిలుచుకొనిరమ్ము. వృద్ధుఁడు ధార్మికుఁడు మామయు నగు కేకయరాజును బుత్త్రయుతముగాఁ బిలుచుకొనిరమ్ము. అంగరాజగు రోమపాదుని గారవించి పిలుచుకొని రమ్ము. తక్కుంగలరాజులకెల్ల దూతలం బంపుము. అని పలుకఁగా నాతఁడట్లే యొనరింతునని పలికి తగువారలం బంపి తాను బోఁదగుతావులకుం బయనమయ్యెను. శిల్పులందఱు రాజాజ్ఞననుసరించి తమరొనరించినకార్యములన్నియు వసిష్ఠునకుఁ దెల్పిరి.

రాజమంత్రులం గాంచి మునిపతి దానముచేయుతఱి* నాదరముతోఁ బ్రవర్తింపందగు. అనాదరముతో నీఁబడిన దానము కర్తను సంహరించును. ఇందులకు సందియములేదని ధర్మోపదేశముచేయ నెల్లరు నారీతిగాఁ బ్రవర్తింతుమనిరి. అంత నానాదేశములనుండి బహువిధరత్నాది సదస్తువులను గానుకలుగాఁ దీసికొని రాజులెల్ల రరుదెంచిరి. సకలసంభారములు సిద్ధముచేయఁబడియె నావిధమంతయు నెఱింగి వసిష్ఠముని రాజుకడ కేగి మహీపాలకా! కొఱంతలేక సర్వపరికరములు సంసిద్ధములయ్యె. కాన నీవిఁక యజ్ఞశాలం బ్రవేశింపుము. యాగశాల మిగుల రమణీయమై మనఃకల్పితమా యన్నట్లు లున్నది. అని పలుకఁగా ఋశ్యశృంగుఁడు నట్లే తెలుప శుభముహూర్తమున రాజు సకళత్త్రుఁడై యాగశాలఁ జేరెను. ఋత్విజులందఱుం జేరిరి. యజ్ఞకర్మముల నొనరింప నారంభించిరి.

---

* అవజ్ఞయా న దాతవ్యం కస్యచి ల్లయాపి వా, అవజ్ఞయా కృతం హన్యాద్దాతారం నాత్ర సంశయః. 30. అని మూలము.

శాల నిర్మింపుఁడు. ఈయజ్ఞము విధితప్పక సాగవలయు. దీని యం దేమేని ఛిద్రములు దొరకిన బ్రహ్మరక్షస్సులు యజ్ఞ ధ్వంస మొనరింప వేచియుందురు. కావునఁ గడుజాగరూకతతో మెలంగందగు. ఏమి యపరాధముకలిగినను గర్త నశించును జుఁడీ యని హెచ్చరింప మంత్రు లట్లే యొనరింతుమనిరి. విప్రప్రవరులు ననుమతులై వెడలిరి.

దశరథునాజ్ఞ మెయి సంభారములు సమకట్టిరి. మును లెల్ల రాజు నాశయము సముంచితమని కొనియాడుచుఁ దమ తమ కార్యములయం దప్రమత్తులై యుండిరి. యజ్ఞదర్శనము నకై వచ్చినవారలకెల్ల నివసింపఁదగు నిండ్లు కట్టింపుఁడు. ఏ విషయమునను గొఱంతలేక యుండఁ బ్రయత్నము సాగింపుఁడు. వీరు నాగరులని వీరు జానపదులని భేద మూనక యాదరమున నెల్లవారల నుచితరీతిని సత్కరింపందగు. ఏ విధమునఁ గాని యొవ రి నవమానింపరాదు. శిల్పులు లోనగువారిని దగి నట్లు గౌరవింపవలయు. అని యాజ్ఞాపింప మంత్రు లట్లే యొన రింతు మనిరి.

యజ్ఞవిధులఁ జక్క నిర హించు నధికారము వసిష్ఠ ముని కీఁబడియెను. మునియు సుమంత్రుని రావించి మంత్రి వరా ! ధర్మమతులగు రాజులనెల్లఁ బిలువఁబంపుము. మన దేశములంగల యన్ని జాతులవారిని బిలువంబంపుము. విశే షించి విద ద రిష్ఠుఁడగు మిథిలానాథుని జనకభూపాలుని నీవే పోయి పిలుచుకొనిరమ్ము. మనరాజునకు మిగుల నతఁడు సంబంధి యని యెఱుంగుము. తొలుదొలుత నా రాజచంద్రునిం బిలుచుకొనిరమ్ము. కాశీరాజుకూడ దశరథునకు మిత్రుఁడు.

రెక్కలు గలిగియుండెను. సామాన్యముగానుండు నాలు ప్రస్తారములకంటె మూఁడింత లెక్కుడై పదునెనిమిది ప్రస్తారములచేఁ దగియుండెను. శాస్త్రవిహితములైన పశు సర్పపక్షుల నాయాయి దేవతల నుద్దేశించి వానికిం గట్టిరి పశ్వాదుల వధిం చుతఱి రాఁగా నశ్వమును గూర్మాదిజలచరములను, గ్రామ్య పశుసంతతిని, శాస్త్రప్రకారముగా వధకర్మమున వినియోగించిరి. మూఁడునూఱులు పశువులు, హయవర్యము యూపస్తంభములకుఁ గట్టఁబడియెను.

అప్పుడు కౌసల్య యాయశ్వమునకుఁ బ్రదక్షిణముగా వచ్చి తానును దక్కుంగలరాజపత్నులంగూడి బంగారుసూదులు మూఁడింటిచే సంతోషముప్పొంగుచుండఁ గత్తివాట్లు వేసెను. ధర్మసిద్ధిని గాంక్షించి యాకౌసల్యాదేవి స్థిరబుద్ధిగలదియై యొకరాత్రియంతయు నాయశ్వముతోఁ గూడి నివసించియుండెను. *అప్పుడు దశరథుఁడు దక్షిణ నీయవలయు నను

మేధే త్రైగుణ్యావిధానాత్. షట్చితయో భవంతీతి శ్రుతేః. త్రిస్తావో౽గ్నిర్భవతీత్యశ్వమేధే విజ్ఞాయత ఇతి సూత్రాచ్చ. అతఏవాష్టాదశాత్మకః అష్టాదశప్రస్తారాత్మకః. నను షట్ప్రస్తారాత్మకస్య చిత్యస్య త్రైగుణ్యావిధానేనైవాష్టాదశప్రస్తారాత్మకత్వం సిద్ధం. కింపునస్తదుపదేశేన. ఉచ్యతే. త్రిగుణ ఇత్యుక్తే పంచదశాత్మకత్వం ప్రతీయతే. తైత్తిరీయకే పంచచితయో భవంతీతి విధానాత్. తదిదం వాజసనేయకపక్షావలంబనం ద్యోతయితుమష్టాదశాత్మకత్వోక్తిః" అనివ్యాఖ్య.

* హోతాధ్వర్యుస్తథోద్గాతా హస్తేన సమయోజయన్, మహిష్యా పరివృత్త్యా చ వావాతాం చ తథాపరాం. 33. అని మూలము. "తథేత్యనుక్తసముచ్చయార్థః. బ్రహ్మా చేత్యర్థః. తే బ్రహ్మాదయశ్చత్వారః ప్రధానర్త్విజః" అని వ్యాఖ్య.

నియమము ననుసరించి హోతకుఁ గౌసల ను, అధ రు నకుఁ బరివృత్తిని (దాసిని) ఉద్గాతకు వావాతను (రాజు వేశ ను.) బ్రహ్మకుఁ బాలాకలిని (రాజునకుఁ బాత్రయొసంగుదానిని) దానముచేసెను. వారును విధి ననుసరించి మాత్రము పతుల వలెఁ బరిగ్రహించిరి. వారికిగాఁ గొంతమూల్యముం గైకొని మరల రాజున కియ్య వలయునన్న విధినే యనుసరించి యప్పుడే యిచ్చివేసిరి.

జితేంద్రియుఁడును బ్రయోగకర్మధురీణుఁడునగు నధ ర్యుఁడు ఆయశ ము నాభిక్రిందనుండు వపయనుపదా ము నెత్తి విధి ననుసరించి పచనముచేసెను. వపాహోమముచేయఁ బడుచుండఁగా రాజు తనపాపములన్నియుఁ దూలఁగా శాస్త్ర మునే నమ్మి దాని పొగ నాఘ్రాణించెను. తక్కిన యాయశాం గముల నన్నింటిని వారు యథావిధిగా హోమముచేసిరి. అశ మేధమునందుఁ బశువులవలనఁ గలుగు హావిర్భాగము ప్రబ్బలి తీఁగలనల్లిన చాఁపలయందు సంస్కరింపఁదగునన్న పద్ధతి ప్రకార ము సంస్కరించిరి. ఆయశ మేధము మూఁడుదినములుసాగెను. చతుష్టోమము ఉ ్య ము. అతిరాత్రము అని యామూఁడు దినములలో నాయది పిలువంబడును. ఆమీఁద ననేకయాగ ములు చేయందగునట్లు విధికలదు కావున నజ్యోతిష్టోమము, ఆయురా గము, అతిరాత్రములు రెండుమాఱులును,అభిజిత్తు, విశ జిత్తు, అప్తోర్యామము, మహాయజ్ఞము ననువానిని గ్రమ ముగా నొనరించిరి.

క్రతువులన్నియు నిట్లు పూర్తికాఁగా మహాదాతయగు నాదశరథమహారాజు శాస్త్రము ననుసరించి హోతకుఁ దూర్పు

దెసఁగల దేశములను, అధ రు నకుఁ బశ్చిమభాగ దేశములను బ్రహ్మకు దక్షిణదేశములను, నుద్గాతకు నుత్తరభాగమునఁ గలదేశములను దానమిచ్చెను. ఇట్టిదానము పూర్వము బ్రహ్మదేవుఁడు తానొనరించిన యశ్వమేధమునందు నీదక్షిణ నొసంగఁదగునని విధించెను. ఆప త్తినే యనుసరించి దశరథుఁడు తత్క్రతుఫలాభివృద్ధికై ఋత్విగ్వరులకు దానమిచ్చెను. నాల్గు దేశములు పరిగ్రహించిన యానలువురు ఋత్విజులును బాప విదూరుఁడై యున్న యామహీపతింగని ప్రభూ! ఈమహీమండలమును బరిపాలింప నర్హుఁడవు నీవే. మావంటివారల కీదేశములతోఁ గలపనియేమి? పరిపాలింప సమర్థులముకాము కదా. మాకాలమంతయు వేదాధ యనాదులతోఁ గడచుచుండును. కావున భూపాలన మన నెట్టిదో యే మెఱుంగము. నీకనఁగా నది సహజము. కావున మాకిచ్చిన యీదేశములకు బదులుగా ధనమిమ్ము. ఈభూదాన మమూల్యము. కావున మూల్య మెంతయీయఁదగునని యనుమానింపకుము. ప్రతినిధిగా నెంత యిచ్చినఁ జాలును. తృప్తినొందుదుము. సువర్ణాదులలో దేని నిచ్చినను దృప్తియే. అనఁగా రాజు ప్రమోదమంది వారికి గోవులు మొదలగువాని నిచ్చి పరితృప్తులనుగా నొనరించెను. వారాధనము లోనగువస్తువులను బంచిపెట్టుఁడని వసిష్ఠునకు ఋశ్యశృంగునకు నధికారమీయ వారు చక్కఁగాఁ బంచి యిచ్చిరి.

పిదప రాజు యజ్ఞమును జూడవచ్చినవారలకెల్ల యథార్హముగా దక్షిణల నిచ్చెను. మిక్కిలి దరిద్రుఁడగు నొక విప్రుఁడు దశరథుని హస్తమునఁ గలకడియమును గోర సంత

షమున దానిం దీసియిచ్చెను. ఎల్లరకు నమస్కరించి వారిదీవ నలు గైకొనియెను. ఆదీవన కొడుకులుగలుగ నీకేవి ప్రతిబంధ కములో యాపాపములనెల్లఁ దొలఁగింపఁజాలును. ఇట్లు లాం దశరథుఁ డశ్వమేధమును జక్కఁగా నెఱవేర్చి ఋశ్యశృంగుని జూచి మహాత్మా! సువ్రతుఁడవు. నావంశము వృద్ధియగుట కే సత్కర్మము చేయఁ దగునో యద్దాని నొనరింపుమని వేఁడెను. అమ్మునియు నందుల కంగీకరించి మహారాజా! కులోద్ధారకులగు కొడుకులు నలువురు నీకుఁ గలుగుదురు. అట్టిలాభము నీకుఁ గలుగ నొకయజ్ఞ మొనరింతును. ఆమాట లా రాజు మనస్సున కెంతయు హర్షమును గలిగింపఁజాలెను. కావున మరల నమ్ముని నాతఁడు ప్రార్థించెను.

మహాశయులారా! ఈకథనుండి యనేకవిషయములు తెలిసికొనఁదగినవి కలవు. అందేవి ముఖ్యములో వాని నించుక విమర్శింతును. ప్రాయశః యజ్ఞాదికర్మము లైహికసుఖప్రద ములు. కావుననే,

"మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః." ౨౮

౨. అధ్యా

అని మనుస్మృతి తెలుపుచున్నది. మహాయజ్ఞము లనఁగా బ్రహ్మ యజ్ఞాదులనియు, యజ్ఞము లనఁగా జ్యోతిష్టోమాదు లనియు నర్థము. బ్రహ్మయజ్ఞములోనవి యైదు నహింసాప్రధాన ములు. కావున మహాయజ్ఞములను ప్రఖ్యాతికిం బాత్రము లయ్యెను. జ్యోతిష్టోమాదులు హింసాప్రధానములు. కావున యజ్ఞములనియే ప్రసిద్ధము లయ్యెను. కాని మహచ్ఛబ్దమును గోల్పోయినవి. దీనింబట్టి ఫలాభిసంధిరహితకర్మము లుత్తమము

లనియును, ఫలమును గోరి చేయుకర్మము లధమములనియుఁ దేలెడిని.

"యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః,
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః. ౧౯
త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః." ౨౦ గీత. ౪ అధ్యా.

అనియు,

'యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః.' ౨౫. అధ్యా.౧౦

అనియు శ్రీకృష్ణపరమాత్మ స్పష్టముగాఁ దెలిపెను. మఱియు,

"త్రైవిద్యామాంసోమపాః పూతపాపా యజ్ఞైరిష్ట్వాస్వర్గతింతి ప్రార్థయంతే,
తేపుణ్యమాసాద్య సురేంద్రలోక మశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్.
తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి,
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా గతాగతం కామకామా లభంతే." ౨౧
గీత ౯ అధ్యా.

అనియు భగవంతుఁడు స్పష్టపఱచెను. కావున యజ్ఞములు కేవల మైహికఫలమును గోరి చేయునవియే కాని వేఱుగావు. కాఁబట్టియే,

"అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ,
న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే." ౨౪ అధ్యా ౯.

అని గీతాశాస్త్రమున శ్రీహరి యొఱిఁగించెను. అనఁగా యజ్ఞముమును ఫలమునుగోరి చేయరాదనియు నట్లు చేయువారు తత్త్వ మెఱుంగరు కావున నన్నెఱుంగఁజాలక యజ్ఞఫలమును జక్కఁగాఁ బొందఁజాలరనియు సారము. బ్రహ్మాయజ్ఞాదు లైదు నుదప్పఁ దక్కుంగలయజ్ఞములు హింసాప్రధానములు కావున

నల్పఫలదములనియుఁ దాత్పర్యము. ఒకపు డైహికఫలములను గోరి చేయఁబాల్పడినను దగినఋత్విక్కులను గూర్చుకొని చేసిననే మేలుగలుగును. లేనిచోఁ గర్తకు హాని సంభవించును.

"విహతస్య చ యజ్ఞస్య సద్యః కర్తా వినశ్యతి"

అని రామాయణమే తెల్పుచున్నది. కావునఁ బ్రయోగవిధుల నెఱింగిన యుత్తమబ్రాహ్మణుల ఋత్విజులనుగా వరించి కర్మము సాగింపవలయును. పంక్తిపావను లగువారిని బురోహితులనుగా వరింపవలయును.

"అపాంక్త్యోపహతా పంక్తిః పాచ్యతే యైర్ద్విజోత్తమైః,
తన్నిబోధత కార్త్స్న్యేన ద్విజాగ్ర్యాన్ పంక్తిపావనాన్. ౧౮౩
అగ్ర్యాస్సర్వేషు వేదేషు సర్వప్రవచనేషు చ,
శ్రోత్రియాన్వయజాశ్చైవ బ్రాహ్మణాః పంక్తిపావనాః. ౧౮౪
త్రిణాచికేతః పంచాగ్నిస్త్రిసుపర్ణష్షడంగవిత్,
బ్రహ్మదేయాత్మసంతానో జ్యేష్ఠసామగ ఏవ చ. ౧౮౫
వేదార్థవిత్ప్రవక్తా చ బ్రహ్మచారీ సహస్రదః,
శతాయుశ్చైవ విజ్ఞేయా బ్రాహ్మణాః పంక్తిపావనాః." ౧౮౬

3. అధ్యా.

అని మనుస్మృతి బోధించుచున్నది. అట్టివారిని గూర్చుకొనియే యజ్ఞముచేయ దశరథుఁ డారంభించెను. మనయింటికిఁ బలుసారులు వచ్చుచుందురనియో ఏకార్యమునకైన సాయపడుదురనియో మోమోటనొందియో యయోగ్యులను బురోహితులనుగాఁ గోరిన నాకర్మము నిరర్థకమగుటయేగాక కర్తకు హానియు సంభవించును. ఈకాలమున నీయాచారమే సాగుచున్నదనుట సర్వజనవిదితమగు విషయము.

దశరథుఁడు మహాజ్ఞానసంపన్నుఁ డగువసిష్ఠమునియున్న ను ఋశ్యశృంగుని వరించెను. ఆముని శక్తి నెఱింగినవాఁడు కావున వసిష్ఠముని యంగీకరించుటయేగాక యతని నాదరించి కలిసియే కర్మములను జేయించెను. ఆకాలమున యోగ్యతను గౌరవించుపద్ధతి యెంతబాగుండెను. ఈకాలమునఁ గొందఱు కొన్నిగృహముల నాశ్రయించి వేఱెవరిని జేరనీయక సర్వకర్మములు తమరే చేయింపఁబూని కర్తకు హానిగల్పించుట మనము చూచుచున్నవారముకదా ? కర్తయు నాబ్రాహ్మణబ్రువుని మాటనే యంగీకరించును. తుదకుఁ దాఁజెడును సర్వులుండరుగాన నేవిషయమున నెవరు పండితులో వారి నావిషయమునఁ జేయుపనికి నియోగింపవలయును.

చేయఁబూనిన దానము బహుమాన పురస్సరముగా శ్రద్ధ నొనరింపవలయుననియు విధిలేక మనస్సులో నవకలిగి చేయుదానము కర్తను బాధచేయుననియు రామాయణము బోధించుచున్నది. దశరథుఁడు మంత్రులు లోనగువారల కీవిషయమునే బోధించి విలాసముకొఱకుగాని ప్రతిగ్రహీత నవమానింపరాదనియు నద్దానఁ గర్తనగు నాకు హాని కలుగుననియు బోధించెను. దీనింబట్టి కర్త తా నొనరించు కార్యమున నెంతజాగరూకుఁడై మెలంగవలయునో తెలియఁదగియుండును. హెచ్చరికలేక యెన్ని దానములుచేసినను దుదకుఁ గర్త ప్రాణములను దీయునని మనమెఱింగి చేయఁదలంచు కొన్నకార్యమున శక్తి ననుసరించి తగినవారిని నియోగించి శ్రద్ధకలిగి యుండవలయును. లేనిచో ధనవ్యయముమాత్రముగాదు వంశనాశనము సంభవించును. ఇక్కాలమున ధర్మ

కార్యము లొనరించువారు వృద్ధికాక నశించుటకుం గలకారణ మిదియేయని చక్కఁగా నెఱుంగవలసిన విషయము.

అన్నదానము

దశరథుని యశ్వమేధమునందు నన్నదానము చక్కఁగా సాగినది. ఎల్లవారు నన్నదానమున సంతృప్తులైరి. తాపసులు దిగంబరులు సన్న్యాసులు వృద్ధులు రోగులు స్త్రీలు బాలురు చక్కఁగాఁ దృప్తినొందిరని రామయణము తెలుపుచున్నది. అనఁగా మనవారని, పరులని, మునులని, సన్న్యాసులని, ఇంక నెన్నియోవిధములగు భేదములులేక సమానముగా నన్నదానము చేయఁబడియెననియు వృద్ధులు వ్యాధిబాధితులుకూడ భుజించిరనుటచే వారివారికిఁదగినట్లు బాధలేకుండ నన్నదానమున నేర్పాటులు చేయఁబడియెననియు దీనివలనఁ దెలిసెడిని. స్త్రీలు బాలురు ననుటచే నియమబద్ధముగా మర్యాదలోపము లేకుండ మంత్రులు తగినపద్ధతులఁ బాటించిరనియు మన మూహింపవలయును. అంతియకాక వేలువేలుతావుల భోజనమున కనుకూలపద్ధతిఁ గల్పింపఁబడియెననియు మన మూహింపవచ్చును. లేకయున్న నెవరువచ్చిన వాని కన్నముపెట్టుచునుండిన శాస్త్రమర్యాద నశించెనని యూహింప నవకాశము కలదు. దిగంబరులు స్త్రీలుకూడ నొక్కచోటనే భుజించిరనుటయుంగూడ నసంగతమగును. కావున నాయాయివర్ణములవారి కాయాచోటుల మర్యాదల ననుసరించి వసతులు కల్పింపఁబడియెనని మన మూహించుట పొరపాటుగాదు. శ్రమణులనఁగా బౌద్ధసన్న్యాసులని యర్థమగును. కాని యాయుగమున నామమే లేదుగావున దిగంబరులనఁగా శుకమహర్షింబోలి లోక

మరా దలం బాటింపని మహాత్ములని య ము. బౌ శ మ్ము రామాయణమునఁ గలదనియు నద్దానిచే బౌ మతము ప్రాచీన మనియుఁ గొందఱు వాదింతురు. ప్రాచీనపురాణాదులలోని బౌ శం మునకు వేదనిందకులనియ మే కాని కపిలవస్తుపురమున జన్మించిన శుద్ధోదనపుత్త్రుఁ డేర్పఱచినమతము కాదని యెఱుంగ వలయు. వేదనిందకులకు బౌద్ధులనియే ప్రతీతి. దాసులు శూద్రులుకూడఁ దృప్తినొందిరనుటచే నారాజునానతిమెయి సాగినప తు లుత్తమో త్తమములని యేర్పడుచున్నది. సర జనసంతృప్తియే మహాఫలదమని మనము తెలిసికొని దీనాంధక బధిరకుబ్జాదులకుంగూడ శ క్త్యనురూపముగా నన్నము నొసంగి తృప్తిచేయవలయు ననునా యమును మనము నేర్చు కొనవలయు. అన్నము పెట్టువిషయమున ముందువెనుకలం గూర్చి పూరా చారములు మంచివికావని కొందఱు వాకొం దురు. వారికి స్మృతులు తెలియవని యొక్కమాటయే సమా ధానము.

"సువాసినీః కుమారీశ్చ రోగిణో గర్భిణీః స్త్రియః,
అతిథిభ్యోఽగ్ర ఏవైతాన్ భోజయేదవిచారయన్." ౧౧౪
"అదత్వా తు య ఏతేభ్యః పూర్వం భుంక్తే విచక్షణః,
సభుంజానో న జానాతి శ్వగృధ్రైర్జగ్ధిమాత్మనః" ౧౧౫ మను 3 అధ్యా

"సువాసినో నవోఢాః యస్స్నుషాః దుహితరశ్చ తాః కుమారీః గర్భిణీశ్చ" అనివ్యాఖ్య.

స్మృతులతాత్పర మిద్దానింబట్టి తెలియఁదగియుండును. పూర పుటాచారములన నిట్టివే. అవాంతర దురాచారములకు బూర్వులు కారకులు కారు.

ఇంక నిమి కుకులజనితులు వేదశాఖలలో దేనికిఁ జేరిన వారు? అనునది యొకప్రశ్నము. కొందఱు ఋగ్వేదమందురు. కొందఱు యజుర్వేదమందురు. మఱికొంద ఱారెండునుం గావు సామవేదమని పలుకుదురు. ఈమూఁడును గావధర్వణ వేదమని మఱికొందఱు వాకొందురు. ఋగ్వేదము మొదటివేద మనియుఁ దక్కినవానికంటె నది యుత్తమమని కొందఱు పట్టు దలంబూని మాటలాడుదురు. పాపము! వారికి వేదస్వరూపమే తెలియదనవచ్చును. ఒక్కదానికంటె మఱొక్కవేదముత్తమ మనుటపాపకారణములలోనొకటి 'ఏకో వేదశ్చతురా స్యాత్' అన్న నియమము వారెఱుంగవలయును. మనుష్యుల కల్పా యుస్సు కావున వేదమంతయుఁ బఠింపజాలరని మహాత్ములు నాలుగుభాగములుగ నొనరించిరి. అంతియకాని హెచ్చు తక్కువ లున్నవని తెల్పుటకుఁగాదు. "తస్య యజురేవ శిరః, ఋక్ దక్షిణః పక్షః, సామోత్తరః పక్షః" అని యుపనిషత్తు బోధించెడిని. ఈవిషయమున శ్రద్ధ గొని వేదముల నిందింప రాదు. దశరథుఁ డేవేదశాఖకుఁ జేరినవాఁడు? అనునది విమ ర్శనార్హము. శ్రౌతకర్మమున నాసేతుశీతాచలము భేదాచారము లుండవు. ఒక్కొక్కవేదశాఖకుం జేరినవారి కొక్కొక్కనియ మము కలదు. దాని ననుసరించి యజ్ఞవేదికలు నిర్మించుపద్ధతి మొదలుకొని యాచారములు నియమింపఁబడినవి. వానింగాంచినఁ దత్కర్త యేవేదశాఖకుఁ జేరినవాఁడో మన మెఱుంగ వచ్చును.

పెక్కండ్రు దశరథునిది ఋగ్వేదమనియే వాదించువారు కలరు. రామాయణమునుబట్టి మన మద్దాని నెఱుంగవలసియుం

డును. అశ్వమేధయాగఘట్టమునందుఁ గలవిషయ మిట్లున్నది. చిత యనఁగా అగ్నిస్థానీయమగు వేదిక. దానిని వేదకల్పసూత్రాదులఁ జక్కఁగా నెఱిఁగినఋత్విక్కులు గరుడాకారముగా నేర్పఱచిరి. బంగారుపక్షములుగలదిగా నది యొప్పెను. పదునెనిమిది ప్రస్తారములుగలదిగా నది యుండెను. కృష్ణయజుర్వేదశాఖీయులకు నైదుచితులే విధింపఁబడినవి. ఇందుఁ బదునెనిమిది చెప్పఁబడినవి. వాజసనేయకపక్షము ననుసరించి చేయఁబడినవని తెలుపుటకే పదునెనిమిది ప్రస్తారములు కలదని చెప్పఁబడినవి. అనఁగా శుక్లయజుర్వేదశాఖ దశరథునిదని దీనిచే నెఱుఁగవలయును. ఋగ్యజుస్సామాథర్వణ వేదములవారు మాశాఖ మాశాఖ యని కలహింపక యూరకయుండవచ్చును. అయోధ్యాప్రాంతములయం దిప్పటికిని శుక్లయజుర్వేదమే ప్రధానముగా నున్నది. ఆదేశీయులెల్లఁ బ్రాయశః వాజసనేయకశాఖావలంబకులే యయియున్నవారు.

ఇక్ష్వాకువంశపురాజులు శుక్లయజుర్వేదశాఖకుం జేరినవారని "త్రిగుణోఽష్టాదశాత్మకః" అన్న రామాయణవాక్యమునఁ దెలియవచ్చుచున్నదని తెలిపినవారు మహానుభావులగువా. ఖ్యాతలే. ఇట్టితావుల నీరహస్యమును దెలిఁగించువారు పరిగ్రహింపకున్న నదేటి తెలుఁగు? రహస్యములు రహస్యములుగానే యుంచఁదగును. వానిని వెలిపుచ్చరాదన్న వాదము నిస్సారమే యని తేలును. తెనుఁగున నమెల్లఁ దెలుపకపోయిన సంస్కృతమే మేలుకదా. వ్యాఖ్యాతలయభిప్రాయము మూలకర్తలది కాకపోవచ్చునన్న వాదము తుచ్ఛము. ఎవ రేయమ్ము తెల్పినను ఈయమ్ము మూలకర్తలది కాకపోవచ్చునుగదా యన్న

నోరుమూసికొని యూరకుండవలసినదేగాని మఱేమియుఁ బలుక నవకాశమే లేదు. రామాయణమున నన్ని మహిమములుగలవని వ్యాఖ్యాతలయనుగ్రహముననే తెలియవచ్చెను. వారిభావముల ననుసరించి యోచించినంతదనుకఁ దెనిఁగింపవలయుఁగాని యూరక యాక్షేపించుట సమంజసముకాదు. మూలానుసారముగా నెవరికెట్లు కావలసిన నట్లు ముచెప్పుకొనుట కనుకూలముగా "నారదం పరిపప్రచ్ఛుండును, వాల్మీకిర్మునిపుంగవుండును, కోన స్మిన్ సాంప్రతుండు" అని వ్రాసిన బాగుండునని కాఁబోలు వారిభావము. ఔరా! ఎంతబాగున్నది. రహస్యములను వెలిపుచ్చినఁ గొంపలుమునుఁగునని భయంపడువారు కొందఱు. వారిని బ్రోత్సహించువారు కొందఱును, వారిని స్తుతించువారు మఱికొందఱునుగాఁగా రామాయణాము మహారహస్యమని లోకు లెఱింగి కృతార్థులగుదురు కాఁబోలును. కవి తెనిఁగించు నపుడు మూలాము ను విస్తరించి యందుఁగలవిశేషాంశములను దనకుఁ జేతనైనయంతదనుకఁ దేటగఁ గవి సమయముల నుల్లంఘింపక తెలుపవలయును. లేకున్న నూరకయుండుటయే యుక్తమము.

సీ. "...కనకపక్షమ్ములఁ గ్రాలి యాఱు
ప్రస్తారములకన్న భావింపఁ ద్రిగుణమై
యష్టాదశాత్మకమై చెలంగె
జననాథుఁ డతఁడు వాజసనేయశాఖకుఁ
జేరియుండుటనట్లు చేయఁబడియె." ఆంధ్రశ్రీమద్రామాయణము.

సీ. "...అదిగరుడాకృతి హైమపక్ష
యుక్తమై త్రిగుణమై యొప్పి యష్టాదశా
త్మకమయి రాజిల్లె... ... ."

ఆంధ్రవాల్మీకిరామాయణము.

రసజ్ఞులిందలిసారస్యమును గ్రహింతురు. పక్షపాతమతులే మన్నను నూరకుండుటయే మంచిది. "కాలోహ్యయం నిరవధిర్విపులా చ పృథ్వీ" అన్ననాయము ప్రసిద్ధమేకదా.

ఇట్టులా దశరథమహారాజు శుక్లయజుర్వేదశాఖావలంబకుఁడు కావున నాశాఖకు విధించినట్లే పదునెనిమిది ప్రస్తారములుకలదిగా వేదికను నిర్మించి యాగమారంభించిరని యెఱుంగవలయు. చిత మనఁగా నగ్ని. ఐననగ్న్యాధారభూతమగు ప్రదేశమనియే యిట గ్రహింపవలయును.

యజ్ఞస్వరూపము

"నియుక్తాస్తత్ర పశవస్తత్తదుద్దిశ్య దైవతమ్,
ఉరగాః పక్షిణశ్చైవ యథాశాస్త్రం ప్రచోదితాః. ౨౮
శామిత్రే తు హయస్తత్ర తథా జలచరాశ్చ యే,
ఋత్విగ్భిస్సర్వమేవైతన్నియుక్తం శాస్త్రతస్తదా. ౨౯
పశూనాం త్రిశతం తత్ర యూపేషు నియతం తదా." ౩౦

అని రామాయణమునఁ గనఁబడియెడిని. దీనింబట్టి క్రతుస్వరూపము నించుక విచారింపఁదగు. వసిష్ఠాదిమహర్షులు విప్రోత్తములు. వారెట్లు హింసింపఁబూనిరను ప్రశ్నము రావచ్చును. ఈయజ్ఞము క్షత్రియోచితము. ఋత్విక్కులు నాకాలమున మాంసభక్షకులు. జాతుచితమాంసము విధింపఁబడియెను. త్రేతాయుగమునందు విప్రులకు మేధ్యపశుమాంసభక్షణము కలదు. కావున యజ్ఞముకూడఁ బశుహింసారూపమైనదియే యని భావింపవలసియున్నది.

"యదన్నం పురుషో భుంక్తే తదన్నం తస్య దేవతాః"

అన్నసామాన విధి ప్రసిద్ధమే. ఏయాహారమే జాతికి వి విహితమో ఆయన్నమే యతని దేవతలకుఁ బ్రీతియని తా

ర్ము. హింసాప్రధానము యజ్ఞస్వరూపమని తేలెడిని. జలచరములుకూడ యజ్ఞార్హములు కొన్ని గలవు. మొత్తముమీఁద మూఁడువందలపశువులు లోనగుప్రాణులు హింసింపఁబడినవి. ఇది హింస యనఁబడునా లేదా అన్నచో హింస కాదనవలయు ననువాదము సాధారణము.

"యజ్ఞార్థం బ్రాహ్మణైర్వధ్యాః ప్రశస్తా మృగపక్షిణః,
భృత్యానాం చైవ వృత్త్యర్థమగస్త్యో హ్యాచరత్పురా. ౨౨
బభూవుర్హి పురోడాశా భక్ష్యాణాం మృగపక్షిణాం,
పురాణేష్వపి యజ్ఞేషు బ్రహ్మక్షత్రసవేషు చ. ౨౩
యజ్ఞాయ జగ్ధిర్మాంసస్యేత్యేష దైవో విధిస్స్మృతః,
అతోఽన్యథా ప్రవృత్తిస్తు రాక్షసో విధిరుచ్యతే. ౩౧
క్రీత్వా స్వయం వాప్యుత్పాద్య పరోపకృతమేవ వా,
దేవాన్ పితౄంశ్చార్చయిత్వా ఖాదన్మాంసం న దుష్యతి. ౩౨
నాద్యాదవిధినా మాంసం విధిజ్ఞోఽనాపది ద్విజః,
జగ్ధ్వా హ్యవిధినా మాంసం ప్రేత్య తైరద్యతేఽవశః. ౩౩
కుర్యాద్ఘృతపశుం సంగే కుర్యాత్పిష్టపశుం తథా,
నత్వేవ తు వృథా హంతుం పశుమిచ్ఛేత్కదాచన. ౩౭
యావంతి పశురోమాణి తావత్కృత్వో హ మారణం,
వృథా పశుఘ్నః ప్రాప్నోతి ప్రేత్య జన్మని జన్మని. ౩౮
యజ్ఞార్థం పశవస్సృష్టాః స్వయమేవ స్వయంభువా,
యజ్ఞస్య భూత్యై సర్వస్య తస్మాద్యజ్ఞేవధోఽవధః. ౩౯
ఓషధ్యః పశవో వృక్షాస్తిర్యంచః పక్షిణస్తథా,
యజ్ఞార్థం నిధనం ప్రాప్తాః ప్రాప్నువంత్యుత్సృతీః పునః. ౪౦
మధుపర్కే చ యజ్ఞే చ పితృదైవతకర్మణి,
అత్రైవ పశవో హింస్యా నాన్యత్రేత్యబ్రవీన్మనుః. ౪౧

ఏష్వర్థేషు పశూన్ హింసన్ వేదతత్త్వార్థవిద్ద్విజః,
ఆత్మానం చ పశుం చైవ గమయత్యుత్తమాం గతిమ్. ౪౨
గృహే గురావరణ్యే వా నివసన్నాత్మవాన్ ద్విజః,
నావేదవిహితాం హింసామాపద్యపి సమాచరేత్. ౪౩
యా వేదవిహితా హింసా నియతాస్మింశ్చరాచరే,
అహింసామేవ తాం విద్యాద్వేదాద్ధర్మో హి నిర్బభౌ. ౪౪
నాకృత్వా ప్రాణినాం హింసాం మాంసముత్పద్యతే క్వచిత్,
న చ ప్రాణివధః స్వర్గ్యస్తస్మాన్మాంసం వివర్జయేత్. ౪౮
న భక్షయతి యో మాంసం విధిం హిత్వా పిశాచవత్,
స లోకే ప్రియతాం యాతి వ్యాధిభిశ్చ న పీడతే. ౫౦
స్వమాంసం పరమాంసేన యోవర్ధయితుమి తి,
అనభ్యర్చ్య పితౄన్ దేవాంస్తతోఽన్యో నాస్త్యపుణ్యకృత్. ౫౨
వర్షేవర్షేఽశ్వమేధేన యో యజేత శతం సమాః,
మాంసాని చ న ఖాదేద్యస్తయోః పుణ్యఫలం సమం. ౫౩
ఫలమూలాశనైర్మేధ్యైర్మున్యన్నానాం చ భోజనైః,
న తత్ఫలమవాప్నోతి యన్మాంసపరివర్జనాత్. ౫౪
న మాంసభక్షణే దోషో న మద్యే న చ మైథునే,
ప్రవృత్తిరేషా భూతానాం నివృత్తిస్తు మహాఫలా." ౫౬

మనుస్మృతి. ౫ అధ్యా.

ఈప్రమాణములంబట్టి యాలోచింపఁగా దేవపితృకారములయందుఁ బశుహింస హింసకాదనియు నాకారములయందు శాస్త్రోక్తపశువులవధించుట పాపకార్యము కాదనియు, మాంసమం దాశచేత వధింపరాదనియు వధకర్మములేక మాంసముదొరకదు. ప్రాణివధము స్వర్గసాధనము కాదనియుఁ గావున మాంసమును మానవలయుననియు ననఁగా దేవపితృ

కార్యములు కానియితర కార్యములందనియుదీనిసారము. మాంసభక్షణము దోషముకాదు కాని మానినచో మహాఫలము గలుగుననియుఁ దేలెడిని. నూఱుసంవత్సరములు ప్రతివత్సరమును దప్పక యశ్వమేధమును జేసిన నెంతపుణ్యమో మాంసాహారమును మానినయెడల నంతపుణ్యము కలుగును. పరిశుద్ధములగు ఫలమూలములను, దృణధాన్యము లోనగుమున్నమును భుజించుచు నుండువాఁడు మాంసమును వదలినవాని పుణ్యము నొందఁజాలఁడు. అనఁగా మాంసాహారమును మానుటయే యత్యుత్తమమని సారము. మాంసాహారము సురాపానము రతి యనునవి భూతప్రవృత్తులు. వాని మానినచో నింత యని నిర్ణయింపరానియంతపుణ్యము లభించునని తాత్పర్యము. దీనింబట్టి పరిశీలింపఁగా దేవపితృకార్యములయందుఁ జేయు పశుహింస పాపకార్యముకాదని కనఁబడును. కాని మనుస్మృతిహృదయము మాంసభక్షణము మానుటయే మహాఫలమని కొందఱిచోఁట దేవపితృకార్యములయందుఁ గాక తక్కిన కార్యములలో మాంసవర్జనము త్తమమని మనుస్మృతి తాత్పర్యమని పలుకుదురు. కాని పాపకార్యప్రవృత్తిని దెలుపు విధులకంటెఁ దన్నివృత్తిని బోధించువిధులే ప్రమాణములనుట పై లెఱింగిన విషయము.

"నాత్మార్థం పాచయేదన్నం నాత్మార్థం పాచయేత్పశూన్,
దేవార్థే బ్రాహ్మణార్థే వా హన్యాన్నైవ్యపశూన్ ద్విజః."

అను పురాణవచనముకూడ మాంసభక్షణసమ్మతవాదుల కనుకూలముగాఁ గనుపట్టెడిని. ఐనను నివృత్తిశాస్త్రమే ప్రమా

ణము. ఏలనఁగా నూఱశ్వమేధములు ప్రతివత్సరము చేసిన నేపుణ్యమో మాంసమును వదలిన నాపుణ్యము కలుగునని మనుస్మృతియందే యుండుటంజేసి యజ్ఞకార్యమునందు మాంసభక్షణము విహితమనుట సామాన్య విధియనియుఁ దన్నిషేధము విశేషవిధియనియు స్పష్టమగుచున్నది. మాంసభక్షణము వలయునేని దేవపితృకార్యములందే చేయుఁడని స్మృతి యనుచున్నది. అనఁగా సర్వకాలము చేయుచున్న దురభ్యాసమును దగ్గించుటకే యీప్రయత్నమని మన మూహింపవలయును. మనుస్మృతియందే యిట్లులుండఁ దక్కినస్మృతులయందింతకంటె నెక్కుడుగా మాంసభక్షణము నిషేధింపఁబడినది.

"తపః పరం కృతయుగే త్రేతాయాం జ్ఞానముచ్యతే,

ద్వాపరే యజ్ఞమేవాహుర్దానమేకం కలౌ యుగే." ౮౬. మను. ౧ అధ్యా

అని మనుస్మృతి బోధించెను. యజ్ఞప్రధానయుగము ద్వాపరమనియే. త్రేతాయుగమున యజ్ఞము చేయరాదని కాదు. ప్రధానము కాదని మనుస్మృతి శాసించుచున్నది. దీనింబట్టి రాను రాను మాంసభక్షణమునకు సంకోచతము నెఱుంగవచ్చును. కలియుగమున నించుకంతయు హింస లేని దానమొక్కటియే ప్రధానమనుటచే హింసాకర్మము కలియుగమునఁ బనికిరాదని యేకదా. అనఁగా యజ్ఞము హింసాకర్మము కావున నది పనికిరాదని తేలెడిని. అన్నియుగములకుఁగాక కలియుగమునకు "దానమేకమ్" అనుటచే దానమొక్కటియే ఫలదమని యేర్పడుచున్నది. దీనిచేతనే యజ్ఞము నిషేధింపఁబడదు. దానమధికఫలదమన్న ననవచ్చునుగాని యజ్ఞము త్యాజ్యమని తేలదు.

"సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,

అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్టకామధుక్." ౧౦

దేవా భావయతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతశ్శ్రేయః పరమవాప్స్యథ. ౧౧
ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః." ౧౨. 3 అధ్యా.

అన్నయీభగవద్గీతావాక్యములు పైభావమును సాధకము చేయుచున్నవి. కాని యీయజ్ఞము హింసాసహితముకాఁగూడదని

"యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః." ౨౫.అధ్యా.౧౦

అన్నగీతోక్తియే స్పష్టముచేయుచున్నది. ద్వాపరాంతముననే హింసాప్రధానయజ్ఞములు నిషేధింపఁబడియెనని యీగీతాశాస్త్రమునుబట్టి మన మూహింపవలయును. ఇంకను బురాణములఁ బరికింతము.

త్రేతాయుగమున మున్నొకసారి దేవేంద్రుఁడు యజ్ఞముచేయ నారంభించెను. దేవతలెల్లరుం గూడిరి. ఆయశ్వమేధము సాగుతఱి మహర్షులరుదెంచిరి. పశువులు వధింపఁబూని యుండిరి. ఋత్విజులు తమకార్యములయందుఁ గడుజాగరూకులై యుండిరి. సామగానము మిన్నుముట్టుచుండెను. పవిత్రపశువులు వధింపఁ గత్తులూనియుండిరి. బ్రాహ్మణులెల్లరు పశువధమునఁ దమకుఁగలసామమును జూపసిముగనుండిరి.

"అధ్వర్యవః ప్రేష కాలే వ్యగ్రితా వై మహర్షయః.
మహర్షయస్తు తాన్ దృష్ట్వా దీనాన్ పశుగణాంస్తదా,
పప్రచ్ఛురింద్రం సంభూయ కోఽయం యజ్ఞవిధిస్తవ. ౧౬
అధర్మో బలవానేష హింసా ధర్మేప్సయా తతః,
తతః పశువధస్త్వేష తవ యజ్ఞే సురోత్తమ. ౧౭

అధర్మో ధర్మఘాతాయ ప్రారబ్ధః పశుహింసయా,
నాయం ధర్మో హ్యధర్మోఽయం న హింసా ధర్మ ఉచ్యతే. ౧౮
ఆగమేన భవాన్ యజ్ఞం కరోతు యది హేచ్ఛతి,
విధిదృష్టేన యజ్ఞేన ధర్మేణావ్యపనేతుసా. ౧౯
యజ్ఞబీజైస్సురశ్రేష్ఠ యేష హింసా న విద్యతే,
త్రివర్షం పరమం కాలముషితైరప్రరోహిభిః. ౨౦
ఏషధర్మో మహాప్రాజ్ఞ విరించివిహితః పురా,
ఏవం విశ్వభుగింద్రస్తు ఋషిభిస్తత్త్వదర్శిభిః. ౨౧
తదా వివాదస్సుమహానింద్రస్యాసీన్మహర్షిభిః,
జంగమస్థావరైః కైర్హి యష్టవ్యమితి చోచ్యతే. ౨౨
తే తు ఖిన్నా వివాదేన తత్త్వముక్త్వా మహర్షయః,
సంధాయ వాక్యమింద్రేణ పప్రచ్ఛుః ఖేచరం వసుం. ౨౩
మహాప్రాజ్ఞ కథం దృష్టస్త్వయా యజ్ఞవిధిర్నృప,
ఔత్తానపాదే ప్రబ్రూహి సంశయం నో నుద ప్రభో. ౨౪
శ్రుత్వా వాక్యం వసుస్తేషా మవిచార్య బలాబలం,
వేదశాస్త్రమనుస్మృత్య యజ్ఞతత్త్వమువాచ హ. ౨౫
యథోపనీతైర్యష్టవ్యమితి హోవాచ పార్థివః,
యష్టవ్యం పశుభిర్మేధ్యైరథ బీజైః ఫలైరపి. ౨౬
హింసాస్వభావో యజ్ఞస్య ఇతి మే దర్శనాగమా,
యథాహ దేవతా మంత్రా హింసాలింగా మహర్షిభిః. ౨౭
దీర్ఘేణ తపసా యుక్తైర్దర్శితాస్తారకాదిభిః,
తత్ప్రామాణ్యాన్మయా చోక్తం తస్మాత్సప్రాత్తుమర్హథ. ౨౮
యది ప్రమాణం తా ౹వ మంత్రవాక్యాని వై ద్విజాః,
తథా ప్రవర్తతాం యజ్ఞో హ్యన్యథా హోఽనృతం వచః. ౨౯
ఏవం కృతోత్తరా వై యుక్తాత్మాన స్తపోధనాః,

అవశ్యభావితం దృష్ట్వా తమధో వాగ్యతాఽభవత్. ౩౦
ఇత్యుక్తమాత్రే నృపతిః ప్రవివేశ రసాతలం,
ఊర్ధ్వచారీ వసుర్భూత్వా రసాతలచరోఽభవత్. ౩౧
వసుధాతలవాసీ తు తేన వాక్యేన సోఽభవత్,
ధర్మాణాం సంశయచ్ఛేత్తా రాజా వసురధో గతః. ౩౨
తస్మాన్న వాచ్యమేకేన బహుజ్ఞేనాపి సంశయే,
బహుద్వారస్య ధర్మస్య సూక్ష్మా దూరతరా గతిః. ౩౩
తస్మాన్న నిశ్చయాద్వక్తుం ధర్మశ్శక్యస్తు కేనచిత్,
దేవానృషీనుపాదాయ స్వాయంభువమృతే మనుం. ౩౪
తస్మాదహింసా ధర్మస్య ద్వారముక్తం మహర్షిభిః,
ఋషికోటిసహస్రాణి స్వతపోభిర్దివం యయుః. ౩౫
తస్మాన్న దానం యజ్ఞం వా ప్రశంసంతి మహర్షయః,
ఉంఛమూలఫలం శాకముదపాత్రం తపోధనాః." ౩౬

బ్రహ్మాండపురాణము ౩౦. అధ్యా. అనుషంగపాదము.

అట్టి మునులువచ్చి దుఃఖమునఁ గన్నీరువదలుచున్న పశువులం గాంచి కరుణ మనంబులఁ దొంగలింప నిదియేటివిధి? హింసాకర్మమాయజ్ఞము? ధర్మమును బాధచేయఁబూనితివా యీపశుహింసమూలమున? ఇది ధర్మముకాదు. ఇంకేమన నధర్మమే. విధివిహితములగు ధాన ములచేత యజ్ఞముచేయుము. వానిమూలమున హింసాదోషము రాకుండవలయును. మూఁడు సంవత్సరములు దాఁచిపెట్టిన ధాన్యమున నంకురోత్పాదనశక్తి నశించును. అవియే యజ్ఞార్హములగును. అంత నింద్రుఁడు మహర్షులతోఁ గలహించెను. వసువు ధర్మాళి నెఱుంగునుగాన నాతని నడిగెను. ఆతఁ డింద్రునిపక్షమున నే తనభావమును దెలిపెను. వేదాభిప్రాయము హింసాకర్మమే యజ్ఞమనిరి. ఆపాపమున

నావసు వధోలోకమునఁ బడియెను. ఎవరుగాని సర జ్ఞులవలె ధర్మనిర్ణయము చేయరాదు అని పురాణశ్లోకసారము.

దీనింబట్టి పరిశీలింపఁగాఁ ద్రేతాయుగమునందే య మునఁ బశువధము దోషమని మహర్షులమతమైనట్లు కనఁబడి యెడు. దశరథునకుఁ బశువధము పాపములేదు. క్షత్రియులకు మాంసభక్షణము విధివిహితమే. క్షత్రియవిహిత మాంసజాతుల యందుఁ గొన్నిమాత్రమే విప్రులకు నాకాలమునందు భక్షణార్హములు. ఇపు డీచర్చ వసిష్ఠాదులెట్లు పశువులను హింసించి రనియే కాని వేఱుగాదు. ఇఁక నీసందర్భమున నీకాలమున యజ్ఞప్రవృత్తి విచారింతము. ఇపుడును యజ్ఞము పశుహింసతోనే సాగుచున్నది. కలియుగమున యజ్ఞప్రవృత్తికి హేతువే కానరాదనువారు కొందఱు గలరు. నిషేధమే కానరాదని కొందఱందురు. "దానమేకం కలౌ యుగే" అను దానిచేతనే నిషేధింపఁబడెనని కొందఱనఁగా మఱికొందఱు కల్పసూత్రములను బఠించి యజ్ఞమునఁ జేయునది హింసయే కాదందురు. మాంసభక్షణము కలియుగమున బ్రాహ్మణులకు నిషేధింపఁబడినది. కావున హింసాప్రధానయజ్ఞము పనికిరాదనుమాట తెలియఁదగదాయన్న దేవతోద్దేశముగాఁ జేయునది హింసకాదన్న వాక్యమునే ప్రమాణముగాఁ జూపుదురు. అటులైనచో శ్రాద్ధములయందేల మాంసము నుపయోగింపరాదు? దైవపిత్రుకార్యములయందుఁ జేయుహింస హింస కాదనికదా యున్నది అని యడుగఁగా వపాహోమము పుణ మన్న వేదమంత్రమును బఠించి య ము చెప్పుదురు. దీనింబట్టి చూడఁగాఁ దమరొనరించుకార్యము మంచిదా కాదా యన్న

చింతయే వారికి లేదనియుఁ దమమాటను జెల్లించుకొనుటయే వారికి ముఖ్యమనియుఁ దేలుచున్నది. ఈవాదములను దూరముగా నెట్టి మనము నిర్ణయించుకొనఁదగినవిషయ మేమనఁగా నీక్రింద వ్రాయఁబూనినదియే.

స్మృతులు శ్రుత్యర్థమును గైకొని దేశకాలముల ననుసరించి ధర్మమును విధించును. శ్రుతివిరోధముగా స్మృతి తెలుపదు. ఏకాలమున వేదమునఁగలభావ మెంతదనుకఁ బరిగ్రహించిన మేలో యనియే మహర్షు లూహించి విధుల నిర్ణయించిరి. పురాణములు భారతేతిహాసము నీలాగే నిర్ణయించినవి. స్మృతిసహాయము లేక వేదమునే యనుసరించిన వ్యవహారమే సాగదు. స్మృతులకంటె వేద ముత్తమోత్తమము కావున మేము స్మృతుల ననుసరింపమని వాదింతురేని వేదము ననుసరించి మేనమామకుమారుఁడు గతించిన నాశౌచ మెన్ని దినము లుండవలయునని యడిగిన నోరుమూయవలసివచ్చును. కావున లోకవ్యవహారము స్మృతిసహాయములేక సాగదు. ఒక్కయుగమున మాంసభక్షణమున కనుజ్ఞయిచ్చి కాలాంతరమున వలదన్ననియమములను స్మృతులే యేర్పఱచును. కాని వేదముకాదు. కావున నీకాలమున నింతమాత్రమే శ్రుత్యము ననుసరించవలయునని స్మృతిపురాణాదులు నిర్ణయించినపుడు మనము దానినే యనుసరింపవలయునుగాని యంతకుముందు వాడుకలోనుండు నాచారములను దెలుపు వేదభాగమును గాని స్మృతులనుగాని మనము ప్రమాణముగాఁ జూపరాదు.

విప్రుఁడు నాల్గుజాతులలో వివాహము చేసికొనవచ్చునని మనుస్మృతి పలుకుచుండఁగా

"యదుచ్యతే ద్విజాదీనాం శూద్రాద్దారోపసంగ్రహః,
నైతన్మమమతం యస్మాత్తత్రాత్మా జాయతే స్వయమ్."

అని యాజ్ఞవల్క్యస్మృతి నిషేధించెను. ఇపుడు మనుస్మృతి ననుసరించి నాల్గుజాతులలో వివాహము చేసికొనవచ్చునందురా? కూడదందురా? యాజ్ఞవల్క్య స్మృతి వచ్చినపిదప నాయాచారము నిషేధింపఁబడినదని మన మూహింపవలయుఁగదా. మనుస్మృతివచనము ప్రమాణముగాఁ జూపరాదు. ప్రాచీనస్మృతి కదాయన్న మాంసభక్షణమునకు మనుస్మృతి యవకాశమిచ్చుచున్నది. కావున బ్రాహ్మణులు విహితమని యేల భక్షింపరాదో తెలియఁజాలకున్నాఁడను. అట్లే మాంసాహారమున కనుజ్ఞగలకాలమునఁ గలవాక్యముల నుదాహరించి యజ్ఞమునఁ బశువధము శాస్త్రసమ్మతమనుట సమంజసముకాదు. కావునఁ గలికాలమునందుఁ బంచమహాయజ్ఞములే చాలును. యజ్ఞముల ఫలము నాశించువారు ఫలమూలాదులతోఁ జేయుట మంచిది. వేదము ప్రమాణముకాదా యని ప్రశ్నముచేయుదురేని, యట్టివారికి మొండిపట్టువలయే ప్రధానముకాని సాధుతాసాధుత ము లక్ష్యము లేదనవలసివచ్చును. శ్రుతిస్మృతులకు విరోధము పొసఁగినచో వేదమే ప్రమాణమన్నవాక్యము నే నెఱుంగకపోలేదు. సత్యమార్గ మిది యని నాకుం దోఁచినదానిని మోమోటమి మాని యిట వ్రాసితిని. సాధుమతు లాలోచించి నిర్ణయించుకొందురుగాక యని వేఁడుచున్నాఁడను. ఇఁక నీవిషయమును వదలి మఱియొకవిషయమును జర్చింతును.

ఋత్విక్షణాలు.

దశరథుఁడు యజ్ఞము పూర్తికాఁగాఁ బ్రధానులగు నలుగురుఋత్విజులకు నాల్గుదెసలనుండు దేశముల నొసంగెను.

అది విధివిహితము. వారెల్ల మహర్షులు. దేశములఁ బరిగ్రహించి రాజా! మేము మునులము. రాజ పాలనమున నసమర్థులము. వేదార్థ యనాదులతోఁ గాలమును బుచ్చువారము. కావున నీవే యీపనికి వలంతివి. మాకేదో దక్షిణ యిచ్చి దీనిం గ్రహింపుమనిరి. వారలమాటలు సత్యములు కావున రాజు వారి కిచ్చువచ్చినంతదక్షిణల నొసంగి మరల దేశములఁ బరిగ్రహించెను. అను నీభాగము నించుక విమర్శింపఁదగియున్నది. ఇందుఁగలవిషయములు కొన్ని పరిహాసభాజనములుగాఁ దోఁచును. కాని విమర్శించినపుడు విశేషాము లందు నిమిడియున్నవని తోఁచును.

"హోతాధ్వర్యు స్తథోద్గా తా హస్తేన సమయోజయన్,
మహిష్యా పరివృత్త్యా చ వావాతాంచ తథాపరామ్." 33

అని రామాయణమునం దున్నది. రాజు హోతకు అధ్వర్యునకు, బ్రహ్మకు, నుద్గాతకు దక్షిణగా రాజపత్నిని, బరివృత్తిని, వావాతను, పాలాకలిని నొసంగఁగా వారు పతులవలెనే వారిని బరిగ్రహించిరని మూలము తెల్పుచున్నది. అశ్వమేధమునం దిట్లు దానముచేయవలయు ననువిధి కలదు. ఆరీతిగా నారాజు సంశయింపక యొసంగెను. హోత రాజమహిషిని భర్తవలెనే పరిగ్రహించెను. దీనింబట్టి యాలోచింపఁగాఁ గర్తయగు దశరథుఁడు హోతయు నిర్మలతమాంతఃకరణులనియు, వేదమును నమ్మి దానియాజ్ఞను శిరసావహించి యందేమాత్రము సంశయములేక నాచరించిన సుత్తమపురుషా ముగల దనువిశ్వాసము కలవారనియుఁ గనబడియెడు. మహారాజు భార్యను హోతకు దానముగ నిచ్చుట యన నెంతటికార్యమో పరిగ్రహించువాఁ

డెంతవిజితేంద్రియుం డనువిశ్వాస మారాజునకుం గలదో యోజించినఁ దోఁపకుండెడు. ఆహోతయు మూలము సుంత పరిగ్రహించి మరల నామె నొసంగవలయునని సూత్రము తెలుపుచున్నది.

"పశ్చాత్ప్రతినిధిద్రవ్యదానేన నివర్త్యేరన్"

తదుక్తప్రకార మాఋత్విజులు దక్షిణాల గ్రహించి వారిని మరల రాజున కొసంగిరి. అనుపూర్వాచారమును బరిశీలింపక యూరకే యాక్షేపింపరాదు. దీనిచే వారికి వేదమునందు విశ్వాసము ఋత్విగ్వతియందు సద్బుద్ధియుఁ గలదనియు వారట్లు ప్రవర్తించినందున నేలాటియనాచారములు కలుగకయుండె ననియు వారిమనస్సులు వేదైకశరణములై యుండెననియు విషయాభిలాష లేశమైనను వారికి లేవనియు మనకుఁ దోఁపక మానవు. ఎంతటిజితేంద్రియులు? ఎంతటి శ్రద్ధాళువులు? ఈఘ మునరామాయణమును దెనిఁగించువారు కడుజాగరూకులై మెలంగవలయు. విపరీతార్థము తోఁపకయుండ వ్రాయవలయును. పూర్వాచారములయందు లోపమున్నట్లు సుంతయుఁ దెలియ నీయరాదు. అట్లులేకయున్న నదేటితెలుఁగు? రాజపత్ని నొసంగ నాహోత పరిగ్రహించెను. అని వ్రాసి యూరకయున్న నసంగ తముగ నుండదా. ప్రతినిధి ద్రవ్యముంగొని మరల నొసంగిరని తెలిపిన నట్టివిపరీతార్థము తోఁపకయుండునుగదా.

సీ. మహిషి వావాతను మఱియుఁ బాలాకలిఁ
        బరివృత్తిని నొసంగె స్వర్ణముగ
    వంత వాజిపమను నగ్నిలో వేల్వ"

అని ఆంధ్రవాల్మీకిరామాయణము

వ. "క్రమంబునఁ బ్రతిగ్రహించి భర్తయుంబోలె హస్తగ్రహణంబుఁ గావించి యద్దశరథునివలనఁ దత్పతెనిధిద్రవ్యంబుఁ గొని క్రమ్మఱ నతని కొసంగిరి."
గోపీనాథరామాయణము.

తే. "నల్వురను హస్తములచేత సాధులవలె
నంత యాజకు లర్థంబు నధిపువలనఁ
గైకొనుచు వారి నిచ్చిరి కడురయమున" ఆంధ్రశ్రీమద్రామాయణము.

ఆంధ్రవాల్మీకిరామాయణమున నీయ ము స్పష్టముగాని నది యసంగతా మును దోఁపఁ జేయుచున్నది. విమర్శకులు పక్షపాతమున నద్దానినే బలే యని మెచ్చుకొన్నను సరసకవిపండితులు రసవిహీనమని యీభాగమును గాంచి యనక మానరు కదా. పై య మును దెలుపకయుంట గొప్పలోపమే యనవలయు. ఇంతకంటె నెక్కుడు వ్రాయరాదు.

రాజ్యములు కరగతములు కాఁగా వానిని దక్షిణయించుకయే నిమ్మని మరల నిచ్చివేసిరి. అన్నవిషయమును బరికింపఁగా నాకాలపుబ్రాహ్మణుల మనోభావములు స్మృతిసమ్మతములుగా నున్నవని స్పష్టమయె డిని

"అద్రోహేణైవ భూతానామల్పద్రోహేణ వా పునః,
యా వృత్తిస్తాం సమాస్థాయ విప్రో జీవేదనాపది. ౨
యాత్రామాత్రప్రసిద్ధ్యర్థం స్వైః కర్మభిరగర్హితైః,
అక్లేశేన శరీరస్య కుర్వంతి ధనసంచయమ్. ౩
ఋతామృతాభ్యాం జీవేత్తు మృతేన ప్రమృతేన వా,
సత్యానృతాభ్యామపి వా న శ్వవృత్త్యా కదాచన. ౪
ఋతముంఛశిలం జ్ఞేయమమృతం స్యాదయాచితం,
మృతం తు యాచితం భైక్షం ప్రమృతం కర్షణం స్మృతం. ౫

సత్యానృతం తు వాణిజ్యం తేన చైవాపి జీవ్యతే,
సేవా శ్వవృత్తిరాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్.
కుసూలధాన్యకోవా స్యాత్కుంభీధాన్యక ఏవ వా,
త్ర్యహైహికోవా పి భవేదశ్వస్తనిక ఏవ వా. ౭
చతుర్ణామపి చైతేషాం ద్విజానాం గృహమేధినాం,
జ్యాయాన్పరః పరో జ్ఞేయో ధర్మతో లోకజిత్తమః.'' ౮
మనుస్మృతి. ౪. అధ్యా.

''కుసూలకుంభీధాన్యో వా త్ర్యాహికోఽశ్వస్తనోఽపి వా,
జీవేద్వాపి శిలోంఛేన శ్రేయానేషాం పరః పరః. ౧౨౮
న స్వాధ్యాయవిరోధ్యర్థమీహేత నయతస్తతః,
న విరుద్ధప్రసంగేన సంతోషీ చ భవేత్సదా. ౧౨౯
రాజ్ఞోఽంతేవాసిశిష్యేభ్యస్సీదన్నిచ్ఛేద్ధనం క్షుధా,
దంభిహైతుకపాషండిబకవృత్తీంశ్చ వర్జయేత్.'' ౧౩౦
యాజ్ఞవల్క్యస్మృతి. ఆచారకాండము.

ఇట్లే యెన్నియోస్మృతులయందుఁ గలవు. ఈస్మృతులన్నియు నాకాలపు టాచారములను సంతృప్తిని బహుకరించుచున్నవి. అట్టివారు కనుకనే రాజచూడామణి భార్యను దానమిచ్చి నిస్సంశయుఁ డయ్యెను. సంతృప్తి యెంతటిసుగుణము. దాన నెంత సుఖము కల్గునో యది యనుభవైకవేద్యముగాని మాటలఁ బలుకరానిదగును. అట్టికాలము మరల వచ్చుఁగాక యని దైవమును బ్రార్థింపవలయును. ఇట్టు లీభాగమునుండి యనేక నీతులను గ్రహింపందగు. గ్రంథవిస్తరభీతిచేఁ గొన్నింటిని దెలుపఁదగు వాని వదలితిని. ఇఁకఁ దరువాతికథను వ్రాయుదును.

దేవతలు శ్రీమహావిష్ణువును బ్రా ంచుట.

* దశరథునిప్రా నానంతర మాఋశ్ శృంగముని ఋ మంతులలో మేటికావున ముహూ ర్తమా త్రము మనస్సున నీరాజునకే కర్మమూలమునఁ బుత్రులు కలుగుదురని ధ్యానించి వేదవేత్త కావునఁ దగినకర్మము నెఱింగి సంతానప్రతిబంధ మును తొలఁగింపఁజాలిన యొకయాగమును గావింతును. దాన నీకు సంతతి కలుగును. అది యథర శిరోమంత్రములచే నొన ర్పంపదగినది. అని పలికి యగ్నియందు హోమముచేయ నారం భించెను. తగినయాజకుఁడు వీర వంతము లగు వేదమంత్రములు కూడినపు డాకర్మము సఫలముగాక మానదు. యాజకుఁడు తగినవాఁడనఁగాఁ దపోవ్రతనిష్ఠుఁడు కాకపోయినయెడల నాక ర్మము నిష లమగును. కావునఁ గ ర్త తగినసభ ల సంపాదించు కొనవలయును.

"శ్రుతాధ్యయనసంపన్నా ధర్మజ్ఞాస్సత్యవాదినః,
రాజ్ఞా సభాసదః కార్యా రిపౌ మిత్రే చ యే సమాః." ౨

యాజ్ఞవల్క్యస్మృతి. వ్యవహార కాండము.

ఈమొదలగుస్మృతివచనములు పైయ మును స్పష్టముచేయు చున్నవి. కావున ఋశ్ శృంగముని యజ్ఞముచేయ నారంభిం చెను. పుత్రోత్ప యగును కావున నిదియే సమయమని దేవ తలు త రపడవలసివచ్చెను.

అంతట దేవగంధర సిద్ధులు బ్రహ్మాదు మహర్షులు నాయాగమునఁ దమతమహవిర్భాగములఁ గై కొన నొక్కటిగా వచ్చుఁగూడిరి. వా రితరులకుఁ గనఁబడరు. అ ుఱి దేవతలు

* ఈభాగము బాలకాండము పదునైదవసర్గమునుండి గ్రహింపఁబడినది.

బ్రహ్మదేవునితో నిట్లు పల్కిరి. సృష్టికర్తయగుటంగార్య భార మాతం డెఱుంగును. మహానుభావా! నీవరములమహత్త్వమునం గ్రొవి రావణాసురుండు ప్రతిహతముగాని పరాక్రమమున మమ్ము బాధించుచున్నవాండు. వానిని శిక్షింప మేము శక్తులముగాక బాధలంగుడుచుచున్నవారము. పూర్వము నీవాతనియందు దయగలిగి మాచే నెవరిచేతను జావు కలుగక యుండ వరమిచ్చితివి. నీవరమును సమ్మానించుచు వానిబాధల ననుభవించుచున్నవారము. వానిబాధల నిన్నియని వివరింపం జాలము. ఇంద్రపదవినే యపహరింపంజూచుచున్నాండు. సూర్యచంద్రులాతనికి భయపడుదురన నింక నితరులమాట యేటికి? వానిబాధ ముల్లోకములకు దుర్భరముగా నున్నది.. కావున వానిని బొడవడంచు నుపాయము నీవే యాలోచింపవలయు నని ప్రార్థించిరి.

బ్రహ్మయు వారిమాటల విని యందుంగలసత్యము నెఱింగి యోజించి దురాత్ముండగు రావణుం జంపుట కొకయుపాయము స్ఫురించెను. గంధర్వులు యక్షులు దేవదానవరాక్షసాదులు నన్నుం జంపందగుశక్తులు కాకయుండ వరమిమ్మని వాండు నన్నడిగెను. అట్లే యగునంటిని. కాని వరమడుగు కాలమున మానవులవలనం జావులేకుండ నడిగినం దన కవమతి యని కాంబోలు మానవులపై రెత్తండయ్యెను. కాన వాని జంప మానవుండే సమర్థుండుగాని వేఱొకండు లేండు. ఆమాటల కాయమర్త్యులు కరము హర్షించిరి.

దేవతలు రావణసంహారము నపేక్షించుట యెఱింగి సర్వ వ్యాపకుండు గావున మహాద్భుతతేజస్సు వెలయ శంఖచక్ర

గదాపద్మముల ధరించి భూభారహరణమును జేయఁబూనినవాఁడు కావున నందుల కదియే సమయమగుట నారాయణమూర్తి యచ్చటికి విజయంచేసెను. అందుఁగల బ్రహ్మదేవుని గలిసి ప్రయత్నమున నుండఁగా దేవత లరుదెంచి నమస్కరించి విష్ణుమూర్తిని బెక్కుభంగుల నుతించి యిట్లు వేఁడిరి. మహానుభావా! లోకహితముచేయ నెప్పుడును సిద్ధముగా నుండువాఁడవు. అట్టి నిన్నుఁ దత్కార్యమున కిపుడు ప్రోత్సహించుచున్నారము. ఆలకింపుఁడు. అయోధ్యా పతి దశరథుఁడు ధర్మజ్ఞుఁడు. మహాదాత. మహర్షివలెఁ దేజశ్శాలి. ఆతనిభార్యలు మూవురు గలరు. *హ్రీ శ్రీకీర్తులతో పాటియగువారు కావున నీరూపమును నాల్గుభాగములుగ నొనరించుకొని నలువురుకొడుకులుగా వారికడుపులఁబుట్టుము. మహాత్మా! నీవు మానవరూపమెత్తి వీర్య బలోద్రిక్తుఁడగు లోకకంటకుని దేవతావధ్యుని రణరంగమునఁ బొలియింపుము. వాఁడు మమ్మెల్లఁ బీడించుచున్నవాఁడు. నందనవనమునఁ గ్రీడించు గంధర్వ దంపతులను మహర్షులను దేవతాకాంతలం బలుబాములఁ బెట్టుచున్న వాఁడుకనుక వెనుకముందు లాలోచింపక వానిం జంపందగును. మహాత్మా! నిన్ను శరణుచొచ్చితిమి. మాకెల్ల నీవుకదా పరమగతివి. జనార్దనుఁడవుకాదా. కావున మమ్ము రక్షింప దుర్జనుల శిక్షింప భూలోకమున నవతరింప నంగీకరింపుమని ప్రార్థించిరి.

శ్రీవిష్ణుమూర్తి వారినెల్లరం గని దేవతలారా! ఇఁక భయ ముడుగుఁడు. మీకు మేలు గలుగును. క్రూరుఁడు దురా

* తస్య భార్యాసు తిసృషు హ్రీశ్రీకీర్త్యుపమాసు చ. అని మూలము. హ్రీశ్రీకీర్తయో దక్షకన్యాః. అని వ్యాఖ్య.

త్ముఁడు సాధుభయంకరుఁడు నగు రావణుని సపుత్త్రమిత్త్రబాంధవ జ్ఞాతిమంత్త్రి ప్రకృతిగణుని వధించి మర్త్యలోకమునఁ బదునా కండువేలయేండ్లుండును. పృథివిని బాలింతును. మహాత్ముఁడగు నావిష్ణు విట్లుపలికి మానవలోకము దనజన్మమునకుఁ దగినదని తలంచెను. తనను నాలుఁగుభాగములుఁగ విభజించుకొని దశరథు నకుఁ బుత్త్రత మునొంద సమ్మతించెను. ఆవాగ్దానమున కానం దించి యందుండువారెల్ల నావిష్ణుమూర్తిని వినుతించిరి. ఆదాన వుని పరాక్రమమును వానివలన బాధల నెవ రెవరు గుడుచు చున్నవారో వారిని దెలిపి వానిం బోడవడంగించి మాకష్ట ములందీర్చి యథాపూర్వముగా నీలోకమును జేరుము అని ప్రా ంచిరి.

మహామతులారా! ఈభాగమునఁ గొన్ని విశేషములు గలవు. వాని నాలకింపుఁడు. ఋశ్యశృంగమహాముని తనవాగ్దా నమును నిర్వహింపంబూని ధ్యానించెను. అనఁగా మనస్సు నేకాగ్రముగఁజేసి యేవిధిగా నీకార్యము నిర్వహించిన ఫల వంతమగునని యోజించెనని భావము

"తత్త్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే." ౧౨. గీత ౬ అధ్యా.

అన్న భగవద్వాక్యమే యిటఁ బ్రమాణము. అనఁగాఁ దనమది నుపాస్యదేవతయందుఁ జేర్చెననియే దీనిసారము.

"ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషమ్." ౨౭. గీత ౬ అధ్యా.

అనుపద్ధతి ననుసరించి మనశ్శాంతము కలిగినఁగాని సుఖము నొందఁడనఁగా నిశ్చింతుఁడు కాఁడని భావము. ఇట్టులు క్షణ మాత్త్ర మాలోచించి సిద్ధతపస్కుఁడు గావున నారాజు కర్త

మీ సంతానవిషయమున విముఖముగా నున్నందున దానిని సమ్ముఖముగా నొనరింపఁదగుప తి తోఁపఁగా నిఁక నీకు సంతానము కలుగును. అని మాటయిచ్చి తదుపయు_్తమగు నొక హోమము చేయఁబూనెనని య ము. దీనికే ఆకర్షణప్రయోగ మందురు. అ ష్టదేవత నాకర్షించుబీజములు సంపుటీకరణములుగా నొనరించి ధ్యా నించెను. మంత్రమునఁగల బీజముల కొక్కొక్క దేవత యుండును. వానినిగూర్చుటలో నవియన్నియు మిగుల వీర్య వంతములై తమయధిష్ఠానదేవత నాకర్షించును. అనఁగా భ క్తునిధ్యా నము మంత్రదేవత కిచ్చోటఁ దనభ క్తుఁ డున్న వాఁడని తెలిసికొనునట్లు చేయును. ఉపాసకుఁడు దృఢభ క్తుఁడు కానిచోఁ జిరకాలమునకుఁగాని యా తపస్సు సి ంపదు. అనఁగా నా దేవతకుఁ దెలియఁ జేయఁజాలదు. భ_ దృఢతం గాంచునేని శీఘ్రంబ యా దేవత వీనిని స్మరించునట్లుచేయును. ఈకార్య మే ధ్యానమునకు ఫలము. ఈధ్యానము మనస్సు స్థితినిబట్టి యుండును. యోగము నభ్యసించి చంచలతంబాసియుండు మనస్సుగలవానిధ్యా నము శీఘ్రమే ఫలమొసంగును. అనఁగా నాయ ష్టదేవత కీవా_ర్త నెఱింగించును.

"యత్ర యత్ర రఘునాథకీర్తనం తత్ర తత్ర కృతమ స్తకాంజలిం,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్."

అనఁగా న మేమి. దృఢభ_క్తిగలిగి రామరూపునిగా భగవంతుని ధ్యానించినఁ దద్భ_్తికి మెచ్చి సపరివారుఁడై యారామరూపమునఁ బరమేశ రుఁ డందుండుననికదా సారము. ఈయాకర్షణ ప్రయోగమే తపస్సని ప్రాయశః వ్యవహరింపఁబడుచున్నది. భగవంతుఁడు భ క్తులకుఁ బ్రత్యక్షమయ్యెననఁగా న మేమి?

వపనితోఁపమి వచ్చినాఁడనియా! కాదు. మంత్రబీజాకృష్టుఁడై భక్తునివాంఛలం దీర్ప నరుదెంచెననికదా సారము. హోమము చేయువేల యనఁగా నాదేవతకుఁ బ్రీతికరములగు వస్తువుల నగ్నిముఖమున సమర్పించుట యని భావము. దాన సంప్రీతుఁడై శ్రీనారాయణమూర్తి యట కేతెంచెనని ప్రకృత కథావిష యము. అంతియకాని హవిర్భాగములు దేవత లెట్లు తీసి కొందురో చూచిపోవుదమని కాని నాకు నించుక దొరకు నేమోయని యాశపడికాని కాదు.

మునిధ్యానశక్తి యాకర్షింపఁగా ననఁగా శ్రీమన్నారాయణరూపమున నాముని మనస్సు నేకాగ్రము చేసి తనపై నిలుపఁగా నాతనియెడం బ్రసన్నుఁడై యచ్చట కరుదెంచెననియే యిటఁగలసారము. అట్లుగాకయున్న నాయజ్ఞస్థలమునకు వచ్చుట కవకాశమే లేదు. దేవత లంతకుఁ బూర్వము ప్రాపింపలేదు. భూభారము హరింపఁ దనకుఁదానే యరుదెంచె నందురేని ఆచోటికి రానక్కఱలేదు. మునికిం బ్రత్యక్షమయ్యెనని భావము. అందఱేల చూడఁజాలకపోయిరన్న ప్రశ్నము చేయువారున్నచో వారికి యుక్తాయుక్తపరిజ్ఞానము లేదను టయే సమాధానము. భక్తునకుం బ్రత్యక్షము కాఁగా నెల్లరుం జూచి మాటలాడిరని యెందును లేదు. ఆరూప మాతని కొక్క నికే కనఁబడెను. దేవత లట్లే యదృశ్యులై యున్నవారు గావునఁ దలఁచుగా నామహాత్ముని దర్శించువారు గావున బ్రహ్మ యనుగ్రహమును ముందు పొంది ప్రాపింపఁజాలిరి.

దేవతలు రావణుబాధలం దెల్పుకొనిరి. అందు ముఖ్యముగా

"ఋషయశ్చ తతస్తేన గంధర్వాప్సరసస్తథా,
క్రీడంతో నందనవనే క్రూరేణ కిల హింసితాః." ౨౨
అని విన్నవించిరి. ఎప్పుడుగాని స్త్రీలకు బాధ కలిగించినఁగాని భగవంతునకుంగూడ నాగ్రహము కలుగదు. ఏలయనఁగా విహరించుదంపతుల హింసించుట మహాధర్మము. అద్దానిం గాంచిన మానవులును దెగింతురు. భగవంతుఁ డధర్మవిచ్ఛేదకుఁడు. కావున నిఁక నాదేవున కాగ్రహము కలుగదా. ఇందొక్క రహస్య మున్నదని యూహింపవచ్చును. రావణుని దుశ్చేష్టితము లనేకము లున్నను స్త్రీలను జెఱఁబెట్టెననుట యొకటియు దంపతుల హింసించెనను టొకటియు భగవంతుని కాగ్రహమును గల్గింపఁ బ్రధానములు. సంసారమూలము స్త్రీలవలననే నిలిచియున్నది. అనఁగా సంసారవృక్షమునకు మూలములు స్త్రీలని యూహింపవలయును. మూలమున కించుక కీడుకలిగినచో నావృక్షమెల్ల నశించును. అట్టి స్త్రీలకు నపకారము కల్గించిన వారివృత్తి చెడును. వృత్తి నశింపఁగా నాకులమెల్ల దురవస్థకిం బాలగును. దాన ధర్మము నశించును. సదాచారములు నిర్మూలములగును. అంతటి మహాపాపకారము నకు భగవంతుఁ డోరఁగలఁడా. కావుననే దేవత లావాక్యమునే తెల్పిరి దాన భగవంతుఁ డింక నవతరింపక యాలసింపరాదని తలంచెను.

"అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః,
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః. ౪౧
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః. ౪౨
అన్న యర్జునుని ప్రశ్నము పై యర్థమునే తెలుపుచున్నది. ఇవి

భగవదా క్షములా యన్న నిందుఁగల యాక్షేపముల నంగీ కరించెను. కావుననే శ్రీకృష్ణుఁడు నీప్రశ్నము మంచిదికాదని యాక్షేపింపకుండుటయే యంగీకరించిన ట్లూహింపవలయును.

"అపత్యం ధర్మకార్యాణి శుశ్రూషారతిరుత్తమా,
దారాధీనస్తథాస్వర్గః పితౄణా మాత్మనశ్చహ." ౨౮
మను ౯ అధ్యా.

ఈస్మృతివాక మే స్త్రీమూలము ధర్మమని తేటపఱచుచున్నది. కావుననే

"నారీషు నిత్యం శుచిభూషితాసు పతివ్రతాసు ప్రియవాదినీషు
అముక్తహస్తాసు ప్రజాన్వితాసు సుగుప్తభాండాసు బలిప్రియాసు,
సుశ్లిష్టవేశ్మాసు జితేంద్రియాసు కలివ్యపేతాసు విలోలుపాసు
ధర్మావ్యపేతాసు దయాన్వితాసు స్థితా సదాహం జగతాం విధాత్రి.

అని మహాభారతమునఁ బృథీ లక్ష్మీసంవాదమునందు శ్రీవిష్ణు వాక్యము కనఁబడియెడు. సదాచారసంపత్తి లోనగుసద్గుణములు కలవారలగు ్రలయందు నేను నివసింతునని భగవంతుఁడు చెప్పెను. అట్టి కులకాంతల కపకారముచేయుట మహాపాపకార్యమేయగు.

ఏకాలమునందును గులధర్మములెల్ల గృహిణ్యాధీనములై యుండును. అట్టి కులకాంత లపవిత్రలగుదురేని కులమెల్ల నపవిత్రమగును. కావున నే స్త్రీరక్షణము ప్రధానమని స్మృతులు బోధించుచున్నవి.

"ఇమం హి సర్వవర్ణానాం పశ్యంతో ధర్మముత్తమం,
యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి. ౬
స్వాం ప్రసూతిం చరిత్రం చ కులమాత్మాన మేవ చ,

స్వం చ ధర్మం ప్రయత్నేన జాయాం రక్షన్ హి రక్షతి. ౬

అర్థస్య సంగ్రహే చైనాం వ్యయే చైవ నియోజయేత్,

శౌచే ధర్మేఽన్నపంక్త్యాం చ పారిణార్హ్యస్య వేక్షణే." ౧౧. శ్లో ౯ అ.

(శయ్యాసనాదిగృహోపకరణములు పారిణార్హ్యము లనఁబడును.) అని మనుస్మృతి తెల్పుచున్నది. సరాధికారముల నొసంగి వారిశీలమును గాపాడుఁడని స్మృతులు ఘోషించుచున్నవి. కావున సర ధర్మములు స్త్రీసత్ప్రవర్తనాయత్తములు. సరా ధర్మములు స్త్రీదుష్ప్రవర్తనాయత్తములు. కావున భగవంతు నితో నట్టి స్త్రీలమర్యాద పాడొనరించెనని దేవతలు విన్న వించిరని యెఱుఁగవలయును.

దేవతలప్రార్థనము నంగీకరించి భగవంతుఁడు మానవ రూపమును దాల్తునని వాగ్దానముచేసెను. అంతియకాక క్రూరుఁడు దుర్మతియు దేవర్షిభయంకరుఁడు నగురావణుని జంపి పదునొకండువేలయేండ్లు భూలోకమున నుందుననియు మాటయిచ్చెను.

"దశవర్షసహస్రాణి దశవర్షశతాని చ,

వత్స్యామి మానుషేలోకే పాలయన్ పృథివీమిమాం." ౨౮

అని మూలము. ఈవాగ్దానము ప్రార్థనాంతర్యాతము కాదు. తానై చేసినది. ఏల?

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే."

అన్నశపథమును సార్థకముచేయుటకే యని సమాధానము. ఇందుగల మొదటిరెండుకారణములకు నిన్నివేలయేండ్లుండ నక్కఱలేదు. ధర్మసంస్థాపనమునకే యింతకాలము పృథివియం

దుండవలయును. ఈవిషయమున నాలుగుమాటలు వ్రాయవలసియున్నది. మాన వలనుపడదు. కాన వ్రాసెదను.

త్రేతాయుగాంతమున ధర్మములు తాఱుమాఱయ్యెను. వేదశాస్త్రపఠనముననే కాలము గడపుచుండిరి. మీఁదు మిక్కిలి రాక్షసులబాధ లెక్కుడయ్యెను. కావున నధర్మము విషయములయందు వృద్ధియయ్యెను. రాక్షసులు పరపత్నుల నెత్తుకొనిపోవుట యాచారమయ్యెను. కొందఱుస్త్రీలు సేచ్ఛగాఁ దిరుగుచుఁ బురుషులఁ గామించుచుండిరి. పురుషు లందుల కంగీకరింపక యున్న వారిని దమవారిమూలమున వధింపఁ బ్రయత్నించుచుండిరి. కులకాంతలమర్యాద నిలుచుట కష్టమయ్యెను. స్త్రీలే యాచారము రూపుమాపుటకును, అభివృద్ధి చేయుటకును మూలమని యెఱుఁగఁదగినవిషయము. ఆ స్త్రీలకడ సత్ప్రవర్తన మడుగంటెను. కులకాంతలు బయటఁ దిరుగ నోడుచుండిరి. మనుష్యభక్షకు లడవులనుండి మునులను దత్కుమారులను హింసించుచుండిరి. మహాతపస్సంపన్నులొక్కకొందఱే యడవుల నుండఁగలిగిరి. కొందఱు రక్కసుల కంటఁబడక యెందో దాఁగియుండిరి. ఇట్టి యిక్కట్టులందు సదాచారము నిలువ నవకాశముకలదాయన్న లేదనవలసినదే కదా. ఇట్లు తాఱుమాఱగుచున్న సదాచారమును శ్రీరామావతారమున భగవంతుఁడు నిలుపవలయునుగదా.

లోకమున విధుల నుపదేశింపవచ్చును. ఉపదేశింపక ప్రవర్తనమునఁ గనఁబఱచి లోకులను వాని ననుసరించునట్లు చేయుట మిక్కిలి కష్టము. నశించుచున్న సదాచారమును స్వప్రవర్తనరూపమున నిలుపుటకే రామావతారమున నన్ని

యేండ్లు భూతలమున నివసింతునని వాగ్దానము చేసెను. పదునొకండుసంఖ్య లో విశేషార్థము గలదు. అది శివప్రియమైనది. శివుఁడు మృత్యుంజయుఁడు అధర్మరూపరాక్షసాకారమును ధ్వంసము చేయవలయునన్న భగవంతుఁడు మృత్యుంజయరూపమును దాల్చెను. కరుణానిధియగు భగవంతుఁ డీయధర్మధ్వంసమున నాగ్రహ మూనవలసెను. ఏకాదశసంఖ్య యేవిషయమునఁ జూచినను లయకర్తను చెలుపుచున్నది. పదునొకండు వేల యేండ్లు దీక్షఁబూనినఁగాని యకార్యము నెఱవేఱదయెను. ఈకారణముననే పదునొకండు వేలయేండ్లుండునని హరి వాగ్దానము చేసెను.

శంకరుఁడు రాముని ధ్యానించును. రాముఁడు శివుని ధ్యానించును. ఈయిరువురు నొక్కయంశముగలవారలే. కావుననే శ్రీరాముఁడు పదునొకండు వేలవత్సరములు కర్మభూమియగు భూలోకముననుండి శివు నుపాసించి లోకమునఁ గల దుష్టులసంహరించి శిష్టులం బరిపాలించి యనాచారముల రూపుమాపి సదాచారముల నెలకొల్పి సద్ధామమునకు వేంచేసెనని యే యిందుఁగలసారము. కొంద ఱిద్దానికంగీకరింపరని నేనెఱుంగుదును. రామతారకమంత్రోపాసకుఁడు శంకరుఁడన్న వారికిఁ బరమానందము. శివతారకమంత్రోపాసకుఁడు రాముఁడన్న వారికిఁ దలనొప్పి కలుగును. ఏలయన వారిమనమున శివకేశవులొక్కభగవందశమునఁ బుట్టినవారు కాదనియు విష్ణువందఱికంటె నుత్కృష్టుఁడనియు నొకభావము నాటుకొన్నది. కావున వారల కీమాట యసహ్యమే. శివుఁడు రాము నుపాసించెనని రామాయణమునఁ గానరాదు. ఇతరపురాణములయందే యది

కలదు, కొన్ని తామసపురాణము లని యందురు. అట్టి తామస పురాణములయందుఁ గలదాని నమ్ము టేలాగో తెలియరాదు. శివుఁడు రామభక్తుఁ డన్నమాట నాతామసపురాణములనుండి పరిగ్రహించినపుడు రాముఁడు శంకరలింగప్రతిష్ఠ నొనరించి పాపములు పోఁగొట్టుకొనె నన్నకథ యేల యంగీకరింపరాదో తెలియరాకున్నది. రామాయణమును మాత్ర మనుసరించిన నీ రెండును గానరావుకదా. ఏది యెట్లులున్నను వారిరువురును భగవదంశసంభూతులే యనుట సిద్ధాంతము. ఈవిషయ మాయాయితావులఁ దెలుపుదును.

ఏకాదశితిథి యుపవాసదినము. ఏల? ఆపక్షమునఁ దాను జేసిన జ్ఞానాజ్ఞానకృతపాపములను రూపుమాపుటకే యుపవాస ముండుట. అనఁగా నేకాదశి యుపవసించి భగవంతు నాదిన మున నేకాగ్రమనమున ధ్యానించి యీపదునైదుదినముల లోనేఁ జేసినపాపములఁ బొడవడంపుచూ యని ప్రార్థింపవల యును. అట్లులేకున్న నాయుపవాసము నిష్ఫలము. దేహశోష ణము మాత్రమే యందులకు ఫలము కాదు. స్త్రీలు ఋతుదర్శన దినముమొదలుకొని పదునొకండవదినము భర్తృసంగతికిం బని కిరారు.

"ఋతుస్వాభావికా స్త్రీణాం రాత్రయష్షోడశస్మృతాః,
తాసామాద్యాశ్చతస్రస్తు నింద్యా ఏకాదశీ చ యా."

అని జ్యోతిశ్శాస్త్రము తెలుపుచున్నది. అనఁగా నేకాదశితిథినాఁ డని కాదు. ఆపదునాఱుదినములలోఁ బదునొకండవదినమని భావము. ఏకాదశరుద్రులనుట సుప్రసిద్ధము. కాన నాయేకాద శసంఖ్య నియమమును దెల్పుచున్నది. ఏకాదశి హరిదినము కదా. అది యెట్లు శివతిథియగునని కొందఱు ప్రశ్నింతురు.

పాపము! వారి కీతుచ్ఛమతదే షము వదలలేదు. పాపధ ంసము చేయఁబూనుటకుఁ దగినదని వారు గ్రహించిన నీబాధ తొలం గును. కొందఱేకాదశి యుపవసించి సంధ్యా వందనాదినిత్య కర్మముల మానుదురు. వారి కీయుపవాసము విడంబనా మే యనియు భగవదారాధనమునకుఁ దప్ప నితరకార్యముల నుప యోగింపరా దనువిధి తెలియదనియు నూహింపవలయును. ఇట్టి యాచారములవలెఁ దోఁచు ననాచారములెన్నియో గలవు. వానిని రూపుమాపినఁగాని మతదే షము లంతరింపవు. మతాభి మానము ముఖ్యముకాని పరమతదే షము పనికిరాదుగదా. ఇక్కాలమునఁ బరమతదే షమే యధికము. దానఁ గలుగు లాభము స కీయోత్తమపురుషార్థధ ంసమే తనమేలు పోవుట కైన నంగీకరింతురుగాని పరమతదే షమును మానరు. ఇంత కన్నఁ గలిమాహాత్మ్యము మఱేమికావలయును?

పదునొకండువేలయేం డ్లుండుటకు మఱొక కారణము కూడఁ గలదనవచ్చును లవణాసురసంహారము రావణవధా నంతరము చాలకాలమున కయ్యెను. ఏప్రాణికిఁగాని కర్మము మృత్యువును దగ్గఱకుఁజేర్చును. ఏదో యొకనిమిత్తమున నా ప్రాణి మృతినొందును. లవణాసురుఁడు దుష్టుఁడని యంతకు ముందు శ్రీరామచంద్రునకుఁ దెలియదా. కాలము రావల యునుగదా.

"లోకానామంతకృత్కాలః కాలోన్యః కలనాత్మకః"

అన్న సౌరోపనిషత్తు,

కాలః కలయతామహం." గీత.

"కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్సమాహర్తుమిహ ప్రవృత్తః

"ఋతేఽపి త్వాంనభవిష్యంతి సర్వేయేఽవస్థితాః ప్రత్యనీకేషుయోధాః."
3 భ. అధ్యా. ౧౧.

అన్న గీతోక్తులును బైభావమును దృఢపఱచుచున్నవి. ఆ కాలము నిరీక్షించియే తనయవతారమును సమాప్తినొందింపక యుండెననియు నొకకారణము. నాబోంటికిం దెలియని యిట్టి కారణము లనేకము లుండవచ్చును. వానినెల్లం బ్రాజ్ఞులగు పాఠకమహాశయు లూహించుకొందురుగాక. ఇంక నీవిషయమును వదలుచు నొక్కవిషయమును వ్రాసెదను. దేవతలు భగవంతుని వేఁడుచు దశరథుని వర్ణించి యాతనికి మూవురు భార్యలు గలరు. వారు పతివ్రతలు. దక్షకన్యకలగు హ్రీశ్రీకీర్తులతోం బోల్పఁదగినవారని విన్నవించిరి. దీనింబట్టిచూడఁగా భగవంతుఁడు సదాచారసంపత్తిగల స్త్రీలయందు దుదయింప నంగీకరించునని తేలెడిని.

"ఫలం త్వనభిసంధాయ క్షేత్రిణాం బీజినాం తథా,
ప్రత్యక్షం క్షేత్రిణామర్థో బీజాద్యోనిర్గరీయసీ." మ.
మను. ౯ అధ్యా.

అను నీస్మృతివాక్యము పైనివ్రాసిన యభిప్రాయమును దృఢపఱచుచున్నది. "హ్రీశ్రీకీర్త్యుపమాసు చ" అనుచోం గౌసలాదులు మూవురును బతివ్రతాతిలకములకు సద్గుణములని శాస్త్రము విధించినగుణములు కలవారని స్పష్టమగుచున్నది. సిగ్గు, సంపద, దానార్జితకీర్తి యనునివి మూఁడే ప్రధానగుణములు. "అనఘా భూషణం పుంసాం క్షమాలజ్జేవ యోషితామ్" అను నీతిశాస్త్రము ననుసరించి సిగ్గువలనం బరపురుషులతోసంభాషణవర్జనము, సంపదవలన యాచ్ఞాభావము, కీర్తివలనం బరోపకారబుద్ధియు నలవడుచున్నవి. తక్కినసద్గుణములన్నియు నిం

ఖ్యాతములగును. కావునఁ బతివ్రతాశిరోమణులగు మూవురు భార లయందు నాలుగురూపములుగా నవతరింపుమని దేవతలు ప్రా ంచిరని యెఱుంగందగు. కైక యపరిశుద్ధురాలు కాదనియు దైవప్రేరణముననే రాము నడవులకుం బంపెననియుఁ బతివ్రతయే యనియు నామెమూలముననే లోకములకుఁ మూఁడింటికి మహోపకారము కలిగెననియు మన మెఱుంగవలయును. ముందుముందు రామాయణకథ ననుసరించి కైక దూషింపఁదగినదని తోఁచును. అట్లు భావింపరాదనియుఁ దక్కుంగల భార లకన్న నాకైకయే దేవకార మునకు మిక్కిలిసాయముగావించెననియు, నదియే భగవదుద్దేశమనియు మన మూహింపవలయునని యీ దేవతాప్రా నము మనల హెచ్చరించుచున్నది. ఈవిషయము ముఖ్యముగా మఱువరాదు. లేకయున్న శ్రీరామభక్తిభరితాంతఃకరణుఁ డగుభరతుఁ డాకైకకుఁ గుమారుఁ డగునా? ఇంతమాత్రమైన మన మూహింపవలదా. దేవతలు తెలియక ప్రా ంచినను సర జ్ఞుఁడగు భగవంతుఁ డందుల కంగీకరించునా. దీనింబట్టి దశరథునికుటుంబము సర విధములఁ బరికించినఁ బరమపవిత్రమైనదని స్పష్టమయ్యెడిని. అట్టి పరమపావనకుటుంబమునందు భగవంతుఁడు రామరూపమున నవతరింప నూల్కొనెను. కొందఱు రామావతారమున వైకుంఠము పాడుపడె నందురు. అది వారిభావమున రాముని స్తుతించిన ట్లగుననియే. కాని దాన భగవన్మహత్త్వమునకే లోపము వాటిల్లును. సర వ్యాపకుఁడగు శ్రీమన్నారాయణమూర్తి వైకుంఠమునను మర్త్యమున నొక్కసారి యుండఁజాలఁడనుట యంగీకరింపఁ

దగినది కాదు. ఈరెండుతావులన ననేల? ఎల్లతావుల నిండి యుండఁజాలును. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

పాయసప్రదానము.

* అట్లు శ్రీమన్నారాయణమూర్తి దేవతలచే మానుష రూపమును గైకొనందగునని నియోగింపఁబడి సర్వజ్ఞుఁడయ్యును దేవతలయందుఁ గలమర్యాద వెంపున విన సొంపగుమాటలతో నో దేవతలారా! సర లోకకంటకుఁడగు రావణు నేయుపాయమునఁ జంపవచ్చును? తెలుపుఁడు. అని యడుగఁగా వార లా మహాత్ముని గాంచి దేవాదిదేవా! మానవరూపమున నాతనిం బొలియింపుము అని యతనితపస్సు, బ్రహ్మవరము లిచ్చుట, నరవానరులను వాఁడపుడు స్మరింపకయుండుటయును దెలుపుచు, †నావరగరమున విఱ్ఱవీఁగి ముల్లోకములను బాధించుచు విశేషించి స్త్రీలను బలిమి గైకొనిపోవుచున్నాఁడు. కావున వానికి మానవులవలననే మృతిగలుగును. అని విన్నవింపఁగా పరాత్ముఁడగు నామహావిష్ణువు మానవరూపమునఁ దా నవతరింప నిచ్ఛగించి దశరథుని దండ్రిగా భావించెను. బ్రహ్మతోఁ దనపూన్కిం దెలిపి యుత్థాన మొందెను.

ఆసమయముననే దశరథుఁడు పుత్త్రకామేష్టిని జేయుచుండెను. ఇట్లు యజించునా యవనీపతి యాహవనీయా నుండి యొకమహాభూత మావిర్భవించెను. అత్యద్భుతముగా నది యుండెను. మిగులఁ దేజస్సువెలయ రక్తకృష్ణవస్త్రములఁ

---

* ఈయది బాలకాండము పదునాఱవసర్గము దాని తర్వాతిసర్గము ననుసరించి వ్రాయఁబడును. † "ఉత్సాదయతి లోకాన్ త్రీన్ స్త్రియశ్చాప్యపకర్షతి." ఉ. అని మూలము.

దాల్చి ముఖము రక్తవర్ణముగఁ గనంబడఁగా దుందుభిధ్వని వంటి కంఠధ్వని వినంబడుచుండఁగా మహత్తరాకారముతో మండుచున్న యగ్నియా యనందగిన ప్రకాశముతో నావ్యక్తి వెలయుచుండెను ఆవ్యక్తివర్యము హస్తమున నొక పాత్రము కనుపట్టెను. అది చాల సొగసుగానుండెను. అది మాయామయంబో యన్నట్లుండెను. * ఆసంపుటమునకు వెండిమూఁత యుండెను. అతివిచిత్రముగా నది పుటము పెట్టిన బంగారుపాత్రముగనుండి దివ్యపాయససంపూర్ణమై పెద్దదిగాఁ గనుపట్టెను. ప్రియురాలినివలె రెండుబాహువులచే దానింబట్టుకొని యామహాపురుషుఁడు వెడలివచ్చి దశరథునిం జేరవచ్చి రాజేంద్రా! ఈవచ్చిన నన్ను సకలప్రజాపాలకుఁడు పురుషోత్తముని వలన సంభవించినవానింగా నెఱుంగుము. అనఁగానే రాజు చేతులు జోడించి † యోభగవంతుఁడా! నీకు స్వాగతంబగుఁ గాక. నేను నీయాజ్ఞ మెయిఁ జేయవలసినపని యేది? అని వేఁడఁగా నాప్రాజాపత్య పురుషుఁడు మరల నాదశరథునితో మహీపాలకా! నీవు చక్కఁగా దేవతల నారాధించితివి. కావున నీకీపాయసము పంపఁబడినది. ఈపాయసము ప్రజాపాలక వినిర్మితము. సంతానప్రదము. ధనారోగ్యప్రదము నగును. కావున నీవిద్దానిం బరిగ్రహింపుము. ‡ దీనిని ప్రీతిమీఱ సజాతీయ

---

* తప్తజాంబూనదమయీం రాజతాంతపరిచ్ఛదాం, దివ్యపాయససంపూర్ణాం పాత్రీం పత్నీమివ ప్రియామ్. ప్రగృహ్య విపులాం దోర్భ్యాం స్వయం మాయామయీమివ. ౧౫. అని మూలము.

† భగవన్ స్వాగతం తేఽస్తు కిమహం కరవాణి తే అనిమూలము.

‡ భార్యాణామనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛ వై, తాసు త్వం

లగుభార్యలకు భుజింపుఁడీ యని తెలిపి యొసంగుము. ఏవాంఛిత్త మునుగోరి దేవతల నారాధించితివో యాకోరిక ఫలించును. నీకు సంతానము కలుగును. అని యామహాపురుషుఁడు తెలుపఁగా నావృ రాజు పరమానందపరిపూర్ణహృదయుఁడై దేవతాప్రదత్తము దేవాన్నమున నిండియున్నదియునగు నాబంగరుపాత్రమును బరిగ్రహించి యచ్చెరువును గలిగించుచుఁ బ్రియముగాఁ జూడఁదగియున్న యాభూతమునకు నమస్కరించి ప్రదక్షిణముచేసెను పెన్నిధిఁగన్నదరిద్రుఁడువలె నా పాయసపాత్రముం గైకొని మహానంద మందెను. ఆమహావ్యక్తియుఁ దనపని నెఱవేర్చి యందఱుం గాంచి యచ్చెరువందఁగా నాయగ్నియందే యంతర్హితమయ్యెను.

అత్తఱి నారాజు నిష్కళంక కిరణవిరాజితుండగు శరద్రాకానిశాకరునిచందమునఁ దల్లాభమున వెలింగెను వెంటనే యంతఃపురమువలె నాశాలయందే నిర్మింపఁబడియున్న భాగమునకుం బోయి కౌసల్యాదేవిం గాంచి దేవీ! నాకుఁ బుత్రోత్పత్తిభాగము మును బ్రసాదించు నీపాయసపాత్రమును బరిగ్రహింపుము. అని పలికి * సత్సంతానమును బడయఁగోరి యప్పా

ప్రాప్స్యసే పుత్రాన్ యదర్థం యజసే నృప. ౨౦. అని మూలము. తత్రైవాంతరధీయత. ౨౪. అని మూ.

* కౌసల్యాయై నరపతిః పాయసార్ధం దదౌ తదా, అర్ధాదర్ధం దదౌ చాపి సుమిత్రాయై నరాధిపః, కైకేయ్యై చావశిష్టార్ధం దదౌ పుత్రార్థకారణాత్. ప్రదదౌ చావశిష్టార్ధం పాయసస్యామృతోపమమ్. అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః. ౨౮ అని మూ. ''అర్ధశబ్దోఽత్ర సమప్రవిభాగపరః. అనుచింత్య కైకేయ్యా అపి సుమిత్రాయా అధికాంశభాక్త్వం

యసమునందు సగము కౌసల్య కిచ్చెను. మిగిలియున్న యాసగముతో సగము (అనగా పూర్ణపాయసమునందు నాల్గవభాగమును) సుమిత్ర కొసంగెను. సుమిత్రకు నొసంగఁగా మిగిలిన పాయసమునందు సగము కైకేయి కొసంగెను. మిగిలియున్న భాగ మనఁగా నెనిమిదవపాలు మరలఁ గైకకే యిచ్చినయెడల నదియును సుమిత్రయు భాగమున సమానతను గాంతు రనియు సుమిత్ర కైకకంటెఁ బెద్దదాన నించుక యెక్కుడు భాగము గ్రహింప నర్హురాలనియు విచారించి యమృతముతో సమానమగు పాయసమునవశిష్టభాగమును సుమిత్రకే యిచ్చెను. ఇట్లు రాజు యుక్తముగనే పంచి యీయఁగా నాకాంతామణులు దానింగైకొని మనస్సులు ప్రమోదనిమగ్నములు కాఁగాఁ దమ జ్యేష్ఠత మధ్యత కనిష్ఠతము లాలోచించి మర్యాదకు భంగముకాని మనశ్శంకలుగాని కలుగకయుండునట్లు పంచియిచ్చినందున నాథుఁడు తమ్ము గారవించెననియే సంభావించిరి. పిదప నాపురంధ్రీలలామలు భర్త ప్రసాదించిన యాదివ్యపాయసమును వేఱువేఱ భక్తిమెయి భుజించి యగ్నిసూర్యులంబోలు తేజంబున రాజిల్లుచుఁ * గొంతకాలమునకు గర్భములను ధరించిరి. రాజు పత్నీత్రయము గర్భము ధరించు

విచార్య. అత్ర కౌసల్యాయాస్సుమిత్రాకైకేయీభ్యాం అధికాంశదానే జ్యేష్ఠాత్వం సుమిత్రాయాః పాదోనార్ధాంశదానే మధ్యమాత్వం కైకేయ్యాః ప్రేమాస్పదత్వేఽపి కనిష్ఠాత్వమష్టమాంశదానే కారణం. వల్లభాయాం సంభోగకర్మణి పక్షపాతః. న ధర్మ్యవిభాగకర్మణి. అతోఽనేన భరతశత్రుఘ్నౌ పాదస్యార్ధం." అని వ్యాఖ్య.

* చిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా అని మూ.

టంజేసి స్వచిత్తుఁడై యింద్రుఁడు దేవతాగణపూజితుఁ
వెలుంగునట్లు హర్షమున నోలలాడుచుండెను.

దేవతలు స్వాంశముల వానరప్రముఖులం బుట్టించుట.

శ్రీమహావిష్ణువు సకలవిధములఁ బావనచిత్తుఁడగు
రథునకుఁ బుత్రుఁడై యుండుట కంగీకరింపఁగా బ్రహ్మదేవుఁ
భావికార విదుఁడు గావున దేవతలం గాంచి యిట్లు పలికె
భగవంతుఁడు మాటతప్పఁడు. కావున మనుజుఁడై య
తరించి దుష్టావళిఁ జంపును. కావున నాపరమేశ్వరుని
దోడుపడుటకు బలముగలిగి కపటాత్ములగుదానవులతోఁ బో
డఁదగిన కామరూపములుగలిగి వెలయువారిని మీరు సా
ములం బుట్టింపుఁడు. వారు విచిత్రశక్తులు గావలయున
అంతియగాక సర విధముల భగవత్కార్యము నిర హింపఁదగి
వారుగా నుండవలయును. మరణదూరులును గావలయున
అచ్చరమిన్నలయందు గంధర కాంతలయందు మఱియు
బెక్కండ్రయందుఁ బుత్రులను సర ప్రకారముల మిమ్ముంబోలి
వారిని వానరరూపములఁ బుట్టింపుఁడు.

నామాట వినుఁడు. మున్నే భల్లూకరూపుఁడగు జాం
వంతుని నే సృజించియున్నాఁడను. అతఁడు నే నావులింపఁగా
దనంతనె వెడలెను. అని పరమే ్వ పలుకఁగాఁ దదాజ్ఞం గైకొ
వానరాకారుల సర విధప్రసిద్ధుల దనయులను వారు సృజించి
మహానుభావులగు ఋషులు సి విద్యాధరాదులు మహావీరులగ
వానరులం గ ంచిరి. అంత దేవేంద్రుఁడు మహేంద్రాదితుల
ధృతిమంతుని వానరచక్రవర్తిని నప్రతిహతపరాక్రముని
గాంచెను. సూర్యుఁడు శత్రుసూదనుండగు వానరవర్యుని

సుగ్రీవునిం గల్పించెను. బృహస్పతియు మహాబుద్ధిశాలియగు తారుఁడనువానరునిం బ్రభవించెను. కుబేరుఁడును గంధమాదనుని శ్రీమంతుని వెలయించెను. విశ్వకర్మయు సర కార్య నిర్మాణకుశలుని నలుని గల్పించెను. అగ్నియు నీలుని వెలయించెను. వాఁ డధిక తేజశ్శాలి యై వెలింగెను. అశ్వి దేవతలు మనస్సుచేతనే మైందదివిదులను గాంచఁజాలిరి. వరుణుండు సుషేణునిని, పర్జన్యుఁడు శరభుని, వాయుదేవుఁడు శ్రీమంతుని హనుమంతుని సృజించిరి. హనుమంతుని దేహము వజ్రతుల్యము. వేగమున నాబాలుఁడు గరుడుని మించఁజాలెను. మహాబుద్ధిమంతుఁడుగూడ నయ్యెను. వీరుగాక యెంతయో వానరులు దేవతాంశముల నెగడిరి. మహాపౌరుషముగలిగి వారెల్లఁ బ్రఖ్యాతులైరి. పర్వతములం బెకలించువారిని దేవతలు మానసముననే కల్పించిరి ముఖముమాత్రము వానర ముఖముగా నుండెను. తక్కుంగలశరీరము పితృతుల్యముగా నే యుండును. కోఁతుల కొండముచ్చులు లోనగు వనచరజాతులం గలిగి వారెల్ల భావిభగవత్కార్యమును నెఱవేర్ప వేచియుండిరి. వారికి నఖములు, దంష్ట్రలు, వృక్షములు, పాషాణములే యాయుధములుగా నమరెను. శస్త్రాస్త్రములఁ బ్రయోగింప నుపసంహరింప నెఱుంగుదురు. ఎట్టి మృగములనైనఁ జించి చెండాడఁగలుగుదురు. వారి కన్ని శక్తులు గలవు. అవి యివి యననేల? ఎట్టిఘనకార్యమైనఁ జేయంజాలుదురు. వారిసంఖ్య యసంఖ్యయే యనవలయు. లెక్కింప నేరికేఁ దరముగాదు. వారు పర్వతముల నడవులను నివాసముగా భావించిరి. వాలి వానర రాజు. సుగ్రీవుఁడు యువరాజు. నలుఁడు నీలుఁడు హనుమం

తుఁడు ననువారు మంత్రులుగ నుండఁ దక్కినవానరజాతులెల్ల వీరి నాశ్రయించిరి. మహాపరాక్రమశాలి యగువాలి వారినెల్ల సక్రమముగాఁ బాలించుచుండెను. వారిదేహములు వేలు వేలుగులుతులు గలిగియుండెను. వారింగాంచినవారు మేఘములనియో పర్వతములనియో తలంచుచుండిరి. వారెల్ల శ్రీరామమూర్తికిం గలుగంగలకార్యమునకుఁ దోడ్పడువారలనియే మన మూహింపవలయును.

మహాశయులారా! ఈయాఖ్యానమువలన భగవదవతారమునకు ముందు జరగవలసినకార్యములు సాగెననియు నా మహాప్రభు వెప్పు డవతరించునా యని యెల్లరు వేచియున్నవారనియుఁ దెలియఁగలదు. కావున నిందు విశేషాంశము లుండకయుండునా. కొన్నింటిం బరిశీలింతము. భగవంతుఁడు మానవాకృతిం బూన నంగీకరించినను దేవత లింకను దమకుంగలబాధలం దెల్పుకొనుచుఁ బలుకాంతలఁ జెఱఁగొనిపోవుచున్నాఁడని విన్నవించిరి. తక్కినదుష్కార్యములకంటె నీయది మహాదుష్కార్య మని దీనింబట్టి మన మూహింపవలయు. ఏలయనఁగా ధనాదులకంటె మనస్సును బాధచేయునది స్త్రీసంగ్రహణమే. స్త్రీలను జెఱఁబట్టుచుండఁగాఁ బతియేని బంధువులేని కాంచినచోఁ దమప్రాణములనైన లెక్కింపక తత్ప్రతీకారప్రయత్నమున బద్ధాదరు లగుదురు. "యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి" అన్నన్యాయము స్మృతిసమ్మతముకదా.

హోమకుండమునుండి ప్రాజాపత్యపురుషుఁడు పాయసపాత్రమును బట్టుకొని వెడలివచ్చె నను విషయమును బఠించి కొందఱు పరిహాసింతురు. ఇది యపూర్వమందురు. కావున

స్వాయాక్షేపము క్రమముగాఁబని చెప్పందగును. తపస్సనునది ఘంటువులయం దున్నయ ట్లైఱుంగు నీకాలపుఁబ్రజల కది విరు ముగ నసంగతముగను దోఁచుట న్యాయము. తపస్సనఁగా నెట్టిదో యొఱింగినవారల కిది సహజముగనే యుండును. సమాధాన మేమనఁగా దశరథునిపురోహితుఁ డగుఋశ్య శృంగముని భగవంతుని ధ్యానించి తపశ్శక్తి నొడ్డి హోమము చేసెను. అనఁగా భగవన్మంత్రమునం దాకర్షణబీజమును గూర్చి ధ్యానించెను. తత్ప్రతికరపదాముల హోమము చేయం బూనెను. ఆకర్షణబీజము మునిధ్యానశక్తికలిమిని భగవంతుని బురికొలిపెను. అనఁగాఁ దద్భక్తి ప్రహరి మెచ్చెనని భావము. ప్రత్యక్షము కావలయునుగదా. భగవంతునకుఁ దేజోరూపము హితము "ధ్యేయస్సదా సవితృమండలమధ్యవర్తీ నారాయణస్సరసిజాసనసన్నివిష్టః" అని ప్రసిద్ధి కలదు. సూర్యమండలమనఁగాఁ దేజోగోళము. "తేజసాం గోళకస్సూర్యో గ్రహర్క్షాణ్యంబుగోళకాః" అని జ్యోతిశ్శాస్త్రము తెలుపుచున్నది. "జ్యోతిః పరం ధ్యాయతామ్" అని భర్తృహరియుఁ జెప్పెను.

> "తస్య మధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతోముఖః,
> సోఽగ్రభుగ్విభజన్తిష్ఠన్నాహారమజరః కవిః,
> తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా.
> తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః,
> నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా."

అని శ్రుతి తెల్పుచున్నది. జ్యోతిస్స్వరూపునిగా యోగులు ధ్యానింతురు. కావునఁ దేజస్స్వరూపమున నగ్నినుండి వెలువడెనని సారము. "అగ్నిముఖా వై దేవాః" అన్నశ్రుతి ననుసరించి

యగ్నిమూలమునఁ దృప్తుఁడై భగవంతుఁ డారూపముననే ప్రత్యక్షమయెను. ఏదేవత కేపదార్థ మొసంగిన నగ్నియందే వేల్తురు. ఏల? భగవంతుఁడు తేజోరూపుఁడు. కావుననే యారూపముగా ధ్యానించి యందువైచిన నామహనీయుఁడు సంతుష్టినొందిన నెల్లభూతములు సంతుష్టినొందుననియే దీని సారము. "యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ" అన్నయట్లు ఋశ్యశృంగముని నేరూపమున నుపాసించెనో యారూపమే ప్రత్యక్షమయ్యెనని మన మూహింపవలయు.

"ప్రాజాపత్యం నరం విద్ధి మామిహాభ్యాగతం నృప."

అని మూలమునఁ గలదు. విష్ణుసంభూతునిగా నన్నెఱుంగుము. ఇక్కడికి వచ్చితిని. అని యావ్యక్తి యెఱింగించెను. అనఁగా భగవంతు నెవని నుపాసించితివో ఏవాంఛను ఫలింపఁజేయఁ గోరితివో తదనురూపమగు దేహముననే వచ్చితిననియే యీ పలుకులఁగల సారము. అని పలుకఁగా రాజు ప్రీతుఁడై నేఁ జేయఁదగుపని యేది? అని యడిగెను.

"రాజన్నర్చయతా దేవానద్య ప్రాప్తమిదం త్వయా"

ఏవాంఛితమును గోరి దేవతల నారాధించితివో ఆకోర్కులు తీఱ నీ కీపాయసము పంపఁబడినది. అని బదులుచెప్పెను అ ... నుండి వెడలుపదార్థము పాయసముగా నుండవలసినదేకదా. కావుననేపాయస మిదిగో కైకొమ్మని బదులు చెప్పెను. అంతతో నూరకయుండక దాని నుపయోగించువిధిని దెల్పెను. "భార్యాణామనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛ వై" అన్నవాక్యమున మంచియర్థము కలదు. అనురూప లనఁగా కులగుణరూపములయందు సమానలని భావము.

"అసపిండా చ యా మాతురసపిండా చ యా పితుః,
సా ప్రశస్తా ద్విజాతీనాం దారకర్మణి మైథునే. ౫
మహాంత్యపి సమృద్ధాని గోజావిధనధాన్యతః,
సంబంధే దశైతాని కులాని పరివర్జయేత్. ౬
హీనక్రియం నిష్పురుషం నిశ్ఛందో రోమశార్శసం,
క్షయ్యామయావ్యపస్మారిశ్విత్రికుష్ఠికులాని చ. ౭
నోద్వహేత్కపిలాం కన్యాం నాధికాంగీం న రోగిణీం,
నాలోమికాం నాతిలోమాం న వాచాటాం న పింగళామ్. ౮
యస్యాస్తు న భవేద్భ్రాతా న విజ్ఞాయేత వా పితా,
నోపయచ్ఛేత తాం ప్రాజ్ఞః పుత్రికాధర్మశంకయా. ౧౧
సవర్ణాగ్రే ద్విజాతీనాం ప్రశస్తా దారకర్మణి,
కామతస్తు ప్రవృత్తానామిమాస్స్యుః క్రమశో వరాః." ౧౨

మను. 3 అధ్యా.

"అవిప్లుతబ్రహ్మచర్యో లక్షణ్యాం స్త్రియముద్వహేత్,
అనన్యపూర్వికాం కాంతామసపిండాం యవీయసమ్. ౫౨
అరోగిణీం భ్రాతృమతీమసమానార్షగోత్రజామ్,
పంచమాత్సప్తమాదూర్ధ్వం మాతృతః పితృతస్తథా. ౫౩
దశపూరుషవిఖ్యాతాచ్ఛ్రోత్రియాణాం మహాకులాత్,
[illegible]తాదపి న సంచారిరోగదోషసమన్వితామ్. ౫౪
ఏతైరేవ గుణైర్యుక్తస్సవర్ణశ్శ్రోత్రియో వరః,
యత్నాత్పరీక్షితః పుంస్త్వే యువా ధీమాన్ జనప్రియః." ౫౫

యాజ్ఞవల్క్యస్మృతి. ఆచారకాండము.

అను నీమొదలగుస్మృతుల ననుసరించి కుష్ఠా[illegible]షములు లేక
సమానవర్ణముగల కన్య నితరుని ముందే పెండ్లియాడక యున్న

దానినిగాఁ బరీక్షించి వివాహము చేసికొనవలయు నన్న యాచారము ననుసరించి పెండ్లియాడినభార్యల కిమ్మని హెచ్చరించెను. దశరథునకుఁ బెక్కండ్రు భార్యలు గలరు. అందు సమానకులజనితలు మువ్వురు. కావున భార్యల కిమ్మన్న నితరపత్నుల కిచ్చునేమో యని సంశయించియే భగవంతుఁడు అనురూపపత్నుల కిమ్మని యాజ్ఞాపించెను. కులగుణశీలములఁ బరీక్షింపక రూపధనాదులం గాంచి యాసపడి పెండ్లియాడరాదనియు నట్లు వివాహమాడియున్నచో వారికిం గలిగినకొడుకులవలనఁ దలిదండ్రులకు నిహపరసుఖములు కలుగవనియు మన మీసంవాదమునుండి యెఱుంగవలయును. సమానకులజనితలు రూపగుణశీలములుగలవారుగ నున్ననే పెండ్లియాడవలయునని భగవంతుఁడు శాసించెను. కుష్ఠాదిరోగములు కులక్రమాగతములు. కొంతకాలమునకైన సంక్రమించును. అట్టికన్యలఁ బెండ్లియాడరాదు. రూపమును గాంచి మోసపోయినచోఁ దత్సంతానము దుష్టమగును. నిర్మలాంతఃకరణ మాసంతతి కలవడదు. అంతఃకరణశు లేకయున్న భగవద్భక్తి కందుఁ జోటులేదు. కావున నట్టివారిని బెండ్లియాడిన జాతిగౌరవము నశించుననియుఁ గాన దానిని మానవలయుననియే యీయుపదేశమున గ్రహింపఁదగు విషయము.

"దేవదత్తాం హిరణ్మయీమ్"

అన్నమాటయం దొక్కవిశేషము కలదు. దేవతాప్రసాద మిది అని చెప్పి భార్యల కిమ్ము. అనఁగా వారి కిది మానవకల్పితము కాదు. భగవంతుఁ డనుగ్రహించె నను విశ్వాసము భ_ కలిగిన గాని ఫలింపదని భావము.

"సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే,
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ ఉచ్యతే. ౨౬
యజ్ఞే తపసి దానే చ స్థితిస్సదితి చోచ్యతే,
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే. ౨౭
అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్,
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ." ౨౮

గీత. ౧౭ అధ్యా.

అను శ్రీకృష్ణోక్తియు నిదియు నొక్కటియేకదా. శ్రద్ధావిరహితముగా నొనరించినకార్యము నిష్ఫలమగుననియు నట్లుగాకయుండ శ్రద్ధాభక్తులుగలిగి యీపాయసమును భగవంతుఁడనుగ్రహించెనని భావించి పుచ్చుకొన్న సత్ఫలము నొసంగుననియు మనము నేర్చుకొనవలయును. విశేషించి స్త్రీలకీబుద్ధి గలిగింపవలయును. ఏలయనఁగా సకలధర్మాధారముకదా కళత్రము. కులాచారములెల్లఁ దదధీనములు. కావునఁ బురుషులు స్త్రీలొనరించువ్రతములను భంగపఱుపక సాగనిచ్చుచుండవలయును. వారికి స్వభావముగాఁ గలిగినభక్తిని బాధచేయకయుండుటయే పురుషులకుం గర్తవ్యమని దీనినుండి తేలిననీతి.

"తత్రైవాంతరధీయత" ఈపాయసము నొసంగి యాయగ్నియందే యంతర్ధానమయ్యెను. అనఁగాఁ జర్మచక్షుస్సులకుం గానరాకపోయెనని భావము. తేజస్సునకు తేజస్సు విలీనమయ్యెను. జ్ఞానులకు సర్వకాలము భగవంతుని జ్యోతీరూపము కనఁబడుచునే యుండును.

"న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా,
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్." ౧౧ అధ్యా. ౮.

అన్నగీతోక్తి యీయమును దృఢపఱచుచున్నది. అట్టి దశరథునిసౌధము విశేషించి ప్రకాశించెనని రామాయణమున నున్నది.

"తస్యాంతఃపురమాబభౌ,
శారదస్యాభిరామస్య చంద్రస్యేవ నభోఽంశుభిః." ౨౧

భగవంతుని తేజ స్సాయంతఃపురమున విశేషించి నిలిచెనని సారము లోకమున సత్కార్యము లొనరించుచుఁ జక్కని యాలోచనము చేయుచుండువాని మోము చక్కఁగా వెలుంగును. క్రొత్త తేజ స్సందుఁ బ్రవేశించును దుష్కార్యముల నొనరించుచు దురాలోచనలు చేయుచుండిన కొలంది నాతని మోమునఁ గల తేజస్సు క్రమముగా క్షీణించుచుండును. ఈయది యెల్లరకుఁ వెలిసినవిషయమే. కారణ మేమనఁగా భగవచ్చింత చేయుచున్న కొలంది నాభగవంతుని ప్రేమము తేజోరూపమున నాతనువునం దెక్కువగాఁ జొరఁబడును. దుశ్చింతలు చేయు కొలంది నున్నది వెడలిపోవును కొందఱ కున్నట్లుండి మోము వెలవెలఁబాఱును. వానికి మరణ మాసన్నమగునని యెఱుంగ వలయును. లేదా సిరి తొలంగును. కావున మానవులు మంచి సంకల్పములు గలవారుగా నుండవలయుననియే యిందుండి తేలుచున్న సారము.

పాయసవిభాగమునుగుఱించి నాలుగుమాటలు వ్రాయ వలయును. దశరథుఁడు సమానకులమున మూవురఁ బెండ్లి యాడెను. సంతానా మే యీమూవురను వరుసఁగా వివాహము చేసికొనెను. కడపట కైకను బెండ్లియాడెను. వృద్ధుఁడగుటకు సిద్ధముగానున్న యారాజునకుఁ దనకన్య నీయఁగోరి కేకయ

భూపతి యీకన్యకకు జనించినపుత్త్రునకే రాజ్య మీయ
వాగ్దాన మొసంగిన నిత్తునని యడిగెను. ముందటి యిరువురకు
నీక సంతానము కలుగదన్నవిశ్వాసము కలవాఁడుకావున నట్లే
యని వాగ్దాన మొసంగెను. ఆమెకును గలుగలేదు. కావున
మూవురయందును సంతానము కలుగునన్నయాశ మానెను.
భగవదనుగ్రహమున నీపాయసము లభించెను. ఇపు డిద్దాని
నొసంగుటలోఁ బక్షపాతముచూప నవసరము లేదు. పక్షపాతము
లేనిచో జ్యేష్ఠపత్నికే యేల యీయరాదని ప్రశ్నింపరాదు.
భగవదాజ్ఞయు "నీసవర్ణలగుపత్నులకీ" మ్మనియేకదా భార్యల
కని బహువచనముగా నాజ్ఞాపించుటం జేసి మూవురకు నీవలసి
వచ్చెను. క్రమముగాఁ బెద్దభార్యకుఁ దొలుత నొసంగెను.
ఆ మిచ్చుటకు జ్యేష్ఠత్వమే కారణము. రెండవసారి సుమి
త్రకే యిచ్చుటను మధ్యమాత్వము కారణము. మూఁడవభార్య
కంటె రెండవభార్య కధికాంశ మీయఁదగినదే. మిగిలిన
భాగము అధికప్రేమాస్పదురాలయినను కైకకిచ్చుటకుఁ గని
ష్ఠత్వమే కారణము. ఈపాయసప్రదాన మాదశరథుఁడు
బు పూర్వకముకాక కాఁగలపుత్త్రోత్పత్తి కనురూపముగా
భగవంతుని యిచ్ఛానుసారమే జరగెనని మన మెఱుంగవల
యును. దీనిచేతఁ జిన్నిభార్య యగుకైక యించుకయు భర్త
యందసూయకలది కాదయ్యెను. ఏల? పతివ్రత యగుటచేతనే.
ఈభావము మదినిల్పుకొనినఁగాని ముందు కైకను దూషింపక
యుండ వలనుపడదు.

* "తాస్త్వేతత్పాయసం ప్రాప్య నరేంద్రస్యోత్తమాః స్త్రియః,
సమ్మానం మేనిరే సర్వాః ప్రహర్షోదితచేతసః. ౩౦

తతస్తు తాః ప్రాశ్య తదుత్తమస్త్రియో మహీపతేరుత్తమపాయసం పృథక్,
హుతాశనాదిత్యసమానతేజసశ్చిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా''. ౩౧

అన్నమూలమే పైనవ్రాసినభావమును దృఢపఱచుచున్నది. 'ఉత్తమాస్త్రియః' అనుటచేతనే పతి యించుకంతయేని దుర్భావము లేనివారని తెలియనయ్యెడిని. భక్తిభావమున వారద్దానిం బరిగ్రహించి తేజస్సు మిగుల వృద్ధికాఁగాఁ జిరకాలమునకు గర్భములఁ దాల్చిరి. చాలకాలమున కనుపదమున విశేష మొండు కలదు. పరమపవిత్రమగు నాపాయసము భక్షించుట చేత గర్భదోషము లనఁగా సంతానప్రతిబంధకములు తొలంగ నవల ఋతుకాలములయందుఁ బతిసంగతిం గాంచిరని యాపదము తెలుపుచున్నది.

వానరోత్పత్తినిగుఱించి కొలఁదిపంక్తులు వ్రాయుదును.

''వృద్ధాంశ్చ నిత్యం సేవేత విప్రాన్ వేదవిదశ్శుచీన్,
వృద్ధసేవీ హి సతతం రక్షోభిరపి పూజ్యతే. ౩౮
తేభ్యోధిగ ద్వినయం వినీతాత్మాపి నిత్యశః,
వినీతాత్మాపి నృపతిర్న వినశ్యతి కర్హిచిత్. ౩౯
బహవోఽవినయాన్నష్టా రాజానస్సపరి- దాః,
వనస్థా అపిరాజ్యాని వినయాత్ప్రతిపేదిరే. ౪౦ మను. ౭ అధ్యా
సమంత్రిణః ప్రకుర్వీత ప్రాజ్ఞాన్ మౌలాన్ స్థిరాన్ శుచీన్,
తైః సార్థం చింతయేద్రాజ్యం విప్రేణాథ తతస్స్వయం''. యాజ్ఞవల్క్యము.

అన్నస్మృతుల ననుసరించి రాజు ససహాయుఁడై చక్కఁగాఁ బ్రవర్తింపవలయునన్న శాస్త్రమును సా కము చేయుటకై భగవత్కింకరులు దేవతాంశములవలనఁ బుట్టిరి. రావణవధము మానవ వానరమూలముననే కావలయుఁగాన వానరజాతుల

యందే సేవకులెల్ల నుదయించిరి. ఎల్లరు దేవతాంశములఁ బుట్టిన వారలే. మహాసత్త్వసంపన్నులే. కాని వానరములు. లోకమున న్యాయమార్గమునఁ బ్రవర్తించువా రెంతయల్పసహాయసంపన్నులైనను మహాకార్యముల సాధింపఁగల రన్నన్యాయమును సా క మీ వానరుల సాయమున నగును. ఈనీతిని వెల్లడించుటకే భగవంతుఁడు వానరుల సాయమును బొందెను. రామావతారమున నీతిశాస్త్ర విషయములెల్ల సప్రవృత్తిని దెలుపఁ బూనెఁగదా. బ్రహ్మాదిదేవతలెల్ల స్వాంశముల నొక్కొక్కరిని బుంచిరి. వారెల్ల వానరాకారులుగాఁ గనఁబడుచున్నను దేవతాప్రకృతులుగ నుండిరి. శస్త్రాస్త్రవిద్యాసంపన్నులే. కాని యాకృతింబట్టి వారవా నియు రంగముల నుపయోగింపలేదు. వారియుత్పత్తులు సాధారణముగా నమ్మఁదగనివిగఁ దోఁచును. ఏలన మానవబుద్ధులు దేవతారహస్యములఁ గనుగొనఁజాలవు కదా. కావున మానవులు తమకు శక్యముగానివన్నియు నసంగతములను నలవాటుగలవారు. బ్రహ్మ యావులించిన జాంబవంతుఁడు జనించెను. అనఁగానే పెక్కండ్రు నవ్వుదురు. కాని సృష్టికర్తకుంగలశక్తి యెట్టిదని నిర్ణయింప వీరికి శక్తిచాలదు. సంకల్పమాత్రమున బ్రహ్మాండములగుచుండ నొకభల్లూకాకారమును బడయుట యొకయబ్బురముకాదు. ప్రయత్నించినచో మానవులు పరలోకవృత్తాంతములం గనుఁగొందురని యోగశాస్త్రము తెలుపుచున్నది మహర్షు లతీంద్రియజ్ఞానసంపన్నులనుట కలికాలధర్మములఁ బురాణములలోఁ జొప్పించియుండుటయు నది యనుభవమున నిపుడు సత్యము లగుచుంటయుం బరికించిన వారిశక్తి యెట్టిదో తెలియఁగలదు. ఇఁక

దేవతలశక్తి యెన్నిమడుంగు లెక్కుడుగనుండునో మనము నిర్ణయింపఁజాలము. మనకుఁ గలశక్తింబట్టి సర వృత్తాంతముల నిర్ణయింపఁబూను టపహాస్యమే.

ఇందు గోవిందరాజులు "రుద్రో బ్రహ్మణా నియుక్తోఽపి రక్షఃపక్షపాతితా న్న కంచన సృష్టవాన్" అని వ్రాసిరి. దీనికి మూలము కానరాదు. బ్రహ్మ నియోగించినట్లు శంకరుఁ డూరకున్న యట్లు రామాయణమున నాధారము లేనపుడు వ్రాయుట మతాభిమానావేశముచేతనే యని యూహింపవలసియున్నది. రక్షఃపక్షపాతిత ము బ్రహ్మకే కలదని రావణవరప్రదానమే తెల్పుచుండఁగా నీశ్వరునకుం గలదనుట కేవల శివదూషణపరతముననే కాక మఱేమగును? పురాణాంతరములం గలదందురే నట్టిరక్షఃపక్షపాతి నారాధించి శ్రీరామచంద్రుఁడు సర పాపవిముక్తుఁ డయ్యె ననియుఁ గలదుకదా. అపుడు శ్రీరామ పక్షపాతియునగు ననవచ్చునుగదా. మతాభిమానావేశము సత్యమునుగూడఁ గప్పిపుచ్చునేమో యని తోఁచెడిని.

ఇట్లు రావణుని వధింప దేవతలు మహాప్రయత్నమొనరించిరి. వానరజాతులయందు శ్రీరామకార్యధురంధరుల నెందఱనో పుట్టించిరి. వారు భావికార్యగతులంబట్టియే కాఁబోలు వాలిసుగ్రీవుల నాశ్రయించిరి. ఇంతటి నిన్నిరీతులం గలిపినది కర్మమే యని నమ్మవలయును. ఎవ రెవరిచే నేయే రాక్షసులు మృతినొందవలయునో వారెల్ల శ్రీరామసేవకై కిష్కింధారాజధాని నాశ్రయించిరి. హనుమదాదులు మంత్రులై యుండిరి. కోట్లకొలఁది వానరు లాయాపర తముల నాశ్రయించియు వాలి ప్రభుత్వము నంగీకరించిరి భగవదిచ్ఛ యెట్లు ప్రసరించునో

...నింబ' మన మెఱుంగవచ్చును. దాని ప్రవృత్తి యిట్టిదని బ్రహ్మాదులే యెఱుంగరనియు నీగాథయే మనకుఁ దెలిపెడిని.

"న మే విదుస్సురగణాః ప్రభవం న మహర్షయః,
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః." ౨
గీత ౧౦ అధ్యా.

అను నీవాక్య మూలమున శ్రీకృష్ణమూర్తి తెలిపెను. దీనియందే పైన వ్రాసినభావ మిమిడియున్నదని యెఱుంగవలయును.

రామావతారమునకంటె ముందే మూలప్రకృత్యంశమున జనించిన సీతయు హనుమదాదిమహాభక్తులును సుగ్రీవాదికార నిరాహకవర్గమును భగవద్దర్శనమునకై వేచియుండిరి. మహర్షు లెప్పుడెప్పుడు పరాత్పరుఁ డనుగ్రహించి మనుష్యరూపమున వేంచేయునా యని యువిళ్లూరుచుండిరి. ఇఁకఁగావలసిన దొక్కటి—రామావతారమే. ఆయంశముకూడఁ గౌసల్యాదిపురంధ్రమణులగర్భగోళమున వెలయుచుండెను. సతతముగా నాలోచించిన భగవంతుఁడు గర్భగోళమున జననదుఃఖము ననుభవించుచుండునా? ఏనాఁడును లేదు. గర్భమునన్నుయట్లు నటించెనని మన మెఱుంగవలయు. ఇఁక శ్రీరామజననమును బఠించి కృతకృత్యులము గావలయును. అమ్మహానుభావుని చరిత్రపఠనమునకన్న ఘనకార్యము వేఱేదియుఁ గానరాదు.

శ్రీరామావతారము.

* దశరథునిహయమేధాదులు పుత్రకామేష్టియు విధిమంతముగా నెఱవేఱెను. దేవతలు తమహవిర్భాగములం గొని

---

* ఈభాగము బాలకాండము పదునెనిమిదవ యధ్యాయమునుండి వ్రాయఁబడినది.

తమయిరవులకుఁ బోయిరి. రాజు యజ్ఞదీక్షమాని పత్నులంగూడి సపరివారుఁడై యయోధ్యం బ్రవేశించెను. యజ్ఞమును జూడ వచ్చినరాజులెల్ల సగౌరవముగా దశరథుఁడు సాగనంపఁగాఁ దమతమరాజ్యములకుం బోయిరి. వచ్చినవారెల్ల సంతుష్టులై పోయిరి. ఋశ్యశృంగముని శాంతాదేవింగూడి దశరథసత్కృతులం గాంచి పరమప్రియంబున నాశీర దించి రోమపాదునిం గూడి పయనము సాగించెను. పరమేశ రానుగ్రహ మెప్పుడు కలుగునో యని పుత్త్రులకొఱకు నువి ళ్లూరుచుండెను.

యజ్ఞము సమాప్తిపొంది యాఱుఋతువులు గతించెను. పండ్రెండవమాసము చైత్రమనునదియే యయ్యెను. ఆమాసమున శుక్లపక్షమున నవమీతిథియందుఁ బునర సు వనువేసు గలనక్షత్రమునందు సూర్యాంగారకగురుశుక్రశనులను నైదు గ్రహము లుచ్చరాసులయందుండఁగా గర్కాటకలగ్నమునందు బృహస్పతి చంద్రునింగూడియుండఁగా జగన్నాయకుఁడును, సర లోకనమస్కృతుఁడును, సకలశుభలక్షణలక్షితుఁడు నగుకుమారుని, ఇక్ష్వాకువంశవ నుని, మహాభాగ్యసంపన్నుని శ్రీమహావిష్ణువునం దర్ధాంశమున వెలయువానిని గౌసల్య ప్రసవించెను. ఆకుమారుఁడు విచిత్రతేజస్సుగలిగి వజ్రలేఖాంకిత కరతలుండై యుండఁ గాంచి వజ్రధరుండగునింద్రునిగన్న యదితి వలె నాకౌసల్య యెంతయు నానందమునఁ బ్రకాశించెను. సత్యపరాక్రముఁడగు నాదశరథుఁడు కైకేయియందుఁ బ్రత్యక్ష విష్ణు చతుర్భాగంబును దదీయమంగళగుణుండు నగుకొడుకుం బడసెను ఆమీఁద విష్ణువు నాల్గవయెనిమిదవ యంశములుగలిగి వీరులు సకలశస్త్రాస్త్రనిపుణులునగు నిరువురుకొడుకుల నిరువు

రను సుమిత్ర ప్రసవించెను. కైకేయికొడుకు పుష్యనక్షత్రమున మీనలగ్నమందు జనించెను. సుమిత్రకొడుకు లిరువురు నాశ్రేష యనునక్షత్రమున జన్మించిరి. వీరు కలిగినది కర్కాటకలగ్నము నందే.

ఈరీతిగా నాదశరథునకు ననురూపగుణములుగలిగి పూరా భాద్రానక్షత్రములు నాలుగు ప్రకాశించినట్లు మహాత్ము లగు నలువురుకుమారులు జనించి ప్రకాశించిరి. సకలలోకా నందకరులగువా రవయించుచుటయు గంధరులు మృదుమధుర రవములం బాడిరి. అచ్చరలు నృత్యముచేసిరి. దేవతలదుందు భులు మొరసెను. దేవతలాయానందమున కుసుమవృష్టిం గురి యించిరి. అయోధ్యానగరమునందు జనులు క్రిక్కిఱిసియుండి యామహోత్సవమును గొనియాడిరి. ఆమహోత్సవము వర్ణనాతీ తము. ఎల్లరు సమ్మోదమునఁ దమవిద్యా చమత్కృతులం గనఁ బఱచిరి. స్తుతిపాఠకులు ప్రభువును గొనియాడిరి. కులక్రమా గతప్రవర్తనములఁగొనియాడు స్తుతిపాఠకులకుఁ బసదన మొసఁ గెను. బ్రాహ్మణులకు గోవుల నపారద్రవ్యము నొసంగెను. జాతా శౌచము దాఁటఁగా క్షత్రియోచిత త్రయోదశదినమునందు దశరథుఁడు నామకరణమహోత్సవము చేయఁబూని యక్కార మునకు సంతోషమందుచున్న వసిష్ఠమునిచేతఁ గౌసల కొడుకు నకు రాముఁడని, కైకేయి కొమరునకు భరతుఁడనియు, సుమిత్ర కొడుకులలోఁ దొలుతఁబుట్టినవానికి లక్ష్మణుండనియుఁ దరు వాతివానికి శత్రుఘ్నుఁడనియు నామములు పెట్టించెను. ఆమ హామహమునఁ బౌరులకు జానపదులకుఁ గోరినవారికిఁ గోరినయ ట్లమూల్యరత్నాదుల నొసంగెను. ఎల్లరకు నన్నదానము చేయఁ

బడియెను. రాజు విధి ననుసరించి జాతకర్మాదులనెల్లఁ జేయిం
చెను.

ఇట్లు లాకుమారులు నలువురు విధిమంతములగు సంస్కారములచే సంస్కృతులై వసిష్ఠమునియాశీః ప్రభావములఁ గడు నలరారుచుండిరి. ఆకుమారులలో జ్యేష్ఠుఁడగు రామచంద్రుఁడు ధ్వజముభంగి స్వకులముఁ బ్రకాశింపఁజేయుచుఁ దండ్రి కెంతయు నానందమును గూర్చుచుండెను. అంతియకాక బ్రహ్మవలె సర్వప్రాణులకు సమ్మతుఁడై యుండెను. కుమారులందఱు వేదముల నభ్యసించి ధనుర్వేదమునఁ గుశలులై శూరులై లోకహితమును గూర్చుటయం దత్యంతాదరణముగలిగి వేదములభావమును దెలిసికొనినవా రగుటం జేసి జ్ఞానసంపన్నులై సకలసద్గుణములు గలిగి యెంతో వింత గూర్చుచుండిరి.

ఆకుమారులలో రామచంద్రుఁడు సత్య పరాక్రమాతిశయమున వర్తిల్లి కళంకము నెడఁబాసిన చంద్రబింబమువలె నెల్లరకు నిష్టుఁడై ముద్దులు మూటగట్టిన ట్లుండెను. మఱియు నా శ్రీరామభద్రుఁడు గజాశ్వారోహణముల నిపుణుఁడై యురంగమునందు రథముల నెక్కి చరించుప తులయందును మిగుల నేర్పఱియును ఖ్యాతింగాంచి బాణాసనవిద్య యందుఁ గుశలుఁడై పినిమించిన పితృశుశ్రూషాకార్యమున మెలఁకువ గలిగియుండెను. లోకానందకరుఁడగు రామమూర్తికి ననుకూలముగా వర్తించుచు బాల్యమునుండియే స్నేహాతిశయమున నన్న నెడఁబాయక సకలసులలితలక్షణములుగల లక్ష్మణుఁడు వర్తించుచుండెను. తనశరీరమునకంటె నెల్లవిధముల రామునకే మిక్కిలి ప్రియముంగూర్చుచు 'బహిఃప్రాణమా యనునట్లు

లక్ష్మణుఁ డుండెను. రామునకో ప్రాణపదమగు సోదరుఁడు సౌమిత్రి చెంత లేకయున్న నిదురపట్టదు. ఎంతో ప్రియమునఁ దల్లి కౌసల తెచ్చిన మృష్టాన్నమునుగూడ లక్ష్మణుఁడు దగ్గఱ లేనిచోఁ దినకుండును. శ్రీరామమూర్తి యశ్వమునెక్కి మృగయా వినోదమునఁ గలయాసక్తుఁడై నడవుల కరిగినయెడల సౌమిత్రియు ధను రుండై కంటికి ఱెప్పవలెఁ గాచుచు నతనివెంటఁ బోవుచుండును.

శ్రీరాముని లక్ష్మణుఁ డెట్లు సేవించునో భరతుని శత్రుఘ్నుఁ డట్లే కొలుచుచుండును. భరతుఁడు నాతనిపై రామునకు లక్ష్మణునియం దెట్టి ప్రీతకలదో యట్టిప్రీతి యునిచెను. రామలక్ష్మణులు భరతశత్రుఘ్నులు నుద్యుక్తులై యేపనిచేసినను గలిసియే చేయుచుండిరి. ఇట్టి కుమారచతుష్టయముం బడసి దిక్పాలకులు నలువురు తనుంగొలువ నలరు జలజాసనునివలె దశరథుఁడు సంతోషించుచుండెను. కేవల పుత్త్రప్రీతిమాత్రమే కాక వయస్సునకుఁదగినట్లు చక్కనిపాండిత్యమును సంపాదించి సుగుణము లాపాండిత్యమునకుఁ దోడుపడుచుండఁగా నలరుటయుఁ బ్రమాదమునఁ జేయఁదగనికార్య మొనరించినచో సిగ్గుపడుచుండుటయు సుజ్ఞానులను కీర్తినొందుటయు సర్వజ్ఞులను వినుతికిం బాత్రులగుటయు, దూరాలోచనములు గలవారునగుటయు నపారతేజస్సంపన్నులగుటయు మఱింత సంతోషము గలుగఁజేయఁజాలుటం జేసి బ్రహ్మాపదమునంత సంతోషమును దశరథుఁ డనుభవించుచుండెను.

ఎల్లరకును విశేషించి తండ్రికిని సంతోషముగలిగించుచు నాకుమారులు సోమరితనములేక స్మృతులను బురాణేతిహా

ములం జనివి జనకశుశ్రూషానిరతులై ధనురేదమునఁ బండి తులు కూడ నై యుండిరి.

ధర్మాత్ముఁడు గావున నారాజు కుమారులకు నలు రకుఁ గాలముతప్పక యాయాయికార్యములఁ జేయనెంచి యిప్పుడు వివాహోచితవయస్కులగుటఁ దలపోసి వివాహమునుగూర్చి పురోహితుని బంధువులం జేర్చుకొని యాలోచించుచుండెను. మంత్రులు నం దాహ్లాదులై పాల్గొనుచుండిరి. ఆయాలోచ నము కేవల రహస్యముకాక యర్వాజనులవ్రాల సాగుచుండెను. ఎల్లరకుఁ బ్రియమునుగూర్చువారు గావున నెవరుగాని యీ కార్యము మనకేల యనుకొనక వివాహమహోత్సవమును జూడఁగోరియే యుండిరి. కాన సత రమ యీకార్యమును సాగించుట మేలనునూహను గనఁబఱచుచుండిరి. ముదుసలి యగు రాజు వివాహవిషయమునఁ దొందఱపడుట నా యేత రము కాదుకదా.

మహానుభావులారా! ఈఘట్టమున వ్రాయఁదగినవిశేషము లనేకములు గలవు. వానిలోపల ముఖ్య విషయములనే సంగ్ర హముగ విమర్శింతును. యజ్ఞములన్నియుఁ బూర్తికాఁగా నయోధ్యా నగరమును రాజు సకుటుంబపరివారముగాఁ బ్రవే శించెను. ఎల్లవారు తమస్థానములకుం బోయిరి. ఋశ్యశృంగ మునియుఁ దాఁజేయఁదగుకర్మమును శ్రద్ధమై నిర హించి మామగారితోడ శాంతాసహితుఁడై యంగదేశమునకుం బోయెను. అంతఃపురమున నందఱు సుఖసాగరమున నోల లాడుచుండిరి. దశరథపత్నులు మూవురు పుత్త్రకామేష్టి పూర్తి యైన మూఁడవమాసమునఁ జూలుదాల్చిరి. "చిరేణ గర్భాః

ప్రతిపేదిరే తదా" అనునదియే యీమాటకు నాధారము. పాయసభక్షణానంతరము ఋతువు లాఱు గతించెను. త్రేతా యుగాంతమున నాఱుఋతువులను విభాగము కలదని మన మెఱుంగవలయును. "ద్వాదశమాసాః పంచర్తవః" అన్న శ్రుతివాక్యము ననుసరించి ఋతువు లైదుండునని స్పష్టము. కాలమునుబట్టి యాఱుగామార్పఁబడినవి. ఎప్పుడు? అని ప్రశ్నించిన నీదినమున నని సమాధానముచెప్ప నెందు నాధారములు నాయెఱింగినంత దనుకఁ గనఁబడలేదు. పండ్రెండవమాసము చైత్రమాసమయ్యెను. వైశాఖమాసమునఁ బాయసము లభించెనని మన మూహింపవలయు. చైత్రమాసమున ననఁగా వసంతర్తువునందు నని యర్థము. వసంతర్తువునఁ దొలినెల యగుచైత్రమున శుక్లపక్షమునందుఁ దొమ్మిదవతిథియందు భగవంతుఁ డావిర్భవించెను.

'చైత్రేనావమికేతిథౌ' అని మూలమునఁ గలదు. శుక్లపక్షమని యెట్లు తెలుననఁగా జంద్రుఁడు గురువుంగూడి కర్కాటకమున నుండెననియు, సూర్యుఁడు మేషరాశియం దున్నవాఁడనియుఁ జెప్పఁబడినందున శుక్లపక్షమనియే స్పష్టమగును. చైత్రశుక్లనవమీతిథియందుఁ బునర్వసూనక్షత్రమునందుఁ గర్కాటకలగ్నమున ననఁగా నాల్గవలగ్నమునందు శ్రీరామమూర్తి జన్మించెను.

"నక్షత్రే ఽదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు,
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతావిందునా సహ." ౯
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతం,
కౌసల్యాజనయద్రామం సర్వలక్షణసంయుతం." ౧౦

అని మూలము. నక్షత్రమును జెప్పుచు నదితి యేనక్షత్రమున కధిదేవతయో యానక్షత్రము అనుటచేత నదితి దేవతాకము పునర్వసువనుజ్యోతిశ్శాస్త్రము ననుసరించి నిశ్చయింపవచ్చును. ఇది ప్రాతీతికార్థము. విశేషార్థమేమనఁగా భగవంతుఁడు రాముఁడని యంగీకరించువారు కౌసల్య యదితి యని యంగీకరింపవలయు. కశ్యపముని దశరథుఁడని యొప్పుకొనవలయును. ఈయర్థమును గనఁబఱచుటకే "అదితే దైవతే నక్షత్రే" అని వాల్మీకి ప్రయోగించెను. లేకున్న "పునర్వసాఖ్యనక్షత్రే" అని యుండును. ఈయర్థము శ్రీకృష్ణజననమునఁ గలదు. దేవకీదేవి యదితి యని. కావున నిందును దదర్థమే మన మూహింపవలయును. "వాక్పతావిందునా సహ" అనుటంబట్టి చంద్రుఁడు కర్కాటకమున నున్నవాఁడుగావునఁ బునర్వసూనక్షత్రచతుర్థపాదమున నని యర్థము. "కర్కాటే లగ్నే" అను పదముల నొకవిశేషార్థము కలదు.

"పిత్తానిలౌ ధాతుసమః కఫశ్చ త్రిశ్లేషతస్సూరిభిరూహనీయాః,
రాజన్యవిట్శూద్రధరాసురాశ్చ సర్వం ఫలం రాశ్యనుసారతస్స్యాత్."

అని తాజికనీలకంఠీయమునఁ గలదు. కర్కాటకలగ్నము కఫప్రకృతికము. అందు జన్మించువారు కఫప్రధాను లగుదురు. కఫధాతువు శంకరదేవతాకము. దాన శ్రీరామమూర్తి దుష్టసంహారార్థ మవతరించెనని యర్థ మగును. కటకలగ్నము విప్రజాతి కలది. అందు జన్మించువారలు బ్రాహ్మణస్వభావు లగుదురు. ఆపద్ధతి ననుసరించిన శ్రీరామచంద్రునిహృదయ మతికోమలమై వెన్నవలెం గరంగునది యని యేర్పడును. ఒరులకష్టములుఁ జూడఁజాలని కరుణాసముద్రుఁడని సారము. అధర్మప్రవర్తకుల

యందుఁదప్ప నితరులయం దారాముమూర్తిహృదయము వెన్న వంటిదని దీనినుండి తేలెడుసారము.

కర్కాటకలగ్నము చరలగ్నము. అనఁగా జరప్రకృతిక మని భావము. "చరగతి భక్షణయోః" అన్న ధాతువు ననుసరించి గమనము దనుజసంహారముచేయ నవతరించెనని సారము. కర్కటలగ్నమనుటచేత పైనుదాహరించిన రెండుకారణములు చేయుస భావముగలవాఁడనుటయేగాక కార్యంబుతటి దప్పఁ దనశక్తి నితరులకుఁ దెలియనీయఁడని భావము. కర్కాటకము వివరమున నంతర్హితముగ నుండి తన్నేజంతువైన బయటికి వచ్చినప్పుడు చంపఁదలంచుకొన్నచోఁ దనసూక్ష్మాగ్రపాదముల నొక్కును. అట్లే వలయునని యమములుచేయ నూహింపక ధర్మథంసకులగుదురేని వారిం బోడవడంపఁ బ్రయత్నించు స భావముకలవాఁడని యీచోట మనము గ్రహింపవలయు.

నవమీతిథి ఉపస్తమనంబడును. స్తశబ్దమునకు 'నియతః కృతకల్పనః కల్పనం సామర్థ్యం తదస్య శిష్టః" అని శబ్ద కల్పద్రుమమునఁ గలదు. సరశబ్దసంబోధినియందు నిట్లే యున్నది. ఉపస్త మనఁగా నధికసామర్థ్యవిశిష్టుఁడని యర్థమగును. ఈపే రెట్లువచ్చెనని యడుగవచ్చును.

"సంజ్ఞానం విజ్ఞానం ప్రజ్ఞానం జానదభిజానత్,
సంకల్పమానం ప్రకల్పమానముపకల్పమానముపక్లప్తం క్లప్తం,
శ్రేయో వశీయ ఆయత్సంభూతం భూతమ్."

అని వేదమున శుక్లపక్షతిథినామములు చెప్పఁబడినవి. కావున నవమీతిథియందుఁ బుట్టిన రామచంద్రుఁడు అధికసామ

విశిష్టుఁడు కాఁగలఁడన్న కారణముచేతనే నవమీతిథియం దుదయించెనని భావము. దీనింబట్టి తిథియు నక్షత్రము శ్రీరామావతారమునఁ జేయఁగలకార్యములివి యని సూచించెడిని. సత్యముగా నీవిషయము నపేక్షించినఁ గౌసల్య యదితి యనియు దశరథుఁడు కశ్యపుఁడనియు వారిగర్భముననే శ్రీమహావిష్ణువు జన్మించినట్లు నటించెననియు ననఁగా శిశురూపమున నగపడెననియు నంతియకాని గర్భవాసదుఃఖ మనుభవింపలేదనియు నీయవతారమున దేశసంచారము దుష్టదానవసంహారణము చేయుకార్యములనియుఁ దోఁచుచున్నవి.

శ్రీరామావతారకాలికగ్రహసంపత్తి.

దీనింగూర్చి రవంత వ్రాయుదును. "పంచసు గ్రహేషు సోచ్ఛసంస్థేషు" అన్నదాని నాలోచించిన సూర్యాంగారకగురుశుక్రశను లుచ్ఛరాసులయందున్నవారని తేలెడిని. చంద్రుఁడు గురువుంగూడి కర్కాటకమున నుండెను.

శు	ర	బు	
			గు చ ల
కు			
		శ	

ఇట్లు గ్రహచక్రమున్నతఱి నవతరించెను. ఉచ్ఛసంస్థ లనఁగాఁ

బరమోచ్చభాగములయం దున్నవారనియు నూహింపవచ్చును. బుధుఁడు వృషభమున నున్నవాఁడని యెట్లు తెలియఁదగి యుండునని ప్రశ్నించువా రున్నచోఁ బె లమాటలంబట్టియే యనవలయును. వృషభరాశియం దున్నఁగాని పరమాయుర్దా యము రాదనుట సత్యము. శ్రీరామమూర్తి పెక్కువేల యేండ్లు భూలోకముననుండుట కీగ్రహస్థితి చాలదు. దశరథుని యాయుర్దాయమున నమితాయుర్యోగము వ్రాసి యుంటిని. అదియుఁ బరమేశ్వరుజాతకమునఁ బనికిరాదని నాయాశయము. సర కారణుఁ డగుభగవంతునకీజాతకఫలము లేల? అన్న నౌననవలయును.

ఈయైదుగ్రహము లుచ్చరాసులయం దుండఁగా భగ వంతుఁ డవతరించెను. కొంద ఱీజాతకమునుబట్టి యారామ మూర్తిచరిత్రలకుఁ దగినఫలముల నెట్లో చెప్పుదురు. కాని ప్రాకృ తులకుంబలె భగవంతునకు ఫలస్తుతులు చెల్లవు అఘటనాఘటన సమర్థుఁడుకదా శ్రీరామమూర్తి. సూర్యుఁడు మేషరాశియం దుండఁగా నవమీతిథియందుఁ బునర్వసునక్షత్రముండుట సంగ తమా యన్నప్రశ్నము గలదు. అది యిప్పటివాడుకనుబట్టి చూడఁగా నసంభవమే. ఏనాఁడును రాదన వలయును. సూర్యుఁడు మీనరాశియందుండఁగాఁ జైత్రశుక్ల నవమి యందుఁ బునర్వసువచ్చును. మేషమున రవియుండఁగా రా దగదు. మహర్షివాక్య మెట్లు సంగతం బగును.

ప్రారంభస్థానము చలనములేదని చాలకాలము నమ్మి యుండిరి. కొంతకాలమునకు మహాత్ములు గ్రహగతులం బరిశీలిం పఁగా సరిపడకపోయెను. నిపుణముగాఁ బరీక్షించిరి. తుదకు

ప్రారంభస్థానమునకుఁ గతిగలదనిరి. దానికి "అయనగతి" యని నామకరణముచేసిరి. శాలివాహనశకము ౪౧౯ యం దని కొందఱు ౪౨౧ సంవత్సరము నని కొందఱు ౪౪౪ వత్సరము నని కేశవదైవజ్ఞపుత్త్రుఁడు గణేశదైవజ్ఞుఁడును దమసిద్ధాంతమును దెలిపెరి ఆనాఁడుమొదలుకొని అయనమని సంక్రమణమని రెండుగా సూర్య రాశిప్రవేశమును భాగించిరి. ఈకల్పనము నంగీరింపక విడువ నవకాశములేకపోయెను. దానిగతి యెంత కాలము ముందో జరగెను. అప్పటిపరీక్షలోని విషమ కారణములం బట్టి యూహించిరి. సూక్ష్మతమమతులు గావున భాస్కరాచార్య ప్రభృతులు పరీక్షాఫలముగా సిద్ధాంతముచేసిరి. ఈ రెండుకాలములు ముఖ్యములే యనిరి.

ధర్మశాస్త్రకర్తలుకూడఁ దదనుసారముగాఁ గర్మాచరణ కాలములను వానిఫలములను జెప్పిరి. *

---

*వృద్ధవసిష్ఠః. అయనే కోటిపుణ్యం చ సహస్రం విషువే ఫలం,
షడశీత్యాం సహస్రం తు ఫలం విష్ణుపదేష చ. ఇతి

మేషాదిసంక్రాంతయో యస్మిన్ దినే భవంతి. తతః ప్రాక్పశ్చాద్వా తాత్కాలికదృగ్గణితాగతసంఖ్యాకదినే మేషాయనం వృషభాయనమిత్యేవం తత్తత్సంక్రాంతినామాంకితమయనం భవతి. తస్మిన్నయనే స్నానాదిపుణ్యమాహ జాబాలిః, సంక్రాంతిషు యథాకాలస్తదీయేఽప్యయనే తథా, అయనే వింశతిః పూర్వా మకరే వింశతిః పరా ఇతి. మకరవ్యతిరిక్తైకాదశసంక్రాంతి సంబంధిష్వయనేషు తత్తత్సంక్రాంతివత్పుణ్యకాలోఽవగంతవ్యః. మకరే సంక్రాంతిసంబంధిన్యయనే తత్సంక్రాంతివైలక్షణ్యం, తథా మకరాయనే ప్రాచీనా వింశతిఘటికాః. మకరసంక్రాంతౌ తు పాశ్చాత్యాం వింశతిఘటికాః పుణ్యాః, ఏతేన దృగ్గణితాగతమయనం సిద్ధాంతగణితాగతాసంక్రాంతిశ్చేతి పృథక్పుణ్యకాలావర్థాత్సిద్ధౌ. అని కాలమాధవీయము.

క్షిట్లయనమునకు సంక్రమణమునకు వేలువేలుగాఁ బుణ్యకాలములు చెప్పఁబడినవి. ప్రాచీనములగుస్మృతులయం దిట్టిభేదము కానరాదు. కాఁబట్టి యీభేద మించుమించుగాఁ బదునాల్గు వందలసంవత్సరములనుండి కల్గినది. అంతకుఁబూర్వ మీభేదము కనుఁగొనఁబడలేదని యూహింపవచ్చును. ఏకాలమున నీభేద మున్నయట్లు దైవజ్ఞులు కనుఁగొనిరో నాటింగోలె నీరెండును గర్మాచరణయోగ్యములని స్పష్టపఱచిరి.

శ్రీరామావతారకాలమునం దయనమే ప్రధానముగ నుండెను. దానికే సాయన మనిపేరు. మేషతులాయనప్రవేశదినములయందే దినరాత్రప్రమాణములు సమానముగా ముప్పదిఘటికలుండును. మేషతులాసంక్రాంతిదినములయం దట్లు సమానముగా నహోరాత్రప్రమాణము చూపట్టదు. కావునఁ బూర్వకాల మీభేదము లేదని స్పష్టమగును. పదార్థాయనాంశములకు మున్ను సాయనమే వ్యవహరింపఁబడుచుండెను. కాన నారీతిగా లెక్కించినఁ జైత్రశుక్లనవమినాఁడు పునర్వసూనక్షత్రము గలుగుట కేలాటిశంకలులేవు అయనసంక్రమణములకుంగల యీభేదమును గుఱితించిన వాల్మీకివచనమునఁ బ్రమాద మేమాత్రము లేదని స్పష్టమగును. ఆకాలము గ్రహసంచారములకు నిప్పటివానికిఁ జాల వ్యత్యయము కలదు. కావున నిప్పటివా రామహామునివాక్కులఁ బ్రమాదము లున్నవని పలుకరాదు. ఎన్నియో లక్షలసంవత్సరముల క్రిందట గ్రహచర్యను మన మిపు డాలోచించి లోపము లున్నవనరాదు ఎందే నుండఁగూడదా యన్న లేదనరాదుగాని యీచోటఁ గానరాదు.

ఇట్టు లైదుగ్రహములు పరమోచ్చభాగములనుండఁగా నస్తాదిదోషములులేని మధ్యాహ్నకాలమున మహాత్ముఁడు రామచంద్రుఁడవతరించెను. తిథినక్షత్రలగ్నములు భగవంతుని ప్రవృత్తి కనుకూలములుగాఁ గుదిరెను. కాలము "అభిజిత్సర్వదోషఘ్నః" మ్మను న్యాయము ననుసరించియే కుదిరెను. ఆపరమాత్ముని యాశయ మప్రతిహతముకదా. ఎట్లు తలంచిన నట్లే సాగుచుండును.

"విష్ణోరర్ధం మహాభాగం పుత్త్రమైక్ష్వాకవర్ధనమ్."

భగవదంశమున సగము రామమూర్తిగా నుదయించెను. తిలక వ్యాఖ్యానమునందు 'శంఖచక్రానంతవిశిష్టస్య విష్ణోరిత ర్థః. అ ంకించిన్న్యూనమ మిత ః శంఖచక్రాదేరభావాదితిభావః' అని కలదు. భగవంతు డనఁగ శంఖచక్రానంతులతోఁ గలిసిన వాఁడని దానితాత్పర్యము. శ్రీరామావతారానంతరము భరతుఁడు జన్మించెను. పాయసప్రదానము కౌసల తరాత సుమిత్రకే గల్గెను. తరాతఁ గైకేయికి దొరకెను. మరల సుమిత్రకు దొరకెను. కావున సుమిత్ర పుత్త్రులం గనవలసియుండెను. రెండవది భరతజన్మముగా నిందుఁ గలదు. ఏలయనఁగా సుమిత్రకు యమళసంతానము కలుగవలయును. కవలలో నొక్కరి తరాత రెండవదినమో మూఁడవదినమో రెండవవాఁడు పుట్టు నాచారములేదు. కావున ముందు భరతజన్మము చెప్పఁ బడినది.

"భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః,
సాక్షాద్విష్ణోశ్చతుర్భాగస్సర్వైస్సముదితో గుణైః." ౧౩

"భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః,
సాక్షా ద్విష్ణోశ్చతుర్భాగస్సర్వైస్సముదితో గుణైః." ౧౨

ఈరామాయణమున "సత్యపరాక్రమః" అనువాక్యము పెక్కుతావులఁ గలదు. అందొక్కవిశేషము కలదని యూహింపవచ్చును. సత్యమగుపరాక్రమమనికాదు. సత్యయుక్తమగు పరాక్రమమన్న స్పష్టముగా నుండును. కైకేయి కొడుకుం గాంచెను. ఆతఁడు సత్యపరాక్రముఁడు. సకలసద్గుణభూయిష్ఠుఁడు భగవదంశమున నాల్గవభాగము కలవాఁడు. భరతుఁడు పాంచజన్యావతారము. పిదప సుమిత్ర యిరువురు తనయులం బ్రసవించెను. భరతుఁడు పుష్యనక్షత్రమున జన్మించెను. లక్ష్మణశత్రుఘ్ను లాశ్రేషయం దుద్భవించిరి. భరతుఁడు మీనలగ్నమున ననఁగా దెల్లవాఱుజామునఁ గల్గెను. లక్ష్మణశత్రుఘ్నులు కటకలగ్నమున నవతరించిరి. ఈనలువురజననము నవమీదశమీతిథులయందని యెఱుంగవలయును కుమారులు నలువురు పూర్వోత్తరప్రోష్ఠపదరూపములు నాలుగునక్షత్రములు. వానివలె నుండిరనఁగా నెల్లరొక్కరీతిగా నుండిరని భావము.

రాజు జాతకర్మాదికర్మకలాపములు యథావిధి నెఱవేర్చెను.

"నామధేయం దశమ్యాం తు ద్వాదశ్యాం వాస్య కారయేత్,
పుణ్యే తిథౌ ముహూర్తే వా నక్షత్రే వా గుణాన్వితే." ౩౦

మను. ౨ అధ్యా.

పదియవపండ్రెండవదినములలో నామకరణము ది జులందలు చేయవచ్చును. అట్లుకాదేని తిథివారనక్షత్రలగ్నశుద్ధులు

గలకాలమునం దెప్పుడుగాని చేయవచ్చునన్న నియమము ననుసరించి యథాకాలమున నే విధిమంతముగా నొనరించెను. వసిష్ఠ మహామునియే నామముల నిర్ణయించెను. పౌరోహిత్యమతినింద్యమైనను మనస్సున నేవాంఛగలిగి యావసిష్ఠమహాముని యింతకాలమునుండి వేచియుండునో యాపరమపురుషుం డవతరింపఁగాఁ దనయదృష్టము ఫలించెనని మహోత్సాహమున నామకరణము చేసెను. రామ భరత లక్ష్మణ శత్రుఘ్ను లను పేరుల నానలువురకుఁ బెట్టెను. ఆపేరు లాకుమారులకు సర్వవిధములం దగియుండెను. వారు సర్వజనప్రియంకరులై పెరుగుచుండిరి. లక్ష్మణుఁడు రామచంద్రుని, శత్రుఘ్నుఁడు భరతు ననుసరించి వర్తిల్లుచుండిరి. ఈప్రవర్తనము లోకోపకారమునకే యని యెఱుంగవలయును. భరతశత్రుఘ్ను లొకటిగానుండకయున్నఁ గొన్నిబాధలు కలుగును రామలక్ష్మణులు బాల్యమునుండి విడువక మెలంగుచుండినఁగాని యరణ్యగమనమున కనుకూలము కాదు.

శ్రీరామాదులబాల్యము.

శ్రీరామమూర్తి యందఱకన్నఁ దండ్రి కధికసంతోషప్రదుఁ డయ్యెను. తక్కినవారి కెల్లరకుంగూడ బ్రహ్మదేవుని వలె సమ్మతుం డయ్యెను. అనఁగా వసిష్ఠమహాముని దివ్యజ్ఞానసంపన్నుఁడు గావున నాలోచించియే నామధేయమును దెలిపెను. రామశబ్దమునకు యోగులమానసవీథిఁ గ్రీడించువాఁ డనఁగా నితరులకుం జెప్పనేల? బ్రహ్మదేవుఁడు దేవదానవుల యందు సమమగు నభిమానముకలవాఁడు. రాము నాతనితోఁ బోల్చుటచేత రామునియాగ్రహము దుర్వృత్తిపైననేగాని

దానవజాతిపైన లేదనియు నధర్మధ్వంసనముచేయ నవతరించె ననియు నధర్మచిత్తులుగాని రాక్షసులఁ బ్రేమించుననియుఁ దేలెడిని.

ఈనలువురుసోదరులును శూరులును లోకహితాభిలాషులునై యుండిరి. లోకహితమనఁగా నసాధువిధ్వంసము, సాధుపాలనముకదా. ఆకార్యమునకే యవతరించినపుడు తత్ప్రీతియుండుట సాధారణమే యనవలయు. రాముఁడు సత్త్వపరాక్రముఁడని రామాయణమున నెన్నియో తావులఁ గనఁబడియెడిని. సత్త్వము పరాక్రమము ననునీరెండును గలవాఁడని గ్రహింపవలయును. పరుల నాక్రమించుశక్తియేకదా పరాక్రమ మనఁబడును. పరులనఁగా ధర్మద్వేషులనిభావము. సత్త్వమును స్థాపించి ధర్మద్వేషుల నాక్రమించి యనఁగా నణంచి తనరాకకు ఫలము గలిగించువాఁడనియే దీనిసారము. "శశాంక ఇవ నిర్మలః" కళంకములేని చంద్రునింబోలి సర్వలోకమున కిష్టుఁడని యున్నది. అనఁగా శ్రీరాముని ప్రవృత్తి ..వలన్యాయసమ్మతమనియుఁ గావున నెల్లరకు నిష్టుఁడయ్యెననియు గ్రహింపనగు. ఈవిషయమున ననేకోదాహరణములు ముందు కనఁబడును. కాన నిపుడు చర్చింపక వదలుదును. చంద్రోపమానమున రాముని రాజ్యపాలనము చల్లఁగా నుండుననియే దీని సారము. కావుననే రామచంద్రుఁడని రామభద్రుఁడని ప్రఖ్యాతములగు నీనామధేయములే భక్తులకెల్లఁ బారాయణార్హములయెను.

"యదా హి హయమారూఢో మృగయాం యాతి రాఘవః,
తదైనం పృష్ఠతోఽన్వేతి సధనుః పరిపాలయన్." 30

రామచంద్ర ప్రవృత్తిని వాల్మీకిముని తెలుప నారంభించి యటవీసంచారమే తొలుత నారంభించెను. దీనింబట్టియే యరణ్యవాసమే రామునిచరిత్రమునఁ బ్రధానమైనట్లు కనుపట్టు. లక్ష్మణుఁడు ధనుర్ధారియై రామరక్షణాసక్తిని వెనుకనే పోవుచుండును. అనుటంబట్టి భావివనగమనమునకు లక్ష్మణుఁడు సాయముకాఁగలఁ డనుభావము సూచితము. భగవత్సేవకే కాంతవాసమే ప్రధానము. అరణ్యములు మఱెంత ముఖ్యములు. కావుననే మహర్షు లడవుల నుందురు. జనసంసర్గము భగవత్సేవా ప్రతిబంధకము. ఏకాంతవాసమే యందులకు ముఖ్యము.

"తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే." ౧౨
గీత ౬ అధ్యా.

అను శ్రీకృష్ణవాక్యమే యిందులకుఁ బ్రమాణము అరణ్యవాసము ప్రధానమని యిందు లేదే యని కొందఱు ప్రశ్నింతురేమో. "యతచిత్తేంద్రియక్రియః" అన్నవాక్యమునుబట్టి జనసంసర్గము చిత్తేంద్రియక్రియలు నియమింప బాధకము కావున నేకాంతవాసమే దీనికిం బ్రధానమని తేలుచున్నది. కావున నేచోట మనశ్శాంతికి బాధకములగు జనసంసర్గాదు లుండవో యాచోటు విజనమే యని స్పష్టమయ్యెడిని. అరణ్యమే యట్టిదని మన మూహింపవచ్చును శ్రీరాముఁడు లక్ష్మణసహితుఁడుకాక వనమునకుఁ బోవకుండుటయేగాక తల్లి ప్రియమగు నాహారమునుబెట్టినను లక్ష్మణుఁడులేక భుజింపకుండును. అన్నసూక్తి రామలక్ష్మణులకుంగల నిరంతరసంగతిని దృఢపఱచుచున్నది.

"స చతుర్భిర్మహాభాగైః పుత్రైర్దశరథః ప్రియైః,
బభూవ పరమప్రీతో దేవైరివ పితామహః." ౩౧

అన్న వాల్మీకివాక్యముబట్టి యాలోచించిన దశరథుఁడు కశ్యపమునియే యని స్పష్టమగును. దేవతలతోఁగూడిన బ్రహ్మవలె ననఁగా నిదియేకదా. కశ్యపుఁడని యెట్లగు ననఁగా నవబ్రహ్మలలోఁ గశ్యపముని యొకఁడు కదా. అదృష్టవంతులై ప్రియులగు తనయులతోఁగూడిన రాజు బ్రహ్మవలె నుండెననఁగా నీభావము తోఁపదనుట సంగతము.

"హ్రీమంతః కీర్తిమంతశ్చ సర్వజ్ఞా దీర్ఘదర్శినః."

మనుష భావము కలవారలగుటఁ బ్రమాదము మానవసహజధర్మమగుట నేమైనఁ జేయఁదగనిపని బాల్యమున నొనరించిన దానికి లజ్జించుచుఁ గీర్తిమంతులై సర్వజ్ఞులై దూరాలోచనము చేయఁజాలి యాంతనయు లుండిరి. అనుటచేతనే సామాన బాలకులుగాక సరశక్తిసంపూర్ణ లగుమహాపురుషులే యని స్పష్టము. సరశం మెందునుగాని యేబాలునివిషయమున నైన నుపయోగింపఁదగినదియా. కావుననే మహాముని వాల్మీకి తత్ప భావమును బాల్యవర్ణనముననే తేటపఱచెను.

"తే చాపి మనుజవ్యాఘ్రాః వైదికాధ్యయనే రతాః,
పితృశుశ్రూషణరతా ధనుర్వేదే చ నిష్ఠితాః." ౩౫

ఆమనుజలలాములు నలువురును వేదసంబంధములగు ననఁగా స్మృతిపురాణేతిహాసములఁ బఠించుటయందాసక్తిగలవారలై పితృశుశ్రూషాసక్తిగలిగి ధనుర్వేదమునందును నిష్ణాతులై యుండిరి. వేదస్మృతిపురాణాదులయందును బితృశుశ్రూషయం

దును దానితరాత ధనుర్వేదయందు నాసక్తులని యర్థము. కావుననే లోకమున ధర్మము స్థాపించునాసక్తి మొదటిదిగా దానింబోలినది జనకసేవగా భావించువారని ధనుర్వేదము వారికి నంత ప్రధానము కాదనియుం దేలెడిని. దుష్టశిక్షకునది ప్రధానముకాదా యందురేని వారు స్మరించినంతనే దివ్యాయుధములు మూర్తిమంతములుగం దోంచును. లోకమునకుం దాము తెలుపంబగిననీతులు శ్రుతిస్మృతిపురాణాదిపఠనాసక్తియు దానికి ఫలముగాం బెద్దలను సేవించుటయు నగునుగాన వానిం బ్రధానముగా నాచరించుచుండిరని సారము గ్రహింపవలయును ఇట్లు సర విధముల నొప్పియున్న యకుమారులకు నివాహము చేయంగోరి వసిష్ఠాద్యుపాధ్యాయులను మంత్రులను గూడి యాలోచించుచుండెను. రాజు కడుంగడు వృద్ధుండగుటయే యిందులకుం గారణమని యూహింప నవకాశముకలదు. ఆవిషయము తరాతికథవలనం దెలియంగలదు. దాని నాలకింపుండు.

విశ్వామిత్రాగమనము.

ఇట్లు దశరథుం డెల్లరంగూర్చుకొని యాలోచించుచుండంగా మహత్తరతేజుండు మహామునియు నగువిశ్వామిత్రుం డరుగుదెంచెను. రాజును జూడంగోరిన యామునివరుండు ద్వారపాలకులను జూచి కుశికవంశమున జన్మించిన గాధినందనుండు విశ్వామిత్రుం డనుముని వచ్చి దర్శనమును గోరుచున్నవాండని తెలుపుండు. అనువాక్కులు వినంబడినతోడనే వారందఱు తొందఱయు భయమును గలిసికొనంగా లోనికిం బరుగిడి పోయి యిక్ష్వాకువంశభూషణమగు దశరథునకు

మహాముని రాక నెఱిఁగించిరి. ఆవాక్యముల విని దశరథుఁ డా నందపరవశుఁడై సమాహితుఁడై పురోహితుఁడగు వసిష్ఠ మహర్షింగూడి బ్రహ్మ రాఁగా బృహస్పతింగూడి దేవేంద్రుఁ డెదురుగాఁ బోవునట్లు మహర్షి కెదురుగాఁ బోయి బ్రహ్మతేజ ముల వెలుంగుచు సద తాచరణపరాయణుండయి యలరారు నామహాముని జూచి హర్షముచేత ముఖము చెన్ను మీఱ నవి శ్వామిత్రునకుఁ బురోహితునిచే నర్ఘ్య మిప్పించెను.

విశ్వామిత్రుఁడు శాస్త్రవిహితమార్గమున రా జిప్పించిన యర్ఘ్యమును గ్రహించి యారాజుతో రాజేంద్రా! క్షేమమా! కోరికలెల్లఁ గొఱంతలేక పయింబయి నొడఁగూడుచున్న వేకదా. ధర్మపాలనమున నీపురము ధనాగారము దేశము నేయుపద్రవ ములు లేక యున్నవియే కాదా. మీవారికెల్ల క్షేమమే కద. సామంతు లుచితరీతి మెలంగుదురు కదా. దైవకర్మములు మానుషకర్మములు (యజ్ఞము దేవతార్చనాదికములు. అతిథి సత్కారసామదానాదికములు) చక్కఁగా నీచే నాచరింపఁబడు చున్నవియే కాదా. అని ప్రశ్నించెను. తరా త నావిశ్వామి త్రుఁడు వసిష్ఠుని సమీపించి యమ్మునిని, అందున్న తక్కిన వామదేవాదిమునులను మహానుభావులను న్యాయము నించుక యేఁ దప్పకయుండఁ గుశలము లడిగెను. ఇట్లు తమ్మెల్ల మర్యా దగా నడుగ వా రానందించి రాజసభను జేరి యర్హాసనముల నాసీనులయిరి. మహాబుద్ధిగలయారాజు దేహము పులకాంకుర ముల నిండియుండ నమ్మునివతంసుం బూజించి మహాత్మా! తమ రరుదెంచుట యమృతము లభించినట్టిది. నిర్జలదేశమున మంచి

వాన కురిసినట్లే. చిరకాలము సంతానములేనివారికి సజాతీయ దారయందుఁ బుత్త్రలాభము లభించినట్టిది. పోఁగొట్టుకొన్న పెన్నిధి మరల లభించినట్టిది. మహాభ్యుదయకాలమున నిర్భరానందము కలిగినట్టిది. ఇది నాకుం గలనమ్మకము. నీకు స్వాగతమగుంగాక. బ్రహ్మమునీ! మీమదింగల పరమవాంఛిత మెద్ది? దాని నేనెట్లు తీర్పవలయును? పాత్రభూతుఁడవుకదా. నాయదృష్టవశమున నిచ్చోటికి నీవే వచ్చితివి. ఇపుడు నా జన్మము ఫలించినది. తొలుత రాజర్షివై మహత్తరతపస్సంపదచేఁ దేజస్సు వెలుంగు బ్రహ్మర్షివైతివి. కావునఁ బెక్కురీతులఁ బూజుండవు. మీరాక యత్యద్భుతము. ఇంతకంటె నన్నుఁ బరమపావనునిగాఁ జేయునది మఱేమియుండును? మీదర్శనమున నీ కులము పావనంబయ్యెను. ఏ కార్యము నామూలమున సాధింపఁగోరి యిచ్చటికి వేంచేసితిరో యను గ్రహించి సెలవొసంగుదురేని దాని నెఱవేర్పం గోరుచున్నాఁడను. నావలన మీకార్యము నెఱవేఱునో నెఱవేఱదో యను సందియ మందకుము. నాపాలిటిదైవ మనఁగా మీరే. కాఁబట్టి యించుక యేలోపము రాకయుండ నెఱవేర్పఁజాలుదును. మీ రరుదెంచుటయే నాకు మహాభ్యుదయము. మఱియు నుత్తమతమధర్మమంతయు నాకు లభించినది అని చెవులకు మనస్సునకును హితమగుచు వినయముతోఁగూడిన యామతిమంతునివాక్కుల నాలకించి మహాగుణసంపన్నుఁడగు నాముని మిక్కిలి హర్షంబునొందెను.

విశ్వామిత్రుఁడు రాముని బంపుమని యడుగుట.

* కౌశికుఁ డాశ్చర్యకరమగు దశరథునివాక్యముల విని పులకితాంగుఁడై మహాతేజుఁడు గావున నిట్లు సంభాషించెను. రాజేంద్రా! సద్వంశమునఁ బుట్టి వసిష్ఠమునియంతవాని యుపదేశమునొందిన నీకే యిమ్మాట పలుకందగునుగాని యింకొకనికిం దగదు. ఇది యసత్యము కాకయుండఁజేయ నీ వంగీకరింపవలయును. సత్యసంధుఁడవు. కాఁబట్టి పలికి బొంకవు. ఇఁక నావచ్చినకార్యమును వినుము. నే నొక్క ఫలముఁ గోరి యయ్యది లభింప నొకయాగము చేయఁబూనితిని. దాని కొకవ్రతమును సాగించుచున్నాఁడను. కామరూపులగు దానవు లిద్దఱు నాపూనిన మహాకార్యమునకు నంతరాయమును గల్పించుచునే యుందురు. వ్రతముకూడ మిక్కిలిసాగించితిని. కాన నిలుపఁదగదు. పూర్తినొందింపవలయునని పూనుకొనఁగా బలశాలురగు మారీచసుబాహువులు మాంసమును రక్తమును నాయజ్ఞవేదికపైఁ గురియింతురు. ఇంచుక కొఱఁతగానున్న నావ్రతమయ్యది యీదుష్కార్యమున నిష్ఫలము కాఁగా శ్రమంపడియు నిరుత్సాహుఁడనై యచ్చోటువదలి వచ్చినాఁడను. రాజచంద్రా! తపశ్శక్తి వారినేల శపించి వ్రతము సాగింపరాదు.? అని యందువేమో † వారిపై నిపుడు కోపింపవలనుపడదు. యజ్ఞకార్యమున నుండునపుడు కోపము నొందఁగూడదు. కావున నేను వారికి శాప మీయఁజాలకయున్నాఁ

---

* ఈభాగము బాలకాండము పందొమ్మిదవసర్గమునుండి కైకొనఁబడినది. † నచమే క్రోధముత్స్రష్టుం బుద్ధిర్భవతి పార్థివ, తథాభూతాహి సాచర్యాన శాపస్తత్ర ముచ్యతే. ౭. అని మూలము.

డను. కావున నాకార్యము నీవలననే కావలసియున్నది. ఏమో యని యనుమానింపకుము. అది స్వల్పకార్యమే నీకగును! ఏమందువా. చక్కఁగా నాలకింపుము.

సత్యపరాక్రముఁడగు నీజ్యేష్ఠకుమారుని రామచంద్రుని శూరాగ్రేసరుని గాకపక్షధరుండని (కపోలములకుఁ జెంతనుండు శిఖ కాకపక్షము) యూహింపక నాకొసంగుము. బాలుఁడు కదా యీకార్యము నొనరింపఁగలఁడా యనుసందియ మూనకుము. నేను నీవలె రక్షించుచుండఁగా నీరాముఁడు (స్వకీయ) వైష్ణవతేజమున నెందఱు రాక్షసులు యజ్ఞవిఘ్నకర్తలు వచ్చినను ద్రుంపఁగలఁడు. *రాజా! నే నీరామునకు ననేకమార్గముల శుభమును గల్గింతును. దాన నీకుమారుఁడు ముల్లోకముల యందుఁ బ్రఖ్యాతిం గాంచును. ఆమారీచసుబాహువు లీతని మారొక్కని క్షణమైన నిలువంజాలరు. ఈరాముఁడుతప్ప వారి నింకొక్కఁడు వధింపఁజాలఁడు. నాకుమారుఁడు శూరుఁడే యగుఁగాక. ఐన మహావీరవంతులగువా రోడుదురా యని సంశయమూనకుము. వీర గరితు లేవారలైనను బాపమతులు గావున నకాలకరణమునఁగాలపాశములకుం దగులొక్కనియున్న వారు కాఁబట్టి మహాత్ముఁడు రామునకు వారు దుర్జయులు కాఁజాలరు. మహారాజా! పుత్త్రుఁడని స్నేహముఁ బూనకుము. నామాటను దీని నమ్ముము. ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను. వారిరువురు వధింపఁబడిరనియే నమ్ముము.

అనిపలికి దశరథునకు రామునిమహత్త్వమును గాఢ

---

* శ్రేయశ్చాస్మై ప్రదాస్యామి బహురూపం న సంశయః, త్రయాణామపి లోకానాం యేన ఖ్యాతిం గమిష్యతి ౧౦. అనిమూలము.

ముగాఁ జెప్పఁదలఁచి మఱియు విశ్వామిత్త్రుఁ డిట్లుపలికెను. *రాజా! రామచంద్రుఁడు మహాత్ముఁడు, సత పరాక్రముఁడునని నే నెఱుంగుదును. ఒక్క నేనేకాదు. మహాతేజుఁడగు వసిష్ఠమహామునియు నెఱుంగును. మేమిరువురముమాత్రమే కాదు.నిరంతర తపోనిష్ఠనుండు నీవామదేవాదిమహర్షులు నెఱుంగుదురు. ఈ విషయము నమ్మిదైన రామభద్రునిం బంపుము. రాజా! విశేషించి మాటలేల ? ఒక్కమాట చెప్పెదను వినుము. † భూలోకమున ధర్మాభివృద్ధియు నిరుపమానయశస్సు స్థిరముగా నుండవలయునని కోరితివేని నాకు నీరామమూర్తి నిచ్చివేయుము. నామాటనే నమ్మి యీవలదు వసిష్ఠాదిమంత్రులు సమ్మతించిరేని వారియనుమతి నొందినమీఁదనే పంపుము. లేకలేకకలిగిన ముద్దులపట్టిని విడనాడి చాలదినము లుండఁగలనా యని యనుమానింపకుము. దశరథరాజశశాంకా ! చాలదినములు నావశమున నుండనక్కఱలేదు. పదిదినములు నీప్రియపుత్త్రుఁడు రాజీవపత్త్రనేత్త్రుఁడు నాకుం గావలయును. కావున నీపదిదినములకు వదలఁగలనా యనుచింతఁ బూనక వేవేగ నాకీరాము నిమ్ము. నాయజ్ఞకాలనియమము మించిపోవరాదు. కానఁ దర పడవలయును. నీకు శుభమగుఁగాక. మనస్సున నెంతయేని వగవకుము.

అని మహాతేజుండగు నామునివర్యుఁడు ధర్మమెఱింగిన

* అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమం, వసిష్ఠోఽపి మహాతేజా యేచేమే తపసిస్థితాః. ౧౪. అని మూలము. † యది తే ధర్మలాభం చ యశశ్చ పరమంభువి, స్థితమిచ్ఛసి రాజేంద్ర! రామం మే దాతుమర్హసి. ౧౫. అని మూలము.

చిత్తముకలవాఁడు కావున ధర్మార్థయుక్తమగు వాక్యమును బలికి యూరక యుండెను. ఈరీతిగా మంగళములు గలుగునట్లు కౌశికుఁడు తెల్పినమాటలు విని దశరథుఁడు వగపాలై తెల్లి మోము వెలవెలఁబాఱఁగా నుండెను. హృదయభేదనదక్షము లగు నామునివాక్యము నాలకించి మిగులనొచ్చి సింహాసనమున నుండి గజగజవడంకెను.

మహాశయులారా! ఈఘట్టమే భగవంతునియశస్సు లోకముల వెల్లడియగునట్టిది. కావున నిందెన్నియే విశేషము లుండకపోవునా. వానిలో నాకుఁ దోఁచినవానిని గొన్నింటిని విమర్శింతును. అవహితులరై యాలకింపుఁడు.

"సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాసక్త శ్చికీర్షుర్లోకసంగ్రహమ్. ౨౫
ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః,
అహంకారవిమూఢాత్మా కర్తాహమితి మన్యతే. ౨౭

గీత 3 అధ్యా.

అన్న శ్రీకృష్ణవాక్యములయము గ్రహించినఁగాని యీఘట్టమునఁగల విశేషము బోధపడదు. దశరథుఁడు మహాత్ముల సావాసముకలవాఁడు. ఎంతకాలమో పెలయుపదేశములఁ జెవియొగ్గి యాలకించినవాఁడు. ఇందు దశరథవిశ్వామిత్రులకుఁ గలభేద మెఱుంగఁదగును. దశరథుఁడు తెలియని కర్మయోగి. విశ్వామిత్రుఁడు తెలిసిన కర్మయోగి. ఇరువురును గర్మాచరణమున సమానులే. తెలియక తెలిసియుఁ జేయువారనున దొకటియే భేదము. దశరథుఁడు తాను గర్త ననుకొనువాఁడు. మునియో తెలిసి లోకసంగ్రహము కర్మముల నాచరించు

వాఁడు గావునఁ దాను గర్త ననుకొనఁడు. కర్మముచేయు టలో నిరువురు సమానులే. ఇఁక విషయమును వినుఁడు.

శ్రీరాముఁ డయోధ్య లోనుండి సుఖపడుటకుఁగా నవ తరించినవాఁడు కాఁడు తాఁజేయఁబూనినకార్యము లనేక ములు గలవు. ఏయేకార్య మేనిముసమునకుఁ బూర్తికావల యునో యట్లు సాగింపవలసి యున్నది. దశరథునకుఁ దృప్తి చేయుకార్య మాయవతారమునకుఁ బ్రధానముకాదు ఇతఁడు తండ్రియన్న పక్షపాత మారామునకు వస్తుతఃలేదు. సత రంబ యాతఁడు స్థానమునకుం బోఁదగినవాఁడు. దేవలోక మున నెన్నియోకార్యము లీకశ్యపునివలనఁ గావలసియున్నవి. వానికెల్ల నంతరాయమును దాను గల్పింపరాదుకదా. ఎంత కాల మాబాలరూపమున నట నుండవలయునో యంతకాల మటఁ గడపెను. ఇంకఁ గృత్యము లనేకములు తననుండి కావలసినవి యున్నవి. అచిరకాలమునఁ దాటకావధము కావల సియున్నది. దానిజీవితాంతమున నొక్కక్షణమైన నాలస్యము కారాదు. తదనుకూలముగాఁ దనప్రయాణము సాగవలయును. అందులకు నిమిత్తము కావలయును. "పుణ్యై ర్యశో లభ్యతే" అన్నసూక్తి వ మము కారాదుకదా. లోకోత్తమకీర్తి నార్జింపఁ దగుపుణ్యము చేసినవిశ్వామిత్రున కాఫలము కలుగవలయును. ఇతరుల కీవిషయము తెలియరాదు. "గహనా కర్మణో గతిః" అన్నశాస్త్రము వ్య ముకారాదు. కావున నొకమాఱు మన స్సున సంకల్పించెను. మహాప్రకృతి తన్నావరించికదాయున్నది. ఆజగ నని యాభగవంతునితలం పెఱిఁగెను. దశరథునకు వివాహముచేయవలయు నన్నసంకల్పమును గ ంచెను. ఎల్ల

రాలోచనము చేయఁగూడిరి. ఎప్పు డెందుఁ జేయవలయు నన్న మాటలు సాగుచుండెను. ఆమాటలకు ఫల మప్పుడు కలుగ రాదు. విఘ్నముకలిగియే తీఱవలయును. అంతలో విశ్వామిత్రుఁ డరుదెంచెను

భగవత్సంకల్పమే యమ్మునినిం బురికొలిపి కొనితెచ్చెను. ఆసమయమునకే యామునియు నామండపద్వారమును జేరఁ గల్గెను. ఒక్కభగవత్సంకల్పసూత్రమున నిన్నియిమిడియున్నవి.

"మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ,
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ." ౭. గీత ౭ అధ్యా.

అను శ్రీకృష్ణపరమాత్మయాశయమును మనము నమ్మవలయును. నమ్మినను నమ్మకున్నను గార్య మొకతీరుననే సాగునుగాని తెలిసికొనిన నహంకారము నశించును. అదియే పరమలాభము. ఆపరమలాభమును బోఁగొట్టుకొనుట బుద్ధిమంతుల లక్షణము కాదు. ఇట్లు పరమాత్మ తలంచినంతనే ముని వచ్చి తనరాక రాజునకుం దెలిపెను. ఆ వాక్యమూలమున భగవత్సంకల్పము దశరథునిమనస్సును బరవశమును జేసెను. రాజు మునిని బూజించెను. తోడితెచ్చి కూరుచుండఁ జేసి భగవత్సంకల్పరూప కర్మము తన్నుం బురికొలుపఁగా మహర్షిని బెక్కుభంగులం బొగడి నావలనఁ గావలసిన

"కార్యస్య న విమర్శం చ గంతుమర్హసి కౌశిక,
కర్తా చాహమశేషేణ దైవతం హి భవాన్మమ." ౫౬

పనియేమి కలదో తెల్పుఁడు. తప్పక నెఱవేర్తును. నేను మీ వాంఛితమును దీర్పఁజాలుదునో చాలనో యని సందియ మొందకుము. ఎట్టి కడిందికార్యమైనను దప్పక దీర్తును. అని

ప్రతిన చేసినట్లు పలికెను. మహర్షి యెంతయు నానందించెను. తనవచ్చినపని నెఱవేఱెననియే తలంచెను. అయినను దశరథు నకు హెచ్చరిక చేయఁదలఁచి రాజా! కులీనుఁడవై మహాజ్ఞాన సంపన్నుఁడగు వసిష్ఠమునియుపదేశమునకుఁ బాత్రభూతుఁడ వగు నీవిట్లు పల్కుట న్యాయ్యమే. నామనోరథమును దెల్పె దను. దాని నొనరింపవలయు. సత్యవచనుఁడవు కమ్ము. అని హెచ్చరించెను. దీనింబట్టి పరికింపఁగా నాకాలమునందుఁ బ్రజాసామాన్యమున కెట్లు సత్యమున విశ్వాసముకలదో తేటపడును. సత్యము పరమాత్మస్వరూపమనియు దానింతప్పి ప్రవర్తింపరాదనియు వారిభావముకదా. సత్కులమునఁ బుట్టి పెద్దలసేవించినవారసత్యమాడరనియేకదా సారము. అట్టి నీ వసత్యమాడిన వంశగౌరవమును బాడుచేసినవాఁడవగుటయ గాక మహాజ్ఞానియగు వసిష్ఠునకు శిష్యుఁడవన్నపేరు మూలమున నామహాత్మునకుంగూడఁ దలవంపులు గల్గించినవాఁడవు కూడ నగుదువనియేకదా యిందుఁగలభావము. అంతియగాక వసిష్ఠోపదేశమునఁ దనమాట నెఱవేర్చునననునూహ విశ్వామిత్రు నకుం గలదనియుఁ దేటపడును.

"అహం నియమమాతిష్ఠే సిద్ధ్యర్థం పురుషర్షభ."

అన్నమూలము తెలకవ్యాఖ్యాతమాత్రము 'విధ ం పురుష ర్షభ' అని వ్రాసెను. 'సిద్ధ్యర్థం యాగామ్' అని తదాశయము. రాజా! నేనొకఫలమునుగోరి యాగముచేయ సంకల్పించితిని. దాని కిరువురాక్షసులు విఘ్నకర్తలు. వారు కామరూపులు. కావున నాకాశముననుండి రక్తమాంసములు గురియించి వేదిక నపరిశుద్ధముగాఁ జేయుదురు. కాన నించుక శిష్టముగా

నున్న యాయజ్ఞముసాగలేదు. వారిరువురుమారీచసుబాహువులనుపేరుగలవారని తెలిపెను. సి. గోరి యనఁగా నొకఫలము నాశించియే యని య మగును. అది మంచిది కాదని కాఁబోలు "విధ మ్" అనుపాఠమునే తిలకవ్యాఖ్యాత గ్రహించిరి.

"తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర,
అసక్తోహ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః" ౧౯ గీత 3అధ్యా.

అన్న శ్రీకృష్ణోక్తి ననుసరించి ఫలమునుగోరి చేయుయజ్ఞము భగవత్సమ్మతముకాదని నమ్మి విధ్మ ష్మను పాఠమును గ్రహించినట్లు కనుపట్టుచున్నది. సిధ్మ ష్మనఁగా శ్రీరామాగమనరూపఫలమును గోరి యనుభావము తక్కినవారు గ్రహించిరేమో. ఈఫలము గోరఁదగినదే. ముముక్షువులును గోరునది యే యగును రక్తమాంసములఁ గురియించిరి. అనుటచేత నహింసారూపమైనది నే నారంభించినయజ్ఞమని మునిమతమని యూహింపవచ్చును. మునులు చేయుయజ్ఞములు ప్రాయశః ఫలమూలాదులవలన సాగునవియే యనవచ్చును. పరమతపోధనులు దయాపరతంత్రహృదయులు జంతుహింసచేయుదురని మనము నమ్మరాదు. ఒకానొకరుందు రేమో. తఱచుగా నహింసాకర్మమే వారి కిష్టమనవచ్చును.

వారట్లు పాడుచేయఁగా నుత్సాహము నశింప నాదేశము ను వదలివచ్చితిని. రాజా! వారిపై నాయాగ్రహము నుపయోగింపరాదు. ఆచర్య యట్టిది. కావున శాప మీయఁజాలకున్నాఁడను. అని ముని పలికెను. శాప మనఁగా స శత్రువు నణంచు కర్మము. అది యొకప్రయోగము. ప్రయోగము లాఱువిధములు. అం దిది మారణప్రయోగము. ఉపాసకుఁడు

దేవత నుపాసించి సంతుష్టమతిగా నొనరించి తన్మూలమునఁ దన శత్రువును బొలియించును. ఇదియే మారణప్రయోగము. ఒక్క ప్రయోగముమూలమునఁ జిరకాలము చేసినజపఫలము నశించును. మరల నెంత కాలమో యుపాసింపవలయును. ఇంకొక్కసారి వేఱొకశత్రువును జంపఁ బంపరాదు. ఆదేవతయే యాతనిపై దేషించును శాంతిప్రయోగముతప్ప ఉచ్చాటన స్తంభనాకర్షణవిదే షమారణములన్నియు మరల మరల నొకరిని బాధింపఁబూన నతనికే హానికల్గును కావున నుపాసకులు పరులు బాధించిన నోర్చియుందురు. తపస్సుకూడ నొకయుపాసనమే కాని వేఱుగాదు. కాని యించుక భేదము కలదు. ఉపాసనము చేయంజేయ మనస్సు పరమపవిత్రమగును. అపుడు సర మా దేవతగానే యాతనికిం దోఁచును. ఆస్థితినే

"సర్వభూతస్థ మాత్మానం సర్వ భూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూత తం యో మాం భజేత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే." ౩౧

గీత. ౬ అధ్యా.

అని శ్రీకృష్ణపరమాత్మ తెలిపెను. ఉపాసనమున కదియే ఫలము గాని వేఱొకండు కాదు తొలుదొలుత నుపాసకుఁడు జపమాలికం దాల్చి లెక్కించును. ఆస్థితియం దాతనిచి _ము తానువేఱు దేవతవేఱు అని యుండును. చాలకాలము కాఁగా సత్కర్మానుష్ఠానఫలముగా జపమాలికాదిపరికరములతో

నక్కఱయుండదు. తదాకారముగా సర్వమును గాంచఁగల్గును. అప్పుడు తాను వేఱని భావముకలవాఁడు కాకయుండును. అట్టి వారికి సర్వదా భావనయే యుండును. అట్టి భావన కుదురుట మంత్రతంత్రములు కల్పింపఁబడినవి. మంత్రము జపించుచు సంఖ్య యందు నిష్టదేవతారూపమునందు నాతనిబుద్ధి నిలుపం దగు. దానికే యోగమని పేరు. దానికి ఫలము సర్వము తన్మయముగాఁ గనుఁగొనుటయేగాక మఱేది? వానినే శ్రీహరి సమదర్శనుఁడని పల్కెను. ఆభక్తుఁడే నాకుఁ బరమసమ్మతుఁ డగు వనియె కావున నెంతకాలమో శ్రమించి చేసినతపమును దుష్టశత్రుసంహారమునకై యుపయోగింపరాదనునీతి యీ విశ్వామిత్రవాక్కులనుండి మనము గ్రహింపవలయును. శాప మునకుమున్ను దాతనిమనస్సునఁ గ్రోధము ప్రవేశింపవలయును గదా. శమీకమహాముని చెప్పినట్లు క్రోధము తపోబాధకము.

"క్రోధో హి ధర్మం హరతి యతీనాం దుఃఖసంచితమ్,
తతో ధర్మవిహీనానాం గతిరిష్టా నవిద్యతే. ౧
శమ ఏవ యతీనాం హి క్షమిణాం సిద్ధికారకః,
క్షమావతామయం లోకః పరశ్చైవ క్షమావతామ్. ౯
తస్మాచ్చరేథాస్సతతం క్షమాశీలో జితేంద్రియః,
క్షమయా ప్రాప్స్యసే లోకాన్ బ్రహ్మణస్సమనంతరాన్." ౧౦

మహాభారతము. ఆదిపర్వము ౪౨ అధ్యా.

ఓర్పు సర్వతపఃఫలసంపాధకము మనస్సునఁ గ్రోధమను నంత శ్శత్రువు పొడకొన్న శాంతతపస్సు నకందు నిలువఁజోటులేదు. తక్కినశత్రుపంచకము దానిమూలమునఁ జేరును. కావుననే పడరానికష్టములు తోడరినను శాంతమును గోలుపోయి తపో

వ్యయమును గావించుకొన మహర్షులు సమ్మతింపరు. పరులకు బాధలుగలిగింప సంకల్పించినను జేసినపుణ్యము కొంత నశించును. సరదా పరాపకారమునే కోరువారలకుఁ బుణ్యకర్మములు కూడ ఫలింపవు. ఇది సరకాలనియమము విశేషించి దైవప్రా నాది సత్కార్యములయందు 'తథాభూతాహి సాచరా' అన్న రీతిఁ గ్రోధముం గొనరాదు. శాంతము కలిపి మనస్సు చంచలతం బాసియుండఁగా భగవత్పూజాదికము నొనరింపవలయును. అంతియకాని తమోగుణమును బాదుకొలిపి యొట్టిసత్కార్యము నాచరించిన నది ఫలింపదనియే యీపట్టునఁగలనీతి.

తనకార్యము నిట్లు పలికి నాయీకారము నకు సాయపడుటకు సత్యపరాక్రముఁడగు రామచంద్రుం బంపుము. పిల్లజుట్టుకలవాఁడే యెట్లు పంపుదునని యనుమానింపకుము.

"శక్తో హ్యేష మయా గుప్తో దివ్యేన స్వేన తేజసా,
రాక్షసా యే వికర్తార స్తేషామపి వినాశనే." ౯

నాచే రక్షింపఁబడి స్వకీయదివ్యతేజస్సుచేత యజ్ఞధ్వంసకరులగు రాక్షసుల నశింపఁజేయును. "దివేన స్వేన తేజసా" స్వీయవైష్ణవతేజమున నని యర్థము దేవతాతేజస్సుచేత నని యర్థము పలుకరాదు. స్వేన=తనదగు, దివేన=వైష్ణవమగు, తేజసా=తేజస్సుచేత నని యర్థముగానఁ దనదగు దివ్యతేజస్సుచేత ననఁగా వేఱర్థము తెలుపరాదు. శ్రీరామమూర్తి శ్రీమహావిష్ణువేయని యంగీకరించువారు తనదివ్యతేజస్సుచేత ననఁగా విష్ణుతేజస్సుచేతనే యని యర్థము చెప్పక మానననయితిగాదు. దీనిచేత మాయాసమాచాదితుఁడగు శ్రీమహావిష్ణువే రామచంద్రుఁడని స్పష్టమగును.

విశ్వామిత్రుఁ డంతతో నూరకయుండక రాజా! నేను శ్రీరామమూర్తి కనేకమార్గములచేత శ్రేయస్సునుగల్గింతును. సత్యము. అనుమానమొందకుము. దానిచేత మూఁడులోకములలో ఖ్యాతిని గడించును అని పలికెను. రామమూర్తి సామాన్య రాజపుత్త్రుఁడు కాఁడని పరమేశ్వరుఁడేయని ముల్లోకములవారెఱుంగఁగలరని తాత్పర్యము. అదియే నాచేతఁ గాఁదగినకార్యమని మునియాశయము. తాటకావధము, అహల్యా శాపవిమోచనాది మహాకార్యములచేత నని సారము. ఈకార్యములే పురుషోత్తముఁడని యెల్లలోకములఁ జాటఁ గలవు. లోకమున ఖ్యాతిని గడించుటకేకదా యెల్లరు ప్రయత్నింతురు. అట్టిఖ్యాతి నప్రయత్నమున నామూలమున లభించును. మంచిసమయ మిది. కేవల పుత్త్రప్రేమమున దానిఁ బోఁగొట్టుకొనకుమని ముని హెచ్చరించెను.

"నహి కారణం వినా కార్యస్యోత్పత్తిః."

అన్న న్యాయానుసారము తాను మహావిష్ణువైనను నామూలమున నీయవతారమున ఖ్యాతిగడింపఁ దగియున్నది. నీకేల యీపామరజనులకువలెఁ బ్రీతిగలిగెను. రాక్షసుల సంహారించునో లేదో యన్న సంశయమును వదలుమా యని యిచ్చట మునిభావము.

రాజా! ఇంకొక్కరహస్యము కలదు. ఈ నీ కుమారుని మ్రోల నామహారాక్షసులు నిలువఁజాలరు. క్షణమాత్రముకూడ నుండలేరు. వేఱొక్కరెవరైన వారిని జంపలేరు. అను నీముని పల్కులు కర్మప్రాముఖ్యమును వెల్లడించుచున్నవి. రామమూర్తి రూపమును విష్ణువు ధరించినఁగాని వారిని జంపఁజాలఁడు. కాన

శ్రీరాముఁడుతప్ప నెవా రుకాని వారిని వధింపలేరు. అనఁగా నేప్రాణి కెవా నిచే మృతిగల్గ విధియుండునో దానిని మార్ప రాదు. భగవంతుఁడుకూడ నట్లేయా కార్యమును నెఱవేర్చును. మానవరూపమున భగవత్తేజము మారీచసుబాహువులఁ జంపఁ జాలునేకాని వేఱొకరూపమున నాకార్యము చేయఁజాలదు. అనఁగాఁ జేయదు. ఏలయనఁగాఁ గర్మముకూడ భగవత్స్వరూపమే కావున స్వోవ్యాఘాతము కాకయుండ నామార్గముననే యాకార్యమును దీర్చునని భావము.

"అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః,
మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః. ౧౮
తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్,
క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు. ౧౯
ఆసురీం యోనిమాపన్నాః మూఢా జన్మనిజన్మని,
మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిం. ౨౦
త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః,
కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్." ౨౧
గీత. ౧౬ అధ్యా.

అను శ్రీశ్రీకృష్ణపరమాత్మోక్తి కర్మసిద్ధాంతమును దృఢపఱచుచు నెవారెట్టి క్రూరకర్మముచేయుదురో వారే యాత్మవినాశనమును గూర్చుకొందురని తెలుపుచున్నది. ఈసిద్ధాంతమే లేకున్న భగవంతుఁడు పరసాక్షి నిర్లిప్తుఁడన్నఖ్యాతి యొగిరిపోవును. కావుననే

"మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్.
33 గీత ౧౧ అధ్యా.

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా విశంతి నాశాయ సమృద్ధవేగాః,
తథైవ నాశాయ విశంతి లోకాస్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః." ౨౯

అను నీశ్రీకృష్ణమూర్తియుత్తరము నర్జునుని ప్రశ్నమును బై కర్మసిద్ధాంతమును దృఢపఱచుచున్నవి. కాఁబట్టియే కదా "గహనా కర్మణోగతిః" అని భగవంతుఁడు చెప్పెను. అట్టులగుట నెట్టికర్మముచేసినవారికి నెట్టి మృతిరావలయునో దానిని భగవంతుఁడు మార్ప శక్తుఁడయ్యు ను మార్పఁడనియు నీయ మును

"యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః,
నస సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాంగతిమ్. ౨౩
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యకార్యవ్యవసితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మిహార్హసి." ౨౪

గీత ౧౬ అధ్యా.

ఈవాక్యములు దృఢపఱచుచున్నవనియు నెఱుంగవలయును. ఈసిద్ధాంతమును మనమున నిల్పుకొన్నచో శత్రుమిత్రత ముల సత్యము తేటపడును ఈయర్థమునే యీరామాయణశ్లోకము తెలుపుచున్నది. చూడుఁడు.

"వీర్యోత్సిక్తా హితా పాపా కాలపాశవశంగతా,
రామస్య రాజశార్దూల న పర్యాప్తా మహాత్మనః." ౧౨

అనఁగా వారు కాలపాశమునకు లోనైయున్నవారు. నీ కుమారుఁడు నిమిత్తమాత్రముగ నుండును. స్వకర్మముననే వారు మృతినొందుదురు. కాని హేతుభూతుఁడు నీకుమారుఁడగునని సారము. కర్మసిద్ధాంత మెంతబలవత్తమమో యోజింపుఁడు. కనుక మానవుఁడు సత్కర్మములనే యాచరించుచు వానినే సంకల్పించుచు నుండవలయును. దాననే తనమేలు

తాఁ జూచుకొన్న ట్లగును. దుస్సంకల్పములు దుష్కర్మాచరణము తనమేలును దానే పోఁగొట్టుకొన్నయట్లని తెలియఁ జేయును. ఈవిషయమునే ఋ మంత్రుఁడు సదా మననము చేయుచుండిన సత్కర్మాచరణమున నాసక్తిగల్గుననుట సత్యము.

రాజా! పుత్త్రుఁ డనుస్నేహము వదలుకొనుము. వారు రామునిచే హతులగుదురని శపథము చేయుచున్నాఁడను. వారు మృతులైరనియే యెఱుంగుము. అని విశామిత్రుఁ డనియె. అనఁగా నాకొడుకు రాముఁడనుపామరులబు చే నుంచుకొన్న స్నేహమును వదలుకొనుము. అనఁగా "పరంధాముఁడు రాముఁడను" బుద్ధిఁ గలిగి యుండుమని రహస్యము. విశ్వామిత్రుఁ డీవిషయము నెఱుంగుటంబట్టియే ప్రతిజ్ఞ చేయుచున్న వాఁడ ననియె. ఈతేజస్సుమ్రోల నారాక్షసులు శలభములగ్నింబడునట్లు మ్రందుదురని పలుకఁ గారణ మిదియే. దశరథుఁ డెఱుంగఁడు. ముని తెలిపిన నెఱుంగఁడు. ఏల?

"దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే." ౧౪
గీత. ౭ అ.

అన్నభగవదుక్తిప్రకారము భగవన్మాయ యెల్లరం గప్పి యుండును. కేవలజ్ఞానసంపన్నులు వసిష్ఠాదులుతప్ప నితరులు తెలిసికొనఁజాలరు. పుత్త్రుఁడనియో మిత్రుఁడనియో బంధువనియో భావింతురు. కాని పరమేశ్వరుఁడని తలంపకయుండఁ బ్రకృతి వారి నాచ్ఛాదించును. కావుననే ప్రకృతి నారాధింపవలయును. ఈవిషయమునే సౌందర్యలహరియందు శ్రీశంకర భగవత్పాదులు,

"తనీయాంసం పాంసుం తవ చరణపంకేరుహాభవం
విరించిస్సంచిన్వన్ విరచయతి లోకానవికలం,
వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హరస్సంక్షుద్యైనం భజతి భసితోద్ధూళనవిధిమ్." ౨

అని తేటపఱచిరి. మహామాయ యనంబడు నామూలప్రకృతినే యుపాసించినఁగాని భగవత్సేవకుఁ బాత్రులుకారు. అనఁగా సకలవిధములగు పూజలు ఏరూపమునకుఁ జేసిన నారూపమెల్ల ప్రకృతియే కావున నామెకుం జెందును. నిరాకారమగు పరతత్త్వమును బూజింప నవకాశమే లేదు. కాన ధ్యానమే యందుల కుపయోగము. ఆధ్యాన మెట్టిదనఁగా

"తమేవ శరణం గ సర్వభావేన భారత,
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్." ౬౨
గీత. ౧౮ అధ్యా.

అన్న శ్రీకృష్ణోక్తి ననుసరించినదే. అదియే ధ్యానము. ఆస్థితి యందుండువాఁడు సమదర్శనుఁ డనంబడును. అట్టివానికి భేదబుద్ధి లుండ వలనుపడదు. సర్వము భగవత్స్వరూపముగా నాతఁడు భావించును. "సర్వం విష్ణుమయం జగత్" అని భావింతుమని కొందలు శ్రీవైష్ణవు లందురు. సత్యమే యందును. కాని యపుడు శివుఁడుకూడ విష్ణువే యయ్యెఁ గదా. శివుఁడు తక్కువ యనుభావ మెట్లు కలుగును? దాని కవకాశమే లేదే. అట్టియవకాశమును గల్పించుకొనువాఁడు భక్తుఁ డగునా. ఏవిధమునఁ బరికించినను భగవంతుఁడే కారణము సకలరూపములుగా నవతరించుననియు నేవస్తువును జూచిన నాభగవంతునిగా భావింపవలయుననియు "ప్రణమేద్దండవద్భూ

మావాశ చండాలగోఖరమ్" అని శ్రీభాగవతమే చెప్పుచున్న దనియుఁ గనఁబడును. అంతియగాని భక్తున కిట్టి తుచ్ఛతమభేద భావము పనికిరాదనుటయే యిటఁగలసారము.

ఈయభిప్రాయమునే విశ్వామిత్రుఁ డింకను

"అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమమ్."

అన్న శ్లోకము చేతనే దృఢపఱచుచున్న వాఁడనియెఱుంగవలయు. ఈశ్లోకము పరతత్త్వము రాముఁడే యని సిద్ధాంతము చేయుచున్నది. దీనిసారమును బాఠకమహాశయులు చక్కఁగాఁ బరికింతురుగాక. విశ్వామిత్రుఁ డనేకకష్టములకు లోనై తపఃఫలమును బోఁగొట్టుకొని తుదకు విజితేంద్రియుఁడై బ్రహ్మర్షియైన వాఁడు. కావున గరశూన్యుఁడే యగు. ఒకప్పు డాగ్రహమేలకలుగు ననఁగా నది లోకమున కుపకారముచేయుటకే యని యెఱుంగవలయును. కావున నీశ్లోకమునందలి విశేషామే ప్రధానముగా భావింపవలెనుగాని ప్రాతీతికార్థము ప్రధానము కాదు. ముని దశరథునకుఁ గొడుకునందుఁగల లౌకికస్నేహమును వదలించుచున్నవాఁడు. కావున బొమ్ముతట్టుచు నేనని పలుకఁడు కావున "నేను" అనుమాటయం దొకవిశేషార్థము గలదని మన మూహింపవలయును.

"తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః" 34
గీత. 4 అధ్యా.

అన్నభగవదుక్తి ప్రకారము సద్గురువులను సేవించి వారిని బ్రశ్నించి జ్ఞానస్వరూపము నెఱుంగవలయును. కాఁబట్టి "అహం=నేను." అనఁగాఁ జిరకాలము పెద్దల నుపాసించి యుచి

తరితిఁ బ్రశ్నించి సేవచేత నీతఁడు పాత్రుఁడని వారికిఁ దోఁచునట్లుచేసి జ్ఞానమును సంపాదించినవాఁడ ననియే యర్థము. అది కేవల లౌకికజ్ఞాన మనుకొందువేమో కాదు. ఆముష్మికజ్ఞానము. అనఁగా మోక్షము నొందుమార్గమును దెలుపునట్టిది. దానిని గంఠపాఠముగాఁ జేసినఁజాలునా. చాలదు. దానిచే నేకృత ముల నొనరించిన ము ్తికిఁ జేరఁదగునో యట్టికృత ముల నొనరించి యని యర్థము. స కారా మిమ్మాట చెప్పుచున్నాఁడేమో యనుసంశయము రాజుమదికిఁ గల్గునో యని యది కలుగకుండ నిట్లు పలికెనని భావము. అనఁగా ము ్తనిగోరి కర్మముల నాచరించువారు తమ కొకకార ము కలదని భావింపరనియే సారము. అట్టి నేను అని య ము చెప్పవలయును. సత్య పరాక్రముఁడని మహాత్ముఁ డనఁగా సామాను ఁడు కాక భగవంతుఁడని యీరాము నెఱుంగుదును. ఒక్క నేనే కాదు. మహాతేజుఁడగు వసిష్ఠమునియు నెఱుంగును. మే మిరువురమే కాదు. తపోధనులగు నీవామదేవాదు లెఱుంగుదురు. అనఁగా నేను గా రా ని. కావున నామాట నమ్మవేమో. మీకులాచార్యుఁడు నాకు విరోధి. అట్టి వసిష్ఠు నడుగుము. నిరంతరతపోనిధులగు నీవామదేవాదు లెఱుంగుదురు. వారినెల్ల నడిగి సర సమ్మత మగుచో నాకొసఁగుము. అని యిందుఁగలసారము.

నీకొడుకు సాక్షాత్పరమాత్మ యని మేమెల్ల నెఱుంగుదుము కావునఁ బుత్రప్రేమము వదలుము మహానుభావుఁడగు మహావిష్ణువే యని తలంపుము. అవతరించినది లోకరక్షణా ము. కాని నిన్నొక్కని సంతోషింపఁజేయుటకుఁగాదు. ఆవేడుకయుఁ జెల్లించెను. ఇఁక నవతారప్రయోజనమును గనబఱపవలయు.

కావున నా కొసంగుమని విశ్వామిత్రునియాశయమని మన
మెఱుంగవలయును. విశ్వామిత్రుఁడనఁగా లోకమునకు మేలు
చేయువాఁడని యర్థము. విశ్వశబ్దమునకు దీర్ఘము ఋషివాచక
మగు మిత్రశబ్దము పరముకాఁగా వచ్చునని వ్యాకరణము
తెల్పెడిని. అనఁగా నేకార్యముచేసిన నది లోకమున కుపకార
మున కగును. అంతియకాని స్వార్థమునకుఁగాదు. కాఁబట్టియే
రామావతార ప్రయోజనము లోకులకుం దెలిపి తనకృత్యము
నెఱవేర్చి భగవత్సేవకై హిమాలయమునకుఁ బోవ నిశ్చయిం
చెను. సీతాకల్యాణానంతరమే తపస్సునకుంబోయెను.

ఇందలిసార మేమనఁగా భగవంతుని యథార్థరూపము
రామనామమున నొప్పెను. ఆరూపము లోకోత్తరసౌందర్యము
గలది. మహర్షులకుంగూడఁ గోరఁదగినది. మన్మథకోటిసదృశ
మన్నను జాలదు. దానికి సాటి యదియే. కావున నట్టి రామ
రూపమును గన్నులారఁ గాంచి హృదయదర్పణమునందు
దానిం జిత్రింపం జేసికొని యేకాంతమునఁగూరుచుండి ధ్యానింప
వలయు ననియే విశ్వామిత్రుని వాంఛితము.

"అంతరర్చనసుప్రీతా బహిరర్చనలోలుపా"

అన్నసూక్తి ప్రసిద్ధమేకదా. బాహ్యార్చనమునకంటె నంతరర్చ
నము అనఁగా మానసికధ్యానము విశేషఫలప్రదము. అది
యోగగమ్యము. యోగమునఁగాని మనస్సు సాభిమతదేవతా
రూపమునం దేకాగ్రతం గాంచదు.

"తత్త్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగ మాత్మవిశుద్ధయే. ౧౨
ప్రశాంతాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః,

మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః." ౧౪
గీత. ౬ అ.

అను నీశ్రీకృష్ణవాక్యములు పైయంశమును దృఢపఱచుచున్నవి కదా. భగవంతునకుఁ బ్రియుఁ డెవఁడనఁగా యోగయే యన వలయు. కొందఱు భక్తుఁ డందురు. భక్తి యోగమనియే దానికిం బేరుకలదు. భక్తి యోగరూపమున నభ్యసింపవల యును. మనస్సు భగవంతునియందుఁ జేర్చి ధ్యానింపనిభక్తి తుచ్ఛ ఫలదము. కావుననే

"తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున." ౧౬ గీత. ౬అ.

అని గీతాశాస్త్రమున శ్రీకృష్ణుఁడే తెలిపెను. ఇట్లే కర్మయోగ మునందుఁ గర్మయోగి యందఱికన్న నధికుఁడని తెల్పెనా. భక్తియోగమునందు యోగికన్న భక్తుఁ డధికుఁడని తెల్పెనా. గీతాశాస్త్రమునందు వెదకినను గానరాదు. తపసి, జ్ఞాని, కర్మి యనువారు మూవురుత్తములు. వీరందఱికన్న యోగి యుత్త ముఁడు. అని స్పష్టపఱచెను. ఏల? యోగముచేతఁగాని మనస్సు స్థిరతంగాంచదు. దిట్టముగాఁ దిని కూరుచుండి చందనమలంది తాంబూలచర్వణము చేయుచు మాటలు చెప్పవచ్చును. అవి పరులవంచింపఁ బనికివచ్చును. తాను దరింపఁ బనికిరావు. ఏల? ఆతఁడు యోగికాఁడు. యోగము నభ్యసించినఁగాని మనస్సు ఏకాగ్రతం గాంచదు. అదిగాంచకయున్న భగవత్పూజ నిరర్థకము కాకమానదు.

"యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః,
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే. ౭

నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్గచ్ఛన్ స్వపన్ శ్వసన్. ౮
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి,
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్. ౯
బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః,
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా. ౧౦
కాయేన మనసా బుద్ధ్యా కేవలైరింద్రియైరపి,
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే." ౧౧

గీత ౫ అధ్యా.

అని శ్రీకృష్ణపరమాత్మ తెలిపినది పై భావమును స్పష్టము చేయుచున్నది. అనఁగా సమాహితమనస్సు కలవాఁడు కాకయే భగవత్పూజాదికము చేసిన నది యల్పఫలప్రదమనునదియే దీనిసారము. సమాహితమనస్సు యోగాభ్యాసము చేతఁగాని వేఱొండుపాయము చేతఁ గాదనుట సిద్ధాంతము.

కొందఱు పరమభాగవతులమని యర్థాపేక్షచే వేషముఁ దాల్చి తిరుగుచు భక్తి నుపన్యసించుచు నుందురు. అందుఁ గొందఱు కొన్ని యోగముల నుపదేశింతురు. కాని యవి యోగములు కావు. అ యోగములు భుక్తియోగములు. యోగికి భేదబు యుండ నవకాశమే లేదు.

"ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧
తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత,
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్." ౬౨.

గీత ౧౮ అధ్యా.

అన్న శ్రీకృష్ణవాక్యమును పఠించినచో భేదబుద్ధి కవకాశ మేది? ఈశ్వరుఁ డొక్కఁడే విష్ణువే కానిండు. రెండవవాఁడు లేనపుడా యీశ్వరశంకరాదినామములా పరమాత్మకుఁ జెల్లవా. చెల్లకుండినచో నతఁడు భగవంతుఁ డెట్లగును? కావున నట్టి కపటయోగుల మోసపుమాటల నాలింపరాదు. సర్వరూపములు సర్వనామములుగలిగి సర్వాంతర్యామియై యలరు భగవంతు నేమానవుఁడేరూపమున భక్తిగలిగి ధ్యానించినను ఫలము గలదు. అట్లుగాక యీరూపమున నీనామమును ధరించినవానినే ధ్యానించినఁగాని యనుగ్రహింపఁ డనునట్టికుత్సితభేదోపదేశము తుచ్ఛతమము నిష్ఫలము.

ఈవిశ్వామిత్రోపదేశము ననుసరించి మనము చక్కఁగా నాలోచించిన భగవంతుఁడే రామరూపమున భక్తులనుద్ధరింప ధర్మమును స్థాపింప ధర్మేతరావలంబకుల నడంప నవతరించెను. కావున నాదివ్యమంగళవిగ్రహమును గన్నులారఁ గాంచి యీరూపమునే ధ్యానింపఁదగుననియు నాకార్యమును సీతావివాహానంతరము విశ్వామిత్రుఁ డొనర్పఁబూనెననియు మన మెఱింగి భగవంతుని రామరూపమున ధ్యానింపవలయునని తేలెడిని. ఈఘట్టమునఁ నాంధ్రీకరణమున నెంతమాత్రము గ్రహింపఁబడినదో కనుఁగొందము.

“క. విమలాత్మక పుత్ర ,హము విడువుము నీదుభావమంత నెఱుఁగుదున్
సమరమున దానవుల ని,క్కము రామశరాభిహతులఁగా నెఱుఁగు మొగిన్.

తే. రామభద్రుఁడు సత్యవిక్రముఁడు లోక
హితుఁడును మహాత్ముఁ డని మది నే నెఱుఁగుదు

శ్రీవసిష్ఠమహాముని యెఱుఁగు మఱియు
నితరతాపసు లెఱుఁగుదు రితనిమహిమ.''

గోపీనాథరామాయణము.

క. "చాలం డని కలనికిఁ బసి, బాలుం డని విడువు పుత్త్రుపై మోహంబున్,
జాలరు బ్రతుకఁగ నీసుతు, లోలసురాహితులు శపథమున్ వచియింతున్.
తే. ఏ నెఱుంగుదు రాజేంద్ర యీమహాత్ము
రాము సత్యపరాక్రమోద్ధాము మఱి ప్ర
సిద్ధతేజోధికుండు వసిష్ఠమునియుఁ
నీతపస్విను లెల్లరు నెఱుఁగువార.''

వావిలికొలనురామాయణము.

చం. "నరవర! గోముఁనం బెరిగినాఁడు కుమారుఁ డటంచు హా వి
స్ఫురణము నొందఁబోకు దనుజానులఁ జంపఁగఁజాలు నంచు నే
నరసి ప్రతిజ్ఞ చేసెద రణావనిలో హతు లైనయట్టు ల
య్యిరువుర నిశ్చయింపు మది యెట్టు లెఱింగితివన్నఁ జెప్పెదన్.
సీ. పెక్కండ్రగురులనే వించి జ్ఞానము నంది యపవర్గమును బొందునట్టికృత్య
ములఁ జేసి మునినయి వెలయం నే నీరాము సత్యపరాక్రమశాలియనుచు
మఱి మహాత్ముండని గుఱుతింపఁజాలుదు నేనె కాదు వసిష్ఠమౌనిపతియుఁ
నెఱుఁగంగఁజాలు మహితతేజు డౌటచే సతతతపోనిష్ఠ నలుపుచున్న
తే. వామదేవాదు లైనయివ్వరమునీశులును నెఱుంగుదు రో భూప!''

ఆంధ్రశ్రీమద్రామాయణము.

అర్యులారా! మూలము పైన వ్రాయఁబడినది. విశేషాములును వ్రాయఁబడినది. తెనిఁగించినవారిపద్యములును వ్రాయఁబడినవి. ఇందునుంగలతారతమ్యముల నిర్ణయించుభారము మీాఁది. నాపని యది కాదు. పక్షపాతమునఁ గొందఱు విమర్శకులవలె నా రామాయణమునఁ గలదోషములఁ జూపఁబూనినయట్లు

నటించి వావిలికొలనువారిపద్యములం బొగడుచు నన్నుఁ దెగడుటంజేసి రెండుమాటలు వ్రాసెదను. యథామూలమునఁ దెనిఁగించిన వావిలికొలను వారిరామాయణమునందు "చాలం డని కలనికి పసిబాలుండని" కలదే. దీనికి మూల మేది? వ్యాఖ్యా, నాభిప్రాయము కలుపఁగూడదనికదా వారియభిప్రాయ మని వీరియాశయము. 'హతౌ తౌ విద్ధి రాక్షసౌ'అని మూలము. ఆ రాక్షసు లిద్దఱు చచ్చినయట్లే యెఱుంగుము అని మూల మున నుండఁగా "చాలరు బ్రదుకఁగ నీసుతు ప్రేల్రాల" అని విశ్వామిత్రునిచేఁజెప్పించిరి. మూలాభిప్రాయమేమో తెలుఁగునఁ గలభావమేమో యోజింపుఁడు. విశేషించి వ్రాయను. నా పద్యములఁ గలపదములం గొన్నింటిని జూపి పాదపూరణము లనిరి. "సత పరోక్రమోద్ధాము" అనుచో ఉద్ధాము అనునది యెట్టిదో "ప్రసి తేజోధికుండు" ఇచ్చుటంగల ప్రసి పద మెట్టిదో "ఈతపస్థ్వితు లెల్లరు" అనుచోటఁగల "ఈ" యనున దెంతసారసముగ నున్నదో విచారింపుఁడు. "యేఇమేచ తపస్స్థితాః" అన్నమూలమున కిది తెలుఁగఁట. ఎంతబాగుగాఁ బొగడిరి? సెబాసు! సెబాసు! అని మెచ్చవచ్చు. వీరివిమర్శనమునఁ గలశక్తిని. ఇంకఁజాలు ఇట్లే విమర్శింపఁబూనిన ఆంధ్రవాల్మీకి రామయణము నిలుచునా. ఇట్టి కువిమర్శనములు పనికిరావని నే నెఱుంగుదు. కాని వారివ్రాఁతకు బదులుచెప్పితిని. అంతియకాని యొకరికృతిని విమర్శించుపని నాకు సమ్మతముకాదు. అందును బక్షపాతముంగొని కువిమర్శ మొనరించుట మఱింత సమ్మతము కాదు. ఇఁకఁ దరువాతివిషయమును బరికింపుఁడు.

దశరథా! ధర్మలాభమును నిరుపమానయశస్సును శాశ్వతముగా నిలుపఁగోరుదువేని రాముని నాకొసంగుము. అనఁగా లోకమున ధర్మాభివృద్ధిని, పవిత్రయశస్సును శాశ్వతముగా నిలుపఁగోరుట సాధువులమతము. రాముని నాకొసంగినఁగాని లోకమున ధర్మము నిలువదనియు నీవంశకీర్తి శాశ్వతముగా నుండదనియు మునిభావము. దీనిచేత దశరథునకు శ్రీరామచంద్రుఁడు భగవంతుఁడని మఱియుఁ దెల్పెను. ఈ భాగమును జక్కఁగాఁ బఠించిన విశ్వామిత్రముని శ్రీరామమూర్తిమూలమున లోకమునందు ధర్మసంస్థాపన మొనరింపఁబూనినవాఁడనియు సూర్యవంశప్రతిష్ఠను బెంపొందింపఁబూనినవాఁడనియు రామమాహాత్మ్యము నెఱింగినవారిలో నగ్రగణ్యుఁడనియు స్పష్టమగును కావున భక్తులందఱును విశ్వామిత్రుని రామభక్తాగ్రగణ్యునిగ భావింపవలయును. శ్రీరామసేవయందు నామునివర్యుని గొనియాడవలయు. అమ్మునిచందమున శ్రీరామచంద్రునిదివ్యమంగళవిగ్రహమును మది నిలిపి ధ్యానింపవలయును. ఎల్లకాలము దేవాలయమునఁగల పాషాణవిగ్రహమునే దర్శించుచున్నఁ జాలునని తృప్తిపడక యారూపమును మనోదర్పణమునఁ బ్రతిఫలింపఁజేసికొని యేకాంతమునఁ గూరుచుండి ధ్యానింపవలయును రామమూర్తియే పరదైవమని సర దేవతలు నీరామస రూపులే యని నమ్మవలయును. రామునికంటె బ్రహ్మశంకరు లల్పులనిమాత్రము భావింపకుఁడు. రాముఁడే శివబ్రహ్మలని భావింపవలయును. అదియే రాముని సర దేవతాత్మకత మును వెల్లడించును. భేదబుద్ధి నడంచును. బ్రహ్మరూపముననుం, శివరూపముననుం శ్రీరాముఁడే సృష్టిలయ

ములను జేయుటకు నున్నవాఁడని తలంచిన నీతుచ్ఛమగు మత ద్వేషము నశించును. అజ్ఞానము నశించును. పరమతదూషణ జనితమహాపాపము మాయును. శాంతము నెలకొనును. అదియే మనల నుద్ధరించును. దేవతాంతరదూషణమును జేసి కావలె నని పాపమును సంపాదించుకొనక భగవంతునకుఁగల సర్వ వ్యాపకత సర్వాంతర్యామిత ములను బోఁగొట్టఁ బ్రయత్నించి దానిమూలమున రాఁగలశుభములు దహించుకొనక సద్భక్తి గలిగి రామమూర్తిని సేవించి వేషధారులు ధనార్జనలంపటులు నగువారి కపటవాక్కులు నాలకింపక శాస్త్రవిహితపద్ధతి నారాధించి కృతార్థులు కావలయునని వేఁడుచున్నాఁడను. ఇంకఁ దరువాతికథను జిత్తగింపుఁడు.

దశరథునివిషాదము

*భూనాథచూడామణి యగుదశరథుఁ డీరీతిగా విశ్వామిత్రుఁడు పలికిన రాముని బంపుమన్నయర్థము గలమాటల నాలకించి రవంతసేపు చేతనము లేనియట్లుండి యంతటఁ దెలివి నొంది యిట్లు పలికెను. † తెల్లనితామరలనుబోలు కన్నులుగల నాతనయుఁడగు రామునకుఁ బదాఱువత్సరములు గాలేదు. (పంద్రెండేండ్లు గలవు.) మీరు పేర్కొన్న క్రూరరాక్షసులతోఁ బోరఁగలయు నైపుణ్యము రామునకుఁ గలదని నాకుఁ దోఁప లేదు. ఏమిపంచినను జేయ సిద్ధముగ నున్నాఁడనంటివే యనఁ బోకుము. ఆడినమాటను వృథచేయను. నాకడ నొక్కయక్షౌ

---

* ఈభాగము బాలకాండమున నిరువదియవసర్గమునుండి సంగృహీతము. †ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః, న యుద్ధయోగ్యతా మస్య పశ్యామి సహ రాక్షసైః. ౨. అని మూలము.

హీణిసేన కొఱంతగాక యుండనున్నది. నామాట ప్రకారము నడచును. దీనింగొని నేనుబోయి యారాక్షసులతోఁ బోరాడుదును. నాభటులు మహాశూరులు. పరాక్రమమున రక్కసులకుం దీసిపోవువారు కారు. శస్త్రాస్త్రముల నాఱితేఱినమేటులు. ఇరువురుగాదు. ఎందఱు రక్కసు లరుదెంచినను బోరాడఁగలరు. నీ కార్యముగదా నెఱవేఱవలయును? అందులకు మే మెల్లవత్తుము. రాముని గొనిపోవఁ దగదు. ధనుర్ధారినై నేనే యాసేనలకు రక్షకుఁడనై యు భూమి నిలిచి నామేనఁ బ్రాణము లుండునంతదనుక నానిశాచరులతో వెనుదీయక పోరాడెదను. నీవూనిన యజ్ఞకార్యము నిర్విఘ్నముగా సాగఁగలదు. నే నిదె వచ్చెదను. రామునిమాత్రము కొనిపోవఁదగదు. నాకొడుకు బాలుఁడు కదా! ధనుర్విద్య యందు నిపుణుఁడు కాఁడు. పగవారి బలాబలముల నెఱుంగఁడు అస్త్రబలము కలవాఁడునుగాదు. యుములయందు నభ్యాసముకలవాఁడుకూడఁ గాఁడు. రాక్షసులతోఁ బోరాడ నీతఁడు దగఁడు. సతతముగా రాక్షసులు కపటయుద్ధనిపుణులుగదా.

మహాత్మా! నామనవి వినుఁడు. రామునివదలి నేను జీవించి యొక్కక్షణకాలముగూడ నుండఁజాలను. ఈనాయవస నుబట్టియైన రాముని గొనిపోవఁదగదు. సువ్రతుఁడవగు నోమునీ! రామునినే కొనిపోవఁ దలంచితివేని చతురంగబలములం గూడిన నన్నును బిలుచుకొనిపొమ్ము. మహాత్మా! అఱువదివేల యేండ్లు గడచినమీఁద నెన్నియో వ్రతము లొనరించి యీ కుమారునిం గంటిని. ఈవిషయమును దలంచియైన నీవీరాముని దోడ్కొనిపోవఁదగదు. మఱియు నాకుఁ గలిగిన నలువురు

కొడుకులలో రామునియందే మక్కువ చాలఁగలదు. జ్యేష్ఠ సూనుఁడుకదా. ఈతఁడు మిక్కిలి ధార్మికుఁడు. అట్టి యీ రాముని గొనిపోవఁదగదు.

మునీంద్రా! ఆరాక్షసులవీర్య మెట్టిది? వారెవరికుమారులు? వారినామ మేమి? వారలయాకృతు లెంతటివి? వారల కధిపతు లెవరు? కూటయుద్ధముల నారితేరిన యాదానవులను రాముఁడుగాని నాసేనలుగాని నేనుగాని ప్రతీకారము చేయుట యెట్లు? పరాక్రమఘనులగు నాదురాత్ముల నేయుపాయమున మార్కొనందగును? ఇవన్నియు మహాత్మా! నా కెఱింగింపుమా అని ప్రార్థించెను విశ్వామిత్రుఁడును మహీపాలకా! వినుము. పులస్త్యమునివంశమునఁ బుట్టిన రాక్షసుఁ డొకఁడు కలఁడు రావణుండని వానిం బిలుతురు. బ్రహ్మను మెప్పించి వరములం బడసి యవార వీర్యమున విజృంభించి రాక్షసులం బెక్కండ్రను జేర్చుకొని ముల్లోకంబులను విశేషించి బాధించుచున్నాఁడు వాఁడు కుబేరునకుఁ దమ్ముఁడు. విశ్రవసుండను మౌనిపుత్త్రుఁడు. రాక్షసుల కధిపతి. వాఁడు ప్రసిద్ధుఁడే యగు. నీవును వానిని వినియే యుందువు. ఆదానవేశ్వరుఁడు తానుగా వచ్చి యజ్ఞములను బాధచేయ ననుకూలము గానియపుడు వాని ప్రోత్సాహమున మారీచసుబాహువు లనువారిరువురు నరుదెంచి యజ్ఞవిఘ్నములఁ గావింతురు అనియెను

దశరథుఁ డామునిపలుకులు విని మునివరా! ఆదుర్మార్గులతో నెదిరించి నిలువ నాకు శక్తిలేదు. సకలధర్మముల నెఱింగినవాఁడవు. గురుఁడవు దైవమవు నీవే. కావున నాకుమారుని విషయమునను, తమయాజ్ఞ నెఱవేర్పఁజాలని మందభాగ్యుఁడ

నగు నాయందును బ్రసన్నుండవుగమ్ము. దేవదానవగంధర్వా దులారావణుని నెదిరించి నిలువఁజాలరుగదా. మానవులమాట యిఁకఁ జెప్పనేల? వాఁడు మహాశూరులనే యడంచువాఁడు. నే నొక్కండనుగాని బలంబులంగూడికాని, కొడుకులసాయముగాఁ దీసికొనిగాని రావణునితో నెదిరింపనోప, తుదకు వాని సేనలతోఁగూడఁ బలంపడఁజాల.

దేవతలరీతి నొప్పారుచు రణములఁ బరిశ్రమముచేయని నాముద్దుపట్టి పున్నామనరకనిస్తారకుఁ డగురాముని నే నేవిధమునఁ నీయఁజాలను. నీయజ్ఞమును బాడుచేయుమారీచసుబాహువులు యుద్ధవిశారదులు బలవంతులు. మిత్రులు. నేను నొక్కరికిగాఁ జేరినను వారిలో నొక్కనినైనఁ బలఁపడి యుద్ధము చేయఁజాలుదునా. అని దశరథుఁడు పలుకఁగా గాధినందనుఁడు నిర్వరకోపావేశమున యజ్ఞమునందు మొదట సమిధలచే వేలంబడి యామీఁద నేయిపోయఁగా బహుళధనిచేఁ జెలరేఁగుచు మండునగ్నివలెఁ బ్రజ్వలించెను.

మహనీయులారా! ఈభాగమునుండి నేర్చుకొనఁదగిన విషయములు కొన్నిగలవు. విచారింపఁదగువిషయములును గలవు. వానిం ద్రోసివేయ వలనుపడదు. మునివర్యుఁడు పెక్కుభంగుల రాముని బరమేశ్వరునిగాఁ దెలిపెను. నీకొడుకు విష్ణుమూర్తియే యని తెలుపలేదుగాని యీరామునిశక్తి వసిష్ఠాదులగు మహర్షు లెఱుంగుదురు. నేను నెఱుంగుదును. అనుమొదలగుమాటలచే బోధించెను ఎన్నివిధముల బోధించినను భగవన్మాయాసమాచ్ఛాదితం బగుట నించుకంతయుఁ దెలివిగాంచక దశరథుఁడు పుత్రప్రేమరశ్మలు బంధింప విచారించుచుండెను.

“గుణమయీ మమ మాయా దురత్యయా” అన్న శ్రీకృష్ణ వాక్యము సత్యము గాకపోవునా. శ్రీరామచంద్రుఁ డేమో యేమియుఁ దెలియనట్లూరకుండెను. సరె సాక్షిగదా. ఆవిషయమును మహాత్ములుతప్ప నితరు లెవ రెఱుంగరనుట సత్యము. కావున నీసంభాషణమును విమర్శింతము. దశరథుఁ డెట్లు తనవాదము సమర్థించుకొనునో పరికింతము.

విశ్వామిత్రమునిచంద్రా! నాకుమారునకుఁ బదాఱేండ్లకు నాలుగేడులు తక్కువగానున్నవి. “ఊనషోడశవర్షః” అనఁగా బదాఱువత్సరములకుఁ దక్కువప్రాయముగలవాఁడని యర్థము. పండ్రెండని యర్థ మేరీతినగును? అనఁగా రాజపుత్త్రుఁడు కవచధారియై యుద్ధము చేయఁబోవు వయస్సు పదాఱుగా శాస్త్రము నియమించుచున్నది. యుద్ధయోగ్యత నాకొడుకునకు లేదని తెలుపుటకుఁ బదాఱుకూడ లేవని రాజు చెప్పెను. మారీచుఁడు ఆరణ్యకాండమున రావణాసురునితో “బాలో ద్వాదశవర్షోఽయమకృతాస్త్రశ్చ రాఘవః” అని చెప్పెనుగదా. దానింబట్టియే యిటఁ బండ్రెండేడులే అని యర్థము చెప్పవలయును. వివాహకాలము పదాఱుమీఱిగదా యుండవలయును? అందు రేని దశరథుఁడు జరాభారముగలవాఁడై యున్నవాఁడు కానఁ గొడుకులకుఁ బెండ్లిచేసి కన్నులార నావేడుకఁ జూడఁగోరెనని యూహించినఁ బ్రమాదములేదు. లేకలేక కలిగినసంతానముకదా. దీనింబట్టియే యాలోచించిన దశరథున కేమాత్రమైన రామునిమహత్త్వము తెలియలేదని యేర్పడుచున్నది. కావుననే మునిం గాంచి చేతులొగ్గి స్వామీ! ద్వాదశవర్షప్రాయుఁడు. నారామునియందు యుద్ధయోగ్యతయే యున్నట్లు

నాపరీక్షించినంతదనుక లేదు. అని సంశయింపక తెలిపెను. అంతియగాక నేనలంగూడి నేనే వచ్చి ప్రాణము లుండుదనుకఁ బోరాడుదు ననియె. అనఁగా రాజు పరోపకారము చేయుతఱిఁ బ్రాణముల లెక్కింపక కంఠమునఁ బ్రాణవాయువులు నిలుచు దనుకఁ బోరాడవలయునని యేర్పడుచున్నది.

"పరోక్షా దేవతాస్సర్వా రాజా ప్రత్యక్షదేవతా,
ప్రసాదశ్చ ప్రకోపశ్చ ప్రత్యక్షో యత్ర దృశ్యతే.
రాజా మాతా పితా చైవ రాజా కులవతాం కులం,
రాజా సత్యం చ ధర్మశ్చ రాజా హితకరోనృణాం.
కాలోహి కారణం రాజ్ఞో రాజా కాలస్య కారణం,
ఇతి తే సంశయో మాభూద్రాజా కాలస్య కారణమ్.
రాజమూలో మహారాజ ధర్మో లోకస్య రక్ష్యతే,
ప్రజా రాజభయాదేవ న బాధంతే పరస్పరమ్." మహాభారతము.

దీనింబట్టి యూహింపఁగా రాజు ప్రజాపాలనకార నిరతుఁడు, కనుకనే "నావిష్ణుః పృథివీపతిః" అన్నసూక్తి ప్రసి మయ్యెను. పరా మే సా ముగా భావించుటంబట్టియే రాజు భగవత్సమానుఁడనం బ్రఖ్యాతింగాంచెను. ఏధర్మకార్యమునకును బాధకలిగింపక యుండుటయే రాజకృత్యమని దీనివలన స్పష్టమయ్యెడిని.

ఈభాగమున దశరథుఁడు చెప్పినకారణములన్నియు న్యాయసమ్మతములే. కాని సామాన్యశాస్త్రనియమములకంటె విశేషశాస్త్రనియమ ముత్కృష్టము. సామాన్యక్షత్రియ బాలుఁడే రాముఁడైనచో దశరథునివాదము న్యాయసమ్మతము. ప్రతికారణము విశ్వామిత్రుని మరలింపఁజాలును. కాని ముని

రాముఁడు భగవంతుఁడనియే సాయముకోరెను. ఆవిషయము గంగావతారకథలఁ దెలిపెను. కాని దశరథుని మది కవియొక్కవయ్యెను. కార్యావసరముసుబట్టి మునిపలుకుచున్నయట్లే భావించెను. కాని తదర్థము నించుకంతయే గ్రహింపఁ జాలకపోయెను.

"ధ్యాయతో విషయాన్ పుంసస్సంగస్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే. ౬౨
క్రోధాద్భవతి సమ్మోహస్సమ్మోహాత్స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి. ౬౩
రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్,
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి. ౬౪
ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే,
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే. ౬౫
ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి" ౬౭ గీత ౨ అధ్యా.

అన్నగీతా వాక్యమీపట్టున స్మరింపఁదగియున్నది. మానవుఁ డింద్రియార్థములపై ప్రవర్తించినచో సత్యమసత్యముగాఁ దోఁచును. మంచి చెడుగుగఁ గనఁబడును కావున మానవుఁ డుత్తమగతికిఁ బోవలయునన్న నింద్రియార్థములకు లోఁబడక పెద్దలమాటల నాలకించి యారీతిం బ్రవర్తింపవలయుననియుఁ గామక్రోధాదు లుత్తమమార్గమునకుఁ బోఁదలఁచువానిని గ్రిందికి లాగును గాన వానిత్రిప్పులకు లోఁబడరాదనియు నీపట్టున మనము గ్రహింపవలయును. నిండుసభలో రాముఁడు సాక్షాన్మహావిష్ణు వనునమ్మకము తోఁచునట్లు ముని పల్కినను దశరథునిమనస్సు

ప్రాకృతపుత్త్రవాత్సల్యమునుండి విముక్తి గాంచవయ్యెను. ఇంచుక తెలిసికొనియున్న దశరథునకుఁ జింతలుండ నవకాశ ముండునా! కావున సాధువులవాక్కులను జక్కఁగా విని వానిని ధ్యానింపవలయును. మాయ తన్నాచ్ఛాదించినపుడు ప్రకృతిని బ్రాంచి విముక్తిం గాంచవలయును. అంతియకాని యింకను క్రోధమును బెంచుకొనిన సలాభమును బోఁగొట్టు కొనుటయేకాని వేఱొకఫలము రాఁబోదు. ఇఁకఁ దరువాతి కథను బరికింతము.

వసిష్ఠముని దశరథునకు హితము తెల్పుట.

* పుత్త్రస్నేహమున రాజు విభ్రాంతుఁడై పలికినపలుకుల నాలకించి గాధేయుఁడు క్రోధమునిండిన మనస్సుగలవాఁడై రాజా! నా వేఁడికోలు తీర్తునని ప్రతిజ్ఞ చేసితివి ఇపుడు దానిని వదల నెంచితివి. రాఘవులు పరమధార్మికులు. ఆకులమున జన్మించిన నీకిట్టు లాడఁదగునా? మాటయిచ్చి దానిని వీటిఁ బుచ్చ నిష్టపడితివే నిపుడే చెప్పుము. వచ్చినత్రోవం బోయెద. సత్యమునందే నిలుకడగల కాకుత్థ్సవంశమునఁ బుట్టిన నీవు ప్రతిన చేసి దానిం దప్పితివిగావున బంధువులంగూడి సుఖముగా నుండుము. అని యిట్లు ముని కోపము తెచ్చుకొనఁగా భూమి కంపించెను. ఆతం డేమిచేయునో యని దేవతలు తత్ప భా వజ్జులుగాన దిగులుపడిరి. అత్తఱి సువ్రతుఁడు బుద్ధిమంత రి ష్ఠుఁడునగు వసిష్ఠముని జగత్క్షోభముం గాంచి రాజుతో నిట్లు పలికెను.

---

* ఈభాగము బాలకాండమున నిరువదియొకఁడవసర్గమునుండి గ్రహింపఁబడినది.

రాజా! ఆడినమాట తప్పనిది యిక్ష్వాకువంశము. అందుఁ బుట్టితివి. ధర్మము రూపాంతరమును ధరించినయట్లుండువాఁడవు. సకలసద్గుణవంతుఁడవు. అట్టి నీవు ధర్మము విడనాడ రాదు. ముల్లోకములలో దశరథుఁడు ధర్మాత్ముఁడనుఖ్యాతి వ్యాపించినది. చెప్పినమాట నడపుట నీధర్మము. దాని నాచరింపుము. అధర్మమును గ్రహింపరాదు. ఈరీతిగాఁ జేయుదునని మాటచెప్పి యట్లు చేయనివాఁడు మున్ను తాఁజేసిన సకలధర్మములను నిష్ఫలములనుగాఁ జేసికొన్నవాఁడగును. కావున రాముని ముని కొసంగుము. రాముఁ డస్త్రవిద్యయందాఱితేఱిన నేమి? లేకున్న నేమి? విశ్వామిత్రుండు శ్రీరామునకుఁ బ్రాపుగా నుండఁగా నగ్నిచక్రావృతమగు నమృతమువలె రాక్షసులు సుంతయేని రామునిఁ జెనకఁజాలరని నమ్ముము. ఈగాధేయుఁ డనఁగా నాకారధారియగు ధర్మమే. వీర్యబుద్ధితపశ్శాలురలో నీతఁడు మేటి. ఇంతటితపసి యింకొక్కఁడు లేఁడని నమ్ముము. సకలలోకములంగల శస్త్రాస్త్రములెల్ల నీతనివశమున నున్నవి. మఱొక్కరి కిన్నిశస్త్రాస్త్రములు తెలియవు. దేవదానవాదులుకూడ నిన్నియస్త్రముల నెఱుంగరు. మహాధార్మికుఁ డగు భృశాశు నిపుత్త్రులెల్ల నస్త్రము లగుదురు.

పూర్వము కౌశికుఁడు రాజ్యముచేయుచుండఁగా భృశాశుఁ డాయస్త్రములన్నియు నొసంగెను. ఆభృశాశ్వునకు దక్షప్రజాపతి దుహిత లిరువురు భార్యలై యాకొడుకులం గాంచిరి. వారు నానావిధరూపులును మహావీర్యవంతులునై జయం బొసంగుదురు. దక్షునకు జయయని సుప్రభ యనియుఁ గన్నియ లిరువురు గలరు. వారు చాల లావణ్య

పతులు. వారిరువురు మిగులఁ దేజరిల్లునస్త్రముల నూటిం గాం
చిరి. వారిలోఁ దొలిభార యగుజయ మహామహిమాంచితు
లును గామరూపులు నదృశా కారులు నగుకుమారుల నేబదు
గురను దానవుల జెండాడఁ గనెను. తరువాత ది తీయభార
యగు సుప్రభయు మాఱ్కొనంగాని యోడింపఁగాని యలవి
కాని బలముగలవారల నేఁబదుగురను గాంచెను. ఆయస్త్రం
బులనెల్ల నీమునివరుం డెఱుంగును. వానినేకాదు. పూర్వము
కని విని యెఱుంగనియస్త్రములనెల్ల నచ్చెరువుతోఁపఁ బుట్టింపఁ
జాలును. రాజా! ఈమహనీయునివీర మింతటిది. కావున నీ
మునివరునివెంట రామునిం బంప సంశయింపవలదు. వారిరు
వుర నీమునియొక్కఁడే యశ్రమంబునఁ జంపఁజాలును. నీ
కుమారునకు గొప్పమేలు చేకూర్ప నెంచి వచ్చి నిన్నిట్లు
యాచించుచున్నవాఁడు. కులగురువగు వసిష్ఠముని యిట్లు
బోధింపఁగా దశరథుఁడు మదిఁగలకలంక తగ్గిపోవఁగా మోము
దెలి నివహింప రామునిం బంప నంగీకరించి కొడుకును విశ్వా
మిత్రున కీయఁదలంచెను.

భక్తులారా! ఈకథాభాగమునుండి గ్రహింపఁదగిన
నీతులు కొన్నిగలవు. అందు మిక్కిలి ముఖ్యములగువాని నిట
వ్రాయుదు. దశరథుఁడు చెప్పినమాటను దప్పెనుగదా యని
మునిమనస్సున గోపము పొడసూపెను. రాజా యని సంబో
ధించి నాయాచ్న నంగీకరించి ప్రతిజ్ఞ చేసితివి. ఇపు డద్దాని
విడువఁదలంచితివి. రాజవగు నీ కిది న్యాయముకాదు. "యథా
రాజా తథా ప్రజాః" అన్నశాస్త్రము ననుసరించి యాడితప్పిన
దుర్గుణమును నీవలన నెల్లరు నేర్చుకొందురు. ఆయందఱపాపము
నీపాలంబడునని యెఱుంగవు కాఁబోలును. అని హెచ్చరించెను.

"ఇంద్రియాణాం జయే యోగం సమాతిష్ఠేద్దివానిశం,
జితేంద్రియోహి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః." ४४
మను. ౭ అధ్యా.

"మహోత్సాహస్థూలలక్షః కృతజ్ఞో వృద్ధసేవకః,
వినీతస్సత్త్వసంపన్నః కులీనస్సత్యవాక్శుచిః. ३०୮
అదీర్ఘసూత్రస్స్మృతిమానక్షుద్రోఽపరుష స్తథా,
ధార్మికోఽవ్యసనశ్చైవ ప్రాజ్ఞశ్శూరో రహస్యవిత్." ३००
యాజ్ఞవల్క్య ఆచారకాం.

"శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనం,
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్."४३ గీత ౧౮ అధ్యా.

జితేంద్రియుఁడు సత్యవాదియు రాజు కావలయునని యీవాక్యములే తెలుపుచున్నవి.

"రాఘవాణామయుక్తోఽయం కులస్యాస్య విపర్యయః" ౨

అనియు బోధించెను. సత్యసంధమగు రఘుకులమునం బుట్టితివి. ఇట్లు ప్రతిజ్ఞాభంగ మొనరించుట కులాచారములకు విరోధము. ~~ఈ~~వఱకు నీవంశమునఁ బుట్టినవారు నీవలె మాటతప్పినవారు లేరుసుమా యనియె. అనఁగా సత్కులమునఁ బుట్టినవారితరుల కుదాహరణభూతులుగా నుండవలయుననియు నసత మాడరాదనియు సారము.

"కువివాహైః క్రియాలోపై ర్వేదానధ్యయనేన చ
కులాన్యకులతాం యాంతి బ్రాహ్మణాతిక్రమేణ చ. ౬३
మంత్రతస్తు సమృద్ధాని కులాన్యల్పధనాన్యపి,
కులసంఖ్యాం చ గచ్ఛంతి కర్షంతి చ మహద్యశః" ౬౬ మను ३ అ.

అసమానజాతి కనా పరిగ్రహణము లోనగునవి కువివాహములు. సమానజాతికానిచో సమానాభిప్రాయము లుండవు. సమానకర్మాచరణముకూడ నుండదు. కర్మలోపములు కలుగఁగా మనోభావములు తాఱుమాఱగును. సద్గ్రంథపఠనాదు లుండవు,

"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః. 35 గీత 3 అధ్యా
స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు." 45 గీత 18 అధ్యా

అన్నగీతావాక్యముల ననుసరించి స్వకులాచారముల మాని పరకులాచారములఁ బూనినవాఁడే లోకమునకుం బనికిరాఁడు. అనఁగా స్థిరబుద్ధిలేనివాఁడు. కావుననే ధర్మము నాతఁడు చక్కఁగా ననుష్ఠింపఁజాలఁడు. లోకమునఁ గొందఱు స్వకుల ధర్మములు తుచ్ఛములని, పరకులధర్మము లుత్తమములని భావించి కులభ్రష్టతం గాంతురు. అనఁగా స్వకులధర్మములను బరిత్యజింతురని భావము. అట్టివారు స్థిరబుద్ధులు కారు. వారికేజాతిధర్మాచరణమునందును శ్రేయంతమాత్రమేయుండును. భగవంతుఁ డెల్లరకు మంచిమార్గము లుపదేశించెను. ఆమహనీయుని కరుణ యెల్లరయందును సమానము. అంతియగాని కులభేదముల ననుసరించి దయయందు భేదముకలవాఁడు కాఁడు. ప్రతిజాతిమానవుఁడు భగవత్కరుణకుఁ బాత్రుఁడు కావచ్చును. భగవత్సేవకెల్లర కధికారము కలదు. ఒక్కజాతికే కలదనునియమ మెందును లేదు. పద్ధతులు భేదముగా నుండును. అట్టివిషయమునందు స్వకులాచారముల ననుసరించి భగవంతు నారాధించినచోఁ దత్కరుణకుఁ బాత్రులము గాకయుందు.

మని తలంచువారు చంచలబుద్ధులని యూహింపవలయును. ఎవాఁడు తనయాజ్ఞను దిరస్కరించునో వానియందు భగవంతున కాదరణము గలుగదు. తనయానతిని దృణీకరించిన వానిని రాజు దయచేఁ గాపాడునా. అట్లే సర్వలోకప్రభువగు నాపరాత్పరుఁడు తనయాజ్ఞయందు విశ్వాసములేనివాని నాదరింపఁడు. కావున నన్యమతాచారము లుత్కృష్టములనియు, స్వమతాచారములు నికృష్టములనియు భావించువారు భగవదాజ్ఞం దిరస్కరించువారనియే నిశ్చయింపవలయును.

"న ససిద్ధి మవాప్నోతి న సుఖం న పరాంగతిమ్,"

అన్న శ్రీకృష్ణోపదేశము నాలోచించినఁ బరమతాచారముల నాదరించి స్వమతాచారములఁ బరిహసించువారు చేయుకర్మములు నిరర్థకములనియు, నంతియకాక దుష్ఫలముల నొసంగునవి యనియుఁ దేలెడిని. కావున స్వమతమున సారము లేదనియు నితరమతమున సారము కలదనియు భావించువారు చంచలచిత్తులనియు వారేయాచారముల నవలంబించినను ఫలము శూన్యమనియు భావింపవలయు నని గీతావాక్యము తెలుపుచున్నది.

కులాచారములను గులదేవతలను గులగౌరవమును జక్కఁగా నాదరించవలయును. దాన మేలు కలుగును. కావున రఘువంశమునందు సత్యము ప్రధానముగా నెలకొనియున్నది. ఇంతకుముం దావంశమునఁ బుట్టినవారెవరును సత్యమును బాటింపనివారు లేరు. నీవే యిపు డాయాచారమును మానితివి. నాయాచనను సఫలముచేయుదునని పలికి వెంటనే తప్పితివి. కాన రఘువంశమర్యాదను బాడుచేసితివి. మిథా

ప్రతిజ్ఞుండవు. నేఁబోయివత్తును. బంధువులు నీవు మిత్రులును సుఖంబుండుఁడు. అని కోపమునఁ బలికెను. ఆకోపమునకు భూమి వడంకెను. అనఁగా భావమేమి? సత్యమును దప్పితికదా యని ముని పలికెను. సత్యము పరమాత్మస్వరూపము. సూర్యశశాంకాదులకు సత్యమేయాధారము. సర్వప్రపంచములకు సత్యమే యాధారము. అట్టిసత్యమును దప్పినపుడు భూమి వడంకె ననఁగా నిది న్యాయ్యముకాదని తనయసమ్మతమును దెలిపెను. భూదేవి మహాభూతములలో నొక్కటికాదా. కొందఱు భూమి వడంకునా యని పరిహాసింతురు. కాని భూదేవి యనఁగా భూమికాదనియు భూగోళాధిష్ఠానదేవతయనియు వా రూహించినవారు కారనియే యంగీకరింపవలయును. "వివేశచ భయం సురాః" అని మూలమునఁ గలదు. దేవతలు దిగులుపడిరనఁగా న మేమి? దేవకార్యమే రాముఁ డవతరించెను. దశరథుఁ డిపుడు రాముని బంపకయున్నఁ దాటకాదులవధమున గాలస్యమగునే యని భయంపడిరని భావము.

వసిష్ఠోపదేశ మెట్టిదో పరికింతము. ప్రపంచమంతయు భయాక్రాంతమగుట తెలిసి మహాజ్ఞానసంపన్నుఁడగు వసిష్ఠమహాముని సువ్రతుఁడు కావున దశరథున కిట్లుపదేశించెను. రాజా! ఇక్ష్వాకువంశమునఁబుట్టితివి. ధర్మమే నీరూపమునఁ బుట్టినది. సువ్రతుఁడవు. ధీరుఁడవు. నీవే ధర్మమును దప్పవచ్చునా? అనఁగా విశ్వామిత్రుఁ డింతకుమున్నే యీవసిష్ఠమునియు రామునిశక్తి నెఱుంగునని చెప్పియుండెను. కావున నావిషయమును దెలుపుచున్నాఁడని భావము. కౌశికుఁడు సత్యమును

దప్పితివనెను. వసిష్ఠమునిధర్మమును దప్పితివనెను ఏల? రాముని మహత్త్వమును విశేషించి తెలుపఁబూనెననియు, ధర్మసంస్థాపనమున యీ రామరూపమున భగవంతుఁ డవతరించెననియు నామహాత్ముని కార్యారంభమునకు భంగము కల్గింప నీవు హేతుభూతుఁడవు కావలదనియు ధీరుఁడవనఁగా జ్ఞానివగు నీవేల యింతమాత్ర మాలోచింపవైతివికదా. న్యాయమా యనియు నీకిది న్యాయముకాదనియు వసిష్ఠమునిభావము. ఈయిరువురయుపదేశసారము

"సత్యం వద ధర్మం చర."

అన్నయుపనిషదాక్యమే యగును. అనఁగా లోకమున రామచంద్రమూర్తి తనప్రవృత్తిచే సత్యవర్తనమును నిలుపఁబూనినవాఁడు. కావున సంకల్పమాత్రమున గాధేయవసిష్ఠమునివచనములచేత లోకులకుం దెలిపెను ఎవాఁడు. గాని సత్యము పలుకుచు ధర్మము నారాధింపవలయుననియే యీయుపదేశామృతసారమని మనము గ్రహింపవలయును. ఇవి రెండే భగవంతుని సంప్రీతునిగాఁ జేయుమార్గములు. ఎన్నిపూజలుచేసినను సత్యధర్మములఁ బాటింపని వానికి భగవంతుఁ డనుగ్రహఫలము నొసంగఁడనుట వాస్తవము.

"త్రిషు లోకేషు విఖ్యాతో ధర్మాత్మా ఇతి రాఘవ,
స్వధర్మం ప్రతిపద్యస్వ నాధర్మం వోఢుమర్హసి"

అని వసిష్ఠముని పలికెను. దీనినుండి గ్రహింపఁదగిన నీతియేది? ధర్మము నాచరింప నెవ్వానిమనస్సు నియతింగాంచునో, యతఁడే ముల్లోకములయందు విఖ్యాతిం గాంచువాఁడు.

స్వధర్మమనఁగా భగవ తాశాస్త్రమునందుఁ బ్రతిపాదింపఁబడిన

"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్". ౪౭ గీత. ౧౮ అధ్యా.

అనువాక మురీతిగాఁ గులధర్మమని భావము. ధర్మమన్నను గర్మమన్న నొక్కటియే. ఈయము పై శ్లోకమునందే కలదు. ధర్మమనఁగా విహితకృత్య మని యర్థము. కర్మమన్న నదియే కదా. కావున నట్టి స ధర్మమును (కులాచారములను) జక్కఁగా నాచరించుచు, అధర్మము నవలంబింపక యుండవలయుననియే యీయిరువురచేఁ జేయఁబడిన సదుపదేశసారము. సత్యము పలుకుట సత్కర్మములఁ గులోక్తముల నాచరించుట భగవత్ప్రీతికిం బాత్రములనియే భావము.

దీనింబట్టి చూడఁగా శ్రీరామమూర్తి సత్యము పలుకుచుఁ గులాచారములను బాటించుచు సత్కర్మముల నాచరించుచు లోకమునకుఁ దనప్రవర్తనముననే సద్గురూపదేశముల నొనరించువాఁడనుట సూచింపఁబడెనని మన మూహింపవలయును. ఈవిషయమును రామాయణమున నెన్నియోతావుల ముందుముందు విన్నవింతును. "అనృతం నోక్తపూర్వమ్" అన్న రామోక్తి నందఱెలుంగుదు రనుకొనియెదను. ఆయాయి ఘట్టముల నీరెండువిషయములు స్పష్టముచేయుటకే యీనా ప్రయత్నమని యూహింపందగు.

"సంశ్రుత్యైవం కరిష్యామీత్యకుర్వాణస్య రాఘవ,
ఇష్టాపూర్తవధో భూయాత్తస్మాద్రామం విసర్జయ. ౧
కృతాస్త్రమకృతాస్త్రం వా నైనం శక్ష్యంతి రాక్షసాః,
గుప్తం కుశికపుత్రేణ జ్వలనేనామృతం యథా" ౯

అన్న యీభాగము నిం చుక తడవు చదము. రాజా! నేను నీలాగు చేయుదునని మాటయిచ్చి యట్లు చేయకపోయినయెడల దాను జేసిన యజ్ఞము దేవతాపూజలును వాపీకూపతటాకాది నిర్మాణము మొదలగు పుణ్యకార్యములన్నియు నిష్ఫలము లగును. అనఁగా నేవాఁడు కాని మాటయిచ్చి యట్లు చేయక వదలినచో మును దాఁ జేసియున్న పుణ్యకార్యములఫలమును బోఁగొట్టుకొన్నవాఁ డగును. దీనింబట్టి సత్యముతో సమానమగు పుణ్యకార్యము లేదనియు దానినారాధింపక యెన్ని యితర పుణ్యకార్యములు చేసిన నిష్ఫలమగుననియు సారము. విశ్వామిత్రవాక్యము వసిష్ఠమహామునివాక్యము నొక్కరీతిగానే యున్నది. సకలధర్మశాస్త్రములు సకలపురాణములు నీవిషయము నొక్కరీతిగానే తెలుపుచున్నది. వేదములే దీనిని సిద్ధాంతము చేసినవికదా. మానవులు నిరంతర మసత్యము పలుకుచు ధర్మకార్యములు చేసితిమని యానందింతురు. కాని ప్రాణములేని దేహమువలె సత్యము నెడఁబాసి చేసినధర్మములు వ్యర్థములని యెఱుంగరు. ఇదియే లోకమునఁ గల ప్రమాదము. మాతృదూషణము చేసి దేవతలఁ బూజించినయట్లు సత్యమును వదలి చేసిన పుణ్యకార్యములు నిష్ఫలము లగును. ఎఱుంగఁదగిన విషయ మిదియే.

అస్త్రవిద్య నేర్చినవాఁడు కాని రాముఁ డకృతాస్త్రుఁడు కాని యీముని రక్షించుచుండఁగా రాక్షసులు చెనకఁజాలరు. అగ్నిజ్వాలలు కాపాడుచుండ నమృతము నితరులు కొనిపోవఁజాలుదురా. ఏల యనుమానించెదవు? అని వసిష్ఠముని ధశర

ఘుని హెచ్చరించెనుగదా. సారమేమి? రాజా! కొమరుఁడని నీవనుకొనుచున్న యీ రాముఁ డమృతుఁడు. అనఁగా

"సంభూతిం చ వినాశం చ య స్తద్వేదో భయగ్ంసహ,
వినాశేన మృత్యుం తీర్త్వాసంభూత్యాఽమృతమశ్నుతే" ౧౪

ఈశావాస్యము.

అను నీయుపనిషత్ప్రతిపాద్యుఁడగు భగవంతుఁడని నమ్ముము. అమృతునకు మృత్యుభయము కలదా. ఏల యీభ్రాంతి? పరతత్త్వము నెఱింగిన యీముని రక్షించుచుండును. అనఁగా నీవిశ్వామిత్రుఁడు పరమేశ్వరతత్త్వమును వెల్లడించును. రక్షకుఁడనఁగా ఇతరులవలని బాధలులేకుండఁ గాపాడువాఁ డనికదా యము. దురాపదములఁ దొలఁగఁ జేసి యీభగవంతునితత్త్వని మహాభక్తుఁడగు నీముని వెల్లడించునని యము. అమృతము నగ్నిజ్వాలలు కాపాడునట్లని మూలమునఁ గలదు. ఈరామమూర్తి యమృతస్వరూపుఁడు. ప్రకృతి యాతత్త్వము నావరించియున్నది. ప్రకృతి యగ్నిస్వరూపిణి యగునా యని కొందఱందురు.

"జ్వాలామాలిని కాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగా"

అని లలితాసహస్రనామములందుఁ గలదు. అనఁగా నిందలి సారమేమి? అమృతమనంబడు పరతత్త్వమును బ్రకృతి యాచ్ఛాదించియున్నది. అనఁగా రామమూర్తి మాయామానుషవిగ్రహుఁడనిధ్వని. ఈరహస్యమును భగవత్తత్త్వ మెఱింగిన యీకౌశికుఁడు కాపాడునని సారము. యోగ్యుఁడగు శిష్యునకుఁ దత్త్వముపదేశింపవలయును. భక్తిలేనివాని కుపదేశింపరాదు. సద్గురువు యోగ్యుఁడగు శిష్యుఁడు దొరకునా

యని వెదకుచుండును. దొరకినంతనే యుపదేశించును. అట్లే యీమునియు నీరామబ్రహ్మము నెందెందు వెల్లడింపఁదగునో యందందుఁ దెలుపుచుండును. కావున నీతని కీరామము నొసంగు మని రహస్యమని మనమెఱుంగందగు. దీనిచేఁ దాటకాదుల సంహారము, అహల్యా శాపవిమోచనాది మహాకార్యములు సాగుట వసిష్ఠుఁ డెఱుంగుననియే యిందుఁగలవిశేషము. కావుననే "వసిష్ఠోఽపి మహాతేజా యే చాన్యే తపసి స్థితాః" అని విశ్వామిత్రుఁ డెఱింగించెను. ఈయుపదేశము పైని వ్రాసిన విశేషమును దృఢపఱచుచున్నది.

"సుపరీక్షితశిష్యాయ దేయం వత్సరవాసినే."

అన్నసూ_ ప్రసిద్ధమే కదా.

ఈయభిప్రాయము నీక్రిందివసిష్ఠవాక్యములు సిద్ధాంతము చేయుచున్నవి.

"ఏష విగ్రహవాన్ ధర్మ ఏష వీర్యవతాం వరః,
ఏష బుద్ధ్యాధికో లోకే తపసశ్చ పరాయణమ్." ౧౦

దశరథా! ధర్మమే యీ కౌశికరూపమునఁ గనఁబడుచున్నది. ఈతఁడు వీర్యవంతులలో నధికుఁడు. లోకమునఁగల బుద్ధిమంతులలో నీతఁడే శ్రేష్ఠుఁడు. తపోనిధి. కావున నీతని వెంటఁ బంపు మనియె. అనఁగా నీకుమారునిచేత నేయేకారములు ధర్మమార్గము ననుసరించి చేయింపఁదగునో నేయేకారములు పరాక్రమము నూఁతగొని చేయింపఁదగునో, ఏయేకారములు బుద్ధిబలముచేతఁ జేయింపఁదగునో, ఏయేవి తపోబలమునఁ జేయింపఁదగునో, వానివాని నాయాపతులఁ జేయింపవలంతి. అని స్తుతి. శ్రీరామమూర్తిని ధార్మికులు ధర్మసర

పముగా, శూరులు శూరాగ్రేసరునిగా బు మంతులు బుధ్ధి
శ్రేతునిగాఁ దపసులు పరమప్రాప్యస్థానముగా నుపాసింప
దగును. ఎల్లరకు భగవంతుఁడు ఫలము నొసంగునని యిందలి
విశేషా మని కొందఱందురు. అదియు సారవంతమే యని నా
యాశయము.

అస్త్రములన్నియు భృశాశుని తనయులని యిందుఁ
గలదు. ఇట్టివిచిత్రము కలదా యని కొందఱు ప్రశ్నింతురు.
అంతియగాక యిట్టివి యసంగతప్రసంగములనియుఁ బురాణా
దులయం దిట్టివి మెండుగాఁ గలవనియుఁ బరిహసింతురు. కాని
వారికి నస్త్రములన నెట్టివో తెలియ దనవలయునే కాని వేఱొ
క్కమాట పలుకరాదు. తెలియనివిషయమును దెలిసికొనఁ
బ్రయత్నింపవలయుఁగాని తెలిసినట్లు నటించి యాక్షేపింప
రాదు.

భృశాశున కిరువురు భార్యలు. వారు దక్షపుత్త్రికలు.
జయ, సుప్రభ లని వారిపేరులు. వారికుమారులే యస్త్రము
లైరని రామాయణమునఁ గలదు.

''సర్వాస్త్రాణి భృశాశ్వస్య పుత్త్రాః పరమధార్మికాః,
కౌశికాయ పురా దత్తా యదా రాజ్యం ప్రశాసతి.'' ౧౩ అని మూలము.

పరమధార్మికులగు భృశాశుని కుమారు లస్త్రములైరి. అనఁగా
భావమేమి? అస్త్రాధిదేవత లైరనియే. బ్రహ్మాస్త్రమనఁగా బ్రహ్మ
తనపనిమాని యాయుధమయ్యె ననియా యము. బ్రహ్మ దేవ
తగాఁగలమంత్రము నుపాసించి యామంత్రము నేవస్తువునందు
గాని యభిమంత్రించి ప్రయోగించిన నది యాతని యిష్టముం
దీర్చును. ఇదియేకదా భావము. లేకయున్న బ్రహ్మ యెందఱి

కడ నస్త్రరూపమున నమ్ముల పొదిలో నుండఁగలఁడు? ఇరువురు నాయస్త్రమునే యుపాసించినవారైన నిరువురను బాధింపక యాయస్త్రము శాంతినొందును. ఏల? ఇరువురును దద్భక్తులే. ఇరువురియందు నాబ్రహ్మకు సమానప్రీతి యుండును. కావున నెవరికిని బాధనుగలిగింపక శాంతినొందును. ఈవిషయము సర జనవిదితము. అట్లే భృశాశు నిపుత్త్రులు పరమధార్మికులు గావున నస్త్రముల కధిదేవతలైరి. అనఁగా వారిపేర నస్త్రములుగలవని సారము. మునిపుత్త్రు లస్త్రదేవతలగుదురా యని యుఁ బ్రశ్నించువారు కలరు. పరశురామునిపేర భార్గవాస్త్రమున్నయట్లు భారతము తెలియఁజేసెడిని. పరమధార్మికులే దేవతలగుదురు. దేవతలే యస్త్రముల కధిదేవత లగుదురు. ఇదియే యుపాసనమున మంత్రమనంబడును. ప్రయోగకాలమున నస్త్రమనంబడును. నారాయణమంత్రము నుపాసించి మహర్షులు ముక్తులగుదురు. రాజు లుపాసించి నారాయణాస్త్రమున శత్రువుల వధింతురు. కావున భృశాశ పుత్త్రు లస్త్రములగుట సుసంగతమే కాని యసంగతము కాదు. ప్రకృత మనుసరింతును.

రామచంద్రుఁడు మాయామానుషరూపుఁడు కావున గురూపదేశ మావశ్యకమనియుఁ దన్మూలమున సకలాస్త్రములు లభించుననియుఁ దన్మూలమున సావతారకార్యము సాగించుననియు నిట్టితరుణమున నీవేల యడ్డుపడఁ బ్రయత్నింతువనియు వసిష్ఠముని తెలిపెననియే యీభాగమున సారముగా గ్రహింపందగు. దీనిచే గురూపదేశము లేక శిష్యుఁడు మంత్రముల సంగ్రహింపరాదనియు సంగ్రహించిన నవి దుష్ఫలముల నొసంగుననియుఁ గావున గురుపూజ యవసరమనియు నెఱుంగందగి

నది. గురువునను గ్రహమునకుఁ బాత్రుఁడు కాకయున్న నా మంత్రము ఫలింపదనియు నెఱుంగఁదగు.

"శివే రుష్టే గురుస్త్రాతా గురౌ రుష్టే న కశ్చన."

అన్నవిధి తంత్రములయందుఁ గనుపట్టెడిని. మంత్రసిద్ధికి మూలము గురుభక్తియే కాని మంత్రజపముకాదనియు నెఱుంగవలయును. కావుననే యీముని సకలాస్త్రవేత్తయనియు ముల్లోకముల నుండువారెవరు నీతఁ డెఱింగినన్ని యస్త్రముల నెఱుంగరనియుఁ బ్రశంసించెను. రాముఁడు భగవంతుఁడుగాన నామహానీయునకుఁ దెలిపినట్లు లోకులకు నీయుపదేశము తేటతెల్లముగఁ జేయుచున్నది.

"యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే."

అన్నగీతాశాస్త్రముకూడ నీవిషయమునే బోధించుచున్నది. రామునంతటివాఁడు గురుసేవచేసినాఁడుకదా, మనము చేయవలదా యన్నభావము లోకులకుఁ దెలుపుటయే వసిష్ఠమహాముని భావమని యెఱుంగందగును.

"అపూర్వాణాం చ జననే శక్తో భూయస్స ధర్మవిత్." ౧౮

ఈముని ధర్మవేత్త. అంతియగాక యనేకదివ్యాస్త్రములను బుట్టింపను గౌశికుఁడు సమర్థుఁడు. అనఁగా భావమేమి? క్రొత్తక్రొత్తయస్త్రములను బుట్టించుననికదా దీనిభావము. ఎట్లు? ఆలకింపుఁడు. సప్తకోటిమహామంత్రములుగలవని ప్రసిద్ధి కలదు కదా. అందు దేని నెవ్వఁడు చిరకాలముపాసించి తద్దేవతానుగ్రహపాత్రుఁడగునో యాతఁడే యామంత్రమునకు ఋషి యనంబడును. ఏవిధిగా నామంత్రము నుపాసించిన నాదేవత

ప్రత క్షమయెనో యదియే దానివిధి. కావున నారీతిగా నీ విశ్వామిత్రుఁ డపూరానేకమంత్రముల నుపాసించి వానిప్రసాదమునకుఁ బాత్రుఁడై యామంత్రములకుఁ దాను ఋషియై యున్నవాఁడు. కావున నీతనిమూలమున శ్రీరామమూర్తికి సరాస్త్రములు లభించును. అని వసిష్ఠముని దశరథునకుఁ గొడుకువిషయమునఁ గలరాక్షసతి తొలఁగునని యుపదేశించెను.

"తేషాం నిగ్రహణే శక్తస్స్వయం కుశికనందనః,
తవ పుత్రహితార్థాయ త్వాముపేత్యాభియాచతే." ౨౦

రాజా! ఆరాక్షసులవధింప నీముని తానే సమర్థుఁడయ్యును నీ కుమారునకు మేలుచేయుపొంటె నీకడ కరుదెంచి యాచించుచున్నాఁడనియె. అనఁగాఁ దపోబలమున వారి నీతఁడు తానే చంపఁగలఁడు. అట్టివాఁడు యజ్ఞమునుగూడ మానుకొని నీ దర్శనమున కేతెంచి నిన్ను వేఁడుట మఱెందులకుఁగాదుసుమీ. నీపుత్త్రుని మేలుకొఱకే యని యెఱుంగుము. అవతరించియున్న యాపరాత్పరున కీలోకమునఁ బ్రవృత్తిని గలిగింపఁబూనియే వచ్చినాఁడు. ఈమునిమూలమున నీకుమారునకు విశేషించి హితమే కలుగును. అట్టిలాభము నాశించియైనఁ బంపుమని వసిష్ఠునాశయము. ఈముని లోకోపకారపరాయణుఁడు. కావున నీకుమారుని దోడుకొనిపోయి త్రిజగదిఖ్యాతయశోలాభమును గల్గించునుగానఁ బంపుమీ యనియే దీనిభావము. ఈ పరాత్పరుం బిలుచుకొనిపోయి యారాధించి కన్నులారఁ గాంచుచుఁ జక్కఁగా మాటలాడుచు సంతోషింపం గోరుచున్నాఁడు. ఆమహాకార్యమున కేల భంగమును గల్గింతువు?

వలదని మునియాశయము. ఇట్లు వసిష్ఠుఁడు బోధింపఁగా దశరథుఁ డమ్మాటల నాలకించి రామునిం బంప నుత్సహించెనని మన మూహింపవలయును. ఈభాగమునుండి సత్య ధర్మములు భగవత్స్వ రూపములుగా భావింపవలయుననియు వాని నారాధించినఁగాని యిహపరసుఖములు యశస్సు లేదనియు గురూపదేశము లేక యెట్టిమంత్రము ఫలింపదనియు గురువు సర విషయము లెఱింగినవాఁడుగా నుండవలయుననియు శిష్యుఁడు ప్రశ్రయమున గురువు నాశ్రయించి విద్యఁ బడయందగుననియు నట్లుగాదేని యావిద్య ఫలము నీయకుండుటయేగాక దుష్ఫలమునుగూడ నొసంగుననియు గురవనుగ్రహము నకుఁ బాత్రుఁడగుశిష్యుఁడు త్రిలోకవిఖ్యాతిం బడయఁజాలుననియు మనము గ్రహింపవలయును. కథాభాగమునందు రామచంద్రుఁడు పరబ్రహ్మముగాని కేవలమానవమాత్రుఁడు కాఁడనియు నట్టిరామునకు భక్తాగ్రేసరుఁడగు కౌశికముని హితము గూర్పనెంచియే వచ్చెననియుఁ గేవల యజ్ఞరక్షణార్థమై రాముని సాయము గోరరాలేదనియు భగవత్తత్త్వము నెఱింగిన యామునికి శ్రీరాము నొసంగుట ధర్మమనియుఁ బరమపవిత్రమగు కాకుత్స్వవంశమునఁ బుట్టిననీవే ధర్మమును విడనాడిన లోకమున ధర్మమే నశించుననియు, ధర్మపాలనమునకే రాజును బ్రజలు ప్రేమింతురనియు, ధర్మాచరణమున రాజితరుల కుదాహరణభూతుఁడు కావలయుననియుఁ బుత్రప్రేమము రాముని యందు వదలి భగవత్ప్రీతి నునుపఁదగుననియు వసిష్ఠముని యుపదేశమని గ్రహింపవలయు. ఇట్టు లీకథాభాగము పరమ ధర్మమును గురూపదేశమహిమమును గురుపరీక్షను బోధిం

చుచు శ్రీరాముఁడు పరతత్త్వమనియు మాయామానుష విగ్రహుఁడనియు, విశ్వామిత్రునిమూలమునఁ గారా చరణ పరాయణత మునకుఁ బూనును. గావుననే సమయము ననుస రించి ముని యరుదెంచెననియు నావిషయము నెఱింగి వసి మహాముని రాజునకుఁ జక్కఁగ బోధించి శ్రీరాముని విశ్వా మిత్రునివెంటఁ బంపునట్లు చేసెననియుఁ దెలియందగు. ఈకథను బఠించువారు విశ్వామిత్రునిమాటల పరిపాటినిమాత్రమే గ్రహింపక శ్రీరామతత్త్వము నెఱింగి యామహాత్ముని గాధి నందనునిమాడ్కి సేవింపఁ బ్రయత్నింపవలయును.

"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః." ౩౪ అ ౯

అన్న భగవద్గీతోక్తి ననుసరించి సర్వేశ్వరునిగా సర్వాంత ర్యామిగా నీశ్వరుని భావించి యేకార్యమునందును గర్తృత్వ మును మాని ఫలాభిసంధిరహితముగా నారాధింపవలయును. ఇఁకఁ దరువాతికథ నాలకింపుఁడు.

శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట ధర్మాచరణమున కరుగుట.

*వసిష్ఠమునిపలుకుల కలరి దశరథుఁడు లక్ష్మణునిం గూడి యుండు రామునిం బిలువంబంచెను. కౌసల్యయు దశరథుఁడును రామునకు లోకాచారము ననుసరించి సత్త్వాయనము నిర్వర్తించిరి. కులగురువగువసిష్ఠమునియు మంగళసూక్తములచే రామమూర్తి నభిమంత్రించెను. రాజు కుమారునిశిరము మూర్కొని మనస్సంతోషమున గాఢేయున కొసంగెను. రాజీ

*ఈభాగము బాలకాండము నిరువదిరెండవసర్గమునుండి గ్రహింపఁబడినది.

వాత్ముఁ డగు రాముఁడు మునికడఁజేరి నిలుచుండెను. అ త్తఱి మలయపవమానుఁడు నిర్మలమగురీతి నాతనిపైఁ బొలసెను. రామమూర్తి మునివెంటఁ బయనముకాఁగా దేవతలు పుష్ప వృష్టిం గురియించిరి. కర్ణసుఖమును గల్గించుచు దివి దేవదుం దుభులు మ్రోసెను. అయోధ్య యందును శంఖాదిరావములు బోరుకలంగెను.

విశ్వామిత్రుఁడు ముందునడువ నాతనివెంబడి శరచాప ములఁ దాల్చి రామచంద్రుఁడు పయనముసాగించెను. రాము నాశ్రయించి కూఁకటులు భాలభాగమున నటియించుచుండ ధనుర్ధారియై లక్ష్మణుండు నడచెను. ఆయన్నదమ్ము లిరువురును దూణీరద యము ధరించియుండఁగా మూఁడుతలలుగల భుజంగములు రెండింటింబోలి యుండిరి. పదిదిక్కులు తమ కాంతుల వెలుంగుచుండ నప్రతిహతపరాక్రమంబులు చెలఁగ మహాత్ముఁడగు నాముని, నశి దేవతలు బ్రహ్మానాశ్రయించినట్లు వెంబడించిపోయిరి. యు సాధనములన్నియు వారికడ నుండెను. వా రట్లుపోవుచుండఁగా నచింత్య మహిముఁ డగునీశ రుని వెంబడిన యగ్నిపుత్త్రు లగు స్కందవిశాఖులంబోలె యప్ర మేయకాంతులు వెల్లివిరియఁ బోవునట్లుండెను. ఆదినమున వారు సా యోజనమాత్ర దూరము నడచి సరయూనదీదక్షిణ తీరముం జేరిరి. గాధేయుఁడు రామచంద్రునిం దిలకించి మృదు మధురోక్తులతో వత్సా! జలములను గ్రహింపుము. కాల మతిక్రమింపరాదు. సకలమంత్రస రూపములగు బల యబల యను పేరులంబరఁగు విద్యలను బరిగ్రహింపుము. వానిని బరి గ్రహించితివేని నీ కాయాసముగాని డప్పిగాని యుండవు.

రూపము మాఱుపడక యట్లే యుండును. నిద్రపోవుచున్న
పుడుగాని యేమఱుపాటున నున్నపుడుగాని రాక్షసులు
లోనగు క్రవ్యాదు లెవరిరింపఁజాలరు. ఈమంత్రములను రెండిం
టిని జపించుచుందువేని భూలోకమున బాహుబలమున నీకు
సమానుఁ డుండఁజాలఁడు. అంతియకాదు. ఏసద్గుణమునందును
నీకు సాటియగువాఁడు త్రిలోకములనుండఁడు. సౌందర్యము,
సామర్థ్యము, సూక్ష్మార్థపరిజ్ఞానము, చేయఁదగినది చేయరానిదిది
యనినిశ్చయించుబుద్ధియు ప్రశ్నోత్తరములయందుఁగుశలతయు,
నీకు నెల్లరకంటె నధికముగా లభించును. విశేషించి దీనిమహిమ
మును జెప్పనేల? నీకుసమానుఁ డుండఁడు. ఈవిద్యలు రెండును
జ్ఞానమునకు స్థానములు. దీనిం జపించుచుఁ బయనముచేసిన
నాఁకలిదప్పు లుండవు. అసమానయశము కల్గును. వీనిని బ్రహ్మ
దేవుఁడు నిర్మించెను. కావున మహాప్రభావసంపన్నములని
యెఱుంగుము నీవు సద్వంశమగు కాకుత్స్థకులమున జన్మిం
చితివి. ధార్మికోత్తముఁడవు. కావున వీని నొసంగఁదగినపాత్ర
మవు. నీయట్టివాఁ డింకొకఁడుఁ డుండఁడు. మున్నుచెప్పిన
సౌందర్యాదిగుణములన్నియు నీయందున్నవియే ఐనను జిర
కాలము తపస్సొనరించి వీనిని సంపాదించితిని. కావున వీనిని
గూడఁ బరిగ్రహింపుము. విశేషించి యీతరుణమున నీకు
సత్ఫలముల నొసంగును. నీమూలమున నివి ప్రసిద్ధింగాంచును.
అని బోధించెను.

మునియానతిం గాంచి శ్రీరామమూర్తియు జలమ్ముల
నాచమించి శుచియై సంతోషమునఁ బరమేశ్వరధ్యానయోగ
సంపన్నుఁడగు నాకౌశికునివలన నా రెండువిద్యలను బరిగ్రహిం

చెను. వెంటనే శ్రీరాముఁడు శరత్కాలమున వెలుంగు చండ భానునికరణి మహాపరాక్రమ మతిశయిల్ల నొప్పెను. ఆమీఁద రామమూర్తి గురువునకుఁ జేయఁదగిన పాదోపసంగ్రహణాది పరిచర్యాత్మకభక్తి నెఱపెను. ఆరేయి మూవురు నాసరయూ తీరమున నెంతో హాయిగా నిదురించిరి. సోదరు లిరువురును దృణములచే శయ్యంగల్పించుకొని చెంతనే శయనించి గాధి నందనుఁడు పలుకు శ్రవణసంతృప్తికరవాక్కుల కానందించుచు నిదురించిరి. ఆరాత్రియు వారలకు సుఖముం గూర్చుచు సాగిపోయెను.

మహనీయులారా! ఈభాగము శ్ర[illegible]గా విచారింపవలసి నదియే. ఇందనేకరహస్యార్థములుగలవు. మానవజాతి యుత్తమ స్థితికి రాఁదగినవిషయము లింకెన్నియో గలవు. వానిని దెలిసి కొని యట్లు ప్రవర్తించినఁగాని యెట్టిమానవుఁడైన నభివృద్ధి గాంచఁజాలఁడు. ఎట్టిశిష్యున కుపదేశింపఁదగునో యిందుఁగలదు. గురుసేవ యెట్లుచేయవలయునో యిందుఁగలదు. భగవంతుఁడు రాముఁడనియు నిందుఁ జక్కఁగాఁ దెలుపఁగలవిషయములు గలవు. మంత్రములవలనిలాభములు నిందుఁ గలవు. ఇట్టి వింక నెన్నియో విషయములు గలవు. కావున వాని నోపికమై జర్చింపక వదలరాదు. సావధానముగా నాలకింపుఁడు.

దశరథుఁడు రాముని లక్ష్మణునింగూడఁ బిలువంబంచి కౌసల్య తోలుతను దాను దరాతను మంగళానుష్ఠానకర్మము నిరర్తించిరి. ఇది పూర్వ కాలమునుండివచ్చుచున్న యాచారము వారియాశిషములు గొన్న పిదపవసిష్ఠమునియు వేదమంత్రముల

చేత నీమహాకార్యమున మంగళములు గలుగుఁగాతమని రాము నభిమంత్రించెను.

"వేదానాం సామవేదోఽస్మి దేవానా మస్మి వాసవః."

అన్న గీతోక్తిప్రకారము మంగళకరములగు వేదమంత్రములచే మంత్రించెననఁగా భావమేమి? వేదవేద్యుఁడవని వినుతించెను. నీయీప్రయాణమున లోకములకు శుభము గలుగుఁగాక. అని కోరెనని తాత్పర్యము. రాజు పిదప సంతోషభరాక్రాంతస్వాంతుఁడై రామలక్ష్మణులను విశ్వామిత్రున కర్పించెను.

"తతో వాయుస్సుఖస్పర్శో నీరజస్కో వవౌ తదా,
విశ్వామిత్రగతం దృష్ట్వా రామం రాజీవలోచనమ్." ४

అదియే దేవకార్యా మవతరించిన రామచంద్రుని కార్యారంభము. కావున వాయువు చల్లఁగా దేహమునకు సుఖము గలుగునట్లు భూరజము చెలరేఁగకయుండ ననఁగా మెల్లఁగా వీచెను. మహాబలుఁడ నన్న యహంకారమును మాని నీవే దిక్కని యాపరంధాముని స్పృశియించెననియే దీనిసారము. లోకమునకు మిత్రుఁడయిన గాధేయునివెంటఁ బోవ నుంకించు రాముని స్పృశియించి ధన్యుఁడయ్యె ననియే దీని సారతరా ము. ప్రయాణకాలమునఁ దొలుత వాయు వామహాత్మునకుఁ దన సంతోషమును దెలిపెను. భగవంతుని సేవించునపుడు రజోగుణము తగదు. కావున రజోగుణమును మానెననియే మనము గ్రహింపవలయును. నాసేవ నంగీకరింపుమని వేఁడెను. ముందు నాయంశపురుషుఁడు నిన్నాశ్రయింపఁగలఁడని ప్రా ంచెనని యీప్రా నము సూచించెడిని. "విశ్వామిత్రగత" మ్మనుటచేత

నెవా రు తపోధనమును జగన్మంగళముకొఱకు వ యింతురో వారినే భగవంతుఁడు ప్రేమించునని సారము.

"సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్. ౨౫
మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా,
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః." ౩౦ గీత 3 అధ్యా.

అను నీగీతావాక్యములు పైవ్రాసినభావమును సూచించుచున్నవి.

"కలాపినౌ ధనుష్పాణీ శోభయానౌ దిశోదశ,
విశ్వామిత్రం మహాత్మానం త్రిశీర్షావివ పన్నగౌ. ౭
అనుజగ్మతురక్షుద్రౌ పితామహమివాశ్వినౌ." ౭

ఈశ్లోకములఁ గలసార మేమనఁగా అంబులపొదులు రెండును ధరించి ధనుస్సులందాల్చి దశదిశల వెలుంగంజేయుచు మహాత్ముఁడగు విశ్వామిత్రునివెంట మూఁడుతలలపాములవలెఁ బోవుచుండఁగా నశ్వికుమారులు బ్రహ్మవెంబడి పోవుచున్నట్లుండెనని ప్రాతీతికాము. వారిరువురతూణీరములఁ గలబాణములు రాక్షససంహారమునకై నాలుకలు చాఁపుచుండెననియు వీరిమోములు క్రూరరాక్షసవినాశపిశునములై యుండెననియు విశేషము. భావికాలకార్యముల నొనరించునూహగలమునివెంటఁ బోవుచుండఁగాఁ జూచువారలకుఁ (మానవులకు) ముచ్చటగానుండెను. ఆయుధములు యుద్ధము సాగనుండఁగా నాలుకలు జ్వాలారూపములఁ జాఁపుచుండునని పురాణములు తెలుపుచున్నవి. ఈరామాయణమునందే లంకానగరమున తాన్పుతములు కనఁబడునపు డీవిషయము తెలియఁదగును. అనఁగా

రాక్షససంహారమే యీయవతారమునకుం బ్రయోజనము కావున వారియాకృతులు నాయుధములు తత్త్వజ్ఞులకు స్పష్టము చేయుచుండెననియు, దశదిశలను వెలుంగంజేయుచుండెననుట చేత నయోధ్యాపురమునం దంద్రికడనున్నయట్లుగాక సీ యాద్భుతతేజముల విశేషించి కనంబడంజేసిరనియు నెఱుంగందగును.

"స్థాణుం దేవమివాచింత్యం కుమారావివ పావకీ." ౧౦

'అచింత్యం అచింత్యవైభవమ్' అని గోవిందరాజులు. అచింత్యవైభవుండగు శంకరు ననుటచేత శివుండు భగవంతుండని వాల్మీకియాశయమని కనుపట్టు విష్ణువునకంటె శంకరుం డల్పుండన్నదురాగ్రహము వాల్మీకివంటిమహామునికిం గలుగునా? మధ్యవైష్ణవులకే యది విశేషించి యుండునుగదా.

గురూపదేశము.

సరయూనదీదక్షిణతీరమునకుం బోవంగానే విశ్వామిత్రుండు రామా యని పిలిచి చెంతకు రాంగా వత్సా! జలములం గైకొనుము. ఆలసింపకుమని హెచ్చరించెను.

"గృహాణ వత్స సలిలం మా భూత్కాలస్య పర్యయః,
మంత్రగ్రామం గృహాణ త్వం బలామతిబలాం తథా." ౧౨

ఇందుం గలసారమేమి? గురువు సచ్ఛిష్యుండు లభింపంగానే గురుపారంపరాభివృద్ధికొఱకు మంత్రోపదేశము చేయవలయును. కాలము వ్యర్థపుచ్చరాదు.

"అనర్హే మంత్రవిజ్ఞానం న తిష్ఠతి కదాచన,
తస్మాత్పరీక్ష్య వక్తవ్యమన్యథా నిష్ఫలం భవేత్.
యః స్నేహాద్భయలోభాద్వా హ్యయోగ్యం యది దీక్షయేత్,
దేవశాపమవాప్నోతి కృతం చ నిష్ఫలం భవేత్.

జ్ఞానేన క్రియయా వాపి గురుశ్శిష్యం పరీక్షయేత్,
సంవత్సరం తద ం వా తదర్ధం వా ప్రయత్నతః.
శిష్యోఽపి లక్షణైరేతైః కుర్యాద్గురు పరీక్షణమ్."

అని కాశీనాథకృతపురశ్చరణదీపికయందుఁ దెల్పినట్లు బంధుతా దులను బురస్కరించుకొని మంత్ర ముపదేశింపరాదనియు నట్లుపదేశించిన నా దేవత శపించుననియుఁ జేసినకర్మములు నిష్ఫలము లగుననియుఁ దాత్పర్య ము. గురువు శిష్యుని జ్ఞానముచేఁ గ్రియలచేఁ దుదకు మూఁడునెలలైనఁ బరీక్షించి యుపదేశింపవలయును. అట్లే శిష్యుఁడుకూడ గురువును బరీక్షించుకొనియే యుపదేశింపుఁడని ప్రా ంపవలయును.

"ఆనందాద్వైతజ్ఞపెన్నోత్రైర్ధ్యానహోమార్చనాదిషు
జ్ఞానోపదేశసామర్థ్యం మంత్రశుద్ధిమపీశ్వరి,
బోధకత్వం చ విజ్ఞాయ శిష్యో భూయన్న చాన్యథా."

అను నీ నియమముల ననుసరించి గురువునందు బోధకతా దిలక్షణములుగలవా లేవా యని పరికించి శిష్యుఁడు కావలయునే కాని గడ్డము కావిగుడ్డలు యోగదండము కౌపీనము చూచి ధనార్జనమునకు నేర్చుకొన్నమాటల నుపన్యాసమున వెడలఁ గ్రక్కు-ధోరణిం దిలకించి మహాగురువు దొరకెనుగదా. ఇఁక ము యొకరూప మిచ్చిన దొరకునని మోసపోయి శిష్యుఁడుగాఁ జేరి ధనముం బోఁగొట్టుకొని పశ్చాత్తాపము నొందరాదు. అట్టిగురువులకడ దొరకునది దేవతాంతరదూషణమే.

గురులక్షణములు.

"శ్రీగురుః పరమేశాని శుద్ధవేషో మనోహరః,
సర్వలక్షణసంపన్నస్సర్వావయవశోభితః,

అగ్రగణ్యో గభీరశ్చ పాత్రాపాత్రవిశేషవిత్.
శివవిష్ణుసమస్సాధుర్న చ దర్శనదూషకః,
నిత్యే నైమిత్తికే కామ్యే రతః కర్తవ్యనిందితే.
యదృచ్ఛాలాభసంతుష్టో గుణదోషవిభేదకః.
ఇత్యాదిలక్షణోపేతశ్శ్రీ గురుః కథితః ప్రియే,
అత్రినేత్రశ్శివస్సాక్షాదచతుర్బాహురచ్యుతః,
అచతుర్వదనో బ్రహ్మా శ్రీగురుః కథితః ప్రియే." కులార్ణవము.

ఇవి గురులక్షణములు. పాత్రాపాత్రజ్ఞానసంపన్నుఁడుగ నుండం దగు. శివవిష్ణుసముఁడు కావలయును. శివదూషకుఁడుగాని విష్ణుదూషకుఁడుగాని కారాదు. శాస్త్రదూషకుఁడు కారాదు. నిత్య నైమిత్తిక కామ్యము లనఁబడు శాస్త్రవిహితకర్మముల నాచరించువాఁడు కావలయు. దొరకినంతతోఁ దృప్తిపడువాఁడుగావలయు. కొంచెము ధనమిచ్చిన దూషించుచు నధిక మొసంగిన భూషించువాఁడు తుచ్ఛబుద్ధిగలవాఁడు కావున వ్రాతుఁడనంబడు. గురువనఁగా మూఁడవకన్ను లేని శంకరుఁడు. చతుర్బాహువు కాని విష్ణువు. నలుమోములు లేని బ్రహ్మ యనంబడును. అనఁగా గురువునందుఁ ద్రిమూర్తులయం దునుపఁదగుభక్తి నునుపవలయునని భావము.

నింద్య గురులక్షణములు.

"శ్విత్రీ చైవ గళత్కుష్ఠీ నేత్రరోగీ చ వామనః,
కునఖీ శావదంతశ్చ స్త్రీజితో వ్యాధికాంగకః.
హీనాంగః కపటీ రోగీ బహ్వాశీ బహుజల్పకః,
ఏతైర్దోషైర్విహీనో యస్స గురుశ్శిష్యసమ్మతః." క్రియాసారము.

"ఉత్తమః పంచధా ప్రోక్తో గురుర్బ్రహ్మవేదిభిః,
బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః,
అతివర్ణాశ్రమీ చేతి క్రమాచ్ఛ్రేష్ఠో విచక్షణః." సూతసంహిత.

"నిందితస్తు పితుర్మంత్రస్తథా మాతామహస్య చ,
సోదరస్య కనిష్ఠస్య వైరిపక్షాశ్రితస్య చ." జ్ఞానార్ణవము.

అనుపతులు గలవాఁడు గురువన నర్హుఁడు. వీనింబట్టి దేవతా దూషకుఁడు గురుతమునకుఁ దగఁడని స్పష్టము. ఏలయనఁగా నాతనిబుద్ధి సమత ము కాంచలేదు.

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. 30
గీత ౬ అధ్యా.

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పండితాస్సమదర్శినః. ౧౮
లభంతే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః,
ఛిన్నద్వైధా యతాత్మానస్సర్వభూతహితే రతాః" ౨౫
గీత ౫ అధ్యా.

అన్న శ్రీకృష్ణపరమాత్మదగునుపదేశమును వారెఱుంగరు. కావున నట్టివారు గురువులు కానర్హులు కారు. ధనార్జనమునకై పాటుపడువ్రాతు లు గురువులనుకొనుమూఢులుతరింపఁజాలరు.

"నాస్తికాన్ భిన్నమర్యాదాన్ కృతఘ్నాన్వేదనిందకాన్,
మంత్రాక్షరోపదేశే తు దూరతః పరివర్జయేత్." నారదతంత్రము.

ఇది శిష్యపరీక్షావిధి. గురువులు నిట్టివారైన దూరముగా నుంచఁదగినవారే.

శిష్య లక్షణములు.

"న దేయమర్థలుబ్ధాయ పిశునాయాస్థిరాయ చ,
భక్తిశ్రద్ధావిహీనాయ శుశ్రూషావిముఖాయ చ." సనత్కుమారసంహిత.

"దాసస్య శివభక్తస్య వాతప్రియకరస్య చ,
శూద్రస్యాపి ప్రదాతవ్యం నమోఽంతం ప్రణవం వినా." కుళార్ణవము.

ఇందు శివశబ్దము భగవత్పరము. కాని పార్వతీపతిపరము గాదు. దేవతాభక్తిగలవాఁడని సారము.

"అమాత్యదోషో రాజానం భార్యాదోషః పతిం యథా,
తథా శిష్యకృతో దోషో గురుం ప్రాప్నోత్యసంశయమ్."
తస్మాచ్ఛిష్యం గురుర్నిత్యం పరీక్ష్యైవ పరిగ్రహేత్, కుళార్ణవము.

ఇట్లు ప్రమాణగ్రంథములు గురుశిష్యులపరీక్షలఁ దెల్పుచున్నవి. ప్రకృతమునకు వత్తము. ఇందు గురువు విశ్వామిత్రుఁడు. రాజ్యలక్ష్మిని దృణముగా భావించి భగవత్సేవచేసి యాఫలమును లోకోపకారకార్యముల కొసంగిన మహాముని. ఇఁక శిష్యుఁడో రామమూర్తి. సామాన్యమానవునిగానే భావించి విచారింతము. పితృనానతి శిరస్సున ధరించి రాజభోగముల వదలి యడవుల కొకమునివెంట రాక్షసులతోఁ బోర నరుగుచున్న రాజకుమారజ్యేష్ఠుఁడు. ఇట్టి శిష్యుఁడు దొరకినపుడు లోకోపకారపరాయణత మున మేలిబంతియగు కౌశికుఁ డాలసింపక యుపదేశించెను.

కొందఱు శాస్త్రరీతిగా నాకాల ముపదేశార్హమా యని ప్రశ్నింతురు.

"సతీర్థేఽర్కవిధుగ్రాసే పుణ్యారణ్యే వనేషు చ,
పుణ్యక్షేత్రే కురుక్షేత్రే దేవీపీఠచతుష్టయే,
ప్రయాగే శ్రీగిరౌ కాశ్యాం కాలాకాలాన్న శోధయేత్."

ఆనునాగమము ననుసరించి మహాత్రీ ముగఁ బరిగణింపఁబడు సరయూతీరము దొరకినపుడు తిథివారాదిశుద్ధులను జూడ నక్కఱలేదు. అన్ని యీశాస్త్రముల నెఱింగిన యావిశ్వామిత్రముని పాత్రముదొరకినపుడు తడయక యొసంగి కృతార్థుఁ డయ్యెను. భ _ రతుణదీక్షఁబూనిన పరమాత్మకు రామచంద్రునకుఁ దడవు చేయక చిరకాలార్జితతపఃఫలభూతము లగుమంత్రముల నుపదేశించి యేయ ముం గోరక సద్గురుధర్మముల నవలంబించి "ధనో ఽస్మి" యనుకొనియెను. ఈయుపదేశలక్షణమును బరీక్షించినయెడల ద్రవ్యముకొఱ కుపదేశింపరాదనియు మంత్రజపతత్పరుఁ డన్న యోగ్యతను మాత్రమే పరీక్షించి యుపదేశింపఁదగుననియు, గురుపరంపర వృ చేయక త్రెంపరాదనియు మహాత్ములీమార్గమునే యవలంబించిరనియు నీభాగమునుండి మన మెఱుంగవలయును.

కొంద ఱీకాలమున వేషధారులై గురుపులమని మంత్రముల నుపదేశించుచు వంచకులై ధనమును లాగుచు దానిచే బంధువులను రహస్య బంధువులను దనుపుచుఁ దమ్మెవ రెఱుంగరని యూహించుచు నితరమతములను, తన్మతస్థు లారాధించు దేవతలను దూషించుచు నిర కకార ములను మహాకార ములవలె సాధింపఁబూనితిమని డంబములు చెప్పుకొనుచుఁ జరింతురు. అట్టిమూర్ఖులను వంచకుల న లుబ్ధులను నమ్మరాదని పైఁజెప్పఁబడిన్న ప్రమాణవాక్యములు తెలుపుచున్నవి. ఇట్టి యనాచారములు పూర్వకాలమున లేవని రామాయణమే చాటుచున్నది. ఇక్కాలమున భ _ యనునది భు _ క్తిగామాఱు చున్నది. ఉపదేశమనునది ధనార్జనోపదేశముగా మాఱు

చున్నది. మతమనునది పరదూషణసమ్మతముగాఁ దాఉమా అగుచున్నది. అట్టితుచ్ఛోపదేష్టలమాటలను బెలువోవక విశ్వామిత్రచరిత్రమును బఠించి భగవంతుని శ్రీరాముని సముచిత భక్తిచే ధ్యానించుచు హరిహరపరమేశ్వరూపునిగా నావన్నే భావించుచుఁ గృతకృత్యులము కావలయును. వేఱొండుపాయము కానరాదు.

"కామం బహుగుణాస్సర్వే త్వయ్యేతే నాత్ర సంశయః,
తపసా సంభృతే చైతే బహురూపే భవిష్యతః." ౧౯

అను నీభాగమునఁ గలవిశేషా మును బరికింతము. ఓశ్రీరామా! బలాతిబలానామకమంత్రముల జపించినఁ గలుగుసౌభాగ్యాది గుణము లేయేవికలవో అవియన్నియు నీయందు నెలకొనియే యున్నవి. ఐనను జిరకాలతపస్సుచే నూర్జితముచేయఁబడిన వీనిని నీవు పరిగ్రహించిన విశేషించి ఫలముల నీయఁగలవు. నీమూలమున నవి వర్ధిల్లఁగలవనియె. అనఁగా భగవంతుఁడవు కనుక సౌందర్యాదులన్నియు ననుపమానములుగా నీయందే యున్నవి. నే నీమంత్రములను జిరకాల ముపాసించితిని. నీకు నుపదేశించిన నవియును ధన్యములగును. నేనును ధన్యుఁడ నగుదు. ఈభావముచేత ముని పల్కెనుగదా. దీనినుండి మనము గ్రహింపఁదగువిషయ మేమనఁగా సద్గురువుకడ నుపదేశముగా గ్రహింపఁబడిన మంత్రములఁ జక్కఁగా నుపాసించి తగినశిష్యునకొసంగవలయుననియు నదియే చేయఁదగిన కార్యమనియు నట్లు లొసంగకయుండుట గురుపరంపరను దెగఁగొట్టిన ట్లగుననియు దానఁ బిశాచత్వము సంభవించు నన్న శాస్త్రము వ మ్ముకాదనియుఁ దనకుఁ దెలిసినవిషయము నిత

రులకుఁ జెప్పుటయే విధియనియు నీనీతి మది నిల్పఁదగుననియు దీనిచే నుత్తమజ్ఞానము లభించుననియు నగు. పరోపకారము నకుఁ బనికిరానిదేదియు ఫలవంతముకాదని భావము.

"గురుకార్యాణి సర్వాణి నియుంజ్య కుశికాత్మజే." ౨౨

అనుభాగమునుండి నేర్చుకొనఁదగినవి. గురుకార్యములనఁగా మంత్రోపదేశానంతరము శిష్యుఁడు

"బ్రహ్మారంభేఽవసానే చ పాదౌ గ్రాహ్యౌ గురోస్సదా,
సంహత్య హస్తావధ్యేయం స హి బ్రహ్మాంజలిస్స్మృతః. ౭౧
వ్యత్యస్తపాణినా కార్యముపసంగ్రహణం గురోః,
సవ్యేనసవ్యః స్ప్రష్టవ్యో దక్షిణేన చ దక్షిణః." ౭౨ మను ౨ అధ్యా.

అన్నస్మృతి ననుసరించి గురువునకు విధిమంతముగా నమస్కరించుట, వినయమున వారిని సేవించుట లోనగుకార్యము లొనరింపఁదగుననియు గురుభక్తిపరాయణులకే మంత్రములు ఫలము నొసంగుననియు నెఱుంగవలయును. ఇట్లు భగవంతుఁడగు రాముఁడు గురుసేవచేయుట లోకసంగ్రహార్థమే యని యెఱుంగవలయును.

"యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩
ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహం,
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః." ౨౪గీత ౩ అధ్యా.

అన్నగీతావాక్యము భగవదుక్తమే కదా. శ్రీరామచంద్రుఁ డిట్లు గురుపూజాదిక మొనరించి లోకమునకు సదాచారమును బోధించెను.

"ధర్మార్థౌ యస్య న స్యాతాం శుశ్రూషావాపి తద్విధా,
తత్ర విద్యా న వక్తవ్యా శుభం బీజమివోషరే." ౧౧౨ మను ౨ అ.

అట్లు లొనరింపకయున్నచో నీస్మృతిప్రకార మసచ్ఛిషు లకు మార్గము చూపినయట్లగును శ్రీరామునిప్రవృత్తి సకలస్మృతి సారముకదా. కావునఁ దా నట్లే యొనరించి యితరులకు మార్గ దర్శకుఁ డయెను. కావున శ్రీరామచంద్రునియాచారము నను సరించి గురువును సేవించి భక్తిచే నారాధించి కృతకృతు లు కావలయును. ఇదియే తొలుత రామప్రవృత్తి మనకుఁ దెలి పిన సదాచారము.

"అభివాదనశీలస్య నిత్యం వృద్ధోపసేవినః,
చత్వారి తస్య వర్ధంతే ఆయుర్విద్యాయశోబలమ్." ౧౨౧ మను. ౨ అ.

అని మనుస్మృతి గురుపూజ ఆయురి ద్యా యశోబలములను వృ చేయునని తెలుపుచున్నది. ఈస్మృతినే శ్రీరామచంద్ర మూర్తి తన ప్రవర్తనమునఁ దెలియఁజేసెను. కావున శ్రీరామ ప్రవర్తనము సకలస్మృతివిహితమని మనము నమ్మి యట్లు వర్తింపవలయును. మఱియు

"ఉత్పాదకబ్రహ్మదాత్రోర్గరీయాన్ బ్రహ్మదః పితా,
బ్రహ్మజన్మ హి విప్రస్య ప్రేత్య చేహచ శాశ్వతమ్. ౧౪౬
కామాన్మాతా పితా చైనం యదుత్పాదయతో మిథః,
సంభూతిం తస్యతాం విద్యాద్యద్యోనావభిజాయతే. ౧౪౭
ఆచార్యస్త్వస్య యాం జాతిం విధివద్వేదపారగః,
ఉత్పాదయతి సావిత్ర్యా సా సత్యా సాజరామరా." ౧౪౮

మను. ౨ అధ్యా.

విను నీస్మృతివాక్యములను బాటించి మంత్రోపదేశకుఁడు శంద్రికంటె శ్రేష్ఠుఁడనియు నట్టిమంత్రోపదేశకుని సేవింపవలయు ననునీతిని దృఢపఱచెను.

మునింగూడి తృణశయ్యపై లక్ష్మణునిగూడి రామచంద్రుఁడు శయనించెను. దీనింబట్టి

"హీనాన్నవస్త్రవేషస్స్యాత్సర్వదా గురుసన్నిధౌ,
ఉత్తిష్ఠేత్ప్రథమం చాస్య చరమం చైవ సంవిశేత్. ౧౯౪
ప్రతిశ్రవణ సంభాషే శయానో న సమాచరేత్,
నాసీనో నచ భుంజానో న తిష్ఠన్న పరాఙ్ముఖః." ౧౯౫ మను. ౨ అ.

రామచంద్రమూర్తి గురువు శయనించినపిదపఁ దృణశయ్యపై శయనించి పైస్మృతిప్రతిపాదితాచారమును దృఢపఱచెను. కావున నీసర్గమునఁ బ్రతిపాదింపఁబడిన కథనుండి శ్రీరాముని ప్రవర్తనమే స్మృతియని మనము నమ్మవలయును. అనఁగా స్మృతులు బోధించినసదాచారము నాయుగమున కనుకూల మగునట్లు స ప్రవర్తనమూలమునఁ దెలిపెను. ఇట్లే యింక ముందు నెఱుంగందగు. ఇఁకఁ దరువాతి రామచంద్రప్రవృ_ యెట్టిదని పరికింతము.

విశ్వామిత్రుఁ డంగదేశవృత్తాంతమును రామునకుఁ దెలుపుట.

* ఆరాత్రి గడువఁగా గాధేయుఁడు తృణాదికల్పిత శయ్యపై శయనించియున్న రామలక్ష్మణులం జూచి యచ్చెరువందెను. నిత్యకృత్యముల నొనరింపఁ బురికొల్పనెంచి యో

* ఈయది బాలకాండము నిరువదిమూఁడవసర్గమునుండి గ్రహింపఁబడినది.

కౌసలా పుత్రా! రామచంద్రా! పూర్వ సంధ్య యరుదెంచెను. పురుషోత్తమా! లెమ్ము. పగటిపూటం జేయందగిన దేవతాకృత మును జేయవలయు ననియెను. పరమోదారమగు నమ్ముని వాక్యములాలకించి వీరులగు నా రాజకుమారులిరువురు స్నానము చేసి యర్ఘ్యము విడిచి పరమజప మనంబడు సావిత్రీమంత్ర మును జపించిరి. సంధ్యోపాసనాదిప్రాతఃకాలమునం జేయందగు కార్యముల నొనరించి తపోధనుండగు విశ్వామిత్రునకు నమస్క రించి పరమానందమునం బయనమునకు సిద్ధపడిరి.

అచ్చోటువాసి యామహావీరులు సరయూనదియు గంగానదియుం గలియుతావునందు దేవతానదియగు గంగను దర్శించిరి. అందొక్కతావున ననేకసంవత్సరములు తపస్సొనరించినవారును, మహాప్రభావాంచితులునగు మునులున్న పుణ్యాశ్రమంబు గాంచి కరము హర్షించి మునిం దిలకించి మహాత్మా! ఈ పుణ్యాశ్రమవృత్తాంతమును వినంగోరుచున్నాము. వచింపుమని వేడ వారిమాటలపరిపాటి కానందించి నవి యమ్ముని యిట్లు పల్కెను.

కాముండని ప్రసిద్ధిగాంచినమన్మథుండు పూర్వము దేహధారియైయుండి శంకరుండు పార్వతిం బెండ్లియాడంగోరి నియమమునం దపస్సొనరించుచుండ నాతని దిరస్కరించి యామహాదేవుని హుంకారమున నిరాకృతుండయె. ఆనేత్రాగ్నిప్రభల వానియవయవములెల్ల దగ్ధములయెను. ఆనాంటినుండి యనంగుండనంబరంగె. ఆమన్మథునియవయవములు పడినతావుగాన నిది యంగదేశమనంబడుచునున్నది. ఆమహాదేవుని యాశ్రమంబిదియే. ఇందుండు మునులాశంకరభక్తులై యున్నవారు.

కావున వీరునిష్పాపులు.ధర్మపరాయణులు. శ్రీరామా! ఈరాత్రి యంగదేశమున నీపరమపావనాశ్రమమున నీపుణ్యనదులనడుమ నుండి రేపు గంగానదిని దాటిపోవుదము. ఇందు స్నానము చేసి కృతకృత్యులం దీర్చి యాశ్రమమునకుం బోవుదము. అని వారు మాటలాడుకొనుచుండఁగా నందున్నమౌనులు జ్ఞానదృక్సంపన్నులుగావున వారిరాకకుం గలకారణ మెఱింగి యరుదెంచి మునికి విధిరీతి మర్యాద లొనరించి కందమూలాదులొసంగి శ్రీరామలక్ష్మణుల కతిథిపూజలు గావించిరి. మునియు నామునుల కుశలమడిగెను. వారు నీముగ్గురును నానావిధములగుకథలచే సంహృష్టులనుగా నొనరించిరి. సాయంకాలము రాఁగా గాధేయాదులు నేకాగ్రచిత్తులై సంధ్య నుపాసించి యాకామాశ్రమమున సుఖముగా నుండిరి. ఆయాశ్రమమహత్త్వ మును రాజకుమారుల కాగాధినందనుఁడు కథారూపమునఁ దెల్పుచు సంతోషపరవశులనుగా నొనరించెను.

మలదకరూశదేశవృత్తాంతము. తాటకావనగమనము.

* తెల్లవాఱఁగా నరినిషూదనులగు రామలక్ష్మణులు కాలోచితకృత్యముఁదీర్చి విశ్వామిత్రుఁడు ముందరుగ గంగాతీరమునకుంబోయిరి. మును లొకయోడం దెప్పించి మునివర్యా! రాజకుమారులతో నీయోడనెక్కి సుఖముగాఁ బొమ్ము. కాలవిలంబము చేయవలదనఁగా వారిని గారవించి గాధిపట్టి యానదిని దాఁటుచుఁ దన్మధ్యలమునకు నోడచేరఁగా నందుఁదరంగము లొండొంటిని దాఁకుచుండ నాయురవడివలనిధ్వని మహాఘోరముగా వినరాఁగా రాకొమరు లాలకించిరి. రాముఁ

*ఇది బాలకాండము నిరువదినాల్గవసర్గమున నున్నది.

డమ్మునితో సీథ ని జలములు పరస్పరము మోఁదుటచేఁ గలిగి నదా అనెను. ఆప్రశ్నమునకు బదులు చెప్పఁదలంచి మౌని రామచంద్రా! కైలాసమున బ్రహ్మ తనమనస్సుచే నొకసరోవరమును సృజించెను. అది మానససర స్సనంబడును. ఆసరస్సునుండి ప్రభవిల్లి సరయూనది యయోధ్యా నగరము నావరించి ప్రవహించుచున్నది. అందుచేతనే సరయూ వనుపేరు వచ్చినది. గంగకు నెదురుగా వచ్చి సరయూజలములు తాఁకుటంజేసి యీపెనుచప్పుడు కలిగినది. కాన నియతిమై నమస్కరింపుము. అనఁగానే ధార్మికులగు నారాజకుమారు లిరువురును రెండు నదులకు నమస్కరించి గంగ దక్షిణభాగమును జేరి పిదప సులభగమనమునఁ బోవుచు భయంకరముగాఁ గానంబడు నొక వనము జనశూన్యమైయుండఁగాఁ గాంచి మహామునీ! ఈ వనము పేరేమి? ప్రవేశింప వలనుగానియట్టు లున్నది అన్ని దిక్కులందు నీలపురుగులు గీపెట్టుచున్నవి. క్రూరసత్త్వములు పరుగులిడుచున్నవి. పక్షులు భయంకరముగాఁ గూయుచున్నవి. బహువిధవృక్షము లిందున్నవి. దారుణవన మిదెవ రిదని ప్రశ్నించెను. రామమూర్తి యిట్లు ప్రశ్నింపఁగా ముని యిట్లు పలికెను.

రామా! తొల్లి యీచోటున రెండుదేశము లుండెను. మలదకరూశములని వానిపేరులు. అవి దేవనిర్మితములు, ధనధాన సమృ మంతములు నైయుండెను. వృత్రాసురుని వధింపఁగానే యీబ్రహ్మహత్య యింద్రు నాపాదించెను. ఆఁకలి యశుచిత ము నాతనికిం గల్గెను. మహర్షులు దేవతలుగూడి గంగాది పుణ్యతీర్థంబుల నభిషేకించి మంత్రపూతకలశోదకంబుల

నింద్రుని స్నాతునిగ నొనరించి యా రెండింటిని బాయఁజేసిరి. ఇంద్ర శరీరజనితములగు మలము కారూశము నీదేశమున నునిచిరి. ఇంద్రుఁ డానందించి నా దేహ మలకరూశముల ధరించి నందున నీదేశములు ధనధాన్య సమృ గలిగి మలమును ఖండించుట చేత మలదమనియుఁ గరూశమును గ్రహించుట చేతఁ గరూశమనియుఁ బ్రసిద్ధి గాంచఁగలవని వరమొసంగెను. దేవతలు మేలు మేలని కొనియాడిరి.

తాటక యనుయక్షకాంత కల్గెను. వేయిగజములబలము గలది. కామరూపిణి. రామా! దానివలన నీకేభయము లేకయుండుఁగాక. దానిని సుందుఁడు పెండ్లి యాడెను. మారీచుఁడు కుమారుఁడు దానికిం గల్గెను. వానియాకారము మిగుల భయంకరము. ప్రజలు దానిం గాంచి దిగులుపడుదురు. ఆతాటకయు నీరెండు దేశములను నాశనము చేయుచున్నది. ఆరాక్షసి యిచ్చోటికి సా యోజనదూరమున నున్నది. మార్గము నడ్డగించి కాపున్నది. మన మామార్గముననే పోవలయును. నీవారక్కసిని బాహుబలమునఁ జంపుము. ఆవల నీదేశములు పూర్వ రీతి వెలయునట్లు చేయుము. దానిం జంప నిష్కంటకములగును. మహాపుణ్య క్షేత్రము లయ్యు ను జయింపనలవిగాని యాయక్షిణి యీభాగము నావరించి నిర్జనముగావించుట చేత నీచోటికి కెవ రు రాఁజాలకయున్న వారు. దీనివృత్తాంత మెల్లఁ దెలిపితినిగదా. అని యూరక యుండెను.

తాటకావృత్తాంతము.

* ఆమాటలు విని రామమూర్తి మునీశ రా! యక్షు

---

* ఇది యిరువదియైదవసర్గమునుండి గ్రహింపఁబడినది.

అల్పవీర్యముగలవారని విన్నవాఁడను. ఆజాతిలో నింతబలము గల రక్కసి యెట్లు గల్గెను! దాని వినవలతునన్న ముని యిట్లు తెలిపెను. తాటకకు సహస్రగజములబలము గలుగుటకుఁ గారణము వరమువలననే యని యెఱుంగుము. సుకేతుఁడనుయక్షుఁ డొకఁడుండెను. సదాచారవంతుఁడే కాని సంతానహీనుఁడై యుండి తపముచేయ నారంభించెను. బ్రహ్మ మెచ్చి తాటక యనుకూఁతు నొసంగి యాకన్నియకు వేయియేనుంగులబలముకూడఁ గల్గునని వరమిచ్చెను. కొడుకుగల్గ ననుగ్రహింపఁ డయ్యెను. ఆతఁడు కన్నియం గాంచి పెంచి సుందునకు నిచ్చి పెండ్లిచేసెను. తాటక కొంతకాలమునకుఁ బరాక్రమశాలి యగు మారీచునిం గనెను. వాఁడు శాపకారణముననే రాక్షసుఁడయ్యెను. సుందుఁ డగస్త్యముని మూలమునఁ జావఁగాఁ దాటక కుమారుంగూడి యమ్మునిని మ్రింగఁబోఁగా నాయగస్త్యముని దానికొడుకుంగని రాక్షసుఁడవు కమ్మని శపించి తాటకా! నీవు మనుజులఁ దినుచు వికారరూపమును దాల్చియుండుము. అందములకుఁ దావగు నీమోము వికృతిం గాంచుఁగాక. క్రూరశరీరము నీకుఁ గలుగుఁగాక యనియొ శాపం బిచ్చెను.

తాటక యాశాపము విని యోరఁజాలక కోపంబు పెంపునఁ జరించుచు నమ్మునియున్న యీభాగమును నిర్జనముగాఁ జేయుచున్నది. రామా! క్రూరస్వభావము నసత్ప్రవర్తనముగల యాతాటక లోకములకు మహాపకారము చేయుచున్నది. దుష్టురాలు కావున నీ వాస్త్రీని గోబ్రాహ్మణహితము పొంటె వధింపుము. శాపము సోఁకియున్న యాదుష్టచారిణిని నీవుతప్ప లోకమున మఱెవ్వఁడును జంపలేఁడు. రఘుకులమున

జనించిన నీవే యిందులకు నర్హుఁడవు. స్త్రీని వధించు టెట్లు? అని యేవగించుకొనకుము. నీవు పురుషోత్తముఁడవు. రాజపుత్త్రుఁడవు. నాల్గుజాతులహితముపొంటెఁ దగినకార్యము రాజకుమారులకుఁ గర్తవ్యము. ప్రజారక్షణార్థమగుకార్యము క్రూరమే యగుంగాక. అక్రూరమే యగుంగాక. పాతకమే యగుంగాక. అపవాదము దానఁ గలుగుంగాక. రాజకుమారుఁడాలసింపక చేసితీఱవలయును. రాజధురంధరుల కిది సనాతనమగుధర్మమగును. అధర్మకార్యపరాయణయగు నీయక్షిణిం బొలియింపుము. కాకుత్స్థు లధార్మికుల వధింతురు. దీనియందించుకంతయు ధర్మము కానఁబడదు. కావున నీవు చంపవచ్చును. దుర్మతులగు వనితలఁ జంపుట శిష్టాచారమే కాని వేఱుకాదు. ఈధర్మము నేనుగా కల్పించినదికాదు. విరోచనుని కూఁతురు మంథర యనునది పుడమిని బాడు చేయఁగా నింద్రుఁడు చంపలేదా. భృగుమహర్షి పత్ని శుక్రునితల్లి యింద్రుని లేకుండఁ జేయుదునని శపథంబుచేయఁగా నామెను విష్ణుమూర్తి వధించెను. లోకముల నెందఱో మహాత్ము లధర్మపరాయణలగు వనితలను బ్రజారక్షణార్థము చంపిరి. కాన నిది దోషముకాదని తెలిపెను.

తాటకావధము.

* విశ్వామిత్త్రుఁ డీరీతి నర్థవంతముగాఁ బలుకఁగా నాగంరవాక్కుల విని దృఢవ్రతుఁడు కావున రామమూర్తి తనలో గాధినందనుఁడు చెప్పినట్లు చేయుమని తండ్రి నాకాజ్ఞ నిడెను. ఆయాజ్ఞాగౌరవమువలనను, భగవంతుఁడగు

* ఇది యిరువదాఱవసర్గమునఁ గలదు.

నీమునిపంపునను శంకాలేశముకూడ మాని నాకుఁ జేయఁదగి నదే యగును. అని యాలోచించి యాకౌశికమునిచంద్రుం గాంచి మహాత్మా! అయోధ్యా పురమున మాతండ్రి తమయానతి మెయిఁ జేయుమని నాకుం జెప్పెను. ఆమాట యనుల్లంఘ్యము కదా. తండ్రియానతివినియున్నాఁడను. పితృశాసనము పాలింప నే వ్రతమూనితిని. అందును బ్రహ్మవాదులగు విశ్వామిత్ర మునిచంద్రుల యాజ్ఞ. కావునఁ దాటకావధము నాకుఁ గర్తవ్యము, ఉత్తమకార్యమునగు. శంకింపవలదు. గోబ్రాహ్మణ హితార్థము; ఈదేశహితార్థము తమయానతిం దలందాల్చి యద్దానవి వధింతును. అని మాటయిచ్చి యాశత్రుసూదనుఁడు ధనుస్సునుబట్టుకొని దిక్కులు మాఱుమ్రోయునట్లు నారి సారించెను. ఆజ్యానినాదము విన్నయంతనే తాటకయున్న యవనముననున్నవారెల్ల భయంబందిరి. తాటక స్వభావముననే క్రూరాత్మురాలు. దానికిం దోడుగ నామ్రోఁత విని యేమి చేయుటకుం దోఁచక తత్తఱపడి కోపాతిరేకమున మూర్ఛిల్లుచు నాశబ్ద మెటనుండివచ్చెనోకో యని యూహించి యచ్చటికే పరుగిడెను.

వికారమగు నాకారముగల యాతాటక మిగులఁ గోపమునం బరువెత్తిరాఁగాఁ గనుంగొని రామమూర్తి తమ్మునితో నావచ్చురాక్షసిం జూడుము. వికారరూపమునఁ జూచువారలు దిగులుపడం జేయుచున్నది. అధీరులే దీనిం గాంచిన వారిగుండెలు బ్రద్దలగును. దీనిని మార్కొనుటయే పౌరుషము. మాయాబలముగలది. దీని ముక్కు చెవులును గోసి మరలి పోవునట్లు చేసెదను. అది చాలును. గురువాక్యము నిరసిం

చిన ట్లగును. [illegible]గావున రక్షింపఁదగును. కావున సాహసమూని వధింప నామనస్సుత్సహింపకున్నది. చేతులు కాళ్లును ఛేదించి పరాక్రమముగ మనము నడంచుట తగునని నాతలంపుగ నున్నది.

రామమూర్తి తమ్మునితో నిట్లు మాటలాడుచుండఁగాఁ దాటక క్రోధమున నొడలెఱుంగక చేతులు పైకిఁజాఁచి యార్చుచు లక్ష్మణుని మాని రామునిమీఁదికిం బోయెను. మహానుభావుఁ డగునామునిరామభద్రుఁ డమానుషశక్తి యుక్తుండే యని యెఱింగియు నాదురాత్మురాలి క్రోధాతిరేకమును గని యించుక జంకి దానిని హుంకారమున నదలించి రామలక్ష్మణులకు శుభములు గలుగుఁగాక యని యాశీర దించెను. అంతలో నాతాటకయు పెంధూళిని జల్లుచు దానఁ నంధకారమును గల్పించి యించుకసే పాసోదరులను శ్రమంపడంజేసి యంతట మాయపూని కానరాక పాషాణవర్షమును గురియించెను. అంతట రాముఁ డాగ్రహించి బాణవర్షమున నాపాషాణవృష్టిని మాయించి మరల నట్టిపనిచేయకయుండ దానికరముల ఛేదించెను. కరములు లేమి నది శ్రమమొంది చెంతనిలుచుండఁగా లక్ష్మణుఁడు కర్ణనాసికలను గోసివైచెను. తోడనే యాకామరూపిణి మాయందాల్చి నానారూపములం బన్నికనఁబడక ఘోరరీతిని బాషాణములను గురియించి తోఁచకయుండఁజేయఁగా నాశాలవర్షమున మునుఁగుచున్న సోదరులంగని గాధినందనుఁడు దానింజంపింపఁబూని రామచంద్రా! దయచూపుట యిఁకఁజాలును. స్త్రీయని యెంతువో. ఇది మహాపాపాత్మురాలు. ఇఁకను [illegible]చితివేని దుశ్చర్యలం బ్రవర్తిల్లును.

యజ్ఞధ్వంసకురాలు. సాయంకాలముకాఁగా దీని మాయప్రవృద్ధిం గాంచు. సంధ్యా కాలము రానున్నది. ఇపుడే దీనిం బరిమార్పుము. రాక్షసులకు సాయంకాలము బలాభివృద్ధి నొసంగును. రాముఁడు దానిహాసము శబ్దమువలన నెఱింగి బాణముల నరికట్టెను. కావున దానియాఁటలు సాగవయ్యెను. అదియు భయంకరముగా నార్చుచు వారిపై కరుదెంచెను. పిడుగు భంగిఁ బైఁబడవచ్చుచున్న దాని నొక తీవ్రనారాచమున వక్షము భేదింపఁగా నది భూమింబడి ప్రాణముల వదలెను. దేవత లింద్రపురస్కృతులై మేలుమేలని రాముని వినుతించిరి. దేవత లామునిం గాంచి మునీంద్రా! నీకు శుభము కలుగుఁగాక. ఇంద్రాదులమగు మేము నీకార్యమునకు సంతుష్టుల మైతిమి. ఈరామునకు నీకడఁగల సకలాస్త్రములఁ బ్రసాదింపుము. నీవెంటనుండి శుశ్రూష చేయుచు నియతుఁడై యున్నవాఁడు. కావునఁ బాత్రుఁడు. ఈరాముఁడు భూరిదేవకార్యమును సాధింపవలయును. కావున సకలాస్త్రములఁ గరుణింపుమని పలికి యమ్మునింబొగడి తమతమనెలవుల కరిగిరి. సంధ్యా సమయముకూడ నయ్యెను. మునియుఁ దాటకాసంహారమున కెంతయు నానందించి శిరము మూర్కొని రామచంద్రా! నయనానందకారణా! నేఁటిరేయి యిందుండి రేపు నాయుండు నాశ్రమమునకుం బోవుదము. అనఁగా రాముఁ డానందించి తాటకావనముననుండ సమ్మతించెను. తాటకామృతిచే నావనము తివదలి కుబేరోద్యానమగు చైత్రరథమువలెఁ గన్పట్టెను. ఆరేయి యందే వార గడపిరి. తెల్లవాఱుసమయమున రాముని వారిని మేల్కొలిపెను.

మహాశయులారా! అంగదేశవృత్తాంతము మొదలు తాటకావధము దనుకంగలభాగమున విశేషాంశము లనేకము లున్నవి. వానిలోఁ గొన్నింటిని విమర్శింతును.

"కౌసల్యా సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే,
ఉత్తిష్ఠ నరశార్దూల క ర్తవ్యం దైవమాహ్నికమ్."

అనుమూలమునఁగల విశేషాములు నిటఁ బెంచి వ్రాయను. కాని యందుఁ గలవిశేషవిషయములను గైకొందును. నిద్రాభంగముచేయుట బ్రహ్మహత్యా సమమని దేవీభాగవతమున గలదు. ఆరీతిగా రామమూర్తిని ముని లేపఁబూనరాదుకదా యని యడుగుదురేని సమాధానము సులభమే. నిద్రాకాలము విధివిహితమై యున్నది.

"సూర్యాభ్యుదితస్సూర్యాభినిర్ముక్తః."

అన్నశ్రుతి ననుసరించి సూర్యోదయకాలమున శయనించినచో నొకదోషము గలదు. అభ్యుదితమని దానిపేరు. అది రాక యుండ మేలుకొలుపుట మంచిదే. కాని తటాలునఁ బట్టిలేప రాదు. కొంపఱకద్దానఁ బ్రాణాపాయముకూడ సంభవించును. కావుననే వలదనిరి. రాత్రి చనఁ దలంపఁగాఁ దెల్లవాఱులక్షణములు కనఁబడుచుండఁగా ముని మార్గాయాసమున మైమఱచి యాగడ్డిశయ్యఁ బరుండియున్న మహానుభావుని పరబ్రహ్మాండనాయకుని దివ్యమంగళవిగ్రహుని రామచంద్రుని బిలకించి లేపఁ బ్రయత్నించెను. రాజ్యసుఖములు మాని ధర్మరక్షణమునకై తనవెంట నడవులకు వేంచేసియున్న యాపరమపురుషుని వీక్షించెను. అవలోకనమాత్రమున మానస మానందపరవశ మయ్యెను. ఇట్టి మహనీయునిఁ గుమారునిగాఁ గన్న కౌసల

యొంత ధన్య రాలు. అనునూహ తోఁచెను. దశరథు నేల తలంచుకొనలేదు.? అన్న ప్రశ్నము రాజనదు.

"ఉపాధ్యాయాన్ దశాచార్య ఆచార్యాణాం శతం పితా,
సహస్రంతు పితౄన్మాతా గౌరవేణాతిరిచ్యతే." ౧౪౫ అ ౨.

అన్న మనుస్మృతివాక్యము ననుసరించి తల్లి యెల్లరకన్న నెక్కుడు. వీరప్రసువు, రమాత, అను పేరులు తల్లికే గలవు. కావుననే తొలుదొలుత తల్లియే యమ్మునిమనస్సునకుఁ దగిలెను. దీనింబట్టి మాతృభక్తిలేనివాని కితరదేవతాభక్తి ఫలింపదని తోఁచెడు. గాయత్రి నుపాసింపక "ప్రజవేదే దమాతర" మ్మను శాస్త్రము ననుసరింపక యితరమంత్రముల నుపాసించిన ఫలము లేదుకదా. ఈముని యూహను బాటించి చక్కఁగా నూహిం చినయెడలఁ బ్రకృతి నుపాసింపక పరమపురుషు నుపాసించినఁ జక్కనిఫల మనఁగాఁ బరమపురుషార్థము లభింపదనియే తోఁచెడు. ఏలయనఁగా నజ్ఞానము తొలఁగింపఁ బ్రకృతికే యధికారము కలదు.

"దైవీ హ్యేషా గుణామయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే." ౧౪ గీత ౭ అ.

అను శ్రీకృష్ణవాక్యము వ్యర్థ మా యనరాదు. త్రిగుణస రూపిణియై నాస రూపిణియగుమాయ యనఁగా మూలప్రకృతి దురత్యయ యగును. అనఁగా నెంత శ్రమపడినను దరింపరాని దగును. నన్నే యెవరు విధిగా నారాధింతురో వారీమాయను దరింతురనియే యీశ్లోకాభిప్రాయము. ప్రకృతినివదలి నన్నే యుపాసించిన మాయను దరింతురన్నందునఁ బ్రకృత్యుపాసన మక్కఱలేదని యభిప్రాయమని కొందఱందురు. అది పొరపాటు.

అభావమే భగవంతునిదైనచో "మమ మాయా దురత్యయా" అని యేల పల్కును? దురత్యయా యనఁగా శ్రమించినను దాఁటరానిదనియే యర్థము. ఈ రెండు నెట్లు వాస్తవములగును? కానే కావు. ఇక గ్రహింపఁదగినభావ మేది? తొలుదొలుత మాయ నుపాసించి తదనుగ్రహమునకుఁ బాత్రుఁడైనచో భగవంతు నుపాసించుజ్ఞాన మలవడును. అపుడు మాయామోహము తొలంగును. భగవంతుని తేజోరూపము పొడకట్టును. నేత్రములకుఁ బొరకప్పఁగా దానిని దొలఁగింపక వస్త్వంతరము కనఁబడదు. అట్లే భగవంతు నాచ్ఛాదించి యనన్యసాధ్యయగుమహామాయ యుండఁగా దానిని గడచి భగవంతుని దర్శించు టెట్లు? అది రిక్తమాటలచే నగునదికాదు. దాని నారాధించితీరవలయు. లేకున్న దొరకునది భగవత్ప్రసాద మనఁబడు నన్నవిశేషమే కాని భగవదనుగ్రహము కాదు. భగవదుక్తయం దుత్తరార్థము సార్థకమైనచోఁ బూర్వార్ధ మపార్థక మగును. కావున నీమార్గము నాశ్రయించిన రెండును సార్థకములగును. ఈయర్థమునే శంకరభగవత్పాదులవారు

"అవిద్యానామంతస్తిమిరమిహిరద్వీపనగరీ
జడానాం చైతన్యస్తబకమకరందస్రుతిఝురీ,
దరిద్రాణాం చింతామణి గుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపువరాహస్య భవతి." 3

సౌందర్యలహరియందు వివరించిరి. "జన్మజలధౌ నిమగ్నానాం మురరిపువరాహస్య దంష్ట్రా భవతి" సంసారసాగర నిమగ్నులకు నాదివరాహదంష్ట్ర యగుననఁగా నుద్ధరించునది యగుననికదా భావము. ప్రకృతి యనఁగా సామాన్యు లనుకొనునట్లు పార్వ

తియో లక్ష్మియో శారదయో కాదనియుఁ బరమానందల హరియే యనియు శ్రీశంకరభగవత్పాదులువారే సౌందర్యలహరియం దిట్లు తేటపఱచిరి.

''తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరికమలానాం తవ కళాం,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాంతః పశ్యంతో దధతి పరమానందలహరీం. ౨౧
త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవచరణయోర్యా విరచితా,
తథాహి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః.'' ౨౫

ఈయభిప్రాయముంబట్టి చూడఁగా భగవ తావాక్యము సా క్ష మగుచున్నది. అనఁగాఁ ద్రిమూర్తులు భగవత్ అంశసంభూతులు కారా ము నిర్మింపఁబడినవారు. ఒక్కభగవంతుఁడే యవికృతుఁడు, వికృతి భగవన్మాయ. రూపవంతు లెల్లరు ప్రకృతికల్పితులు. భగవన్మయియయి వేఱుచేయ సాధ్యముకాని దొక్క ప్రకృతియే. అట్టిదాని నుపాసింపక తత్కల్పితులగు త్రిమూర్తుల నుపాసించు టెట్టిదో, అంతతో నూరకయుండక వారిలో నొక్కఁడగువిష్ణువును భగవంతుఁడని కొందఱు, శివుఁడు పరాత్పరుఁడనికొందఱు పాటుపడుట మీఁదుమిక్కిలి దూషించుట యవివేకముగాక మఱేమగును? సౌందర్యలహరి ప్రమాణమా యనికొందఱందురు. భగవ త ప్రమాణమా యన్న నోరుమూయవలసినదేకదా. కావున నన్నియుఁ బ్రమాణములే యని శిరసావహింపవలయును. విరుద్ధములుగ నున్నవే యందు రేని వాని

భావములను గ్రహించుపద్ధతిచే గ్రహించిన నన్నియు నవిరుములే యగును. నిష్పక్షపాతబు యొక్కఁడుండినఁ జాలును. అన్నియు సరిపడును. అదియొక్కటి లేకున్న నన్నియు విరుద్ధములే. అట్టివారలకే శివకేశవాది దేవతాతారతమము కనుపట్టును. అది మది నాటియున్నంతదనుక వారల కీయజ్ఞానాంధకారవిముక్తికి మార్గము తెలియదనుట సిద్ధాంతము.

"యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మాం." ౨౫
గీత ౯ అధ్యా.

అన్న భగవదుక్తిని బరికించినయెడలఁ బైయము తేటపడును. మఱియు

"యేఽప్యన్యదేవతాభక్తా యజంతే శ్రద్ధయాన్వితాః,
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్." ౨౩ గీత ౯ అ.

అన్న యీశ్రీకృష్ణవాక మూర్ధో దాహృతభావమును సిద్ధాంతము జేయుచున్నది. అనఁగా పర దేవతారూపుఁడనగు నన్నే పూజించుచున్నారు. కాని త్రోవ యది కాదు. బ్రహ్మా సృష్టికర్త మాత్రమే యని భావించినచో నది సరియగుమార్గము కాదు. కాన బ్రహ్మాస రూపుఁడనగు నన్నే అుంగక నన్నే యారాధించుచున్నారనికదా భావము. ఈవాకము పల్కువాఁడు శ్రీకృష్ణమూర్తికదా. విష్ణువేకదా యందురేని 'ఆదిత్యానామహం విష్ణుః' అనియు 'రుద్రాణాం శంకరశ్చాస్మి' యనియు శ్రీకృష్ణుఁడే పలికెను. దేవతలలో విష్ణువును నేను. రుద్రులలో శంకరుఁడను నేను. అనఁగా దేవతలలో విష్ణుమూర్తి యుత్కృష్టుఁడు. రుద్రులలో శంకరుఁ డుత్తముఁడు అనియే య మగును. అపుడు

శ్రీకృష్ణుఁ డెవఁడు? ఈహరిహరధాతృప్రముఖులు సకలభూతములు తానే యైనవాఁడు. అనఁగా భగవంతుఁడు విష్ణువే యని యెట్లు సిద్ధాంతమగును? తల్లక్రిందులుగా తపస్సుచేసినను అది సిద్ధాంతముకాదు. వైకుంఠలోకవాసి యనఁగానే భగవంతుఁడు కాఁడని యభిప్రాయముకాలేదా. సర్వవ్యాపకున కొక్కలోకము నివాసమనుట పొరపాటుకదా. వైకుంఠముకూడ నని యర్థముచెప్పుదు మందురేని కైలాసముకూడ నతనిదే యగును. అపుడు శివకేశవతారతమ్యము కలదనుట యెట్లు? ఎన్నిభంగుల నాలోచించినను భేదమున కవకాశమే లేదు. ప్రాక్తనదుష్కర్మముననే యది పొడకట్టు నను నొక్కమాటయే యిటఁ జెప్పఁదగినది.

ఇట్లు విశ్వామిత్రుఁడు కౌసల్య యెంతధన్యురాలని తలంచెను. భగవంతుని గుమారునిగాఁ గన్నదే యని మెచ్చుకొనియెను. ఇందు రామా యనుపదమును వాల్మీకి ప్రయోగించెను. ఏల? రాముఁ డనఁగా యోగిమనఃపద్మరంజకుఁ డని యర్థము. అట్టి పరంధాముఁడు మాయామానుషవేషమును ధరించి కౌసల కుం గుమారుఁ డనఁబడుచున్నాఁడే యని యబ్బురంపడుచున్నాఁడు. కావుననే కౌసల్యకుఁ జక్కని కుమారుఁడా. అని సంబోధించెను ఇట్లు ముని రామచంద్రుని భగవంతునిగా నెఱింగియు లోకులకు సత్కర్మానుష్ఠానమున శ్రద్ధ కలిగింపఁబూని రామా! తొలిసంజ యిదె వచ్చుచున్న దనెను. అనఁగా నిత్యకర్మానుష్ఠానమునకుం గడంగవలయునని తెలిపెను.

"స్వాధ్యాయేన జపైర్హోమైస్త్రైవిద్యేనేజ్యయా సుతైః,

మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః." ౨౮

మను ౨ అ.ధ్యా

ఇందుఁ జెరొక్కొనఁబడిన కర్మములచేత దేహము బ్రహ్మప్రాప్తి యోగ్యముగాఁ జేయవలయును. రాముఁ డిట్టిసత్కర్మములనాచరించిన లోకులెల్ల రాచరింతురు. కావునఁ భగవంతుఁడయు నిర్లిప్తుఁడయు న ఫలాపేక్షుఁడయు నిత కర్మములు సర జనాచరితములుగాఁ జేయవలయు నన్న యూహచేతఁ జేయవలయునని మునిభావము. అందులకే పురికొలిపెను. కాఁబట్టియే "నరశార్దూల" అని సంబోధించెను. మానవులకు మార్గదర్శకుఁడవు కావలయును. లెమ్ము. అని మేలుకొలిపెను. అంతతో నూరక యుండక "కర్తవ్యం దైవమాహ్నికమ్" అని హెచ్చరించెను. పగటిపూటఁ జేయందగు దేవతాకార్యము లొనర్పవలయునని శాసించెను. శాసించుటనఁగా భగవంతుఁడవగు నీవు లోకమును రింప నవతరించితివి. సత్కర్మాచరణమునకుం గడంగుము. నిన్నుజూచి నేర్చుకొనవలయును. సకాలమున నీవు చేయకున్న నెట్లని పలికెనని భావము. ఇట్టు లీభాగము సత్కర్మములను తప్పక పరోపదేశమునకునైన జ్ఞానులుకూడఁ జేయవలయు ననియుఁ దన్మూలమునఁగాని యీతుచ దేహము పరిశు ము కాదనియుఁ దొలుతొలుత మహాప్రకృతి నుపాసించి యజ్ఞానమును దొలఁగించి భగవంతుని ధ్యానించుమార్గముఁ జూపుమని ప్రా ంపవలయు. మాతృపూజ ప్రధానముగా భావించి చేయవలయుననియు దానిని మాని తక్కిన వెన్ని పూజలు చేసినను నిష లములే యనియు మనకు బోధించుచున్నది.

"తస్యర్షేః పరమోదారం వచశ్శ్రుత్వా నృపాత్మజౌ,

స్నాత్వా కృతోదకా వీరా జేపతుః పరమం జపమ్." 3

అన్న యీవాల్మీకివాక్యమున నొకవిశేషము కలదు. గంభీరాముగల యీమునివాక్యము వినిరి. అనఁగా లోకమునకు మార్గదర్శకుఁడవు కావలయునన్న దే యిటఁగలమహాత్మ్యము. "పరమం జపం జేపతుః" అనఁగా సావిత్రి నుపాసించిరని యర్థము. కాలభేదము తంత్రభేదము ననువానిమూలమున గాయత్రియే సావిత్రి సరస్వతి యనఁబడును. మూఁడుకాలములలో మూఁడుపేరులచేత నొక్క దేవతయే పిలువంబడుచున్నది. రూపభేదమున ధ్యానభేదము కలదు. అంతియకాని వస్తుభేదము లేదని యెఱుంగవలయు. "పరమం జపమ్" అనుటచేత "న గాయత్ర్యాః పరం మంత్రమ్" అనుసూక్తి సార్థకమగుచున్నది. "న సావిత్ర్యాః పరం జప్యమ్" అనియు నియమము కలదు.

ఈభాగమునుండి మనము గ్రహింపఁదగు విషయమే మనఁగా, గాయత్రీమూలముననే ది జత మలవడినది. కావున గాయత్రిని జక్క నుపాసింపవలయు నది వేదమాత యగుంగాన దానిఫలముగోరకయే జపింపవలయుననియు పర మంత్రములు తన్మంత్రమునకు దరువాతివే యనియుఁ దదుపాసనము జ్ఞానప్రదమనియుఁ దద ము నాలోచించినఁ దేజోరూపమును ధ్యానించు టుత్తమమని తేలుచున్నదనియు దానిని మాని బ్రహ్మతేజస్సే ... ణించుననియుఁ గావున దానిని బరమాదరమునఁ బ్రధానమని భావించి యుపాసింపఁదగుననియు ననునదియే. మఱియుఁ ద్రిమతస్థులకు గాయత్రి యుపాస్యదేవతయే. ఎల? మహాప్రకృతి యగుటచేతనే. కావుననే

"సర్వే శాక్తాస్సముద్దిష్టా న శైవా నచ వైష్ణవాః"
అని దేవీభాగవతవచనము సాకమే యనియు నెఱుంగవలయు. మధ వైష్ణవులు గాయత్రిని వదలుదురా. ద్విజులు శాకపోవు దురు. గాయత్రి నుపాసింతురా ప్రకృత్యుపాసకు లగుదురు. అట్టి విషయమున శక్తి నేల దూషింతురో తెలియకున్నది. దూషించువారు మూర్ఖులగుదురుకదా. ఆమాటయే వారికిం జాలు.

ఈఘట్టమునఁ దెనిగించినవారియూహాల నించుక పరికింతము.

చ. "అని మునిరాజు పల్క విని యారఘువీరులు మేలుకాంచి చ
య్యన సరయూనదీప్రవిమలాంబువులన్ వడిఁ జల్లులాడి నె
మ్మనమున భక్తిమీఱఁ బరమం బగుమంత్ర మొగిం జపించి యా
మ్మునికి నమస్కరించి కడుమోదమునం గృతకార్యసిద్ధులై."

గోపీనాథరామాయణము.

సీ. "అని యిట్లు కౌశికుం డాదరంబునఁ బల్క విని లేచి రఘుకుల
వీరు లంత, సరయువునం గృతస్నానులై యుదకంబు వారిచి
పరమజపంబు నిష్ఠ, జపియించి యర్ఘ్యాది సకలక్రియల్,"

ఆంధ్రవాల్మీకిరామాయణము.

క. "అనుటయుఁ బరమోదారము, మునివచనము నాలకించి భూమీశ్వరచం
ద్రునితనయులు సలిలంబుల, మునింగి రవి కర్ఘ్య మొసఁగి మోదంబలరన్.
తే. పరమగాయత్రిమంత్రజపంబుచేసి, భక్తి సంధ్యనుపాసించి;

ఆంధ్రశ్రీమద్రామాయణము.

"పరమోదారం=పరమగంభీర మిత్యర్థః, జప్యత ఇతి జపః గాయత్రీ మితి యావత్. తస్యా ఏవ పరమత్వాత్. న సావిత్ర్యాః పరం జప్యమితి వచ.

నాత్” అని గోవిందరాజులు. ‘పరమం జపమ్. సావిత్రీమ్’ అని మహేశ్వర తీర్థులు.

యథామూలముగాఁ దెనిఁగించిరని పొగడుచున్న విమర్శకాగ్రేసరులు. ‘పరమోదారమ్’ అనుదానికి “ఆదరంబునఁ బల్కి” అని తెనిఁగించినపు డేమియు ననఁజాలరైరి. ‘పరమం జపం’ అనుదానికి పరమజపంబు అని తెనిఁగింపఁబడినవి. “ముక్తస్య ముక్తాః” అన్నదాని నాక్షేపించిన విమర్శకులు దాని నంగీకరింపవలయుఁగదా. విశిష్టాద్వైతమతస్థులగు గోవిందరాజులే గాయత్రీమంత్రజపమనిరికదా. ఆంధ్రవాల్మీకులకావిషయము గూఢముగా నుంచుట యది రహస్యమని కాఁబోలు. ఎంత రహస్యమిది. వ్యాఖ్యానకర్తృభావము మూలకర్తది కాకపోవచ్చుననికదా వారిభావము. పాప మీసందడిలోఁ గ్రమము తప్పిరి. జపము తరాతఁ గాఁబోలు నర్ఘ్యప్రదానాదికము చేయుపతి. ఓహో! తెలిసినది. ఇది రహస్యము. బయలుపఱుపరాదని వారిభావమై యుండవచ్చును. మూలార్థము నేది పోషించునో పాఠకమహాశయులు కుబు పక్షపాతములు మాని పరికింతురుగాక.

ప్రయాణము చేయునపు డొకపుణ్యాశ్రమము కనఁబడియెను. రాజకుమారు లిరువు రిది యెవరియాశ్రమము? ఇందున్న మహాత్ముఁ డెవ్వఁడని ప్రశ్నించిరి. ఆప్రశ్నమునకు విశ్వామిత్రుఁడు పక్కుననవ్వి యిట్లుపల్కెను. ‘ప్రహస్య మునిపుంగవః’ అని మూలము. ఏమి యీమానుషభావనటనము! అని ముని యచ్చెరువందెను. సర్వజ్ఞులయ్యు మాయామానుషులగుటఁ గాఁబోలు నిట్లడుగుచున్నారని మునియాశయమై యుండనోపు.

విశ్వామిత్రునియాశ్రమమున నిట్లు పెక్కుతావులం గనంబడు చున్నది. ఆప్రశ్నమునకు బదులుచెప్పుచు మన్మథదాహము తెలిపెను. ఆతనియవయవము లిందుc బడినందున నంగదేశ మయె ననియె. ఇది స్థాణునియాశ్రమము ఇం దీ రేయి నిలిచి రేపు వెళ్లుదమని పలికెను.

ఈశ రుcడు తపస్సొనరించిన తావు. తపోనియతి యనcగా నిష్టదైవమును ధ్యానించుట. దీనింబట్టి శంకరుcడు దేవతాంతరమును ధ్యానించిన ట్లగునుకదా. పరదైవ మెట్లగునని కొందఱు ప్రశ్నింతురు. కాని వారికిc దమప్రశ్నమే తమ్ము బాధించునని తెలియదు. నారాయణాశ్రమము కలదు. బదరీనారాయణమనియు నామాంతరము కలదు. నరనారాయణులు తపస్సొనరించిరని హరివంశమునందును గలదు. కావున నారాయణునకు శంకరునకు నొక్కటియే సమాధానము. ఒక్కcడు వైకుంఠనిలయుcడు. ఒక్కcడు కైలాసవాసి. వీరిరువురు భగవదంశసంభూతులు. లోకసంగ్రహా మవతరించిరి. బ్రహ్మాయుc గలిసి వీరు త్రిమూర్తు లనcబడుదురు. ప్రకృతిబద్ధులు. కావున వీరు మువ్వురు దేవతోత్తములు. ఈమువ్వురకు నిట్టివారికెల్ల రకుc బరమైనతత్త్వ మొక్కcడు కలదు. అదియే ప్రకృతాతీతము. నిర్గుణము, నిరంజనము, సర్వవ్యాపకము, ప్రకృతివిశిష్టమగునదియే సగుణబ్రహ్మ మనంబడును. ధర్మసంరక్షణార్థము సగుణమగును. కావున నీమతము ననుసరించిననే దేవతాద్వేషములు వదలును. ఇంకc గథయందలివిశేషములc బరికింతము.

కామాశ్రమమనియు నాయాశ్రమమునకుc బేరుగలదు. కాముని బరశివుcడు కంటిమంటచే దహించినతావని భావము.

ఈగాథవలన మనము గ్రహింపఁదగువిషయ మేమి? తపస్సాచరింపఁబూనినవారు నిష్కాములుగావలయు. అయినను పెక్కువిఘ్నములు వారికిం గల్గును. కామమును జ్ఞానదృష్టిం బరిశీలించి కాల్చవలయును. అవి నశించినఁగాని మనస్సు నిర్మలముకాదు.

"కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్. ౩౭
ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా,
కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేన చ. ౩౯
ఇంద్రియాణి మనోబుద్ధి రస్యాధిష్ఠానముచ్యతే,
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినం. ౪౦
తస్మాత్త్వమింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ,
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్." ౪౧ గీత ౩ అధ్యా.

అను శ్రీకృష్ణభగవదుక్తములు పైనివ్రాసినయర్థమును విశదీకరించుచున్నవి. కావున నిష్కాముఁడై సత్కర్మముల నాచరింపఁదగుననియుఁ గామము నడంపఁ దపస్సే ప్రధానకార్యమనియు రిక్తమాటలచే నది యడంగదనియు మనము గ్రహింపఁదగును. వేషధారుల యాలాపములు నిష్ఫలములనియు వానినాదరింపక భగవంతుని నిర్మలచిత్తమున ధ్యానింపవలయుననియు నట్టిధ్యానమున కేకాంతవాసము ముఖ్యమమనియు సారము.

"ఉపస్థాప్య శుభాం నావం విశ్వామిత్రమథాబ్రువన్. ౨
ఆరోహతు భవాన్నావం రాజపుత్రపురస్కృతః,
అరిష్టం గచ్ఛ పంథానం మాభూత్కాలవిపర్యయః." ౩

నదులకడ నౌకల నునుచుట పూర్వకాలపుటాచారము. రాజు

నౌకను రక్షించువారల నియమించి బాటసారులను దాఁటింప నాజ్ఞ చేయవలయు తరణమూల మును నిర్ణయింపవలయును.

"పణంయానంతరేదాప్యం పౌరుషోర్ధపణంతరే,
పాదం పశుశ్చ యోషిచ్ఛ పాదార్ధం రిక్తకః పుమాన్. ४०४
దీర్ఘాధ్వని యథాదేశం యథాకాలం తరో భవేత్,
న తీరేషు తద్విద్యాత్సముద్రే నాస్తి లక్షణం. ४०२
గర్భిణీతు ద్విమాసాది స్తథా ప్రవ్రజితో మునిః,
బ్రాహ్మణా లింగినశ్చైవ నదాప్యస్తారికం తరే." ४०३

రెండునెలలకు మించినగర్భము ధరించినస్త్రీ, సన్న్యాసియు మునియు బ్రాహ్మణులు బ్రహ్మచారులు తరమూలము నీయ నక్కఱలేదు. అని రాజు శాసింపవలయును.

"యన్నావికించిద్దాశానాం విశీర్యేతాపరాధతః,
తద్దాశైరేవ దాతవ్యం సమాగమ్య స్వతోంశతః. ४०८
ఏష నౌయాయినాముక్తో వ్యవహారస్య నిర్ణయః,
దాశాపరాధతస్తోయే దైవికేనాస్తి నిగ్రహః." ४०౯ మను ८ అధ్యా.

ఓడనడపువారి ప్రమాదమునఁ గూరుచున్నవారికి నష్టము కలుగునేని వారివలన నిప్పింపవలయును. దైవికముగా ననఁగా నది మిక్కుటగా జలమురాఁగాఁ బ్రమాదను జరగిన దండింప రాదు.

ఈవిషయమే వివాదరత్నాకరమునందుఁ జక్కఁగా నున్నది. దానిం గాంచినచోఁ బూర్వాచారము లెట్లున్నవో తెలియఁగలవు.

"సంయానేదశవాహో వాహినీ ద్విగుణకరణా స్యాద్దశపురుష
వతీ ప్రత్యేకం ప్రవాస్స్యః పుంసాంచావరార్ధంవాహంవహేత్,

అధ్యర్ధాస్త్రియస్స్యు తరో ష్టామాషాః శరమధ్యాయా అశ
రమధ్యాయాః పాదః కార్షాపణస్య నిరుదక స్తరో మాష్యః." వసిష్ఠస్మృతిః

నదియందు నౌక పదుగురు నడుపువాండ్రు గలదిగ నుండ వలయు. నడుపుసాధనము లిరువదియుండవలయు. నడుపు వాండ్రు కాక పదుగురుమాత్రమే కూరుచుండవలయు. అవే నౌకలు పెక్కులుండందగు. ప్రపాః అనఁగా దానిని జక్కఁగా నడుపువారు. పురుషులలోఁ సగము బరువంతవస్తువు లుంచవల యును. స్త్రీలకుఁ బురుషులకుఁ దీసికొనుశుల్కమున నిరువది యవపాలు విధింపవలయును. ఈశుల్కము చిన్న నదులకు. పె నదుల కధికము.

"అకరశ్శ్రోత్రియో రాజా పుమానసాథః ప్రవ్రజితో బాల
వృ తరుణ ప్రజాతాః ప్రాగమికః కుమార్యో మృతపత్న్యశ్చ.
బాహుభ్యాంతరన్ శతగుణం దాప్యః." వసిష్ఠస్మృతి.

అనాథపురుషుఁ డనఁగా దిక్కులేనివాఁడు. క్రొత్తగానైన బాలింతరాలు 'మృతపత శ్చ' అనఁగా విధవలు. వీరికి శుల్కము లేదు. ఊరకే నదిని దాఁటింపవలయునని రాజు శాసింపవల యును. వీనింబట్టి పరికింపఁగా రాజు ప్రతివిషయమును జాగ రూకుఁడై పరిశీలింపవలయుననియుఁ బ్రజోపయోగకార ములు నెమకుచుండవలయుననియు స్పష్టమగును.

మును లిట్లు మంచియోడను జూపి యాలసింపక దాఁటుఁ డని పురికొల్పిరి. నౌకాసహాయమునఁ దప్ప నదిని వేఱొండు సాధనమున దాఁటరాదని

"న బాహుభ్యాం నదీం తరేత్"

అను శ్రుతి నియమించుచున్నది. అనఁగా నే ప్రమాదములు పొసఁగకుండ మనుష్య యత్నమున జాగరూకతగలిగి యుండ వలయునని భావము. ఆలసించిన నదీప్రవాహము వ్యర్థ కావచ్చునని మునులయాశయము.

"ఆదానస్య ప్రదానస్య కర్తవ్యస్య చ కర్మణః,
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి సంపదః."

(ఇచ్చుట, పుచ్చుకొనుట, చేయక తప్పనికార్యము నెఱవేర్చుట, యను వీని నాలస్యముగా నెవఁడు చేయునో వాని సంపదలను గాలము హరించును.) అనుసూక్తి తప్పదని మనము నేర్చుకొనవలయును.

గంగాసరయూసంగమముదాఁటి కొంతదూరముపోయి మహారణ్య మొక్కఁడు కనఁబడఁగా దీనికలరూపును దెలుపుమని శ్రీరామమూర్తి యడిగెను. ఆయది మహాఘోరముగాఁ గనఁబడియెను. కావుననే ప్రశ్నింప నవకాశముకలిగెను. సర్వజ్ఞుఁడయ్యు ను రామమూర్తి ప్రశ్నించుట లోకాచారపరిపాటి చే నని మనమూహింపవలయును. ముని యిట్లు తెలిపెను. మహాత్మా! మలదకరూశదేశములు. దేవనిర్మితములు. కరూశమనఁగా ఆఁకలియని యర్థము. వృత్రాసురవధానంతర మాపాపమున నింద్రు నాఁకలియు నశుచిత్వము నావేశించెను. దేవతల కివి రెండు నుండవు కాన వాని దొలఁగింపఁగోరి మహామంత్రముల నభిషేకించిరి. మంత్రపూతములగు కలశోదకముల స్నానము చేయించిరి. జలములు సద్భావముకలవారలఁ బాపములను

"సర్వం పునంతు మామాపోసతాం చ ప్రతిగ్రహాగ్ం స్వాహా"

దొలఁగించునని వేదము తెలుపుచున్నది. కావున వేదమంత్ర

ముల నభిమంత్రించి తత్పాపమును బోఁగొట్టిరి. ఆకర్మము చేసిన దీచోటనే. ఇంద్రుఁడు తనపాపములు తొలంగినతా విదియని కృతజ్ఞుఁడై యీ రెండుదేశములు ధనధాన్య సంపన్నములగుఁ గాక యని వరమొసంగి తనలోకమున కరిగెను. బ్రహ్మహత్య చేసినవారికిఁ బ్రాయశ్చిత్తము కలదుగాని కృతఘ్నునకు లేదని మహాభారతము నాడీజంఘునిచరిత్రమున బోధించుచున్నది. కావునఁ జేసినమేలు మఱచుట పంచమహాపాతకములక, నెక్కుఁడని మన మెఱుంగవలయును. ఏనాఁటికి నట్టిపాపము నొనరింపరాదు. ఉపకర్త పితృసమానుఁడు. ఆతని కపకారము చేయుట పితృవధమువంటిదగును. కావునఁ జేసినమేలు మఱువ రాదని మన కీయుపాఖ్యానము బోధించుచున్నది.

తరువాత విశ్వామిత్రుఁడు రామునకుఁ గథను జెప్పుచు నట్టి యీ రెండుదేశములు తాటక యనురక్కసినిమిత్తమునఁ బాడగుచున్నవి.

"తాటకా నామ భద్రం తే భార్యాసుందస్య ధీమతః" 29

తాటకానామ ముచ్చరించి నీకు మేలుగుఁగాక యని ముని దీవించెను. లోకాపకారము చేయువారిపే రుచ్చరించినంతనే యవారివలన బాధకలుగక యుండవలయునని మహాత్ములు కోరుదురు. ఇట్టి యాచార మీ రామాయణమున నెక్కుడుగాఁ గనంబడును. కావుననే లోకవిఖ్యాతి నీకార్యము గాంచెను. రామా! తాటక సుందునకు భార్య యగును. దానికొడుకు మారీచుఁడు. పరమదుర్మార్గుఁడు అని వారిరువురవృత్తాంతము తెలుపుచు వారికి రాక్షసత్వ మలవడుటకుం గలకారణమును దెలుపుచు నారాక్షసి యిచ్చోటునుండి గవ్యూతిత్రయ

మాత్ర దూరమున (సా యోజనమున) దారి నడ్డగించియున్నది. మన మామార్గముననే పోవలయును. కావున నాయనుమతిం

"స్వబాహుబలమాశ్రిత్య జహీమాం దుష్టచారిణీం,
మన్నియోగాదిమం దేశం కురు నిష్కంటకం పునః." ౩౦

గాని దుష్ప్రవర్తకురాలగు నాతాటకను బాహుబలమున వధింపుమని హెచ్చరించెను.

"సైషా శాపకృతామర్షా తాటకా క్రోధమూర్ఛితా,
దేశముత్సాదయత్యేనమగస్త్యచరితం శుభమ్. ౧౩
ఏనాం రాఘవ దుర్వృత్తాం యక్షీం పరమదారుణాం,
గోబ్రాహ్మణహితార్థాయ జహి దుష్టపరాక్రమాం. ౧౪
న హ్యేనాం శాపసంస్పృష్టాం కశ్చిదుత్సహతే పుమాన్,
నిహంతుం త్రిషులోకేషు త్వామృతే రఘునందన. ౧౫
నహి తే స్త్రీవధకృతే ఘృణా కార్యా నరోత్తమ,
చాతుర్వర్ణ్యహితార్థాయ కర్తవ్యం రాజసూనునా. ౧౬
నృశంసమనృశంసం వా ప్రజారక్షణకారణాత్,
పాతకం వా సదోషం వా కర్తవ్యం రక్షతా సతా. ౧౭
రాజ్యభారనియుక్తానామేష ధర్మస్సనాతనః,
అధర్మ్యాం జహి కాకుత్స్థ ధర్మోహ్యస్యాన విద్యతే." ౧౮. ౨౫ సర్గము.

తాటక యాఁడుదె. దానింజంపుటకు రాముని ముని పురికొల్పుచున్నాఁడు. ముని వచించిన కారణము లివి. ౧. అగస్త్యముని శపించినందున నియ్యది క్రోధమూని యామునియుండు నీదేశమును బాడుచేయుచున్నది. ౨. దుష్ప్రవర్తకురాలు, భయంకరురాలు. కాన గోబ్రాహ్మణుల మేలుగోరి దానిం జంపుము. దుష్టపరాక్రమముగలది. 3. నీవు తప్ప మూఁడులోకములలో నింకె

వఁడు దానిం జంపఁజాలఁడు. ౮. ఆఁడుదానిం జంపుట నాయ్య
మా అని వయఁబూనకుము బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రజాతుల
హితముగోరుట రాజపుత్త్రునకు ధర్మము. ౯. ప్రజారక్షణ
మునకుఁ బూనినవాఁడాకారము నిరీక్షించుటకై క్రూర
మని, అక్రూరమని యీమొదలగు కారణముల నాలోచింపక
చక్కఁగాఁ జేయఁదగు కర్మమును జేయవలయును. ౧౦. రాజ్యభార
మును వహించువారల కిది సనాతనధర్మము. ధర్మమెఱుంగని
దీనిం జంపుము. అను నీయాఱును ధర్మశాస్త్రసమ్మతములా
కావా యని యించుక విచారింతము.

భక్తవర్యులారా! మనము సామాన్యదృష్టి నాలోచిం
చినయెడల నివన్నియు స్త్రీహత్యకుఁ దగినవి కావని తోఁచును.
ఎట్టితరుణమునందును స్త్రీని జంపరాదనియే స్మృతులు బోధించు
చున్నవి. రాజధర్మము లట్టివి కావు. ప్రజారక్షణమే ప్రధానము.
దానికించుకయు బాధకలుగునే నట్టితఱి రాజు కరుణమాలి
పౌరుషమునే పూనవలయునని స్మృతులే ఘోషించుచున్నవి.

"స్వరాష్ట్రే న్యాయవృత్తస్స్యాద్భృశదండశ్చ శత్రుషు,
సుహృత్స్వజిహ్మస్స్నిగ్ధేషు బ్రాహ్మణేషు క్షమాన్వితః." ౩౧. ౭ అధ్యా.

అనునిది రాజులకు సామాన్య ధర్మము.

"భర్తారం లంఘయేద్యా తు స్త్రీ జ్ఞాతిగుణదర్పితా,
తాం శ్వభిః ఖాదయేద్రాజా సంస్థానే బహుసంస్థితే." ౩౭౧

మను ౮ అధ్యా.

నవంతులగు తండ్రి బాంధవుల సహాయము గలదని గరించి
సౌందర్యాదులఁ దా నధికురాలనని దురూహగలిగి పురుషాంతర

గమనకాంక్షచే భర్తను వదలఁదలంచునో బహుజనసమక్షమున రాజు కుక్కల నుసిగొల్పి చంపింపవలయును.

దీనింబట్టిచూడఁగా స్త్రీ పతిని విడనాడఁదలంచెనేని అనఁగా దుష్ప్రవర్తకురాలాయెనేని వధింపవలయునని మను స్మృతి యనుమతి యిచ్చుచున్నది. ఉపలక్షణవిధి ననుసరించి రాజు దుష్ప్రవర్తనముగలవారిని స్త్రీలనైన వధింపవచ్చును. దానఁ బాపములేదని కనుపట్టెడిని.

"దశబ్రాహ్మణభృత్యర్థమేకం హన్యాద్ద్విజం నృపః,
శతబ్రాహ్మణభృత్యర్థం బ్రాహ్మణో బ్రాహ్మణం తు వా. ౪౨
పంచబ్రహ్మవిదామర్థే వైశ్యమేకం తు దండయేత్,
వైశ్యం దశవిశామర్థే విశం వా దండయేత్తథా. ౪౩
తథా శతవిశామర్థే ద్విజమేకం తు దండయేత్,
శూద్రాణాం తు సహస్రార్థే దండయేద్బ్రాహ్మణం తు వా." ౪౪

బ్రహ్మాండ. ఉత్తరభాగము. ౨ అధ్యా.

రాజు ప్రజాపాలనము చేయ దీక్షఁబూనినవాఁడు.కనుకఁ బెక్కండ్ర రక్షింప నొక్కని దద్బాధకుని జంపవచ్చును. అని పురాణము తెల్పుచున్నది కాఁబట్టి ప్రజారక్షణము ప్రధానము గావున దానికి భంగముగలుగకయుండఁ గాపాడుకొనవలయు ననియు నేచ్ఛగాఁ బ్రవర్తించువారలు దండ్యు లనియు స్మృతులు తెల్పుచున్నవి.

"అదండ్యాన్ దండయన్ రాజా దండ్యాంశ్చైవాప్యదండయన్,
అయశో మహదాప్నోతి నరకం చైవ గచ్ఛతి." ౧౨౮. మను ౮ అధ్యా.

అని దండింపందగినవారిని వదలరాదనియు దాన పాపమువచ్చు ననియు స్మృతి హెచ్చరించుచున్నది.

"మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప సాదా త్తరిష్యసి,
అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮
యద్యహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి." ౫౯ గీత ౧౮ అ.
తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృ ం
మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్."
33. గీత ౧౧ అధ్యా.

అను నీగీతావాక్యము లొకరి నొకఁడు చంపుట లేదనియుఁ దన కర్మముననే దాఁ జచ్చుననియు, నట్టితఱి లోకవిశాసా మొకఁడు నిమిత్తభూతుఁడుగ నుండుననియుఁ దెల్పుచున్నవి.

జగదపకారిణి ధర్మకార్యధ్వంసకురాలిని దీనిం జంపుటయే నా యమని యది రాజకుమారునకు విధియనియు బోధించుట సా పరత మునఁ గాదని మన మంగీకరింపవలయును. ఇంకను శ్రీరామునిచిత్తము సంశయాకులమగునేమో యని ముని పూరమే విష్ణుమూర్తి లోనగువా రిట్లు స్త్రీలను వధించి ధర్మమును గాపాడిరని బోధించెను.

"విష్ణునాపి పురా రామ భృగుపత్నీ దృఢవ్రతా."

అని పలుకుటచేత మున్ను నీవే మునిపత్నిని వధించితివి కదా. ఇపుడేల యీసంశయమని రామునకు స రూపము స్మృతికిం దెచ్చెనని మనము గ్రహింపవలయును. ఇట్లు రామమూర్తిని బ్రతిపదమునందును భగవంతునిగా భావించి కౌశికుఁడు శ్రీరామభక్తి నస్మదాదులకు నెక్కొలుప మార్గదర్శకుఁ డయ్యెనని మనము తలంపవలయును.

ఆమీఁద మునివచనములకు శ్రీరామచంద్రుఁడు చెప్పిన యుత్తరము న్యాయశాస్త్రసమ్మతమై యున్నది. అహంకారలేశము

కూడ రామమూర్తిమనస్సున లేదనియు శుద్ధసత్త్వగుణమే పాదుకొనియున్నదనియు దానివలనఁ గనఁబడుచున్నది.

"పితుర్వచననిర్దేశాత్పితుర్వచనగౌరవాత్,
వచనం కౌశికస్యేతి కర్తవ్యమవిశంకయా. ౨
అనుశిష్టోస్మ్యయోధ్యాయాం గురుమధ్యే మహాత్మనా,
పిత్రా దశరథేనాహం నావజ్ఞేయం హి తద్వచః. ౩
సోఽహం పితుర్వచశ్శ్రుత్వా శాసనాద్బ్రహ్మవాదినః,
కరిష్యామి న సందేహస్తాటకావధముత్తమమ్. ౪
గోబ్రాహ్మణహితార్థాయ దేశస్యాస్య సుఖాయ చ,
తవ చైవాప్రమేయస్య వచనం కర్తుముద్యతః." ౫ ౨౬ సర్గము.

ఇవియే శ్రీరామునివాగమృతధారలు. లోకుల కుపదేశించిన వాక్కు లివియే. ఇవియే సకలస్మృతిసారములు. వీనిభావ మిట్లు గ్రహింపవలయును. తండ్రివాక్యము శాసనము. ఆవాక్యమే గౌరవింపఁదగినది. తండ్రిమాటవలెనే తనవృకిం దోడుపడు వారిమాటయు. సంశయింపక వానిని గుమారుఁడు చేయవల యును. జనకునియాజ్ఞ దాఁటినయెడల పరధర్మములను దాఁటి నట్లే. కావునఁ దండ్రియానతి నాచరించిన పరధర్మముల నాచ రించినట్లే. ఇవియే లోకుల కుపదేశించిననీతులు. ఇట్టివే యా యాయిసందర్భముల రామమూర్తి తెలుపుచుండును. తండ్రియే పుత్త్రరూపమునఁ బుట్టును.

"అంగాదంగాత్సంభవసి హృదయాదధిజాయసే."

అన్నశ్రుతి తెల్పుచున్నది. తండ్రిమాట నవమానించినఁ దన్నుఁదా నవమానించుకొన్నయట్లే. ఈయము మది నాటిన నెవ్వఁ డతిక్రమింపఁడని ఆమ్రేడితముగా శ్రీరామ

మూ_ తెలిపెను. "గోబ్రాహ్మణహితార్థాయ" అనుటంజేసి కొందఱు వేఱువిధముగా భావింతురు, గోశ ము సర పశూ పలక్షణము. బ్రాహ్మణశ ము సర జాతు పలక్షణము. ఒకగురువు స్నానమునకుంబోవుచు శిష్యునితో "కాకేభ్యో దధిరక్ష తామ్" (కాకులనుండి యీ పెరుగును గాపాడుము) అని చెప్పిపోయెను. శిష్యుఁడు బు మంతుఁడగునేని గురువాజ్ఞ యందుఁ గలకాకశ ము దధిహానకసర జంతూపలక్షణమని గ్రహించును. గురువు కాకులనుండి కాపాడుమనియెను. శునకములు త్రాగిపోవుచున్న గురువు నాజ్ఞ లేదని యూరకుండవలయునా. జంతువులు త్రాగిపోవకయుండఁ గాపాడుమనికదా గురువు నభిప్రాయము. దీనికే యుపలక్షణవిధి యనిపేరు. కావున సర జాతులమేలుకొఱకు సర జంతుక్షేమముకొఱకు విశేషించి యీదేశములసుఖముకొఱకుఁ దాటకను వధింతును. అని భగవంతుఁడు శపథ మొనరించెను. "తవ చైవాప్రమేయస" అన్న శ్రీరామవాక మున నొకవిశేషము కలదు. అప్రమేయుఁడనఁగా గణుతింపఁదరముగాని మహా ముకలవాఁడని య ము. అనఁగా నాత_ మెఱింగిన నీవు నాచేతఁ దాటక వధ రాలని యెఱింగితివి. లోకులకు నీయా నొంది వధ నొనరించెనుగదా రాముఁడని తెలిపితివి. ఇట్లు నాయ వృ కఁ దోడ్పడు నీమాటను మీఱుదునా యని రామచంద్రునిభావముకావలయును. కావుననే "తాటకావధ ము_మమ్" అని పలికెను. పె లమాట శాస్త్రవిరుద్ధముకాదు. కావున నద్దాని ననుసరించి చేయుకార ము_మమని మనము గ్రహింపవలయును. ఇట్టు లీఘట్టమున శ్రీరామచంద్రుఁడు లోకులకుఁ

దండ్రిమాటయందుఁగల యుత్తమోత్తమతమును వెల్లడించెను. కావునఁ బరమాత్మ యానతిని శిరసావహించి మానవులెల్లఁ దండ్రియాజ్ఞ! దాఁటక యాచరింపవలయును. ఎట్టియిక్కట్టులందు నద్దానిని మీఱరాదని రామమూర్తి యరణ్యావాసమున నెల్లరకు స్పష్టపఱిచెను. రామచరిత్రమునఁ గలవిశేషములను గ్రహించి యారీతిగాఁ బ్రవర్తిల్లవలయును. సర్వజ్ఞతమును దనయం దారోపించుకొని పెద్దలమాటలఁ దృణీకరింపరాదనియు గ్రహింపవలయును.

తాటక యెంతక్రూరురాలైనను బాపము లెన్నియోఁ జేసినదైనను దపోవిఘ్నకారిణియైనను దుదకు భగవంతుని గాంచుచుఁ బ్రాణముల వదలెను. భగవద్దర్శన మంతకాలమునఁ గలుగుటయే గొప్పపుణ్యమనంజను. అట్టిపుణ్యము తాటకకు లభించెను. శ్రీరామావతారమునఁ దొలుతొలుత భగవంతుఁ డొకక్రూరదానవకాంతకు సకలపాపములు తొలఁగించి పుణ్యలోకముల నొసంగెను.

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. ౫
యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః." ౬ గీత ౮ అధ్యా.

అను నీశ్రీకృష్ణవాక్యము పైభావమును వెల్లడించుచున్నది. తాటకయాశయము భగవంతునియందే యంతకాలముననున్నఁ దని యెట్లు తెలియఁదగును. అందురేని భగవద్దర్శనమునకు ఫలమదియే యని సమాధానము చెప్పవలయును. లేకపోయిన నందఱుఁ జూచినట్లే భగవత్సాక్షాత్కారము నవవలయును.

అంత వెగటుమాట యాస్తికులనోటినుండి రాదని నమ్మెదను. తాటక యీజన్మమున నొక్కపుణ్యకార్యమైనఁ జేసియుండు నన రాదు. ఐనను జన్మాంతరమున నెట్టిపుణ్యకర్మము చేసినదో రామచంద్రుని దివ్యమంగళసుందరవిగ్రహమును గన్నులారఁ గాంచుచుఁ బ్రాణములవదలెను. కావుననే కర్మగతి తెలియఁదరముగాదని భగవంతుఁడు శ్రీకృష్ణమూర్తి "గహనా కర్మణో గతిః" అన్న వాక్యముచేఁ దెలిపెను. పూర్వజన్మమే లేదనువారికిఁ బరమే లేదని చెప్పవచ్చును. తుదకు భగవంతుని దర్శించుచుఁ దుచ్ఛమగు దేహమును వదలి తాటకవంటి క్రూరురాలుకూడ ముక్తినందెను. కావున భగవంతుని నమ్మినవారికి ముక్తి కరతలామలకమే యనవచ్చును.

"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసిమే." భ.గీత ౧౮ అ.

అన్న శ్రీరాధానాథోక్తి ననుసరించి భక్తులు సర్వకర్మలాపరాత్పరునియం దర్పించి తత్కరుణకుఁ బాత్రులు కావలయుననియుఁ దొలుతొలుతఁ బెలసేవచేసి యడఁకువగలిగియుండవలయుననియు దానిచే గర్వము నశించుననియు, నవలసన్మార్గము తనయంతన కన్పట్టుననియు నద్దానినే యాశ్రయించిన భగవత్కరుణానిధి లభించుననియు నమ్మవలయును. ఇఁకఁ దరువాతికథ నాలకింపుఁడు.

"కర్తవ్యం చ మహత్కర్మ సురాణాం రాజసూనునా,
ఏవముక్త్వా సురాస్సర్వే హృష్టా జగ్ముర్యథాగతం." 3౭

తాటకావధానంతర మాదితులింద్రాదులు, పరమానందమునంది విశ్వామిత్రుని వినుతించి యీరామునకు నీకడనున్న

సకలాస్త్రముల నొసంగుము. ఈరాజకుమారునిమూలమునఁ గావలసిన దేవకార్యము లనేకము లున్నవి. కావున వానికి సహాయముగా నుండవలయును. దివ్యాస్త్రముల నొసంగుము. పాత్రభూతుఁడు సుమా. అని ప్రోత్సహించి తమతమ నివాసములకుం బోయిరి.

సకలబ్రహ్మాండనాయకునకు విశ్వామిత్రునిమూలమున దివ్యాస్త్రలాభము కావలసివచ్చెను. ఎందులకనఁగా రామచంద్రుఁడు సప్రవర్తనమున లోకులకునెల్ల శాస్త్రమర్యాదలఁ దెలుపును. కావున గురువు నాశ్రయించి తన్మూలమున మంత్రముల నుపదేశవిధిని గ్రహింపవలయు ననునీతిని, గురుసేవ చేయక మానవుఁడు వృద్ధిగాంచఁజాలఁడన్న నీతిని, గురుకటాక్షము భద్రమూలమునఁగాక తదుక్తప్రకారప్రవర్తనమున లభించునన్న నీతిని విశ్వామిత్రసేవాతాటకావధరూపమునఁ దెలిపెను. ఈనీతిని గ్రహించి రామచంద్రుని దలంచుచుఁ దత్ప్రవర్తనము నుదాహరణముగా నుంచుకొని ప్రవర్తింప నేర్చుకొనవలయును.

విశ్వామిత్రుఁడు రామునకు దివ్యాస్త్రముల నొసంగుట.

* ముని యారాత్రి యాచోటనే రాజకుమారులం గూడి గడపెను. మఱుదినము కాలకృత్యములం దీర్చినపిదప నవ్వుచు రాజకుమారా యని సంబోధించి మృదుమధురోక్తులతో మహాయశా! నీకార్యమునకుఁ బరమానంద మందితిని. నీకు భద్రము గలుగుఁగాక. మహాప్రీతితో దివ్యాస్త్రముల నొసంగెద. వీనిమూలమున దేవతాప్రభృతులనెల్ల రణరంగ

* ఇయ్యది యిరువదియేడవసర్గమునుండి వ్రాయఁబడినది.

మున జయించి వశంగతులం జేసికొనఁగలవు. ఆయస్త్రములనెల్లఁ బరిగ్రహింపుము నీకు భద్రము లబ్బుంగాక. తొలుత దండ చక్రము నొసంగెద. అనిపలికి సకలాస్త్రముల పేరులు చెప్పుచుఁ దత్తన్మంత్రములవిధిప్రకార మొసంగెను. ప్రాఙ్ముఖుఁడై యామునినిలిచి యాయుత్తమోత్తమమంత్రముల నుపదేశించెను. దేవతలకుంగూడ దుర్లభములగు నాయస్త్రమంత్రముల నమ్మునియుపదేశించెను. ఆమంత్ర దేవతలను రామచంద్రునకు వశముచేయంగోరి వానినెల్ల స్మరించెను. స్మరించినంతనే తేజోరూపముల నవి యన్నియు రామునిగొలిచి ముదంబున నంజలిబంధించి రఘూత్తమా! మేమెల్ల నీకుఁ గింకరులమైతిమి. రామమూర్తియు వానిసేవలం బరిగ్రహించి హస్తకమలమునఁ దాఁకినామనస్సు ననువర్తించి యుండుఁడనియె. ఆమహాస్త్రలాభంబునఁ దనతేజస్సు మిక్కిలి ప్రకాశింపఁగా మునిపతికి నమస్కరించి పయనముచేయ సిద్ధపడియెను.

ముని రామునకు నుపసంహారమంత్రముల నుపదేశించుట.

* రామచంద్రమూర్తి దివ్యాస్త్రములఁ బరిగ్రహించి శుచియై మునిం గాంచి మహాత్మా! దివ్యాస్త్రలాభమున దేవతలు నన్ను మార్కొనఁజాలరని యెఱింగితిని. మీరు దివ్యాస్త్ర ప్రయోగములం దెలిపితిరి. వాని యుపసంహారముల నుపదేశింపుఁడని మిమ్ము వేఁడెదను. అని వేఁడఁగా సువ్రతుఁడు గావున నాముని రామునకు వాని నుపదేశింపఁ బూని రామభద్రా! సత్యవంతము లోనుగాఁగల యుపసంహారముల గైకొనుము.

* ఇది యిరువదెనిమిదవసర్గమునుండి గ్రహింపఁబడినది.

ఈయుపసంహారమంత్రాధిదేవతలు భృశాశ్వ మునికుమారులు ఈప్రతిగ్రహణమున నీకు శుభంబగునుగాక. వీనింగొన నీ వెంతయుఁ బాత్రుఁడవు. అనుటయు నట్లే యని శ్రీరామ చంద్రుఁ డుల్లమానందమున నోలలాడ వానిని భక్తిమీఱఁ గైకొనియెను. అవి యు నారామమూర్తిని సేవించెను. తేజో రూపములుగా నవి యుండెను కొన్ని యగ్నింబోలును. కొన్ని ధూమమువలెను, గొన్ని సూర్యచంద్రులరీతిని గనుపట్టును. ఆమంత్రాకృతులన్నియు నంజలిబంధించి మహాత్మా! లోక రక్షకా! నీసెలవుకొఱకుఁ గాచియున్నాము, అనఁగా నారామ మూర్తి నాకుఁ బనికలుగునపుడు స్మరింతును. ఆలసింపక పొడ చూపుఁడు. అనఁగా నామంత్రాధిదేవత లట్లే యని యంత ర్ధానమైరి. అంత రామమూర్తి మహాముని యనుమతింగొని లక్ష్మణునకు నాయస్త్రము నెల్లఁ బ్రయోగోపసంహారములతో నుపదేశించెను.

ఆవలఁ బ్రయాణము సాగించిరి. రాఘవేంద్రుఁ డా కౌశికుం గాంచి మధురవాక్కులలర నించుకదూరమున వృక్ష సముదాయము దట్టముగఁ గనఁబడుచున్నది. శ్రుతిహితముగా బులుఁగులయెలుఁగులు వినవచ్చుచున్నవి.మృగములు సంచరించు చున్నవి. కాన దానిచరిత్రమును వినఁగుతూహల మగుచు న్నది. సర భూతభయంకరమగు తాటకారణ్యమును గడచి వచ్చితిమికదా. ఈప్రదేశ మట్టిదిగాఁ దోఁచుటలేదు. ఇదియొక యాశ్రమపదమని తోఁచెడు. ఇదెవ రిదో యెఱుంగఁగోరెద. ఆనతిమ్ము. బ్రాహ్మణహింసకులు దుష్ప్రవర్తకులునగు మారీ చాదిదానవులు భవదధ్వరధ్వంసకులు తిరుగు నాశ్రమ మేది?.

వారి నేను బోలియించి యజ్ఞమును రక్షింపఁదగు చోటదియే కదా. ఆయాశ్రమ మెందున్నదో వినఁగోరుదును. సర మెఱింగిన ప్రౌఢవుగాన వచింప సమర్థుఁడవు. అని కౌశికుం బ్రార్థించెను.

మహాశయులారా ! ఈభాగమునుండి గ్రహింప నను వగునీతులు కొన్ని గలవు. ముని యస్త్రములనెల్ల రామమూర్తికి దేవతలయాజ్ఞానుసారము ముపదేశింపఁబూనెను. "అప్రార్థితంచ యద్దత్తం తత్సర్వం నిష్ఫలం స్మృతమ్" అన్నసాంప్రదాయము ననుసరించే శిష్యుఁడు ప్రార్థింపక మంత్రముల నుపదేశింపరా దనుసామాన నియమము ననుసరించి ముని మంత్రముల రాము నకుం దెల్పుటనాయము కాదు. కావుననే దేవతలు ప్రార్థించిరి. పాత్రభూతుఁడగుశిష్యుఁడు దొరకినపుడు గురువు తానుగా నుపదేశింపవలయు ననువిధి విశేషశాస్త్రము. మంత్రోపదేశమునకుముందు నాశీర దింపవలయును. అన్నసదాచారము నను

"తాని దివ్యాని భద్రం తే దదామ్యస్త్రాణి సర్వశః." 3

సరించియే యీమంత్రప్రతిగ్రహమున నీకు మేలగుంగాక. అని దీవింపవలయును. మంత్రములు క్రూరములు సౌమ్యములని యిరుదెగలుగా నుండును. వాస్తవము నూహింపఁగా నన్నియు సౌమ్యములే. కారాము కరాకృతిని దాల్చిన దేవతలను క్రూరదేవత లందురు. క్రూరతము నక్రూరతము నుపాసకుని బు ననుసరించియుండును. ఆకారము భయంకరముగాని దాత్మసౌమ్య మేకదా. మహాకాళికా, చాముండాంబ, నృసింహమూర్తి యను నీమొదలగుదేవతలు క్రూరులా సౌములా. అన్న సమాధానము సౌమ్యులే యనవలయు. యుఃసమయమున రజస్తమోగుణముల నభినయింపవలయును. అది లోకోత్క

కారమునకుఁ గారణమగును. అంతియగాని దేవతాప్రకృతి సామ్యమే. ఐనను గురువు శిష్యునకు నరసింహామంత్రము నుప దేశించునపుడు ముందు మేలుగలుగుంగాక యని శిష్యు నాశీ ర దించి పిదప నుపదేశింపవలయు. దాన శిష్యు నిమనస్సున నీ మంత్రము బాధించునేమో యన్నసంశయము తీఱును. ఇది యాచారము. రామచంద్రునివంటి పరమపురుషుని కట్టిశంకలు గలుగునాయన్నఁ గలుగవుగాని లోకమున కొక్కసదాచార మును సప్రవృత్తిమూలమునఁ దెలుపఁగల యవతారపురు షుఁడుకాన నన్నియుఁ దదనురూపముగ నుండవలయును గదా. ఆరీతి నెఱింగినవాఁడు గావునఁ గౌశికుఁ డట్లే యుపదేశించెను. తొలుదొలుత శ్రీరామునకు దండచక్రము నుపదేశించెను. మూలముం బరికింపుఁడు.

"దండచక్రం మహద్దివ్యం తవ దాస్యామి రాఘవ. ౪
ధర్మచక్రం తతో వీర కాలచక్రం తథైవ చ."

దీనింబట్టి శ్రీరామచంద్రుఁడు తొలుత దుర్జనుల సంహారించి తన్మూలమున ధర్మమును స్థాపించునని యూహింపవలయును. ఈక్రమమే రామప్రవృత్తినిబట్టి మన మెఱుంగఁదగినది. శ్రీమ ద్రామాయణముకూడ నీవరుసనే తెలుపును. సకలాస్త్రముల నుపదేశించెదఁ బ్రతిగ్రహింపుమనియెను. రామమూర్తియుఁ దూర్పుమోముగా నిలువంబడియెను.

"స్థితస్తు ప్రాఙ్ముఖో భూత్వా శుచిర్మునివరస్తదా,
దదౌ రామాయ సుప్రీతో మంత్రగ్రామమనుత్తమమ్." ౨౧

పరిశుద్ధుఁడై యనఁగాఁ దొలుత నాయాయిమంత్ర దేవతల ధ్యానించి వారిని హృదయంగతులుగాఁ జేసికొని యాతేజస్సు

తనయం దారోపించుకొని యని దానిభావము. శిష్యోపదేశము సామాన్యము కాదు. గురువు తానుపాసించిన దేవతలం బ్రార్థించి నన్నుఁ గృతకృత్యు నిగావించినట్లే యీశిష్యునిఁ గూడఁ గృతార్థునిగావింపుమని ప్రార్థింపవలయును. ఇదియే మహోపకారము. అట్లుగాక శిష్యద్రవ్యలాభముకొఱకు నుపదేశించినచో నిరువురకు లాభమంతియే. ద్రవ్యముకొఱకుపదేశించువారు తుచ్ఛగురువు లనంబడుదురు. వారికి ఫలము నరకానుభవమే. సదాచారము ననుసరించి మహాత్ముని సుప్రీతుఁడై యుత్తమోత్తమమగు నామంత్రసముదాయమునెల్ల రామమూర్తికి నుపదేశించెను. అట్టిగురువును వెదకుకొని శిష్యుఁడు మంత్రములను బ్రతిగ్రహింపవలయును. అని మన మెఱుంగవలయు.

మంత్రములు సాక్షాత్కరించి యేమిసేయవలయునని శ్రీరామమూర్తిని గోరెనని యున్నది. ఈవిషయమును గొందఱు నమ్మక చప్పరింతురు.

"ఇమేస్మ పరమోదారాః కిం కరాస్తవ రాఘవ.." అని మూలము.

దీనిభావ మేమనఁగా. విశ్వామిత్రముని తమ్ముఁ బ్రార్థింపఁగా నామంత్రాధిదేవతలు శిష్యుఁడగు రామునియెదుట సాక్షాత్కరించి విశ్వామిత్రునిప్రార్థనానురూపముగా నిన్ననుగ్రహించితిమి. అని చెప్పెను. కాని కింకరముల మనుమాట యేటికనఁగా శ్రీరాముఁడు సామాన్య మానవుఁడు కాఁడు. భగవంతుఁడు. కావున దేవతలందఱు స్థూలదృష్టిం బరికించినఁ దత్కింకరులేకదా. శ్రీరాముఁ డెట్టివాఁడో దేవత లెఱుంగుదురుకదా. కావున మేము కింకరులము. ఏమిచేయవలయు నని కోరిరి. ఇతరులవిషయమున నిట్లేగ్రంథమునందును జెప్పఁబడియుండదు. మీ రెల్ల

నాతలంచినపుడు రండు. అని రామమూర్తి కోరెను. వారదృశులైరి. ఇందు సంశయింపఁదగిన విషయమే లేదు. కావున సద్గురువు సచ్ఛిష్యున కుపదేశింపవలసినపతి యీభాగము నుండి మనము గ్రహింపవలయును.

తరువాత శ్రీరామమూర్తి యుపసంహారమంత్రములం దెలుపఁ గౌశికుని వేఁడెను. అస్త్రమును బ్రయోగించుట దానితీవ్రశక్తి లోకమును బాధింపక యుండఁజేయుట యని భావము. దీనికే శాంతిప్రయోగమని పేరు. ఇది యెఱుంగఁదగినది. శిష్యుఁడు వేఁడకయున్నను గురు వుపదేశింపవలయును. లేకయున్న నాయస్త్ర మితరులనుగూడ బాధించును. ఆపాపము గురువునకే కలుగును ఇచ్చట రామమూర్తి యడుగఁగా నా కౌశికుఁ డవా నినెల్ల నుపదేశించుచు నాచారము ననుసరించి "భద్రం తే" అని యాశీర దించెను. దీనింబట్టి మన మాలోచింపఁగా గురువు శిష్యునియం దెట్టిసద్భావముకలవాఁడుగ నుండవలయునో యూహింపవచ్చును. అట్టిగురువు లిపుడు కానవత్తురా. తఱుచుగా నిపుడు "శిష్యవిత్తాపహారకులే" తిరుగుచున్నారు. కాని "శిష్యహృత్తాపహారకు" లగపడరు. ద్రవ్యము నేకరింపఁగోరి యేవేషమో వేయుదురు. వారిపాదము లాశ్రయించినఁగాని ధనవిముక్తుఁగాదని పామరు లాశ్రయింతురు. శిష్యహృదయమునఁ గలతాపము నడఁపఁజాలువారు లేరని కాదు. ఉన్నవారు. కాని వారు వీరివలె వేషధారులు కారు. కావున వారిని బెక్కం డ్రాశ్రయింపరు. అట్టి పరమకారుణికులందం దుండుటచేతనే బీజము నశింపకయున్నది. భక్తి నిర్మలముగా వ్యాపించిన నట్టివారు తమకుఁ దమరే వత్తురు.

"తతస్తు రామః కాకుత్స్థ శ్శాసనాద్బ్రహ్మవాదినః,
లక్ష్మణాయ చ తాన్ సర్వాన్ వరాస్త్రాన్ రఘునందనః,
సంహారాన్ సచ సంహృష్టశ్శీ మాంస్త్వ న్యవేదయత్."

అను నీభాగమున నొక్కవిషయము గ్రహింపఁదగియున్నది. రామమూర్తి బ్రహ్మమునియాజ్ఞానుసార మామంత్రములనెల్ల మహానందమున లక్ష్మణునకు నుపదేశించెను. ఏల? ముని తన యుపాసనమునఁ గలశక్తియంతయు నొడ్డి రామున కామంత్రముల స్వాధీనము చేసెను. ఆదేవత లారామమూర్తికిం బొడ సూపి మీయధీనమున నుందుమనిరి. కావున మునిప్రశిష్యు నింగోరి రామా! గురుపారంపర్యాభివృద్ధి గావింపవలయునన్న నియమము ననుసరించి సోదరునకుం దెల్పుమని యాజ్ఞాపించెను. పరమభక్తుఁడై చిన్ననాఁటంగోలెఁ దన్నెంతయుం గొలుచు సౌమిత్రి కామంత్రములను సోపసంహారముల యథావిధి నొసంగెను. దీనింబట్టి తానేర్చుకొన్న సద్విద్యను దగినశిష్యున కొసంగి పారంపర్యాభివృద్ధి గావింపవలయుననియు నయ్యదియే లోకము బాగుపడుటకు మార్గమనియు మనము నేర్చుకొనవలయును. అదియే గురువుకోరఁదగినది. అంతియగాని సర ము గురువునకు నివేదించి నెత్తినగుడ్డవైచుకొని పొమ్మనునది కాదు. ఔరా! పూర్వకాలపుటాచారము లెంతపావనతమములైనవి. ఇపు డట్టివి లేవనఁజాలముకాని తఱచుగా లేవందుము. గురుకులవాస మనునది నిఘంటుపదమైనది. ఆచారమున లేకున్న నుపన్యాసవేదికలపై మాత్రము తాండవించుచున్నది. భగవదనుగ్రహమున మరల నిర్మలప్రాచీనమార్గము నెల్లరు నాశ్ర

యింతురుగాక. ఇఁక శ్రీరామచంద్రుని యనంతరచరిత్రము నాలకింపుఁడు.

వామనమూర్తి చరిత్రము.

* పరమేశ్వరుఁ డగురామమూర్తి తానప్రమేయమహిమాంచితుఁ డయ్యును బామరులభంగి నవ నవవృత్తాంతము నెఱుంగఁగోరి తన్నడుగఁగా మహాతేజుఁడగు గాధేయుఁడద్దాని చరితమును జెప్పఁబూని మహాబాహూ! రామచంద్రా! శ్రీమహావిష్ణువు తాఁ దపంబొనరించి యామూలమున లోకమునఁ దపస్సును బ్రవర్తింపఁజేయఁబూని యోగాభ్యాసము నల్లే తెలుపఁ బూని పెక్కుసారు లావనమున వసించెను. ఇది వామనమూర్తియాశ్రమము. తపోనిధి యని విఖ్యాతినొందిన కశ్యపుఁడు తపస్సొనరించి సిద్ధుఁడయ్యెను. కావున నిది సార్థకనామధేయమున సిద్ధాశ్రమమనఁ బ్రసిద్ధిఁ గాంచెను. వామనమూర్తి యిందు లోకానుగ్రహార్థము తపస్సుచేయుచుండఁగా బలిచక్రవర్తి యింద్రాదుల నోడించి స్వర్గము నాక్రమించి రాజ్యము నేలుచుండెను. ఆబలిచక్రవర్తి విష్ణుదేవతాకమగు నొక్కయజ్ఞము నొనరించుచుండెను. దిగులొంది దేవత లగ్నిపురస్కృతులై యీయాశ్రమమునకు వచ్చి మహావిష్ణువుం దర్శించి బలివృత్తాంతము నెఱిఁగించి యిప్పుడు చేయుయజ్ఞము పూర్తినొందకమున్నే కార్యసిద్ధి కావలయును. ఆబలి యెవరు "దేహి" అని తన్ను యాచించిన నద్దానినంతయు నొసంగుచు. మా క్షేమమును గోరి మాయాయోగము నంగీకరించి వామన

---

* ఈభాగము బాలకాండమున నిరువదితొమ్మిదవసర్గమునుండి సంగృహీతము.

రూపము నవధరించి మాకుఁ గళ్యాణమును జేకూర్పుమా యని ప్రా ంచిరి.

అత్తరుణముననే కశ్యపమునివరుఁ డదితింగూడి తాఁజేయుచున్నతపస్సును బూర్తినొందించి ప్రత్యక్షమై విష్ణుమూర్తి వరమడుగు మనఁగా దేవతలకు నీయదితికి నాకును వరం బొసంగుము. రాక్షసుల నడఁగఁ ద్రొక్కఁగోరి యీయదితికిం బుత్త్రుఁడవై జన్మింపుము. ఇంద్రున కనుజాతుఁడవు కమ్ము. ఈపుణ్యప్రదేశము సిద్ధాశ్రమమను విఖ్యాతినొందఁ జేయుము. ఇందుండి సర్గమున నవతరింప లెమ్మని వరమడిగెను. ఆముని యందే యదృశ్యరూపమునఁ దపస్సొనరించు నామహాత్మునివాస మెఱుంగఁడు. ఆమహావిష్ణు వట్లే వరమిచ్చి సర్గమున నదితికిం దనయుఁడై జన్మించి వామనమూర్తి యై బలికడకుం బోయి మూఁడడుగులభూమి నడిగి ముల్లోకముల నాక్రమించి బలి నడంగం ద్రొక్కి యింద్రునకు రాజ్య మొసంగెను. రామచంద్రా! వామనమూర్తి సంసారతాపముల నివారించుకొఱకు నీయాశ్రమమునందు నివసించెను. నేను నద్దేవదేవునియందుఁ గలదృఢభక్తిం జేసి యీయాశ్రమముననే యున్నవాఁడను. యజ్ఞము నడంపఁగోరు నారాక్షసు లీయాశ్రమమునకే వత్తురు. పరమపురుషుఁడవగు నీ వాదనుజులం జంపఁదగినచో టిదియే సుమీ. మనమిపుడే యీయాశ్రమమునకుం బోవుదము. ఈ యాశ్రమము నాకెట్లుసీ యమో నీకు నట్లేకదా. అని పలుకుచు వారింగూడి యందుఁ బ్రవేశించెను. హిమావరణము తొలంగఁగాఁ బునర్వసు వనునక్షత్రమునందు చంద్రునివలె నాముని యప్పు డొప్పెను.

అందుఁగల మౌనులెల్లరు వచ్చి కౌశికునకు నుచిత మర్యాద లొనరించి యారాజకుమారుల కాతిథేయసత్కృతుల నొనరించిరి. అంత నాసోదరు లిరువు రొక్కముహూర్త కాలము మార్గశ్రమ మపనయింప విశ్రమించిరి. వెంటనే లేచి యంజలులంబట్టి వా రోమునివరా! నేఁడే యజ్ఞదీక్షఁ బూనుము. నీయజ్ఞము సిద్ధిఁ బొందఁ నీయాశ్రమము పూర్వ నామము నిపుడు మరల సార్థకముచేసికొనుఁగాక. వారిట్లు తన్నుఁ బురికొలుపుచు నాదుష్టులం బొరిగొనుమన్న నీవాక్యము సత్యమగుంగాక యని పలుక నాముని విజితేంద్రియుఁడు గావున నప్పుడే దీక్షఁబూనెను. ఆసోదరు లిరువురు నారాత్రి మిగుల జాగరూకులై యుండిరి. తెల్లవాఱుఁగా లేచి ప్రాతఃసంధ నుపాసించి సూర్యున కర్ఘ్యం మొసంగి పరిశుద్ధులై గాయత్రిని జపించి యగ్నికార్య మొందిర్చి కృతకృత్యుఁడై యుండు నమ్మునికి నమస్కరించిరి.

మహానుభావులారా! విశ్వామిత్రముని మహాభక్తుఁడు గావున శ్రీరాముఁడు భగవంతుఁడనియు మాయాయోగముఁ బూని మనుష్యమాత్రుఁడుగ నున్నవాఁడనియుఁ దేటపఱిచెను. అట్టిదే యీభాగము. కావున నిందుఁగలవిశేషముల మన మెఱుంగవలయును. వామనమూర్తిచరిత్రమును దెలుపుట యేల? అంతతో నూరకయుండక

"తదాశ్రమపదం తాత తవాప్యేతద్యథా మమ." ౨౮

అని పలికెను. ఆనాఁడు వామనమూర్తివిగా నుండి లోకులకు మార్గము చూప నిందే తపస్సొనరించితివి. కావున నాది యని యెట్లు నే నూహించుచున్నానో యట్లే నీదియు నగు నని తెలి

పెను. అనఁగా వామనావతారమున దేవకార్యమును సాధించితివి. ఇపు డీరూపమున మరల దేవకార్యమును సాధింపుమా యని పురికొలిపెనని మన మూహింపక తప్పదుకదా. భగవంతుఁడే రామమూర్తి యని చాటె నని విశ్వామిత్రుని యీమాటలు తెలుపుచున్నవి. అదితియుఁ గశ్యపుఁడును దపస్సానరించిన విధము తెలుపుటయుఁగూడ నాతల్లిదండ్రులే యిపుడు కౌసల్యా దశరథులుగా నీకొఱకే ధర జన్మించిరనియు స్మృతికిం దెచ్చుటకే యని మన మూహించినఁ దప్పులేదు. ఆవామనావతారమున భక్తుఁడగుటను ధర్మకార్యతత్పరుఁడగుటను బలి నాశ్రయించితివి. ఇపు డీయవతారమునఁ గోదండమూని చేయవలసినకార్యము లున్నవి. వానిం దీర్చి దేవతాకార్యమును నిరహించి యీలోకమున సత్యధర్మముల స్థాపింపుమా యనియు, గాధేయుఁడు ప్రార్థించెననియు మన మెఱుంగవలయు. అట్లు తెలిసికొనిన ఁగాని రామభద్రుఁడు మానవుఁడు కాఁడన్న భావము సంపూర్ణముగాఁ దొలఁగి పరమేశ్వరుఁ డన్నభావము గట్టిగా నెలకొనదు. ఆభావము మనస్సున స్థిరవసతిం గాంచినఁ గాని మన మనన్యభావమున ధ్యానింపము. అనన్యభావమున ధ్యానించినఁగాని భగవత్కరుణకుం బాత్రులము కాఁజాలము. కావున నీఘట్టమునఁ దేటగా రామచంద్రుఁడు భగవంతుఁడే యని తెలిపిన మునివాక్కులను వేదవాక్కులుగా మన మూహించి యారీతిం గృత్య మొనరింపవలయును.

"అద్యైవ దీక్షాం ప్రవిశ భద్రం తే మునిపుంగవ,
సిద్ధాశ్రమోఽయం సిద్ధస్స్యాత్సత్యమస్తు వచస్తవ." ౨౯

అన్నభాగమును బరిశీలింతము. మునీంద్రా! ఇపుడే యజ్ఞదీక్ష

కారంభింపుము. నీకు మేలయెడు. ఈయది సిద్ధాశ్రమము. ఆపేరు సాకమగుంగాక. అనఁగా నీయజ్ఞదీక్ష నిరిఘ్నముగా సాగుఁగాక. నీమాట సత మగుఁగాక. అనునది శ్రీరామచంద్ర వాక ముకదా. విశ్వామిత్రుఁడు పూనున దొకయజ్ఞదీక్ష.

"దశరాత్రం హి యజ్ఞస్య రామం రాజీవలోచనమ్."

అని మున్నే దశరథునితో విశ్వామిత్రుఁడు చెప్పియుండెను. ఇంచుమించుగాఁ బదిదినము లాయజ్ఞము సాగవలయునని తేలెడిని. దానికిం దగినసంభారములు కావలయును. ఇపుడే దీక్ష కారంభింపుమని రాముఁ డనఁగానే ముని దీక్ష కారంభించెను. ముహూర్తమువలదా అన్నసంశయము కలుగును. ఈ సంశయమును నివారింపఁబూనఁగా నాకాలపుయజ్ఞము లెట్టి వని మనకుఁ దోఁచును.

ఆకాలమునఁ జేయుయజ్ఞములకు ముహూర్త మక్కఱ లేదు. అవి కేవలజపయజ్ఞములు. ఋత్విక్కులకు దక్షిణల నీయ నక్కఱలేదు. ధనముతోఁ బనిలేదు. రాజులను యాచించి వస్తువులను గూర్ప నక్కఱలేదు. మహర్షులు వలసినపుడు సాయ పడ సి ముగా నుందురు. ఫలమూలములను దేర శిష్యులు సిద్ధముగా నుందురు. ప్రతిఫలముల నాసింపనివా రెందఱో యట్టి సత్కర్మములకుఁ బిలిచినఁ జాలును. తోడ్పడుటకు సిద్ధులుగా నుందురు. అట్టియజ్ఞము లేవి? ఫలాభిసంధిరహితములగు జపయజ్ఞములే. జపయజ్ఞములకు నితరులసాయ మేల? అని యడుగ వచ్చును. చిరకాలము జపముచేయుదురు. తరువాత నియత సంఖ్య హోమముచేయవలయును. ఆహోమమునకు ద్రవ్యములు పెక్కులుండును. కొన్నిహోమములకుఁ గమలములు.

మల్లికాదిపుష్పములు. ఇప్పపూవులు లోనగునవి దేవతాభేదము ననుసరించి మార్పునొందును. కాంక్ష ననుసరించియు మారును. క్రూరకర్మమునందుఁ గొన్నిసమిధలుకూడఁ గలవు. అః హోమ కాలములయందు నితరులసహాయ మావశ్యకమై యుండును.

జపముచేయకయే హోమము చేయుపద్ధతియుఁ గలదు. జపహోమములు మాని పూజచేయుపద్ధతియుఁ గలదు. జప హోమపూజలు మాని న్యాసము చేయుమార్గము గలదు. న్యాస మనఁగాఁ దనయుపాస్యదేవతామంత్రబీజాక్షరముల స్వాఙ్గా యవయవమునందు విన్యసించుట. అనఁగా సర్వాంగముల యందు దేవతామంత్రమును భావించుటవలన నాయాయింద్రి యములు పవిత్రములగునని విధి. ఈనాలుగు సమానఫలముల నీయఁజాలును. దేవతకుఁ దనకు నొకసూత్ర మున్నయట్లు భావింపవలయు. భక్తుని సంకల్పబలమున సీతనియాశయము దేవత యెఱుంగుననియే దీనిభావము. ఇవియే జపయజ్ఞము లనంబడును. అహింసాప్రధానములుగానఁ బరమపావనము లయ్యెను. కాఁబట్టియేకదా భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడు "యజ్ఞా నాంజపయజ్ఞోఽస్మి"యని యనునకు సాభిప్రాయమును దేట పఱచెను. తక్కినయజ్ఞములు భగవత్ప్రియములు కావనికాదు. విశేషించి జపయజ్ఞము భగవత్ప్రియమునిసారము ఇతరప్రాణికి దేనివలన నపాయములేదో యాకార్యము ఉత్తమముకదా.

విశ్వామిత్రుఁడు చేయుయజ్ఞము జపయజ్ఞమే యని యెట్లు చెప్పనగును? అన్న నిదియే యని నిర్ణయింప నలను పడదు. ఇష్టియజ్ఞము లనేకము లుండవచ్చును. ధన మక్కఱ లేని యహింసాప్రధానయజ్ఞమనిమాత్రము చెప్పవచ్చునని,

నాకుం దోఁచెడు. సందర్భమునుబట్టి యట్లు తోఁచును. జప యజ్ఞము కానివానికి ముహూర్తముకావలెను. ఆముహూర్త మానాఁడే యున్నదేమో యని ప్రశ్నించిన బదులుచెప్పుట కష్టమే. వేళకూడ నిర్ణయింపవలసియుండును. ఏదియెట్టులు న్నను నిది సత్క్రతువర మని మాత్రము చెప్పవలయును. ప్రాయశః పూర్వ కాలమున నిట్టియజ్ఞములే సాగుచుండునట్లు పురాణములే మనకుఁ దెల్పుచున్నవి.

దుష్టనిగ్రహము.

* రామలక్ష్మణులు దేశకాలముల నెఱింగినవారు. మాటలాడు నేర్పుగలవారు, పగవారినడంచు నూహలుగల వారు. కావున మునిపుంగవుని సత్కర్మము నడంచుదుష్టులం బోడవడంపఁగోరి గాధినందనుం గాంచి మునీంద్రా! యజ్ఞ మును రక్షింపఁబూనిన మే మారక్కసుల నివారింపఁ దగు సమయ మెప్పుడు? దాని నెఱుంగఁగోరెదము ఆసమయమున జాగరూకులమై యుండఁదగునుగాదే. అని యెప్పుడెపుడు యు ముగలుగునా యని యువిళ్లూరుచున్న యావీరకుమా రులం గాంచి యందున్నమును లి ట్లనిరి. శూరాగ్రేసరులారా! ఈదినముమొదలాఱురాత్రులు మీరు కాపాడుచు నుండ వలయును. ఈమౌనియు దీక్షఁబూని యున్నవాఁడు. మౌన ముద్రాధారియై యుండును. కావున మీకు బదులిడవలను పడదు. వారియాశయమునే మీకుఁ దెలిపితిమి.

అని యమ్మునులు పలుకఁగా విని యాకుమారు లిరువురు జాగరూకులై యహోరాత్రపట్కము తపోవనమును గాపా

*ఈభాగము బాలకాండము ముప్పదియవసర్గమునుండి సంగృహీతము.

డుచు ధనుర్ధారులై సన్నద్ధులై మహర్షిని గనుఁగొనుచు నుం
డిరి. రాత్రిపంచకము చక్కఁగాఁ గడచెను. ఆఱవదినము
వచ్చెను. రామమూర్తిసోదరా! నేఁడు మఱింత హెచ్చరికమై
నుండవలయుఁజుమీ. అని పురికొలుపుచు యుద్ధార్థై యుం
డఁగా సర సంభారసంభృతమగు నాయజ్ఞవేది చక్కఁగా మండు
చుండెను. ఋత్విక్కులు యథావిధిగా సాగించుచుండిరి.
అత్తఱి నాకాశమున భయంకరముగా నొకధ్వని వినఁబడెను.
మారీచుఁడు సుబాహువు ననునిరువురు రాక్షసులు భటులం
గూడి మాయపన్ని యంబరమునెల్ల నావరించి వృష్టికాలమునఁ
బరుగిడుమేఘపంక్తివలెఁ బాఱుతెంచిరి. యజ్ఞవేదికపై రక్తధా
రలను గురియించిరి. పూవులచే నలంకృతమగు నావేది రక్త
సిక్తముకాఁగాఁ గాంచి రామమూర్తి కోపాతిరేకమునఁ దన
పయికి నురవడించు రక్కసులంగని సోదరునితో లక్ష్మణా!
ఘోరగాలిమబ్బుగములఁ దూలించునట్లుమానవమాంసభక్షణా
సక్తులగు నీరక్కసుల నిదె నామాయాస్త్రము దూలఁగొట్టును
చూడుమని పలికి యంతకంత కెక్కుడగుకోపమున దివ తేజ
స్సంవాప్తంబగు నామానవాస్త్రమును మారీచుపక్షము
గాడునట్లు ప్రయోగించెను. ఆయస్త్రము సోఁకుటయు నూఱు
యోజనములదూరమునకుఁజిమ్మంబడి సముద్రోదకములయందుఁ
బడియెఁగాని మారీచుఁడు చావఁడయెను. అదిచూచి రాముఁడు
లక్ష్మణా! మిగిలియున్న యీదురాత్ములం జెండాడెదను. చూడు
మని మహత్తరమగు నాగ్నేయాస్త్రమును సమంత్రకముగా
నియతిం బ్రయోగించుటయు సుబాహు వప్పుడే నేలపైఁగూలి
యసువులం బాసెను. తక్కంగల కఱకురక్కసులనెల్లర వాయ

వా స్త్రమును జెండి మునులకెల్ల మహామోదము నొదవించె ను. పూర్వ మసురులజయించిన యింద్రుని బూజించినట్లే మును లాదుష్టరాక్షసులఁ జక్కాడిన శ్రీరామమూర్తిని బూజించిరి. యజ్ఞముపూర్తియగుటయు విశ్వామిత్రుఁడు నిరుపద్రవముగా నలరారు నాయాశ్రమముం గాంచి రామభద్రుని దిలకించి మహాత్మా! నీబాహుపులసాయముసఁ గృతార్థుఁడనైతిని. పితృ వాక్యమును బాలించితివి. నాయజ్ఞమును నిర్విఘ్నముగాఁ బూర్ణముగావించి సిద్ధునిగా నొనరించి యీయాశ్రమమును సిద్ధాశ్రమమే యనఁజేసితివి. నీకీర్తి వృద్ధియయ్యెను. అని యాదరముసఁ బలికెను.

మహాశయులారా! ఈభాగము ముఖ్యమే. విమర్శ నార్హమే అగుంగాదే. మునివరుఁడు యజ్ఞదీక్షం బూనెను. దీక్షయనఁగా నిట మౌనముద్రాధారణమే యని యము.

"అద్య ప్రభృతి షడ్రాత్రం రక్షతం రాఘవౌ యువాం,
దీక్షాం గతోహ్యేష మునిర్మౌనత్వం చ గమిష్యతి." ౪

రాముఁడు రక్కసుల రాక నడుగఁ దక్కినమునులు బదులు చెప్పిరి. ఇంతకుముందే జపయజ్ఞమే కావలయునని వ్రాసి యుంటిని. భగవంతునిహృదయపీఠమున నెలకొల్పి గాధేయుఁడు నిశ్చలమనస్కుడై యుండెను. తక్కినజన్నములం దీమౌనము పనికిరాదు. అయిదుదినము లట్లే సాగెను. ఆఱవదినము హోమ కాలము. పశువిశసనమాయజ్ఞమున కక్కఱలేదు. కావుననే పూవులు చల్లఁబడి యాయజ్ఞవేది యలంకృతమై యుండెను. హవిర్భాగములు గైకొన దేవతలు వచ్చినజాడఁ గానరాదు. యజ్ఞ మనఁగా

"ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨
యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
తే త్వఘం భుంజతే పాపా యే పచంత్యాత్మకారణాత్." ౧౩

గీతా. 3 అధ్యా.

అను గీతాశాస్త్రము నైవిషయమును దృఢపఱచుచున్నది. దేవతలయాగమనము వారికోలాహలము నిందుఁ గానరాదు. కావుననే జపయజ్ఞమని మన మూహించుట ప్రమాదకారము కాదు. పరమపవిత్రమగు జపయజ్ఞమేయని నిశ్చయింపుఁడు. జపయజ్ఞము భగవత్ప్రీతికిం బాత్రము. అది పరమేశ్వరునకు నిష్టమైనది. హింసాశబ్దోచ్చారణమునకైన నందుఁ దావులేదు. అందు ధ్యానింపఁబడునది తేజోమయరూపము. నిరవయవము. అది కేవలము ధ్యానగమ్యము. ఆతేజోరూపమునే కొందఱవయవిగాభావింతురు. షట్చక్రములే యామూర్తికి స్థానములు. ఒక్కొక్కచక్రమునం దొక్కొక్కరీతి నారూపము నారాధింపవలయును. అది సగుణము నిర్గుణముగూడ నగును. ఉపాసకునియోగ్యతంబట్టి యది యుండును. అంతియగాని సగుణమే యనికాని నిర్గుణమే యనికాని పలుక నవకాశము లేదు. "సగుణం నిర్గుణం చ" అని యుపనిషత్తులే తెలుపుచున్నపుడు మనమా యదికా దిదియని సిద్ధాంతము చేయువారము. ఈ విషయమును శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు సౌందరలహరియందు.

"మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి,

మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కుళపథం
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసి."

అని తెలిపిరి. మూలాధారస్వాధిష్ఠానమణిపూరకానాహతవిశుద్ధాజ్ఞాత్మకములు షట్చక్రములు. ఇవి పృథివ్యగ్నిజలవాయువ్యోమమనస్తత్త్వాత్మకములు. ఈతత్త్వము లాచక్రముల యందుఁ దన్మాత్రలధర్మమున నుండును తన్మాత్రలనఁగా గంధరూపరసస్పర్శశబ్దాత్మికములు. ఉపాసకుఁడు తనశక్తి ననుసరించి వరుసగా నాయాయిచక్రమునందుఁ దదధిష్ఠానదేవత నుపాసించి వరుసగా నూస్థితికి రావలయును. ప్రకృత మనుసరింతును.

విశ్వామిత్రుఁడు చిరకాలతపస్వంసి మహానిర్మలజ్ఞానసంపన్నుఁడు. కావున ఫలాభిసంధిగలవాఁడు కాఁడు. నిష్కామకర్మముల నాచరించు మహాయోగి. మౌనవ్రతమూనుటయు నొకతపస్సని పె లందురు. మౌనమునఁ గొన్ని బాహ్యాకారములు తగ్గును. అపుడు ధ్యానమునకు మంచిసమయము దొరకును. అంతమాత్రము చాలదు. యోగమున మనస్సును గుదియింపవలయును. అట్టి యభ్యాసములు కౌశికమునికెన్నియో కలవు. కావున నాలుదినములు మౌనముద్రను బూనెను. దృఢవ్రతము కాన నది మార్పరానిది. ఇట్టియజ్ఞమేదియై యుండును?

"దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే,
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతే. ౨౫
శ్రోత్రాదీనింద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి,
శబ్దాదీన్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి. ౨౬

సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే,
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే. ౨౭
ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే,
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయస్సంశితవ్రతాః. ౨౮
అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే,
ప్రాణాపానగతీ రుధ్వా ప్రాణాయామపరాయణాః. ౨౯
అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి,
సర్వేప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః. 3౦
యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనం,
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ. 3౧
ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే,
కర్మజాన్ విద్ధి తాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే. 3౨
శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప,
సర్వం కర్మాఖిలం పా జ్ఞానే పరిసమాప్యతే." 33 గీత. ౪ అధ్యా.

అని యజ్ఞోపనా సము శ్రీకృష్ణభగవంతుఁడు చేసినదానిని బరికించిన నుత్తమయజ్ఞ మేదియో తెలియఁగలదు. ద్రవ్యములు నేకరించి వానితో సాధించుయజ్ఞములకంటె జ్ఞానయజ్ఞముత్తమమనియే భగవంతుని యాశయమని మన మూహింపవలయును. ఊహించుట యనఁగా నిశ్చయించుట యనియే భావము. మహాజ్ఞాని యగుకౌశికుఁడు మౌనముగా చేయునది జ్ఞానయజ్ఞమగుట నయ ది జపరూపమనియే మన మూహింపవచ్చును. "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" అని భగవంతుఁడే తెలిపెనుగదా. అట్టి మహాపావన యజ్ఞమునకు ఫలము భగవంతుఁడు ప్రీతుఁడగుటయే. కాఁబట్టి యజ్ఞపురుషుని శ్రీరామునిం

బిలుచుకొనివచ్చి యామహాత్ముని దివ్య మంగళవిగ్రహమును దదేకదృష్టిం గాంచుచు దానినే మనఃపీఠమున నిలుపుకొనుచుఁ బరమానందము ననుభవించుచుఁ దదేకధ్యానమున నుండెను.

ముని తనను ధ్యానించుచుండఁగా శ్రీరామమూర్తి నరరూపమున నుండుట నేనేమి చేయవలయునని యడిగెను. వలయనఁగా

"యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః,
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే.
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్,
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్." ౭ గీత. ౧౨ అధ్యా.

అని తాను జేసిన ప్రతిన నెఱవేర్చుట విధికదా.

"అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం." ౨౨ గీ.౯.అ.

అన్నశపథమును సార్థకముచేయక తప్పదు గదా.

"అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ,
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే." ౨౪ గీ. ౯ అ.

ఆయజ్ఞ మహింసారూపమగు జపయజ్ఞము. యజ్ఞపురుషుఁడు ప్రభువునగు తానూరకుండుట ప్రతిజ్ఞాభంగముకాదా. కావున నాపనియేమని కేవల మానవునిరీతిఁ బ్రశ్నించెను. ఇన్నింటినిం బట్టి పరిశీలించిన నాగాధినందనుఁడొనరించుయజ్ఞము భగవత్ప్రీతికిఁ బాత్రతమమగు జపయజ్ఞమేయని మనమూహించి మాయామానుషవిగ్రహుం డగు నాపరమకారుణికోత్తముని

శ్రీరామచంద్రుని సరదా థా నింపవలయును. కౌశికు వలె మనము భక్తులము కావలయును. విశ్వామిత్రు నిరీక్షి నుపకారపరాయణులము కావలయును. అప్పుడే యాపరమే శ్వరుఁడు మనలం గాపాడఁ గంకణము కట్టుకొనును. హింసా ప్రధానకర్మముల మానినంగాని యాపరాత్పరునికరుణకుం బాత్రులము కాఁజాలమనుట నిక్కము. ఇప్పట్టునుండి గ్రహింపఁదగినవిషయ మిదియే. దీనివంటిదే యింక నొక్కటి కలదు.

"పశ్య లక్ష్మణ దుర్వృత్తాన్ రాక్షసాన్ పిశితాశనాన్,
మానవాస్త్రసమాధూతా ననిలేన యథా ఘనాన్. ౧౫
మానవం పరమోదారమస్త్రం పరమభాస్వరమ్,
చిక్షేప పరమక్రుద్ధో మారీచోరసి రాఘవః." ౧

అని మూలమునఁ గలదు.

"ఇమానపి వధిష్యామి నిర్ఘృణాన్ దుష్టచారిణః,
రాక్షసాన్ పాపకర్మస్థాన్ యజ్ఞఘ్నాన్ రుధిరాశనాన్. ౧౯
సంగృహ్యాస్త్రం తతో రామో దివ్యమాగ్నేయమద్భుతమ్,
సుబాహూరసి చిక్షేప స విద్ధః ప్రాపతద్భువి." ౨

అనియు మూలముఁ గన్పట్టెడిని.

శ్రీరామునిదృష్టి కప్పటిరక్కసులెల్లరు సమానులు కోప మందఱియందును సమానమే. మానవాస్త్రమున మేఘములను గాలి యెగురఁగొట్టినయట్లు వీరిని నేనెగురఁగొట్టెదను అని మహాత్తరకోపమున మారీచునియురమున మానవాస్త్రమును బ్రయోగించెను. అది మారీచుని రామమూర్తి యభిప్రాయము ననుసరించియే సాగరమునఁ బాఱవైచెను. మరల రామమూర్తి లక్ష్మణా యని పిలిచి చూడుము. ఈదానవు

వధించెదనని యాగ్నేయాస్త్రము సుబాహునిపైఁ బ్రయోగింప వాఁడు పడి మృతినొందెను. ఈభాగమునుబట్టి రామచంద్రుని సర్వజ్ఞత ము తేటపడును. ఎట్లు? మారీచుఁడు శ్రీరామునకుఁ గృతపరిచయుఁడు కాఁడు. సుబాహువు విరోధియుఁగాఁడు. ఇరువురు సమానులే. ధర్మధ్వంసకులన్న భావమే రామమూర్తికి వారియందుండవలయును. విశేషించి తాటకాపుత్త్రుఁడు మారీచుఁడని మునివలన వినియున్నవాఁడు. కాని వీఁడు మారీచుఁడనియు వీఁడు సుబాహువనియు సామాన దృష్టిం బరికించిన రామభద్రునకుఁ దెలియదనవలయును. అయ్యో ! వీనితల్లిం జంపితిని, తల్లి లేనిపిల్లవాఁడను విశ్వాసమును మాచునిపైఁ జూపెనని యూహింతమన్నను వాఁడు క్రూరుఁడు. ఆకసమున నున్నవాఁడు. రక్తమాంసాదులఁ గురియించుచున్నవాఁడు. గుంపుగా రక్కసులున్నవారుగాని మారీచుఁ డొక్కఁడే యొకప్రక్కన నిలువంబడి యయ్యా నేనే తాటకకుమారుఁడను. తల్లిలేని పిల్లవాఁడనని పలుకలేదు రాముఁ డాగ్రహించి గాలి మబ్బులఁ దూలఁగొట్టినయట్లు వీనిఁ దూలించెదను. చూడుమని సోదరునితోఁ జెప్పెను. దీనిసార మేమనఁగా సౌమిత్రీ! ఈరాక్షసుఁడు మనభావికార్యమునకుఁ దోడ్పడు వాఁడుసుమీ. వీని నిపుడు చంపరాదు. వీనిదూలఁగొట్టెద. సమయమున వధించెద. ఎవ్వ ని నెపుడుచంపవలయునో వానినప్పుడే వధింపలయునని రామమూర్తి పలికెను. సుబాహువుతో ముందు పనిలేదు. కావున నాతనింజంపెను. దీనిచే శ్రీరామునకు నెవరెవరితో నేయేకార్యము కావలసియున్నదో, ఏయేకార్యము తానెట్లు చేయవలయునో యెఱుంగుననియు, మానవాకృతిని

సార్థకముచేయఁ బ్రవర్తించుననియు మన మెఱుంగవలయును. దీనింబట్టి మనము చక్కఁగా శ్రీరాముఁడు సత్ప్రవృత్తిరూపమున మానవులకు సద్ధర్మములఁ దెలుపఁబూనెనుగాని తనస్థితి నెఱుంగనివాఁడు కాఁడనియు, సర్వజ్ఞుఁడే యనియు నిశ్చయించి యారాధింపవలయును.

"జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున." గ. గీ. ౪. అ.

అన్న భగవద్వాక్యము స్మరించుచు నాపరాత్పరుని నిష్ఠమై ధ్యానింపవలయును. ఇఁకఁ దరువాతికథకు మరలుదము.

కౌశికుఁడు రామలక్ష్మణులతో మిథిలకుఁ బయనమగుట.

* ఆరామలక్ష్మణు లిరువురు కౌశికునికారము మును నిరహించి తెల్లవాఱఁగాఁ దత్కాలకృత్యముల నిరవర్తించి మునుల కడకుంబోయి యగ్నిసమాన తేజమునఁ బ్రకాశించు నాగాధేయునకు మ్రొక్కి మునీంద్రా! తమయానతిం దీర్చితిమి. ఇఁకఁ జేయఁదగున దేది యని ప్రశ్నించిరి. మధురభాషణంబుల నట్లడుగఁగా నమ్మునియానతింగొని మును లెల్ల శ్రీరామమూర్తిని దిలకించి రామచంద్రా! మిథిలాధిపతి జనకుఁడు పరమధర్మయుతమగు నొకయాగ మొనరింపఁబోవుచున్నాఁడు. అందులకు మేమందఱము పోవఁదలంచితిమి. మీరును మాతోడ వచ్చి యచ్చెరువుగలిగించుచుఁ బ్రఖ్యాతమైయున్న యొకధనుస్సును జూడవలయును. మహాసారవంతమయి భయముగలిగించునది యయి మహాతేజోవంతమునగు నావిల్లును బూరము యాగ

* ఈభాగము బాలకాండమున ముప్పదియొకఁడవ సర్గమును గ్రహింపఁబడినది.

కాలమున సహస్సునందు దేవత లొసంగిరి. దేవగంధరా దులు కూడ దాని నెక్కు-పెట్టఁజాలరు. మానవులమాట యిటఁ జెప్ప నేటికి? ఎందఱో రాజకుమారులు త నుస్సారము నెఱుంగఁ దలంచి తుదకు దాని నెక్కు-పెట్టఁజాలక మరలిపోయిరి. నీవు వచ్చినయెడల మహాత్ముఁడగు నాజనక రాజు నామహాధనుస్సును, యాగమును జూడఁగలవు. య్జ్ఞమునకు వచ్చి ప్రీతులైన దేవతలను దద జ్ఞమునకు ఫలముగా నా మేటిచాపము నొసంగు నట్లు జనకుఁడు ప్రా ంచెను. దాని నాదరించి వా రాధనుర రము నొసంగిరి. ధనురుత్సవములయందుఁ బ్రధానముగా దాని నర్చించు చుండును. పరిమళధూపాదు లొసంగిదానిం బూజించు చుండును.

అనిపలికినంత నాకౌశికుఁడు మహర్షులంగూడి రామ లక్ష్మణు లమ్మాటల కీయకొని వెంట రాఁగాఁ బయనము సాగిం చుచు నందుఁగల వనదేవతలం గాంచి యోవనదేవతలారా! మీ కెల్ల భద్రముగుంగాక. నేను సిద్ధినొందితిని. కావున నీసిద్ధా శ్రమమునుండి పయనమై గంగానదికి ను ్తరభాగమునఁగల హిమవంతమునకుఁ బోయెదను. అని వీడుకొని పరమపావన మగు నాసిద్ధాశ్రమమునకుఁ బ్రదక్షిణమొనర్చి యు రదిక్కు- నకుఁ బయనము సాగించెను. మునివరునివెంట బ్రహ్మవాదులు మునులు తమతమ యగ్నిహోత్రాదులంగొని వాని బండ్ల నెక్కించుకొనిపోయిరి. అందలిమృగములు పక్షులుకూడ నమ్ముని వెంట నంటిపోవఁదొడంగఁగా వానినెల్ల బు గించి మరలిం చెను. ఆదినము శోణనదివడకుఁ బోయిరి. సూరా స్తమయ మయమగుటయు నమ్మును లందుండి స్నానముచేసి యగ్ని

కృత్యములం దీర్చుకొని విశ్వామిత్రుని చుట్టును గూరుచుండిరి. సోదరు లిరువురు వారికి నమస్కరించి కౌశికుని గాంచి సంతోషముప్పొంగ మహానుభావా! ఈశోణనది యిరుదరుల వనపంక్తులం గనుపట్టు నీదేశ మెవ్వారిది? విన గోరుచుము. మీకు భద్రములగుంగాక, అని యడిగిరి. మహాతేజుఁడు రామచంద్రుని గాంచి దానివృత్తాంత మెఱిఁగింపఁబూని యిట్లు పలికెను.

మహాత్ములారా! ఈభాగమునఁ గొలఁదివిషయములు విమర్శించి గ్రహింపఁదగిన నీతులు కలవు. వాని నెఱుంగఁదగును. కృతకృత్యుఁడగు మునికడఁ జేరి రామలక్ష్మణులు తమ యానతి నెఱవేర్చితిమి. ఇఁకఁ జేయఁదగునదేది? అని విన్నవించిరి. విశ్వామిత్రునిం గూడియున్నవారెల్ల నేకవాక్యముగా మిథిలాపురమునకుం బోవ నిచ్చయించితిమనియు నందు శివచాపముగలదనియు మహాధర్మస్వరూపమగు యాగముసాక్షాటయుఁ దెలిపి యాధనుస్సు నెక్కుపెట్టఁజాలక రాజనందనులరిగిరనియుఁ దెల్పిరి. మీరును దానిం జూడఁదగుననియుఁ దెలిపిరి. రాఘవు లిరువురు నందులకు సమ్మతించిరి. ధనురుత్సవములయం దాశివధనుస్సు పూజింపఁబడుచుండును. ఆమాట విన్నతోడనే రామమూర్తి యందులకుఁ జన నంగీకరించెను. ఏల? "అనాహూతోఽధ్వరం గచ్ఛేత్" అన్నసూక్తి ననుసరించి యజ్ఞదర్శనమునకుఁ బోవనిశ్చయించెనని భావము. మునులు కూడ రాజకుమారులమర్యాద నెఱింగినవారు కానఁ బరాక్రమప్రదర్శనసమయ మగుటయు నెఱుంగుదురు కావునను, పిలువకపోయినను యాగమును జూడఁబోవుట ప్రధానమగు సూక్తి ప్రసిద్ధమగుటను రమ్మని పిలువఁబూనిరి.

ధనురా[illegible] విన్నయంతనే రామునకుఁ బూర జ్ఞానము కలిగెను. ఆచాపము తనవిఖ్యా తిని జాట నం దున్నది. దాని మూలమునఁగాని పరశురామసందర్శనము కాదు. అది సమ కూడినఁగాని సీయ తేజస్సు మరలఁ దనలోఁ బ్రవేశింపదు. అది ప్రవేశింపక పరశురామునియందుండి లాభములేదు. కాన దానిని గ్రహింపక యూరకుండ రాదు. పరశురాముని జయించి నట్లు వెల్లడియైనఁగాని దేవతలకు మునులకు సామాన్య మానవులకును దనయందు విశేషించి విశ్వాసము పుట్టదు. ఇన్ని కార్యముల కనుకూలమగుటం జేసి యమ్మునులంగూడి పోవ నిష్టపడెను. ఆధనుస్సు తనకొఱకే కాచియున్నదనియు రాముఁ డెఱుంగును. అది మున్ను తనకును శంకరునకునైన చమత్కార సంగరమునందు భావికార్యమునకు నొచ్చిన శంకరచాపము. ఆయుధము భావికార్యమునకే కాకయున్నచో నాధనుస్సు సుంత నొచ్చినంతనే యుద్ధము మానునా. ధనుస్సు శిథిలము కాఁగా నొండుచాపమెత్తికొని శూరులు సంగరముచేయుట పురాణాదులయందు గనఁబడుటలేదా. కావున శంకరునకుఁ దనకును సంగరముసాగుటయు విడంబనామే కాని సత్యము కాదు. కొందఱు సత్యముగా శంకరునకు విష్ణుమూర్తికి వైరమే కలిగినదనియు, సంగరముసాగినదనియు శంకరుఁ డోడెననియు నందురు. ఆయుధము విడంబనాము కాక వాస్తవమగు పగ చేతనే సాగియుండునేని శంకరుఁ డోడిన నోడనిండు. విష్ణువు మాత్రము భగవంతుఁడు కాఁడని వెల్లడియగును. "ఆవయో రంతరం నాస్తి" అని హరివంశమున విష్ణువాక్యము కలదు. తానే యైన శంకరునితో మరలఁ దా సంగరముచేయుట యసంగతము

కాదా. సంగరమే సత్యమైన విష్ణుసర్వోత్తమత మెగిరిపోవును. ఆసంగరము విడంబనామైన శంకరుఁడోడెనన్న వాదము దురా దమే యగును. ఇట్టివాదములయందుఁ బ్రీతి నవాంతర స్వీకృతవిప్రత ముగల మధ్వవైష్ణవులకే యని మన మూహింప వలయును. అట్టులగుటంజేసి శివకేశవభేదవాదము దురా దమే యగును.

శ్రీరామమూర్తి మిథిలాప్రయాణవ్యాజమునఁ జేయఁ దగినకార్యము లెన్నియో కలవని యెఱుంగును. అహల్యా శాపాంతము సమీపించినది. ఆసమయమునకుఁ దాఁ బోవలయును. పతివ్రతకుఁ గలదుఃఖము తొలఁగింపవలయును. తన కొఱకు ముందుగనే యవతరించియున్న ప్రకృతిని సీతను లోకాచారము ననుసరించి పెండ్లియాడవలయును. వివాహము పూర్తియైనఁగాని విశ్వామిత్రునితపస్సు సాగదు. దానికి నంతరాయము తాఁ గల్గింపరాదుకదా. గౌతమముని తనయాగమనమునకై యోగిదృష్టి నొడ్డి వేచియున్నవాఁడు. అహల్య నామహర్షితోఁ జేర్చినఁగాని సత్కర్మములు సాగవు. సత్కర్మములకుఁ దా నంతరాయభూతుఁడు కారాదు.

" కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్,
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్." ౧౫

గీ. 3 అ.

అన్నసోక్తి తప్పరాదుకదా. కొందఱిచ్చోట నొకప్రశ్న మొనరింతురు. భగవద్గీతలు దాపరాంతమునఁగదా గల్గినవి. వానిని రామాభిప్రాయమున కెట్లు ముడిపెట్టఁదగును? అని ఈప్రశ్నము తెలివితక్కువచేఁ జేయఁబడినది. భగవద్గీతలు భగవంతునిహృదయమున నున్నవే. కృష్ణావతారమున శిష్యునకు

బోధింపఁబడియెను. వానిని గ్రొ_గా శ్రీహరి కల్పింపలేదు.-
సనాతనములు. రామకృష్ణులకు భేదముకల్పించువా రుండర
నియే నాయాశయము. ఆశ_యుఁ గ నచో వారికి నమస్కా-
రమే సమాధానము. భక్తు లట్లు తలంపరన్న నమ్మకము నా
కింకను గలదు. ఈవిషయములన్నియు నెఱింగిన పరమేశ రుఁడు
రామమూర్తి పితృవాక ముసే బ్రమాణముగానమ్మి ప్రవర్తింప
వలయు నన్న నీతిని లోకులకుం దెలుపంబూని విశామిత్రుని
యానతిమీఱక ప్రవర్తింపుమన్న తండ్రిమాట నాధారము
చేసికొని తనయవతారప్రయోజనమును వెల్లడింపఁబూని
ప్రయాణమయె ను.

"సర్షి సంఘుస్స కాకుత్స్థం ఆమంత్ర్య వనదేవతాః. ౧౪
స్వస్తి వోఽస్తు గమిష్యామి సి స్సిద్ధాశ్రమాదహం,
ఉత్తరే జాహ్నవీతీరే హిమవంతం శిలోచ్చయం. ౧౫
ప్రదక్షిణం తతః కృత్వా సిద్ధాశ్రమ మనుత్తమమ్,"

అను రామాయణభాగ మించుక విమర్శింపఁదగినది. అందొక
నీతి గలదు. మన మద్దానిని గ్రహింపవలయును. సర్వస్థలముల
యందును దేవతలు గలరు.

"యే వృక్షేషు సస్పింజరా నీలగ్రీవా విలోహితాః,
యే భూతానామధిపతయో విశిఖాసః కపర్దినః."

అని శ్రుతియందుఁ గలదు. విశామిత్రుఁడు చిరకాలము సిద్ధా
శ్రమమునఁ దపస్సొనరించెను. సి ంచెను. ఎట్లు? తపఃఫలమగు
పరాత్పరుఁడు తనవశమున నుండెను. ఇంతకంటెఁ దపఃఫల మేమి
కావలయును? కావున నిఁకఁ దా నీమానవసంసర్గము మాను
కొని హిమాలయమున నేకాంతముగా నుండ నిశ్చయించు

కొనియెను. అట్టియాశ్రమమునఁ జాలకాలము తానున్నందున నందుఁగలదేవతలు తపోవిఘ్నములు గలుగకయుండఁ గాపాడెను. అట్టిదేవతలకుఁ గృతజ్ఞత చూపవలయునుగదా. కావునఁ గౌశికుఁడు దేవతలారా! యని సంబోధించి మీకు భగవ ర్శనము కలిగినదికదా. ఇంకను మేలుగలుగుఁగాక యని ప్రా ంచి నేను వెళ్లుచున్నాఁడను. మీ చెంతనున్నందులకు సిద్ధుఁడనైతిని. కాన నిఁక సెలవిండు. అని ప్రా ంచెను. అంతియగాక యిఁక హిమాలయమున గంగోత్తరతీరమున నుండఁదలంచితిననియుం దెల్పెను దీనికే కృతజ్ఞత యనిపేరు. ఇదియే మానవుని నుత్తమ స్థితికిఁ దెచ్చుట కూతకొమ్మ. ఇదొక్కటి లేకుండినఁ దక్కిన సుగుణములన్నియు వ్య ములగు ననవలయు. ఈగుణ మొక్కటియే యుండినఁ జాలును. మానవులు ముఖ్యముగా నభసింపఁదగిన దొక్కటియే. భగవత్స్వ రూపము దీనిని భావింపవలయును. కృతఘ్నత యన్నింటికంటె దుర్గుణము. దానికిఁ బ్రాయశ్చిత్తమే లేదు.

"బ్రహ్మఘ్నే చ సురాపానే చోరే భగ్నవ్రతే తథా,
నిష్కృతిర్విహితా లోకే కృతఘ్నే నాస్తి నిష్కృతిః."

అన్నసూక్తి యంద తెలెంగినదియేకదా. కావున మానవుఁడు కృతఘ్నుఁడు కారాదు. కృతఘ్నతయే పాపస్వరూపము. కృతజ్ఞతయే ధర్మస్వరూపము. ధర్మమే భగవత్స్వరూపము. భగవత్స్వరూపమును జక్కఁగా నారాధించుట యనఁగాఁ గృతజ్ఞతాఽభగవత్స్వరూపముల నెఱుంగుట యనియే య ము. కావునఁ గౌశికముని వనదేవతల నాహ్వానించి వారికి మేలు గలుగవలయునని పరాత్పరుం బ్రా ంచి పయనము సాగించెను.

మనముకూడఁ గృతజ్ఞులముగా నుండవలయు నను నీతి నీకథ నుండి గ్రహించి యుపకర్తలయెడ సద్భావము కలిగియుండ వలయును.

"మృగపక్షిగణాశ్చైవ సిద్ధాశ్రమనివాసినః,
అనుజగ్ముర్మహాత్మానం విశ్వామిత్రం మహామునిం. ౧౮
నివర్తయామాస తతః పక్షిసంఘాన్మృగానపి."

అను నీమూలమునఁ గలభావ మేమని యెఱుంగవలయును.

కౌశికుఁ డాసిద్ధాశ్రమమునఁ జిరకాలము నివసించి తపస్సొనరించెను. హరిణములను బెంచుట పక్షులఁ గాపాడుట మునులయలవాటులు.

"తదంకశయ్యాచ్యుతనాభినాళా కచ్చిన్మృగీణామనఘా ప్రసూతిః."

అని కాళిదాసమహాకవి వచించెను.

"ఆనందాశ్రుకణాన్ పిబంతి శకునా నిశ్శంకమంకేశయాః."

అని భర్తృహరి తెలిపెను. ఈరెండుదాహరణములు మునుల యలవాటులను స్పష్టపఱచెడిని. పక్షులను స్పృశింపరాదను వారును గొందఱు కలరు కాని మునులమానసములు పక్షులఁ బ్రేమించుచుండును. వానిని స్పృశించినంతనే తమ సుకృత మంతయు నశించునన్న తుచ్ఛ మతి వారికి నుండదు.

"నవా అరే జాయాయై కామాయ జాయా ప్రియా భవ
త్యాత్మనస్తు కామాయజాయా ప్రియా భవతి నవాఅరేపత్యుః
కామాయ పతిః ప్రియో భవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో
భవతి........నహి అరే దేవానాం కామాయ దేవాః
ప్రియాభవంత్యాత్మనస్తు కామాయ దేవాః ప్రియా భవంతి."

బృహదారణ్యకము.

ఈశ్రుతితాత్పర్య మేమనఁగా జ్ఞాని ప్రతివస్తువు యందుఁగల యాత్మయొక్కఁడనుబు గలవాఁడుగ నుండుటంబట్టి యెల్ల భూతముల నాతఁడు ప్రేమించుననునదియే. అట్టిబుద్ధి యెవారికి లేదో వారలకే శత్రుత్వము కొన్నిఁటియం దుండును. ఈయ మునే గీతాశాస్త్రమునందు శ్రీహరి తెలిపెను.

"యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి." అని

కౌశికునిబుద్ధి సర మునం దీశ రకళను జూచునది. కావున మృగములు పక్షు లామునివర్యుని ప్రేమించెను. మనము నిర్మల ప్రేమను గనఁబఱచిన నదియు నట్లే మనలఁ బ్రేమించును. కావున నాముని ప్రయాణము కాఁగా నావనమునఁ గల మృగములు పక్షు లాతని వెన్నాడిపోయెను. ఈచోట వాల్మీకిమహాకవి "మహాత్మానమ్" అన్నవిశేషణము ప్రయోగించెను. మహాత్ముఁడనఁగా మూరెడుపొడవుగల యాత్మగలవాఁడని యము కాదు. సర త్ర భగవంతు నేకరూపముగాఁ గాంచఁజాలువాఁడనియే.

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.
ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున,
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః." ౩౨. గీత ౬ అ.

అను నీశ్రీహరివాక్యములు పైభావమును సిద్ధాంతముచేయుచున్నవికదా. స్నేహంబుపెంపునఁ దన్ను వెన్నంటవచ్చుచున్న యామృగపక్షులను ముని బుజ్జగించి వెనుకకు మరలునట్లు చేసెను. కావున భూతములెల్ల మనలఁ బ్రేమించునట్లు మనము ప్రవర్తింపవలయును. అనఁగా భూతదయగలవారలము

కావలయుననియు నదియే యుపనిషదభిప్రాయమనియు గ్రహింప వలయును. భూతదయ జ్ఞానికిఁ బ్రధానగుణము. అది లేనిచో జ్ఞాని యజ్ఞానియే యగును. జ్ఞానమునుగుఱించిన యుపన్యాసము పనికిరాదు. సానుభవమున నాజ్ఞానము గలిగియుండ వలయు. అపుడే దానిఫలము కనఁబడును. వాగ్రూపజ్ఞానము దాంభికులలక్షణము. దాని నభ్యసింపరాదు. ఇట్టు లిప్పట్టున మనము గ్రహించి మృగములు పక్షులు మనయెడ భయము మాని ప్రవర్తించునట్లు మనము వర్తింపవలయును. ఇదియే పరీక్ష. మనలఁ గాంచి పక్షులు పాఱిపోవునెడల మనకు సమదర్శనత మలవడలేదని గ్రహించి దానికై ప్రయత్నింపవలయును. ఇఁకఁ దరువాతికథకు మరలుదము.

కుశకుశనాభులచరిత్రము.

* రామచంద్రా! వినుము. బ్రహ్మపుత్త్రులలోఁ గుశుఁ డనువాఁ డుండెను. అతఁడు మహాతపస్సంపన్నుఁడు. సరదా వ్రతముల నాచరించుచు ధర్మవేత్తయై సాధువుల నారాధించుచుండెను. ఆతనిభార్య వైదర్భి. కుశాంబుఁడు, కుశనాభుఁడు, ఆధూర్తరజసుఁడు, వసువు ననునలువురుకొడుకు లాదంపతులకుం గలిగిరి. వారెల్ల గుణవంతులైరి. అంతఁ గుశుఁడు క్షత్త్రియజాతికిఁ గర్తవ్యమగు ప్రజాపాలనముచేయఁ గోరి యుత్సాహాదిగుణముల వెలయుకొడుకులం గాంచి తనయులారా! ప్రజాపాలన మొనరించి సమ్యగా ధర్మమును సంపాదింపుఁడు అని యానతీయ నాకూరులు నలుగురు పితృ నాజ్ఞం దలలందాల్చి నాలుగుపత్తనముల నిర్మింపఁబూనిరి.

* ఈభాగము ముప్పదిరెండవసర్గమునుండి గ్రహింపఁబడినది.

అందు మహాతేజుఁడగు కుశాంబుఁడు కౌశాంబి యను నగరమును నిర్మించెను. కుశనాభుఁడు మహోదయపురంబును, ఆధూర్తరజసుఁడు ధర్మారణ్యపట్టనమును, వసువు గిరివ్రజపుట భేదనమును నిర్మించిరి. శోణనదీతీరమునఁగల యీభూభాగ మావసుభూపాలునిదే. దీనిచుట్టును బె కొండ లైదున్నవి. మాగధి యనుపేరుగల యీనది మగధదేశమునకు వచ్చి యీ పర్వతపంచకము నంతరమున సుమహారమువలె నగపడుచున్నది. ఈశోణనదియు నావసురాజునకుఁ జేరినదియే. ఈనది ప్రాక్కున నుండి ప్రతీచికిం బాఱుచున్నది. సస్యసమృద్ధి యీపరిసరమునఁ గలిగియుండును. రాజర్షి యగుకుశనాభుఁడు ఘృతాచి యనుఁ బరఁగు నచ్చరమిన్న వరించి సౌందర్యమున నలరుకన్నియల నూర్వురం గాంచెను. ఆకన్నియలు సకలాభరణభూషితాంగములఁ గన్నులపండువు చేయుచు వచ్చి యుద్యానమునఁ దిరుగుచు నాడుచుఁ బాడుచు వీణియల మీటుచు నుండిరి. నిర్జనమగు వనమునఁ దేలునాకన్నియలఁ గాంచి వాయుదేవుఁడు కామించి యోకన్నియలారా! మీపై నాకెంతయుఁ బ్రేమము కలిగినది. కాని మీరెల్ల నాకు భార్యలు గండు. నాసంబంధమున మీకు దీర్ఘాయువు కలుగును. యౌవన మెడఁబాయక నెలకొనును. మానవులయం దీరెండును క్షణభంగురములు గదా. కాన నన్నుఁ బెండ్లియాడుఁడనియె.

తాఁ జేయఁబూనినకార్యము నిర్విఘ్నముగా సాగింపఁ గల యావాయువుపలుకుల విని వారెల్లఁ బరిహసించి దేవోత్తమా! సర్వభూతములయందును నీవు ప్రాణరూపమునఁ జరించువాఁడవు, నీప్రభావమును మే మెఱుఁగుదుము. మమ్మేల

యవమానింతువు, మేము కుశనాభుని యాత్మజలముసుమా. కావున నిన్ను నీకుఁ బ్రభువగు దేవేంద్రుని గూడ నధికార ములనుండి తొలఁగింపఁజాలుదుము. శపించిన తపోధనము వ్యయమగునని యూరకయున్నారము. నీకుఁ దొడరిన యీ దుర్బుద్ధి మాతండ్రి యెఱింగెనేని బ్రదుకఁజాలవు. మాతండ్రి కాగ్రహముగలుగకయుండ వర్తింపుము. మాతండ్రి యెవరి కిచ్చిన వారికి భార లమగుదుము. మాతండ్రి ధర్మజ్ఞుఁడు. కాన నాతఁ డంగీకరించువరునికై వేచియున్నారము. మాకుఁ దండ్రియే ప్రభువు పరదైవమునగును. కావున నతఁడే మాకు భర్తను సంపాదింపనధికారి అంతియకాని మేమే వరింపము. అనుటయు వాయుదేవుఁడు భరింపరానికోపమునూని సమర్థుం డగుట వారి యవయవములఁ బ్రవేశించి పొట్టగుజ్జులగునట్లు గావించెను. వారట్లు రూపుచెడి యింటికింబోయి సిగ్గుపెంపున వగపగ్గలమగుచు నేలంబడిరి. కుశనాభుఁ డాతెఱవలపాటుం గాంచి ప్రియపుత్త్రికలారా! ఏమి యీవిచారమునకుం గారణము. ధర్మమును వీడి యిట్టి సాహసమును జూపినవాఁ డెవ ఁడు? మీాకీకురూపములు గల్గఁజేసినవాఁ డెవ ఁడు! తెలుపుఁడని ప్రశ్నించెను.

—— బ్రహ్మదత్తుఁడు కుశనాభపుత్త్రికలం బెండ్లాడుట. ——

* తండ్రి యిట్లు తమ్ము నడుగఁగా వారు నమస్కరించి తమకు వాయునకు నైనవాగాదమును వినిపించి తమకు వాటిల్లినదుర్గతిం దెలిపిరి. ఆమాటల కాకుశనాభుఁ డాగ్రహింపక శాంతమూర్తి కానఁ గుమారికలారా! లోకమున నోర్పు

* ఈభాగము ముప్పదిమూఁడవసర్గమునుండి గ్రహింపఁబడినది.

గలవారు తమ కపకారముచేసినవారియెడ క్షమచూపుదురు. మీరిపుడు మిగుల మంచికార మొనరించితిరి. దేవుఁడు ప్రార్థించినను మనస్సుగలంగక మీరుండితిరి. అతఁడపకారము చేసినను గోపమును బూనకుండితిరి. ఇవి పెద్దకార్యములుకావా. మీరెల్ల వంశోచితకృత్యమును నిర్వర్తించితిరి. స్త్రీలకును బురుషులకు క్షమయే యలంకారము. క్షమను బూనుట కష్టము. అందును రూపము నైశ్వర్యము లోనగుగుణములుగల దేవతలపకారముచేసినతఱి నోర్పును గనఁబఱచుట మిక్కిలి కష్టము. మఱియు మీరెల్ల నొక్కరీతి నోర్పుగలవారలయి యుంటయు నంతకంటెఁ గష్టము దానయజ్ఞసత్యయశోధర్మములఁ గలుగు ఫలములెల్ల క్షమవలనను గలుగును. కాఁబట్టి క్షమయే దానము. అదియే యజ్ఞము, సత్యము, యశము, ధర్మము నగును భూమి యోర్పుగలది కావుననే చరాచరాత్మకప్రపంచమును భరించెను. అనిపలికి వారి నూఱడించి మంత్రులంగూడి యోజించి కులీనున కీయ నిశ్చయించెను

ఆకాలమున నిర్జితేంద్రియుఁడగు చూళి యనుముని వేదచోదితపద్ధతిని దపముచేయుచుండెను. ఊర్మిళకుఁ గొమరిత యగు సోమద యనునచ్చరయిన్న యామునికి శుశ్రూష లొనరించుచుండెను. రామభద్రా! నీకు మంగళమగుంగాక. ఆకన్నియ యాతని సేవించుచు నందే యుండెను. అమ్మునియు దానికి సంతోషించెను శుశ్రూషాతిశయము ఫలించుకాలము రాఁగా నమ్ముని దానిం గాంచి నీశుశ్రూషలకుఁ గడుంగడు మెచ్చితిని. నీకు భద్రమగుంగాక. నీకుఁ బ్రియమేమి చేయవలయును? అనఁగా నాతన్వి నేర్పుకత్తియగాన మంచికంఠస్వరమున నాధార్మికో

త్తమా! బ్రహ్మవర్చస్సున నెల్లరమించినమేటివి. బ్రహ్మసమానుఁడవు. ఇట్టి నిన్ను బ్రాహ్మశక్తియుక్తుండగు తనయుని నాకిమ్మని వేఁడెదను. నేను పతిలేనిదానను. నీకు శుభంబగుఁగాక. నన్ను విధవనుగా నూహింపకుము. ఇంతదనుకఁ బురుషుని బరిగ్రహింపలేదు. ఇపుడు నేనొక్కనికి భార్యనుగాను. నైష్ఠికబ్రహ్మచారిణి నగుదును. నిన్ను శరణుగాంచితిని. కావునఁ దపశ్శక్తిచేయిఁ దనయు నొసంగుము. అని వేఁడెను. మునియు సుప్రసన్నుఁడై తనకు మానసపుత్త్రుఁడగు బ్రహ్మదత్తుని దాని కొసంగెను. ఆగంధరాంగన క్షత్రియజాత. కాఁబట్టి యాపుత్త్రుఁడు బ్రహ్మదత్తుఁడు రాజయ్యెను. తల్లివరుసనుబట్టి యాతఁడు క్షత్రియుఁడే యయ్యెను. ఆతఁడు మహాతేజస్వియు నయ్యె. కుశనాభుఁడు కన్యాప్రదానముంగూర్చి యాలోచించునపుడు బ్రహ్మదత్తుఁడు కాంపిల్యానగరమున దేవేంద్రుఁడు స్వర్గముననుండు రీతిని వసించియుండెను. కుశనాభుఁ డప్పుడు బ్రహ్మదత్తునకుఁ దనయలనీయ నిశ్చయించి యాతని రావించి కన్యాశతంబు నిచ్చి పెండ్లిచేసెను ఆతఁడు వారినెల్లఁ బాణిగ్రహణ మొనరించెను పెండ్లాడినంతనే వారికుబ్జాత్వము వీడిపోయెను. యథాపూర్వ లావణ్యము వారికబ్బెను. తండ్రియు వారలం గాంచి యానందించుచుండెను. బ్రహ్మదత్తుని దనపుత్త్రికలను బుత్తెక్కులను కుశనాభుఁడు కాంపిల్యపురికిం బంపెను. బ్రహ్మదత్తజనని సోమదయుఁ గోడండ్రను లాలించుచునుండెను.

మహాశయులారా! ఈభాగముల నెన్నియో విశేషములు గలవు. వానినుండి మన మెఱుంగఁదగునీతులు పెక్కులు గలవు. కొన్నింటిని విమర్శింతును. కుశనాభుఁడు ఘృతాచియను నచ్చర

యందుఁ గనాశతమును బడసెనుగదా. ఆకాలమున దేవమర్త్య లోకములకు రాకపోకలుగలవు. ఎల్లరకుంగాదు. మానవులలో యోగము నభ్యసించి వ్యోమయానము చేయ నలవాటుపడినకొందఱకు. దేవాతాహ్వానితులైన రాజులకుస్వర్గగమనము కలదని యూహింపఁజను. దేవతలకు సర్వలోకగమనము కలదు. అచ్చరమిన్నలు తఱచుగా మర్త్యలోకముననే యుండువారని తలంపవచ్చును. మానవలోకము పుణ్యభూమికదా. హిమాలయాదిపర్వతము లిందేకదా యున్నవి. విహారార్హప్రదేశములు దేవతలు కులపర్వతములే కదా. పూజింపఁదగు దేవాలయము లిందేకదా యున్నవి. కావున మర్త్యలోకము స్వర్గలోకమునకు హృదయమువంటిది. రాజులకు నచ్చరలకు సంబంధముకలదని పురాణములనుండి తేలెడిని. మునులతపోభంగము చేయ నింద్రునకుంగలసాధనము ముఖ్యముగా నచ్చరలగుంపే యనవచ్చును. వారిమూలముననే మానవలోకమున నృత్యగీతములు లభించెననుట నిర్వివాదమని నాయాశయము. మహారణ్యములు మహోత్తరపర్వతములు దేవతల నాకర్షించును. ఇట్టివి కావుననే మన యార్యులవానిని బూజించుచుందురు. వనదేవత లందుందురు. పరమపావనవృక్షలతాప్రతతు లందుండును. తపోయోగ్యములరణ్యములనుట కివియే కారణములు గానోపును.

పూర్వముద్యానములనిర్మించుట యుత్తమకార్యమని యెంచఁబడుచుండెనని తోఁచెడిని. నగరప్రాంతములయందేగాక యడవులలో నుద్యానములుగలవని పురాణములు తెల్పుచున్నవి. ఇప్పటివలె ఫలములులేనిచెట్లు, కుసుమములులేనిలతలు మున్ను లేవనవచ్చునుగాని మహర్షులుకూడ నాశ్రమమునకుఁ జుట్టు

నుద్యానముల నిర్మించుకొని యందుండువారనిమాత్రము మన మూహింప నవకాశము కలదు. మునులెల్ల సన్యాసులుకారు. గృహస్థులే యందుఁ దఱచుగా నుండిరి. మునిపత్నిపుత్రికలకు లతారోపణసంరక్షణములే కాలక్షేపమునకు సాధనములగు. శిష్యులును దత్కార్యనిరతులే. కావున నరణ్యములు నుద్యానములును దఱచుగాఁ బూరముండి జనుల కారోగ్యభాగ్యము నొసంగఁజాలువస్తువుల నొసంగుచుండెను. అందువలననే కృతజ్ఞతంగొని మనపూర్వులు వానిని భగవత్స్వరూపములనుగా భావించుచుండిరి. మనముకూడ వృక్షములను లతావిశేషములను బెంచుట వానివలనఁ గలుగునుపకారమునకుఁ గృతజ్ఞులమై యుండుట కలవాటుపడవలయును. అప్పుడే దీర్ఘాయుర్దాయము, ఆరోగ్యము కలుగును. పెద్దవృక్షములగాయు, లతలపూవులతావియు నారోగ్యము నొసంగునని పూర్వుల యాశయమని యిప్పటివృక్షలతాపరీక్షకులుకూడ నంగీకరించి యున్నారు. దేవతాపూజ కనుపేరున వృక్షశాఖలను ద్రెంచుట లతలను బాధచేయుట యనునవి క్రూరకార్యములు. దానఁ బూజాఫలము శూన్యమగును.

కుశనాభునికొమరితలు నూర్వురు సుందరీమణులని పేరుగాంచి యుద్యానమున విహరించుచు నాడుచుఁ బాడుచుండ వాయుదేవుఁడవారి గోరెనని యున్నది. వాయువనఁగా నిట మన మనుకొనుగాలి కాదనియు దాని కధిష్ఠానదేవత యనియు నెఱుంగఁదగును.

"బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి."

యన్నసూక్తి వ్యర్థముకాదు. ప్రమదామణులు విచ్చలవిడిగఁ దిరుగరాదనియు దానఁ జేటువాటిల్లుననియు మనవారు

చెప్పియే యున్నారు. దాని కిది యుదాహరణ మగునుగదా. నవయువతు లొంటరిపాటునఁ దిరుగరాదు. పురుషసహాయము లేక వారుండరాదు. దాన నెన్నియో యనర్థములు మూఁడును. అని స్మృతులు చెప్పుచున్నవి. వయసువచ్చినతరా త వివాహముచేయక విడిచినచో వారికింగాక యితరులకుంగూడఁ జేటువాటిల్లు ననుట నిక్కము.

"అస్వతంత్రాః స్త్రియః కార్యాః పురుషైస్స్వైర్దివానిశం,
విషయేషు చ సజ్జంత్యః సంస్థాప్యా ఆత్మనోవశే. ౨
పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే,
రక్షంతి స్థవిరే పుత్త్రా న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి. ౩
కాలేఽదాతాపితావాచ్యో వాచ్యశ్చానుపయన్పతిః,
మృతే భర్తరి పుత్త్రస్తు వాచ్యో మాతురరక్షితా. ౪
సూక్ష్మేభ్యోఽపి ప్రసంగేభ్యః స్త్రియో రక్ష్యా విశేషతః,
ద్వయోర్హి కులయోశ్శోకమావహేయురరక్షితాః." ౯ మను ౯ అధ్యా.

ఈ ప్రమాణములను దిలకించినచోఁ బూర్వు లీవిషయమున నెంతపరిశీలించి విషయములను గ్రహించిరో తెలియఁగలదు.

వాయుదేవుఁడు తమ్ము వరింపఁగోరుచు దీర్ఘాయుర్దాయము నొసంగుదునని యాశపెట్టెను. మీ కీయౌవనము రక్షగ నుండునట్లు చేసెదననియు మాటయిచ్చెను. ఆకాంతామణులు సచ్ఛీలములుగలవారు. కావుననే

"ప్రభావజ్ఞాస్స్మ తే సర్వాః కిమస్మానవమన్యసే,
కుశనాభసుతాస్సర్వాస్సమర్థాస్త్వాం సురోత్తమ,
స్థానాచ్చ్యావయితుం దేవం రక్షామస్తు తపోవయం. ౨౦
మా భూత్సకాలో దుర్మేధః పితరం సత్యవాదినం,

నాపమన్యస్య ధర్మేణ స్వయంవరముపాస్మహే. ౨౧
పితా హి ప్రభురస్మాకం దైవతం పరమం హి నః,
యస్య నో దాస్యతి పితా స నో భర్తా భవిష్యతి." ౨౨

అని తమయభిప్రాయమును దెలుపంజాలిరి. ఈయభిప్రాయమే మనుస్మృతియందును గలదని పాఠకమహాశయు లెఱుంగఁగలరు. ఆకన్యకలకుఁ దండ్రియందును గులమరా దలయందును గల ప్రీతి తేటపడిమెఱుగదా. పెండిలియగువఱకుఁ దండ్రియే మాకెల్లఁ బ్రభువనిరి. పరమదైవ మాతఁడే యనిరి. ఆతండ్రి యెవరికి మమ్మొసంగునో యతఁడు మాకు భర్త యగునని ధైర్యమునఁ బలుకఁజాలిరి. దీనిసారమేమి? తండ్రిని బరమ దైవముగా భావించి తనుమతిఁ బ్రవర్తిల్లువారలకు నెన్ని యాపదలుకలిగినను దుద కవియన్నియుఁ దొలఁగి మేలుచేకూరును. అట్లుగాక తమయిష్టమునే ప్రధానముగా భావింతురేని రక్షించువస్తు వంతరములేమి దిక్కులేక చెడుదురు. కావునఁ దండ్రిని భగవంతునిగా భావించినచో నాభావముచేతనే పరాత్పరుఁడు ప్రసన్నుఁడై వారలం గాపాడును. అనఁగాఁ దండ్రియే మాకుఁ బరమదైవత మనుభావనయే భగవంతుని నారాధించినట్లయె ననియు దాననే వారు కృతకృత్యులైరనియు సకలాపదలను బరాత్పరుఁడు తొలఁగించెననియు మన మెఱుంగవలయును. "దైవతం పరమం హి నః" అనఁగా "యో మాం పశ్యతి సర్వత్ర" అన్నగీతాశాస్త్రవాక్యము ననుసరించి పితృరూపమున భగవంతు నారాధించిరని సారము. ఈభావనయే యోగ మనఁబడును.

"సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే." ౩౧. గీత ౬ అధ్యా.

అను నీభగవదాజ్ఞము పై నివ్రాసినయభిప్రాయమునే తెలుపు చున్నది. దృఢభావనయే యోగమగునుగదా. అట్టి దృఢభావన వారికిఁ గలుగుటంబట్టియే వాయుశాపముకూడ నిష్ఫల మాయె ను. వారిమనో ష్టము చక్కఁగా నెఱవేఱెను. కావున నెవా రుగాని భగవంతు నేరూపమున ధ్యానించిన నారూప మున నామహానీయుఁడు ప్రసన్నుఁడై వర మొసంగుననియు దృఢభావనయే యారాధనమనియు బాహ్య పూజ ప్రధానము కాదనియు మానసమున భగవంతునిపైఁగల దృఢవిశ్వాసమే ప్రధానమనియు మన మెఱుంగవలయును. ఈవిషయమునే యీకథ మనకుఁ దెలుపుచున్నది. ఈఘట్టమునఁ దెనుఁగు నిం చుక పరికింతము.

క. "కంజాయతాక్షు లీగతిఁ, గొంజక భాషింప మిగుల కోపంబుననా
కుంజరయానల మేనులు, భంజించెను లోనఁ జొచ్చి పవనుఁ డదయుఁడై.

క. కఱకుటొడల్ వంకనడల్, కుఱుచతొడల్ గలిగి మిగుల గోడుం గొనుచున్
మఱుగుజ్జు లగుచుఁ గడువడిఁ, బఱతెంచిరి తేఱవ లాత్మభవనంబులకున్."

అని వాల్మీకిరామాయణము.

"తాసాం తద్వచనం శ్రుత్వా వాయుః పరమకోపనః.
ప్రవిశ్య సర్వగాత్రాణి బభంజ భగవాన్ ప్రభుః. ౨౩
(అరత్నిమాత్రాకృతయో భగ్నదర్పా భయార్దితాః)
తాః కన్యా వాయునా భగ్నా వివిశుర్నృపతేర్గృహమ్,
ప్రాపతన్ భువి సంభ్రాన్తాస్సలజ్జాస్సాశ్రులోచనాః." ౨౪

అని మూలము. కొందఱు విమర్శకాగ్రేసరు లీయాంధ్రవాల్మీకి రామాయణమును యథామూలమని వాల్మీకిహృదయమే యిందుఁగలదని వ్యర్థపదములే లేవని వేనోళ్లఁ బొగడిరి. కాని "యీయొడల్ నడల్ తొడల్" ఏమిటివి? ఇదియే కాఁబోలు

వాల్మీకిహృదయము. క్రౌంజక కుంజరయానలు. ఇవి పాదపూరణ పరంపరలు కావు కాఁబోలు. పాపము! వారి కివి వాల్మీకిహృదయములుగాఁ దోఁచినదే చాలును. "వివిశుర్న్రుపతేర్గృహమ్" అనిమూలముననుండఁగా "పఱతెంచిరి తెఱవలాత్మభవనంబులకున్" అని తెనుఁగునఁ గలదు వేఱుపోయిరి కాఁబోలు.

సీ. వారలయవ...వవారంబులం జొచ్చి గుజ్జురూపంబులఁ గూడునట్లు
గాఁ జేసె;నప్పు డా కాంతలరత్నిమాత్రాంగముల్ గలిగ రత్యాతిరేకయాత్రి,
ముచు మాని యతిభయంబునఁ గుంది పవమానకృతవామనత తమ కెంతో
నింపఁగాఁ గుశనాభు నిలుసేరి కన్నీరు కాలువలై పాఱఁగాఁ దపించి
తే. సిగ్గుఁ దత్తఱపాటును, జెంది భూమి
బడిరి..." అని యాంధ్ర శ్రీమద్రామాయణము.

సాధుమతులు పరిశీలింతురుగాక. పక్షపాతప్రధానముగా విమర్శించువారలకు బదులిచ్చుట యంతనా య॥ముగాకున్నను బె॥లకుఁ దెలుపుకొనుటకే స్థాలీపులాకనా యమున వ్రాసితిని. కావున నాయీచాపలమును బె॥లు క్షమింతురుగాక.

తండ్రికడ కరిగి వారు తమవృత్తాంతమును దెలిపిరి. కుశనాభుఁడు కోపగించుకొనక,

"క్షాంతం క్షమావతాం పుత్ర్యః కర్తవ్యం సుమహత్కృతం,
ఐకమత్యముపాగమ్య కులం చావేక్షితం మమ. ౬
అలంకారో హి నారీణాం క్షమా తు పురుషస్య వా,
దుష్కరం యచ్చ యత్క్షాంతం త్రిదశేషు విశేషతః. ౭
యాదృశీ వః క్షమా పుత్ర్యస్సర్వాసామవిశేషః,
క్షమా దానం క్షమా యజ్ఞః క్షమా సత్యం హి పుత్రికాః. ౮
క్షమా యశః క్షమా ధర్మః క్షమయావిష్ఠితం జగత్."

అను నీభావమును దెలిపెను. ఇందుఁగలసారము నరయుదము.

ఓర్పుగలవారు తమ కితరు లపకారమును జేసినయెడల వారిని క్షమించుటయే చేయవలసిన యుత్తమకార్యము. వీ రిపు డెంతో మంచిపనిచేసితిరి. దేవుఁడు కోరినను స్థిరమనస్సు గలవారలైతిరి. అపకార మాదేవుఁడుచేసినను గోప మూన రైతిరి. ఈరెండును మహోపకారములుగదా. కులమునకుఁగల మర్యాదను గాపాడితిరి. అందఱు నేకమతిత నొందితిరి. క్షమ యే పురుషుల కలంకారము. ఓర్పును గనఁబఱచుటయే కష్టము. దానము, యజ్ఞము, సత్యము, యశము, ధర్మము ననువానిమూలమున వచ్చుఫలములు క్షమవలనను గల్గును. అని రాజు దుహితలకు బోధించెను.

ప్రాయశః మానవు లన్నిధర్మముల నాచరింపఁజాలరు. ఏదియే నొకదానిం బ్రధానముగా నాచరించినం జాలును. తక్కినధర్మముల నాచరించినఁ గలుగుఫలము దీననే కల్గునని మన మెఱింగి యన్నింటిని జేయఁబూని తుదకు దేనిని జేయ శక్యముగామి నన్నింటిని మానక శక్తికొలఁది నొక్కధర్మమునే యాశ్రయించి దానినే భగవంతునిగా భావించుచు సమాచ రింపవలయును. ఆధర్మమే కాపాడును.

"ధృతి క్షమాదమో౽స్తేయం శౌచమింద్రియనిగ్రహః,
ధీర్విద్యాసత్యమక్రోధో దశకం ధర్మలక్షణమ్. ౯౨
దశలక్షణాని ధర్మస్య యే విప్రాస్సమధీయతే,
అధీత్య చానువర్తంతే తే యాంతి పరమాం గతిం. ౯౩
దశలక్షణకం ధర్మమనుతిష్ఠన్ సమాహితః,
వేదాంతం విధివచ్ఛ్రుత్వా సన్న్యసేదనృణో ద్విజః." ౯౪. మను ౬ అ.

ఈదశవిధధర్మముల నొక్కఁ డాచరింపఁజాలఁడనుట నిక్కము.

"అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాంతిరపైశునం
దయాభూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్. ౨
తేజః క్షమాధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా,
భవంతి సంపదం దైవీమభిజాతస్య భారత." ౩ గీత ౧౬ అధ్యా.

అను శ్రీకృష్ణోక్తియు క్షమను బేర్కొనుచున్నది. మానవులకు క్షమకంటె సద్గుణము వేఱొకఁ డుండదు. సకలసద్గుణసారమే క్షమ యనవలయును. అదియుండిన భగవదనుగ్రహపాత్రుఁడు కావచ్చును. ఈపట్టుననుండి క్షమాగుణము ప్రధానమనియు నదియే కులగౌరవము నొసంగుననియు నదిగలవానికి శత్రువులే యుండరనియు నాతని భగవంతుఁ డనుగ్రహించుననియు నెఱింగి మన మద్దాని నేర్చుకొనవలయును.

చూళి యనుముని తపస్సాచరించుచుండ నూర్మిళా పుత్త్రికయగు సోమదయను గంధర్వకన్యక యమ్మునికిఁ బరిచర్య చేయుచుండెను. పరితుష్టుఁడై యమ్ముని నేఁ జేయవలసినసాయ మేదని ప్రశ్నించెను.

"బ్రాహ్మేణ తపసా యుక్తం పుత్త్రమిచ్ఛామి ధార్మిక. ౧౬
అపతిశ్చాస్మి భద్రం తే భార్యా చాస్మి న కస్యచిత్,
బ్రాహ్మేణోపగతాయాశ్చ దాతుమర్హసి మే సుతం." ౧౭

అని యామె కోరెను. ఈఘట్టమున నొక్కనీతి కలదు. నైష్ఠిక బ్రహ్మచారిణిగనున్న నాకు బ్రహ్మజ్ఞానసంపన్నుఁ బుత్త్రునొసంగుమా యని యాసోమద కోరెను. బ్రహ్మచర్యము పురుషులకుంబోలె స్త్రీలకుంగూడ నాకాలముననుండెను. అట్టివారికి సామాన్యస్త్రీధర్మము లన్వయింపవు. విజ్ఞానమే వారికిం బ్రధానము.

బ్రహ్మచర్యము కూడ నొకతపస్సే కదా. బ్రహ్మచారిణులని పేరు మాత్రమే పెట్టుకొనక తదుచితధర్మముల నాచరించుచున్న కాంతలకు ఋతమతిత దోషము లేదు. ఈసోమద గంధర్వాంగన కావున మానవధర్మములతోఁ బనియే లేదు. మానవులకుం గూడ సామాన్యధర్మము విశేషధర్మములచేఁ బ్రతిహతములగు.

"యదహరేవ విరజేత్తదహరేవ ప్రవ్రజేత్."

అన్నశ్రుతివాక్యము భార్యయనుమతి యీయకున్న సన్న్యసింపరాదన్న సామాన్యశాస్త్రము నడఁచును. కావున నైష్ఠికబ్రహ్మచారిణులున్నను వారియం దీశాస్త్రము నన యింపరాదు. వయునాధారిణు లియరు నైష్ఠికబ్రహ్మచారిణులుగలరనుట సుప్రసిద్ధమే కదా. సత్ప్రవర్తనముగలిగి పరబ్రహ్మానుసంధాననిరతలగు స్త్రీరత్నము లిక్కాలమున లేకపోయిరిగదా యని మనము విచారింపవలసియున్నది.

"స్పృష్టమాత్రే తతః పాణౌ వికుబ్జా విగతజ్వరాః,
యుక్తాః పరమయా లక్ష్మ్యా బభుః కన్యాశతం తథా." ౨౩

బ్రహ్మదత్తుఁడు రాజు. ఆతఁడు కుశనాభునిపుత్త్రికలను బాణిగ్రహణముచేసినంతన వారికుబ్జత తొలఁగెను. వారిమనోజ్వరము నశించెను. ఏల? అనునది యొకప్రశ్నము. వాయుదేవుఁ డాగ్రహించి వారియంగముల నన్నింటిని గుజ్జెయించి వికృతిగనంజేసెను. బ్రహ్మదత్తుఁడు స్పృశించినంత యాబాధ తొలఁగి యథాపూర్వలావణ్యాదులు వారి కలవడెను. ఇందలిసారమేమనఁగా భగవత్తేజ మెవారియం దెక్కుడుగనుండునో యవారి కన్నియు సుసాధ్యములే.

"బ్రాహ్మేణ తపసా యుక్తం పుత్త్రమిచ్ఛామి ధార్మిక."

అని సోమద యనుగంధర్వి చూళి మునిని గోరియుండెను. అట్టి పుత్త్రుఁడే బ్రహ్మదత్తుఁడు. కనుక నతని తేజస్సపారము. దానికిఁ బ్రతిహతము లేదు. కావున వాయువుశక్తి నశించెను.

"తదను క్షాత్త్రాత్తేజసఃపరం బ్రాహ్మమేవమహో మహీయః."

అన్నమాట న్యాయమే యనక తప్పునా.

"తప ఇతి తపో నానశనాత్పరం యద్ధి పరం తపస్తద్దుర్ధర్షం,
తద్దురాధర్షం తస్మాత్తపసి రమంతే" తైత్తిరీయము ౪ ప్రశ్నము.

అన్నశ్రుతివాక్యముపరిఁ భావమును దృఢపఱచుచున్నది. కావునఁ దపస్సువలన నూతమగు బ్రహ్మతేజము దేవతలను దదుత్పాదకునిగూడఁ గదలించును. కావునఁ దపస్సు చేసి బ్రహ్మతేజము నార్జింపవలయును. అన్నింటికంటెఁ దపస్సధికము. దానికంటె యోగ ముత్కృష్టము. యోగాభ్యాసము లేక మనస్సు స్థిరతఁ గాంచదు. అది కుదురకయున్నఁ దపస్సు ఫలింపదు. కావుననే

"తపస్విభ్యోఽధికో యోగీ"

అని భగవంతుఁ డుపదేశించెను. కావునఁ దొలుత యోగము నభ్యసించి మనోనియమగతిలిగి తపస్సానరించి బ్రహ్మతేజస్సు సంపాదింపవలయును. అట్టిమహనీయుల దర్శనమాత్రమున సర్వభూతములు కృతకృత్యతం గాంచును. వేదాంతవాక్యము లుచ్చరించుచు ధనము నార్జించిన నధఃపతనమే కాని వేఱుగతి వారికి లేదు. చచ్చుమాటలుపన్యసించిన లాభము లేదు. శ్రమించి తపస్సానరింపవలయును. తపస్సనఁగా నుపాసనమని యర్థము. మంత్రపురశ్చరణమని సారము. దానికి యోగాభ్యాసము ప్రధానము.

"యోగీ యుంజీత సతతమాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః." ౧౦ గీత ౬ అధ్యా:

అన్న భగవదుక్తిని దలంపుఁడు. మేము యోగులమని ఛాయాపటములుతీయించి ప్రకటించుటయే వారు యోగులుకారని తెలిపెడిని. ఏలయనఁగా "అపరిగ్రహః" ద్రవ్యాదులను యోగి పరిగ్రహింపరాదని శ్రీకృష్ణమూర్తి యాజ్ఞాపించెను. ధనార్జనమునకే పాటుపడువారియోగము ధనయోగమే యన వలయును. కావున నట్టిదురోగములఁ దలంపక భగవద్గీతోక్తిని బాటించి యపరిగ్రహుఁడై యోగము నభ్యసించుచుఁ బరిశుద్ధాంతఃకరణుండై యుపాసన మొనరించి భగవంతునికృపకుఁ బాత్రులుకావలయుననియే యీభాగమునుండి నేర్చుకొనఁదగిన విషయము. ఇఁకఁ దరువాతివృత్తాంతము నాలకింపుఁడు.

విశ్వామిత్ర కౌశికీనదుల జన్మచరిత్రము.

* రామచంద్రా! బ్రహ్మదత్తుఁడు కుశనాభునితనయలం బెండ్లియాడి తనపురమునకుఁ బోయినపిదపఁ గుశనాభుఁడు పుత్త్రులం బడయంగోరి, దానికిం దగినయిష్టిని జేసెను. యజ్ఞము య్యదిసాగుచుండఁగా గుశుం డపు డాతనింగని కుమారా! సుగుణశాలి భవత్తుల్యుఁడుకొడుకు నీకుంగల్గును. వాఁడు గాధి యనుపేరం బరఁగు. వానిగాంచి నీవు శాశ్వతయశము నొందఁ గలవు. అని పలికి యతఁడు బ్రహ్మలోకమున కరిగెను. కుశుఁడే కుశనాభునితండ్రి. కొంతకాలమున కాతనికిఁ దనయుఁడు గాధి జన్మించెను. ఘృతాచియే యతనితల్లి. రఘునందనా! మహాధర్మాత్ముఁడగు నాగాధియే నాతండ్రి కుశవంశమునఁబుట్టినాఁడఁగావున

* ఇది ముప్పదినాల్గవసర్గమునుండి గ్రహింపఁబడినది.

గౌశికుఁడనై తిని. సత్యవతి నాజ్యేష్ఠసోదరి. సువ్రతయగునామె ఋచీకుని బెండ్లియాడెను. ఆమె సాధ్వీమతల్లి గావున శరీరముతోడ స్వర్గమునకుం బోయెను. అంతియగాక యామెకౌశికియను మహానదీరూపమున నున్నది. ఏలయందువో యీలోకులకు నైహికాముష్మికములు గలుగఁజేయంగోరి పావనసలిలములు గలిగిన మహానదియై హిమాలయము నాశ్రయించెను. ఆకౌశికి హిమాలయము నాశ్రయించినందున నేనును సోదరియందుఁగల వాత్సల్యము పెంపున నాకొండదండనే నెపుడును నివసింతును. ఆమె సత్యధర్మస్వరూపిణి యని నమ్ముము. నదులయం దామె మన్నెకెక్కెను. యాగముకొఱ కామెనువదలి సిద్ధాశ్రమమున కరుదెంచితిని. అందు నీతేజమునఁ గృతార్థుఁడనైతిని. మహాత్మా! ప్రసంగసంగతి నావంశము నుత్పత్తిని నాజన్మమును దెలిపితిని. నీవడిగిన యీదేశచరిత్రమును బోధించితిని. నే నీకథలు చెప్పుచుండఁగా రాత్రిలోఁ గొంత గతించెను. ఇఁక నిద్రఁ బొమ్ము. నీకు శుభము గలుగుంగాక. మేలుకొనియేయున్నఁ బ్రయాణమున కంతరాయము గలుగును. వృక్షములు పక్షులు గదలకయున్నవి. మృగపక్షులు హాయిగా నిదురించుచున్నవి. చంద్రోదయ మగుచున్నది. రేఁద్రిమ్మరులు తిరుగుచున్నవారు. అనఁగా నందున్నవారెల్ల విశ్వామిత్రునివంశమును దచ్చరిత్రమును మిగులం బొగడిరి. ఎల్లరు నిదురించిరి.

గంగాపార్వతులజననచరిత్రము.

* తెల్లవాఱుటయుఁ గౌశికుఁడు రామా! చక్కఁగాఁ దెల్లవాఱెను. లెమ్ము. నీకు మేలుగలుగుంగాక. పయనము

*ఈవిషయము ముప్పదిమైదవసర్గమునుండి సంగృహీతము.

సాగింతము. అనఁగానే లేచి రామమూర్తి సహోదరుఁడై కాల్యకృత్యములందీర్చి మునీంద్రా! పావనజలములుగల యీ శోణనదిజలము కొంచెమే కలిగి యిసుకదిన్నెలు గలిగియున్నది. నౌక యక్కఱలేకయే దీని నుత్తరింపవచ్చును. ఏత్రోవన దాఁటుదము? అని యడుగ నాగాధేయుఁ డీమార్గము మన కనుకూలమని మహర్షులు తోడరాఁగా నదినిదాఁటి యందందుఁ గనఁబడువనములను జూచుచుఁ బోయెను. మధ్యాహ్నము కాఁగావారెల్ల గంగానదిని దర్శించిరి ఆనదీవతంసము సకలజల విహంగములు చెలఁగుచుండఁ గన్నులపండువు చేయ నందుండి విడిదియేర్పఱచుకొని విధిగా స్నానము చేసి కృత్యములందీర్చిరి. హోమశిష్టమగు పావనహవిస్సును భుజించి దానితీరమునఁ గౌశికునిచుట్టును గూరుచుండిరి.

రామచంద్రుఁ డాగాధేయుం గని మునిచంద్రా! గంగా నది మూఁడుత్రోవలఁ బ్రవహించెనని వింటిని. ఆవిధము మీ వలన వినఁగోరెదను. ఈనది ముల్లోకముల నాచరించి సముద్రు నెట్లుచేరెనో తెలుపుమని ప్రశ్నించెను. మునియు నలరి యిట్లుత్తరము చెప్పఁబూనెను. హిమవంతుఁడను పర్వతరాజు గలఁడుకదా. ఆతని కిరువురుకొమరితలు గలరు. ఆయి ఱకుఁ దల్లి మనోరమ. ఆమనోరమయం దాపర్వతరాజు జీగంగను జే దుహితగాఁ గనియెను. ఆతనికే యుమ యనునామె ద్వితీయ పుత్రిక. దేవతలు సత్కారార్థము గంగాదేవి నిమ్మని వేఁడిరి. త్రిలోకహితముపొంట గంగ నొసంగెను. ఆనది స్వేచ్ఛగాఁ బ్రవర్తించునది. త్రిలోకపావని. రెండవకన్య యగు నుమ తపస్సు చేయఁబూనెను. శివు నుద్దేశించియే యావ్రత మూనెను.

ఆమెను మహేశ్వరునకు నిల్లాలుగా నిచ్చెను. గంగయును మఱియు నక్కసెల్లెండ్రు. మూఁడుమార్గములఁ బ్రవహించు గంగ మొదట నాకాశమునఁ బ్రవహించినకథ యిది. ఆమెయే స్వర్ణది, మందాకిని, లోకపావని యనియు నెఱుంగుము.

పార్వతీచరిత్రము.

* ఆకథను విని మహాత్మా యని సంబోధించి యారామ లక్ష్మణులు భూమియందును స్వర్గమునందును గంగకుఁ గలిగిన విఖ్యాతిని దెలుపుము. త్రిపథగ యనుపే రెట్లుగల్గెను? ఆమె చేసిన మహాకార్యము లేవి? అని యడిగిరి. ముని యిట్లు బదులు చెప్పెను. మహానుభావుఁడగు శంకరుఁడు పార్వతిని బెండ్లియై సంతోషమున నుండెను. వారివిహారము శతవత్సరములుసాగెను. కాని కుమారోదయము కాదయ్యెను. బ్రహ్మాదు లీదంపతులకుఁ గలుగుమహాభూతమును భరింప నెవరు సమర్థులగుదురు? అని తల్లి శివునికడ కరిగి నమస్కరించి ప్రసన్నుఁడవుకమ్మని వేఁడిరి. శంకరా! నీతేజస్సంభూతుని లోకములు దాల్పఁజాలవు. కావున నీవు దేవింగూడి తపస్సుచేయుము. త్రిలోకక్షేమకరమగు నీరేతస్సు నీవే భరింపుము. అంతియు వదలకుము. అన నట్లే యగుంగాక యని మఱియు వారితో నిందుఁ గొంత స్థాన చ్యుతిం గాంచెను. కాన దానిని వదలుదు. అతు[illegible]మమఁగు దాని భరింపఁజాలువాఁ డెవఁడు? అన వారు ప్రభూ! దాని భూమి భరింపఁగలదనిరి అంత నీశ్వరుఁ డద్దానిని వదలఁగా నది భూమింగల పర్వతారణ్యముల వ్యాపించెను. దేవతలు తల్లి

* ఇది ముప్పదియాఱవసర్గమునుండి గృహీతము.

యగ్ని దేవుం గాంచి తొలుత నతఁడు భయంపడఁగా నెట్లో సమ్మతింపఁజేసి నీవు వాయువుంగూడి యీ రేతస్సునఁ బ్రవేశింపు మనఁగా నతఁ డట్లుచేయ నదియొక పర తమయ్యెను. శ్వేత వర్ణముగ నాకొండ వెలింగెను. పిదపఁ గాలపరిపాకవశమున నయ్యది శరవణమయ్యెను. అందుఁ గృత్తికాతనయుఁడు న . సంభవుఁడు నగుకుమారుఁడు గలిగెను. దేవత లాదంపతుల సంతోషమునకుఁ గొంత భంగము గావించినందులకై వేఁడు కొనుచు వారిం బూజించిరి. కాని పార్వతీదేవి దేవతలం గాంచి నాసంతోషమును జెఱచితిరి. కాన దానికిం బ్రతిఫలం బనుభ వింపుఁడని జలములఁదీసికొని మీ కీపాపమువలన భార్యల యందు సంతానము కలుగదు. మీభార్యలు నేఁటినుండి వంధ్య లగుదురని శపంచెను. భూమీ! నీ వొక్కరూపమునఁగాక నానావిధాకృతులుగలిగి బహురాజులకు భార్య వగుదువు. నీవు కొడుకులవలని సుఖము నొందకుండుదువు. అనియు శాపం బిచ్చెను.

దేవత లాశాపమును విని సిగ్గుపడి విన్ననై యుండు శంక రుఁడు తనలో దేవీశాపము మరల్పరాదు. వీరిదుఃఖము చూడఁ దరముకాదు. అని యూహించి దేవింగూడి వరుణపాలితదిక్కునకే కరిగి యచట హిమవదుత్తరపార్శ్వ మునందు నొకశిఖరమునఁ దప స్సమాధి నుండెను. ఇదియే పార్వతీవృత్తాంతము. ఇఁక గంగా తరంగిణీమహత్త్వ మును గుమారోత్పత్తియు సవిస్తరముగా నెఱింగించెదను. మీరిరువురు సావధానులరై వినుండని యిట్లు పలికెను.

కుమారసామిపుట్టుక.

* పూర్వము శివుఁ డిట్లు తపస్సు చేయుచుండుతఱి దేవతలు తమసేనాధిపతి తగినవాఁడు లేకుండుటంజేసి యతనిం బడయువాంఛమై బ్రహ్మకడ కరిగి మ్రొక్కి మీరు మున్ను మాకు శంకరుని సేనాధీశునిగా నుండఁజేసితిరి. కాని యామహాదేవుఁ డందుల కంగీకరింపఁడు. భగవంతుఁడగు నాశంకరుఁ డిపుడు హిమాలయమునఁ దపస్సు చేయుచున్న వాఁడు. లోకహితార్థ మిపు డొనరింపఁదగు కార్యము నొనరింపుము. అని ప్రార్థింపఁగా బ్రహ్మయు నిపుడు శివుఁడు మహోగ్ర తపస్సొనరించెడిని. కాన నాతని మరలింపఁ దరముకాదు. అనిపలికి మఱియు నిట్లనియె. పార్వతీదేవి దేవతలకు నిజపత్నులయందు సంతతికలుగవని శపించెను. కాన మీపత్నులయందు సంతతి మీకుం గలుగదు. ఆశాప మమోఘము. ఇఁక గతియేమనుదు రేమో వినుఁడు. ఆకాశగంగయం దగ్ని యొకపుత్రునిం గాంచును. వాఁడు శత్రునిషూదనుఁ డగును. అతఁడే దేవసేనాపతియు నగును. గంగపైఁ బార్వతికిఁ గోపమురాదా యందురేమో గంగ యామెకుఁ దోఁబుట్టువుగాన నామె యందుఁగల ప్రీతి చేత నాతనయుం గైకొనును. సంశయ మొందకుఁడు.

అనుటయు దేవతలు ధను లమని తమ్ముం దలంచుకొనుచు సెలవుగొనిపోయి హిమాలయశిఖరమునకుం జని యత్తేజమునందు మూర్త్యంతరమున నిమిడియున్న యాదేవుని దర్శించి యగ్నిదేవా! గంగయందు నీవలరించిన తేజమును విడుము. అని యాజ్ఞాపించిరి. అతఁ డందుల కంగీకరించి గంగా

* ఇది బాలకాండమున ముప్పదియేడవసర్గమునుండి సంగ్రహీతము.

దేవికడ కరిగి దేవీ! నీవు గర్భమును దాల్పుము. ఇది దేవతాప్రీతికరమగు కార్యము. అనిపలుకఁగా నాదేవి దివ్యస్త్రీరూపము దాల్చెను. అగ్నిదేవుఁడును దదీయలావణ్యాతిశయమునుగాంచి యచ్చెరువంది సాంగములనుండి యాశివరేతస్సును వదలెను. దానిచే నామె యొడలుతడిపెను. ఆతేజము తన్ను దహింపఁగా గంగ తత్తఱపడి యగ్నింగాంచి దేవా! దీని నేఁదాల్పనోపను. ఇది వృద్ధినొందుటెట్లు? అనఁగా నాయగ్ని యిదె హిమవత్పర్వత పార్శ్వమున విడువుమనఁగా నామెయుఁ దద్రేతస్సును వదలెను. ఆశోణితరేతస్సులు బంగారువెండియు నయ్యెను. అందలి క్షారమువలననే రాగియు నల్లనియినుమును బుట్టెను. అందలిమలము తగరము సీసము నయ్యెను. ఇట్లారేతస్సు భూమింబడి నానాధాతువులుగా వ్యాపించెను. అంత నారెల్లువనమంతయు దానిప్రకాశమున బంగరుమయ మయ్యెను. ఆనాఁడు పుట్టినవిగాన బంగరు జాతరూపనామము గలవయ్యెను. ఆవనమందలి తృణతరులతాదులన్నియు హిరణ్మయము లయ్యెను. అంత నందుండి కుమారుఁడు సంభవించెను.

కుమారోదయము కాఁగా నింద్రాగ్నిప్రభృతిదేవతలరుదెంచి కృత్తికలం బిలిచి మీరు పాలిచ్చి యీకుమారుని రక్షింపుఁడనఁగా వారలా దేవతలతో నీశిశువు మాకెల్లఁ బుత్త్రకుండయ్యెడుంగాక యని సమయము గావించుకొని యాశిశువుం బెంచిరి. దేవతలొక్కమాటఁగా నీకుమారుఁడు కార్త్తికేయుం డనం బ్రసిద్ధిఁ గాంచునని పలుకఁగా నాకృత్తికలు హర్షించి యాపాపనిం గైకొని జలకమార్చుచు మఱియుం జేయందగిన యుపచారములనెల్ల నొనరించి పెంచిరి. గర్భస్రవ

మునుండి పడినవాఁడుగాన నతఁడు స్కందుఁడని యాహ్వయ మిడిరి ఆఱుమోములు ధరించి యాయాఱుగుర స్తన్యము త్రాగి నందునషణ్ముఖుఁడయె. క్రమక్రమమున నాకుమారుఁడు పెరిగి శివవీర్యజనితుం డగుట దురారవీర్యంబున రాక్షసులం జెండాడెను అంత నగ్నిప్రముఖులగు దేవతలు తమసేనలకెల్ల నధిపతిగా నభిషేకించిరి. శ్రీరామా! గంగాచరిత్రము నడిగితివి ఈకుమారవృత్తాంతమే గంగాచరిత్రము నగు. కుమారస్వామి కెవ్వారు భక్తులగుదురో వా రాయుష్మంతులై పుత్రపౌత్ర సహితులై స్కందలోకమును బ్రాపింతురు.

మహాశయులారా! ఈభాగములనుండి యనేకనీతులను గ్రహింపవలసియుండును. ఇం దనేకరహస్య విషయములు కలవు. కుశనాభుఁడు యజ్ఞము చేయుచుండఁగాఁ దండ్రి బ్రహ్మలోకము నుండి వచ్చి

"పుత్ర తే సదృశః పుత్రో భవిష్యతి సుధార్మికః,
గాధిం ప్రాప్స్యసి తేన త్వం కీర్తిం లోకే చ శాశ్వతీమ్. 3
ఏవముక్త్వా కుశో రామ కుశనాభం మహీపతిం,
జగామాకాశమావిశ్య బ్రహ్మలోకం సనాతనమ్." ౪

ఇట్లు పలికి తననివాసమున కరిగెను. మృతుఁ డగుకుశుఁడు బ్రహ్మలోకమునుండి వచ్చి వరమిచ్చి మరల శాశ్వతమగు బ్రహ్మస్థానమున కరిగె ననువిషయము విచారింపఁదగినదియే. ఎన్నియో సందియము లిందుఁగలవు. వానిం దడవక సమాధానము వ్రాసెదను.

ప్రతికార్యమునకు సుకృతము దుష్కృతము తోడు పడును. దుష్కృతఫలము నెడఁబాసినఁగాని సుకృతఫలము

నొంద నవకాశములేదు. కర్మము మానవు నదృశ్య పాశముల బంధించి యాడించుచుండును.

"న హి కశ్చిత్ క్షణమపి జాతుతిష్ఠత్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః. ౫ ౩ అధ్యా.
కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోఽస్త్వకర్మణి. ౪౭
యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ,
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే." ౪౮. గీత. ౨అ.

ఇందు మొదటి గీతావాక్యము పైయమును దెలుపును. తక్కినవి కర్మముచేయుటకే యధికారముగాని ఫలములయం దధికారములేదు. యోగము నభ్యసించి కర్మముల నాచరింపవలయును. యోగమనఁగా సమత మేకదా యనుహితమును బోధించును. కావునఁ గర్మము గహనమని తేలును. అదృశ్యపాశములకుఁ దగులుకొనిన ప్రాణి స్వతంత్రుఁడనని కర్మము చేయును. అది ప్రాక్సుకృతసహాయము గలదగుచో సత్ఫలముల నొసంగును. ఆస్థితియం దాప్రాణి తనపౌరుషమున సమార్జించిన వానినిగా నాఫలములను దలంచును. అంతియకాని కర్మము బలవత్తరమని తలంపఁడు. దుష్కృతఫలములు నిట్లే యని తలంపవలయును.

కుశనాభుఁడు పుత్త్రసంపత్ప్రతిబంధకమగు కర్మము నొనరించెను. దానిపరిణామకాలమున సత్కర్మానుష్ఠానమున నూహ కలుగును. అప్పుడు ప్రతిబంధనివృత్తికరకర్మము నొనరింపఁ బూనును. ఈయూహ కలిగించునది యభిముఖమగు సత్కర్మమే. ఆకర్మమే భావనాబలము ననుసరించి యొక్కనిమూలమున

ఫలము గలుగఁజేయును. ఈనియమము ననుసరించి కుశనాభుని భావన పితృపాదులయం దుండుటంబట్టి కుశునిం బ్రోత్సహించి తోడితెచ్చి వరము నిప్పించెను. ఆకాలమునకుఁ బ్రతిబంధ కర్మము తొలఁగవలసియుండెను. కావున నాసత్కర్మము ఫలమునీయఁ బూనెను.

మృతినొందినవా రెందుండురనునదియు నొక ప్రశ్నము. దానికి నిటఁ బ్రసక్తి కలదు. మృతుఁడుసుకృతవిశేషమున స్వర్గాది లోకములనొందును. సత లోకమనునదియొకటికలదని యందుఁ జేరినవారు మరలరని పురాణములు తెలుపును. దీనితత్త్వ మేమనఁగా నెందుఁగాని శాశ్వతమగులోక ముండదు. ఫలాభి సంధిగల సత్కర్మవిశేషములవలన నణిమాదిసిద్ధులు లభించును. ఆయవికలవారు నేచ్ఛగాఁ దిరుగఁగలరు. అట్టివారు చంద్రాది లోకములయందుఁ దిరుగుచుందురు వారలే కర్మము పురి కొలుప నరుదెంతురు. వారివరమునఫలముగలిగినట్లు తోఁచును. ఇదియే సిద్ధాంతము. బ్రహ్మలోకము లేదని భావముకాదు. అది శాశ్వతముకాదు. అనేకబ్రహ్మాండములలో నదియు నొక్కటి. అభిజిన్నక్షత్రమే యాలోకము. కొన్నికర్మములను జేసినవారు కొన్నిలోకములలోఁ జరింతురు. కుశుఁ డుత్కృష్టసత్కర్మము చేసినకతన బ్రహ్మలోకమునకుఁబోవఁజాలెను. కుశనాభసత్కర్మ ప్రోత్సాహితుఁడై వచ్చి వరమిచ్చి పోయెను. ఆవర మాతని కర్మమే యాతనినోటఁజెప్పింప వెలువడినదని యెఱుంగవలయు. కావుననే భగవంతుఁడు శ్రీకృష్ణమూర్తి "గహనా కర్మణో గతిః" అని యర్జునునకు బోధించెను. అంతియగాక "మాఫలేషు కదాచన" అనియు హెచ్చరించెను. కావునమనముకర్మసిద్ధాంత

మును జక్కఁగా నెఱుంగవలయును. అది యెఱింగినఁగాని యహంకారము నశింపదు. అదినశించినఁగాని మనస్సు నిర్మలము కాదు. అది లభించినఁగాని భక్తిమార్గము తోఁపదు. కావునఁ దొలుదొలుతఁ గర్మప తి నెఱుంగవలయును. ఈసిద్ధాంతము నెఱింగినచో నీలాటిశంక లుండవు. సర్వము చక్కఁగాఁ దోఁచును.

"పూర్వజా భగినీ చాపి మమ రాఘవ సువ్రతా,
నామ్నా సత్యవతీ నామ ఋచీకే ప్రతిపాదితా. ౭
సశరీరా గతా స్వర్గం భర్తారమనువర్తినీ,
కౌశికీ పరమోదారా ప్రవృత్తా చ మహానదీ. ౮
దివ్యా పుణ్యోదకా రమ్యా హిమవంతముపాశ్రితా,
లోకస్య హితకామార్థం ప్రవృత్తా భగినీ మమ. ౯
తతోఽహం హిమవత్పార్శ్వే వసామి నియతస్సుఖం,
భగిన్యాం స్నేహసంయుక్తః కౌశిక్యాం రఘునందన." ౧౦

అను నీభాగము నించుక తడవుదము. సత్యవతి విశ్వామిత్రుని జ్యేష్ఠసోదరి. ఋచీకమహామునిభార్య. పరశురాముని కులపూర్వజుఁడు ఋచీకముని. ఆమె భర్తంగూడి సశరీరముగా సురపురి కరిగెను. భూలోకమున మహానదియై ప్రవర్తిల్లెను. హిమాలయప్రాంతమున నానది కౌశికి యను ప్రఖ్యాతినొంది ప్రవహించును. లోకహితమును గోరియే యట్లు నదియైనది. భగినియందుఁగల ప్రీతిచేత విశ్వామిత్రుఁడు హిమవత్పార్శ్వమునందే నిరంతరము తపస్సొనరించుచుండును. అను నీకథ విన్నంతనే యద్భుతముగాఁ దోఁపకపోవదు. దీనితత్త్వ మీలాగున గ్రహించిన నట్టిశంకల కవకాశము గల్గదు.

మహాత్ములు నిరంతరము పరోపకారమే తపస్సుగా భావింతురు. పెక్కండ్రకు నా సత్కార్యము చేయుచు నుండుటయే యిష్టముగా నుండును ఉపకారము చేయువారలలో నదులు ప్రధానములు. ప్రపంచజీవనమున కాధారములు నదులే. కావుననే నదీస్నానము ముఖ్యమందురు. ఏల? పరమపావనపరోపకార గుణవంతుల సంసర్గము మంచిదిగదా. అందువలన నట్టిగుణముగల నదులజలము సోకుట మంచిదనియే భావము. మలనిర్మోచనార్థమేమైన నీజలమైన నొక్కటియే. అట్లుగాక మలనిర్మోచనమునకన్న సాధుసంగతి సంసారమలముక్తికిఁ గారణమన్న యభిప్రాయము చేత నదీజలముల మునుంగుట విశేషఫలదమని భావించి పెద్దలు తీర్థోదకము మహాపవిత్రమనిరి.

ఈనియమము ననుసరించియే కొన్ని నదులని కొన్ని మహానదులని పేరుపొందినవి. ఏనదివలన లోకమునకు విశేషోపకారము గలదో యది యుత్తమోత్తమ మగును. అందును గొన్ని ప్రధానస్థానము నాక్రమించెను. అవి పండ్రెండుగాఁ బరిగణింపఁబడియెను. వానియందే యేటేట నొకవిశేషము కలదనియు, నది యీ కాలముననే యనియు జ్యోతిశ్శాస్త్రము తెలుపుచున్నది. దీనిసార మేమనఁగా ప్రతిఫలమును గోరక తనవలన మేలు జనులు పొందవలయు ననువాంఛ ప్రధానము. అదిగలవారు మహాత్ములు. సత్తపస్సులు పరోపకారమునకు సమానములగును. అనఁగాఁ దపస్సారము పరోపకారము సమానముగాఁ దూఁగునని గ్రహింపవలయును. వృక్షములు నదులు పరోపకారమునకు నుదాహరణములు. మానవుఁడవ్వాని నుదాహర

ణములుగాఁ గైకొని ఫలాభిసంధిరహితముగా సత్కర్మములఁ బరోపకారా మొనరింపవలయునని యెఱింగి యట్లు చేయవలయును. ఈవిషయము నెఱింగించుటకే శ్రీరామమూర్తి ప్రశ్నించెను. భగవదభిప్రాయ మెఱింగి విశ్వామిత్రుఁడు పరోపకారమునకే తనతపస్సునంతయు దారవోసినమహాత్ముఁడు కావున నడుగకపోయినను శ్రీరామకృతప్రశ్నసార మిదియే యని నమ్మి తనకుటుంబగాథను దెల్పెను. మహాత్ములహితబోధము లిట్టివిగనే యుండునని మనము విశ్వసించి యారీతి నభ్యసింపవలయును.

కౌశికీనదిగా నున్నసత్యవతి ప్రపంచమునకు మహోపకారము చేయఁబూని భర్తృనాజ్ఞ నొంది హిమాలయప్రాంతమున నున్న జలసమృద్ధి సరదా గలిగియుండునని తలంచి నదీరూపమున నందుండెను. నదికి మూలకారణ మేదియని యెఱింగినముని విశ్వామిత్రుఁడు గాన సౌభ్రాత్రృత ముపెంపున నానది చెంతనుండి తపస్సు చేయుచుండును. నదీప్రాంతమునఁ గొందఱకు నది స్త్రీరూపమునఁ గనంబడుట కలదు. ప్రాక్తనసంబంధ మేదియో వారలకు నుండుటంబట్టియే యట్లగపడుట యని మన మెఱుంగవలయును. కొన్ని వృక్షముల క్రిందఁ గూరుచున్న వారిలోఁ గొందఱకే రోగశాంతి యౌషధము లేకయే కలుగును. ఏల? అనఁగా నావృక్షముగనున్న ప్రాణికి నీరోగికిఁ బూర్వ సంబంధముకలదు. కావున నావృక్షచ్ఛాయ యాతనికే మిక్కిలి యుపకారము చేయును. ఒక్కయుదాహరణముఁ జూడుఁడు. ఇరువురు కలహించుచుందురు. మన మందుఁ గూరుచుండి యాబాహుయుద్ధమును జూచుచుందుము. ఆయిరువురును మనకుఁ

గ్రొత్తవారే. వారిలో నొక్కఁడు గెలుపొందవలయునని కొంద ఱూహింతురు. వా రూహించినవాఁ డోడినచో వారి కించుక పరితాపము కలుగును. రెండవవాఁడు గెలువవలయునని మఱి కొందఱు కోరుదురు. ఆతఁ డపజయమునొందినచో నీకోరిన వారలకు మనఃకష్టముగలుగును. ఏల? అనఁగాఁ బూర్వజన్మమున నందొక్కనితో సంబంధమందుఁ గూరుచున్న మనలోఁ గొంద ఱకుఁ గలదు. ఇంక నొక్కనితో మఱికొందఱకు సంబంధము కలదు. ఆకారణముననే వారిరువురుఁ గ్రొత్తవారైనను జయా పజయము లొందిన మనకు లాభనష్టములు లేకుండినను హర్ష సంతాపములు గలుగుచునే యుండును. ఇది యనుభవసి మే. కావునఁ బ్రాక్కర్మగతుల నెఱుంగవలయును. మనలోఁ గొందఱ కీహర్ష సంతాపము లుండవు. ఎవ రు గెల్చినను ఓడినను వారికి సంబంధ ముండదు. ఏల? వారికి వారిలో నొక్కనితోడంగూడ సంబంధము లేదని యెఱుంగవలయును. ఈయనుభవమే మనకుఁ బ్రాక్కర్మగతి నెఱిఁగించుచున్నది. ఈవిషయ మనత మని యెవ్వ ఁ డనఁజాలఁడు. ఎల్లరకు నిది యనుభవసి మే. కాని కర్మ గతి యిట్టిదికదా యనిమాత్రము మన మూహింపము. అదియే మనకుం గలయజ్ఞానము. ఇప్పట్టున నీగాథ మనకుఁ గర్మసిద్ధాంత మును బోధించినది. దీనిని మనము చక్కఁగాఁబరికింపవలయును. మనస్సున నీసిద్ధాంతము నాటినయెడల నీగాథ విచిత్రమనికాని, యసంగతముగా నున్నదనికాని తోఁపదు.

"ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వై రపి ముముక్షుభిః,
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతం." ౧౫ గీత ౪ అ.

అన్న శ్రీకృష్ణపరమాత్మోపదేశము కర్మ మచళ ము చేయఁదగి నదని బోధించును. దానిగతి దురవగాహమని "గహనా కర్మణోగతిః" అన్న హరివాక్యము బోధించును. ఇంచలి కర్మసిద్ధాంతమును మన మెఱుంగుటయేకాక పరోపకారమే సకలతపఃఫలసారమని యెఱింగి సర విధముల నద్దాని నభ్యసింపవలయును. అదియే భగవంతునిపాదారవిందముల చెంతకుఁ చేసికొనిపోవు సన్మార్గము. శ క్త్యనురూపముగా నన్న నీతిని మఱువరాదు. మనవలన నీపని యగునా యని భయంపడరాదు. మనకు శక్తి ననుసరించియే యుపకారము చేయవలయును. ప్రతిష్ఠామాకార్యము చేయరాదు. అది వ్యర్థ మగును. శ్ర గలిగి యదియే భగవదారాధనమని భావించి భూతదయాది సద్గుణములుగలిగి చేతనైనయంత యుపకారము చేసినచో నాపరమకారుణికో _ ముఁడు మనలఁ బ్రేమించును. ఇదియే యిందుఁగల సారము.

"నిష్పందా స్తరవస్సర్వే నిలీనా మృగపక్షిణః,
నైశేన తమసా వ్యాప్తా దిశశ్చ రఘునందన." ౧౫

ఇందలివిశేష మేమనఁగా వృక్షములుకూడఁ బ్రాణికోటిలోఁ జేరినవని మనవలెనే వానికిఁ గర్మములు కలవని వానిని బాధించుట మహాపాపకార్యమని యెఱుంగుటయే.

"అంతస్సంజ్ఞా భవంత్యేతే సుఖదుఃఖసమన్వితాః."

అన్న ప్రాక్తనో _ యిందులకుఁ బ్రమాణము.

"హింసౌషధీనాం స్త్ర్యాజీవోఽభిచారో మూలకర్మ చ,
ఇంధనార్థమశుష్కాణాం ద్రుమాణామవపాతనమ్. ఇ 3. మను ౧౧అధ్యా.

ఫలదానాం తు వృక్షాణాం ఛేదనే జప్యమృక్శతమ్,
గుల్మవల్లీలతానాం చ పుష్పితానాం చ వీరుధాం." ౧౪౨

మను ౧౧ అధ్యా.

ఈస్మృతియు వృక్షలతాచ్ఛేదనము హింసగాఁ దెలుపుచుఁ బ్రాయశ్చిత్తమును బోధించెడిని. ఎండిపోవనివృక్షముల నింధనార్థము ఛేదించుట యుపపాతకమని తెలుపుచున్నది. వృక్షములు నిదురించుచున్నవనియు నంకురించి పక్షులు శయనించుచున్నవని యీవాక్యము మనకు బోధించుచున్నది. వృక్షములకు నిద్ర గలదా యని యచ్చెరువుపడువారల కిప్పటిపరిశోధకుల యనుభవ ముపదేశకము కాఁగలదు. మానవులకువలెనే వృక్షములకు సకర్మములు గలవని పరిశోధకులు చాటుచున్నవారు. ఈ విషయమును మనపూర్వులు మున్నే తెలిపిరి. వానిని నమ్మనివారల కిహపరములు లేవనుట నిశ్చయము. ఇప్పటివారల పరిశోధనములనైన నమ్మి వీనినే మనవారు మున్నే తెల్పిరే యని యెఱింగిన నుత్తమమే. కావున వృక్షములను బూజించుట యవివేకమని భావింపక వాని కించుకయైన బాధగలుగనీయక వానిం జూచి మనముకూడఁ బరోపకారము నేర్చుకొని వానియెడల గురుబుద్ధిఁ గనఁబఱచుచు నుండవలయును.

గంగానది హిమాలయపుత్త్రిక. దేవతలు లోకహితముగు గోరి యద్దాని నడిగిరి. హిమవంతుఁడా దేవతల కొసంగెను.

"దదౌ ధర్మేణ హిమవాం స్తనయాం లోకపావనీం,
స్వచ్ఛందపథగాం గంగాం త్రైలోక్యహితకామ్యయా." ౧౫

తెంపలిసారము వినుఁడు. ఏనది యెచ్చోట నుదయించునో యది జనకస్థానము. కావున గంగానదికి హిమవత్పర్వతరాజ

తంత్రియయె ను. పర తుఁ డనఁగా దాని యధిదేవతయని యము. అంతియకాని పాషాణవ్రాతము కాదు. ఆయభిప్రాయముచేతనే మనవారు పరతము పూజ్యమనిరి. ఏది లోకోపకారము చేయునో యది దేవతయని యార్యులసిద్ధాంతము. దానిని భగవంతునిగా భావించి పూజింపవలయునని వారియాశయము. దీనిని గాదనువారు జ్ఞానవంతులా యనియుఁ గొందఱందురు. ఆస్తికు లెవరును గాదనరు. ఆస్తికాభాసులన్ననుగాదువయేమి! దేవతలు గంగను గొనిపోయిరనఁగా మూర్ధాధస్సమభాగముల నానదిని బ్రవహింపఁజేసి దానివలని యుపయోగముల వారికిఁ గల్పించిరని భావము. ఈయమునే "త్రైలోక్యహితకామ్యయా" అనువాక్యము తెలుపుచున్నది. స్వర్గమున జలము లేదనియా గంగను సికొనిపోవుట. కాదుకాదు. మనుభూములకుంగూడఁ బ్రవహింపఁజేసిరనియే దీనిభావమని కొంద ఱనిరి. అదియుఁ గాదనరాదు. దేవత లెపుడు మానవులయోగక్షేమముల నరయువారలు. కావున నాగంగానదిని లోకమున వ్యాపింపఁజేసిరని దీనిసారము.

పార్వతి హిమవంతునకు రెండవకొమరిత. ఈమెచరిత్ర మీఘట్టమున గంగాచరిత్రము సంపూర్ణముగాఁ దెలుపుటకే ప్రసంగసంగతిగఁగాక యవసరమే యగుటఁ జెప్పఁబడినది. దీని నుండి తెలియఁదగినవిశేషములు పెక్కులు గలవు. సావధానులరై వినుండు.

"దృష్ట్వా చ స్పృహయా దేవీం మైథునాయోపచక్రమే.
శితికంఠస్య దేవస్య దివ్యం వర్షశతం గతమ్,
న చాపి తనయో రామ తస్యామాసీత్పరంతప."

అని మూలమునఁ గలదు. సతీదేవి యోగవిసృష్టదేహ కాఁగా శంకరుఁడు దక్షిణామూర్తియవతారముననుండి మరల నాసతీదేవి హిమవంతుని తనయగా నావిర్భవింప వివాహమాడెను. స్మాత్మవధువుగా నటించుచున్న యాసనాతనధర్మపత్ని యింప్పి తమెఱింగి సంతోషాంబుధి నోలలాడింపఁబూనెను. ఆకాలము దేవమానమున నూఱువత్సరము లయ్యెను. కాని సంతానము కలుగలేదు. అనునీవిషయము పాఠకులకుఁ దొలుత జుగుప్సను గలిగింపకమానదు. అందుఁ గలత మెఱింగిన నాజుగుప్స మహానందముగా మాఱును. ఎట్లనఁగా నాలకింపుఁడు. మైథున మనఁగా

"ఇయమంబా జగద్ధాత్రీ పురుషోఽహం సదాశివః,
పంచపంచాత్మత్స్వర్థం మైథునం క్రియతే తరాం.
ఇతి మంత్రానుభావస్యేన్మథనా క్రియతే యది,
తావుభౌ పుణ్యకర్మాణౌ న దోషో విద్యతే తయోః."

అని బ్రహ్మాండపురాణోత్తరభాగమున లలితాఖండమునఁ జెప్పఁబడినట్టిదే యని యెఱుంగవలయు. లోకాభివృద్ధికొఱకు మేమిరువురము ప్రవర్తింతుము. ఇరువదియైదుతత్త్వముల తృప్తికొఱకుగా మేము సంచరింతుము అను నీమంత్రము నవఁగా రహస్యము (తత్త్వమును) సదా భావించుచు నుండవలయును. ఆదంపతులే పుణ్యకర్ములు. ఏదోషము వారికిం గలుగదు. అనుదీనిసార మేమనఁగా "ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః" అన్నశ్రుతివాక్యము ననుసరించి యీ ప్రకృతిప్రతికృతిని గైకొని పురుషప్రతికృతిగ నున్న నేను ప్రవృత్తిమార్గమునఁ బ్రవేశించితిని. అన్నభావన యేదంప

తులమనస్సుల నిలుచునో వారే పుణ్యకర్ములు అన్న యీనియ
మము ననుసరించి పరమేశ్వరుఁడు నదిత్రియుఁడునగు నాశంక
రుఁడు పార్వతీనామమునఁ బరఁగు ప్రకృతింగూడి లోకప్రవృ_
నంగీకరించెనని యము. శంకరుఁడు సర్వదా మహార్షుల కుపనిష
దర్థముల నుపదేశించుచు నుండువాఁడు. సాభిన్నయగు ప్రకృ
తియే తనక దేహముగాఁ గనఁబడనుండు మహాత్ముఁడు. కావు
ననే యర్థనారీశ్వరుఁ డనఁబరఁగెను. అట్టిశంకరుఁ డుపనిష
ష్టినిమాని లోకాచారప్రవృత్తినిగనుఁగొనఁబూనెనని భావము.
అనఁగా లోకప్రవృత్తి యెట్లున్నదని తలంచెనని సారము.
ఆకాలమత ల్పమైనను లోకవృష్టిం బరికింపఁగా శతసంవత్సర
ములుగాఁ దోఁచెను. సంతానము కలుగలేదనఁగాఁ దదేకవృ
లోకమును బరికింపఁదయ్యెనని సారము. ఇట్లే మనము గ్ర
హింపకపోయినచో విష్ణువక్షస్థలాలయ యగు లక్ష్మినిగుఱిం
చియు, బ్రహ్మముఖవర్తినియగు శారదనుగూర్చియు విపరీత
ముగా భావింపవలసివచ్చును. లక్ష్మిదేవి విష్ణుమూర్తిభావము
నెఱింగి ప్రవర్తించుననియు, శారద బ్రహ్మవాగ్రూపమునఁ బ్ర
వర్తించుననియు నెఱుంగందగు. ఈముగ్గురును మహాప్రకృతి
యొక్కఛాయలు. ఈమూవురుపురుషులును బరమపురుషుని
ఛాయలు. కావ్యమా ప్రకృతిపురుషులు రూపములు ధరిం
చిరనిభావము. ఇదియే మన మెఱుంగఁదగినది. లక్ష్మి వక్షమున
నుండు ననఁగా విష్ణువు గుండియలప్పటఁ గూరుచున్నదనియు
సరస్వతి బ్రహ్మముఖముల నున్నదనఁగా నొకముఖమునఁ గాళ్లూని
యొకమోమునఁ జేతులుంచి వేఱొక్కవదనమున వీఁపు తా
యింకొక్కముఖమున శిరస్సునిచి పరుండుననియుఁ, బా

శంకరుని సగము దేహమున నున్నదనఁగా నొకచేయి యొక కాలు. ఒక్కకన్ను నను రీతిగాఁ బంచుకొనియున్నదనియు మనము తలంచినచో నంతకంటెఁ దెలివితక్కువ వేఱుగ నుండదు. పురాణార్థముల నీలాగు గ్రహింపరాదు. పైరీతిగా మనము భావించినచో నాముప్పదు పతివ్రతలగుదురా? పూజ్యులగుదురా? ఉపాస్యలగుదురా? అట్టివారికరుణం గోరఁదగియుందురా? ఇందేదియు నుండదు. కావున నిన్నిశాస్త్రము లిన్ని పురాణము లిన్నియితిహాసములును బైరీతిగా మన మ మును గ్రహించిన నసంగతములనవలసివచ్చును. ఇంతయేల. సకల శ్రుతులు వ్యర్థము లనవలసివచ్చును ఇట్టి దుష్టా కల్పనలకంటె మనము చక్కనియర్థము గ్రహింపఁజాలకపోయితిమని తలంచుకొన్న నొక్కబాధయు నుండదు. అల్పబుద్ధులమై వేదశాస్త్ర ప్రముఖముల దూషింపరాదు.

ఇట్లు కొంతకాల మాపరమేశ్వరుఁడు లోకప్రవృత్తిని బరిశీలించుచుండఁగా దేవత లీవిధ మెఱుంగక కేవల స్వార్థపరులై బ్రహ్మకడకుంబోయి శంకరునకుఁ గలిగినతనయునివలననే కడుమూడకయుండఁజేయఁ బ్రా ంచిరి. బ్రహ్మను ముందిడుకొని శంకరుకడ కరిగి నీవీర్యమును నీవే ధరింపుము. వదలకుమని ప్రా ంచిరి. అట్లేకానిండు. అనిశంకరుఁ డనియెను. ఇంచుక భాగమందు స్ఖలనము తిం గాంచెను. దానిని భూమి ధరించుఁగాకయన దేవత లంగీకరించిరి. అను నీభాగమును బెంచి వ్రాయక యుంచుక వ్రాసెదను.

జితేంద్రియులని యూర్ధ్వరేతస్కులని కొందఱు గలరని మనము వినుచున్నారము. ఊర్ధ్వరేతస్కు లనఁగా లోకప్రవృ

యం దాదరణములేనివారని యమ. జితేంద్రియులనఁగా యోగాభ్యాసమున మనస్సును వశంగతమై యుండఁజేసి కొన్న వారని యమ. లోకోపకారమునుగోరి లోకపాలకులుగాని సాధువులుగాని ప్రార్థింపనట్టి యూర్ధ్వరేతస్కులు సంసారప్రవృత్తులగుదురు. అది కామేచ్ఛచేఁ గాదు. దాన లోకమునకు మహోపకారము కలుగునేని సంసారచక్రమునఁ బ్రవృత్తులగుదురు రేతస్సు వారియిష్టానుసారము నిలుచును. కార్యానుసారము వారద్దాని వదలుదురు. దానినుండి కలిగినప్రాయప్పటికారము నెఱవేర్పఁజాలియుండును. ప్రాయశః ఈ భావమును జను లంగీకరింపరు. ఏలయనఁగా నిది సామాన్యదృష్టికిం గొంచెదిగ నుండును. కాని యోగుల కిది ప్రాంతవిషయమే. అట్టి యూర్ధ్వరేతస్కులసంకల్పము సార్థకముగాక పోదు. ఈనియమము ప్రకృతకథ కన యింతయు.

దేవతలు తారకాదిరాక్షసులబాధల కోరఁజాలక వానిని బొలియించువారులేమి శంకరుని బ్రార్థించి వానిం జంపఁజాలు కొడుకుఁ బడయుమని కోరిరి. శంకరుఁ డందుల కంగీకరించి తారకారిఁ బడయువాంఛం బూనెను. ఆవాంఛ నిష్ఫలము కాదుకదా. ఆరేతస్సును గంగాదేవి ధరింపఁజాలకపోవఁగా నగ్నియు ధరింపఁజాలక వదలినవాఁడగుట శరవణమున వదలుమనఁగానే గంగ దాని నచ్చోటికిఁ ద్రోసెను. అందుండి కుమారుఁడు జనించెను. ఇందుఁగలసారస్యమనఁగా. పరమేశ్వరుఁడు కుమారసంభవకార్యమును మనస్సున సంకల్పించెను. భూమ్యాప స్తేజస్సులను మహాభూతములభాగము లధికముగాఁగల యొకవ్యక్తి యావిర్భవించెను. అనఁగా నోర్పు కరుణ పరా

కావలయును. ఈనియమముల నవలంబించి యోజింతము. తారకాసురుఁడు త్రిమూర్తులచేతఁ జావఁదగినవాఁడు కాఁడు. అతనిం జంపుటకొకశక్తి పుట్టవలయును. దానిచే మఱికొన్ని కార్యములు కావలయును. అని భగవంతుని సభావమగుకర్మ ముద్దేశించెను. శివవీర్యము గ్రతమము. లయకర్త శివుఁడేకదా. కావున దేవతలమూలమునఁ దారకాసురునికర్మమే శంకరుని కోరికొల్పెను. దానిచే నాపరమశంకరుఁడు సంతానవాంఛ నొంది కుమారస్వామిని బుట్టించెను. ఆతఁడు శక్తిధరుఁడగును. కావునఁ దారకాసురునిమృత్యువు వానిం గబళింపఁబూనుకాల మున నిమిత్తమాత్రముగ సాయపడెను. అనఁగా "మయా హతాం స్త్వం జహి" అన్నగీతావాక్యము ననుసరించి తారకాసురుఁడు తనకర్మముచేతనే చంపఁబడెను. లోకులకుఁ దెలియుటకై కుమారస్వామి కారణమయ్యెను. ఈయము మన ~~మెఱింగినదైవతంబులు~~ శివకేశవులయందు భేదమును గల్పింపఁ జాలము. ఈ త్రిమూర్తులచేతఁగాని కార్యములు పరదేవి సాధింపలేదా. కావుననే శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు సౌందర్యలహరియందు

"త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ
స్త్వమేకా నైవాసి ప్రకటితవరాభీత్యభినయా,
భయాత్త్రాతుం దాతుం ఫలమపిచ వాంఛాసమధికం
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ." ४

అని నిర్వచించిరి. భండాసురప్రముఖరాక్షసుల నాపరదేవి వధింపలేదా. వారిని భగవంతుఁడు వధింపలేఁడనియా భావము?

కాదు కాదు. కర్మమే వారిమూలమున వారినడంపవలయు వారిం బ్రోత్సహించును. ఈవిషయమున నించుకయు విశ్వాసములేక తెలివితక్కువచే విష్ణువధికుఁడని శివుఁ డుత్కృష్టుఁడని ప్రేలుచుందుము. రాక్షసపక్షపాతి యీశ్వరుఁడన్న వైష్ణవోక్తి యీగాథవలన నేటఁగలిసెను. వ్యర్థముగా నీతుచ్ఛమతాభిమానమునఁ బాపమును మన మార్జించుకొననేల? నేఁ దృష్టిం బరికించిన దేవతలు విష్ణువు వానిం జంపలేఁడని యెఱింగియేకదా బ్రహ్మను మున్నిడుకొని శంకరు శరణుఁ బొందిరని తోఁచును. మఱికొన్నితావుల శంకరుఁ డసమర్థుఁడనుకొని విష్ణుమూర్తి నాశ్రయించిరనియుఁ దోఁచును. ఈరెండును నీచాభిప్రాయములే. ఈయూహాలుగలవారలకుఁ గర్మసిద్ధాంతమననేమో తెలియదని బాహాటముగా మనము చేయెత్తి యుద్ఘోషింపవచ్చును. కర్మగతి నెఱింగినవారల కిట్టియసంగతసిద్ధాంతములు తోఁపవనుట నిక్కము. శంకరునకు రాక్షసపక్షపాతితముగాని శ్రీవిష్ణునకు రాక్షసద్వేషముగాని లేదనియే సిద్ధాంతము. వారికి లేకున్నను మధ్య వైష్ణవులకుమాత్ర మీద్వేషము యున్నది. దీనిచే వీరికింగలుగు శ్రీమన్నారాయణప్రసాదము భక్తిరూపముగ నేయుండును. అంతియకాని ముక్తిరూపమున నుండదని మాటికి మున్మాటికి నిరాఘాటముగఁ జెప్పవచ్చును అట్టిద్వేషబుద్ధిని మానుట యుత్తమము. ముఖ్యముగా నీభాగము కర్మతత్త్వమును బోధించుచు దేవతాద్వేషమును నశింపఁజేయుచున్నది. కర్మగతి దురవగాహమని మనకుఁ జక్కగా బోధించుచున్నది. పరమేశ్వరుననుపమానమహత్త్వమును

ంపుచున్నది. ప్రకృతిపురుషులకార ము లిట్టివని బోధించు
ది. సామాన దృష్టి నేవిషయమును బరిశీలింపక శ్ర
గి విశేషదృష్టిని బరిశీలించి దేవతాదోషమును మాన
ము ననుటయే యిటనుండి గ్రహింపఁదగిన నీతివిశేషము.

లోహములయుత్ప...

యదస్యా నిర్గతం తస్మా త్తప్తజాంబూనదప్రభం. ౧౮
కాంచనం ధరణీం ప్రాప్తం హిరణ్యమమలం శుభం,
తామ్రం కార్ష్ణాయసం చైవ తైక్ష్ణ్యాదేవాభ్యజాయత. ౧౯
మలం తస్యాభవ త్తత్ర త్రపుసీసకమేవ చ,
తదేతద్ధరణీం ప్రాప్య నానాధాతు రవర్ధత.'' ౨౦

ను నీభాగమున నొక్క విశేషము కలదు. శుక్లశోణితము
మధుఁ బ్రవహింప లోహము లుద్భవించెనని యిందుఁగలదు.
ది [redacted] ప్రశ్నింప నవకాశము కలదు. దీని
మెఱింగినచో నిం దసంగతము కానరాదు.

హిరణ ము, రజతము, తామ్రము, ఇనుము, తగరము,
ము ఇవి క్రమముగా న...మమధ మాధమాదిభేదముల
ందును.

'' ...మా మనసో జాతశ్చక్షోః సూర్యో అజాయత,
నాభ్యా ఆసీదంతరిక్షం శీర్ష్ణో ద్యౌస్సమవర్తత.
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్ తథా లోకాగ్ం అకల్పయన్.

ఆరణ్యకము. 3 ప్రశ్నము

అని శ్రుతియు,

"నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప,
ఏషతూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా.
యద్యద్విభూతిమత్సర్వం శ్రీమదూర్జితమేవవా,
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్.
అథవా బహునైతేన కిం జ్ఞానేన తవార్జున,
విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్." ౪౨ గీత ౧౦

అను భగవదుక్తియు,

"పశూన్ మృగాన్ మనుష్యాంశ్చ వ్యాళాంశ్చోభయతోదతః. ౩
కృమికీటపతంగాంశ్చ యూకామక్షిక మత్కుణం,
సర్వంచ దంశమశకం స్థావరం చ పృథగ్విధమ్. ౪
ఏవమేతైరిదం సర్వం మన్నియోగాన్మహాత్మభిః,
యథాకర్మతపోయోగాత్సృష్టం స్థావరజంగమమ్." ౪౧ ౧ అధ్యా

అను మనుస్మృతియు, నింక నెన్నియేఁ బురాణములును భగ
వంతుని యవయవములనుండి సర విధభూతములు స్థావరముల్
జనించెనని తెల్పుచున్నవి. అనఁగాఁ బ్రాణము తేజస్సుగలవస్తు
వెల్ల భగవన్మయమని దీనియ ము. ఈసిద్ధాంతమునకు మాఱు
లేదని నాయాశయము. భగవత్తేజ మెందెందు మిక్కిలిగ
నుండునో యాయావస్తువులెల్లఁ బ్రకాశించుచుండును. కగ
వా పకత ము భగవంతునకుఁ గలదుకదా. ప్రకృతము భగవ
చు క్లశోణితములవలన స ర్ణాదు లుదయించెనన్న నాశ్చర్య
మేమి యున్నది ? భగవత్కల్పితమన్నచో సంశయిం సిన

...గము లేదు. భగవదంగభవములయు ను వస్తుత... మునుబట్టి ...త్తమమధమాధమాధమాధమము లయె ను. కావున స ర్ణా ...రణములు ప్రాయశః పాదాభరణములుగ నుండరాదని నియ... మేర్పడియెను. స ర్ణ రజ తేతరము లాభరణా...ములు కాదను ...యమ మేకాలమునుండియో కలిగినదనుట సర జనవిదితము. ...వున ను...మవస్తువులగుటకు భగవత్కళ యం దధికముగా ...ండుటయే కారణమని మన మెఱింగి వానిని గారవింపవల ...యును. అట్టి భగవత్కళ వి శేషించి మనయందు నెలకొనుటకుఁ బ్రయత్నింపవలయును. అదియే భక్తిమార్గము. ఆభ...త్త జ్ఞాన ...హితము కావలయును. అది సత్కర్మానుష్ఠానమునఁ గలు ...ను. కావున సత్కర్మములను ఫలాభిసంధిరహితములుగా ...చరించుచు భగవంతుని తేజోమూర్తిని హృదయకమలము ...ందుఁ బదిలముగా నెలకొలిపి ధ్యా నింపవలయును. ఇదియే ...త్త ము. ఇదియే సకలోపనిషత్పురాణసారము. ఇదియే మన ...[illegible] ...శ్రయింపఁదగి ది. అట్టులౌటఁ ...రమతముల నీసడింపక పరులు పూజించు దేవతలం దిట్టక పర ...మేశ్వరుఁ డొక్కఁడే యాయాయిభక్తుల ననుగ్రహింప నిన్నిరూప ...ములుగా వెలసియున్నవాఁడని నమ్మి సర్వ వ్యాపకునిగా నామహా ...ధియుని ధ్యా నింపవలయును. తన్మంత్రమును జపింపవలయు... ...న్నామమును దలంపవలయును. ఇట్లు నిరంతరముగ ...వించిన ...రా కమేశ్వరుఁడు పరమకారుణికుఁడు కావున మనల ఁ గృతా ...లను జేయును.

"మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే, శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః" గీత ౧౨అ.

అన్న భగవదుక్తియే యీవిషయమును దృఢపఱచుచున్నది. అట్టిభగవదుని నమ్మినఁగాని కృతార్థులము కాఁజాలము. నిరంతరధ్యానమునఁగాని భగవదనుగ్రహము కలుగదు. అట్టి ధ్యానము చేయఁ బ్రయత్నింపవలయు.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

భగవదవతారవర్ణనమను

ప్రథమప్రకరణము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1931.